నిగూఢ
వేదరహస్యము

శ్రీ అరవింద దర్శనము

నిగూఢ
వేదరహస్యము

శ్రీ అరవింద దర్శనము

అనువాదము :

శ్రీ వఝల వెంటరామశాస్త్రి

శ్రీ శ్రీరామకవచం వెంకటేశ్వరశాస్త్రి

"Nigudha Veda Rahasymu" — Telugu translation (by Sri V. Venkatrama Sastry and Sri. S. Venkateswara Sastry) of "The secret of the Veda" by Sri Aurobindo in English.
Published by Premchand Publications, Vijayawada-1
1968 Price Rs. 115/-

ప్రచురణ : 1968
ప్రేమ్‌చంద్ పబ్లికేషన్స్
విజయవాడ-1

2250 ప్రతులు
మూల్యము : రూ. 115/-
ముద్రణ :
కేసరి ప్రింటర్స్,
విజయవాడ-2

విజ్ఞప్తి

కవిపుంగవుడు, విప్రతముడు, విమర్శకాదక్షుడు, సత్యద్రష్ట, బ్రహ్మవాక్ర్కోత, యోగేశ్వరుడు, సమరజీవియునైన శ్రీ అరవిందుని గూర్చి పరిచయము చేయబూనుట సూర్యుని గూర్చి ప్రసంగించిన చందమే యగును. తపస్స్వాధ్యాయ నిరతుడై దివ్యదృష్టివలన వేదవిజ్ఞాన సత్యమును దర్శించి యందుద్దేశపూర్వకముగ వశిష్ఠ వామదేవ విశ్వామిత్రాది మహర్షులచే నిగూఢముగ పొందుపఱచబడి, కారణాంతరముల వలన వేల సంవత్సరము లంధకారబంధురమై యుండిన రహస్యార్థ సంకేతములను కనుగొని ప్రస్తుతకాలావసరమును బట్టి మానవజాతి నూతన పరిణామోత్సాహార్థము ప్రపంచమునకు వెల్లడించి దేవకార్యమును నిర్వహించెను. యజ్ఞయోగ సాధనవలన మానవుడు దివ్యత్వమును పొందుటకు వేద నిగూఢ రహస్యములు సోపాన మార్గములని విశదము గావించెను. భారత దేశ స్వాతంత్ర్య సమర విజయ ప్రయోజనము యావత్ప్రపంచమునకు పురోగమన మార్గ దర్శనము గావించుటకే యని చాటిన శ్రీ అరవిందుడు యుగాంతరమున భారత ఋషిపుంగవులు మానవ జాత్యుద్ధరణమునకు మార్గమరసి నిర్మించిన సుపథమును పునఃప్రకాశము గావించుటకై ఆంగ్ల భాషలో "The Secret of the Veda" అను గ్రంథమును ప్రచురించెను. ఏతత్సందర్భమున ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞానవేత్తలు వేదోద్ధారకావశ్యతను వేనోళ్ళచాటుచున్న విషయము గమనార్హము. అందువలన ప్రజానీకమున నేడు గాఢముగా నంకురించి ప్రబలముగ పెరుగుచున్న వేదతత్త్వజిజ్ఞాసనుద్దేశించి వేద సత్యమును తిరుగు లేక నిరూపించిన

శ్రీ అరవిందుని గ్రంథమును ఆంధ్రులకు పరిచయము గావించు నభిలాషతో ననువదించుటకు సాహసించితిమి.

శ్రీ అరవిందుని ఆంగ్లభాషాపాటవము విజ్ఞు లెఱుగనిదిగాదు విషయప్రౌఢిమ భావప్రౌఢిమ భాషాప్రౌఢిమ మేళవించిన శ్రీ అరవిందుని రచనను తెలుగులో వ్రాయబూనుట శ్రమైకసాధ్యమని మేము విన్నవింప నవసరములేదు. చంద్రున కొక నూలుపోగనినట్లు మా స్వల్పశక్తితో సాహసించి వేదరహస్యమును తెలుగు వెలుగులోనికి తెచ్చితిమి. దీనిని అనువదించునపుడు మూలములోని కొన్ని క్లిష్టపదములకు సాధ్యమైనం తవఱకు సముచితములగు సంస్కృతాంధ్ర పదములనే వాడితిమి. పాఠకుల సౌకర్యార్థమై ఆంగ్లమాతృకలోని పుటల, పేరాల సంఖ్యను, యథాతథముగా పేర్కొంటిమి.

ఇందవసరమగు తావులందు ఋక్కులను పూనాలోని తిలక్ మహారాష్ట్ర విశ్వవిద్యాలయాంతర్గత వైదిక సంశోధన మండలివారు ప్రచురించిన ఋక్సంహితానుసారముగా నిర్దేశించితిమి. మండలము — సూక్తము — ఋక్కుల సంఖ్యను పేర్కొంటిమి.

శ్రీ అరవిందుడు Hymns To the Mystic Fire అను గ్రంథాదిని రచించిన భూమికనుగూడ అనువదించి యీ గ్రంథమునకు పీఠికగా నలంకరించితిమి. దీనికి గూడ మూలప్రతిలోని పుటల, పేరాల సంఖ్య నొసగితిమి.

ఈ గ్రంథమును ఆంధ్రీకరించుటకై శ్రీ అరవిందాశ్రమము వారును, మాతృశ్రీయును అనుమతి యొసగినందులకు మా కృతజ్ఞతను వినయ వినమితోత్తమాంగులమై వెల్లడించుకొనుచున్నాము.

ఈ గ్రంథానువాదము పూర్తియైన పిదప ప్రచురించుటకెన్నో

ప్రతిబంధకము లెదురైనవి. పెక్కు మంది ప్రచురణకర్తలు దీనిని ప్రచురించుట కష్టమని వెనుదీసినను సహృదయతతో దీని ముద్రణ భారముచేపట్టిన శ్రీ కందికొండ సూర్యనారాయణశాస్త్రిగారికి మా కృతజ్ఞత.

ముద్రణావసరమున నెంత శ్రద్ధవహించినను ప్రమాదములు తప్ప లేదు. వానిని జాగరూకతతో పరిశీలించి గ్రంథాంతమున శుద్ధ పాఠములను నిర్దేశించితిమి.

అనువాదమునగాని, ముద్రణమునగాని ఏవేని దోషములున్నచో జిజ్ఞాసువులు, సహృదయులు మన్నింతురుగాక యని వేడుకొనుచున్నాము.

సమస్తవిశ్వమును వేదమాత ప్రోచుగాక।


ఇట్లు,

విధేయులు,

అనువాదకులు.

అనుక్రమణిక

—///—



పీఠిక

[1–1] ఆర్షేయములనగా, ద్రష్టలు, జ్ఞానులునగు ఋషులవాక్కులు; ఈశ్వరప్రేరిత కవితాపుంజములు, పవిత్ర విజ్ఞానగ్రంథములగు వేదములు, కేవల మానవప్రణీతములు కావు. ఋషుల ప్రబుద్ధచిత్తములందు సాక్షాత్కరించిన యా వేదమంత్రము లపౌరుషేయములు. సర్వగత సనాతన సత్యమును మూర్తీభవించునవి, దివ్యప్రచోదనాశక్తిసంపన్నములగు నా ఋక్కులు సాధారణ కవితలు కావని, దివ్యమూలప్రేరితములని, ప్రాచీన కాలమందు గౌరవింపబడినవి. ఋషులను కవులని, విప్రులని పూజించిరి. కాలక్రమమున నీ'కవి'శబ్దము సామాన్య లౌకికకావ్యప్రణేతలకు వర్తింపదొడగినది. కాని, వైదికముగా 'కవి' శబ్దమునకు సత్యద్రష్ట యని యర్థము, వేదములలో "కవయః సత్యశ్రుతాః" అని జెప్పబడినది. సత్యమును విని తెలిసికొనినవారు కవులని దానియర్థము. అందువలననే వేదములను 'శ్రుతు'లనిరి నేడుకూడ నా 'శ్రుతి'శబ్దమును 'దివ్యప్రబోధిత పవిత్రగ్రంథమ'ను నర్థమున వ్యవహరింతురు. ఉపనిషద్ద్రిష్టలు వేదమునుగూర్చి యట్టిభావమునే గలిగియుండిరి. వారు ప్రకటించిన సత్యముల కనుపదము వేదమును ప్రమాణముగ నిర్దేశించిరి. కాలక్రమమున నుపనిషత్తులుకూడ 'శ్రుతులు'గా- అనగా దివ్యప్రబోధిత పవిత్ర గ్రంథములుగా- గౌరవింపబడినవి.

[1–2] యాజ్ఞికులు, కర్మకాండవ్యాఖ్యాతలు వేదవిషయముల నన్నిటిని పౌరాణిక కాల్పనికగాథలుగాను, నియమానుష్ఠాన విధులుగాను, వివరించుటకై ప్రయత్నించిరి, పండితులు వైదికమంత్రములను కర్మకాండమని, యుపనిషత్తులను జ్ఞానకాండమని విడదీయుటకై యత్నించిరి. కాని తత్ప్రయత్నము లెట్టివైనను, బ్రాహ్మణములందుమాత్ర మా ప్రాచీన సంప్రదాయమే భద్రమైయున్నట్లు కనిపించుచున్నది ఈ విధముగా కర్మకాండమని, జ్ఞానకాండమని విడదీసి, కర్మకాండలో జ్ఞానకాండను ముంచివేయుట [2] నొకానొక యుపనిషత్తునందును, భగవద్గీతయందును గట్టిగా ఖండించిరి, అయిన నవి రెండును వేదమును జ్ఞానప్రతిపాదకముగనే గుర్తించినవి. ఆధ్యాత్మిక విజ్ఞానమునకు, సునిశ్చితత్త్వమునకు నుపనిషద్వేదసంఘాతమగు 'శ్రుతి' పరమప్రమాణముగా గౌరవింపబడినది.

[2 1] వేదమున కేర్పడిన యీ గౌరవమంతయు నాధారరహితమైనదనియు, కల్పింపబడిన బూటకమనియు, నసంబద్ధసంప్రదాయమనియు, కేవల మంతిమమండలములలో నచ్చటచ్చట స్వల్పముగా కన్పించు కొన్ని యుదాత్తభావములనుబట్టి రూపొందింపబడిన సిద్ధాంతమేయనియు, నుపనిషత్ప్రవక్తలు వేదసూక్తముల కందులో లేనియర్థముల నాపాదించినారనియు. వారాసూక్తములను తమ చిత్తమునకు తోచినట్లూహించుకొని వివరించినారనియు, నాధునిక, పాశ్చాత్య పండితుల దృఢాభిప్రాయము. నవీన భారతీయ విద్వాంసుల కా మతమే సమ్మతమాయెను. వైదిక ఋషులు కేవలము ద్రష్టలేగాక యుద్గాతలుగను, యాజ్ఞికులుగను వ్యవహరించి బహిరంగముగా నైశ్వర్యాభివృద్ధి, శత్రునాశనము, యుద్ధవిజయము మున్నగు నైహికప్రయోజనములకై చేయు లౌకిక క్రతుకర్మలం దీ మంత్రములను గానముచేయుచుండిరను విషయమీ వాదనను సమర్థించును. వేదభాష్యకారులలో ప్రముఖుడగు సాయణుడట్టి లౌకిక యజ్ఞయాగాది కర్మకాండ కనువర్తించునట్లు వేదముల నన్నిటిని వ్యాఖ్యానించి వివరించెను. నిర్బంధమైన తావులం దైతిహాసిక,

చారిత్రికార్థములను కొన్ని ఋక్కుల కంటియంటనట్లు చెప్పెను. వేద వాక్యముల కుదాత్తభావములను సాయణు డరుదుగా వెలువరించెను. కర్మ విధి కాండలకు, నైతిహాసిక వివరణమునకు నెట్టి యవకాశము లేక తప్పనిసరియైనప్పుడు మాత్ర మచ్చటచ్చట నాధ్యాత్మికభావములను గత్యంతరముగా సూచించెను. అయినప్పటికిని వేదముయొక్క యాధ్యాత్మిక ప్రామాణ్యమును సాయణుడుగూడ నిరాకరింపలేదు. ఋక్కులలో పరమసత్య మున్నదను విషయమును త్యజింపలేదు. వేదమం దట్టి విజ్ఞాన మేమియు లేదను వాదన యిటీవలనే పుట్టినది. ఈ దురభిప్రాయమును పాశ్చాత్యపండితులు ప్రజలలో వ్యాపింపజేసిరి.

పాశ్చాత్యపండితులు సాయణుని వ్యాఖ్యానములోని కర్మకాండ [2-2] సంప్రదాయమును చేబట్టి మిగత విషయములలో నతని త్రోసిరాజన్నారు. వారి యూహకుతోచినట్లు వైదికశబ్దములకు విశేషముగా వ్యుత్పత్తుల నాధారముచేసికొని చిత్తమువచ్చిన యర్థములు చెప్పదొడగిరి. వేదసూక్తములకు స్వైరముగా స్వకపోలకల్పిత [3] దృక్పథము నాపాదించిరి. ప్రాచీన భారతదేశచరిత్ర, జాతీయాచారవ్యవహారములు, తత్కాలీన సమాజసంస్థల సంస్కృతి మున్నగు నిట్టివిమాత్రమే వారి పరిశోధనల లక్ష్యము, వారి వేదాన్వేషణోద్దేశము. కేవలము సంస్కృత ద్రావిడభాషా విభేదముల నూతగాగొని, భారతదేశములో నుత్తరదిశనుండి యార్యులను జాతివారు కొందఱు విదేశీయులు తత్ప్రాచీనదేశీయులైన ద్రావిడులమీద దాడిచేసిరను వినూత్నసిద్ధాంత మొకదానిని లేవనెత్తిరి. కాని యట్టి దాడివిషయము భారతీయుల ప్రాచీన సంప్రదాయమునగాని, స్మృతిపథమునగాని లేశమైనను గానిపింపదు, భారతీయ పురాణేతిహాస సాహిత్యములం దెచ్చట నావిషయ మీషణ్మాత్రముగూడ నుల్లేఖింపబడలేదు. వైదికమతము, ప్రకృతిశక్తులను దేవతలుగా రూపొందించి పూజించుటతోను, తత్సంబంధమైన క్రతు కలాపములతోను, పవిత్రితమైనదనియు నందలి భావవిషయార్థము లనాదిగా వెనుకబడ్డ సామాజిక దశకు జెందినవనియు, నా మంత్రము లనాగరికబర్బరుల ప్రార్థనలనియు దానిలోని

యుపాఖ్యానములు సూర్యునిగుఱించిన కట్టుకథలనియు, పాశ్చాత్యపండితుల తలంపు. ఇట్టి ప్రాథమిక బర్బరుల గానములను మనము దివ్యమైనదని, దేదీప్యమానమైనదని, డంబములు కొట్టుచున్నామని వారిప్రకటన.

[3-1] భౌతికశక్తులనారాధించుచు, సూర్యచంద్రాదులు, భూ నభోంతరములు, వాయువర్షఝంఝూమారుతములు, నదీప్రవాహములు, మున్నగు ప్రకృతివిషయముల కధిదేవతలను రూపొందించి పూజించుట మానవుల కాదికాలముల పరిపాటిగా నుండెననుట యథార్థమే కావచ్చును, గ్రీసు (Greece) రోము (Rome) భారతదేశములలో, తదితర ప్రాచీన జాతులలోలాగుననే, యిట్టి పురాతనపూజావిధానములు సర్వసాధారణములే కావచ్చును. కాని, యీదేశములన్నిటిలోను కాలక్రమముగా నీ దేవతలకు పలురకములైన యాధ్యాత్మికౌన్నత్యము లేర్పడినవని కనిపించుచున్నది. గ్రీకు పురాణేతిహాసములందు జూస్(Zeus) దివోదేవత; వేదమందు 'ద్యౌః'. ఆతనిశిరస్సునుండి జ్వాలలుగానుద్భవించినదే యుషోదేవత; తొలుత పాలాస్ (Pallas) ఎథీని (Athene). ప్రాచీనగ్రంథములందీ పాలాసెథీనీ కున్నతాధికార మేర్పడియున్నది. రోమను లీ దేవతను తమ మినర్వా (Minerva) యని పరిగణించిరి: ఈ మినర్వా విద్యావైదుష్యముల కధిదేవత. ఇటులనే భారతదేశమందుగూడ సరస్వతి తొలుత నదీదేవతగా పరిగణింపబడి కాలక్రమమున విద్యావైదుష్య లలితకళాశిల్పాదుల కధిదేవతగా రూపొందినది. గ్రీకుదేవతల రూపము లన్నియు నీ తీరుననే మార్పుచెందినవి. — సూర్యదేవతయగు అపోలో (Apollo) కవిత్వమునకు, భావ్యర్థకథనమునకు నధిదేవతగా మారెను. అగ్నిదేవుడగు హెఫేస్తసు (Hephaestus) దివ్యశిల్పిగాను కృషిదైవముగాను పరిణతిచెందెను. భారతదేశములో నీ పరిణామము పూర్తిగాక నడుమ [4] నాగిపోయినది. వైదికదేవతల కాధ్యాత్మికాధికారములు పెంపొందినప్పటికిని వారి బాహ్యస్వరూపములు మార్పుచెందక స్థిరముగా నిలబడినవి. పరమార్థవిషయముల కితరదేవతలు రూపొందిరి. ఈ పౌరాణిక దేవతలు వెనుకటి సాహచర్యమున

పెంపొందినప్పటికిని జగత్సృష్టికార్యక్రమమునం దున్నతాధికారములను వహించి యగ్రస్థానముల నాక్రమించిరి. వేదమందలి బృహస్పతి బ్రహ్మణస్పతులు మార్పునందుచు బ్రహ్మ-విష్ణు-రుద్రు లైరి. అటులనే శివా-లక్ష్మి-దుర్గ లేర్పడిరి. అందువలన భారతదేశములో దేవతలు పూర్తిగా మార్పుచెందలేదు. పౌరాణికదేవతాగణశ్రేణిలో ప్రాచీనదేవతలు క్రింది మెట్లమీద నుండిపోయిరి. ఋగ్వేదములో నా ప్రాచీనదేవతల యాధ్యాత్మిక బాహ్యాధికారములు రెండు నేకమైయుండుటేగాక యవి రెండును సమానగౌరవ నిశ్చితత్వములు గలిగియుండుటవలననే యీ పరిస్థితి యేర్పడినది, గ్రీకు, రోమన్ దేవతల పూర్వ స్వరూపస్వభావములను చిత్రించిన ప్రాచీన గ్రీకు రోమను వాఙ్మయమున మన వేదమువంటి దేదియును లేదు.

[4-1] ప్రాచీనభారతీయుల నాగరికత పెంపొందిన కొలది, వారికి భౌతికజీవితమందాసక్తి తగ్గి, క్రమముగా నాధ్యాత్మిక ప్రవణత హెచ్చినది, అందువలన వారికి లభించిన యత్యున్నతాధ్యాత్మిక విజ్ఞాన శ్రేయస్సుల కాలంబనముగాను, పారమార్థిక దివ్య సత్య స్వరూపముల కాధారాశ్రయములుగాను. తమ మతమునందు, దైవతములందును, సుందర సునిశితసూక్ష్మరూపములను స్థిరీకరింపవలసిన యవసరము వారి కేర్పడినది. ఈ యాధ్యాత్మికపరివర్తనమును గాఢముగా రూపొందించుటకు గూఢజ్ఞులు ప్రముఖబాధ్యత వహించిరి, ప్రాచీననాగరికతలపై నట్టి గూఢజ్ఞుల ప్రభావమత్యధికముగ నుండెను. ఒకానొకప్పు డించుమించుగా ప్రపంచమునం దంతట నన్నిజాతులలో నట్టి నిగూఢజ్ఞానయుగము ప్రబలముగ నుండెను. ఆ నా డాత్మజ్ఞులైన యా మర్మజ్ఞులు తత్పూర్వప్రాచీన బాహ్యమతములను వానియవధుల ననుసరించుచునే తమ మంత్రవిధులను ప్రత్యేకనిగూఢయోగములను, సంకేతములను, గూఢవిద్యలను, స్థాపించిరి. ఇవి వివిధదేశములందు వివిధ రూపములు దాల్చినవి. గ్రీసు దేశమున 'ఆర్ఫిక్' (Orphic) 'ఎల్యూజీనియన్' (Eleusinian)
[5] రహస్యములు - ఈజిప్టు (Egypt). కాల్డియా (Chaldea) దేశ

ములలో పురోహితులు (మతగురువులు) వారి గూఢ మాయావిద్యలు - పర్షియా (Persia) లో 'మాజి' లేక 'మాగి' (Magi) - భారతదేశములోని పూర్వ ఋషులు- దీనికి తార్కాణములు. ఆత్మజ్ఞానము, నిగూఢ ప్రపంచవిజ్ఞానము, గూఢజ్ఞుల ప్రధానాభినివేశములు. మానవ బాహ్యభౌతిక దేహములో లోపలనంతరతమముగ నంతస్స్వాంతరాత్మలున్నవని వారు గ్రహించిరి. వానిని కనిపెట్టి తెలిసికొనుటయే వారి ప్రధాన వ్యాపృతి. 'నిన్ను నీవు తెలిసికొనుము' అనునదియే వారి దివ్యోపదేశము. ఆనాడు భారతదేశములోవలెనే యితరదేశములందుగూడ నీ యాత్మజ్ఞాన మున్నతాశయముగ పారమార్థికావసరముగ నుండెను. అంతేగాక విశ్వబహిరాకృతికి వెనుకనున్న సత్యతత్త్వములనుగూడ వారు తెలిసికొనిరి. దానిననుసరించి యన్వేషించి సాధించుటయే వారి తీవ్రాకాంక్ష. బాహ్య ప్రపంచమున కతీతమైన ప్రకృతి రహస్యములను, శక్తులను వారు గ్రహించిరి. భౌతికప్రపంచవిషయార్థములపైన నిగూఢాధిపత్యమును గొనిరాగల యారహస్యశక్తులను వ్యవస్థీకరించుటయును వారి ముఖ్య కర్తవ్యములలో నొకటి. కాని యీ జ్ఞాననిష్ఠలను నిరపాయముగా నిర్వహించుటకు కఠినాప్రమత్తాభ్యాసము, శిక్షణ, నైర్మల్యము, తప్పనిసరి. సామాన్యమానవుల కిది యసాధ్యము. కఠోరశిక్షణాపరీక్షలలో నుత్తీర్ణులుగాక దీనిలో నడుగిడినవారు తమకుతోబా టితరులకును ప్రమాదము కొనిరాగలరు. ఈ జ్ఞానశక్తులను దుర్వినియోగము గావించుటకు, వక్రభాష్యముచేసి పెడత్రోవపట్టించుటకు, సత్యదూరము చేయుటకు, దానిలోని మంచిని చెడగొట్టుట, కవకాశములు మెండు. అందువలన నీ విజ్ఞానము నత్యంతరహస్యముగా నుంచి యాచార్య పారంపర్యముగ శిష్యులకు మాత్రమే బోధించుచుండిరి. అందుకొఱకు సాంకేతిక ప్రతిరూపములను సృష్టించి వాని మరుగున నీ రహస్యములను భద్రపఱచిరి. ఉపనీతులకుమాత్రమర్థమగునట్టి వాగ్విధానములనుగూడ కల్పించిరి. అందువలన తదితరులు దీనిని గ్రహింపలేరు; లేదా దానియందలి పదజాలము యొక్క వాచ్యార్థములను మాత్రమే తెలిసికొనగలరు. ఆ మాటల

చాటుననున్న రహస్య సత్యార్థములు సామాన్యులకు గోచరము కావు సర్వత్ర రహస్యతత్త్వార్థము లీ తీరుననే యుండెను.

[5-1] పురాతన భారతీయగూఢజ్ఞులు ద్రష్టలైన వైదికఋషుల [6]సంప్రదాయ మిట్టిదే. గూఢజ్ఞులు తమయాధ్యాత్మికవిజ్ఞానము సామాన్య మానవుల కందుబాటు గానీయక పారంపర్యముగ తమ వంశీయులను శిష్యుల నుపనీతులనుజేసి రహస్యముగా వారికిమాత్ర మా విద్యాశక్తులను బోధించుచుండిరి, ఈ సంప్రదాయబాహుళ్య మింతప్రబలముగా పెరుగుటకు కారణము దానిచుట్టును కొన్నిశతాబ్దముల తరబడి చిలవలు పలవలుగా నేర్పడిన పౌరాణికగాథలే యనువాదములోని నిజానిజము లేమైనప్పటికిని దాని యథార్థమూలమును శంకించుటకు వీలులేదు. అందువలన తప్పనిసరిగా ఋషు లారహస్యజ్ఞాన నిగూఢవిద్యలను సాంకేతిక ప్రతిరూపములమాటున నిగూఢ వచనములతో నత్యంతభద్రముగ గుప్తపరచి యుందురు. ఆ యంశములు వా రుపదేశించిన వాక్కులం దవశ్యము గోచరింపవలెను. సాధ్యమైనంతవరకు దానిని కనిపెట్టి యవగతముచేసికొనుట మన ముఖ్య కర్తవ్యము. ఆనాటి సంస్కృత భాష యొక్క ప్రాచీనత, వ్యవహారములో లేని శబ్దములు, ప్రాయశః కఠిన ములై కాలదోషముపట్టిన పదజాలము- వారి రహస్యములను నిగూఢార్థములను దుర్జ్ఞేయము గావించుటకు సహకరించినవి. కొన్ని వేలయేండ్ల క్రితమే యాస్కుడు వేదములోని 400 కు పైబడిన శబ్దముల కర్థము నష్టమైపోయెనని చెప్పియున్నాడు. ఋషులు వారి పరిభాషను గుప్తపరచి వేదార్థమును సాంకేతిక ప్రతిరూపముల మరుగున భద్రపరచినందు వలననే యది కాలక్రమమున తరువాతితరములవారికి దుర్జ్ఞేయమైనది. ఉపనిషత్కాలమునగూడ నాధ్యాత్మిక తత్త్వ జిజ్ఞాసులు వేద గూఢార్థ మర్మములను భేదించి తెలిసికొనుటకు తప్పనిసరిగా తపోధ్యానములకు పూనుకొనిరి. తరువాత పండితుల కవి యగమ్యగోచరములు నరణ్య రోదనములును కాగా, వారు కేవల మూహల మీదనే యాధారపడి యర్థములు చెప్పదొడగి, తమతమ చిత్తములకు తోచినట్లు వ్యాఖ్యా

నించిరి. బ్రాహ్మణములలో సాంకేతిక ప్రతిరూపముల మాటున దుర్జ్ఞేయములుగనున్న యుపాఖ్యానముల బాహ్యార్థములనే కాల్పనిక కథలందు నితిహాసములందును వివరింపజొచ్చిరి. వేద సత్యార్థ ప్రామాణ్యములను తెలిసికొనుట కేకైకమార్గమగు తద్రహస్యగ్రహణమువినా గత్యంతరము లేదు. వేదార్థములను ఋషుల దర్శనములుగాను విప్రవచనములుగాను తెలిసికొనవలెనని చెప్పిన యాస్కోక్తి నుపేక్షింపక నాప్రాచీన విజ్ఞానరహస్యమును బేధించు కీలకము నవశ్యమన్వేషించి తెలిసికొనవలెను. అట్లు చేయని యెడల వేదార్థము శాశ్వతముగ దృఢపేటికాంతర్గతముగ నుండిపోవలసినదే. వైయాకరణులు భాషాశాస్త్రనిపుణులు (Etymologists) చదువరులు, కేవలము తమ పాండిత్యప్రకర్షముతో నూహాగానములతో నీ పేటికాంతర్గత రహస్యములను వ్యక్తీకరించుట కలలోని వార్త.

వేదములో ఋషులు గూఢార్థములను, రహస్యజ్ఞానమును, భద్రపరచియున్నారను సత్యసంప్రదాయము ప్రాచీన వేదకాలమునాడే యేర్పడినది. అంతరూర్ధ్వచైతన్యకోశములనుండి ప్రబుద్ధములైన మంత్రములే ఋక్కులని యా ఋషుల నమ్మిక. వేదవాక్కులలోని సత్యార్థమును జ్ఞానులు, గూఢజ్ఞులు మాత్రమే తెలిసికొనగలరనియు, నితరులకు దాని రహస్యము లనూహ్యములనియు నా ఋషులే చెప్పియున్నారు ఋగ్వేదమున నొక ఋక్కులో—

"ఏతా విశ్వా విదుషే తుభ్యం వేధో నీథాన్యగ్నే
నిణ్యా వచాంసి ।
నివచనా కవయే కావ్యాన్యశంసిషం మతిభిర్విప్ర ఉక్థైః॥"
(4-3-16)

"ఉద్దీప్తమైన తన మనస్సునందు ప్రబుద్ధమైనవాక్కు ఉపదేశసూక్తములు, నిగూఢవచనములు, భావములు, 'నిణ్యా వచాంసి కావ్యాని కవయే నివచనా'— అనగా "ద్రష్టలకే తమ గూఢార్థమును విదితము

గావించునట్టి ప్రబోధములు" అని చెప్పినారు. మఱొక ఋక్కులో దీర్ఘతమర్షి యిట్లు చెప్పెను :

"ఋచో అక్షరే పరమేవ్యోమన్యస్మిన్దేవా అధివిశ్వే నిషేదుః।
యస్తన్న వేద కి మృచా కరిష్యతి య ఇత్తద్విదుస్త ఇమే
సమాసతే ॥" (1-164-39)

అనగా ఈ ఋక్కులు వేదమంత్రములు, "అవ్యయము నిర్వికల్పము" - "ఈ విషయమును తెలిసికొననివాడు ఋక్కులను వల్లించి మాత్రమేమి చేయగలడు?" ఆసూక్తమందింకొక ఋక్కులో నిట్లుచెప్పెను:

"చత్వారి వాక్పరిమితా పదాని తాని విదుర్బ్రాహ్మణా
యే మనీషిణః।
గ్రహాత్రీణి నిహితా నేజ్గయ్నని తురీయం వాచో
మనుష్యా వదన్తి ॥" (1-164-45)

ఋషి యీ వాక్కు లుద్భవించు చతుర్విధాంతస్సీమలను పేర్కొనెను. ఆ నాలుగింటిలో మూడు నిగూఢములైన వనియు, నాలుగవది మాత్రమే మానవస్థాయిలో గోచరమై యున్నదనియు నీ నాలుగవ దాని నుండియే సామాన్య మానుషశబ్దములు బహిర్గతము లగుచున్న వనియు, వేదవచనప్రబోధములు మిగిలిన మూడున్నతసీమలకు చెందిన వనియు నుడివెను. దీనిని గుఱించి దశమమండలములోని ఋక్కులు గమనింపదగినవి : (10-71)

"బృహస్పతే ప్రథమం వాచో అగ్రం యత్ప్రైరత
నామధేయం దధానాః।
యదేషాం శ్రేష్ఠం యదరిప్రమాసీ త్ప్రేణా తదేషాం
నిహితం గుహావిః ॥ 1

సక్తుమివ తి త ఉనా పునన్తో యత్రధీరా మనసా వాచ
మక్రత ।
అత్రా సఖాయః సఖ్యాని జానతే భద్రైషాం లక్ష్మీర్ని
హితాధివాచి ॥ 2

యజ్ఞేనవాచః పదవీయమాయన్ తామన్వవిన్దన్నృషిషు
ప్రవిష్టామ్ ।
తామాభృత్యా వ్యదధుః పురుత్రాతాం సప్త రేభా
అభిసం నవన్తే ॥ 3

ఉతత్వః పశ్యన్న దదర్శ వాచముతత్వః శృణ్వన్న
శృణోత్యేనామ్ ।
ఉతోత్వస్మై తన్వం౨విసస్రే జాయేవపత్య ఉశతీ
సువాసాః ॥ 4

ఉతత్వం సఖ్యే స్థిరపీత మాహుర్నైనంహిన్వన్త్యపి
వాజినేషు ॥
అధేన్వా చరతి మాయయైషవాచం శుశ్రువాఁ అఫలా
మపుష్పామ్ ॥ 5

"వేదవాక్యము పరమోత్కృష్టము సత్యంతోద్ధాత్తము నైన శ్రేష్ఠనిర్దుష్టరచనము. అది నిగూఢ దుర్జ్ఞేయ రహస్యమూలమునుండి ప్రాదుర్భూతమై బహిర్గతమగుచు సత్యద్రష్టలైన ఋషుల చిత్తములలో ప్రవేశించినది. ఆ ఋషుల వాక్కుల ధోరణి ననుసరించి దానిని గ్రహింపగలము. కాని దానిలోని గూఢార్థమును సామాన్యముగా నెల్లరును తెలిసికొనలేరు. వేదరహస్యమును గ్రహించనివారు కనులుండియు కానలేనివారే; చెవులుండియు వినలేనివారే. ఒడలంతయు రమ్యాంబర

ములతో నాచ్ఛాదించుకొనిన భార్య తనభర్తకుమాత్రమే తన నగ్నస్వరూపము కనపడనిచ్చునట్లు, వేదసత్యము కాచిత్కముగ దానిని కాంక్షించువారికి కొందరికి మాత్రమే గోచరించును. ధేనువువంటి వేదవాక్కునందలి సత్యక్షీరమును నిలకడగా గ్రోలలేనివాడు వేదమును పఠించుట గొడ్డుటావువెంట బడుటవంటిదే. అట్టివానికి వేదవాక్కు ఫలపుష్పశూన్యమైన వంధ్యవృక్షము వంటిదే యగును" అని పైనుదహరించిన ఋక్కుల తాత్పర్యము. ఈ ఋక్కులలో వేదగూఢార్థ విషయము చక్కగా స్పష్టముగా సునిశితముగాను చెప్పబడినది. దీనిని బట్టి, ఋగ్వేదరచనాకాలముననే ఋషులు తమమంత్రములలో నుద్దేశపూరితముగ సామాన్యులకు తెలియకుండునట్లు గూఢార్థము నొకదానిని పొందుపరచిరను విషయము స్పష్టమగుచున్నది. నిగూఢాధ్యాత్మిక విజ్ఞానము వేదమందున్నదనియు నా విద్యవలననే జిజ్ఞాసులు సత్యము నెరిగి పరమోన్నత స్థితిని పొందగలరనియు విదితమగుచున్నది. ఈ నమ్మకము వేదకాలానంతరమేర్పడిన సంప్రదాయము కాదని రూఢియగుచున్నది. పైన పేర్కొనిన వామదేవ దీర్ఘతమసాది ఋషులేగాక నించుమించు వేదప్రోక్తలగు మహర్షులందరును ప్రత్యక్షముగా నమ్మిన విషయమే యిది.

(8-1) వేదకాలమునాటి యీ సాంప్రదాయమే తదనంతర మతివిశేషముగ వ్యాప్తిచెందినది. ఆధ్యాత్మిక విజ్ఞానుల ప్రత్యేక నిర్వచనములు, యజ్ఞయాగాదిక్రతువులకు సంబంధించిన యాజ్ఞికుల భాష్యములు, చారిత్రక, పౌరాణిక, కాల్పనిక వివరణములు, వైయాకరణులు, భాషాశాస్త్రనిపుణులు, తార్కికులు, మున్నగువారు తమకు తోచిన రీతిగా జేసిన వివిధ వ్యాఖ్యానములని వేదభాష్యములు విభిన్నశాఖలుగ నున్నవని యాస్కుడే చెప్పెను, ఇంతేగాక "వేదములో త్రివిధ జ్ఞానమున్నదనియు, యజ్ఞయాగాది కర్మకాండమునకు వర్తించునది యొకటి, దేవతా సంబంధమైనది యొకటి, ఆధ్యాత్మికవిజ్ఞానమొకటి యని వేదసూక్తములకు మూడువిధములైన యర్థములు కలవనియు గుర్తించి, యీమూడింటిలో నాధ్యాత్మికజ్ఞానమే వేదసత్యార్థమని యాస్కుడు చెప్పెను. దీనిని

గ్రహించినప్పుడు తక్కిన రెండును దూరమగును. ఈ సత్యార్థమే శ్రీరామపక్ష; మిగిలినవన్నియు నానుషంగికములు బాహ్యములును. వేద మందు గుప్తమై యున్న పరమసత్యము, వస్తుసత్యధర్మములు ఋషుల యోగదృష్టిలో సాక్షాత్కరించినవే యని యాస్కుని మతము. కాలాంతరమున నీగూఢార్థము వేదసత్యార్థ మీషదూనముగా నష్టమై పోయినది. దీనిని గ్రహించిన కొద్దిమంది తపస్స్వాధ్యాయు (9) లుపనీతులైన తమశిష్యులకు మాత్ర ముపదేశించుచు దానిని కాపాడుచువచ్చిరి. అంత్య దశలో వేదార్థమును గ్రహించుటకు కేవలము మానవకల్పిత సాధనము లైన నిరుక్తము వేదాంగములు మున్నగు వానిమీదనే యాధారపడు చుండిరి. కాని యీ స్థితిలోగూడ "వేదసత్యార్థము తపోధ్యానములతో ప్రత్యక్షము గావించుకొనుట కవకాశము గలదని" యాస్కుడు చెప్పి యున్నాడు. ఇట్టి సత్యసాధకులకు బాహ్యోపకరణము లనవసరములే యగును.

(9-1)ఈ సాంప్రదాయిక నిగూఢ వేదరహస్యమే భారతీయ నాగరకమత తత్త్వ సంస్కృతులక న్నిటికిని ప్రధానమూలమను విషయమును పాశ్చాత్యు లపహసించినప్పటికిని చారిత్రికాధార మెక్కువగా దీనికే యనుకూలముగ నున్నది. పాశ్చాత్య పండితుల రచనలు పందొమ్మిదవ శతాబ్దమున, భౌతిక హేతువాదము ప్రబలముగనున్న కాలమున, వెలువడినవి. ఆదిమపశుత్వము, లేదా పశుతుల్యతనుండి యనాగరక, సామాజిక మత జీవిత మూఢాచార పరంపరల నుండియు, మేధాశక్తి, తార్కికశక్తి, కళాశాస్త్ర తత్త్వజ్ఞానములు మున్నగునవి పెంపొందుట వలన లౌకిక నాగరక సంస్థలు, నూతనాచార వ్యవహారములు, భౌతిక శేముషీ విశేష విశుద్ధ నిర్దుష్టత ప్రవృద్ధిచెంది విస్తరించుటయే మానవ జాతి వికాస చరిత్రయని వారి మతము. వేదములయెడ నున్న ప్రాచీన సాంప్రదాయిక గౌరవ మీయభిప్రాయముతో పొసగదు. వారి చారిత్రక సిద్ధాంతానుసారము వేదోక్తములు ప్రాచీన ప్రాథమిక మూఢ భావములు, మానవుల తొల్లిటివిభ్రాంతులు, మాత్రమే యని నిర్ణయించిరి. కాని నాగరక జాతి పరిణామ వికాస చరిత్రలను గూర్చి యిటీవల తద్భిన్నాభి

ప్రాయములు స్పష్టముగా రూపొందినవి. పూర్వ ప్రాచీన నాగరకత లందు తదనంతరాభివృద్ధి బీజములు కన్పించుచున్నప్పటికిని ప్రాచీన నాగరికతలకు చెందిన ధీమంతులు కేవల బుద్ధి జనిత శాస్త్రజ్ఞులు, తత్త్వ వేత్తలు, హేతువాదప్రముఖులు కారు, మంత్రవేత్తలు మర్మజ్ఞులు గూఢవ్రతులు సత్యాన్వేషులు నగువారు బాహ్యప్రపంచ జ్ఞానమును గాక నంతర్నిగూఢ సత్యమునే యన్వేషించిరి. హేతువాద నిపుణులు తత్త్వ శాస్త్రవేత్తలు నటుతరువాతి వారే. ప్రాచీనులు కేవలము గూఢజ్ఞులు. పైతాగరసు (Pythogoras) ప్లేటో (Plato) మున్నగువారు గూడ కొంతవర కిట్టి గూఢజ్ఞులే; కాకపోయినను, వారి భావనలలో నత్యధిక భాగము తత్పూర్వగూఢజ్ఞ రహస్యవిధులనుండి గ్రహింపబడినవే యని తెలియుచున్నది. భారతదేశ దర్శనములు (10) రహస్యవేత్తల గవేషణమున పుట్టిపెరిగినవి; ఋషుల యాధ్యాత్మిక సాధనా ఫలితములు దర్శనములందు నిక్షిప్తములై వృద్ధిచెందినవి. అనంతర భారతీయాధ్యాత్మిక యోగ శిక్షణములందు తత్పూర్వ రహస్యజ్ఞుల పద్ధతులు కొంత వరకు స్థిరస్థాపితములైనవి. వైదిక సంప్రదాయ వాస్తవికత యీ చారిత్రక సత్యమునకు చక్కగా సరిపోవును. భారతీయ సంస్కృతీ చరిత్రలో నీవైదిక సంప్రదాయమునకు వేదసత్యమునకు విశిష్టస్థానమున్నదనుట నిస్సందేహము. అందువలన భారతీయ సంస్కృతికి వైదికసత్యసంప్రదాయము పునాది యని రూఢి యగుచున్నది. వేద మందలి విషయము కేవల పాశవిక క్రతు కలాపము కాదు. అందలి సత్య విషయార్థము పురాణసంప్రదాయము మాత్రమే గాక చారిత్రిక యథార్థము.

గవాశ్వసంపద, సంతానపరివారములు, అన్నాహారాదులు, నానా విధ భోగభాగ్యములు, రక్షణాభయములు, శత్రుసంహార సమరవిజయములు, వర్షప్రాప్తి, మేఘముల మాటునను గాఢనిశీథములోను పడిపోయిన సూర్య విముక్తి, సప్తస్రోతస్వినుల నిరంతరప్రవాహము దస్యు, లపహరించిన పశువుల పునర్గ్రహణము మొదలగు లౌకికవరముల

• వీరినే పాశ్చాత్యులు ద్రావిడు లనిరి.

కొఱకే యజ్ఞయాగాదిక్రతుకలాపములు, పూజాపురస్కారము లేర్పడినట్లు స్థూలదృష్టికి కన్పింపవచ్చును. వేదమున నత్యధిక భాగమిట్టి వరముల నుద్దేశించి చేయు దేవతోపాసనాదులకై సృష్టింపబడిన ప్రార్థనామంత్రములే యని స్థూలముగా పరిశీలించు వారికి తోపవచ్చును. కాని యట్టి వారి దృష్టికిగూడ వేదమందక్కడక్కడ నున్నతాధ్యాత్మిక ప్రబోధాంశములు, నుత్కృష్టభావోపేత సూక్తములు, హృదయగ్రాహకములుగా గోచరించుచు విస్మయము గొలుపుచున్నవి. అట్టి యేకదేశములు విరళములని వారి యభిప్రాయమయినను, ఋషుల రహస్యాధ్యాత్మిక జ్ఞానసంపద యిట్టీషణ్మాత్రముగనైన కన్పించుట పక్షాంతరమున ఋషులానాటి సామాన్య ప్రజల మత స్థాయిననుసరించి తమ పరమార్థ విద్యను నిగూఢముగ భద్రపఱచిరనుట కవియే బలమైన యాధారము లగుచున్నవి. ఆ యుద్దేశముతోనే సూక్తములలో నీరెండంశములను సమ్మిళితము చేసిరని చెప్పవచ్చును. సంప్రదాయాగత భాష్య దుర్బోధతాసంగతత్వ సాంకర్యమునకు నిదియే కారణము కానోపును. అట్టియెడ, వారి సామాన్య దృష్టికి గోచరించిన దానికన్న వేదమందంతట నవిరళముగ నత్యధికముగ, నుత్కృష్ట భావనలే కనిపించుచో, బహుసంఖ్యాకములైన ఋక్సముదాయములు, సమగ్రసూక్తములు, నిగూఢ తత్త్వాన్వర్థమునే యనుమతించుచో, యాజ్ఞిక బాహ్య వివరణము లన్నియు గూఢజ్ఞులు సర్వదా వాడునట్టి సంకేతములని రూఢియైనచో, సంపూర్ణ సూక్తములందట్టి గూఢార్థము నిచ్చు విస్పష్ట సూచనలు, స్ఫుటనిర్దేశములున్నచో, పైన పేర్కొనిన వారి యభిప్రాయ మంతయు తలక్రిందగును గదా. ఒకవైపు బాహ్యవాచ్యార్థము మరొకవైపు సాంకేతిక నిగూఢార్థము నిట్లర్థద్వయమును ప్రకటించుచున్న యత్యున్నత పరమ నిగూఢ విషయిక నిగమము మన కనులముందున్నది. గూఢార్థాభిధానమే సంకేత ప్రయోజనము. రహస్య బోధనా జ్ఞానముల తత్త్వమే యిది. బహుశః ఏవో కొలది ఋక్కులు తప్ప ఋగ్వేద మామూలాగ్రము గూఢార్థయుతమే. అయినను వేద బాహ్య వాచ్యార్థము కేవలము నిగరణము మాత్రమే యని త్యజింప నవసరము లేదు. విప్రులు ఋక్కుల నూర్ధ్వ

స్వీన్మంత్రములుగా సంభావించి యుందురు. ఆంతరంగిక విషయము లకే గాక బాహ్యవిషయములకు గూడ నీమంత్రముల నుద్దేశించి యుందురు. కేవలాధ్యాత్మిక నిగమమే యైనచో నాధ్యాత్మిక విషయము లకు మాత్రమే పరిమితమై యుండెడిది. కాని, ప్రాచీన ఋషులు కేవల మాత్మజ్ఞులు మాత్రమే గాక గూఢ మంత్రజ్ఞులునై యుండిరి. వారు సాధించిన యంతశ్శక్తులతో నంతఃఫలములనే గాక బాహ్య ఫలములను గూడ పొందవచ్చునని వారినమ్మకము. సకల మనోరథ సిద్ధికి వాగ్భ వనా శక్తులుపకరించునని వారు నమ్మిరి. దివ్యమానుష ఫలితములకు రెండింటికి నీమంత్రము లుద్దేశింపబడినట్లు వేద ముద్ఘోషించుచున్నది.

(11-1) వేదమందీ గూఢార్థ మెచ్చట నున్నదని ప్రశ్నింతురేమో. మహర్షులు ప్రయోగించిన శబ్దములకు వారి పరిభాషలకు సుస్థిర ప్రసిద్ధ స్పష్టార్థములు చెప్పినపుడే యీ రహస్యవిషయము వ్యక్తమగును. వారి దర్శన సిద్ధాంత మంతటికి మూలస్తంభముల వంటి కీలక శబ్దములకే సూత్రము ప్రత్యేకముగ వర్తించును. అట్టి శబ్దములలో నత్యంత ప్రధానమైనది 'ఋతము' (సత్యము). ఇది ఋషుల తత్త్వాన్వేషణ ప్రధాన లక్ష్యము — ఆధ్యాత్మికాంతస్సత్యము. దివ్యసత్యము, ఆత్మసత్యము, వస్తుసత్యము, జగత్సత్యము, ప్రాణికోటిమాటున నున్న సత్యము, వస్తుకోటి చాటున నున్నసత్యము: — అత్యంతో త్కృష్టమైన యీ 'ఋత'శబ్దమునకు భాష్యకారుడు కర్మకాండకనుగుణ మైన వ్యాఖ్యానము చేయుచో తనయిచ్ఛానుసారము యథావసరముగ సత్యమనియు, యజ్ఞమనియు, జలమనియు, పోయినవాడనియు, తుద కన్నమనియు నానార్థములు చెప్పెను. ఇట్లొకశబ్దమునకే పలురకము లుగ తోచిన యర్థములు చెప్పి వేదవిషయార్థములకు నిశ్చితత్వము, దృఢ ప్రామాణ్యము లేనట్లుజేసిరి. వేదమునంతటిని కేవల కర్మకాండ మంత్రా నుష్ఠాన పరంపరగా వివరించుటయే పరమవిధిగా తలపోయక సర్వత్ర యీ 'ఋత' శబ్దమున కొకే సముచిత సుస్థిరార్థమును చెప్పినచో నద్భు తమైన యొక యపూర్వ స్పష్ట ప్రతిపత్తి యేర్పడును. తక్కిన శబ్దము లకు నీపద్ధతినే యవలంబించినచో, ప్రతిమాటకు సాధారణ సరళ సహజ

ప్రసిద్ధార్థమునే సర్వత్ర సుస్థిరముగ నవిరుద్ధముగ జెప్పినచో, వేదమందగ్నిని 'క్రతుర్న ఎది' యన్నప్పు డావాక్యమునకు నిస్సంశయముగ నాధ్యాత్మికార్థము వర్తించునటులే 'శవః' 'క్రతుః' మున్నగు ముఖ్యమైన మాటల కన్నిటికిని సర్వత్ర నాధ్యాత్మికార్థము నామోదించినచో, పైన పేర్కొనిన యద్భుత సత్ఫలితము వేయిరెట్లు స్పష్టముగ, విశాలముగ, సర్వానువర్తిగ గోచరించును. అంతేగాక వేదమందెల్లెడల కన్పించు సూచనలను, మహర్షుల సంకేతములలోని యంతరార్థములను స్పష్టప్రతిపాదనలను జాగ్రత్తగా ననుసరించినచో, వేదములో మాటిమాటికి కానవచ్చు వృత్రశక్తి, వృత్రయుద్ధము, వృత్రవధ, పణులు, మున్నగు దస్యులయొదనుండి గవాపస్సూర్యులను మఱల స్వాధీనము చేసికొనుట మొదలగు భావ గర్భిత కాల్పనికోపాఖ్యానముల స్వరూపములను గూడ మహర్షుల సంకేతానుసారమే వివరించినచో, ఋగ్వేదమంతయు నిగూఢాధ్యాత్మిక సిద్ధాంతాఖ్యాన మయముగ గన్పించుట తథ్యము. అన్యప్రాచీన దేశములందు గూడ మంత్రజ్ఞులు గూఢ విజ్ఞానమును కొంత వెలువరించిరి. కాని, యివి వేదములందు మాత్రమే నేడు ప్రత్యక్షముగ మిగిలి యున్నవి. ఋషులీ విద్య యంతయు నొక యున్నతోద్దేశముతో నిబిడముగ భద్ర పఱచినప్పటికిని మన కసలు కానరానట్లు చేయలేదు. చక్కగా చూపు సారించినచో నా యాచ్ఛాదనము మటుమాయమై రహస్యార్థము సువిదితమగును.

(12-1) వేదమం దనేక ఋక్కులలో, పెక్కు సూక్తములలో పైత మీగూఢార్థము వ్యక్తమగుచున్నది. వేద భాషా స్వరూపము నిగూఢమైనదనియు, దానిలో నొక యంతరార్థ మున్నదనియు, సహేతుకముగ నిరూపింపవచ్చును. ఋషి యగ్నినిగూర్చి—

"రాజంతమధ్వరాణాం గోపామృతస్య దీదివమ్ ।
వర్ధమానం స్వేదమే" ॥ (1-1-8)

అనగా, "సత్యమును గుప్తముగా రక్షించుచు స్వస్థానమందు ప్రకాశించుచున్నవాడ"నియు, మిత్రావరుణాది దేవతలనుగూర్చి 'సత్య'

స్ఫూర్తులు, 'సత్య' పోషకులు 'సత్య' గర్భుల నియును. వివరించుట యాధ్యాత్మిక కవుల మాట తీరని స్పష్టమగును. ఇట్టి వాక్యముల నుపయోగించు పట్టున నాఋషులు లౌకిక విషయార్థముల యంతస్సత్య మును గూర్చియే యాలోచించుండిరనుట గూడ ఋజువగుచున్నది. ఆ నిగూఢ సత్యమునే వారన్వేషించిరి. మహర్షు లామంత్రించినది పంచభూతములందొకటిగా నెరిగిన ప్రకృతిశక్తియగు లౌకికాగ్నిగాని, యజ్ఞయాగాదిక్రతువులలో ప్రజ్వలించు నగ్నిగాని, కేవల మట్టి యగ్నుల నుద్దేశించిన యధిష్ఠాన దేవతగాని, కాదు.

"చోదయిత్రీ సూనృతానాం చేతంతీ సుమతీనామ్।"

(1–3–11)

"మహో అర్ణః సరస్వతీ ప్ర చేతయతి కేతునా।
ధియో విశ్వా వి రాజతి ॥" (1–3–12)

అని సరస్వతినిగూర్చి, "సత్యవాక్కులను ప్రచోదించు నది, ఋత ప్రబోధము గావించునది, భావనాసమృద్ధ చైతన్యమును ప్రబోధించునది, మహోర్ణవము నెఱుకపఱచునది, మనచిత్తములను ప్రకా శింప జేయునది" యని వర్ణించినపుడు, ఋషి స్తుతించినది సామాన్య లౌకిక నదీదేవత నొకదానిని కాదు. అది యొక ప్రచోదక శక్తి, ప్రచోదనా ప్రవాహము. సత్యవాణి, మన చిత్తమును తేజోవంతము గావించునది, పరమ సత్యము నంతర్జ్ఞానమును, మనలో నెలకొల్పు నది. దేవతలు వారివారి యాధ్యాత్మిక ప్రవృత్తులలో సుస్థిరముగా వెలయుచుందురు. వేదమందు యజ్ఞ మంత్రప్రవృత్తికి బాహ్య చిహ్నము; మానవ యజమానునకు దేవతలకు మధ్య జరుగుచున్న యంతర్వినిమయమే యజ్ఞము. యజమానుడు తనకు చెందిన దానిని దేవతల కర్పించును, దానికి ప్రత్యుపకారముగా దేవత లతనికి, గోగణ మనగా తేజస్సంపద, నశ్వము, లనగా శక్తి సంపదను. తమ శక్తులైన పణి వృత్రాది దస్యులతో పోరాడుటకు పరివారముగా దృఢ

వీరుల నా సమరమందు విజయమును, ప్రసాదింతురు. "యుద్ధాశ్వములతో నైనను లేదా మానుషాతీత వాక్శక్తితో నైనను పైతన్యవంతుల మగుదముగాక" యని ఋషి స్తుతించినప్పుడు దానిలో గూఢార్థ ముండి తీరవలెను: కాదేని యా వాక్యములు పూర్తిగ యసంబద్ధములే యగును. గూఢార్థము నిట్లు స్పష్టముగా వ్యక్తముగావించు ఋక్కులు, సూక్తములు వేదమం దంతట ననంఖ్యాకము లున్నవి. వేదార్థ సత్యస్వరూపమును మఱుగుపఱచు యాజ్ఞిక బాహ్యార్థమును నిరాకరించి యత్యంత నిగూఢ సత్యార్థమును ప్రకటించునవి యట్టి ఘట్టములు. "ఊర్ధ్వ స్వర్లోకమందు మనకొఱకు మానవార్థముల నమర్త్యులలో ధీశక్తి పోషించెను. అది తనంతట తానే నానారూప సంపదల ననగా యజమానుడు కోరు (14) పలురకములైన భోగ భాగ్యములను, గవాశ్వములు మున్నగు వానిని ప్రసాదించు కామధేను"వని ఋషి వర్ణించి నపుడా సంపదలు లౌకికములు కావనుట విదితమే, అవి మంత్రమునందు రూపుదాల్చిన ధీశక్తి ప్రసాదములే గాని వేరేమియు గావు. అదియే బృహత్స్వర్లోకమునందు మానవార్థముల కమర్త్యులలో పుష్టినిచ్చు ధీశక్తి. అంతర్యజ్ఞకలాపములవలన నొకవైపు యజమానుడు దేవతలనుండి దేదీప్య మానవ సంపదలను పొందుట, మఱొకవైపు మానవునకు దివ్యత్వ సిద్ధి నిర్దేశింపబడుచున్నది. అవశ్యము గుప్తముగావింపబడిన యీ 'నిణ్యావచాంసి, కవయేనివచనా' యని వర్ణింపబడిన రహస్యములను గ్రహింపగలవారికి వేదార్థ సత్యము చక్కగా బోధ పడును. దివ్య సోదరీద్వయమగు నుషావిభావరులను, మన నిష్పన్న కార్యములను యజ్ఞరూపమున నేయునట్టి సొగసుసాలెతలతో పోల్చిరి. ఈ వర్ణన గూఢార్థోపేత మనుట స్పష్టము. యజ్ఞమునకు, 'గో' శబ్ద గూఢార్థమునకు, యజమానుడు కాంక్షించు సంపదలకు, నాధ్యాత్మికపరమైన రహస్యార్థ మున్నదని చెప్పుట కిది చక్కని యుదాహరణ మగును,

(15-1) రహస్యార్థ గోపనము ఋషుల కత్యవసర మగుటవలన తగిన పరిభాషలను సంకేతములను వాడవలసి వచ్చినది. దానికొఱకు

మహర్షులు ద్వ్యర్థ ప్రతిపాదనా సమర్థములైన శబ్దములను ప్రయోగించిరి. అనేకార్థ ప్రతిపత్తిగల శబ్దములు మెండగుటవలన సంస్కృతభాషయందీ పద్ధతి ఋషులకు సాధ్యమైనది. ఆంగ్లభాషలోనికి దీని యనువాద మసాధ్య మగుట కిదియే కారణము. అట్టిశబ్దములలో నొకటి 'గో' శబ్దము. ఈ మాటకు 'కాంతి', లేక 'కాంతికిరణమ' ని యర్థము. 'ఆవ'ని మఱొక యర్థము. ఈ 'గో'శబ్దము కొందఱు ఋషుల నామధేయములందు గాన్పించును. ఉదాహరణమునకు గౌతముడు తేజోమయుడు, గవిష్ఠిరుడు-తేజస్సునందు స్థిరముగనున్నవాడు, వేదములోని గోవులు సూర్యగోగణము. గ్రీకు పురాణగాథలలో గూడ సూర్యకిరణములు సత్య విజ్ఞాన తేజములకు సుప్రసిద్ధ సంకేతములుగ కన్పడు చున్నవి. కొన్ని ఘట్టములం దనివార్యముగ స్పష్టమగు నీ యర్థమునే యనుస్యూతముగా సర్వత్ర యనువర్తింప జేసిన చో నద్భుత సముచితార్థము వ్యక్తమగును. యజ్ఞకార్యమందు ప్రధాన పదార్థము 'ఘృతము', (15) దీనికి వాచ్యార్థము వెన్నకాచిన నేయి. ఈ 'ఘృత' శబ్దమునకు మూలమైన 'ఘృ' ధాతువునకు దీప్తి యని యర్థము. పెక్కు ఘట్టములందు 'ఘృత' శబ్ద మీయర్థమునందు ప్రయోగింపబడినట్లు కన్పించును. స్వర్గాధిపతి యగు దేవేంద్రుని యశ్వములను 'ఘృతస్నుః' (5-77-3) (9-86-45) (10-122-6) అని వర్ణించిరి. ఇచ్చట నీ వాక్యమునకు 'దీప్తిని స్రవించునవి' యను నర్థము యుక్తముగ నున్నది. ఇంద్రాశ్వములు పరుగిడుచుండగా వాని గిట్టలనుండి 'నేయి' కారుచున్నదని యర్థము చెప్పుట యుక్తమూగా కన్పింపదు. • అయినను, యజ్ఞమున కా యశ్వములు విచ్చేయునప్పు డవి

• సాయణుడు పెక్కుచోట్ల ఘృత శబ్దమునకు 'దీప్తి' యని యర్థము చెప్పినప్పటికిని యీ సందర్భములో దానిని 'జల'మని నిర్వచించును దివ్యాశ్వము లలసటజెంది యమితముగ చెమర్చుచుండెనని సాయణుని యూహ కావచ్చును. ఈలాగుననే ప్రకృతిశక్తి పరముగా నిర్వచించు వ్యాఖ్యాత "యింద్రుడు గగనాధిపు డగుటవలన నా ప్రాచీనకవి (ఋషి) యింద్రాశ్వముల స్వేదమే వర్షమని నమ్మెనని" వాదింపగలడు.

స్వీకరింపవలసిన హవిర్భాగ ధాన్య వర్ణనలో నీ 'ఘృతస్ను' అను వాక్యమునకే "నేయి కారుచున్న" యను నర్థము కొంత యోగ్యముగనే కన్పించును గనుక నీ 'ఘృత'శబ్దమునకు వేదయజ్ఞ పరిభాషలో రెండర్థ ములు గలవని స్పష్టమగుచున్నది. భావనను, దానిని వ్యక్తమునావించు వాక్కును ఘృతముతో (అనగా నిర్దుష్టము నిర్మలము నైన వెన్న కాచిన నేతితో) పోల్చి సంకేతము గావించిరి. "ధియం ఘృతాచీం" (1-2-7) అను వాక్యమునకు ప్రకాశించు భావన లేక భాసుర ప్రజ్ఞ యని యర్థము చెప్పవచ్చును. అగ్నిపరమైన సూక్త మొకటి యద్భుతమైనది కన్పించుచున్నది. అందగ్నిని 'ఘృతప్రుషా మనసా' అని పేర్కొనిరి. సాయణుడు దీనికి 'ఘృతమును స్రవించు మన'స్సని యర్థమిచ్చెను.

"నరాశంసః ప్రతిధామాన్యఞ్జన్ తిస్రోదివః ప్రతిమహ్నాస్వర్చిః।
ఘృతప్రుషా మనసా హవ్యమున్దన్ మూర్ధన్యజ్ఞస్య సమనక్తు దేవాన్॥" (2-3-2)

సాయణ భాష్యానుసారముగ నాబుక్కునకు, "యజ్ఞ పురోహితుడైన యో యగ్నీ! ఘృతమును (నేతిని!) వర్షించు మనస్సుతో తడుపుము. (ఆసనములను లేక, భువనములను) స్థానముల నొక్కొక్కరి కొక్కటి చొప్పున మూడు స్వర్గములను ప్రత్యక్షము గావింపుము; దేవతలను సాక్షాత్కరింపుము" • అని తాత్పర్యము. దీని భావ మేమిటి? నేతిని వర్షించి దేవతలను గాని స్వర్గత్రయమును గాని యే పురోహితుడైన నెట్లు ప్రత్యక్షము గావించును? కాని సంకేతగూఢార్థము నంగీకరించినచో దీని సముచితార్థము స్పష్టమగును, 'ఘృతప్రుషా' అను వాక్యములో 'నిర్మలోజ్జ్వలభావనలను ప్రసరించునది' ని ఋషిభావము. ఆ యజ్ఞ పురోహితుడు కేవలము మానుష మాత్రుడు గాడు. ఆ యగ్ని కేవలము లౌకిక యజ్ఞాగ్నియు గాదు. ఆ పురోహితుడైన యగ్ని నిగూఢ కవి

• ఈ ఘట్టమునకు కేవలము వాచ్యార్థము ననుసరించి సాయణు డీ యర్థ మును చెప్పియున్నాడు.

క్రతువు; అది యంతర్జ్వాల; అనగా నిగూఢమైన దహ్యనశక్తి; ప్రబుద్ధమై
ప్రకాశించుచున్న యాత్మజ్ఞానశక్తి. దాని ప్రవృత్తి విశుద్ధకృషి; (16) ఈ
శక్తితో నట్టి కృషివలన మూడు స్వర్గసీమలు, త్రిభువనములు (సత్యము
యొక్క మూడూర్ధ్వతలములు) ప్రత్యక్షమగును. ఋషులు ద్రష్టలు.
జ్ఞానులను విషయము మఱువరాదు. వారు దివ్యజ్ఞులు. తపోధ్యానము
లవలన వారికి దివ్యదృష్టియందివి ప్రత్యక్షములైనవి. దానిని సంకేత
ప్రతిరూపములతో చిత్రించిరి. వారి యభ్యాసానుభవములలోనో లేక
తత్పూర్వమో యా ఋషుల కీప్రతిరూపముల సాంకేతిక లక్షణములు
సాక్షాత్కరించి యుండనోపును. దానికి నిగూఢ స్థూలరూపముల
నొసంగి ఋక్కులందు ప్రదర్శించిరి. అందువలననే యంతఃప్రజ్ఞను.
దాని సాంకేతికోపగమన ప్రతిరూపమును అనగా. నొకవైపు 'విశుద
దీప్త ధారను' మఱొకవైపు యనుభవప్రాప్తికై యంతరాత్మ సమర్పణ
మందు దివ్యపురోహితునిచే గావింపబడిన 'ఘృతాహవనము' నేకపద
మున సంగ్రహించి వర్ణించుట వారికి సాధ్యమైనది. పాశ్చాత్యుల
బుద్ధి కిది వింతగా కనిపించును; కాని. భారతీయ సంప్రదాయముల నను
సరించుచు తపోధ్యానముల నభ్యసించి దివ్యదృష్టి పొందిన వారి కిది
విదిత మగును. గూఢజ్ఞులందఱు తఱచుగా వారి యున్నతభావాభ్యాసాను
భవముల నిజులనే సాంకేతిక ప్రతిరూపములతో ప్రదర్శింతురు. వారు
లౌకిక విషయార్థములను, సంఘటనలనే, గాక తమ బాహ్యస్థూలస్వరూ
పములను, బాహ్యజీవితానుభవములను, సంఘటనలను, పరిసరముల
నన్నిటిని, గూడ నంతస్సత్య యాథార్థ్యములకు సంకేతములుగనే గ్రహిం
తురు. అందువలన ప్రతివిషయమును దాని సాంకేతిక ప్రతిరూపము
యొక్క సాహచర్యముతో నైక్యముగావించి సులభముగా గ్రహింప
గలిగిరి. వారికిది యనుకరణముగ నలవాటాయెను.

(16-1) ఈ వైదిక సత్యమును గుర్తించిన యెడల వేదశబ్ద
సంకేతములన్నిటికి నిజులనే యర్థమును వివరింపవలయు ననుట నిర్వి
వాదమే యగును. వేదమందు 'గో' శబ్దము 'వెలుగు' నకు సంకేత
మయినట్లనే యందలి యశ్వము. శక్తికి, నాత్మబలమునకు, తపశ్శక్తి

కిని, సంకేతమయినది. ఋషి "గోవుముఖ్యమైయున్న యశ్వరూపమును" (లేదా, అశ్వసమూహమును, లేక, అశ్వసంపదను), "గోఅగ్రయా అశ్వావత్యా"-(1-53-5) వరముగా కోరినపుడు "కొన్ని గోవులు ముందునడుచుచున్న యశ్వసమూహమ"ని కొందరు వ్యాఖ్యాతలు చెప్పు నిర్వచన మసంబద్ధము నసంగతము నసమంజసము నగును; తేజస్సుచే నడిపింపబడు నాధ్యాత్మిక శక్తినివహమును ఋషి కాంక్షించుచున్నాడు! "గోకిరణములచే పురోగమింపబడు నశ్వశక్తుల" ని దానిని వివరింపనగును, (17) • పణులు చాటునదాచిన గవ్యమును (అనగా, తేజఃకిరణములను) మరల స్వాధీనము చేసికొనుట నొకసూక్తమున వర్ణించినట్లే, మఱొక సూక్తములో ఋషి యశ్వములను (అనగా శక్తిసముచ్ఛయమును) కోరుచున్నాడు. ఇట్లే కొన్ని సందర్భములలో తన బలగమునకై వీరులను కోరుచున్నాడు. ఒక్కొక్కసారి తాను కాంక్షించు దానిని 'సువీర్యమ'ని సంకేతరహితముగ పేర్కొనును. కొన్నిచోట్ల సత్యవిషయమును సంకేతమును రెండింటిని మేళవించును. ఈ తీరుననే ఋషులు పుత్త్రిలను, సంతతిని (అపత్యమును) కాంక్షింతురు. వారు దేవతలను ప్రార్థించు నైశ్వర్యములలో నిదియు నొక యంశము. కాని యిందులోగూడ నొక యంతరార్థము కనిపించుచున్నది. క్రింద నుదహరించిన కొన్ని ఘట్టములలో పుత్త్రోత్పత్తి స్పష్టముగా నొక యంతశ్శక్తి జననమునకు సంకేతమని విదితమగుచున్నది: "అగ్ని స్వయముగా మనకు పుత్త్రుడై జన్మించుచున్నాడు; అగ్ని యజ్ఞమున పుట్టిన సుతుడు; విశ్వాగ్నిగా తన పితరులకు జనకుడు; సత్సంతానయుక్తార్థములకు సోపానము లమర్చినపుడే యున్నత సత్యలోకములకు మార్గము సృష్టింపగలము (లేదా, కనుగొనగలము)". అంతేగాదు 'సలిలము'. 'ఉదకములు' అను మాటలుగూడ వేదములో సంకేత ప్రయుక్తమైనవి. 'సలిలం అప్రకేతం' అనగా. నిశ్చైతన్య సముద్రము, చీకటి సముద్రము (దేవత్వము విలీనమైయున్న జడాబ్ధి) నుండి స్వమహత్త్వమువలన

• మఱొక సందర్భమున మహాశయులైన యార్యులను వర్ణించు నెడ వాడిన 'జ్యోతిరగ్రాః' అను వాక్యముతో దీనిని పోల్చవచ్చును.

దివ్యత్వము రూపు దాల్చుచున్నది. దీనినే 'మహోఽర్ణః' అనగా, మహాసముద్రమని గూడవర్ణించిరి. మఱొక సూక్తములో "సరస్వతి తన యంతర్జ్ఞానకిరణములతో (ప్రచేతయతి కేతునా) నూర్ధ్వసలిలమును మనకు గోచరింపజేయును" అని చెప్పిరి. వేదమందు పేర్కొనిన సప్తస్రోతస్విను లపాతముగా నుత్తరహిందూదేశమున నున్న నదులని యూహింతురుగాని, వేదములో నవి స్వర్గవిభూతులనియు, సత్యము నెరిగినవనియు చెప్పియున్నారు. పరాశరమహర్షి "సలిలములందు వసించు జ్ఞానమును విశ్వప్రాణమును" వర్ణించియున్నాడు. వృత్రుని వధించి యింద్రుడు సలిలవిమోచనము గావించియున్నట్లు వేదమం దెడ నెడ వివరింపబడినది. అట్టియెడ నీజలములు సైతము స్వర్గమునుండి కుఱియు వర్షమే (ఋతధారలే) యగును. ఈ జలములే సప్తస్రోతస్వినుల ప్రవాహము. వేదమునందు బహువిధములుగా ప్రతిపాదింపబడిన యీ సలిలవిమోచనము (18) సంకేతగర్భితమని స్పష్టమగుచున్నది. దీనితో బాటంగిరసులు దేవతలతోకలిసి తమోమయపర్వత గుహలో రహస్యముగ బంధింపబడి యున్న సూర్యుని, గోవులను, సూర్యకిరణములను, సూర్యలోకమును (స్వః) కనుగొని విముక్తి గావించిన గాఢగూఢ రహస్యార్థ సంకేతమే యగును. సూర్యసంకేతము సర్వత్ర సర్వదా యూర్ధ్వతేజస్సునకు, సత్యజ్ఞానమునకు, ముడివడియున్నది. "అవర సత్యము విలీనమైయున్న పరమ సత్యమునందు సూర్యాశ్వములను కాడినుండి యూడదీయుదురు", అని చెప్పినప్పుడు సూర్యసంకేతము స్పష్టముగా కనిపించుచున్నది. పరమపవిత్రమైన గాయత్రీ మంత్రములో మన ధీశక్తిని ప్రచోదితము గావింపుమని సూర్యపరంజ్యోతిని ప్రార్థింతురు. అటులనే యితరత్ర వేదములో గోవులను హరించు దోపిడిగాండ్రను వృత్రులని దస్యులని పేర్కొనిరి. మామూలు ధోరణిలో వ్యాఖ్యాతలు వీరి నార్యశత్రువులని ద్రావిడులని వివరించిరి. ఇది పొరపాటు, వృత్రుడు తేజస్సును, (గోవులను, సలిలమును) పరమసత్యము, నూర్ధ్వ చైతన్యము నాచ్ఛాదించి రహస్యముగా తన స్వాధీనమందుంచుకొను రాక్షసుడు. ఈ నీచకృత్యముల నొనగూర్చునట్టి శక్తులే వృత్రులు,

దస్యులు, (దొంగలు, విధ్వంసకులు). ఇవియే తమశ్శక్తులు. ఇవి సత్యజ్ఞానము నన్వేషించు వారికి ప్రబల విరోధులు. స్థూల వాచ్యార్థములను నిరాకరించి యంతర్నిగూఢార్థమును వెల్లడించు నిట్టి సూచనలు వేదమందు పెక్కు ఘట్టములలో కన్పించును.

(18-1) అయిదవ మండలములో నొక సూక్తమందు సూర్య సంకేతమునకు సంబంధించిన ఋక్కొకటి యత్యంత సాభిప్రాయముగ కన్పించుచున్నది: వైదిక విప్రు లత్యంత నిగూఢ సంకేత నిపుణులను విషయమునే గాక, తదనంతర ముపనిషద్ద్రష్టలు ఋగ్వేదము నవగాహనము చేసికొనినట్టి పద్ధతిని సహిత మీ ఋక్కు నిరూపించుచున్నది:

''ఋతేన ఋతమపిహితం ధ్రువం వాం సూర్యస్య యత్ర
విముచన్త్యశ్వాన్ ।
దశ శతా సహ తస్థుస్తదేకం దేవానాం శ్రేష్ఠం వపుషా
మపశ్యమ్ ॥ (5-62-1)

"సూర్య రథాశ్వముల కాడిని వదల్చునపుడు పరమసత్యము మఱొక సత్యముచే పిహితమై కన్పించుచున్నది. దశశతము లేకమై నిలబడియున్నవి; తదేక మదియే అత్యంతోత్కృష్టమైన దివ్యరూప దర్శన మైనది" అని యీ ఋక్కు తాత్పర్యము. ఈశోపనిషత్తు సందీ భావమునే, యీ నిగూఢ పరిజ్ఞానమునే, యీ యుపనిషద్ద్రష్ట స్వానుభవానుసారముగా మఱొక విధమున ప్రకటించెను. (19) సూర్యసంకేతమునే కీలకముగ నుంచుకొన్నప్పటికిని, యర్థనిగూఢత లేకుండునట్లు భావమును వివరించెను :

''హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం ।
తత్ త్వం పూషన్నపావృణు సత్యధర్మాయ దృష్టయే ।
పూషన్నేకర్షే యమ ప్రాజాపత్యవ్యూహరశ్మీ న్సమూహ।

తేజో యత్ తే రూపం కల్యాణతమం తత్ తే పశ్యామి।
యోఽసా వసౌ పురుష స్సోఽహమస్మి ॥"

"సత్యముఖము హిరణ్మయ పాత్రముచే పిహితమైనది. హే పూష! ఆ మూతను భేదించి సత్యధర్మమును చూడనిమ్ము. హే పూష! (పోషించువాడా!) ఏక ఋషీ! ఓ యమ! ఓ సూర్య! ప్రాజాపత్య! నీ కిరణనివహమును సమీకరించి వ్యూహము గావింపుము. కల్యాణతమమైన తేజోరూపము కనిపించుచున్నది. నేనే యా పురుషుడనై యున్నాను, అతడే నేను. (సోఽహమస్మి)". ఇచ్చటచెప్పిన హిరణ్మయపాత్రమే (ఆచ్ఛాదనము) ఋక్కులో పరమసత్యమును పిహితముగావించు మఱొక సత్యమని పేర్కొనబడిన యవరసత్యము. వేదములో చెప్పిన యుత్తమోత్తమ దివ్యస్వరూప ముపనిషత్తులోజెప్పిన కల్యాణతమ తేజోరూపము; బాహ్య తేజస్సుల నన్నింటిని మించిన పరంజ్యోతి; ఉపనిషత్తులోని 'సోఽహమస్మి' యను మహామంత్రమే వేద ఋక్కులోని 'తదేక' మను వాక్యము; ఋక్కులో "దశశతము లేకమై నిలుచుట" నుపనిషత్తులో "సత్యధర్మదర్శనార్థము సూర్యుని ప్రార్థించిన కిరణసమూహ వ్యూహ సమీకరణము" (సాయణుడుగూడ, "దశశత"మను వాక్యమును "సూర్యకిరణముల"ని స్పష్టముగా వివరించెను.) వేదములో సర్వత్ర. నుపనిషత్తులలో నెడనెడ నుడివినట్లే యీ ఋక్కులలో నుపనిషద్వాక్యములలోను, సూర్యుడు పరమసత్య విజ్ఞాన దివ్యస్వరూపము. సూర్యకిరణములు సత్యజ్ఞానమునుండి ప్రసరించు తేజోరశ్మి. వేదమం దిట్టిఘట్టము లనేకము లున్నవి. మధ్యయుగమునాటి క్రతుకర్మ వ్యాఖ్యాత కేవలము తన యపార పాండితీ ప్రకర్షతో నవగాహన చేసికొనలేని సనాతన వైదిక సత్యార్థ రహస్యముల నుపనిష ద్ద్రష్టలు గ్రహించి రను విషయము దీనినిబట్టి స్పష్టమగుచున్నది. అత్యంత విభిన్న దృక్పథముగల యాధునిక పాశ్చాత్య పండితులకంటెను మిన్నగా నుపనిషద్ద్రష్టలు వేదరహస్యములను తెలిసికొనిరను విషయముగూడ దీనివలన దృఢియగుచున్నది.

(19-1) వేదాంతర్నిగూఢార్థమును తెలిసికొనగోరినచో నందున్న యాధ్యాత్మికార్థ వచనములను సర్వత్ర సూటిగా వాని ప్రసిద్ధార్థముననే గ్రహింపవలెను. (20) 'ఋత' శబ్దమునకు సర్వత్ర తప్పనిసరిగా సత్యమను నర్థము నిచ్చునట్లే 'ధీ' శబ్దమునకుగూడ సర్వదా సర్వత్ర దాని ప్రసిద్ధార్థము 'భావన' (ధిషణ)యే యని యెఱుగనగును. ఈ 'ధీ'శబ్దము గూడ వేదసూక్తములలో పదేపదే విరివిగా వాడబడియున్నది. లౌకిక సంస్కృతములో సామాన్యముగా 'ధీ' 'బుద్ధి'శబ్దములను సమానార్థకములుగా వాడుదురు. కాని, 'బుద్ధి'శబ్ద మీ యర్థమునందు వ్యవహారములోనికి చాలకాలము తరువాత వచ్చినది. 'బుద్ధి'శబ్ద వ్యుత్పత్త్యర్థము, బుధ - అవగమనే, మతి - అవబోధనము - ప్రజ్ఞ. 'ధీ' శబ్దమునకు బహువచనము 'ధియః' అనగా భావనలు. దీనికన్నినంక నతివిచారకరమైన విషయము, సామాన్యవ్యాఖ్యాతలు వేదములో నీ 'ధీ' శబ్దమునకు 'బుద్ధి' యను నొకయర్థమునే గాక తమకుతోచినట్లు, జలము, కర్మ, యజ్ఞము, అన్నము, మొదలగు పలురకములైన యర్థములను చెప్పుదురు. కాని యీ వేద గూఢసత్యాన్వేషణమునందు సర్వదా సర్వత్ర యీశబ్దమునకు లౌకికసంస్కృతములో దానికి సహజ సాధారణముగా సమానార్థమైన 'బుద్ధి' యను నర్థమునే గ్రహించినప్పటికి నెట్టి ఫలితము లభించునో పరిశీలింపనగును. ఇట్టిదే 'కేతు' శబ్ద మొకటి. దీనికి సర్వసామాన్యార్థము 'కిరణము'. కాని, సంస్కృత భాషలో నా శబ్దమునకు, శేముషి, యవధారణ, జ్ఞానోపలబ్ధి యను నర్థములుకూడ చెప్పుటకు వీలున్నది. అయినప్పటికిని వేదములో నీ శబ్దమును వాడిన సందర్భముల నన్నిటిని పరిశీలించినచో సర్వత్ర దీనికి 'జ్ఞానరశ్మి' లేక 'అంతర్ జ్ఞాన కిరణ"మను నొకేయర్థము చెప్పదగును. ఉదాహరణమునకు —

"మహో అర్ణ స్సరస్వతీ ప్రచేతయతి కేతునా" (1-3-12) అనగా "సరస్వతి (కేతునా) యంతర్జ్ఞాన కిరణముచే మహోదకములను మన కెఱుకపఱచు"నని చెప్పినప్పుడైనను

"అబుధ్నే రాజా వరుణో వనస్యోర్ధ్వం స్తూపం దదతే పూతదక్షః ।
నీచీనాః స్థురుపరి బుధ్న ఏషామస్మే అంతర్నిహితాః కేతవః స్యుః"॥ (1–24–7)

"ఊర్ధ్వమందున్న పరమమూలమునుండి క్రిందికి ప్రసరించు (కేతువులు) కిరణములు" అని వర్ణించినపుడైనను, 'కేతు' శబ్దమునకు కిరణములను నర్థమే సమంజసమగును. సూర్యకిరణములు సత్యజ్యోతి రశ్మిసంకేతమైనట్లే, యీ 'కేతువులు' (కిరణములు) గూడ నంతర్జ్ఞాన రశ్మి సంకేతమేయగును. 'క్రతువను' మాటకు సామాన్యార్థము కర్మ, కార్యము, యజ్ఞము. కాని, యీ శబ్దమునకు వైదగ్ధ్యము, ప్రభావము, ధారణాశక్తి (ధీశక్తి) యను నర్థములున్నవి. వేదమందు ప్రధానముగా నీ శబ్దము 'కార్యసంకల్పమును నిశ్చయించు ధీశక్తిని' (ప్రభావమును) తెల్పును. వేదనిగూఢార్థమును గ్రహించుట కీయర్థమునే సర్వత్ర చెప్ప వలెను. అగ్ని 'కవిక్రతువు'. దీని కర్థము జ్ఞానదృష్టితో సంకల్పించు శక్తిగల వాడు; 'క్రతుహృది' యనగా 'హృదయమందు జ్ఞానధారణాశక్తి గలవాడు'.

తుదకు వేదమందడుగడుగున ప్రయుక్తమైన 'శ్రవ' శబ్దమును గమనింతము. దాని సామాన్యార్థము 'యశస్సు', లేదా 'విశ్రుతి'. అయి నను వ్యాఖ్యాత లీశబ్దమునకు కొన్నిసందర్భములలో 'హవిస్సు', "అన్న మ"నిగూడ యర్థము చెప్పుదురు. ఈ యర్థము లందేదియును సర్వత్ర సాభిప్రాయముగగాని, సముచితముగ గాని కన్పించదు. 'శ్రవ'శ్శబ్దము నకు వ్యుత్పత్తి ధాతువు 'శ్రు' - శ్రవణే. దీని యర్థము. 'విను', వినెడి (21) 'చెవి' 'సూక్తము', 'స్తోత్రమ'ను నర్థములందుగూడ వాడబడుచున్నది. సాయణుడు కూడ నీ యర్థముల నంగీకరించి యున్నాడు. కాన నీ శ్రవ శ్శబ్దమునకర్థము వినబడిన విషయము, లేదా వినబడిన దానివలన లబ్ధ మగు జ్ఞానమని దృఢమగుచున్నది. ఋషులు తాము 'సత్యశ్రుతులమ'ని

చెప్పుకొనిరి, వారికి లభ్యమైన జ్ఞానమును శ్రుతియని చెప్పిరి. గూఢార్థావగాహనమున నీ శ్రవశ్శబ్దమునకు 'దివ్యప్రబోధము, లేదా దివ్యప్రబోధితజ్ఞానమని' చెప్పనగును. ఈ యర్థము వేదమందు సర్వత్ర సముచితముగ కన్పించుచున్నది. ఋషి యీ 'శ్రవాంసి' వాక్యమును ప్రయోగించినతావున నది 'పైకి కొనిపోఁబడుచున్నది. క్రిందికి తీసికొనిరాఁబడుచున్నది' యని వర్ణించినపుడు దాని యర్థము 'హవిస్సు', 'యశస్సు', 'అన్నమ'ని చెప్పుట యసంగతమగును. అట్లు ఋషి పేర్కొన్నది 'దివ్యప్రబోధ'మేయైనయెడల, తాత్పర్యము సాభిప్రాయముగను సముచితముగను కన్పించును. దివ్యప్రబోధము సత్యాభిముఖముగ పైకి పోవును; మానవుని కా సత్యమును క్రిందికి ప్రసరింప జేయును' ఈ వివరణాపద్ధతిని సర్వత్ర ప్రయోగింపనగును. పై యుదాహరణములనుబట్టి వేదగూఢార్థము నవగాహనము చేసికొనుటకీ పద్ధతే యుత్తమ మార్గమని తెలుచున్నది.

(21.1) వేదాధ్యయనమం దీపద్ధతిననుసరించుటవలన మనకువిదితమగు రహస్యములు సర్వత్ర గూఢజ్ఞులు సహజముగ నన్వేషించు విషయములే. నిసర్గ భారతీయ సంస్కృతీ పరిణతినిగూర్చి మనము ప్రతిపాదించిన యుపనిషత్తులలో చివర పరిపూర్ణముగ వికసించిన యాధ్యాత్మిక విద్యయొక్క పూర్వస్వరూపమే వేదార్థమని స్పష్టమగును. వేదమందున్న యీ గూఢార్థమే యనంతర వేదాంతవిద్యా పరిణామమునకు మూలబీజము. వేదమంతయు సత్యజ్ఞానామృతత్వాన్వేషణభావమును పరివేష్టించియున్నది. "బాహ్యప్రపంచ సత్యమునకన్న గూఢోన్నతమైన పరమసత్య మొకటి యున్నది. మానవ జ్ఞానదీప్తికంటె మహోత్కృష్టమైన పరమతేజస్సొకటి యున్నది. ఇవి దివ్యానుభూతివలనను, దివ్యప్రబోధమువలనను గోచరించును. మానవాత్మ యీ విజ్ఞానానందామృతత్వమును పొందవలసి యున్నది. (22) దానిని సాధించి దాని సన్నిహితత్వమును బొందుటకు ("సపంత ఋతం అమృతం")(1-68-2) సత్యసూనుల మగుటకు, సత్యమునందు పెంపొందుటకు, నాధ్యాత్మికముగ సత్యలోకము నధిరోహించుటకు, నందు వసించుటకును మాన

పుడు మార్గ మరయవలెను, మానవుడట్లుచేసినప్పుడే ఈ మర్త్యత్వమును వీడి యమృతత్వమును పొంది పరమాత్మతో నేకమగును, గూఢజ్ఞులైన ఋషులు వేదమందు బోధించిన సారభూతార్థ మిదియే. ప్లేటో (Plato) మతానుయాయులు తత్పూర్వ గూఢజ్ఞుల సిద్ధాంతముల ననుసరించి "మానవు లుభయలోక సంబంధముతో మనుచున్నారని ప్రతిపాదించిరి — ఆధ్యాత్మిక జగత్తని వ్యవహరింపదగిన పరమసత్యలోకమొకటి; బాహ్య భౌతికేంద్రియములకు గోచరించుచు మనము సామాన్యముగ మనుచున్న లోక మింకొకటి పరమసత్యమునుండి యుద్భవించి నికృష్టమైన యవర సత్యచైతన్యములతో రూపుదాల్చి యాత్మకిరవైన దిహలోకము", ఈ లోకద్వయమును ప్రత్యక్షముగ దర్శించిన వారగుటవలన వైదికఋషులా గ్రీకుసిద్ధాంతమును మఱింత స్పష్టముగాను, ప్రయోగాత్మకముగాను వ్యక్తముగావించిరి. ఇహమును "అనృతస్య భూరేః" అనిరి. (7-60-5) అమితమైన యనృతముతో సమ్మిళితమై దోషభూయిష్ఠమై యున్న యీ యిహలోకసత్య మవరసత్యమని వారు తెలిసికొనిరి. దీని కున్నతమైన పరమసత్య లోకమును ప్రత్యక్షముగ నెరిగి దానిని "సదనం ఋతస్య" యని (1-164-47, 4-21-3) చిత్రించిరి. దానినే కొందరు ఋషులు "సత్యం ఋతం బృహత్" అని (అథ° 12-1-1) పేర్కొనిరి. అదియంతయు 'ఋతచిన్మయమ'ని వర్ణించిరి. ("ఋతచిత్") (4-3-4) ఊర్ధ్వలోకత్రయమునకును మానవ భౌతికలోకమునకు మధ్య పెక్కు లోకములు తత్తేజస్సులతో వెలుగుచున్నవి గాని, యీ ఋత చిన్మయలోకము పరమోత్కృష్టమైన యత్యంతోజ్జ్వల తేజోలోకము. అదియే స్వర్లోకము, సత్యలోకము, సూర్యలోకము, పరమ వ్యోమము (3-12-7; 7-66-3) నాబడును. ఈ పరమవ్యోమమునకు మానవుడు మార్గ మరయవలెను. దీనినే "ఋతస్య పన్థాః" అని చెప్పిరి, కొన్నిసందర్భములందు దీనిని దేవయాన మనిరి. ఇది వేదమందలి ద్వితీయ నిగూఢ సిద్ధాంతము, (23) సత్యతేజోరూపు లమరులు నగు దేవతలకును, తమశ్శక్తులకును మధ్య జరుగు సమరమే మానవజీవితమని వైదిక ఋషుల తృతీయసిద్ధాంతము.

ఈ తమశ్శక్తులను వృత్రుడు, వృత్రులు, వలుడు, పణులు, దస్యులు, దస్యురాజులని యనేక నామములతో వర్ణించిరి. తేజస్సు మనకు కన్పడకుండున ట్టీ తమశ్శక్తులు చేయుపనులు. 'ఋతధారలన'నగా సత్య వాహినులను, (5-12-2) (7-4?-4) స్వర్వాహినుల నీశక్తు లడ్డగించును: ఆత్మారోహణము నెడనెడ నిరోధించును. ఈ దుశ్శక్తులను ధ్వంసము గావించుటకు మానవుడు దేవతల సాయమునుకోరును. అంతర్యజ్ఞముతో నీ పనికి దేవతల నాహ్వానింపవలెను; తత్తద్దేవతలను యజ్ఞఫలప్రాప్తికై మన యంతరంగములోని కాహ్వానించుటయే వేదమంత్రముల యుద్దేశము, ఆ ఋక్కులు విశిష్టమంత్రశక్త్యుపేతములు. సర్వదా మన యజ్ఞ ఫలముల నా దేవతలకు నివేదించుచు వారినుండి ప్రతిఫలములను వర ములుగా పొందవలయును. ఇట్టి యజ్ఞములను నిర్వహించి యంతిమ లక్ష్యసాధనకు దారి యేర్పఱచుకొనవలెను. అందువలన వేదములో లౌకిక యజ్ఞాంశము అంతర్యజ్ఞాత్మ నివేదనములకు సంకేతములుగా ప్రయుక్తములైనవి. దివ్యైశ్వర్యము, తేజస్సు, సత్యము మన జీవిత ములో ప్రవేశించి యాంతరంగిక సత్య పునర్జన్మమునకు బీజములుగా నేర్పడునట్లు మన సర్వసత్త్వమును, మనకు చెందిన దానినంతటిని యా దేవతలకు సమర్పింతుము. సత్యబుద్ధి, సత్యావగాహనము, ఋజుప్రవర్త నలుమనలో పెంపొందును, (1-68-3)అవిబృహత్సత్య స్వరూపములుగా వర్ధిల్లును."ఋతస్యప్రేషా, ఋతస్యధీతి" యని వేదమందు పేర్కొన బడినవియివియే.ఈ రీతిగా మనమాబృహత్సత్యమునందు పరిపుష్టినంద వలెను. ఋషులీ యజ్ఞమును ప్రయాణముతో, యాత్రతో, సమరముతోను పోల్చిరి.ఇది దేవతలకడకు పయనము; స్వర్లోకగమనము. ఈ పయనము నందంతర్జ్వాలారూపుడగు నగ్నిదేవుడు మార్గదర్శకుడు, సహచరుడు, నాయకుడు, పురోహితుడు. అతడు (హృదయాగ్ని) మనయంతరంగ మునందు పుట్టి ప్రజ్వలించుచు మనమర్పించు నిహలోకమానుషార్థము లను పరమవ్యోమమున కమృతత్వమునకు చేర్చును. అచ్చటనున్న దివ్యార్థములను తెచ్చి మనకందించును. ఋగ్వేదసిద్ధాంతము వేదాంత దర్శనమునకు బీజమైనట్లే వైదికాంతస్సాధనాభ్యాసములు తదనంతర

మేర్పడిన యోగశిక్షణలకు బీజమూలమైనవి. (24) వైదికగూఢజ్ఞుల పరమసత్యోపదేశమగు 'ఏకంసత్' లేక 'తదేకం' అనునదేయుపనిష. త్ప్రధక మూలసూత్రమైనది. (1-164-46; 10-129-2) దేవతలందరు, సతత్యేజశ్శక్తులనియు నేకేశ్వరుని నామరూపములే యనియు, ప్రతిదేవతయు సర్వదేవాత్మకమేయనియు, మానవుడు సాధింపవలసిన 'బృహత్సత్య సే', 'తత్సత్యమ'నియు బ్రహ్మానందమనియు, వేదమందు పేర్కొనబడినది. కాని ఋగ్వేద సూక్తములలో నీవిజ్ఞానమంతయు నత్యంత నిగూఢముగ చెప్పబడి యున్నది. తత్సంబంధమైన విషయములింకను చాలయెక్కువగ నున్నను దాని సిద్ధాంతసారమిదియే.

(24-1.) నాలుగైదు దశాబ్దములకు పూర్వము పుదుచ్చేరినుండి (1914-20 మధ్య) ప్రకటితమగుచుండిన 'యార్య'(Arya)యనుతాత్త్విక మాసపత్రికలో "వేదరహస్యము"ను శీర్షికతో కొన్ని వ్యాసములలో శ్రీ అరవిందుడు తన వేదభాష్య పద్ధతిని వివరించెను. తన సాధనా సిద్ధాంతములు సంపూర్ణముగా పరిపక్వము చెందక పూర్వము తన చిత్తమందిది గోచరించి ప్రవృద్ధమగుచుండిన తీరుననే యీ వ్యాసపరంపర ప్రచురింపబడినది. (ఇటీవల నది గ్రంథరూపమున ప్రచురితమైనది). దానితోబాటు శ్రీ అరవిందుడు స్వయముగా పెక్కు సూక్తములనను వదించెను. అవి కేవల మనువాదములుగా గాక వివరణములుగా నుద్దేశింపబడినవి. ఈ అనువాదముల కుపోద్ఘాతముగ 'రహస్యజ్ఞుల సిద్ధాంతమ'ను వ్యాసము నొకదానినిగూడ ప్రకటించిరి. అటుపిమ్మట ఋగ్వేదమందలి పదిమండలములలోనున్న యగ్నిపరమైన ఋక్కులను

మూలమునకనుగుణముగా ననువదించిరి. శ్రీ అరవిందుని సిద్ధాంతమును వ్యాఖ్యానప్రాయముగా స్థిరీకరించుటకు ఋగ్వేదమునంతటిని, లేదా కనీసము దానిలో నత్యధికభాగమునైనను ప్రత్యేకముగా ప్రచురించుట యవశ్యమని తోచినది. ప్రతిశబ్దమును సంస్కృతముననేగాక యాంగ్లములోగూడ వివరించుచు మూలమునందలి ముఖ్యాంశములను వ్యాఖ్యానించుచు వ్యస్తపదములయొక్క ఋక్కులయొక్క సంకేతములను దృఢపఱచి సమర్థించుచు, ఋతం, శ్రవః, కేతు, క్రతు, మున్నగు గూఢార్థ వివరణోపయోగకర శబ్దార్థములను స్థిరపఱచవలెనని యుద్దేశించిరి. కాని యటుపిమ్మట వారంతకన్న నత్యంత ముఖ్యమైన కృషియందు నిమగ్నులగుటవలన నీ కార్యము నెరవేరలేదు. పాఠకుల సౌలభ్యమునకై యీ పీఠికమాత్రము రచింపబడినది.

ఇది శ్రీఅరవిందుని ఋగ్వేదాగ్ని సూక్తముల
యనువాదమునకు భూమిక.

(Hymns to the Mystic fire)

నిగూఢ వేదరహస్యము

అధ్యాయము 1

ప్రశ్న - పరిష్కారము

(3,1) వేదమందసలు రహస్యమేమైన నున్నదా? వేదములో మనమింకను తెలిసికొనవలసిన విషయమేమైన మిగిలి యున్నదా? యనునవే మనకెదుటనున్న ప్రశ్నలు. వేదమందు నిగూఢమైన విషయమేమియు లేదని కొందఱాధునికుల వాదన. కాదేని, యిదివఱకే యా ప్రాచీన నిగూఢతత్త్వహృదయము నింపుగా విడమరచి యందఱి కన్నులకది తేటతెల్లము గావింపబడినదని మరికొందరి మతము. ఏదైనను కానిండు; వేదసూక్తము లాది మానాగరికజాతికి చెందిన నిత్యనైమిత్తిక శాంతిక పౌష్టిక కర్మకాండకు వర్తించునట్టి ప్రకృతి శక్తిమూర్త్యామంత్రక స్తోత్రగానము లనియు, నవి యస్పష్టమైన కట్టు కథలతో నశాస్త్రీయ జ్యౌతిష దృష్టాంతములతోను నిండిన యతుకుల బొంతలనియు, నాధునిక విద్వాంసులందఱి సిద్ధాంతము. తదనంతర వేదాంత విచారమునకు ప్రాథమిక బీజములు తొలిసారిగ వేదమందచ్చటచ్చట విశేషముగా చివరి సూక్తములలో, కొన్ని ఋక్కులందు కనిపించుచున్నప్పటికి నవియైనను "దోపిడిగాండ్రని, వేదశత్రువులని చిత్తము వచ్చినట్లు వైదిక కవులచే నిందింపబడిన ప్రత్యర్థి ద్రావిడులనుండి యార్యులు గ్రహించి తెచ్చుకొనిన భావములే" యని యా విద్వాంసులు సెలవిచ్చిరి. "మానవజాతి యాదిమాటవిక దశనుండి యిటీవలనే యత్యంత వేగముగా పరిణామము చెందిన"దను పాశ్చాత్యాభినవ సిద్ధాంతానుసారముగా నేర్పడినవే యా యభిప్రాయములన్నియును. మొన్నమొన్ననే పుట్టి యింకను

శైశవదశయందు మాహోగాన మొనర్చుచు తప్పటడుగులు వేయుచు నధాగ్యస్థితిలో నున్న యానుషంగిక భాషాశాస్త్రము (Comparative Philology) ,పురాణకాల్పనిక కథాశాస్త్రము (Comparative Mythology) మత తత్త్వము (Comparative Religion). మొదలగు వాని మీద నాధారపడి విస్మయము గొల్పు విపరీత విమర్శనా పరిశోధనల వలన సాధించిన సిద్ధాంతములే యివి.

(3-2.) ఇంతటి లోకప్రసిద్ధ పరిష్కారములను తిరస్కరించి ఖండించుట యీ గ్రంథోద్దేశము కాదు. ఈ పురాతన సమస్యపై పొక నూతన దృక్పథమును ప్రతిపాదించుటయే దీని లక్ష్యము. న్యూనముగా నున్న పూర్వ పరిష్కారముల కొక విధమైన (4) పరిపూర్ణతను కలిగింపగల మరొకనూతన ప్రత్యేక బృహత్తర సిద్ధాంతమును విశాలమైన పునాదులమీద ప్రతిష్ఠించి దానిని విధిపూర్వకముగను నిర్మాణాత్మకముగను ప్రతిపాదించుట మాత్రమే దీని ధ్యేయము. అయినను, దానితో బాటు ప్రాచీన దైవపూజా పురస్కార మత తత్త్వభావనా విధానముల చరిత్రలందు పూర్వప్రసిద్ధ సిద్ధాంతముల సంపూర్ణముగ పరిష్కరించి వదలిపెట్టిన సమస్యలను కొన్నింటినిగూడ నీ గ్రంథము విశదము గావింపగలదు.

[4-1] పాశ్చాత్యపండితుల యభిప్రాయమందు వేదైక వేదముగ పరిగణింపబడు ఋగ్వేద మత్యంత ప్రాచీనభాషలో పరిచ్ఛిన్నమై యున్నందున పరిష్కరించుట కసాధ్యమగు పెక్కు క్లిష్టసమస్యలకు తావిచ్చునట్టి యజ్ఞసూక్త సముదాయములు మన కెదురగుచున్నవి. లౌకిక సంస్కృతమందు కనిపించని పెక్కు ప్రాచీన శబ్దరూపములతో ఋగ్వేదము నిబిడీకృతమై యున్నది. ఆ శబ్దార్థములను ప్రజ్ఞాప్రాభవకల్పితోహలతో సందిగ్ధముగనే నిర్ణయింప వలసి యున్నది. అంతేగాక. కావ్యప్రయుక్తములైన పదము లనేకములు వేదమందు కన్పించినను వానిలోకూడ పెక్కు శబ్దములకు లౌకిక వాచ్యార్థములనుగాక తద్భిన్నార్థములనో, సంకేతార్థములనో. యవశ్య మంగీకరింపవలసి యున్నది. వేద

ప్రయుక్తమైన యనేక శబ్దములకు, విశేషించి లక్షణార్థమున కత్యంత ప్రధాన భూతములగు సర్వసామాన్య శబ్దములకుగూడ విస్మయము కొల్పునట్లు విభిన్న పరస్పరా సంబద్ధ నానార్థములు కలవు. అందువలన వివిధ వ్యాఖ్యాతల యభిమతములను బట్టి తత్తదర్థ సంగ్రహణముల వలన నేకదేశములకు, సమగ్ర సూక్తములకు, తుదకు వేదము యొక్క సంపూర్ణ విచారసరణికిగూడా, విభిన్నచ్ఛాయ లేర్పడినవి. ఈ ప్రాచీన గ్రంథముల పిండీభూతార్థ నిర్ణయమునకై యీ రీతిగా గతించిన వేలసంవత్సరముల కాల ప్రవాహములో త్రివిధ ప్రముఖ ప్రయత్నము లొనర్చిరి. అవి మూడును వేర్వేఱుద్దేశములతో విభిన్న పద్ధతులమీద నడిచినవి. వాని ఫలితములు గూడ వేర్వేరుగా పరిణమించినవి. అందు మొదటి ప్రయత్నమత్యంత ప్రాచీన కాలము నాటిది.ఇది చారిత్రిక యుగమునకు పూర్వమే సాగినట్లు కన్పించుచున్నది. దీని ఫలితము లసంపూర్ణముగా కేవలఖండ ఖండములుగా నుపనిషద్బ్రాహ్మణములలో నిమిడి యున్నవి నేడు మనకు లభ్యమైనవి. రెండవది మధ్యయుగమునాటి మహాపండిత సాయణాచార్యునిది. మనకు నేడు లభించిన సాంప్రదాయిక సంపూర్ణ భాష్య మిదియే. ఇటీవల నాధునిక పాశ్చాత్య విద్వాంసుల పరిమిత శ్రమ కొడిగట్టి సమ్యక్పరిశీలనచేసి స్వకపోలకల్పనలతో నిర్మించిన వ్యాఖ్యానములు మూడవ ప్రయత్న ఫలితములు. మొత్తముమీద సాయణభాష్య, పాశ్చాత్య పాండిత్య వ్యాఖ్యానములన్నియు సరిసమానముగా నీ ప్రాచీన వేదసూక్తము లర్థదారిద్ర్యముగల పరస్పరాసంగతములైన రచనలనిధృవపరచు చున్నవి. వీరు సహజముగాగాని, బలాత్కారముగ స్వకపోలకల్పనలతో సాగదీసిగాని, పాదపాదమునకు వ్యస్తముగా నేదోయొకరకమైన యర్థమునో లేక దానిలోని శబ్దముల నాశ్రయించుకొని వ్రేలాడునట్టి యొకవిధమైన తాత్పర్యమునో చెప్పుదురు. సూక్తముల వాక్యసరణికేదో యొకయభిప్రాయము నాపాదింతురు. కాని, మొత్తముమీద వేదవచోవిన్యాసము వ్యర్థాడంబర విశేషణపూరితమై విస్మయ చిత్రవిచిత్రాలంకారోపేతమైన పదజాలములోనిండి యల్పార్థము నొసంగు డాంబికశైలి గలదని స్థిరపరచిరి. [5] వారి వ్యాఖ్యానానుసారముగ నే సూక్తమునైనను

పూర్తిగా సమగ్రముగా చదివితిమేని, వైదిక కవు లితర ప్రాచీన జాతులకు చెందిన రచయితలవలెగాక, తాము చెప్పదలచిన భావములను సహజముగా సముచితముగా సమగ్ర సమన్వితముగా చెప్పుట చేతకాని వారని కన్పించును. ఏవో కొన్ని సంక్షిప్త సరళసూక్తములందు తప్ప వేదమందంతయు ఋషుల భాష కృత్రిమముగా నగమ్యగోచరముగ కన్పించును, ఋషులభావములలలో నొకదానినొకదానికి పొంతనయున్నట్లు కన్పించదు. అట్టి పరిస్థితిలో వ్యాఖ్యాత చావుతప్పి కన్ను లొట్టబోయి నంత కృషిజేసి యేదోయొకవిధముగా వాక్యార్థము నొకదానిని వెలికి లాగినట్లు స్ఫురించును, పండితప్రకాండులు మూలవివరణకై యత్యంత ప్రయాసతో కుస్తీబట్టి, తుదకు విధిలేక మూలార్థమనుకొనవలసినట్టి మిథ్యాకల్పనను సాధించినట్లేర్పడుచున్నది. భాష్యకారుడు మూలము యొక్క సహజతాత్పర్యము నేమాత్రము నావిష్కరింపలేదని విదితమగు చున్నది. వ్యాఖ్యాత తనకు లొంగక తిరుగబడిన సాధనార్థమును కొలిమిలో బెట్టి సమ్మెట పోట్లతో సాగదీసి దానికొకరకమైన విచిత్ర రూప రేఖను దిద్దినట్లు తోచుచున్నది.

[5-1] అట్టి యీ 'యయోమయా నాగరిక' రచనలే ప్రపంచము నందలి సకల విశ్వవాఙ్మయములో నత్యద్భుత దివ్యసౌభాగ్యతను, ప్రాశస్త్యము నందినవి. అనేక సుసంపన్నోదాత్త మతములకు మాత్రమేగాక కతిపయాతి సూక్ష్మ కుశాగ్రాధ్యాత్మిక తత్త్వవిద్యలకును మూలమని పేరొందినది. ఉపనిషద్బ్రాహ్మణములలోను, తంత్రపురాణాదులలోను సుప్రసిద్ధతాపసుల యుపదేశములలోనున్న యాదార్థ్యప్రామాణ్య మంతటికి నిది పవిత్రమూలప్రమాణమనెడి సంప్రదాయముసుస్థిరమైయున్నది. అనాది నుండి దీనిని వేదమని పేర్కొనిరి. అనగా విజ్ఞానము. మానవుడు తన ధీశక్తి కొలది యందుకొనగల యత్యుత్తమాధ్యాత్మిక సత్యజ్ఞానమున కంతటికినీ 'వేద' శబ్దమన్వయించును. అయిన నిప్పుడు చలామణియగుచున్న సాయణభాష్యమునుగాని, యాధునిక పాశ్చాత్యపండితుల వివరణములను గాని, నమ్మితిమేని యీ సాంప్రదాయిక గౌరవ మహిమా ప్రాశ

స్త్యపవిత్రత యంతయు నొక బ్రహ్మాండమైన యభూత కల్పనే యగును. అట్టియెడ వేదసూక్తములు కేవల భౌతిక సుఖ సంపదాశక్తిలో మునిగి యత్యంత ప్రాథమిక నీతిభావములు, మతలాలసత తప్ప తక్కిన యే తెలివియు లేని యజ్ఞాన మూఢదశలో నుండిన యనాగరిక నిరక్షరాస్య భౌతిక విషయ లంపటులగు నాటవికుల యమాయిక మూఢ విశ్వాసపు పిచ్చి యూహాలే యగును. ఈ సాధారణాభినివేశముతో సమ్మతింపని యేక దేశములు వేదమం దచ్చటచ్చట కన్పించినను వాని వలన నీ సమగ్రసాకల్యాభిప్రాయమునకెట్టి లోటేర్పడదు. తదనంతరము ప్రాదుర్భవించిన దర్శనములకు. తత్త్వశాస్త్రములకు, మతములకును, మూలబీజము లుపనిషత్తులే యను విషయ మశంకనీయము. అట్టియెడ నీవైదిక వ్యాఖ్యాతల వివరణములనుబట్టి యుపనిషద్ద్రష్టల తాత్త్విక విచారణాసక్త శేముషి వేదమందలి 'భౌతిక కర్మకాండ విధులను [6] ధిక్కరించి యుల్లంఘించినట్లే యగునుగదా! తమ విజ్ఞానమున కంతటికి నా వేదమే ప్రమాణమను నా యుపనిషద్ద్రష్టల యుద్ఘోష నిరస్తములే యగునుగదా?

[6-1] పెడత్రోవ పట్టించెడి పాశ్చాత్య భౌతిక తత్త్వ తాదృశ్యములతో సమర్థింపబడిన యీ యభిప్రాయమువలన వేదమందలి యదార్థ విషయమునుగూర్చి మనము తెలిసికొనగలదేదియు లేదు, అందువలన పాశ్చాత్య పండితులవ్యాఖ్యానములు సమస్యా పరిష్కారమునకు నిరుపయోగములు. ఉపనిషత్సారమందు గోచరించు ఉత్కృష్ట గంభీరభావములు. నతి సూక్ష్మవిస్తృతప్రకల్పిత మనోధర్మ విజ్ఞాన తత్త్వములను శూన్యములోనుండి పుట్టుకొని రాలేవు. మానవ శేముషీ వికాసము క్రింది మెట్టులనుండి పై మెట్టులకు, క్రమముగా పురోగమించును; లేదా పూర్వమొకప్పుడు వెలిసి తరవాతమరుగునపడి యగమ్యమైయున్నప్రాచీన విజ్ఞానమును ప్రయత్నపూర్వకముగా పునర్నవము గావించి విస్తరించును; లేదా తత్పూర్వ మపరిణతమై న్యూనముగానున్న ప్రాచీన సంధానములను చేపట్టి వాని పురస్కారముతో నూతన విజ్ఞానమును కనుగొనును. భారతదేశములో నుపనిషద్రచనలుగూడ నీ సరణిలోనే యేర్పడినవను విష

యము నిస్సంశయము. అందువలన నుపనిషద్విచారసరణిని బట్టి గూడ వానికి ప్రాచీన మహాప్రమాణమూలములుండి యుండవలెనని రూఢియగుచున్నది. కాని పైన పేర్కొనిన పాశ్చాత్యుల లోకప్రసిద్ధసిద్ధాంతములలో నీ మూలవిషయము లోపించుచున్నది, వారి నిర్వచనానుసారము వేద సూక్తము లజ్ఞానబర్బరాటవికుల గానములని ప్రతిపాదించుటవలన తదనంతరోపనిషద్విజ్ఞానమునకు పూర్వమూలాధారము లేకపోయెను. ఈ లోపమును గుర్తించనప్పటికిని వారి వైదికాభిమతమును మూర్ఖముగా సమర్థించుకొనుటకై "వేదానంతరోపనిషదాది గ్రంథములందు కన్పించు సుదాత్తభావములన్నియు నాగరికులైన ద్రావిడుల కడనుండి యాటవికులగు వైదికార్యులెరువుదెచ్చుకొనినవే" యను పూర్వపక్షము నొకదానిని సృష్టించిరి. ఈ స్వకపోలకల్పిత వాదమును తత్సమానమైన యితర నిరాధార ప్రతిపాదనలతో సమర్థింపదొడగిరి. "పంజాబులోనుండి యార్యులు భారతదేశముమీద సాగించినదాడి" యిట్టిప్రతిపాదనలలో నొకటి. ఈ దాడి కథ కేవలము భాషాశాస్త్రజ్ఞుల యూహాకల్పనయే. దీనికి చారిత్రికాధారమేమియును కన్పించదు.

[6-2] ఇది ఇట్లుండగా వైరోపాఖండములో శేముషీజనత తత్త్వజ్ఞానదర్శనములకు ముందు రహస్యజ్ఞాన సిద్ధాంతములు ప్రకటితములై యుండెనను విషయము చారిత్రికముగా ఋజువైనది. ఆర్ఫిక్ (Orphic) ఎలుజీనియన్ (Elujinian) రహస్యములే ప్లేటో (Plato) పైతాగరసుల Pythogoras) మానసిక వికాసమునకు ప్రబల మూలములని తెలిసికొనిరి. భారతదేశములో గూడ ననంతరవిజ్ఞాన వికాసమునకు సహజపూర్వ మూలబీజములు గూఢజ్ఞుల విజ్ఞానమందుండెననుటసత్యదూరముకానేరదు. గ్రీసుదేశమందలి రహస్యయుగమువంటిదే భారతదేశమందును శేముషీ వైభవకాలమునకు పూర్వము రహస్యబోధనలాచ్ఛాదనముననో నిగూఢ రూపములతోనో వెలిసినట్టి యుగమొకటి యుండిన ట్లుపనిషత్తులలో గోచరించు భావనలు రూపములు సంకేతములు సంపూర్ణముగాను, బ్రాహ్మణములయందలి సారాంశము చాలవరకును, నిరూపించుచున్నవి.

[6-3] ఒకవైపు అత్యంత ప్రాచీనమైనవేదసూక్తములలో వివరింపబడిన పురాతన బాహ్య ప్రకృతిశక్తి స్వరూపముల లౌకికారాధనలు కన్పించుచున్నవి. మఱొకవైపు గ్రీకుమతములోను, భారతీయోపనిషత్పురాణములలోను, కన్పించుచున్నట్టి దేవతాప్రవృత్తుల యాధ్యాత్మిక మానసిక భావపరిణతులు వేదకాలమునకు తరువాత నేర్పడి వృద్ధిచెందినట్లు తెలియుచున్నది. ఈ రెండింటికి మధ్యనున్న చారిత్రికాగాధమునకు వివరణము లేకపోవుట, పైనుదహరించిన లోకప్రసిద్ధ సిద్ధాంతములలో మఱొక లోపము. "ఈలోకమందు సామాన్యమానవులు సహజముగా బాహ్య విషయార్థగ్రహణముతో ప్రారంభించి క్రమముగా మానసికాంతరంగిక విషయార్థగ్రహణమునకు పురోగమింతురు; కాన, మానవ బుద్ధివికాసముచెందునప్పుడు, ప్రాథమిక మతకల్పనలలో ప్రకృతిశక్తులకు తమవంటిమానుష చైతన్యోపేత రూపవ్యక్తిత్వముల నారోపించి వానిని భౌతికశక్తులుగానే యారాధింతురు. బుద్ధి వికసించినకొలది వారారాధించు దేవతలకు 'మానసికాధ్యాత్మిక స్వరూప ప్రభావములను తీర్చిదిద్దగలరు"- అను పాశ్చాత్య చారిత్రికసిద్ధాంతమునే యీ సందర్భమునందు ప్రస్తుతచర్చ కొప్పుకొనవచ్చును.

[7-1] వేదమం దగ్నిసూర్యాపర్జన్యోషస్సులు క్రమముగా వహ్ని, దివాకరుడు. మేఘము, ప్రభాతమను విషయము స్పష్టమే. తదితరదేవతలలో కొన్నిటియొక్క భౌతికమూలములంత సుస్పష్టముగా కన్పించకున్నను, భాషాశాస్త్రానుమతితోనో పాండిత్యప్రకర్షతోనో, వానిని ప్రస్ఫుటము గావింపవచ్చును. కాని చారిత్రికముగా నాధునిక పాశ్చాత్యుల కాలనిర్ణయ ప్రామాణ్యానుసార మీ వేదములకు వెనువెంటనే అచిరకాలములోనే గ్రీకుదేవతారాధన లేర్పడినట్లు చెప్పుచుండుగదా? అయినను గ్రీకుదేవతల విశేషగుణప్రభావములందు హేతుగర్భితమైన గురుతర మానసిక తత్త్వ పరిణామము కన్పించుచున్నదే? తప్పనిసరిగా తత్ప్రాచీన' ప్రకృతి దేవతల భౌతికధర్మములు నమసిపోవుటయో, లేక యవి మానసిక తత్త్వార్థభావముల కనుబంధము లగుటయో సంభవించి యుండవలెను.

ఉగ్రమూర్తియైన యగ్నిదేవుడు న్యూనతనొంది వికలుడై చప్పబడి కేవలము కృషిదైవముగా మారిపోయెను. సూర్యదేవత, ఆపోల్లో (Apollo) కవితాభావ్యర్థకధనశక్తులకధి దేవతయయ్యెను. ఆదియం దుషోదేవతగా పరిగణింపదగిన ఎథీనీ (Athene) చివరకు తన భౌతికధర్మములన్నిటిని విస్మరించి విశిష్ట నిర్మల ప్రజ్ఞాదేవతయైనది. యుద్ధము, కామము, సౌందర్యము మున్నగువాని విషయమందుగూడ నాయాదేవతలు వారివారి పూర్వ భౌతిక ధర్మములేవైన నుండినప్పటికి నివియన్నియు రూపుమాసినవి. కేవలము ప్రజల నాగరికతావృద్ధివలననే దేవతలలో నిట్టి మార్పులు సంభవించినవని యూహించుటకేమాత్రము వీలులేదు. ఈ పరిణామ క్రమ మేరీతిగా నెందులకెట్లు జరిగినదో పరిశీలించుట యవసరము. భారతీయ పురాణ దివ్యకల్పములో నిట్టి మార్పులు కొంతవరకాయా దివ్యస్థానముల కితర విభిన్న దివ్యరూపనామముల నతిదేశించుటవలన జరిగినది. అయినప్పటికిని గ్రీకుదేవతాపరిణామమందు కన్పించు పైన పేర్కొనిన స్పష్ట విధానమువలనగూడ కొన్ని దేవతల మార్పులు సంభవించినవి. ఉదాహరణమునకు సరస్వతి నదీదేవత, సంగీతసాహిత్య దేవతగా మారినది. వేదమందలి విష్ణురుద్రులు త్రిమూర్త్యాత్మక పరమైక దేవతగా మారివేరు వేరు రూపములతో స్థితిలయ కారకులైరి. [8] ఈశోపనిషత్తునందు సూర్యుడు సత్యధర్మ దర్శనప్రాప్తికి కారణభూతుడుగాను. సత్యాన్వేషమున కధిదేవతగాను, స్తుతింపబడెను. కొన్ని వేలఏండ్లతరబడి బ్రాహ్మణులనుదిన ధ్యానమునందు జపించు పవిత్ర గాయత్రీ మంత్రములో సూర్య ధర్మమిదియే. ఈమంత్రము ఋగ్వేదములో విశ్వామిత్రప్రోక్తమైన సూక్తమందొక ఋక్కనువిషయ మీసందర్భమున గమనార్హము. ఈశోపనిషత్తులోనే యగ్నిదేవుడు పాపములను పరిహరించి పావనమొనర్చువాడనియు, మానవాత్మను సుపథమున నడిపించుచు దివ్యానందమును చేకూర్చువాడనియు, కేవల ధర్మానుష్ఠానాధిదేవతగానే యారాధింపబడి యున్నాడు. దివ్యసంకల్పశక్తి (కవిక్రతు) మానవ క్రతుకర్మలకు కారణభూతుడు నతడే, మానవేంద్రియ మానసికతత్త్వార్థ ధర్మముల కధిష్ఠాన దేవతలుగానే యుపనిషత్తులలో నితరదేవతలనందఱిని పేర్కొని

నట్లు తెలియు చున్నది. వైదిక యజ్ఞముకొఱకు నిగూఢ మాద్వీకము నభిషుతమొర్చు నోషధీ దేవత సోముడు క్రమముగా మాఱి తుదకు మానవ మానసముగా ప్రత్యక్షమై చంద్రదేవుడుగా మాఱెను. ఇట్టి పరిణతులను బట్టి, వేదములో స్థూలపరిశీలకులకు కనిపించు ప్రాథమిక భౌతికశక్త్యారాధనలు, లేక నానాప్రకృతి దేవభూతగణత్వము ప్రజలలో వెలిసిన కాలమునకు తరువాత, దేవతల కందఱికి గంభీర మానసిక తత్త్వార్థధర్మములు స్థిర ప్రతిష్ఠితమైనట్లు కన్పించుచున్న పౌరాణికయుగమునకు పూర్వము, రహస్యజ్ఞుల యుగ మనదగిన కాలమొకటి యుండి యుండవలెనని విశదమగుచున్నది. కాకున్న దేవతాగణ తత్త్వపరిణామక్రమములో నీ మార్పునకు చారిత్రికసమాధానము లోపించును. దీనిని కాదని వైదికమతమందు పైకి కనిపించుచున్న ప్రకృతి దేవతాతత్త్వమునే ఋషులమతముగా నిర్వచించుచు వేదసూక్తములను తఱచితఱచి విమర్శించుటవలన పైననుదహరించిన రెండు యుగములమధ్య కనిపించునగాధమును నట్లే వదలివేయుటయే యగును, లేదా యట్టి యగాధమును వ్యాఖ్యాతలే కల్పించిన వారగుదురు.

[8-4] ఈ యగాధము పండితుల శాస్త్రజ్ఞుల, సిద్ధాంతవివరణములోని లోపమువలన పుట్టినదేగాని యదార్థముగా ప్రాచీన ప్రమాణ గ్రంథార్థములలో లేదని నా యభిప్రాయము, నా ప్రతిపాదన :- మానవ శేముషీ ప్రజ్ఞ వికసింప నారంభించిన యత్యంత ప్రాచీనకాలమునుండి నేటికి మనకు సంపూర్ణముగా నుపలభ్యమైయున్న యేకైక గణనీయాగమము ఋగ్వేదము. చారిత్రికమైన యార్ఫిక్, ఎలుజీనియన్, రహస్య విద్యలు తత్ప్రాచీన శేముషీ ప్రజ్ఞావికాసములు ఉత్తశేషములు మాత్రమే, ఋషులానాడు సామాన్య ప్రజలకు ప్రకటించి నిరూపించుటకు శక్యముకాని యుత్కృష్ట విద్యా విజ్ఞానములను, మానసికాధ్యాత్మిక ప్రజ్ఞను సాధించిరి, ఆ విజ్ఞానమంతయు సంస్కారహీనులకు సహజముగా బోధపడునవికావు, ఉపనీతులై శిక్షణపొంది గురుముఖముగానే సాధనవలన తెలిసికొనవలసినవి. నాటికింకను ప్రజాబాహుళ్యము యజ్ఞయాగాది క్రతువులుచేయుచు ప్రకృతిశక్తి స్వరూపములగు దేవతలను పూజించుచు, కేవలము భౌతికా

రాధనలలో నిమగ్నులై యుండిరి. అందువలన ఋషులు, విప్రులు, కవులు. తాపసులు తమయాధ్యాత్మికమానసికప్రజ్ఞనంతటిని రహస్యముగా వ్యక్తభౌతికరూపసంకేతములచాటున నిగూఢముగావించి పామరులకందు బాటు కానీయక భద్రపరచి యుపనీతులైన తమ శిష్యులకు మాత్రము గురుశిష్యపారంపర్యముగా నుపదేశించుచుండిరి. ఆత్మజ్ఞానము, దివ్యసత్య పరిజ్ఞానము, పవిత్ర రహస్యములను విషయము ఋషుల మూలసూత్రము [9] లలో నొకటిగా స్థిరపడినది: సామాన్యమానవ లౌకికబుద్ధి కీ విద్య తగదనియు బహుశః పామరులను పెడత్రోవల పట్టించి ప్రమాదకరమగు ననియు, వారితలంపు కాబోలు. లేదా యెంతుల కైనగాని, యీవిద్య నశ్లీ లాపవిత్రులకు ప్రదర్శించినచో దుర్వినియోగమగుననియు, ధర్మనాశన మగుననియు దేవకార్యమే కుంటుపడగలదనియు, వారభిప్రాయపడి యుందురు. అట్లయిన నా ఋషు లీ దివ్యకార్యమును మానవ సమాజ ములో విధిపూర్వకముగా సాధించుటకు సాహసించిరి. అందుకొఱకు సంస్కారహీనులకు ప్రజాసామాన్యమున కపర్యాప్తమేయయినను వారి కందుబాటులోనుండి యుపయోగకరమై యొకవిధముగా పనికివచ్చునట్టి బాహ్యారాధనను సమర్థించిరి, మఱొకవైపుపనీతులైన తమ శిష్యులకు మాత్ర ముపయోగించు నంతర్నియమనమును విధించిరి. అందువలన వారి మంత్రములలో నిట్టి యాధ్యాత్మికార్థము వచ్చునట్లును, సామాన్య కర్మ ఠులందరికి స్థూలముగా వేరొక యర్థము వచ్చునట్లును, తమ భాషను సం కేతప్రతిరూపములలో, నర్థద్వయప్రతిపాదక శబ్దములలో సృజించిరి. వేద సూక్తములన్నియు నీసూత్రమునను సరించియే భావితములై కూర్పబడినవి. వానిలోని మంత్రానుష్ఠానము ఒకవైపానాడు ప్రజాసామాన్య మవలంబిం చుచుండిన మతమునకు సంబంధించిన ప్రకృతి దేవతారాధనల బాహ్య కర్మకాండల కనువుగా కన్పించును, కాని, మఱొకవైపు మానవజాతి మొత్తముయొక్క పరిణామ పురోభివృద్ధికొఱకు, వారానాడు సాధించిన యత్యంతోత్కృష్టమైన యాధ్యాత్మిక జ్ఞానానుభవములకు, మానవాత్మసం స్కారమునకు యోగ్యమైన సార్థక రహస్య సంకేతములుగా జ్ఞానతపోనిధు లకు కన్పించును. అందువలన సాయణుడా మోదించిన కర్మవిధానము వాని

బాహ్యార్థమునందు స్థిర ప్రామాణ్యమేయగును. పాశ్చాత్య పండితులు కని పెట్టిన 'ప్రకృతిదేవతాతత్త్వముగూడ దాని సామాన్య భావనగా నంగీకరింపనగును. కాని, దీనిపాటున పరోక్షముగా విశుద్ధాత్ములైన ప్రబోధితుల కభిహితమై రహస్య వచనములమాటున ('నిణ్యావచాంసి') నింకను నిగూఢముగనే యున్న సనాతన రహస్యము స్థిరమైయున్నదని రూఢి యగుచున్నది. కాన, వేదమందలి శబ్దముల లక్షణార్థములను, సంకేతముల యభిప్రాయమును, దేవతల యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ ధర్మములను స్థిరపఱచి, నిగూఢముగనున్న యీ యుత్తమోత్తమ రహస్యార్థమును విస్పష్టముగా వివరించుట కష్టసాధ్యమైన నత్యంత మవసరము.- ఈ ప్రతిపాదనను నిరూపించుటయే యీ గ్రంథోద్దేశము.

[9-1] ఈప్రతిపాదనానిరూపణమువలన మూడు ప్రయోజనములు పొందునము: ఉపనిషత్తులలో నిప్పటికింకను దుర్బోధములై యపార్థములపాలగుచున్న యంశములు, పురాణ సముదాయము, సరళముగసార్థకముగ విశదమగును. దీనినిబట్టి వేదాంత పురాణ తంత్రములు, దార్శనిక శాఖలు, సుప్రసిద్ధ భారతీయ మతములు, ప్రాచీన వేద మూలకములే యను సత్యము దృఢపడును. అందువలన నీ వేదము ప్రాచీన భారతీయ సంప్రదాయ సర్వస్వమును సహేతుకముగా వివరించి సమర్థించును. అనంతర భారతీయ విజ్ఞానముయొక్క మూల బీజములను వాని పూర్వ ప్రాథమిక రూపములను దీనియందు కానవచ్చును. సకల మతముల సామ్యసమ్యక్పరిశీలనను విశిష్ట సత్యపథానుసారముగ కొనసాగించుటకు దీనిలో ప్రథమ సోపాన మేర్పడును. వ్యర్థసంశయాత్మక వితర్కముల మధ్య పరిభ్రమింపకుండ, నవిమృశ్యకృతశాఖాచంక్రమణముల, నసాధ్య పరివర్తనములను సమర్థింప నవసరములేకుండ, సహేతుకమైన నిసర్గ క్రమిక పరిణామమునకు కీలకము దీనిలో గోచరించును, సందర్భవశముగా నన్య ప్రాచీనజాతులయొక్క పూర్వానుష్ఠానకాల్పనిక విషయము లందలి యస్పష్టాంశములుగూడ దీనివలన విశదమగును, తుదకు వేదము లందు పరస్పరాసంబద్ధములుగను,నసంగతములుగను కన్పించుచున్న మూలవాక్యములు విస్పష్టములై వాని పరస్పరవైరుధ్యములు విలీనమై

సమసి పోగలవు. అట్టి వైరుధ్యములు కేవల విరోధాభాసములే యని విదితమగును. వానిసంపూర్ణ సత్యార్థసూత్రము వేద గూఢార్థమునందు కన్పించును. ఆ యర్థసూత్రమును కనుగొనుటయే తడవుగా వేదసూక్తములు సహేతుకములు, సంపూర్ణములని తెల్లమగును. అందలి వాగ్రీతి యాధునిక భావనా భాషణా పద్ధతులకు విభిన్నముగానున్నను, దానిశైలివలకది సముచితముగ, నిర్దుష్టముగ, నున్నదని దృఢమగును: పండితులకు దానిలో నేవైన దోషముగా కన్పించినను నది యత్యంత నిగూఢభావగర్భితమైన పదగుంభనమువలన నేర్పడినదనియు, నిరర్థక పదజాల ప్రయోగమేమాత్రము కాదనియు, తెలిసికొందుము. అందర్థపుష్ట్యాధిక్యతయేగాని యర్థదారిద్ర్య మెచ్చట నెంతమాత్రము కన్పింపదు. వేద మేదో యొక చోద్యమైన యాటవికతావిశేషమను పాశ్చాత్యభావ మంతరించి ప్రపంచమందలి ప్రాచీన పవిత్ర గ్రంథములలో నత్యంతప్రముఖ స్థానము నలంకరింపగలదు.

—///—

అధ్యాయము 2

వైదికసిద్ధాంత సింహావలోకనము.

I

[II-1] వేదకల్పన భారతీయ వైజ్ఞానికదర్శనములకు చాల పూర్వమే యుద్భవించినది. ఆ యనాది ప్రజ్ఞాబోధము నేటి యభినవ మానవ బుద్ధి కంగీకారయోగ్యమైన హేతువాదప్రయుక్తభావప్రకటనా విధానమునకు భిన్నమైన, నవీన వ్యవహార రీతి ప్రకారము నిషిద్ధమైన పద్ధతులతో కొనసాగినది. నాటి ప్రాజ్ఞులు సామాన్య దైనందిన జీవిత చర్యల కతీతమైన విజ్ఞానముకొఱకు సహజ మానుషేంద్రియానుభూతితో తృప్తి జెందక తమ యాంతరంగికానుభవముల మీద నంతర్జ్ఞానోపలబ్ధ ప్రదర్శనములమీద నాధారపడిరి. వారి లక్ష్యము జ్ఞానోద్దీపనమే గాని సహేతుక తార్కిక నిరూపణము కాదు. వారి బుద్ధిలో నాదర్శపురుషు డీశ్వరప్రేరిత ద్రష్టయే గాని కుశాగ్రబుద్ధిగల తార్కికుడు మాత్రము కాదు. వేదమూలములయొక్క యీ వివరణమును భారతీయ సంప్రదాయము విశ్వసించి సంరక్షించినది. వేదసూక్తములు ఋషుల వ్యక్తిగత రచనలు కావు. వేదమందలి సనాతన సత్యమునకు నపౌరుషేయ విజ్ఞానమునకును ఋషులు ద్రష్టలు, శ్రోతలు. అవి ఋషుల జ్ఞాన దృష్టి శ్రవణములందు సాక్షాత్కరించినవి, వేదవాక్యము స్వయంశ్రుతి; మానవశేముషీప్రజ్ఞతో కూర్పబడిన గీతములుకావు. ఆ ఛందోబద్ధమైన యంతర్వాణి ఋషి వినినది. ముందుగా నట్టి యపౌరుషేయవిద్యార్జన కర్హతను సంపాదించుకొని తయారుగానున్న తపోధనుని యాంతరంగికాకర్ణనమునకు పరమవ్యోమము నుండి ధ్వనించు దివ్య మంత్రములవి. 'దృష్టి', 'శృతి' యను శబ్దములు గూడ వేదోక్తములే. వేదనిగూఢ పరిభాషలో నీ శబ్దములుగాని వీనితో సంబంధించిన శబ్దములుగాని యీశ్వరప్రచోదిత విజ్ఞానము నంతరంగ ప్రబోధమైన విషయములనుతెలుపుచున్నవి,

వైదిక మతములో నీ యంతర్జ్ఞానప్రబోధము మానుషాతీతమైన చమత్కృతిగాని ప్రకృత్యతీతమైన గారడిగాని కాదు. ఈ ప్రధాన శక్తులను సంపాదించి వినియోగించు ఋషి క్రమక్రమముగా నాత్మసంస్కార సాధనవలననే వానిని పొందగలిగెను. ఈ సాధన యత్ననీయము. దాని నొక యాత్రతో పోల్చిరి. అనగా నది మానుష ప్రయాస వలననే లబ్ధమగును. ఆ సాధనలో చివరి మెట్టు దివ్యప్రబోధము; అంతిమ విజయ ఫలము దివ్యజ్ఞానదీప్తి. వేదములో సర్వత్ర నా సత్యపథమం దాత్మ పురోగమనము నొక ప్రయాణముగా (యాత్ర) చిత్రించిరి. ఆ మార్గమున మానవాత్మ ముందునకు సాగిపోవుచు నూర్ధ్వలోకముల నధిరోహించును. దాని కాంక్ష కభినవ తేజశ్శక్తుల సముదాయము వెల్లడి యగును. సాహస యత్నములతో విశాలమైన యాధ్యాత్మిక సంపదను పొందును.

[12-1] చారిత్రిక దృష్టితో జూచినచో ఋగ్వేదము మానవజాత్యభివృద్ధిలో నొకానొక దశయందు నాటి ఋషు లసామాన్యోపాయములతో దైవకృపవలన సాధించిన యత్యంతోత్కృష్టాభ్యుదయ కథనమని చెప్పవచ్చును. బాహ్యార్థ నిగూఢార్థములన్న బట్టి యది బాహ్యాంతర్యజ్ఞములను రెండింటిని చిత్రించుచున్నట్లు కన్పించుచున్నది. ఆటవికులమాట యటుండగా నవీననాగరికుల సామాన్యబుద్ధి కందుబాటులోలేని యత్యుత్కృష్టజ్ఞానలోకముల ననుభావ్యములను కనుగొని యధిరోహించుచున్న యంతరాత్మ యొక్క సమరవిజయముల పవిత్ర గేయమే యీ వేదము. మర్త్యుల యంతరంగములను సంచలింపజేయుచున్న దివ్యప్రసన్నతా తేజశ్శక్తుల స్తవమే యీ వేదము: మానవమాత్రుల శేముషీమానసిక విచారఫలితములను సమీకరించి చిత్రించిన రచనలు కావు. ప్రాథమిక మానవుల పూజా విధానములకు సంబంధించిన హేతుశూన్య సిద్ధాంతముల సమీకరణమును కాదు. సూక్తములందు వర్ణించిన ఋషులందరి యనుభవముల సామ్య సారూప్యతవలనను, వారందరి కుపలబ్ధమైన యీవిజ్ఞానముయొక్కయపౌరుషేయమూల సామ్యతవలనను, శిష్యబృందముచే సర్వదా సర్వత్ర యనవరతము నియతముగవదేవదేవల్లించుటవలనను, వేదమంతటికినొకస్థిరభావనా సముచ్చయమును, సమానసాంకేతికపరిభాషయునేర్పడినవి. ఆవిజ్ఞానానుభ

నము లనిర్వచనీయములు: సామాన్యమైనమాటలతో నర్థమగునట్లుచెప్పుట కలవికాదు. అందువలన వారి ప్రాచీనభాషలో వానినివివరించుట యా ఋషుల కొక పెద్దసమస్యగా నుండనోపును. దానికొఱకు నిగూఢవ్యంజనా శక్తిస్ఫుటత్వముల కలయికగల యా శబ్దరూపము లవశ్యముగా నేర్పడియుండును. కారణము లేవయిన కావచ్చును. మొత్తముమీద వేదమంతంతటను ఋషులందరు పదేపదే ప్రతిసూక్తములోను, సమానాభిప్రాయముల నొకే ప్రకారముగా సర్వత్ర నొకేరీతిగల శబ్దములతో, నొకేవిధమైన సాంకేతిక ప్రతిరూపములమాటున, తఱచుగా నొకేరకమైన భాషాసరళిలో, కావ్యకల్పనయెడనౌదాసీన్యము చూపుచు, అపూర్వభావనలనుగాని భాషాప్రత్యగ్రతనుగాని కాంక్షింపక, సహజకవితాశక్తిలో వెల్లడించియున్నారు. అనవరతము తమ శిష్యపరంపరకా సనాతనవిజ్ఞానసూత్రములను సంక్రమింపచేయుటయే యా ఋషుల యుద్దేశము. దీనికి వీలుగా నీరూపముల నొకరకమైన దివ్యసంకేతబీజములుగా సృష్టించినట్లు కన్పించును. ఏ ఋషిగూడ కేవల మందచందములను, కవితాసౌందర్యసంపన్నత నపేక్షించి యీ రూపనములను మార్చుట కెచ్చుట నేమాత్రము సమ్మతింపలేదు.

[12-2] వేదసూక్తశిల్పమున సుపరిష్కృత ఛందోరీతి నిరంతర కుశాగ్రబుద్ధిప్రకర్ష, కౌశలము, వాగ్రీతి, కావ్యమూర్తిత్వములో విశేష వైచిత్ర్యము, కానవచ్చును. అవి యాదిమాటవిసుల మొరకు రచనలు కావు; పరమోత్కృష్టప్రజ్ఞోపేతములు, సజీవములు, ఆత్మావధారిత ప్రచోదనముయొక్క బలిమి, సునియత చైతన్యమున రూపొందినవి: అయిననీ బృహత్తర ప్రజ్ఞాశక్తినంతటిని సర్వత్ర నొకేరీతిగ సర్వదా నొకేరకమైన సాధనములతో నుద్దేశపూర్వకముగా సావధానముగావినియోగించిరి. ఋషులకు వాగ్విన్యాసమొక సాధనమేగాని యది వారి ప్రత్యేక ధ్యేయముగాదు. వారిప్రధానాభినివేశము తీక్ష్ణతపోధ్యానాభ్యాసములు. అత్యంతోదాత్తప్రయోజనాదృక్పథముననే యవి యున్నత ఫలదాయకములు, సూక్తప్రోక్తయగు ఋషికి నతని శిష్యకోటి కది యాధ్యాత్మిక పురోగమన సాధనము.

ఋషియాత్మయం దుదయించి యంతఃకరణమందు ధీశక్తిగా పెంపొందిన యా సూక్తమంత్ర మతని సాధనలో నొక ప్రధానాంశము. తన యంతరంగాధ్యాత్మిక జీవితములో నేదైన నొక ముఖ్య తరుణమునో, సందిగ్ధావస్థనో సువ్యక్తముగా నివేదించుటకు సూక్తమే ఋషికి సాధనము. తనలో నవతరించు దివ్యత్వమును వ్యక్తముగావించి బలపరచుటకును తనలోని కుత్సితమును ప్రదర్శించు పాపశక్తులను హతమార్చుటకును సూక్తమంత్రము సహకరించును. పరమోత్కృష్టసిద్ధి కొఱకు ప్రయత్నించు నార్యసాధకుని చేతిలో నీమంత్రములు ప్రబలాయుధములు సుపథ సానువులపైనున్న నిరోధకశక్తులకును, దారికడ్డుపడు వృకములకు నుపస్రోతస్వినీ దస్యులకు నెదురుగ. నింద్రునివజ్రాయుధమువలె. నీ మంత్రములు ప్రజ్వలించును!

[13-1] నిర్వికల్పమగు వైదికభావస్థిరత్వము, గాంభీర్యసుసంపన్న కుశాగ్రశేముషితో మిళితమై యున్నందున వింతగొల్పు మీమాంసకు కొంత తావిచ్చుచున్నది: మానవుల భావనలకు నాధ్యాత్మికానుభవములకు నారంభదశలోను, ప్రాథమికవృద్ధివికాసదశలలో నిట్టి స్థిరరూపార్థములు లభ్యమగుట యసాధ్యమని పూర్వపక్షము గావింపవచ్చును. కాని, దీని కాధారము మనకు లభ్యమైయున్న ఋక్సంహితమేగదా? ఈ సంహిత ప్రాచీనఋషుల భావనానుభవములు పరిణతిచెందిన యంతిమ దశను చిత్రించునదేగాని వాని ప్రాథమికదశను గాని, పరిణామాభివృద్ధిక్రమమునుగాని తెలుపుటలేదని చెప్పవచ్చును. అందువలననే వేదమందత్యంత ప్రాచీనసూక్తములు కొన్ని, యనియతములై యెక్కువ మార్దవములో గూడిన తత్పూర్వభాషాశబ్దరూపములతో నిర్మితమైన పురాతనోపదేశగీతములయొక్క నూతన భాషాంతర వివరణములుగా కానవచ్చును. (వేదములోనే పదేపదే పూర్వర్షులను, నూతనఋషులను వేఱుజేసి వక్కాణించి యున్నారు. ఋగ్వేదసూక్తములు రచింపబడిన నాటికే యా పూర్వర్షు లాద్యజ్ఞాన స్రష్టలుగను [14] దైవసమానులుగను పూజింపదగినంత ప్రాచీనులైరి.) వేదవ్యాసుడు, పూర్వయుగాంతప్రళయమందు

మునిగిపోయిన, తత్ప్రాచీన సుసంపన్నార్ష వాక్యములను, పరిగణించి సమీకరించిన బృహత్సంపుటమే, ఋగ్వేదమను పురాణసంప్రదాయమీ విషయమును బలపఱచుచున్నది. వేదసంహితను విడమరచి, కృష్ణ ద్వైపాయనుడనీ ప్రసిద్ధిగొనిన వ్యాసభగవానుడు, యుగసంధియం దొక చెంప శతాబ్దముల తరబడి సంజనీడలు సాగి యిరులు ముసురుకొనుచున్న కలియుగోత్పత్తిని గాంచుచు, మఱొకచెంప ప్రాచీన మహర్షులు దర్శించి ప్రవచించిన యాధ్యాత్మిక జ్ఞాన కాంతులను విరజిమ్మిన ద్వాపరయుగాంతమును సింహావలోకనము గావించుచు, స్థూలదృష్టికి సునిశ్చితమైనట్లు గన్పించు సులభసాధ్య భౌతిక జీవితశేముషీ తార్కిక హేతువాదముల వైపట్లు సాచుచు హీనదశకు దిగజారుచున్న తమ తరువాతి తరముల మానవజాత్యుద్ధరణకై యనుగ్రహించిన పవిత్రోపదేశములే యీ వేద సంహితలని లోకప్రసిద్ధమై యున్నది.

[14-1] ఇవియన్నియు వితర్కానుమాన నిర్ణయములే యయినప్పటికిని, మొత్తము పర్యవసానమునుబట్టి, మానవజాతి పరివర్తన కాలచక్రానుసారము, వేదము యుగానుక్రమముగ చాటునబడి యంతరించినదను పురాతన సంప్రదాయములో సత్యమున్నదని నిరూపితమగుచున్నది. ఈ వేద కాలమునకు వెనువెంట సన్నిహితమై వెలిసిన మహోత్కృష్ట భారతీయ వేదాంతాధ్యాత్మిక విజ్ఞాన యుగారంభమునకు చిరకాలపూర్వమే ప్రాచీన ఋషుల వేద మీవిధముగ నత్యంతభాగము మఱుగున పడిపోయినందుననే, యీ వేదాంతులుగూడ వేదరహస్యమును తెలిసికొనుటకు మార్గాంతరములేక యత్యధిక ప్రయాసతో తపోధ్యానములవలన నా ప్రాచీన విజ్ఞాన విషయములందు తమకు సాధ్యమైనంతవఱకు పరిగ్రహించిరి. వైదిక ఋషుల గూఢ విద్యానుష్ఠాన విధానములు సామాన్యమానవులకు దుస్సాధ్యమైన యభ్యాసానుభవములమీద నాధారపడి యుండుటే దీనికి కారణము. ఆ యభ్యాసానుభవముల సాధనకవసరమైన శక్తి, దానికి తోడ్పడు ప్రతిభ పెక్కుమందిలో మొలకెత్తినను సంపూర్ణముగా వృద్ధి చెందక నణిగి యుండును. మఱికొందఱిలో నవి చుఱుకుగా నున్నప్పటికిని యాచార వ్యవహారములలో మిశ్రితమై క్రమహీనముగా వర్తించు

చుండును. మానవజాతి పరిణామక్రమమునందీ పరమసత్యాన్వేషణము నకు పూనుకొనునట్టి యుద్యమమందు ప్రారంభతీక్ష్ణత నధిగమించు నప్పుడు మధ్యమధ్య యలసటవలన విశ్రామసమయము లవశ్యమేర్ప డును. అట్టి తరుణములందు తొలుత పొందిన సత్యవిజయములు సహ జముగా కొంత మాటున పడియుండును. అట్టి తరుణములు వైదిక ఋషు లకుగూడ సంభవించినట్లు వేదసూక్తములే ఋజువు గావించుచున్నవి. ఇటీవల వేదరహస్యమునకు ప్రాప్తించిన స్థితియు నట్టిదేకావచ్చును. అందువలన నా ప్రాచీన సూక్తములలో నుద్దేశపూర్వకముగా నర్థద్వయ ప్రతిపాదకభాష ప్రయోగింపబడి యున్నందున కష్టసాధ్యమైన యా కీల కమును తెలిసికొనక, సూక్తములనెంత సూక్ష్మముగా పరిశీలించినను చాటుననున్న సత్యరహస్యము విదితము కాదు.

[14-2] కాని, యందలి భాష యెంత దుర్బోధముగ కన్పించి నప్పటికిని దాని రహస్య కీలకమును గ్రహించితిమేని వేదసత్య మవగత మగుట తథ్యము [15] దాని యర్థద్వయ ప్రతిపాదకభాష యుద్దేశపూర్వక మగుటవలన నది సామాన్య మానుషబుద్ధికి భ్రాంతిగలిగించి దారి తప్పించ గల సందిగ్ధసూచనలతో నిండి యున్నందున్నను, దాని రహస్యము మఱింత గాఢముగను జయప్రదముగను పదిలమైయున్నది. అందువలననే కేవల భౌతికావలంబమైన మధ్యయుగ భారతీయ శేముషికి వేదరహస్య పునఃపరిశీలన దుస్సాధ్యమైనది. శాస్త్రజ్ఞు లపరిమిత శ్రమచేసినను తృప్తి కరమైన ఫలితమును పొందలేకపోయిరి. పూర్వమాచార్యుడైన ఋషియే పురోహితుడుగా గూడ వైదిక కర్మకలాపములకధికారము వహించి శ్రుతు లను కంఠస్థముగావించి గానముచేయుచు వివరించుచు నధ్యయనము గావించుచుండినందున తత్పరంపరాగత సంప్రదాయ జ్ఞానమే యా నాడు వేదార్థగ్రహణమున కొక వెలుగుబాటగా మిగిలి యుండెను. కాని యప్పటికే వేదార్థము న్యూనత జెంది యస్పష్టమై యుండెను. క్రమక్రమముగా ప్రసిద్ధ పురోహితులు సైతము తాము వల్లించు పవిత్ర మంత్రముల సంపూర్ణార్థమునుగాని సత్య శక్తులనుగాని తెలిసికొనకయే కేవల కర్మ కలాపములను మాత్రము నిర్వహింప దొడ

గిరి. అందువలన వైదిక క్రతు కర్మానుష్ఠాన ప్రయోగములందలి బాహ్య భౌతికాంశములు బలిసి కరుడుకట్టినవి. దీని ఫలితము ఋషు లేకప్పు డే యంతరార్థమును గుప్తపరచుటకు ప్రయోగించిరో యా సాధనములే యా యర్థమును దిగమ్రింగి నిలబడినవి. వేద మసంఖ్యాక కాల్పనిక గాథలకును, కర్మానుష్ఠానములకును నిలయమైనది. అందలి సంకేతిత యజ్ఞశక్తి యంతర్థానమైనది. నిగూఢోపాఖ్యానములలోని యనబోధ ప్రభావ మపగతమై పైకి కనిపించు నర్థరహిత వికృత మిథ్యారూపము లతో మిగిలినవి.

(15. 1) వేదమంత్రములను: వేద యజ్ఞానుష్ఠానములను మూలాధారములుగా గైకొని ఋషుల యాధ్యాత్మిక భావానుభవముల నవ్య నిర్వచనమును శక్త్యుపేతముగ పునరుద్ధరించిన యాగమములే బ్రాహ్మణోపనిషత్తులు. వీని సరణిలో పరస్పరాపూరకములైన రెండు దృక్పథములు కలవు. మొదటిది: బ్రాహ్మణములలో నివేదితమైనది; వైదిక రూపముల పరిత్రాణము. రెండవది: ఉపనిషత్తులలో ప్రదర్శితమైనది; వేద సత్య రహస్య బోధనము.1

(15. 2) వైదిక క్రతు కర్మ కలాపములలోని సూక్ష్మాంశములు, వాని భౌతిక ప్రయోగ నిబంధనలు, వివిధ భాగముల సాంకేతికార్థ సంకల్పములు. (16) కర్మకాండమునందలి సంచరణోపకరణము లస్పష్టముగ నున్న సూచనోదాహరణముల యుద్దేశములు, ప్రాచీన కల్పనా కథల సంప్రదాయార్థముల ప్రజ్ఞాపనము మున్నగువానిని స్థిరపఱచి భద్రము గావించుటకు బ్రాహ్మణములు కృషి యొనర్చినవి. ఆనాడు దుర్బోధములైన యంశములను వివరించుటకై గాథ లనేకములు, సూక్త

1 ఈ యధ్యాయములో నా విమర్శనల ప్రముఖ పిండీకృత తాత్పర్యాభిప్రాయములు మాత్రము గ్రహింపబడినవి. ఉదాహరణమునకు బ్రాహ్మణములలో తత్త్వ జ్ఞానార్థములను విమర్శించు ఘట్టములుకూడ పెక్కు లున్నవియని గమనింపవలెను.

కాలానంతరము బ్రాహ్మణములను రచించినవారు సృష్టించినవే యని స్పష్టమగుచున్నది. తదితరములు కొన్ని ప్రాచీన ఋషులు సాంకేతిక సాధనాంశములుగా నుపయోగించిన మూలములోని కల్పనాగాథ లుపాఖ్యానములే కానగును. కాదేని సూక్తరచనలకు సంబంధించిన వాస్తవ చారిత్రిక విషయముల జ్ఞాపకము లైన గావచ్చును. శ్రుతి సంప్రదాయ ప్రకాశనము సర్వదా యస్పష్టముగనే యుండును. ఈషదూనముగా నష్టమైపోయిన యత్యంత ప్రాచీన సంకేతములమీద నిర్మితములగు నూతన సంకేతములు, తత్పూర్వీన సంకేతాభిప్రాయములను ప్రకటించి ప్రదర్శించుటకు బదులు వానిని త్రోసిరాజనగలవు; అందువలన బ్రాహ్మణములు పెక్కు చోద్యములకు నెలవయినవి. అయినప్పటికిని మన పరిశోధనకు వాని యుపయోగ మీషన్మాత్రమే; కాగా నిష్కృష్ట వాక్యవివరణకు పూనుకొనువెడ నాయా సూక్తార్థములను నిర్వచించుటకుగూడ వాని ప్రామాణ్యము శంకనీయముగనే యున్నది.

(16. 1) ఉపనిషద్ద్రష్టలు దీనికి భిన్నమైన దృక్పథముతో వేఱొక పద్ధతి నవలంబించిరి. నష్టమై క్షీణించుచున్న యా ప్రాచీన విజ్ఞానప్రాప్తికి, తపోధ్యానములతో నా యాధ్యాత్మికానుభవములకై, ప్రయత్నించిరి. స్వాత్మప్రబోధానుభవములకు ప్రాచీన వేదమంత్రముల నాలంబనములుగను ప్రమాణములుగను గ్రహించిరి. పురాతన వేదసత్యములను మఱల నూతన రూపములతో సంపాదించుటకు వారికి వేద మంత్రములు మూల భావనాదర్శనము లైనవి. తాము దర్శించి తెలిసికొనిన సత్యములను తమ సమకాలికుల వేదసూక్తములో నున్నదానికన్న నెక్కువ స్పష్టమైన మాటలలో వివరించిరి. వారు ఋక్కులను పక్షపాతముతోనే విమర్శించిరని చెప్పవచ్చును. అత్యాచార పాండిత్యముతో మూలమునందలి ప్రతి శబ్దమునకు నిష్కృష్టార్థమును ప్రతి వాక్యమునకు దాని రూపానుసరణినిబట్టి కచ్చితమైన భావమును తు. చా. తప్పక నిర్వచించుటకాదు వారి యుద్దేశము. ఉక్త మాటలతో వెల్లడిచేయగల సత్యమునకన్న నుదాత్తతరమైన పరమసత్యము నన్వేషించువారగుటచే

వారి తపోలక్ష్యమైన తేజస్సును ప్రకటించుటకు వ్యంజకములైన శబ్దము లనే ప్రయోగించిరి. కేవల శబ్దార్థములు తెలియకయో, తెలిసినను వానిని నిర్లక్ష్యము చేసియో యించుమించుగా ప్రతిచోట సామాన్యులకు దుర్గమమైన శబ్దసాధనాంశ సంభూతమగు సాంకేతిక వివరణ పద్ధతినే యవలంబించిరి. అందువలన ప్రాచీన వైదికఋషుల ప్రధాన భావము లను, మన సత్త్వ సరణిని గ్రహించుటకే యుపనిషత్తు లమూల్యము లైనవి. [17]అయినప్పటికిని వారుదహరించు వేదఋక్కుల నిష్కృష్టా ర్థమును నిర్ణయించుటకుమాత్రము బ్రాహ్మణములవలెనే యివిగూడ నీష న్మాత్రమే యుపయోగపడును. వేదసూక్తముల నిర్వచనమున కన్న వేదాంత దర్శన సంస్థాపనమే వారి యథార్థకృషియైనట్లు కన్పించు చున్నది.

[17-1] ఐనను వారి మహోద్యమము వలన యాత్మతత్త్వ వివేక జ్ఞానములు వెనుకటికన్న క్రొత్త తీరులతో సుస్థిరముగాను, సమర్థవంతము గాను ప్రతిపాదింపబడి వేదసత్యము వేదాంతదర్శనముగ నవతరించినది. ప్రాచీనవైదిక విజ్ఞాన సంస్కృతీశైథిల్యమునకు దోహదములైన రెండు ప్రబల శక్తులీ వేదాంతోద్యమమునందు కన్పించును : మొదటిది; క్రమ క్రమముగా కేవలము శుద్ధాధ్యాత్మిక లక్ష్యోద్దేశముల ప్రాధాన్యతను పెంపొందించి వైదిక యజ్ఞకర్మకలాపములను, యజ్ఞమంత్రముల లౌకిక ప్రయోజనముల నప్రధానములుగ జేసినది. ప్రాచీన మహర్షులు బాహ్యాంత రార్థములకు, భౌతికాధ్యాత్మిక జీవితముల మధ్య కాపాడుకొనుచువచ్చిన సమన్వయ సంయోజనములను వేదాంతము త్రోసిపుచ్చి చిందరవందర గావించినది. చివర వైరాగ్యపరిత్యాగములవైపు మొగ్గు చూపు నూతన సమన్వయ సంయోజన మొకటి స్థాపితమైనది. ఇది కొంతకాలము సమర్థించుకొనుచు వచ్చినదికాని తుదకు దీనియందలి తీరులు బౌద్ధమత ములో జొచ్చి శ్రుతిమించి రాగాన బడుటవలన నిదిగూడ భ్రష్టమై ఛిన్నా భిన్నమైనది. సంకేతగర్భితమైన యజ్ఞకర్మకలాపములు నానాటికజాగళస్తన ములవలె నిరుపయోగమై ప్రతిబంధకములుగ తయారైనవి. ఇట్టి పరిస్థితులలో సహజముగా యజ్ఞవిధులు ప్రయోజనరహితములైన తంతుగా

మారుటవల వానికింక నంటిపెట్టుకొన్న జాతీయ తత్త్వమందలి యత్యంత బాహ్యార్థములన్నిటికి నపరిమిత ప్రాధాన్యము నాపాదించి వానిలోని సూక్ష్మాతిసూక్ష్మరిక్తాంశములను గూడ బలవంతముగా నెత్తిమీద రుద్దుటయు జరిగినది. ప్రమాణ సిద్ధాంతపూర్వకముగా నంగీకృతము కాకపోయిన నాచరణలో వేదమునకు వేదాంతమునకును మధ్య బలవత్తరముగ కనిపించు నగాధ మేర్పడినది. ఈ విభేదమును సూత్రప్రాయముగా "పురోహిత కర్మఠులకు వేదము, జ్ఞానులకు, తాపసులకును వేదాంత" మని చెప్పనగును.

[17-2] వేదాంతోద్యమము కొనివచ్చిన రెండవ ప్రవృత్తి, గూఢజ్ఞులైన వైదికఋషులు తమ విజ్ఞానమును గుప్తపరచుటకు ప్రయోగించిన కవితారూపక వ్యక్త కల్పనాచ్ఛాదనములగు సంకేత పరిభాషా శృంఖలములను క్రమముగా సడలించి వైచినది. దానికి ప్రత్యామ్నాయముగా విస్పష్ట ప్రతిపాదకమగు తత్త్వశాస్త్ర పరిభాషను ప్రవేశపెట్టినది. ఈ పద్ధతి సంపూర్ణముగా పరిణతి జెందుటవలన వైదిక యజ్ఞ కర్మానుష్ఠానములతోబాటు వేద మంత్రములు గూడ నిరుపయోగము లనిపించుకొని వ్యవహారచ్యుతము లైనవి. ఉపనిషత్తుల భాష వేదసూక్తముల భాషకన్న నెక్కువ స్ఫుటముగను సూటిగను కనిపించుటవలన తత్త్వజిజ్ఞాసుల హృదయములం దుపనిషత్సూత్రములు, వశిష్ఠ విశ్వామిత్రాదుల ఋక్కులను ద్రోసిరాజని మహోన్నత భారతీయచింతన కవియే యుత్తుంగ శిఖరములై వెలసినవి. క్రమముగా విద్యకు మూలాధారముగా వేదమనావశ్యకమై వెనుకటి భక్తిశ్రద్ధలతో వేదాధ్యయనము చేయుట యంతరించెను. తరువాతి తరములవారి భావనారీతులు ప్రాచీన ఋషుల విచారమునకు సంపూర్ణముగా భిన్నమైనందున వేదసంకేత పరిభాష వ్యవహారలుప్తమై, శేషించిన గూఢార్థప్రజ్ఞ గూడా నష్టమైపోయినది. అంతఃప్రబోధయుగములంతరించి శేముషీహేతువాదయుగ ప్రారంభోషస్సు ప్రసరించినది.

[18-1] బౌద్ధమతమీ విప్లవమును పూర్తిగావించి ప్రాచీనప్రపంచమునకు సంబంధించిన బాహ్యార్థములందలి గౌరవాడంబరములను కొన్నిటి నాచారపుతంతులను మాత్రమే మిగిల్చినది. బౌద్ధమతము వైదిక యజ్ఞతంతులను నిర్మూలించుటకును, తత్త్వశాస్త్రాదివైజ్ఞానిక విషయములందు సంస్కృత భాషాస్థానమున. నాటి వ్యవహార భాషలను వాడుకలోనికి తెచ్చుటకును, తీవ్రముగా నుద్యమించినది. కాని త్వరలోనే కారణాంతరములవలన పౌరాణిక హిందూమతము మరల తలయెత్తుటచే బౌద్ధుల యుద్యమములు సఫలమగుటకు కొన్ని శతాబ్దములుపట్టెను. అయినప్పటికిని యీ వ్యవధి వేదోద్ధరణమున కేవిధముగ నుపకరించలేదు. ఈ క్రొత్తమతమునకు లభించుచుండిన ప్రజాదరణమును ఢీకొనుటకు దుర్బోధ్యములైన ప్రాచీన వైదిక గ్రంథములు నిరుపయోగములైనవి. హిందూమత పాక్షిక విద్వాంసులు తమ ప్రచారమునకై యత్యంతనూతన సంస్కృత భాషయందు సులభశైలిలో నితరగ్రంథములను రచించి ప్రజల కందజేయవలసివచ్చినది. వేదవిజ్ఞాన రచనలను, ప్రాచీన పురాణేతిహాసములను మూలపడవైచిరి. ప్రాచీనవైదిక కర్మకలాపముల బదులు నూతనతన్త్రానుష్ఠానరూపము లేర్పడినవి. ఒకప్పుడు వేదములు ఋషుల చేతులలోనుండి పురోహిత కర్మఠులకు సంక్రమించినట్లే బౌద్ధకాలానంతరమవి యాపురో
[19] హితుల చేతులలోనుండి పండిత శాస్త్రజ్ఞులకు సంక్రమించినవి. వారి పాలనలో వేదవిజ్ఞానార్థము పూర్తిగావికలమై దానియథార్థగౌరవ పవిత్రతలు సాంతమంతరించినవి.

[19-1] అట్లనుటచే క్రీస్తుశకమునకు పూర్వము వందలేండ్లనుండి భారతీయ విద్వాంసులు వేదసూక్తములయెడ గావించిన మహత్తరకృషి యంతయు వ్యర్థమైనదే యని కాదు నా యభిప్రాయము. వేదరహస్యమంతయు నష్టమై సూక్తమంత్రములు వ్యవహారచ్యుతమై వేదప్రామాణ్యము నిర్జీవమైపోయినప్పటికి నా వేదములన్నిటిని బహుజాగ్రత్తగా కాపాడి మనకు లభ్యమగునట్లు భద్రముజేసి రక్షించిన దా పండితుల నిశ్చలభక్తియు నచంచల సంప్రదాయమే. వేదరహస్యపునర్గ్రహణమున

కవశ్యములు నమూల్యసాధనములగు సంహితలు పదపాఠ స్వరములతో నత్యంతసూక్ష్మముగా వ్యవస్థీకరించి యవిచ్ఛిన్నముగా నిర్దేశింపబడినవి. అట్టి విశుద్ధ మూలముతోబాటు దానికత్యంతముఖ్యమైన యాస్కనిరుక్తము, నడుగడుగున విభ్రాంతి గొల్పునంతటి లోటుపాట్లు పెక్కు లున్నప్పటికిని వేదాధ్యయనమున కత్యంతావశ్యకమై తొలిమెట్టుగా వెలయుచున్న సాయణ భాష్యమును నింతకాలము కాపాడి సురక్షితముగా మనకు సమర్పించినవా పండితుల యకుంఠితదీక్ష, ధర్మపరాయణతలేగదా !

—///—

అధ్యాయము 2

వైదిక సిద్ధాంత సింహావలోకనము

2 పండితులు

[20-1] వేనవేలేండ్ల మునుపటినుండి యవిచ్ఛిన్నముగ, నిర్దుష్టముగ, విశుద్ధముగను స్థిరపడియున్నట్టి వేదసంహిత నేడు మనకు లబ్ధమైయున్నది. ఇది ప్రాచీన గ్రీకు (Greek) వికాసమునకు సమకాలీనమైనదనియు, భారతీయ ప్రజ్ఞ వెల్లివిరిసిన మహోన్నత కాలమునుండి మనకు సంక్రమించినదనియు నిప్పటికి పాశ్చాత్యులు తెలిసికొనగలిగిన విషయము. కాని వేదమూల మంతకన్న నెంతో పురాతనమైనదనియు, భారతీయ పరంపరాగతోత్తమ సాహిత్యశాస్త్రములలో చిత్రింపబడిన నాగరికతా సంస్కృతుల ప్రతిష్ఠాపన కీ వేదమే పునాది యనియు, రూఢిగా చెప్పవచ్చును. ఆ నాటికే యిది యెంత ప్రాచీనమైయుండెనో యూహింప నలవికాదు. చారిత్రిక బుద్ధికిది యతీతమైన విషయము. అయినను దీనిమూలమనాద్యమని యత్యంతపురాతనమని యుద్ఘోషించు కారణములు మెండుగానున్నవి. అమోఘ యజ్ఞసాఫల్యము నిర్దుష్ట నిశ్చిత సూనృత సుస్వర మంత్రములమీద నాధారపడియుండినందున వైదికులకు నిర్దుష్టవర్ణసుస్వరోపేతమైన సంహితాపాఠము పరమావశ్యకమై యుండెను. దీని కుదాహరణముగా బ్రాహ్మణములందు త్వష్టృకథ చెప్పబడినది. తన పుత్రుని జంపిన యింద్రునికి ప్రతి హంతకుని సృష్టించుటకై యతడు యజ్ఞము చేసినప్పుడు మంత్రోచ్చారణములోని స్వరదోషమువలన నింద్రుని జంపువాడుగాక నింద్రునిచే జచ్చువాడు పుట్టెను. ప్రాచీన భారతీయ శేముషీప్రజ్ఞయొక్క యద్భుతకుశాగ్ర సూక్ష్మతగూడ లోకప్రసిద్ధమే. కురువంశేతిహాసమైన ప్రాచీన మహాభారతమునకుగూడ ప్రక్షిప్తములతోను, మార్పుల

తోను, చేర్పుకూర్పులతోను కాలక్రమమున నొక క్రొత్త రూపమును దాల్చునట్టి గతి పట్టినదిగదా! వేదమునకట్టి యవస్థ పట్టకుండా దాని పవిత్రత దానిని రక్షించినది. వ్యాసునికి పూర్వముండిన వేదస్వరూపము మనకు తెలియదు; కాని, వ్యాసభగవానుడు సంతరించి విడమఱచిన సంహిత మాత్రము యథాతథముగా చెక్కుచెదరక మనకు లభ్యమైయున్నదనుట తథ్యము.

[20-2] ప్రస్తుతము లిఖితరూపముననున్న సంహితమాత్రము యథాతథముగా వ్యాస విరచితము కాదు. కావ్యయుగమునాటి సంస్కృత ఛందోరీతి [21] వైదికఛందోరీతికన్న ననేకాంశములలో వేఱుపడినది. విశేషించి సంస్కృత పదయోజనములో దాని ప్రత్యేకలక్షణమగు శబ్ద సంధి విషయమున వేదభాషయం దెక్కువ స్వేచ్ఛ కన్పించుచున్నది. ప్రాచీన ఋషులు నాడు సజీవముగా వ్యవహారములోనుండిన భాషను ప్రయోగించునప్పుడు సహజముగా వ్యాకరణ నియమముల నంతగా పాటింపక శ్రవణసుభగముగనే పదములను కూర్చిరి. కొన్ని చోట్ల వ్యస్త శబ్దములను కలిపివేసియు, మఱికొన్నిచోట్ల కలపకుండ వదలివేసిరి. కాని వేదము నుల్లేఖించునాటికి వ్యాకరణసంధి సూత్రములు భాషమీద నత్యంత బలవత్తర ప్రభావము కలిగియుండెను. అందుచేత నా యుల్లేఖనమునకు పూనుకొన్న వారందఱు వ్యాకరణ శిరోమణులగుటవలన సహజముగా వారికి వీలైనంతవఱకు ఋక్కులను వ్యాకరణ సూత్రముల కనుగుణముగా లిఖించిరి. అట్లయినను మంత్రోచ్చరణాస్వరముల యెడ వారికిగల యత్యంత శ్రద్ధాభక్తులవలన వారమిత జాగ్రత్తవహించి, సంహితలో మూలముతోబాటు పదపాఠమునొకదానిని సహితమేర్పఱచి లిఖించిరి, ఆ పదపాఠమందు సంధులనన్నిటిని విడదీసి మూలపదములను స్వరానుసారము విడి విడిగా లిఖించుటయేగాక సమాసవిగ్రహవాక్యము లనుగూడ సూచించిరి.

[21-1] ఇట్టి పద్ధతి సామాన్యపండితుల చేతులలో తేలికగా గందరగోళము గావింపగలదు. ఈ పద్ధతిని యవలంబించి లిఖించినప్పటికిని సంహిత యీషణ్మాత్రముగూడ చెడకుండ, విధ్యుక్తమైన మూల

మును వైదిక ఛందోరీతినే యనుసరించుచు. మూలముయొక్క శ్రుతి సామ్యత న్యూనముగాక విభజించుటకు సర్వదానిర్దుష్టముగ సంపూర్ణముగా సాధ్యమగుచుండుట వేదమును శ్రద్ధా భక్తులతో పఠించి వల్లించుచుండిన యా ప్రాచీన పండితుల ప్రసాదమే యని చెప్పవలెను. పదపాఠ యాథార్థ్యమునుగాని నిర్దుష్టతనుగాని శంకింపవలసిన తావులు చాలా యరుదుగా నున్నవి.

[21-2] సంపూర్ణ విశ్వాసముతో సమ్మతింపదగిన మూలసంహితము మన పరిశీలన కాధారముగా లభ్యమై యున్నది. ఇందచ్చటచ్చట క్వాచిత్కముగా కొన్ని యేకదేశములు న్యూనములుగను సంశయాస్పదములుగను కన్పించినప్పటికిని, మొత్తముమీద సామాన్య ప్రాచీన పాశ్చాత్యగ్రంథములలో నవసరమగునట్టి యథేచ్ఛమైనచేర్పుకూర్పుల కిం దెట్టి తావుగాని కన్పించదు. మన యుద్యమమున కిది ప్రత్యగ్రామూల్యావకాశము. దీనికి మనము ప్రాచీన భారతీయ పండితుల శ్రద్ధాభక్తులకు పుణ్యశీలతకు నెంతో కృతజ్ఞులమై ఋణపడి యున్నాము:

[21-3] కొన్ని ఇతరవిషయములలో మాత్రమా పండితుల సంప్రదాయమును యథాతథముగా నిర్విచారముగ ననుసరించుటకు వీలులేదు. ఉదాహరణకు — ఆయా సూక్తముల, నాయా ఋషుల కాపాదించినపుడు తత్పూర్వ సంప్రదాయము దృఢముగను భద్రముగను లేని పట్టుల నాపండితుల యాపాదనలను కొన్నిటిని శంకింప వలసి వచ్చుచున్నది. కాని యిట్టి వన్నియు [22] నతి స్వల్పా ప్రధానాంశములే. దానిలోని సూక్తముల విన్యాసము చాల వఱకు నిరవశేషముగ, యథాతథముగ, క్రమముగ నున్నదనియే నా యభిప్రాయము. అచ్చటచ్చట నేవైన కొన్ని వ్యతిరేకములు కన్పించిన నవి యతి స్వల్పములు నప్రధానములు. కొందఱికి కొన్ని సూక్తము లసందర్భముగ కన్పించుచున్నవనిన నవి వారికి దుర్బోధములగుటవలననేగాని సంహితలోని యెట్టి పొరపాటువలనకాదు. అందులోని నిగూఢతత్త్వమును తెలిసికొనిన వెంటనే దాని సంపూర్ణ సమగ్రోత్కృష్ట భావ భాషా ఛందోరీతులు, వాని సౌందర్యము విదితమగును.

[22-1] వేదవివరణమున కీ నూతన యుద్యమమందు ప్రాచీన భారతీయ పండితుల సహకారము నాశించునపుడు కొంత నిగ్రహము తప్పనిసరి యగుచున్నది. ఏలనన, తత్పూర్వ ప్రసిద్ధ విద్వాంసుల నాటికే వేదములయెడ కేవల కర్మానుష్ఠాన దృక్పథమే దృఢపడి యందలి శబ్దములు, వాక్యములు సాంకేతికోపాఖ్యానోదాహరణములు మున్నగు వాని యొక్క యంతరార్థమందలి భావరహస్య మస్పష్టమై మరుగున పడి పోయి చాలాకాలమైనది. అప్పటికే నష్టమైన యా రహస్యమును కొంతమైనను తిరిగి గ్రహించుటకు ప్రధానముగా నవసరమైన యాధ్యాత్మికానుభవముగాని, యాత్మప్రబోధముగాని, యా పండితులకు లేకపోయినది. అట్టి కృషియందు కేవలవైదుష్యము, విశేషపాండిత్యప్రకర్ష యుక్తి చాతుర్యములు, మోహజాలమేయగునుగాని మార్గదర్శకము లేమాత్రము కానేరదు.

[22-2] మనకు మహోపకారమైన యాస్కనిరుక్తమందు గూడ న్యూనాధికములైన రెండంశములను వేర్వేఱుగా గమనింపవలెను. యాస్కుడు నిఘంటుకారుడుగా వైదికశబ్ద నిర్వచనముచేసి వివిధార్థములను వెల్లడించునపుడు నిరుక్త ప్రామాణ్యము బృహత్తరమైనదే; అట్టియెడ నతనిసహకార మత్యంతప్రధానమైనదే. కానికాలవిపర్యయమువలన ననేక వేదశబ్దములప్రాచీనాభిప్రాయములు యాస్కునికాలమునాటికే లుప్తమైనందుననతనికికూడ నవియందుబాటులోలేకపోయినట్లుకనిపించుచున్నది.నిర్దుష్ట శబ్దశాస్త్రము లోపించుటవలన నాశబ్దార్థములనుగ్రహించుట కతనికి శక్యము కాలేదు.అయినప్పటికిని చాలవఱకా యర్థములన్నియు సంప్రదాయానుగుణముగా భద్రముగనేయుండెను, అందువలన యాస్కుడు తనవ్యాకరణపాండిత్యమును ప్రయోగింపక సంప్రదాయమును పాటించినతావులందు ప్రతిపాదించిన యర్థములు సూక్తవాక్యసందర్భములకు సర్వత్ర నత డుద్దేశించిన రీతిగా యోగ్యములు కాకపోయినను ప్రామాణిక శబ్దశాస్త్రానుసారమవి సముచితార్థములేయని ధ్రువ పఱచవచ్చును. మొత్తముమీద యాస్కుని శబ్దశాస్త్రజ్ఞతకన్న నతని నిఘంటు రచనాకౌశలమెక్కువగా రాణించుచున్నది. వ్యాకరణశాస్త్రమును తొలుత సృష్టించి పెంపొందించినది

భారతీయ విద్వాంసులేగాని, ప్రామాణిక శబ్దశాస్త్రము మాత్రము నవీన పరిశోధనా ఫలితమేయని చెప్పవలెను. [23] భారతదేశములోగాని, ఐరోపాఖండములోగాని. ప్రాచీనకాలమునుండిపందొమ్మిదవశతాబ్దమువాక, శబ్దశాస్త్రవిచారము కుశాగ్రబుద్ధినైపుణ్యముతో నప్రమాణికముగా విద్వాంసుల స్వకపోలకల్పిత సూత్ర పరంపరలుగా నుండెను. యాస్కుడు గూడ నిట్టి శబ్దవిచార పద్ధతులనే యవలంబించెను. అట్టియెడ తప్పనిసరిగా మన మతని రాద్ధాంతములను తిరస్కరించుట యవసర మగును. యాస్కుని ప్రత్యేక సూక్త వివరణములుగూడ, తదనంతర కాలీనడగు సాయణుని వైదుష్యమునకన్న నెంతమాత్రము సముచితముగా కన్పించవు.

[23.1]యాస్కనిరుక్తముతోను, తదితరసమకాలీన ప్రమాణగ్రంథములతోను ప్రారంభమైన సజీవనిసర్గవేద నిర్వచనోద్యమము సాయణుని భాష్యముతో ముగిసినది. ప్రాచీన భారతీయ శేముషీ వైభవము నూతన కాంతులను వెలార్చుచు చరిత్రయుగమునకు వెనుకటి విజ్ఞాన సంపదను సంతరించి క్రొత్త మూసలలో పోత పోయుచుండిన కాలమున యాస్కనిరుక్తము వెల్లిపరిసినది. మహమ్మదీయులదాడుల సంక్షోభము నెదుర్కొని ప్రాచీనార్యసంస్కృతి ఛిన్నాభిన్నమై ప్రాంతీయముగా ముక్కలుముక్కలగుటకు పూర్వము దక్షిణాపథమందు తలదాచుకొని కేంద్రీకృతమైన పురాణసంప్రదాయము మనకందజేసిన చిట్టచివరి మహోన్నత గ్రంథము సాయణభాష్యము. నాటినుండి నేటివఱ కచ్చటచ్చట నప్పుడప్పుడు కొన్ని యపూర్వ సాహసోద్యమము లారంభశూరత్వముతో బయలుదేరినవేగాని యవియన్నియు నూత్నసృష్ట్యనుసంధాన ప్రయత్నములు మాత్రమే. సార్వజనీనము, బృహత్తరమునైన సాయణాచార్యుని మహోన్నత కృషినంటిదింతవఱ కెవరికిని సాధ్యము కాలేదు.

[23.2] పూర్వమునుండి మనకు సంక్రమించిన యీ మహోన్నత భాష్య గుణోత్కర్షము సుస్పష్టమే. ఆనాటి యుత్తమోత్తమ విద్వాంసుల సహాయ సహకారములతో సాయణప్రణీతమైన యీ గ్రంథము వారి యసాధారణ పాండిత్య ప్రతిభలను ప్రదర్శించుచున్నది. ఇది కేవల

మొక వ్యక్తియే సాగించి సాధించుటకు వీలు కానంత కృషియేమో యని పించుచున్నది. అయిననందు ప్రత్యేకముగా సాయణుని యత్యున్నతాను సంధాయక శేముషీ ప్రజ్ఞ హత్తుకొని యున్నది. ఇయ్యది బహువిస్తృత మైన ప్రణాళికననుసరించినను, భారతీయ సాంప్రదాయిక వ్యాఖ్యానము లలో సామాన్యముగ నపురూపమైన కవితాశోభతో, సంక్షిప్తోజ్జ్వల శైలిలో నత్యంతసరళముగ రచింపబడినది. వివరణములలో పరస్పరా సంగతములు కన్పించుచున్నప్పటికిని, మొత్తముమీద సుసంగతమై యొప్పుచున్నది. పాండిత్యాడంబరమెక్కడను కన్పించదు. మూలముతో సతమతమైనప్పటికి నతిచమత్కృతితో దానినిట కానరానీయలేదు. తన ప్రత్యర్థులు సైతమంగీకరింపక తప్పనియంతదృఢ ప్రగల్భ ప్రామాణ్యత, విస్పష్ట సూక్ష్మదృష్టి యందిమిడి యున్నవి. వేదపరిశీలన మొదలిడిన [24] పాశ్చాత్య పండితులెల్లరు విశేషముగ సాయణుని వివరణము లందలి శేముషీతార్కిక ప్రజ్ఞను జూచి యాశ్చర్యచకితులైరి.

[24-1] అయినను, వేదమందు బాహ్యార్థ నిర్వచనమునకుగూడ సాయణుని పద్ధతినిగాని.ఫలితార్థములనుగాని, నిర్విచారముగ ననుసరించు టకు వీలులేదు. అతని పద్ధతిలో, భాషాన్వయ వ్యతిక్రమములు తఱచుగ ననవసరముగను, కొన్నిచోట్ల నప్రమాణికముగ నుండును. తఱుచుగా సాధారణ వైదిక శబ్దములకేగాక సుస్థిర మంత్రములకుగూడ నాశ్చర్యము గొల్పునంతటి పరస్పర వైరుధ్య నిర్వచనముల మీద నాధారపడి యర్థము చెప్పును. ఇవన్నియు వివరణాంశములకు సంబంధించిన స్వల్పదోష ములే కావచ్చును. అతనికార్య నిర్వహణ కానాడు లభ్యమైన యుపకర ణముల పరిస్థితులవలన నీదోషము లనివార్యములే కావచ్చును. కాని కర్మ కాండ విధి కూపములోబడి వేదార్థమున కనవరత మూసంకుచిత రూపమునే బలాత్కారముగా చిత్రించుచే సాయణభాష్య కల్పన యందలి యత్యంత ప్రధాన లోపము. అందువలననే, యా ప్రాచీన గ్రంథమందలి యంతరార్థ మెంత చోద్యముగనున్నదో యంత చిత్తవేథ కలిగింపగల బాహ్యార్థవిషయ వివాద పరిష్కారమున కత్యంత ప్రధానముగనున్న జాడలనుగూడ నతడు జారవిడిచెను. తత్ఫలితముగనే ప్రాచీనఋషులు, వారిభావనలు, సంస్కృ

త్యాశయము లంతసంకుచితముగను నికృష్టముగను ప్రదర్శింపబడినవి. సాయణభాష్యమును పూర్తిగా నంగీకరించితిమేని వేదముయొక్క ప్రాచీన సాంప్రదాయక గౌరవము. పవిత్రప్రామాణ్యము. దివ్యప్రాశస్త్యము. నిర్హేతుకము దుర్బోధము నగుటయేగాక భ్రాంతిజనితాశంకిత మూఢ విశ్వాస సంప్రదాయమే యని యొప్పుకొనక తప్పదు.

[24-2] సాయణభాష్యములో నచ్చటచ్చట తదితరాంశములు దృక్పథములుగూడ నిరూపితమై యున్నమాట వాస్తవమే; కాని యవన్నియు నా ప్రధానాశయమున కుపసర్జనీభూతములై దానిలో నణిగిపోయి యున్నవి. సాయణుడు నాయనకు సహకరించినవారు నానాటి కింకను శేషించియుండిన పరస్పర విరుద్ధ సంప్రదాయ వితర్కచింతనా బాహుళ్యముతో ప్రయాస పడవలసి యుండెను. వానిలో కొన్ని యంశము లను విధిగా వారంగీకరింపవలసి వచ్చినవి. కొన్ని యంశములను కొంత యుదారముగా నైన నొప్పుకొనక తప్పలేదు. అంతకు మును పూగిసలాటలతో నయోమయమై గందరగోళములుగా నున్న వ్యాఖ్యానముల నన్నిటిని పరిశీలించి యిట్టి దృఢ పటిష్ఠ సమగ్ర భాష్యమును రచించుట వలననే దానికింతకాలము వరకిట్టి స్థిర ప్రామాణ్యము లభించినది. దీని కంతటికిని సాయణుని శేముషీ నైపుణ్యమే కారణము.

[25-1] వేదవివరణమునందు సాయణు డెదుర్కొనవలసివచ్చిన పూర్వపక్షాంశములలో మొట్టమొదటిది మన ప్రస్తుత పరిశీలన కత్యంత కుతూహలజనకములును, వేదపవిత్రతకు మూలములు నైన పురాతనాధ్యాత్మిక మన సత్త్వదార్శనిక వివరణావశేషములు. ఇందనూచానముగా సర్వసమ్మతమైన భావములను మాత్రమే సాయణు డంగీకరించునుగాని యవియు నతని భాష్యంమందప్రధానములుగను స్వల్పముగ నప్రశస్తములుగను పేర్కొనెను. ఇక నసాధరణముగ నుండిన ఘన సత్త్వార్థములను కొన్నిటిని క్వాచిత్కముగ స్వీకరించి పేర్కొనును. ఉదాహరణమున కొక తావున "వృత్రుడు మానవాశయాభిష్టములను నిరోధించి కానరానీయక చేయువాడ"ను ప్రాచీన వివరణను సమ్మతించకయే యుదహరించెను. "వృత్రుడు కేవల మొక శత్రువు: జలములను.

పరచును నిరోధించువాడు ; వాసదేవునిచేతిలో నిహతుడు కావలసినవా" డను)దే సర్వత్ర సాయణ మతము.

[25-2] సాయణు డెదుర్కొనవలసి వచ్చిన పూర్వపక్షాంశము లలో రెండవది-దేవతా విషయకము. దీనిని పౌరాణిక విషయమనిగూడ చెప్పవచ్చును. సాయణుడు సకల వైదిక పురాణోపాఖ్యానములు వ్యప దేశముగ నిరూపించు గంభీరార్థములను, సాంకేతికసత్యములను త్రోసి పుచ్చి వానిని కేవలము దేవతలను గూర్చిన బాహ్యార్థ కల్పనా గాథలుగనే చిత్రించెను[1]

[25-3] ఐతిహాసిక చారిత్రక విషయములకు సంబంధించినది. సాయణుడెదుర్కొనిన పూర్వపక్షాంశములలో మూడవది. వేదమం దస్పష్టముగ నుదాహృతమై యున్న యుపాఖ్యానములకన్నిటికిని వివరణ ములుగా బ్రాహ్మణములందు తదనంతర సంప్రదాయములలోను పూర్వ మహర్షుల, రాజుల, కథలు చెప్పబడినవి. వీని విషయములలో సాయ ణుడు కొంత తటపటాయించినట్లు కన్పించును. తఱచు వీని నాయా సూక్తములకు సముచిత వివరణములుగ సమ్మతించినప్పటికిని, కొన్ని తావులందు వానికి తన చిత్తమునకు తోచినట్లు విభిన్న వికల్పార్థములను ప్రతిపాదించుచు సంహితా బ్రాహ్మణముల రెంటింటి ప్రమాణములమధ్య నూగులాడు చున్నట్లు కన్పించును

[25-4]సాయణ భాష్యములో వీనికన్నిటికన్న నత్యంత ముఖ్యమైన [26]విషయము, ప్రకృతి శక్తుల నిర్వచనము. స్పష్టముగా స్థూలదృష్టికి గోచరించునట్టివియు, లేక సంప్రదాయ సిద్ధముగా గుర్తింపబడినట్టివియు నగు నింద్రాగ్నిమరుత్సూర్యోషస్సులు మున్నగువాని విషయముననేగాక, సూర్యుని యహస్సుగాను, వరుణుని రాత్రిగాను, భగాద్యములనుసూర్యుడు

---

[1] చారిత్రిక పురాణేతిహాస రూపకల్పనలకు చాల కాలము పూర్వమే యుపాఖ్యానములు,గాథలు, చారిత్రిక సంప్రదాయ కథనములు వైదిక సారస్వత సంస్కృతికి చెందియుండెననుటకు నిదర్శ నములు పెక్కు కానవచ్చును.

గాను, ఋభువులను సూర్యకిరణములుగాను, వివరించుచున్నాడు. తదనంతరము పాశ్చాత్యవిద్వాంసు లతిదారుణముగా విస్తారప్రచారము గావించిన —"వేదము కేవల ప్రకృతిదేవతాత్మకమే" అను సిద్ధాంతమునకే కైక మూలాధారమీ సాయణ నిర్వచనమే. తత్పూర్వ ప్రాచీన భారతీయ పండితు లెవరును వారి యూహాకల్పనలలో నింత స్వేచ్ఛగా యథానుక్రమసూక్ష్మతతో ప్రకృతిశక్తుల యభిజ్ఞాన నిరూపణా వివరణములకు పూనుకొనలేదు. అయినప్పటికిని సాయణభాష్యములోని యీ యంశమునే పాశ్చాత్య శాస్త్రజ్ఞులు దేవతాగణతత్త్వ పరిశీలనకు మూలాధారముగా గైకొనిరి.

[26-1] మొత్తముమీద కర్మకాండ పక్షపాతమువలన సాయణభాష్యమంతయ నాప్రసక్తితో నింపబడి, తక్కిన విషయములన్నియు దాని మఱుగున బడిపోయినవి. అందువలన నాధునిక విద్వాంసుల మనంబులలో వేదమంతయు కర్మకాండ విషయమే యను భావము స్థిరపడినది. వేదాంతాది దర్శనముల మూలసూత్రములలోగూడ నాధ్యాత్మికతత్త్వజ్ఞాన విద్యలకు వేదసూక్తములు పరమప్రమాణములుగ పేర్కొనబడినప్పటికిని, కర్మకాండకు సంబంధించిన యజ్ఞయాగాద్యనుష్ఠానప్రయోగములే వేదమంత్రముల ముఖ్యోద్దేశమని విధింప బడినది. సర్వత్ర సాయణుడు నతని సహచరులును తమ కృషి నీ దృష్టితోనే కొనసాగించిరి. వేదమందలి యన్నము, బలి, కర్మ, స్తుతి, సూక్తము, పురోహితుడు, దాత, ధనము మున్నగు లాక్షణిక శబ్దముల నన్నిటిని బాహ్యయజ్ఞపరముగానే వివరించి వైదిక భాషా స్వరూపము నంతటిని కర్మకాండ కనుగుణముగా మార్చివేసిరి.

[26-2] విషయార్థాధీనములు, దేహబలము. వీర్యశౌర్యము లధికారాధిపత్యము, సంతానసేవకాబలగములు, గవాశ్వహిరణ్యాదిసంపదలు, సమరవిజయములు. శత్రుహననాహరణములు. విద్రోహప్రత్యర్థులనాశనము, మున్నగు నహంకారమమకారసమన్వితమైన లౌకిక కామ్యార్థములే

యజ్ఞోద్దేశములుగా విధింపబడినవి. సాయణ భాష్యానుసార మిట్టి నికృష్టార్థోపేతమైన సూక్తనిర్వచనముల నొక్కొక్కదానిని చదువునప్పు డెల్ల, నొకవైపు- "వేదము సర్వత్రదివ్యజ్ఞానమ" ని ప్రశంసించుచు (1) మఱొకవైపు-"అత్యంత నికృష్ట భౌతిక విషయ భోగముల నపేక్షించు నాడంబరోపదేశములకు నిలయమైన వైదిక మతమును-"ప్రత్యేకించి యవలంబించు నారాధకులను నిరసించుచు (2) వేదమును గుఱించి పరస్పర విరోధభావములను ప్రకటించుచున్నట్లు కనిపించు భగవద్గీత యొక్క యధార్థ తాత్పర్యము మనకు బోధపడగలదు.

[27-1] వేదమున కాపాదించుటకు వీలున్న సముచితార్థము లన్నిటిలో నికృష్టతమమైన యీ యాజ్ఞికార్థమును తిరుగు లేనట్లత్యంత ప్రామాణికముగా స్థిరపఱచుటయే సాయణభాష్యదుష్ఫలితము. తత్పూర్వ కర్మకాండపరముగ నేర్పడియుండిన నిర్వచనముల నత్యంత బలీయము లుగజేసి. వేదములోని ఉపనిషత్ప్రామాణిక రహస్యము గోచరముకానట్లు మృగ్యముగావించి. యీ యుత్తమోత్తమ పవిత్రగ్రంథము భారతీయాధ్యాత్మిక బ్రహ్మజిజ్ఞాసుల కప్రయోజకమని స్థిరపఱచినదీ సాయణభాష్యమే. ప్రాచీనఋషులు వేదమందు గుప్తపరచిన నిగూఢాధ్యాత్మిక విద్యను మఱి కొన్ని శతాబ్దముల తఱబడి దుర్జ్ఞేయములుగజేసినదీ సాయణభాష్యము. తదనంతర మితర విభిన్న పాశ్చాత్య నాగరికత కీవేదము ప్రకటితమై పాశ్చాత్య విద్వాంసులు దీనిపరిశీలనకు పూనుకొని నప్పుడు వారిచిత్తము లలో నీ సాయణ భాష్యమే గాఢముగా నాటుకొనిపోయినందున నది మఱింత నూతన దోషములకు దారి తీసినది.

---

1. వేదైశ్చ సర్వై రహమేవ వేద్యో।
   వేదాంత కృద్వేదవిదేవ చాహమ్॥ (XV, 15).

2. యామిమాం పుష్పితాం వాచం ప్రవదం త్యవిపశ్చితః।
   వేదవాదరతాఃపార్థ నాన్యదస్తీతి వాదినః॥ (ii, 42).

[27-2] ఫలితమేమైనను. సాయణాచార్యుల మహోన్నతోద్యమము వేదరహస్యార్థము నిట్లు దృఢతర పేటికాంతర్గతము చేసినప్పటికిని వారి భాష్యమే వేదవిజ్ఞాన సౌధప్రవేశమునకు సింహద్వారమైయున్నది. పాశ్చాత్య విద్వాంసు లందఱు చేసిన బృహత్తర కృషి యెంత ఘనమైనప్పటికిని, సాయణభాష్యప్రయోజన మీషణ్మాత్రముగూడ తఱుగలేదు. అడుగడుగున దానిని కానవలసి వచ్చినప్పటికిని పదేపదే దానిని యుపయోగించుకొనవలసియున్నది. వేదసౌధప్రాంగణములోనికి ప్రవేశించి యుద్గమించుట కత్యంతావశ్యక సోపానమైనను వేదగర్భాంతరసీమలలోని రహస్యగ్రహణమున కుపక్రమించువేళ నా సాయణభాష్యమును వెనుకకునెట్టియే ముందడుగు వేయగలము.

—///—

అధ్యాయము 3

నవీన సిద్ధాంతములు

[28-1] సాయణుడు వేదమునకు పరమ ప్రమాణముగ స్వీకరించిన యజ్ఞపరమైన నిర్వచనమును కొన్ని శతాబ్దముల పిమ్మట పాశ్చాత్య నాగరికత సకౌతుకముగ భేదించుటకు పూనుకొనెను. పూర్వర్షుల పవిత్ర మంత్రములు చిట్టచివర కిట్టిదశలో పాశ్చాత్యుల చేతిలో పడినవి. వారపార పాండితీప్రకర్షతో, తార్కిక కల్పనాప్రాగల్భ్యముతో, భ్రాంతి వికసిత కుశాగ్రబుద్ధిని ప్రదర్శించి యదేచ్ఛముగా పరిశోధించిరి. కాని ప్రాచీనమహర్షుల నిగూఢవిద్యయొక్క పోకడలను తెలిసికొనుటకు పాశ్చాత్యవిద్వాంసు లనర్హులను విషయమే దృఢపడినది. ఋషుల మన స్తత్వముపట్ల వారికి సహృదయత శూన్యము. వైదిక రూపములలోను పాఖ్యానములలోను గుప్తమైయున్న భావములను గ్రహించుట కవసరమైన ఛాయలు పాశ్చాత్యుల ప్రజ్ఞయందుగాని, యాధ్యాత్మిక ప్రవృత్తి యందుగాని ఈషణ్మాత్రముగూడ లేవు. అందువలన వారి బృహత్తర కృషి ఫలితము రెండురకములుగా పరిణమించినది! ఒకవైపు వైదిక వివరణావిషయక సమస్యల పట్టున నత్యంతాప్రమత్త సూక్ష్మకౌశలముతో స్వైరవిహారము సాగించిరి. మఱొకవైపు వేదబాహ్య లౌకికార్థమును కొండంతజేసి దానిని చివరవఱకు సాగదీసి, దానిలోని యాంతరంగిక సత్యరహస్యము నసలు కనిపింపకుండ మసిపూసి మారేడుకాయచేసిరి.

[28-2] పాశ్చాత్య విద్వాంసులు తార్కిక కల్పనలతో, నూహాపోహలతో నత్యంతప్రయాస కొడిగట్టి యెంతో స్వేచ్ఛగా వేద పరిశోధన సాగించినప్పటికిని, వారు తొలినుండి మలిదాక సాయణభాష్య సాంప్రదాయకాంశములమీదనే పూర్తిగా నాధారపడినందున దానిలోని సమస్యల పరిష్కారమునకు నూతన దృక్పథమునుగాని, స్వతంత్ర ప్రతిపత్తినిగాని యందింపలేకపోయిరి. బ్రాహ్మణములలోను సాయణ

భాష్యములోనున్న విషయములనే నూతగాగొని, నవీనశాస్త్రముల ననుసరించి యభినవ సిద్ధాంతములను పెక్కింటిని సాధించిరి. శబ్దశాస్త్రమునకు, దేవతాగణ తత్త్వశాస్త్రమునకు, చరిత్రకును సాదృశ్య పరిశీలనా పద్ధతులను వర్తింపజేసి, శేముషీ వైదగ్ధ్యానుమితులతో నుపస్థిత విధేయాంశముల నతివిస్తృతము గావించి యచ్చటచ్చట వికీర్ణములైన ప్రయోగములను సందర్భ రహితముగా సమీకరించి, [29] వైదికచరిత్ర, వైదికకాల నాగరికత, వైదిక దేవతాగణ తత్త్వము, మున్నగు విషయములనుగూర్చి కొన్ని ప్రపూర్ణసిద్ధాంతములను వెలిబుచ్చిరి. వీరి సిద్ధాంతములందలి విస్తృతాంశము లొక్కొక్కటి చిత్ర విచిత్రరూపములను ప్రదర్శించుచు సాకల్యముగా నతి మనోహరముగా నున్నందునను, వీరవలంబించిన పద్ధతులు నిశ్చితాభాసములైనందునను, వీరు నిర్మించిన సిద్ధాంత సౌధములు యథార్థముగా స్వకపోల కల్పితములైన పేకమేడలనువిషయము కనిపించకున్నది.

[29-1] సంస్కారశూన్యములైన నైతిక మత భావ ప్రకటనలు, నానాగరిక సంఘ నిరూపణములును, పరిసర ప్రపంచవిషయములయెడ కేవల శైశవదృక్పథమును గలిగిన యతి పురాతన ప్రాథమికదశయందున్న యాటవికప్రజల గీతములే యీ వేదసూక్తములనునభిప్రాయ మీ నూతనసిద్ధాంతములకు ప్రాతిపదిక. దీని కుత్తరవాదము సాయణ భాష్యమే. దివ్యజ్ఞానసంభూతమనియు, నమోఘ ప్రభావోపేతమనియు, సాయణుడు నమ్మిన యజ్ఞకర్మకాండ "యుపాసకులకు వరములిచ్చుచు నుపేక్షకులయెడ మత్సరముపూను మానవకల్పితాతిమానుషమూర్తుల కర్పితమైన ప్రాచీనాటవిక శాంతిక-పౌష్టిక యాగకర్మలని పాశ్చాత్యవిద్వాంసులు సెలవిచ్చిరి. ఆ యాటవికజాతుల యాచారములు, సంస్థలు, మానవసమాజ ప్రాథమికచరిత్రను సూచించునని యూహించి, వేదమందు వాని జాడలనుగూర్చి యీ పాశ్చాత్య విద్వాంసులు వేద పరిశోధనకు పూనుకొనిరి. అట్టి యుద్దేశములతోనే సాయణుడు వెల్లడించిన పురాణేతిహాస చరిత్రాంశముల నన్నిటి నతి శ్రద్ధతో గ్రహించి వేదసూక్తములందలి యుపాఖ్యానములను తమ నవీనశాస్త్రముల ననుసరించుచు నభి

నవ నిర్వచనములతో, నపూర్వ వివరణములతో చిత్రవిచిత్రముగా విపు లీకరించిరి. వారి వ్యాఖ్యానములలో ప్రకృతిశక్తుల విషయము సాయణ భాష్యములోకన్న నత్యంత ప్రాధాన్యత వహించినది. వేదమందుదహ రింపబడిన దేవతలలో నత్యధిక సంఖ్యాకులు ప్రకృతిశక్తిస్వరూపు లనినిరూపించుటవలన భారతీయేతరజాతుల దేవతాగణ తత్త్వ సాదృశ్యతా విచారణకు ప్రాతిపదిక యేర్పడినది. మిగిలిన యప్రధాన దైత్యులను గూడ సాయణుడు సందిగ్ధముగానైనను సూర్యశక్తులుగా గుర్తించుటను పాశ్చాత్యవిద్వాంసు లాటవికుల దైవకల్పనారీతియొక్క సామాన్య సరణిగా గ్రహించి వేదములో సూర్యపరమైన దేవతాగణ కాల్పనిక కథాతత్త్వ మనియు, నక్షత్రపరమైన దేవతాగణ కాల్పనిక కథా తత్త్వమనియు, రకరకములైన దేవతాగణతత్త్వ సాదృశ్య పరిశీలనా సిద్ధాంతములను విస్తారముగా ప్రతిపాదించిరి ఈ నూతన పాశ్చాత్య దృక్పథమునుబట్టి వేదసూక్తములలో కొంతభాగము మూఢాచార సమన్విత మైనదనియు కొంతభాగము ప్రకృతి కావ్యకల్పనోపాఖ్యాన సమన్విత మైనదనియు, మఱికొంతభాగము జ్యోతిషాంశములతో మిశ్రమైయున్న దనియు తేల్చివేసిరి. ఇవిపోను వేదములో మిగిలినదంతయు నానాటి చరిత్రాంశములును కేవలము క్రతుసంబంధమైన మంత్రానుష్ఠానములు మాత్రమే యనియు నందులో నిగూఢమైన విజ్ఞానవిషయ మేమియు లేదనియు నదంతయు ప్రాథమిక మూఢాచార మయమే యనియు నిర్ణ యించిరి.

[30-1] "మానవులు పశుప్రాయమైన యాటవిక దశనుండి యిటీ వలనే బయటపడి పెంపొందిరి"యను సిద్ధాంతము, మానవజాతి సంస్కృతీ పరిణామక్రమమునుగురించి పందొమ్మిదవ శతాబ్దారంభమున పుట్టి పెరిగి ప్రసిద్ధికెక్కిన పాశ్చాత్య శాస్త్రములో ప్రతిపాదింపబడిన పూర్వపక్షము. ఈ ప్రాతిపదిక ననుసరించియే వారి వేదనిర్వచనము కొనసాగినది. కాని యిటీవల పెంపొందిన పురాతత్త్వశాస్త్ర పరిశోధనలవలన నా పూర్వపక్ష మందలి యాథార్థ్య మత్యంత సంశయాస్పదమైనది. చారిత్రక యుగమున కెన్నో వేల సంవత్సరములకు పూర్వమే చీనా, ఈజిప్టు, ఖాల్డియా,

అస్సీరియా మున్నగు దేశములం దత్యద్భుత నాగరికతలు వెలసినవనితెలియ వచ్చినది. ప్రాచీన భారతదేశ నాగరికత, తదితరమైన యాసియాఖండ, మధ్యధరాసముద్ర ప్రాంత దేశముల నాగరికతల కేమాత్రము వెనకబడినది కాదని సర్వజన సమ్మతమైనది. అయినను వేదకాలమునాటి భారతదేశప్రజ లార్యులనబడునొక ప్రత్యేకజాతికి చెందినవారనియు, పురాతన గ్రీకులు, కెల్టులు, (Celts), హోమరు (Homer) కావ్యములలో వర్ణింపబడిన జర్మనులు, నార్సుసాగాలలోను(Norse Sagas) రోమను కథలలోను చిత్రింపబడిన ట్యూటన్లు (Teutons), గాలులు (Gauls) మున్నగు ఐరోపాఖండములోని ప్రాచీనులుగూడ నీ యార్యజాతికి చెందినవారే యనియు, భారతీయార్యులతోసహా వారందఱి సంస్కృతిస్థాయి యొకేవిధమైనదనియు ప్రకటించు పాశ్చాత్య విద్వాంసుల ప్రారంభప్రాతిపదికలు మాత్రము మార్పులేక సమ్మతింపబడుచున్నవి. ఇటీవల కనిపించిన పురావస్తు పరిశోధనా ఫలితముల నుపయోగించి ప్రాచీన భారతీయ సంస్కృతి యాథార్థ్యస్థితిని శాస్త్రీయముగా పునర్నిర్ణయము గావించుట కెట్టిప్రయత్నములు చేసినట్టు కనిపించదు. ఆ యేకార్యజాతి సిద్ధాంత పర్యవసానముగ నా విభిన్న వివిధప్రాంతములందుండిన యార్యజాతులనబడువారందఱు తత్పూర్వ మొకానొకప్పుడు ధ్రువప్రాంతమునందుండిన యాటవికులే యనియు వా రిటీవలనే యా శీతలప్రాంతములను విడనాడి యుష్ణప్రదేశములగు ఐరోపాఖండమందలి మధ్యధరాసముద్రప్రాంతములకును, తత్పూర్వ ద్రావిడుల యాక్రమణములో నుండిన భారతదేశమునకును, వలసవచ్చి విడివిడిగా నాయా దేశములలో నాడు విలసిల్లుచుండిన నాగరిక ప్రజలమీద దాడిజేసిరను నింకొక వింతగొల్పు సిద్ధాంతమునుకూడ లేవదీసిరి.

[30-2] భారతదేశముమీద నార్యులదాడి వేదకాలమునాడు జరిగినదను సిద్ధాంతమున కనువైన యాధారములు వేదమం దతి స్వల్పముగాను, సందిగ్ధముగా నున్నవి. అట్టి దాడి ప్రసక్తి వేదమందేమూలను కానరాదు. స్వకపోలకల్పితమైన యార్యానార్యజాతి విభేదమును మూల ప్రాతిపదికగా జేసికొని, యా పక్షపాతముతో వేదసూక్తరంధ్రాన్వేషణముకొరకు పరి

శోధనము గావించిరి. ఇంత విస్తారముగా ప్రకటితమైన యీ యూహా జనిత ప్రతిపాదనకు దృఢ చారిత్రిక నిదర్శనములు విభిన్నార్యద్రావిడ సంస్కృతీ విచారమునకు స్వల్పముగా కనిపించవచ్చునేమోగాని, తజ్జాతి భేదములను సూచించుటకెట్టి ప్రమాణము లెచ్చటను కానరావు.1

[31-1] వేదసూక్తముల భాషాభావములు నాటి భారతీయ ప్రజలలో నార్యులనదగిన వారి ప్రత్యేక లక్షణములను విశదము గావించుచున్నవి. ఆధ్యాత్మిక సంస్కారము, సత్యప్రవర్తన, ఆనందామృతత్వాభిలాష, జ్ఞానదీప్తి జ్ఞానశక్తుల యారాధన, విశిష్టానుష్ఠానాత్మసంయమనము, మున్నగునవి వాని ప్రధానాంశములని స్పష్టముగా కానవచ్చును. అందు ప్రత్యేకముగా జాతీయతను నిర్దేశించు జాడలేవియు కానరావు. నేడు భారతదేశమందున్న ప్రజానీకములో నత్యధిక సంఖ్యాకు లొకప్పుడుత్తర ధ్రువప్రాంతమునుండి వలసవచ్చినవారే కావచ్చును. అది యసంభవము కాదు. వారందఱు నత్యంతప్రాచీనకాలమందొకప్పు డార్టిక్ (ఉత్తర ధ్రువ) ప్రాంతమునుండియే వచ్చిరను తిలక్మహాశయుని వాదన యథార్థమే కావచ్చును. కాని వారి యీ వలస ఋక్సూక్తకాలమునకు దరిదాపున సంభవించెనని చెప్పుటకు వేదమునందు, నాధునిక మానవజాతి లక్షణశాస్త్రమునందును నిదర్శనము లేవియు కానరావు. ఆ వాదన లెట్టివైన నప్పటికి నట్లు వలసవచ్చినవారు తెల్లజాతి యాటవికులు కొందఱనియు, వారు నాగరికద్రావిడ భారతదేశములోని కుత్తరదిశనుండి చల్ల

(1) వేదమందు-దస్యులునల్లనివా , ముక్కులేనివారు(అనాసులు); ఆర్యులు తెల్లనివారు, దీర్ఘోన్నతనాసికగలవారు; అని వర్ణింపబడియున్నదను విషయము వారి సిద్ధాంతమును బలపఱచు వాదనలలో ముఖ్యమైనది. ఇది పూర్తిగా నపమంజసముగ, నసమ్మతముగనున్నది. వాస్తవముగా వేదసూక్తములలో దీని కెట్టి యాధారమును కనిపింపదు తెలుపు నలుపుల భేద మార్యదేవతలకును దస్యుశక్తులకును తేజోతిమిర బోధకములుగా వాడిన శబ్దములే. 'అనస', 'అనాస' శబ్దములకు ముక్కులేనివాడని యర్థముకాదు. అట్టి యర్థమునూహించినప్పటికిని, యార్యులనబడు వారి నాసికలకేమాత్రము తీసిపోని చక్కని ముక్కులుగల ద్రావిడజాతివారనబడు దాక్షిణాత్యులకీ శబ్దము వర్తించుట కవకాశము లేదు.

చల్లగా చొచ్చుకొనివచ్చి యా దేశమందలి పూర్వవాసులగు నల్లనిరంగు గలిగిన యసంఖ్యాక ప్రజాబాహుళ్యమును యుద్ధములలో నోడించి తఱుమగొట్టిరనియు చెప్పుట కెట్టి యాస్కారము లేదు.2

[31-2] కెల్టులు, ట్యూటన్లు, గ్రీకులు, భారతీయులనువారందఱు నొకే మూలసంస్కృతికిచెందిన యార్యులని మాటవరుస కంగీకరించినప్పటికి నా ప్రాచీనార్యసంస్కృతి యనబడినదిమాత్రము యథార్థముగా నభివృద్ధిలేని యనాగరకమని యూహించుటకు వలనుపడదు. ఆర్యులనబడు నా జాతికిచెందినవారి బాహ్యజీవితము సమాజనిర్మాణము విశిష్ట నిరాడంబరోదాత్తస్వభావము కలిగియుండెననియు, వారు పూజించుచుండిన దేవతలకు స్థిరరూపములను కల్పించి యా దేవతలపట్ల విస్పష్ట మానుషసంబంధబాంధవ్యములను ప్రదర్శించుచుండిరనియు,రూఢియైనది. దీనికి కొంతభిన్నముగా ఈజిప్టు, ఖాల్డియా మున్నగు దేశములందలి నాగరకుల ధర్మసంస్కారోపేత నిగూఢ మతము లెక్కువ భౌతికార్థోపేతములై యుండినవి. అయినను వారి నాగరికతాలక్షణము లన్నియు [32] నుదాత్త సంస్కారమున కనుగుణముగానే యుండినవి. అంతేగాక, వారి ప్రాచీన సంస్కృతులం దత్యంతోత్కృష్టాధ్యాత్మిక సంప్రదాయలక్షణములు పెక్కు పైన వేర్కొనిన ప్రసిద్ధ పాశ్చాత్య సిద్ధాంతములకు పూర్తి వ్యతిరేకముగా కన్పించుచున్నవి. పురాతన కెల్టిక్జాతుల కత్యున్నత దార్శనిక భావము లుండినవని దృఢముగా చెప్పవచ్చును. ప్రాచీన గూఢజ్ఞుల యాత్మప్రబోధవికాసఫలితములు వారి సంస్కృతియందు నేటికిని స్థిరముగ నున్నవి. ఇట్టి ప్రబల శాశ్వతఫలితములు సుస్థిరమగుటకు నవి చిరకాలముగ నుదగ్రపరిణతిచెంది ప్రజలలో గాఢముగా నాటుకొనిపోయి యుండవలెను. బహుశః గ్రీసుదేశములోగూడ నిటులనే 'ఆర్ఫిక్కుల','ఎల్యుజీనియన్ల' ప్రాబల్యమువలనే హెలనీయ (Helenic)

---

(2) ప్రాచీన భాషాభేదములనుబట్టి భారతదేశమందలి జాతిభేదములేర్పడినవని రిస్లీగారు చేసిన ఊహాకల్పిత ప్రతిపాదనలు మనమెఱిగినవే. కాని, భాషాభేదములుజాతిభేదములకు హేతువు కాదని యాధునిక మానవజాతి తత్త్వశాస్త్రము చాటుచున్నందున భారతదేశప్రజలెల్లరు నొకే జాతికి చెందినవారని ధ్రువపడుచున్నది.

సంస్కృతి రూపొందియుండును. నిశితాధ్యాత్మికసంకేతోపేతమై నేడు మనకు లబ్ధమైన గ్రీకుదేవతాగణతత్త్వముగూడ నా గూఢజ్ఞుల యుప దేశముల ఫలితమే. అనాదిగా భారతీయ నాగరికత యవిచ్ఛిన్నముగ పూర్వ వైదిక ఋషులు చల్లిన బీజములనుండి మొలకలెత్తి వృద్ధిచెందిన భావ శిలముల మీదనే నిర్మితమైనదను సిద్ధాంతము సామాన్య సంప్రదాయాను గుణమే యగును. ఆ పురాతనాపూర్వోజ్జ్వల సంస్కృతి వలననే యిప్ప టికింకను మన జాతి విశిష్టత. స్వభావస్వభావప్రధానాంశములు. భావ నలు, మతములు, కళలు మున్నగువానియొక్క ముఖ్యమైన పోకడల న్నియు స్థిరీకరింపబడుచున్నవి. అట్టి సంస్కృతి కేవల ప్రాథమికాట వికబర్బర నాగరికతయని చెప్పుట వట్టి మూర్ఖత్వమే యగును. భారతీ యార్యుల నాగరికతయంతయు చారిత్రక పూర్వయుగము నాటి ప్రబల నిగూఢ శక్తుల గంభీరవికసనమే.

[32-1] మానవజాత్యభ్యుదయ పరిణామక్రమమునందీ ప్రధాన సోపానమును విస్మరించినందుననే, పాశ్చాత్యుల దేవతాగణతత్త్వ సాదృశ్య శాస్త్రము మన ప్రాచీన సాంప్రదాయికార్థమును వెల్తితలలుపట్టిం చినది. మానవజాతి యాదిమాటవికదశకు. ప్లేటో, ఉపనిషత్తుల యుగము నకును నడుమనున్న యగాధము నవిమృశ్యముగ ప్రతిపాదింపబడిన సిద్ధాంతముమీద నాధారపడినది. వారి శాస్త్రవివరణమంతయు, అనాగరికు లగు బర్బరాటవికులు హఠాత్తుగా కన్నుతెఱచి, యుషస్సు, నిశీథము, సూర్యుడు మున్నగు వింతవిషయములనుగాంచి యాశ్చర్యచకితులై, వాని స్థితిగతులను నిరూపించుటకై శైశవికాటవిక కల్పనా ధోరణి అవలంబిం చుచు నా ప్రాచీన వేదమంత్రములను సృష్టించిరని వారి సిద్ధాంతముల తాత్పర్యము. వారి శాస్త్రములప్రకారము గ్రీకు తత్త్వవేత్తలు, ఉపనిష ద్వేదాంతప్రవక్తలు, తత్పూర్వార్భకభ్రాంతిదశలోనుండి యొక్కగంతున నత్యంత గభీర మానసిక తత్త్వాధ్యాత్మికార్థముల నందుకొనినట్లుకన్పించు చున్నది. (మానవబుద్ధివికాసపరిణామక్రమములో నొకానొకకాలమందు గూఢజ్ఞులు ఋషులు కొందఱు సాధించి ప్రకటించిన విజ్ఞానమును విస్మ రించుటవలన నీయంతరాయమేర్పడినది.) హెలెనీయ నాగరికతా పరిశో

ధకులు గ్రీకుప్రజల మనస్తత్త్వమును సరిగా నర్థముచేసికొనక, ససలు, హెల్లనీయ సంస్కృతికి పూర్తిగా భిన్నమైన యంశములమీద [33] నాధార పడి తమదేవతాగణ తత్త్వశాస్త్రమును నిర్మించిరి. దాని పోకడలో కవితా కల్పనా చమత్కారముతప్ప వాస్తవిక విషయముల ప్రసన్నశాస్త్రీయ పరి శోధన ఏమాత్రము కన్పింపదు

[33-1] ఈ పద్ధతి నవలంబించుటవలన నేర్పడిన ఫలితమును జాగ్రత్తగా పరిశీలించితిమేని, యసంబద్ధమై రుధ్యములతో గూడిన యసాధా రణాపురూప నిర్వచన సాంకర్యము కన్పించును. ఒకదానికొకటిపొసగ కుండ గందరగోళము సుచున్న విరుద్ధ విస్తృత వివరణములను గుదిగుచ్చి యయోమయముగావించినట్లు తోచుచున్నది. వాని నిరూపణము ఊహల మీదను, కేవలము యథేచ్ఛాకల్పితమైన ప్రామాణ్యాభాసములమీద నాధార పడి యున్నవి. ఇట్టి యపభ్రంశ సాధితములను సమర్థించుటకై ప్రాచీన దేవతాగణకల్పన తత్త్వమునకు ప్రధాన లక్షణమే యసంగతమని యనుమ తించిరి. అందువలన, సహేతుక సముచిత ఫలితములనొసంగు, నన్య విధానములలోని సుసంగత్వమే యప యదార్థములు కావనుటకు ఋజువని వారి విపరీతవాదము. ఇట్టి యసంగత ప్రలాపములతో వారిశాస్త్రాభాస మున కొక విచిత్ర ప్రమాణము నభియోగించిరి. అందువలన నసంఖ్యా కములైన యసంగతవిషయ సముదాయముల నొకదానితో మఱొకదానిని పోల్చి సయుక్తికముగా వాని పరస్పర ప్రామాణ్యములను నిర్ణయించు టకు వీలుగాక నేసిద్ధాంతమున కాసిద్ధాంతమే స్వయంప్రమాణమగుచు దేవతాగణ తత్త్వశాస్త్రనిర్ణయములన్నియు నసంగతమే యగుచున్నవి.

[33-2] దేవతాగణ తత్త్వశాస్త్రకల్పనలో నుపయోగకరములైన విషయము లనేకములున్నను, దాని నిర్ణయ బాహుళ్యము యుక్తములై యామోద యోగ్యములగుటకు పరస్పరావిరుద్ధమార్గముల ననుసరించిపట్టు దలతో సుస్థిర ప్రామాణ్యముల మీద నాధారపడునట్టి విశిష్టపరిశోధనలు చేసి చక్కనిమతతత్త్వశాస్త్రము నొకదానిసాధింపవలసియున్నది, ప్రాచీన మతములుగూడ సుసంగత భావసమన్వితములే యైనందున నవియాధునిక మతసరణులకేమాత్రము తీసిపోవను విషయమును విస్మరింపరాదు. అనం

తరమేర్పడిన మతవిశ్వాసములు, దార్శనికభావనలు, తత్పూర్వ విశ్వాస భావనలనుండియే క్రమముగా పరిణమించి యభివృద్ధి చెందినవను లోక సమ్మతమైన విషయమునుగూడ మఱువరాదు. ఇట్టి శాస్త్రీయ దృక్పథ ముతో పరిశీలించి లభ్యమైన విషయములనన్నిటిని విపులముగా, సమ గ్రముగ శ్రద్ధతో మననముచేసి విచారించి మానవమతవిశ్వాసముల యదార్థ పరిణతిని తెలిసికొనినప్పుడే మనకీ శాస్త్ర ముపయోగించును. గ్రీకు సంస్కృత శబ్దముల కేవల సారూప్యతను గుర్తించి సరిపోల్చుచు, హెరాక్లెసుయొక్క (Heracles') [34] చితియ స్తమించుసూర్యుని ప్రతి రూపమనియు, (Paris) పారిసు (Helen) హెలెనులు వేదములోని సరమా పణుల వైకృతరూపములనియు నిట్టి యతి చమత్కారము స్వక పోలకల్పనా నిర్వచనములు మన మనస్సులకు వినోదము కలిగింప వచ్చును; కాని యట్టి యనన్వయమైనయూహలన్నియు యథార్థములేయని ఋజువైనప్పటికిని, విచారయోగ్యము, ప్రయోజన కరము నైన గురుతర ఫలితములను పొందలేము. అంతేకాదు: ప్రస్తుతము వారు ప్రతిపాదించు "సూర్యపరమైన దేవతాగణతత్త్వము, నక్షత్రపరమైనదేవతాగణతత్త్వము మున్నగు వింతగొల్పు సిద్ధాంతముల కాధారమైన యసంపూర్ణస్వకపోల కల్పనా పద్ధతులు, సామాన్యముగా ప్రతిమానవ సంప్రదాయమునకు, విశ్వాసమునకు, తుదకు యథార్థచారిత్రిక సంఘటనలకును తేలికగా, నిర్వి చారముగా, ననువుగా కన్పించునట్లు వర్తింపజేయుటకు వీలై యుండుటచే వారి శాస్త్రములోని ప్రత్యేక దోషమైనంమన, నాశాస్త్రప్రతిపాదనా సిద్ధాం తములన్నిటిని పూర్తిగా శంకింపవలసియున్నది. [1] అందుచే నిట్టి పద్ధతి నవలంబించుటవలన మనమేమైన సత్యమును గ్రహించు

[1] ఉదాహరణమునకు - ఒక మహాపండితుడు, "ఏసుక్రీస్తు, నతని ద్వాదశదూతలను సూర్యుడు, ద్వాదశమాసములనియు, చరిత్రలందుగాని గాథలందుగాని, యంతటను నెపోలియనుయొక్క జీవితగమనము సుసం పూర్ణ సూర్యదేవతాపర గణతత్త్వమనియు, నా శాస్త్రపద్ధతులననుసరించి హేతువాదసరణిలో వస్తువిచారముగావించి, ఋజువుపరచియున్నాడు.

ధకులు గ్రీకుప్రజల మనస్తత్వమును సరిగా నర్థముచేసికొనక, నసలు,
హెలనీయ సంస్కృతికి పూర్తిగా భిన్నమైన యంశములమీద[33]నాధార
పడి తమదేవతాగణ తత్త్వశాస్త్రమును నిర్మించిరి. దాని పోకడలో కవితా
కల్పనా చమత్కారముతప్ప వాస్తవిక విషయముల ప్రసన్నశాస్త్రీయ పరి
శోధన ఏమాత్రము కన్పింపదు

[33-1] ఈ పద్ధతి నవలంబించుటవలన నేర్పడిన ఫలితమును
జాగ్రత్తగాపరిశీలించితిమేని, యసంబద్ధవై రుధ్యములతోగూడిన యసాధా
రణాపురూప నిర్వచన సాంకర్యము కన్పించును. ఒకదానికొకటిపొసగ
కుండ గందరగోళమగుచున్న విరుద్ధ విస్తృత వివరణములను గుదిగ్రుచ్చి
యయోమయముగావించినట్లు తోచుచున్నది. వాని నిరూపణము లూహల
మీదను, కేవలము యథేచ్ఛాకల్పితమైన ప్రామాణ్యాభాసములమీద నాధార
పడి యున్నవి. ఇట్టి యపభ్రంశ సాధితములను సమర్థించుటకై ప్రాచీన
దేవతాగణకల్పన తత్త్వమునకు ప్రధాన లక్షణమే యసంగతమని యనుమ
తించిరి. అందువలన, సహేతుక సముచిత ఫలితములనొసంగు, నన్య
విధానములలోని సుసంగత్వమే యవి యదార్థములు కావనుటకు ఋజువని
వారి విపరీతవాదము. ఇట్టి యసంగత ప్రలాపములతో వారిశాస్త్రాభాస
మున కొక విచిత్ర ప్రమాణము నభియోగించిరి. అందువలన నసంఖ్యా
కములైన యసంగతవిషయ సముదాయముల నొకదానితో మఱొకదానిని
పోల్చి సయుక్తికముగా వాని పరస్పర ప్రామాణ్యములను నిర్ణయించు
టకు వీలుగాక నేసిద్ధాంతమున కాసిద్ధాంతమే స్వయంప్రమాణమగుచు
దేవతాగణ తత్త్వశాస్త్రనిర్ణయములన్నియు నసంగతమే యగుచున్నవి.

[33-2] దేవతాగణ తత్త్వశాస్త్రకల్పనలో నుపయోగకరములైన
విషయము లనేకములున్నను, దాని నిర్ణయ బాహుళ్యము యుక్తములై
యామోద యోగ్యములగుటకు పరస్పరావిరుద్ధమార్గముల ననుసరించిపట్టు
దలతో సుస్థిర ప్రామాణ్యముల మీద నాధారపడునట్టి విశిష్టపరిశోధనలు
చేసి చక్కనిమతతత్త్వశాస్త్రము నొకదానిసాధింపవలసియున్నది, ప్రాచీన
మతములుగూడ సుసంగత భావసమన్వితములే యైనందున నవియాధునిక
మతసరణులకేమాత్రము తీసిపోవను విషయమును విస్మరింపరాదు. అనం

తరమేర్పడిన మతవిశ్వాసములు, దార్శనికభావనలు, తత్పూర్వ విశ్వాస భావనలనుండియే క్రమముగా పరిణమించి యభివృద్ధి చెందినవను లోక సమ్మతమైన విషయమునుగూడ మఱువరాదు. ఇట్టి శాస్త్రీయ దృక్పథముతో పరిశీలించి లభ్యమైన విషయములనన్నిటిని విపులముగా, సమగ్రముగ శ్రద్ధతో మననముచేసి విచారించి మానవమతవిశ్వాసముల యదార్థ పరిణతిని తెలిసికొనినప్పుడే మనకీ శాస్త్ర ముపయోగించును. గ్రీకు సంస్కృత శబ్దముల కేవల సారూప్యతను గుర్తించి సరిపోల్చుచు, హెరాక్లెసుయొక్క (Heracles') [34] చితి యస్తమించుసూర్యుని ప్రతిరూపమనియు, (Paris) పారిసు (Helen) హెలెనులు వేదములోని సరమా పణుల వైకృతరూపములనియు నిట్టి యతి చమత్కారము స్వకపోలకల్పనా నిర్వచనములు మన మనస్సులకు వినోదము కలిగింపవచ్చును; కాని యట్టి యనన్వయమైనయూహలన్నియు యథార్థములేయని ఋజువై నప్పటికిని, విచారయోగ్యము, ప్రయోజన కరము నైన గురుతర ఫలితములను పొందలేము. అంతేకాదు: ప్రస్తుతము వారు ప్రతిపాదించు "సూర్యపరమైన దేవతాగణతత్త్వము, నక్షత్రపరమైనదేవతాగణతత్త్వము మున్నగు వింతగొల్పు సిద్ధాంతముల కాధారమైన యసంపూర్ణస్వకపోల కల్పనా పద్ధతులు, సామాన్యముగా ప్రతిమానవ సంప్రదాయమునకు, విశ్వాసమునకు, తుదకు యథార్థచారిత్రిక సంఘటనలకును తేలికగా, నిర్విచారముగా, ననువుగా కన్పించునట్లు వర్తింపజేయుటకు వీలైయుండుటచే వారి శాస్త్రములోని ప్రత్యేక దోషమైనందున, నాశాస్త్రప్రతిపాదనా సిద్ధాంతములన్నిటిని పూర్తిగా శంకింపవలసియున్నది. [1] అందుచే నిట్టి పద్ధతి నవలంబించుటవలన మనమేమైన సత్యమును గ్రహించు

---

[1] ఉదాహరణమునకు - ఒక మహాపండితుడు, "ఏసుక్రీస్తు, నతని ద్వాదశదూతలను సూర్యుడు, ద్వాదశమాసములనియు, చరిత్రలందుగాని గాథలందుగాని, యంతటను నెపోలియనుయొక్క జీవితగమనము సుసంపూర్ణ సూర్యదేవతాపర గణతత్త్వమనియు, నా శాస్త్రపద్ధతులననుసరించి హేతువాదసరణిలో వస్తువిచారముగావించి, ధ్రువపరచియున్నాడు.

చున్నామా? లేక కేవలము వినోద చమత్కృతిని గాంచుచున్నామా? యివ మిత్థమని దృఢముగా చెప్పుటకు వీలులేకున్నది.

[34-1] ఇక సాదృశ్య శబ్దశాస్త్ర విషయమును గురించి యాలో చింతము. ఈశాస్త్రము మన పరిశోధనకు కొంత యుపకరింపవచ్చును. కాని యీ శాస్త్రముయొక్క ప్రస్తుత స్థాయినిబట్టి సుస్థిరనిర్ణయములకు తావు కన్పింపదు. పందొమ్మిదవ శతాబ్దారంభము నాటికన్న నేడీశాస్త్ర స్థాయి చాల పెంపొందినదని చెప్పవచ్చును. కేవల స్వైరకల్పనాభ్రమ లను త్యజించి కొన్ని నిర్మాణరూపకమైన క్రమపద్ధతులు ప్రవేశపెట్టబడి నవి. భాషాస్వరూప నిర్మాణవిచారమును గురించియు, శబ్ద వ్యుత్పత్తి పరిశీలనవలన శక్యాశక్య విషయములను గురించియు సమంజసభావ ములు వెల్లడియైనవి. భాషయొక్క యపకృష్టదశలో నందు గోచరించు మార్పులను, సమానజాతికి చెందిన విభిన్న భాషలలో కన్పించు సాదృ పనములుగాని యొకేరూపముగల మాటలుగాని పరిణామసరణిలో పొందు నట్టి మార్పులను, నిర్దేశించు సుస్థిర సూత్రములను కొన్నిటిని సాధించిరి. కాని యీ శాస్త్ర పరిశోధకుల కృషి యీ ప్రశంసనీయ సాధితములతో నాగిపోయినది. ఆ శాస్త్ర విషయమున ప్రారంభదశలో పొడసూపిన యున్నతాశయములన్నియు దాని యనంతర పరిణతదశనాటికి నిరాశ లై నవి. ప్రామాణికమైన భాషాశాస్త్ర యథార్థోపక్రమమే కన్పించుటలేదు. రెనన్ అను సుప్రసిద్ధశాస్త్రజ్ఞుడు కొన్నిదశాబ్దములకరబడి యెంతో ప్రయా సతో పరిశోధన గావించి తుదకు తన కత్యంతాభిమానపాత్రమైన యీ కృషిని గురించి, "ఇది చాకచాకుగా కల్పించిన యూహలతో నేర్పడిన శాస్త్ర"మని తానే వివరించుకొనవలసి వచ్చినది. ఈ శాస్త్రవేత్త చెప్పిన ట్లిది నేటికిగూడ శాస్త్రగౌరవమును పొందలేకున్నది! స్వకపోలకల్పి తోహలమీద నిర్మింపబడిన సిద్ధాంతముల నెంతమాత్రము శాస్త్రమనలేము [35] గదా. అందువలన ప్రామాణిక విశిష్ట జ్ఞానము నపేక్షించు వారం దటీ శబ్ద సాదృశ్య సిద్ధాంతాభాసముల నొక శాస్త్రముగా పరిగణించుటకే నిరాకరించుచున్నారు. అసలు భాషాశాస్త్రమన్నదే శశవిషాణప్రాయమని కొందరి నమ్మకము. నిజము చెప్పవలెనన్న యీ భాషాశాస్త్రములో

సుస్థిర ప్రామాణిక శాస్త్రానుమిత సిద్ధాంతము లేవియు నింకను కన్పించుటలేదు. పరిమిత ప్రయోజకములైన యొకటి రెండు సూత్రములుతప్ప నందు నిష్కృష్ట ప్రాతిపదిక తెచ్చుటనులేవు. నిన్నటిదాక వేదములోని వరుణుడే గ్రీకుదైవమగు "యురన"నని మనలను నమ్మించి, నేడది శబ్దశాస్త్ర సాదృశ్యమువలన దొరలిన పొరబాటని చెప్పవొడగిరి. బహుశః రేపోమాపో మఱల నది నిజమేయని యుద్ఘోషింతురేమో! చెప్పలేకన్నాము. "పరమేవ్యోమన్" అను వేదవాక్యమును మనము 'అత్యంతోన్నతస్వర్లోక'మని నిర్వచింతుముగదా! అయినను టి. పరమశివయ్యరను నొక మహాపండితుడు 'ఋక్కులు' అను తన యద్భుతోజ్జ్వల గ్రంథమందు 'ఉమా' అను మూలశబ్దానుసారము 'వ్యోమ'మనగా 'నాశ్రయాభావ'మని యర్థము సాధ్యమగుటవలన నామాటకు 'గండి, పగులు, బీట'లను తాత్పర్యమును గ్రహించి పూర్తి వాక్యమునకు 'నిమ్నాతినిమ్నమైన తొఱ్ఱ" యని నిర్వచించెను. అతనియొక్క యీ హేతుపూర్వక కుతర్కము పూర్తిగా నవీన శబ్దశాస్త్రనిపుణుల లక్షణానుసారముగనే యున్నందున నాశ్రయభావమునకు 'గండి' లేక 'బీట'ని తాత్పర్యము సాధ్యముకాదనిగాని, మానవభాష ఇట్టి శబ్దశాస్త్ర పాండిత్యసూత్రముల ననుసరించి కల్పితము కాలేదని విమర్శించుటగాని యీ శబ్దశాస్త్రవేత్తకు నోరాడలేదు. ఏలనన, వాని శబ్దశాస్త్రమొకవైపు భాషా సృజనమునకు, విశేషించి భాషాసహజ పరిణతికిచెందిన మూలసూత్రములను తెలిసికొనలేకనే మఱొకవైపు పాతిబడిన కుశాగ్రశేముషీ కల్పనా చమత్కార భావస్ఫురణల సమితిముగా మన్నించుచు నుజ్జ్వలప్రమాదకరాపోహలతో నిండియున్నది. ఇట్టియెడ వేదములోని 'పరమేవ్యోమన్' వాక్య మత్యంతోన్నత స్వర్లోకమును తెలుపుచున్నదా? లేక, నిమ్నాతినిమ్న పాతాళమును నిర్దేశించుచున్నదా? యని నిర్ణయించుట కుపకరించు ప్రామాణిక సూత్రమేదియు నీ శబ్దశాస్త్రమునందు కన్పింపదు. ఇట్టి నీచస్థితిలోనున్న యీ శబ్దశాస్త్రము నవీనపండితుల విచిత్ర పరిశోధనలకు యోగ్యమైన యుజ్జ్వల సాధనమే కావచ్చును: కాని వేదరహస్యార్థగ్రహణమునకు మాత్రము మార్గదర్శకము కానేరదు.

[35-1] తదితర పాశ్చాత్య శాస్త్రముల యద్భుతాభివృద్ధి, దాని సత్ఫలితముల మాహాత్మ్యము సామాన్యప్రజల హృదయములలో హత్తుకొని యున్నందున నా పండితుల వేదపరిశోధనకు గూడ నిర్విచారముగా నొక యనర్హ గౌరవము లభించినది. అందువలన నాపరిశోధనాఫలితముల యాథార్థ్యమును విమర్శింపవలసిన యవసర మమితమగుచున్నది. విశిష్టవివేకశ్రద్ధాదీక్షాపరిశోధనా ఫలితమైన భౌతిక శాస్త్రములకును, వేదపరిశోధకులకు మూలసాధనములగు స్వకపోలకల్పిత విచిత్రోజ్జ్వల సిద్ధాంతాభాసముల సరికూర్పులైన వినోద విద్యలకును, (36) నడుమనున్న యగాధమును గమనింపదగును. భౌతికశాస్త్రాధారములు కనుయోగ్యములైనవి. వాని వ్యాప్తి స్థాపనములు కాలక్రమమున నిదానముగా నేర్పడినవి. వాని యంతిమ నిర్ణయములు దృఢముగా ఋజువైనవి. నామమాత్రముగా శాస్త్రములని పేర్కొనబడు తదితర విద్యలలో నతిస్వల్పగృహీతాంశములతో మితిమీరిన యతి విస్తృత సిద్ధాంతముల నిరూపణమునకు పూనుకొని, యథార్థవిషయాంశములు లుప్తమైన స్థానముల నపారమైన యూహలతోను, స్వకపోల కల్పనలతోను, నింపిరి. ఆరంభశూరత్వముతో, ననిశ్చిత నిర్ణయములతో క్రిక్కిరిసియున్న యవి శాస్త్రనిర్మాణమునకు తొలిమెట్టు కావచ్చునేగాని యథార్థశాస్త్రములు కానేరవు.

[36-1] అందువలన వేదరహస్యార్థ నిర్వచనసమస్య యామూలాగ్ర మపరిష్కృతముగనే యున్నది. ఈ సమస్యను పరిష్కరించుట కెవరైన నెట్టి మార్గములను సూచించిన నవియన్నియు మనపరిశోధనకు ప్రయోజకములే యగును. ఇటీవల భారతీయ విద్వాంసులు ముగ్గురీపరిశోధన కుద్యమించిరి. వారిలో నిరువురు పాశ్చాత్య పరిశోధనా పద్ధతులనే యవలంబించిరి, కాని. కొన్ని నూతన సిద్ధాంతముల కుపక్రమించిరి. వారి సిద్ధాంతములు స్థిరపడుటవలన వేదసూక్తముల బాహ్యార్థము చాల మార్పుచెందినది. వారిలో ప్రసిద్ధుడు తిలక్కుమహాశయుడు. "ఉత్తరధ్రువ (ఆర్టిక్) వేదవాసము"ను నతని గ్రంథమం దతడు పాశ్చాత్యపండితుల లోకప్రసిద్ధసిద్ధాంతముల నంగీకరించుచునే యున్నను,

గోవులు మున్నగు లౌకికార్థములను, సూక్తములలో కన్పించు జ్యోతిష విషయములను పునఃపరిశీలనగావించి, పూర్వ మార్యు లుత్తరధ్రువ ప్రాంతమునుండి హిమప్రళయకాలమందు దక్షిణోష్ణప్రాంతములకు తరలి వచ్చిరను విషయమునుస్థిరపఱచెను. అంతకన్న నతిసాహసముతో పరమ శివయ్యరుగారొక క్రొత్తత్రోవన నడచి, ఋగ్వేదమంతయు, హిమప్రళ యముచే నంతరించిన పిమ్మట చిరకాలమునకు మఱల పుట్టి పెంపొందిన భూచక్ర పరిణామముయొక్క ప్రత్యక్ష చిత్రణమే యని నిరూపించుట కుద్యమించిరి. అయ్యరుగారి విచారసరణిని, నిర్ణయములనన్నిటిని యథాతథముగా నంగీకరించుటకు సాధ్యముకాదు; కాని, యహివృత్రుని గుఱించియు, సప్తస్రోతస్వినుల విమోచనమును గుఱించియు, తదితర వైదికగాథలు మరికొన్నిటిని గుఱించియు, వారొక యపూర్వదృక్పథ మును సూచించిరి. సూక్తముల భాషకననుగుణముగనున్న ప్రస్తుత ప్రసిద్ధ సిద్ధాంతములకన్న నయ్యరుగారి యీనూతననిర్వచనమే యెక్కువ సుసం గతముగానున్నది. తిలకు, పరమశివయ్యరుల, వ్యాఖ్యానములను జోడించి సమన్వయము గావించిన యెడల నా ప్రాచీన పవిత్ర గ్రంథము యొక్క (37) బాహ్యార్థ వివరణమునకును, ప్రస్తుతము దుర్జ్ఞేయములుగనున్న పెక్కు సూక్తార్థములు విశదమగుటకును, ప్రాచీనార్యప్రపంచభౌతిక పరి స్థితుల సాకల్యముగా కాకపోయినను వాని మూలములనైన తెలిసికొనుట కును, ప్రథమసోపానముగా నుపయోగించును.

[37-1] భారతదేశములో నిటీవలచేసిన మూడవప్రయత్న మార్య సమాజస్థాపకుడగు దయానందుని యపూర్వ విశిష్టకృషి. దయా-నందుని రచన తక్కినవారిద్దరిగ్రంథములకు పూర్వమే ప్రకటితమైనప్పటికిని, మన ప్రస్తుత యుద్యమమున కిది యత్యంత సన్నిహితముగ నున్నది. వేదమును మఱల సజీవమైన మతగ్రంథముగ నెలకొల్పుటకు దయానం దుడు పూనుకొనెను. తననిర్వచనమున కతడు నిరుక్తమందలి శబ్ద శాస్త్ర సూత్రములను యథేచ్ఛముగా నుపయోగించెను. సంస్కృత భాషయం దత్యంత ప్రవీణు డగుటవలన నతడు మూలమును స్వతంత్ర ధీశక్తితో విమర్శింపగలిగెను. సాయణు డతి చమత్కారముగా వివ

రించినట్లు బహుధావ్రప్రకాశనము సంస్కృత ధాతువులవి శిష్టలక్షణము. విశేష కల్పనాశక్తితో నిట్టిసంస్కృతభాష నుపయోగించిన వైదిక ఋషుల కవితా పద్ధతి యొక్క కీలకమును కనిపెట్టుటకు దయానందుడు చూపిన మార్గమనుసరింతదగినది.

[37-2] వేదములామూలాగ్రము ఋషులకీశ్వర ప్రకాశితములైన దైవిక నైతిక భౌతికశాస్త్ర సత్యములని దయానందుని వ్యాఖ్యాన భావము. వేదమతోపదేశ మేకేశ్వరత్వమనియు, వేదమందు పేర్కొనబడిన దేవతలందఱు నా యేకేశ్వరుని నామ రూపములే యనియు, నవన్నియు ప్రకృతిలో మనకు ప్రత్యక్షమగుచున్న యా యీశ్వర శక్తి చేష్టలే యనియు వేద సత్యమును చక్కగా నర్థము చేసికొనినయెడల నాధునిక శాస్త్ర పరిశోధనా ఫలితము లన్నియు దానియందు మనకు గోచరము కాగలవనియు దయానందుని యభిప్రాయము.

[37-3] దయానందుని యీ యుక్తపక్షముల యాథార్థ్యమును నిశ్చితముగా నిరూపించుట యసాధ్యము. ఋగ్వేదమందొక ఋక్కులో:

> "ఇంద్రం మిత్రం వరుణ మగ్నిమాహు రథో దివ్యః
> ససుపర్ణో గరుత్మాన్।
> ఏకం సద్విప్రాబహుధా వద న్త్యగ్నింయమం మాత
> రిశ్వాన మాహుః ॥" అనియున్నది. [1-164-49]

"లోకాతీత సత్యస్వరూపుడైన యద్వితీయ పరమాత్మయొక్క వివిధ నామరూపములే దేవతలందఱు" నని దీని తాత్పర్యము. కావచ్చును; కాని, వేదసూక్తములందు ప్రయుక్తమైన భాషను జాగ్రత్తగా నిశితముగా పరిశీలించినయెడల, వేదమందు వర్ణింపబడిన నానా దేవతలు కేవలమొక యేకైక దివ్యపురుషుని నామములు మాత్రమే కాదనియు, నా దేవతలకందఱికి వేర్వేఱు శక్తిరూపమూర్తిత్వము లున్నవనియు మనకవశ్యముగ

గోచరమగును. వేదమం దొక రకమైన యద్వితీయ పరమేశ్వరత్వము ప్రబోధితమైనట్లు కనిపించుచున్నది నిజమే. కాని యీ యేకేశ్వరప్రదర్శనము బ్రహ్మాండమునుగూర్చి యద్వితీయ దైవత్వమే గాక, [38] విశ్వేదేవతాత్మకము, నానా దేవతామూర్తిత్వమునై యున్నది. వేదోక్తమైన యీ యేకేశ్వరత్వము నవీన తార్కికబుద్ధిజనిత శుద్ధపరదైక దేవతాభావము కాదు. అది యతి జటిలమైన యాధ్యాత్మిక జ్ఞాన దర్శనము. ఆధునిక తాత్త్విక దృక్పథమును వేదసూక్తార్థమున కాపాదింపవలెనన్న,మూలముతో బలమైన కుస్తీ పట్టవలసి వచ్చును.

[38-1] ప్రాచీన ఋషుల భౌతిక విషయార్థ జ్ఞానము ప్రస్తుత శాస్త్రీయ విజ్ఞానమునకు భిన్నమైనదే. ఇటీవల నాధునిక భౌతిక రసాయనిక శాస్త్రజ్ఞుల పరిశోధనా ఫలితము లనేక విషయములు, ప్రాచీన వేదవిదులకు విదితమైయుండి కాలవిపర్యాసమున మఱుగున పడిపోయినట్లు తెలియుచున్నది. అంతియగాక నీనాటికింక నుపలభ్యముకాని యనేక విషయములను ప్రాచీనులైన యీజిప్టు ఖాల్డియా వాసులుగూడ నాడే తెలిసికొనియుండిరను విషయ మిటీవల సాగించిన పరిశోధనలవలన తెలియవచ్చినది. కనీసము దృగ్గణిత శాస్త్రములందైనను ప్రాచీన భారతీయు లపారనైపుణ్యము గలిగి యుండిరని యొప్పుకొనవలసినదే; వారనాదినుండి వైద్యశాస్త్ర ప్రవీణులుగనే యుండిరి. భారతీయ రసాయన వైద్యశాస్త్రములందు విదేశీయ మూలము లేవియు కనిపింపవు: అత్యంత పురాతనకాలమందే యితర భౌతికశాస్త్రములందు కూడ ప్రాచీన భారతీయుల విజ్ఞాన మభివృద్ధి చెందియుండెనని రూఢి యగుచున్నది. కాని, యింత మాత్రముననే వేదమందు పరిపూర్ణ సమగ్ర భౌతికశాస్త్ర పరిజ్ఞాన మంతయు నిమిడియున్నదను దయానందుని సిద్ధాంతమును సమర్థించుటకు వీలులేదు.

[38-2] వేదమందు రెండు దృక్పథము లున్నవనియు, నా రెండును సన్నిహిత సంబంధముతో మిళితమై యున్నను వానిని వేఱు

చేసి పరీకింపవలెనని. నా ప్రతిపాదన. ఈ యుద్దేశముతోనే ప్రస్తుత పరిశోధనను సాగించుచున్నాను. వైదిక ఋషులు విశ్వప్రకృతియొక్క బాహ్యాంతశ్శక్తులను రెండింటి నవిభిన్న దేవతలుగా చిత్రించు సమాంతర పద్ధతిలో వారి ధీశక్తి భావనా సంపదలను సంఘటిత పఱచిరి. దేవతల యొక్క యీ రెండు స్వరూపముల యుపాసనా ప్రయోజనములకు సమ యోగ్యముగా వర్తించు నర్థద్వయ ప్రతిపాదక శబ్దములను ప్రయోగించి వేదవచోవిన్యాసమును పూర్తిగా శ్లేషార్థ పద్ధతిలో సాగించిరి. అయి నప్పటికిని లౌకికార్థమునకన్న మానసిక తత్త్వార్థమే యధిక ప్రభావము గలిగి సర్వత్ర బలీయమై దృఢ సంఘటిత సమన్వితముగా ప్రకాశించు చున్నది. వేదము ప్రధానముగా నాధ్యాత్మిక విజ్ఞానమునకు, నాత్మసం స్కృతికి, నుపయోగపడుటకై యుద్దేశింపబడెను. అందువలన మొట్ట మొదట నీ యర్థమును పునర్వ్యవస్థీకరించుట మన కర్తవ్యము.

[38-3] ఈ పరిశోధనకు నవీన ప్రాచీన పద్ధతులన్నియు నవశ్య ముపకరింపగలవు. వేదములోని బాహ్య, యాజ్ఞిక, సాంకేతికనిర్మాణమును, బహు సమృద్ధ సాంప్రదాయికార్థ నిర్వచనములను యాస్క సాయణు లందజేసిరి. పూర్వ ఋషులయొక్క (యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ దార్శనిక భావములను కనుగొను జాడలను, ప్రచోదిత ప్రబోధముకొఱకు నాధ్యాత్మికానుభూతి కొఱకు నా ఋషులవలంబించిన [39] తపోధ్యాన విధానముల నుపనిషద్బ్రాహ్మణములు మనకందించినవి. కొంత న్యూన ముగ నున్నవైనను ప్రయోజనకరములైన విమర్శనాత్మక సాదృశ్య పరి శోధనా పద్ధతులు మనకు పాశ్చాత్య విద్వాంసుల కృషివలన లభించినవి. ఈనాటి కింకను వారి కృషిలో శాస్త్రీయ నిశ్చితత్వము మృగ్యమైనప్పటికిని, దృఢశైముష్యాధారము లవసరమైనపట్ల దానికి పనికివచ్చునట్టి విషయ సంపత్తిని కలిగించి పెంపొందించుటకవి సమర్థముగనే యున్నవి. వేద శబ్దార్థ నిర్వచనములకు తిలక్, పరమశివయ్యర్ల భాష్యములు సహకరిం చును. వేదములో నానా దివ్యరూప నామధేయములతో ప్రకటితమైయున్న యద్వితీయ పరమాత్ముని యనేకత్వములో నంతర్గర్భితముగ నున్న యేకే

శ్వరభావమును పునఃప్రదర్శించి బలవత్తరముగ ప్రకాశితము జేసి, ఋషుల వాగ్రహస్య విషయములలోని కీలకములను నిరూపించుచున్న దయానంద రచన మన కత్యధికముగ నుపకరించును,

[39-1] యుగాంతరములనుండి మనకు లభించినట్టి యీ యుత్కృష్టోపకరణములతో నేడు తత్పూర్వ ప్రాచీన సంస్కృతిని విజయవంతముగ పునస్థాపితముజేసి వేదముల మూలమున చారిత్రక పూర్వయుగము నాటి భారతీయ ప్రజ్ఞాభావనా సత్యములలోని కడుగిడగలము.

---///---

అధ్యాయము 4

మానసిక తత్త్వార్థ సిద్ధాంతమున కాధారములు.

[40.1] ఎట్టి సునిశ్చిత వేదార్థ ప్రతిపాదనకైనను దాని యాధారము లన్నియు స్పష్టముగా వేదసూక్తములందు దాని భాషయందు కనిపింపవలెను. వేదార్థ బాహుళ్యము సంకేత ప్రతిరూపానుసంధానమే యయినప్పటికిని నా సంకేతార్థములను గ్రహించుటకు జాడలు సూక్తభాషలోనే స్పష్టముగా గోచరము కావలెను. కానియెడల సంకేతములు సహజముగా సందిగ్ధము లగుటవలన ఋషు లుద్దేశించిన యథార్థరూపములకు బదులు యథేచ్ఛమైన రూపములతో నెవరికి వారు తోచిన యపూర్వ నిర్మాణము లను సృష్టించుకొను ప్రమాదమున్నది. అట్టియెడ మన సిద్ధాంతము స్వబుద్ధి కెంత సమగ్రమైనదిగాను, మనోజ్ఞముగాను, కన్పించినప్పటికిని దృఢయధార్థ్యములులేని పేకమేడయే యగును.

[40.2] అందువలన, వేదసూక్తములం దుత్కృష్ట మానసిక తత్త్వార్థములు స్పష్టముగానైనను, సంకేతప్రతిరూపాచ్ఛాదనముకానియాధ్యాత్మిక భావన లంతర్గర్భితమైయున్న జాడలైనను కన్పించు సందర్భము లను పరిశీలించుట ప్రథమ కర్తవ్యము. ఆటుతరువాత వీలైనంతవరకు సూక్తములలో నంతర్వ్యాప్తమైయున్న యా సాధన నిర్దేశములను బట్టి సంకేతములుగా కన్పించు ప్రతిరూపముల కొక్కదానికి నిర్వచనము పరి శీలించి స్థిరపఱచవలెను. వేదమందలి ప్రసిద్ధ ప్రామాణిక పరిభాషలో నొక్కొక్క మాటకు సహజ సందర్భానుసారము దాని ప్రయోజనముల కన్నిటికిని సమానముగ వర్తించునట్టిదియు, శబ్ద శాస్త్రానుగుణమైనట్టి దియునగు, సునియత దృఢ నిశ్చితార్థమును పరిశీలించి ప్రతిష్ఠింపవలెను. సూక్తభాష యైకాంతికము, ప్రామాణికమునై యున్నది. దాని
[41] వాగ్రీతి, మతనియమ నిష్ఠలనో, కర్మకాండవిషయములనో, ఋషుల యాధ్యాత్మిక సుస్థిరానుభవములనో, సాంప్రదాయిక సిద్ధాంతము లనో, యవిరుద్ధముగ బోధించునట్టిదై, జాగ్రత్తగా భద్రపఱచబడినదగుట

వలన నది ఋ.చ. లు తప్పక గౌరవింపదగినది. వైదికఋషులభాష యస్థిరము, ననియతమునైనయెడల' వారి భావములు చంచలము, (Shifting) లనైకాంతికము, లనిశ్చితములునైనయెడల, వారి పరిభాషలకు యథేచ్ఛగా నూహింపబడిన యర్థములు, వారి భావములలో వ్యాఖ్యాతల యిచ్ఛానుసారము స్థూలముగా గోచరించు పరస్పరాసంబద్ధములు, వేదసూక్తములకు సహజమైనవని యనివార్యముగ సమ్మతింపవలసినవేయగును. కాని సూక్తములను భక్తిశ్రద్ధలతో సూటిగా చదివినయెడల వెంటనే ఋషుల భాషాభావము లిట్టివి కావని స్పష్టమగుచున్నది. అందువలన మూలమునందు ఋషులు చూపిన భక్తిశ్రద్ధలు భాష్యకారునియందుగూడ తప్పనిసరి యగుచున్నది. వేదసూక్తములందు వాడిన పారిభాషిక పదములకు, వైదికమతమందలి వివిధాభిప్రాయములకును మధ్య సుసంగత సుస్థిర సంబంధము స్పష్టముగా కన్పించుచున్నది. అట్టియెడ భాష్యవివరణములలో ప్రదర్శింపబడిన యసంగతత్వానిశ్చితత్వములవలన వ్యాఖ్యాత మూలములోని భావనా సాదృశ్యములను తెలిసికొనలేక విఫలుడయ్యెననియే ఋజువగును. వేదముయొక్క ప్రత్యక్ష ప్రమాణ్యము భ్రాంతిగొల్పునదని చెప్పుట కెట్టి యవకాశము లేదు.

[41-1] ఈ ప్రారంభ కృషిని శ్రద్ధగా, జాగ్రత్తగా కొనసాగించిన తర్వాత సూక్తములను భాషాంతరీకరించి, మనము స్థిరపఱచిన నిర్వచనములు, సహజ సరళములై యెల్లెడల ననువర్తించుననియు, గజిబిజిగా గన్పించుచున్న యంశములు సుబోధకములై, స్పష్టాన్వయయుక్తములుగ నున్నవనియు, సూక్తము లొక్కొక్కటి యాములాగ్రము స్పష్ట సమన్వితార్థమును బోధించుచున్నవనియు, ఋక్కులన్నియు నొకదానికొకటి యనుస్యూత సంబంధముగలిగి యున్నవనియు, వేదమంతయు పరిపూర్ణమైన యపురూప సమన్విత గంభీరసిద్ధాంతసముచ్చయమనియు నిరూపింప గలిగినప్పుడే, మన ప్రతిపాదన సమర్థముగా నిలబడి తద్భిన్న ప్రతిపాదనలను సవాలు చేయగలదు; తన నిరూపణలతో తత్సమన్వయ ప్రతిపాదనల కింపుగా నిందుదనము నొసంగును; వేదోపదిష్ట భావ సిద్ధాంత సముచ్చయము తదనంతర కాలీన భారతీయ భావనలకు నాధ్యా

త్మికానుభవములకు పూర్వ మూలరూపమనియు, పురాణ వేదాంతాదిదర్శనములకు వేదమే జన్మస్థానమనియు, మన ప్రతిపాదనానుగుణ భాష్యము బోధించినచో నందలి యాథార్థ్యము న్యూనత చెందక యినుమడించును.

[42-1] ఇంతటి నితాంత ప్రయత్న మీ చిన్న పొత్తమ నందిముడదు. నా పరిశోధనలవలన నేను కనుగొనిన విమర్శనావిధానమును, దానిలో ముఖ్యమైన మలుపులను, నాకు గోచరించిన రహస్యమును, నేను సాధించిన ఫలితములను, తత్సాధనకు నా కుపకరించిన వేదనిదర్శనములను, సంగ్రహించి యీ మార్గము ననుసరింప గోరువారి కందజేయుటయే యీ గ్రంథోద్దేశము. నే నవలంబించిన విధానము పాఠకులకు సువిదితమగుటకు నా హృదయమందీ పూన్కి పుట్టిన తీరు తొలుదొల్త తెలియజెప్పుట యవసరమనిపించుచున్నది. దానివలన నీ క్లిష్ట సమస్యా హేతు పరామర్శ, నా పక్షపాత పూర్వాభిమాన ప్రభావములచే దెబ్బతిన్నది లేనిది గ్రహింప గలరు.

[42-2] ఆధునిక భారతీయ విద్యావంతులు పెక్కుమందిలాగుననే, వేదాధ్యయనమునకు పూనుకొనుటకు మునుపు నేను గూడా, ప్రాచీన ఋగ్వేద సూక్త బాహ్యార్థములను తెల్పునట్టి, మత ధార్మిక చారిత్రికాంశములను గుఱించి, పాశ్చాత్య పండితుల వివరణములనే యీ గొట్టుచుంటిని. దాని పర్యవసానము, మామూలుగా నాధునిక భారతీయ విద్వాంసులు త్రొక్కిన దారియందు నడిచి యుపనిషత్తులే భారతీయ మతతత్త్వ భావనలకు ప్రాథమిక ప్రాచీన మూలాధారములనియు, నవియే దార్శనికుల తొలి చదువులనియు విశ్వసించితిని. అపౌరుషేయ గంభీర భావనోపేత ఋగ్వేదమునకు పాశ్చాత్యాను వాదములను మాత్రమే యెఱిగి యున్నందున నాడది కేవలము ప్రాచీన భారతీయజాతి చరిత్రను చిత్రించు ప్రాథమిక రచన మాత్రమే యను నమ్మకము గలిగి యుంటిని. ఋషుల భావనా పరిణతిని గాని, వారి యాధ్యాత్మికానుభూతిని గాని, తెలిసికొనుటకవి యుపకరించునని నా కప్పుడు తెలియదు.

[42-3] కాని, భారతీయ యోగ మార్గము ననుసరించి, యాత్మ

జ్ఞాన వికాసము నపేక్షించి కొన్ని సాధనలకు పూనుకొనినప్పుడు తొలుదొలుత నాకు వేద భావనతో పరోక్ష సంబంధ మేర్పడినది. నా తెలుకలేకయే, నా సాధనా మార్గములు వానియంతట నవియే, ప్రస్తుత మనుష్యానములో లేని పూర్వపథములవైపు మఱలినవి. అట్టి సమయమున నాధ్యాత్మిక మానసికానుభవములకు సంబంధించిన కొన్ని సాంకేతిక నామరూపములు క్రమబద్ధములైయును సంధింపబడి నా బుద్ధికి గోచరించినవి. అంతఃప్రబోధనాశక్తులు నాలుగింటిలో, నంతఃప్రకాశ ప్రబోధ ప్రజ్ఞలకు క్రమముగా ప్రతిరూపములై, యిళా సరస్వతీ సరమలు మూడు శక్తిస్వరూపములుగా నాకు ప్రత్యక్షమైనవి. నా కానాడీ శక్తులలో నిళా సరస్వతులిరువురు వైదిక దేవతలని స్ఫురింపలేదు. నేటి హిందూమతములోను, ప్రాచీన పురాణ గాధలలోను, సరస్వతీ విద్యాదేవతగా నిళ చంద్రవంశ జననిగను, ప్రసిద్ధులని మాత్రమే నాకు తెలిసియుండెను. సరమను గుఱించి యెక్కువగా నెఱిగియుంటిని. అయినను దాని విషయమున గూడ నాయోగదృష్టికిగోచరించిన యాశక్తిస్వరూపమునకును వేదములో చిత్రింపబడిన దేవశునికి నెట్టి సంబంధము నిశితముగా కన్పింపలేదు. స్వర్లోకశ్వానము, గ్రీకు దేవతా గాధలలోని 'ఆర్గీవ్ హెలెన్'తో (Argive Helen) సంబద్ధమై, యదృశ్యముగనున్న దీప్తసందోహము నన్వేషించి, తిమిరశక్తుల గుహాంతస్సీమలను ప్రవేశించు, భౌతికోషస్సు యొక్క ప్రతిరూపముగా, నాకు తోచినది. భౌతికదీప్తి యంతర్దీప్తికి సంకేత ప్రతిరూపమను విషయమును గ్రహించుచే తడవుగా, నవరచేతనా సుద్బుద్ధతమోమయ మానసిక గుహాంతరములను ప్రవేశించి యందు బంధింపబడియున్న యుజ్జ్వల విజ్ఞాన తేజస్సులు ముక్తములై మానవుని మనోమయచైతన్యమందు బహిర్గతములై ప్రకాశితమగుట కవసరమైన యత్నముగావించు నంతఃప్రజ్ఞా ప్రతిరూపమే, ఈ దేవశునియని, సులభముగా గ్రహింపవచ్చును. కాని యీ కిటుకు నాడు నా తెలివికందనందున నా సాంకేతిక సామ్యము కనిపింపక నామసామ్యతను మాత్రమే గ్రహించితిని.

[49-1] నా దక్షిణదేశనివాసమే నాకు వేదమందొక యపూర్వ

శ్రద్ధను కలిగించినది. వుదుచ్చేరిలో నివాసమేర్పఱచుకొనినవెంటనే రెండు విషయములు నా బుద్ధికి గోచరించినవి. తత్పూర్వ ముత్తరదేశ వాసు లార్యులనియు, దాక్షిణాత్యులు ద్రావిడులనియు భారతదేశ ప్రజలు రెండు భిన్నజాతులకు చెందినవారను భావము పాశ్చాత్య రచనల మూలమున నా మనమున దృఢమైయుండెను. ఈ యభిప్రాయమునుబట్టి, ఆర్య ద్రావిడప్రజల మధ్య విభిన్న జాతి లక్షణములు కన్పించుననియు, నంతకన్న నతిస్పష్టముగా సంస్కృత జన్యములైన నౌత్తరాహుల భాషలకును, దాక్షిణాత్యుల సంస్కృతేతర ద్రావిడ భాషలకు నడుమ సహజ వైరుధ్య మపరిమితముగ కనిపించుననియు విశ్వసించితిని. యావద్భారత దేశమందును, ద్రావిడులేగాని, యార్యులేగాని, భారతీయాఫ్గన్లేగాని (Afghans) ప్రజలందఱు నేకజాతికి చెందినవారే నేడు నివసించు వారనుచు నిటీవల ప్రతిపాదింపబడిన సిద్ధాంతములు నా కప్పటికి పరిచితములైయుండినను, దక్షిణాపథమునకు రాకపూర్వము నేనా సమస్యావిచారణమున కెట్టి ప్రాధావ్యత నియ్యలేదు. కాని నేను దక్షిణావాస మారంభించిన వెంటనే యీ రెండభిప్రాయములు గట్టి దెబ్బతిన్నవి. కొలదికాలములోనే యౌత్తరాహార్యులనబడు వారి జాతి లక్షణములు దాక్షిణాత్య తమిళులందు ప్రత్యక్షమై నా హృదయములో నాటుకొనిపోయినవి. [44] బ్రాహ్మణులలోనేగాక తదితర కులములకు చెందిన వారందరిలోను, నిఖిలవర్ణములలోను, స్వకీయ వంగయుల పోలికలంత యెక్కువగా కన్పింపకపోయినను, పెక్కుమంది తమిళులలో మహారాష్ట్రి, గుజరాతి, హిందూస్థానీయ స్నేహితుల సామాన్య లక్షణములు సర్వసాధారణముగ కన్పించినవి. దీనిని గుఱించి యాశ్చర్యచకితుడనైతిని. చూడగా, నుత్తరాదివారు తండోపతండములుగా వలసవచ్చి దక్షిణదేశము నంతటి నాక్రమించుకొని యచ్చటనుండిన పూర్వికుల నందఱిని మటుమాయము చేసిరేమో యనిపించినది. వారందఱిలో సామాన్యదాక్షిణాత్య లక్షణమేదో యొకటి స్ఫురించుచుండెనుగాని, వ్యక్తుల ముఖవైఖరులను నిబ్బరముగ పరిశీలించినప్పు డొక్కరిలోను ప్రత్యేకదాక్షిణాత్య లక్షణ మనదగిన దేదియు నియతముగా కన్పింపలేదు. తుదకు, భారతదేశములో నత్యంత ప్రాచీన కాల

మందే విభిన్నజాతు లెట్లు మిశ్రితమై పోయియుండినప్పటికిని, భారత ప్రజలలో నెటువంటి ప్రాంతీయ భిన్న పరిణతులేర్పడియుండినను, తత్కాలక్రమ సహజ పరిణామమునకు పూర్వమాదిలో, భారతదేశ మాసేతుహిమాచలపర్యంత మొకే భౌతిక సాంస్కృతిక రీతిప్రకరమునకు (TyPe) (1) చెందినవారై యుందురని నా మనస్సునందు దృఢమైనది. జాతితాత్త్విక తర్కముగూడ(2) నీ నిర్ణయమునే బలపఱచునట్లు తోచెడిది.

[44-1] వెనువెంటనే, శబ్దశాస్త్రవేత్తలు సృష్టించిన యార్యద్రావిడజాతుల సునిశిత విభజన కూడ పరాస్తమైనది. పురాతనకాలమందెప్పుడో యార్యులను జాతివారు కొందఱు భారతదేశముమీద దాడి సలిపిరను కథ నిజమే యని యొప్పుకొనినప్పటికిని, వారత్యధిక సంఖ్యాకులుగా నొక్కుమ్మడిగా యావద్భారతదేశము నాక్రమించి దేశీయలక్షణసాకల్యము నీషదూనముగా మార్చి రూపొందించి ప్రమాణీకరించినవారై యుండవలెను; లేదా, తక్కువ నాగరికతగల కొద్దిమంది యార్యులు చెదురుమదురుగా నీ దేశమున ప్రవేశించి తత్పూర్వదేశీయ నాగరికప్రజలలో మిశ్రితమైపోయి యుండవలెను. అట్లుకానిచో, నీ విశాల భరత ఖండమందానాడు నివసించుచుండిన ప్రజ లున్నతనగరములను నిర్మించుకొని, [45] విస్తారవ్యాపారములు ఖండాంతరవాసులతో చేయుచు, నాధ్యాత్మిక మానసిక సంస్కృతిగలిగి, యత్యుత్కృష్ట నాగరికతగలవారైనప్పటికిని, వలసవచ్చిన యనాగరకార్య అల్ప సంఖ్యాకులు కొందఱు తమ నికృష్ట మతభావనాచారముల నన్నింటిని వారి నెత్తినయద్ద గలిగిరని చెప్పవలసివచ్చును. మానవ చరిత్రలో నిట్టి దసంభవము. దాడి చేసినవారు

---

(1) ఈ సందర్భమున 'జాతి' యను మాటను వాడుట యుక్తముకాదని తోచుచున్నది. ఏలనన 'జాతి' శబ్దార్థ నిర్వచనమతి క్లిష్టమైనది, యస్పష్టమైనది. ప్రజాభిప్రాయములో సామాన్యముగా దృఢపడియున్న సునిశిత జాతి భేదము లీ సందర్భమున వర్తింపవు. (2) జాతి శాస్త్ర కాల్పనిక పద్ధతి సర్వత్ర ప్రసిద్ధ ప్రాబల్యము కలదని యనుకొన్నప్పటికిని, మానుషాస్థికపాలము కులాన్వయాగతముగ మార్పు లేకుండునను సూత్రమొకటే యీ శాస్త్రమునకు దృఢముగా కల్పించు మూలాధారము. కాని యీ సూత్రములోని యాథార్థ్యముగూడ శంకనీయమైనది. దీనితో నా శాస్త్రమంతయు సమసి పోగలదు.

సుసంఘటిత సంపన్నభాష, యున్నతవిషయ కల్పనాశక్తిగల బుద్ధి, శిష్టాచారములు, అత్యంతతేజశ్శక్తియుతమైన మతభావనలు గలవారైనప్పుడే తమనాగరికతను స్వదేశీయులమీద రుద్దగలరు.

[45-1] భారతదేశమందీ యార్యద్రావిడ భిన్నజాతి సమ్మేళన సిద్ధాంతమునకు సర్వదా భాషావిభేదసూత్ర మాధారమై నిలబడియుండెను. ఈవిషయమందుగూడా పుదుచ్చేరినివాసములో నావెనుకటి యభిప్రాయములు సంకుల వ్యాకులములైనవి. సంస్కృత శబ్దముల కతి విభిన్నముగా కన్పించుచున్న తమిళ పద రూప లక్షణములను పరిశీలించినప్పుడు, శుద్ధ తమిళమని ప్రసిద్ధమైన మాటలనేకములు, వర్గీకృత పదజాలముల జాడలను బట్టి, సంస్కృతభాషకు దానితో దూర సంబంధముగల లాటిన్ భాషకు మధ్యను, క్వాచిత్కముగా గ్రీకు సంస్కృత భాషల మధ్యను, నూతన సంబంధములను స్థాపించుటకు మార్గము కన్పించినది. ఒక్కొక్కప్పుడీ తమిళ శబ్దములీ పరస్పర సంబంధములను సూచించుటయేగాక వాని యన్యోన్య సంబద్ధ పదవర్గమునందు లుప్తమైన కీలక శబ్దములను సాధించుటకు గూడ సహకరించినవి, ఈ ద్రావిడ భాషా పరిశీలన వలననే, యార్యభాషల జనన వికాసప్రకరణ మనదగిన మూలములను, నేనిప్పుడనుమతించు వాని యథార్థధర్మములను మొట్టమొదట గ్రహించితిని. భాషాశాస్త్రమందు నిశ్చిత నిర్ణయములను సాధించుట కవసరమైనంతగా పరిశీలనను కొనసాగింపలేక పోయితిని గాని, యార్య ద్రావిడ భాషలమధ్య, సామాన్యాభిప్రాయమునకు భిన్నముగా నతి విస్తృత సన్నిహిత సంబంధము కలదను నిజమును గ్రహించితిని. ఆర్య ద్రావిడ విభిన్న భాషావర్గములు రెండును తత్సమానమైయుండి లుప్తమై పోయిన యొకానొక ప్రాథమిక భాషనుండి పరిణమించినవని యూహించుటకుసాధ్యమైనది. అట్టియెడ ద్రావిడ భారతదేశము మీద నార్యులను జాతివారు దాడిచేసిరను సిద్ధాంతమునకు సాధనా నిర్దేశములుగా ఋక్సూక్తములలో నేరదగిన సూచనలు మాత్రమే మిగిలినవి.

[45-2]ఈకారణములనుబట్టి, వేదసంహితనుతొలిసారిగాసాంతము పరిశీలించుటకు ద్విగుణీకృతానురాగముతో పూనుకొంటిని. కాని యప్పుడు

గూడ వెంటనే యింత యేకాగ్రముగా సూక్ష్మతరాధ్యయనము చేయవలెనను తలంపులేదు. ఆర్యులని దస్యులని జాతివిభజనకుగాని. దస్యులు పూర్వ భారతదేశీయులనుటకుగాని వేదమునందు కనిపించు సూచనలు వెనుక నూహించినదానికన్ననతిస్వల్పముగ. (46) చాలవెలితిగనున్నవనిత్వరలోనే తేలిపోయినది. అయిన నాప్రాచీన వేదసూక్తములలో ప్రస్తుత మననుష్ఠితములై, యుపేక్షితములై, యడుగున పడిపోయియున్న యపార సమృద్ధ గంభీర మానసిక భావనానుభవములు గోచరించినవి. దానినిబట్టి వెంటనే వేదపరిశోధనయందు నా యుత్సాహమినుమడించినది. వేదమందలి యీ సాధనాంశముయొక్క మఱి రెండు విషయముల వలన నా వేదపరిశోధనోత్సాహము ద్విగుణీకృతమైనది: మొదటిది — నాకానాటికి పరిచయమున్నంత వఱకు పాశ్చాత్య మానసికతత్త్వశాస్త్రమునందుగాని, భారతీయ యోగ వేదాంత దర్శనోపదేశములందుగాని, యెట్టి యుపయుక్త వివరణములు కనిపింపని స్వకీయయోగాభ్యాసానుభవముల నా వేదమంత్రములు స్పష్టముగ, నిశితముగను ప్రకాశింప జేసినవి. రెండవది — ఉపనిషత్తులలో తత్పూర్వము దుర్జ్ఞేయములుగ నర్థహీనములుగ కన్పించుచునగమ్య గోచరములైన యేకదేశముల నా వేదమంత్రములు సుజ్ఞేయములు చేయుటయే గాక పురాణములలోని యనేక విషయములకొక యపూర్వ నిగూఢ గంభీరార్థమును ప్రసాదించినవి.

[46-1] అదృష్టవశమున నాకు సాయణ భాష్యపరిచయము లేనందున, నేనీసత్ఫలితమును పొందగలిగితిని. అందువలన వేదమందు సర్వసామాన్యముగ ప్రయుక్తములై యున్న ధీ, మనస్సు, మతి, మనీష, ఋతము, మున్నగు శబ్దములకు సహజ మానసిక తత్త్వార్థాభిప్రాయములనే సర్వత్ర యథావిధిగా ననువర్తింప జేసితిని; కవి విప్రవిపశ్చిదాది శబ్దములకు నిశ్చిత సూక్ష్మలక్షణార్థములను నిర్దేశించితిని; సాయణుడు 'దక్ష' శబ్దమునకు 'బలమ'నియు 'శ్రవస్స' బ్దమునకు సంపద. అన్నము, కీర్తి యని పలురకములైన యభిమతార్థములు చెప్పినట్లుగాక, యట్టి శబ్దముల కన్నిటికిని విశేషాధ్యయన పరిశీలన వలన నాకు యుక్తమని గోచరించినట్టి యాధ్యాత్మిక వివరణములు గావించితిని. వేదములోని శబ్దములకిట్లు

సముచితార్థముల నవిరుద్ధముగా సర్వత్ర యామోదించు నధికారము మీదనే వేదముయొక్క యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచన మాధారపడి యున్నది.

[46-2] సాయణుడు ధీ, ఋతము,మున్నగుశబ్దములకు నొక్కొక్క దానికి సంధర్భానుసారముగా వేర్వేఱర్థములను చెప్పును. ఆధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచనమునకు కీలక శబ్దమగు 'ఋత'మునకు కొన్ని చోట్ల 'సత్య' మనియు పెక్కుతావులందు 'యజ్ఞ' మనియు, నప్పుడప్పుడు 'జల' మనియుగూడ నర్థముచెప్పును. నేను ప్రతిపాదించు మానసిక తత్త్వార్థ [47] నిర్వచనమునకు సర్వత్ర మార్పులేక నీ 'ఋత' శబ్దమునకు 'సత్య' మను నర్థమునే చెప్పనగును. 'ధీ' శబ్దమునకు సాయణుడు వేర్వేఱుగా, 'భావన' స్తోత్రము, కర్మ, అనియు క్వాచిత్కముగా 'అన్న' మని గూడ నర్థములు చెప్పును. మానసికతత్త్వార్థ నిర్వచనమం దీశబ్దమున కెల్లెడల నవిరుద్ధముగ, 'భావన' 'బోధనము', అను నర్థములే సుసంగతముగా వర్తించును. వేద పరిభాషలో నితర ప్రామాణిక శబ్దముల విషయమునగూడ నిట్టి వివరణము సాధ్యమైయున్నది. ఇంతియకాక సాయణుడు శబ్దార్థములందు సహజమైన సునిశితార్థచ్ఛాయలను మృగ్యము గావించి, వానికన్నిటికిని సామాన్యార్థము నొకదానినే చెప్పును. వివిధ మానసిక ప్రవృత్తులను వివరించు మాటలన్నిటికిని కేవలము 'బుద్ధి' యను నొక్కే యర్థముతోను, వేదమందవిరళముగ వాడబడియున్న 'శక్తి' భావమును వివరించు పర్యాయపదములన్నిటికిని కేవలము 'బలము' ను నర్థముతోను, సరిపుచ్చి ఋషుల తాత్పర్యభావమును న్యూనము గావించెను. తద్భిన్నముగా వివిధ పర్యాయపదముల సామాన్యార్థమువెంత సన్నిహితముగ నున్నను, వానిలో నొక్కొక్క శబ్దమునకు దాని ఛాయానిశ్చితసాన్నిధ్యమును బట్టి విశేషముగ యుక్తమైన యర్థమును నిర్ణయించి నిలుపుట యత్యంతావసరమని గుర్తించితిని. కవితాశైలిలో నితర ప్రాచీన ప్రసిద్ధ కవులందఱివలెగాక వైదిక ఋషులు మాటలను సంకులముగా, విచక్షణా రహితముగా నసందర్భాసంబంధ్ధములుగా, నసముచితముగా, వాక్యముల

కూర్పునకవసరమైన సముచిత శక్తి లేక వాడినారని భావించుట యెంత లకో బోధపడుటలేదు.

[47-1] ఇట్టి నియమముల ననుసరించి, శబ్దములకును, వాక్యములకును సర్వత్ర సహజ సరళ ప్రసిద్ధార్థములనే చెప్పినప్పుడు వ్యస్త ఋక్కులలోనేగాక, ఋక్సముదాయములలో హెచ్చుభాగమం దర్థస్వరూపమొక క్రొత్త ప్రభావమును ప్రకటించెను. అట్టి యెడ నీ పవిత్రగ్రంథమామూలాగ్ర మాధ్యాత్మిక భావనానుభవములకు తరుగుపోని బంగారుగనియని పెక్కు సూక్తములలో నచ్చటచ్చట ప్రభాపటలముగను, కొన్ని సూక్తములలో ప్రత్యక్ష విద్యున్మాలగను గోచరించినది. వేదప్రయుక్త శబ్దములు ప్రసిద్ధ సామాన్యార్థములతోనే సందర్భానుసారముగా నను పదము మానసిక తత్త్వార్థమును ప్రకాశింపజేయుటయేగాక వేదము సాంతము మన యర్థవాదానుసారముగా, బాహ్య భౌతిక ప్రామాణ్యమునుగాని, యాంతర మానసిక తత్త్వార్థప్రామాణ్యమునుగాని, ప్రకాశింపజేయగల మాటలతో నిబిడీకృతమై యున్నట్లు తెలియవచ్చినది. ఉదాహరణమునకు- రాయే, రయి, రాధస్, రత్న మున్నగుపదములు బాహ్యాంతర [48] లోకములకు సమానముగా వర్తించును, కేవలము భౌతిక భాగ్యసంపదలనైనను లేదా, యంతస్సుఖసంపదనైనను నిర్దేశింపగలవు. ధన, వాజ, పోష, మున్నగు శబ్దముల యర్థములు లౌకిక విషయాశ్రితమైన సంపత్సమృద్ధి, పెంపు, కావచ్చును; లేదా, వ్యక్తిజీవితములో బాహ్యాంతస్స్థితభుక్తముల పరిపూర్ణతా ప్రవృద్ధులుకాని కావచ్చును. ఉపనిషత్తులలో 'రాయే' యను ఋగ్వేదోక్త శబ్దము 'ఆధ్యాత్మికానంద మ'ను నర్థమంచు ప్రయుక్తమైయున్నట్టి యెడ, నీ శబ్దమున కసలు మూలమగు వేదములో దానికి యర్థము లేదనుటెట్లుచితమగును? 'వాజ' శబ్దము వాడబడిన పెక్కు సన్నివేశములలో తత్సందర్భములలో ప్రయోగింపబడిన యితర శబ్దములన్నియు మానసికతత్త్వార్థములు కలవై యున్నప్పుడీ యొక్కమాటకు మాత్రము కేవల భౌతిక సంపన్నతను నిర్దేశించుటవలన సమగ్రభావమంతయు ననుచితముగును కర్ణకఠోరముగను కన్పించును. అందువలన వేదమందిట్టి శబ్దముల కన్నిటికి

నవశ్యముగా మానసికతత్త్వార్థ పరమైన యర్థములనే చెప్పుట యుక్తమని సామాన్యబుద్ధికి గూడ గోచరించును.

[48-1] ఈ పద్ధతిని సర్వత్రయవిరుద్ధముగ నవలంబించిన తోడనే, సంపూర్ణ ఋక్కులు, ఋక్సముదాయములేగాక, సమగ్రసూక్తములుగూడ, మానసికతత్త్వార్థ లక్షణమును వెలువరించును. దీనితోబాటు, వేద యజ్ఞమునకు గూడ సాంకేతిక లక్షణము ననుమతించిన పక్షమున నే యొక మాటను గాని, వాక్యమునుగాని వదిలివేయవలసిన యవసరములేకయే, యీ మానసిక తత్త్వార్థ రూప పరిణామము తటుమగా పరిపూర్ణతనొందును. గీతలో 'యజ్ఞ' శబ్దము, దేవతలకు, పరమాత్మునికిని, మానవుడర్పించు సర్వ బాహ్యాంతశ్చరితములకు, సంకేతముగ వాడబడియున్న విషయ మందరికిని విదితమే. యజ్ఞ శబ్దమున కీ సంకేతము తదనంతర దార్శనిక శేముషి వలన పుట్టినదికాదు. ఇది వైదిక యజ్ఞ భావనలోనే యిమిడియున్నది. వేదమందు పెక్కు సూక్తములలో యజ్ఞము, యజ్ఞపశువు సాంకేతికములై యున్నట్లు, నాకు స్పష్టమైనది. కొన్నిసూక్తములలో నీ సాంకేతికాచ్ఛాదన మతి ప్రసన్నముగ కన్పించినది. అట్టియెడ, నీ సంకేతము కాల క్రమముగా తత్పూర్వ మూఢాచారములనుండి యంకురించి పెంపొందిన పిమ్మట నీ సూక్తములు రచింపబడినవని పూర్వపక్షము గావింపవచ్చును. కాని నావేదాధ్యయనము కొనసాగిన కొలది, పెక్కుసూక్తములలో కొద్దిగానో గొప్పగానో యుద్దేశపూర్వకముగా గుప్తముగ భద్రపఱుపబడిన సాంకేతిక ప్రతిరూపమే యీ సూక్తములందు క్వాచిత్కముగా సుస్పష్టమై బయలువడుచున్నదని నాకు తెలిసినది. వేదమందెడనెడ నాధ్యాత్మిక మానసిక తత్త్వార్థఘట్టములులేనియెడల వారిపూర్వ(49)పక్షము సాధ్యమగును. కాని తద్భిన్నముగా పెక్కు సంపూర్ణ సూక్తములలో ఋక్కునకు ఋక్కున. కనుస్యూతసంబంధముతో సమగ్రసమృద్ధముగా మానసిక తత్త్వార్థము ప్రకాశితమగుచు నీయజ్ఞము, హవిస్సు, కొన్నిచోట్ల పురోహితుడును (1) సంకేతములుగ ప్రయుక్తములైనవని స్పష్టమగుచున్నది.

(1) ఈ పురోహితుడు మర్త్యుడైన కావచ్చును; లేదా దివ్య పురుషుడైన కావచ్చును.

అదిగాక, యీ పదములకు సంకేత నిర్వచనము ననుమతించిన పక్షమున భావపరిణతి సుస్పష్టముగా, నత్యంత తేజస్సంపన్నముగా నామూలాగ్ర సూక్తార్థము సముచితమై ప్రపూర్ణత నొందుచున్నది. కావున ప్రామాణిక విమర్శనా సూత్రానుసారము, వైదిక యజ్ఞకర్మానుష్ఠానములకు గూఢ సంకేతార్థములనన్వయింపజేసి నాసిద్ధాంతమును సొంతము విపులీకరించుట న్యాయమని, ధర్మమని యవసరమని తోచినది.

[49-1] అయిన నట్టియెడ మానసికతత్త్వార్థనిర్వచనమును సాధించుటకుపూనుకొనినప్పుడు ప్రప్రథమముగా నొక యథార్థక్లిష్టసమస్యను పరిష్కరింపవలసి వచ్చెను. అంతవఱకు శబ్దములకు, వాక్యములకును సుప్రసిద్ధార్థముల మీదనే యాధారపడి నిశ్శేషముగా సహజ సరళ నిర్వచన మార్గమునే వ్యవహరించితిని. కానినాకు కొన్నిఘట్టములలో మాత్రమొక రకముగా శబ్దముల సుప్రసిద్ధార్థములను త్యజింపవలసిన యంశము లెదురైనవి. అట్టి తరుణములందు కేవలము నా విమర్శనా పద్ధతి నిష్పాక్షికులైన పరిశీలకుల మనంబులందుగూడ శంకలు పుట్టింపగలదు. ఎంత మెలుకువతో వ్యవహరించినప్పటికిని తనచే పరిష్కృతమైన నిర్వచనము యథార్థమైనదనిగాని, తనవివరణము సరియైనదనిగాని తెలుపుటకు దృఢ నిరూపణము కానరాక పోవచ్చును.

[49-2] ప్రస్తుతపట్టులో దేవతలను, మంత్రములను మినహాయించినచో నిక వైదిక యజ్ఞకార్యమందు మిగిలినవి మూడంశములు: యజ్ఞము చేయువారు, యజ్ఞబలి, యజ్ఞఫలము. యజ్ఞమంతయు దేవతాసంకల్పిత కర్మ సమర్పణమే యైనచో, యజ్ఞమును సాగించు యజమానుడాకర్మల నాచరించి సమర్పించు వాడగును. యజ్ఞము సొంతము యజమానుని కర్మకలాపమే యగును. ఈ యాచరణలు బాహ్యాంతరంగిక కర్మలలో నేవైన కావచ్చును. యజమానుడు, కర్త, యాత్మస్వరూపమై నట్టియెడ, హోత, ఋత్విజుడు, పురోహితుడు, బ్రహ్మ, అధ్వర్యుడు, మున్నగు యజ్ఞనిర్వాహకు లందఱికిని సాంకేతిక పాత్రలుండ వలెను. యజ్ఞము సాంకేతికమైనప్పుడు దానిలోని పాత్రలకన్నింటికిని వేర్వేఱుసాంకేతిక ప్రతి రూపము లవశ్యముగ నుండును. వేదమందు సర్వత్రహావనమునకు దేవతలనే

పురోహితులుగా జెప్పిరి. యజనమున కేదోయొక్క దివ్యశక్తి సాక్షాత్కా రాధికారముతో నాధ్వర్యము వహించి నట్లు పెక్కు సూక్తములందు కన్పించుచున్నది. వేదమందంతటను మానవాత్మ శక్తియొక్క వివిధాంశ ములే దేవతలు గాను దివ్యశక్తులుగాను మూర్తీభవించి యజ్ఞములో పాల్గొను చున్నట్లు విదితమగు చున్నది. ఈ విషయమును సూత్రప్రాయ ముగాగైకొని వ్యుత్క్రమానుమానముగ యజ్ఞాంశముల కన్నిటికిని వర్తింపజేసి బాహ్యయజ్ఞరూపమున నధ్వర్యుడుగ నియుక్తుడైన మూర్తి యంతర్యజ్ఞవ్యవహారములందు, మానవాధ్యాత్మిక మూర్తిమత్త్వాంశములలో నేదో నొకటియో, లేక యొక యపౌరుషేయాధికారియో యగును. ఇక యజ్ఞ నిర్వహణలో పాల్గొను తక్కినవారందఱి సాంకేతిక ప్రతిరూపము లను వేర్వేఱుగా నిర్ణయింప వలసివచ్చెను. దీనికి వేద శబ్దార్థ నిబద్ధమైన సూచనలు, జాడలు గోచరించినవి. ఉదాహరణకు- 'పురోహిత' విష యము; ఆ సమాసమును విడదీసిన దాని శబ్దార్థము వ్యుత్పత్తి ధాత్వను సారముగా 'ముందుంచబడిన' యని, విశ్వేశ్వర ప్రతిభాశక్తులకు సంకేత మైన యగ్నియే మానవ హృదయమందీ పురోహిత ధర్మమును నిర్వహిం చుటకు తఱచుగా నామంత్రింపబడును.

[50-1] యజ్ఞ బలి (హవిస్సు) సంకేతమును గ్రహించుట కష్ట తరమైన విషయము. దాని సందర్భప్రసక్తులను బట్టియు, దాని ప్రయోగ ఫలితములను బట్టియు, దానియొక్క దాని పర్యాయ శబ్దములయొక్క వ్యుత్పత్త్యర్థములను బట్టియు, సోమరసనిర్వచనము కొంత సులభముగానే కన్పించును; కాని, సర్వదా యజ్ఞమందాహుతి యగు 'ఘృతము' (నేయి) దేనిని సూచించునో తెలిసికొనుట ప్రథమ కర్తవ్యము. ఇదియు నొక క్లిష్టసమస్యే యైనను, వేదమందీ శబ్దప్రయోగమునుబట్టి సర్వత్ర యిది యొక సంకేతమే యని స్పష్టమైనది. ఉదాహరణమునకు(ఉపోద్ఘాతములో చెప్పినట్లు), ఇంద్రాశ్వముల గిట్టలనుండి 'ఘృతము' చిందుచున్నదనియు, స్వర్లోకమునుండి 'ఘృతము' స్రవించుచున్నదనియు, మనస్సునుండి 'ఘృతము' కారుచున్నదనియు, ఋషి వాక్యములు లాక్షణికార్థ మేమై యుండనోపును? వేదాధ్యయనము చేయువారి చిత్తములలో తఱచుగా నీ

వచనముయొక్క సామాన్య వాచ్యార్థమును, బాహ్యయజ్ఞ కర్మపరమైన యర్థమునగు 'నేతిని' సాంతముగాకపోయినను. కొంతవఱకైన ప్రక్కకు నెట్టుటకు వీలుగా నీ శబ్దసంకేతము నచ్చటచ్చట నింత యసంబద్ధముగా నుద్దేశించియే ప్రయోగించినట్లు కన్పించుచున్నది. కానిచో, 'ఘృత' శబ్దమునకు సర్వత్ర సర్వదా 'నేయి' యను దాని సామాన్య వాచ్యార్థమునే చెప్పుటవలన పైనుదహరించినట్టి వేద వచనములన్నియు నసంగత విచిత్ర ప్రగల్భప్రలాపములే యగును. సంస్కృతభాషలో శబ్దములకున్న నానార్థములనుబట్టి, సందర్భానుసారముగా 'ఘృత' శబ్దమునకు కొన్నిచోట్ల 'వెన్న' యనియు, మఱికొన్నిచోట్ల 'జలము'నియు; మనశ్శబ్దమునకు కొన్నిచోట్ల 'బుద్ధి'యనియు, మఱికొన్నిచోట్ల 'నన్నము'నియు నర్థములు చెప్పి సాయణుని లాగున కతిపయ సూక్తార్థములను సమర్థింపవచ్చును. కాని, నిజమునకు, వేదములో సర్వత్ర 'ఘృత' శబ్దము భావనాబుద్ధి భావములతో మిశ్రితము గావించి ప్రయుక్తమైయుండుట, 'స్వ' శ్శబ్దము బుద్ధికి సంకేతముగా వాడుట, యింద్రుడు తేజోజ్జ్వలితమైన బుద్ధికి ప్రతిమూర్తియైయుండుట, యింద్రాశ్వములు రెండు నట్టి బుద్ధియొక్క శక్తిద్వయమునకు సంకేతమైయుండుట, వేదమందెడనెడ బుద్ధిని (ధిషణను) పునీతమైన 'ఘృత'ముగా [3-2-1] దేవతలకు సమర్పించుటను స్పష్టముగా వివరించియుండుట, ("ఘృతం నపూతం ధిషణాం") మున్నగు సందర్భవిశేషములను గమనించి పరిశీలించితిని. 'ఘృత' శబ్ద వ్యుత్పత్తిని బట్టి దానికి 'సంపన్నఘస్మదీప్తి' యని యర్థము చెప్పుటకు వీలున్నది. ఈ కారణములనన్నిటి ననుసరించి యీ 'ఘృత' రూపమున కొక నిశ్చితమైన యాధ్యాత్మిక మానసికతత్త్వార్థమును ప్రతిపాదించుట యవసరము, నముచితమునని నా నమ్మకము. ఇట్టి విమర్శనాపద్ధతినే యితర యజ్ఞ లక్షణముల కన్నిటికిని వర్తింపవచ్చునని విదితమైనది.

[51-1] ఇక యజ్ఞ ఫలములన్నియు - గవాశ్వములు, హిరణ్యాది సంపదలు, దేహముయొక్క యాయురారోగ్యబలములు, సమరవిజయము, శత్రునాశము, మొదలగునవి ప్రత్యక్షముగా కేవల భౌతిక లౌకిక సంపదలుగానే కన్పించుచున్నవి. అందువలన వీని విషయమందు సాంకేతిక

నిర్వచనా సమస్య యత్తి క్లిష్టమై యెసుగైనది. కాని యీ విషయమందు గూడ ప్రారంభదశలోనే వైదిక 'గోవు' పార్థివబృందమునకు చెందిన యొక కేవల పశుజీవము కాదనియు, నది యొక గంభీర నిగూఢ సంకేతమే యనియు తెలిసినది. (ఉపోద్ఘాతములో సూచించినట్లు) సంస్కృత భాషలో 'గో' శబ్దమునకు ప్రకాశము, కాంతి యని మరొక యర్థమున్నది. వేదములోనే పెక్కుచోట్ల నీ మాటను భౌతిక కాంతికి ప్రతిరూపముగా వాడినట్లు విశదమైనది. "సూర్యుని గోవులు", 'ఉషస్సు యొక్క గోవుల'ని వర్ణించినప్పుడీ యర్థము స్పష్టమైనది. (1) మానసికతత్త్వార్థమునందు భౌతికప్రకాశమును, మానసిక విజ్ఞానమునకు, ప్రత్యేకించి దివ్యజ్ఞానమునకు సంకేతముగా చెప్పుట సముచితమను విషయము సుప్రసిద్ధమే. అందువలన వైదిక 'గో' శబ్దము దివ్యజ్ఞాన సంకేతమని సాధించుటకు వీలున్నది. కాని కేవల సంభవయోగ్యమను తార్కికోత్తరవాదముతో నేను తృప్తిపొందలేదు. వేద సూక్తములందీ విషయమును సూక్ష్మముగా పరీక్షించి ఋషుల ప్రయోగము నిశితముగా నిదమిత్థమని స్థిరపఱచుటకు పూనుకొంటిని. ఈ 'గో' రూపము మినహా మిగిలిన విషయములన్నియు నిశ్శేషముగా మానసిక తత్త్వార్థమునే యనుమతించుచు, నీ శబ్దమొక్కటి మాత్రము మానసిక తత్త్వార్థనిర్వచనమునకు ప్రతిబంధకముగా కేవల భౌతిక విషయమును సూచింపగల ఘట్టముల ననేకములను పరిశీలించితిని. ఉదాహరణమునకు; —

"సురూపకృత్నుమూతయే సుదుఘామివ గోదుహే।
జుహూమసి ద్యవిద్యవి॥ 1

ఉప నః సవనా గహి సోమస్య సోమపాః పిబ।
గోదా ఇద్రేవతో మదః॥ 2

---

(1) గ్రీకుభాషలో నీ మాటకు సమానమైన శబ్దము 'కైన్' (Kine); ఆంగ్లములో 'కౌ' (Cow) అయినది. హోమరు (Homer) వర్ణించిన 'హెలియోసు యొక్క కైన్' (Kine of Helios) ను 'సూర్యగోవుల'ని చెప్పవచ్చును.

అథా తే అంతమానాం విద్యామ సుమతీనామ్।
మానో అతిఖ్య ఆగహి॥" 3 [1-4]

"సురూపకృత్నువగు నింద్రుని (మంచి చక్కని రూపములను సృష్టింపగల యింద్రుని) సోమపానమున కాహ్వానించినప్పుడా దేవుడు సోమపానముచేసి, యానందభరితుడై, 'గోవులను' ప్రసాదించువాడగును; అట్టి యెడ మనమతనిని ప్రశ్నించి, యతనియం దాంతర్యముగగాని, యున్న సద్భావములను తెలిసికొనగలము. అతని విస్పష్ట వివేచనా విజ్ఞానములు మన కత్యంత శ్రేష్టమైన కల్యాణమును కలిగించును" — ఇది పై మూడు ఋక్కుల తాత్పర్యము. ఈ ఘట్టములో 'గో' శబ్దమున కర్థము భౌతిక పశువు కాదని స్పష్టమగును. కాని, యంతియగాక, ప్రకృతిలో మన కన్నులకు కనిపించు ప్రకాశమని దీనిని విమర్శించుటగూడ నర్థ హీనమే యగును; అసంగతముగ కన్పించును. కనీస మీ యొక్క యుదాహరణమును బట్టియే వైదిక 'గో' రూప మాధ్యాత్మిక మానసిక తత్వార్థ ప్రయుక్తమని నాకు స్థిరపడినది. అటుపిమ్మట నా శబ్దము ప్రయుక్తమై యున్న ఘట్టము లన్నిటికి నీ సంకేతార్థము [52] ననువర్తింజేయుట వలన సర్వత్ర సందర్భానుసారముగ నత్యంత సుసంగత సమన్వితావిప ద్ధార్థమును సాధింపగలిగితిని.

[52-1] వేదమందు గవాశ్వములు రెండును సర్వదా సహ ప్రయుక్తములుగా కన్పించుచున్నవి. ఉషస్సు "గోమతి, అశ్వావతీ" యని వర్ణింపబడి యున్నది. ఉషోదేవత యజమానునికి (యజ్ఞము చేయువానికి) గుఱ్ఱములను, గోవులను ప్రసాదించుననని చెప్పబడినది. భౌతికోషస్సునకు వర్తించునంతవఱకు, 'గోమతి' యనగా 'కాంతికిరణములతో పరివృతయైన' దని లేదా, కాంతికిరణములను గొనివచ్చునదని యర్థము సమర్థనీయమగును. దీనిని మానవ బుద్ధిలో జ్ఞానోదయమునకు ప్రతిబింబముగా వివరింపవచ్చును. కాని యా ఉషస్సశ్వావతి గూడనైనయెడ, నా యశ్వము కేవల లౌకికాశ్వమని చెప్పుటకు వీలులేదుగదా. ఆ యశ్వమునకు గూడ నేదో యొక మానసిక తత్వార్థ సంకేతము తప్పనిసరి యగు

మన్నవి. అందువలన నీ వైదికాశ్వమును గూర్చి పరిశీలించితిని. గవాశ్వములు రెండు నీ బ్రహ్మాండ సృష్టి స్థితి ప్రవృత్తికంతటికి నుభయ రూపములుగనో, లేక రూపయుగళముగనో, వేద వేదాంతజ్ఞులు గుర్తించిన రెండు సన్నిహిత భావనలగు తేజశ్శక్తులు, సామర్థ్యచైతన్యములని తెలిసికొంటిని.

[52-2] కాన వైదిక యజ్ఞఫలములలో ప్రధానమైన గవాశ్వసంపదలు రెండును క్రమముగా తేజోవంతమైన జ్ఞాన సంపన్నతకు, సమృద్ధ వీర్యశక్తికిని సంకేతములని స్పష్టమైనది. దీనిననుసరించి, వైదిక కర్మ యొక్క యీ రెండు ఫలములతో సర్వదా, సర్వత్ర, యనుప్రయుక్తములుగా కానవచ్చు నితర ఫలితములన్నియును, మానసిక తత్త్వార్థ సంకేతములేయని దృఢపడినది. అటు పిమ్మట వానికన్నిటికిని సరియైన సంకేత భావార్థములను నిర్ణయించుటకు పూనుకొంటిని.

[52-3] భువనముల సరణి, దేవతాధర్మములును, వైదిక సాంకేతిక తత్త్వములో మఱి రెండు విషయములు. వేదమందలి వ్యాహృతులందును, "ఓం భూర్భువస్స్వః" (భూః, భువః, స్వః) యను మంత్రములోని మూడు సంకేత శబ్దముల కూర్పునందును, నాలుగవ వ్యాహృతియగు మహస్సునకును మానసిక తత్త్వార్థ పరిభాషలో కీలకశబ్దమనదగు 'ఋత' మునకును గల పరస్పర సంబంధము నందును, భువనముల సరణి యొక్క సంకేతసమస్యాపరిష్కారమును తెలిసికొనినాను. ఋషులీ బ్రహ్మాండమును పృథివి, అంతరిక్షము (మధ్యలోకము), వ్యోమము (ద్యౌః, స్వర్లోకము) అని త్రిపాదములుగా వివరించిరి. ఈ త్రిపాదములకు (లేక, ముల్లోకములకు) ఊర్ధ్వముగా "బృహద్ద్యౌ, బృహత్, లేక మహత్" అను నాలుగవ లోకము నొకదానిని (తురీయం) గూడ నుదహరించిరి. దీనినే కొన్ని సందర్భములలో "మహో అర్ణః" అని గూడ పేర్కొనిరి. ఈ బృహత్తును, "ఋతంబృహత్త"నియు, త్రికముగా "సత్యంఋతం బృహత్త"నియు విపులీకరించిరి. మూడు లోకములు మూడు వ్యాహృతులకు [53] సదృశములైనట్లు, నాలుగవదైన యీ బృహద్ద్యుత ముపనిషత్తులలో నుదహరించిన మహస్సు చతుర్థ

వ్యాహృతికి సదృశమైనట్లు కన్పించినది. ఈ నాలుగు భువనములకు, హిందూ బ్రహ్మాండ తత్త్వమునందు పేర్కొనబడిన మూడు పరలోకము లైన జ్ఞాన తపస్సత్య లోకములను కలిపి మొత్తముగా పౌరాణిక సప్త పద సూత్రమేర్పడినది. వేదమందును వేర్వేరుగా పేర్కొనకపోయినప్పటికిని పరలోకములు మూడున్నట్లు స్పష్టముగా చెప్పియున్నారు. వేదాంత పురాణ లోకసరణిలో నీ సప్త పదములు సచ్చిదానంద విజ్ఞాన మనః ప్రాణాన్నములనబడు. సప్తాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ ధర్మములకు, వ్యవస్థలకు, చైతన్యములకును సదృశములై స్థిరపడియున్నవి. ఈ సప్త పదములలో మధ్యస్థలమైయున్న విజ్ఞానము, మహదంశము, బృహల్లోకము, విషయార్థసత్యము, వేదమందలి మహస్సు, బృహద్ధర్మము, ఋతము, నొక్కటే. పౌరాణిక సరణిలో మహస్సునకూర్ధ్వమున క్రమముగా జ్ఞానానందదివ్యాపవర్గము ఉన్నటులే, వేదములోగూడ సత్యఋతములూర్ధ్వముఖముగా మయస్సునకు. లేదా యానందమునకు పురోగమించును. అందువలన నీ రెండు లోకసరణు లొక్కటే యని నిశ్చయింపగలిగితిని. చైతన్యముయొక్క సప్తప్రవృత్తులు విషయాశ్రితములుగ సప్త పదములై యేర్పడినవను భావనమీదనే యీ యుభయ సరణులు నాధారపడినవని గూడ నాకు తెలిసినది. ఈ మార్గము ననుసరించి వేదమందుదహరింపబడిన భువనపదములు వరుసగా చైతన్యముయొక్క యాధ్యాత్మిక మానసికతత్త్వ సోపానములను విషయమును గుర్తించితిని. అంతటితో వేదమందలి లోకసరణి నా బుద్ధికి స్పష్టముగా ప్రత్యక్షమైనది.

[53-1] ఇంతవరకు స్థిరపడిన వెంబడి వేదగూఢార్థమంతయు సహజముగా నియతమై బోధపడినది. మానవాత్మ యైహికాసత్యమును తెలిసికొని, పరమసత్యమునన్వేషించి, తెలిసికొని స్వీకరించి యీ వికల వికల్ప నిబద్ధ వికార వికసనమును విడనాడి, యీ యఖండావికల్ప సాకల్యానిబద్ధానంతానందమును పొంది, పంచత్వము నుండియమృతత్వమునకు పురోగమించుటయే ఋషుల ప్రధానోద్దేశమని విదితమైనది. మనః ప్రాణాంతర్భూత జడచైతన్య స్వరూపము యొక్క సహజ పంచత్వమే మృత్యువు. సచ్చిదానంద విజ్ఞాన సిద్ధియే యమృతానందము.

మానవుడీ రోదసి (అనగా, ద్యావా పృథ్వులను, భూ స్వర్గములను, మనో దేహములను) నధిగమించి యూర్ధ్వానంత సత్యమును, మహస్సును, చేపట్టుటకు పూర్వ ఋషులు కనిపెట్టిన సుపథ వివరణమే వేద సారాంశమని నాకు ప్రత్యక్ష మైనది.

[51-1] ఇక దేవతల విషయము; "సకల దేవతలు తేజస్సంభూతులు! అనంతరూపిణి యైన యదితి సంతతి; మానవ ప్రవృద్ధి పురోగమనములకు కారకులు, నరునికి తేజస్సు నిచ్చువారు; మానవాత్మపై పూర్ణాపములను (అనగా దివ్య చైతన్య సంపదను) వర్షించు వారు, సత్యపోషకులు; దివ్యలోక నిర్మాతలు; పరమపదమునకు (అనగా, సంపూర్ణ మోక్షమునకు) అవ్యాజానందమునకు, సుపథమందు విఘ్నము కలిగించి యడ్డుపడు దుశ్శక్తుల నోడించి మానవుని యీ రాజమార్గముమీద నడిపించు వారని నాకు తెలియవచ్చినది. వారి వివిధ కార్యకలాపములు వారి సాక్షాత్కారము ప్రాప్తమైనయెడ ఋషులు వారికి పెట్టిన నామాంతరములు, పూర్వులు వారి ధర్మములను వివరించుచు వారిని గూర్చి చెప్పిన యుపాఖ్యానములలోని మానసిక తత్త్వార్థ కల్పనలు. పురాణోపనిషత్తులందలి సూచనలు, గ్రీకుపౌరాణిక కాల్పనికగాథలలో క్వాచిత్కముగాగోచరించు పాక్షికప్రకాశనములు,(Side lights), దేవతలందు ప్రాదుర్భవించిన నానావిధ ధర్మములను తెలిసికొంటిని. వారి ధర్మ నిర్వహణలో వారి కడ్డు తగిలి వారి నెదుర్కొను శక్తిస్వరూపులు దేవతావిరోధు లసురులు; దైత్యులు దితి సంతతి! ఐహికానేకత్వమును, విభిన్నత్వమును, బంధములను, పరిమితుల నేర్పరచి యనృతము నుద్ధరించుచుండువారు; ఆచ్ఛాదకులు; విదారకులు; భక్షకులు, నిరోధకులు; ద్వైధాకరులు (Dualisers) అవరోధకులు, మున్నగునవి వారి నామధేయములు, ఋషులు వారికిడిన యీ పేర్లను బట్టి వారాత్మ స్వేచ్ఛా సంపూర్ణైకత్వముల నపిధానము గావించి యుపశ్యములుగజేసి, యాత్మ సత్యజ్ఞానమును వ్యతిరేకించు శక్తులని విదితమైనది. ఈ వృత్రులు, పణులు, అత్రులు, శంబరుడు వలుడు, నముచి, మున్నగు నిశాచర గుహావాస రాక్షసులందఱు, నాకు

నిక విద్వాంసు లతిశయోక్తులతో గూడిన యభిమత భావములతో సూహించిన ద్రావిడరాజులు, ద్రావిడ దేవతలు, కారు. మన పూర్వుల మతధార్మికాభినివేశముల కెక్కువ యనుగుణముగా నున్న యత్యంత పురాతన భావనలను ఋగ్వేదము నిరూపించుచున్నది. ఉత్కృష్ట సుకృత సాధు వృత్తికిని, నికృష్ట విషయ కామాపేక్షలకు మధ్య సంభవించు సమర ఘర్షణములను వేదము వర్ణించి ప్రదర్శించుచున్నది. ఋగ్వేదమందున్న యీ ఋతానృత సంఘర్షణమునే జోరాష్ట్రియులు (Zorastrians) వారి పురాతన పవిత్ర గ్రంథములందు చిత్రించినట్లు కన్పించుచున్నది. ఈ జోరాష్ట్రియు లత్యంతపురాతనకాలమునుండి భారతీయుల పొరుగువారు. కాని, వారి రచనలందీ సమరచిత్రణములో ధర్మదృక్పథమునకే యెక్కువ ప్రాధాన్యత కన్పించుచున్నది. వానిలో నాధ్యాత్మిక మానసిక తత్త్వార్థదృక్పథము వేదమందున్నంత నిశితముగా విపులముగా కన్పివందు. అంతేగాక వారి రచనలలో వేదములోలేని యన్యరూపములు ప్రకటితములై యున్నవి. అయినను మొత్తముమీద, జోరాష్ట్రియులు గూడనొకప్పుడార్యజాతి సంస్కృతికి చెందినవారే యని దీనిని బట్టి చెప్పవచ్చును

[54-2] తుదకు, పురాణేతిహాసగాథలందుగూడ ప్రాచీనఋషులను గూర్చియు, వారికా దేవతలతో నేర్పడిన సంసర్గమును గూర్చియు, నీ వేద సాంకేతిక తత్త్వార్థ భావములనే చిత్రించినవని తెలిసినది. కాల్పనిక గాథలన్నియు కాకపోయినను ప్రాచీనమైనవానిలో కొన్నియైనను బహుశః ప్రకృతి విషయార్థములనుండియు, జ్యోతిష విషయముల నుండియు, గ్రహింపబడినవే కావచ్చును. అయినను వానియందలి యా మూలములు ప్రారంభదశలోనివే పిమ్మట కాలక్రమమున మానసికతత్త్వార్థ సంకేత భావములతో మిశితమై పరిణతి నొందినవి. [55] వేద సంకేతములను తెలిసికొనుటచే తడవుగా నాగాథల యాధ్యాత్మికోద్దేశములన్నియు నిరవధికముగ విశదమాయెను. వేదమందు ప్రత్యంశము తదితరాంశము లన్నిటితో సమన్వయమై గట్టిగా ముడివడి యున్నందున వేదవివరణమునకు వ్యాఖ్యాత యే లక్ష్యము నుద్దేశించునో దానినే హేతువాదనసారము చివరివరకు తు. చ., తప్పక యనుసరింపవలెను. ఋషులేకైక లక్ష్యముతో

తమకు విదితమైన యపూర్వవిషయముల నత్యంత సామర్థ్యముతో దృఢముగా ననుసంధించి యున్నందున మన విమర్శనలో నేమాత్ర మసంగతత్వము సంభవించినను ఋషుల యర్థధోరణి, సంఘటితభావనాశిల్పము పూర్తిగా ఛిన్నాభిన్నమై పోవును.

[55-1] ఏనాడో గంభీరాధ్యాత్మిక నియమములతో, పురాతనోత్కృష్ట మతముగా సంఘటితమైన సుసమృద్ధ సంపూర్ణ పవిత్రగ్రంథమగు నా వేద మామూలాగ్రము ప్రాచీన ఋషుల వాక్కులనుండియే నా కావిష్కృతమైనట్లు నా బుద్ధికి స్ఫురించినది. వేదములో న స్తవ్యస్త భావములుగాని, శైశవోహలుగాని, యసంబద్ధాటవికాంశములుగాని, వ్యర్థాడంబర ప్రలాపములుగాని, యేవియు నెచ్చట నెంతమాత్రము కనిపించకపోగా, నది తన యుత్కృష్టాధ్యాత్మిక లక్ష్యమునుగాని, ధోరణినిగాని యెచ్చటనేమాత్రమును విస్మరింపక తద్భిన్న భౌతిక లౌకికార్థముతో కొన్నిచోట్ల నిబిడముగను మఱికొన్నిచోట్ల ప్రసన్నముగ నాచ్ఛాదితమైన యాత్మానుభవోద్దేశ తాత్పర్యములతో సమకూర్పబడిన పరిపూర్ణ సుసంపన్న పవిత్ర గ్రంథముగనే నాకు ప్రత్యక్షమైనది.

——///——

[56] అధ్యాయము 5

వేదభాషాశాస్త్రపద్ధతి

[56-1] సముచిత వేద వ్యాఖ్యానమునకు నిశ్శంక ప్రామాణిక శబ్ద శాస్త్రాధార మావశ్యకమే. కాని, యింత ప్రాచీన దురవగాహ భాష యొక్క వేదమందే కన్పించుచున్నందున దాని వివరణమునకు పూను కొనువారి కనుపమ భాషాశాస్త్ర సమస్యలు కుప్పలుతిప్పలుగా నెదురగు చున్నవి. నిర్దుష్ట నిర్వచనము నాశించువా డెడనెడ నూహాకల్పిత విమర్శ నములతో క్రిక్కిరిసియున్న భారతీయ సంప్రదాయాగత వ్యాఖ్యానముల మీద నాధారపడిన నిష్ఫలమే యగును. ఆధునిక భాషాశాస్త్రము గావించిన పరిశీలన యింతవఱ కేసత్ఫలితమును సాధింపలేదు.

[56-2] అయినను సముచిత భాషాశాస్త్ర నిర్ణయములతో పరిష్క రింపవలసిన సమస్యలు రెండు, వేద మనస్తత్త్వార్థ నిర్వచనమునం దేర్పడుచున్నవి.

మొదటిది:- వేదమందలి 'ఊతి', 'అపస్', 'వయస్' మున్నగు సుప్రసిద్ధ పారిభాషిక శబ్దములకు పెక్కింటికి ప్రాచీనార్థములను స్థిర పఱచుట మన విమర్శన కత్యవసరము. వేదము సుసంఘటిత దివ్య కవి త్వము. దానిలోని పారిభాషిక శబ్దములలో దేని కైనను సందర్భానుసార ముగా రకరకములైన యర్థముల నాపాదింపకయే ఋగ్భావమును విదితము గావించి ప్రతిఘట్టమునకు నిర్దుష్ట నిర్వచనమును సమర్థించునదే యోగ్య మైన వ్యాఖ్యానమని నా నమ్మకము. కాని యింతటితోనే తృప్తిపడలేము. దీనితోబాటు, భాషాశాస్త్రాధారములతో నొక శబ్దమునకు మనము స్థిరపఱ చినయర్థము, మానసిక తత్త్వార్థపరమైన భావము, పూర్వ వైయాకరణులా శబ్దమునకు చెప్పిన యర్థము, లౌకిక సంస్కృతములో దానికేర్పడియున్న యర్థము నా శబ్దమున కెట్లు సంక్రమించినదో శాస్త్రోక్తముగా నిరూపింప వలెను. మనకు ప్రస్తుతము లభ్యమైయున్న యాధునిక భాషాశాస్త్రమును మితుల కీ మహత్తర పరిశోధనకు సహాకరించు స్థాయి లేదు.

[56-3] రెండవసమస్య:- నిగూఢోపదేశమునకు ప్రధాన కీలక శబ్దముల ద్వంద్వార్థప్రయోగము మీదనే యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ ప్రతిపాదన యాధారపడి యున్నది. ఇట్టి ప్రయోగము సంప్రదాయసిద్ధముగా సంస్కృత సారస్వతమున మెండుగ నున్నది. పెక్కు లౌకిక సంస్కృత రచనలలో నీ పద్ధతి నతి చమత్కారముగా పాండిత్య ప్రకర్షలో నుపయోగించిరి. ఇదియే యర్థద్వయ ప్రతిపాదక శ్లేషాలంకారమని ప్రసిద్ధి చెందినది. కాని యిట్టి కావ్య రచన సంస్కృతభాషలో నిటీవల సృష్టింపబడిన పాండిత్యాలంకారాభాసమే యని పూర్వపక్షము గావించి యత్యంత ప్రాచీన గ్రంథమైన వేదమందిట్టి శ్లేషప్రయోగ మింత విరివిగా నుద్దేశపూర్వకముగా ప్రయుక్తమైనదని చెప్పుట కవకాశము లేదని వాదింతురు. అంతియగాక, వేదమందీ సాధన మతిప్రముఖపాత్ర వహించినదని మన ప్రతిపాదన. పైచూపుల కీసమస్య యతి క్లిష్టమైనదిగా కన్పించును. అయినను, ఋషు లొకే శబ్దమునందు సాధ్యమైనంత యర్థపుష్టి నిముడ్చుటకు సాహసించిరి. సహజముగా సాభిప్రాయముగా సంస్కృత ధాతువులకుగల ప్రసిద్ధమైన నానార్థప్రతిపాదకశక్తి ఋషుల కీ విషయమందు తోడ్పడినది. ఈ భాషాలక్షణమును ఋషులు విరివిగా స్వేచ్ఛగా నుపయోగించినట్లు విశదమగుచున్నది. ఉదాహరణకు — 'అశ్వ' మను శబ్దమునకు ప్రసిద్ధ లౌకికార్థము గుఱ్ఱముగదా! అయినను ఋషులు వేదమందీ శబ్దమునొక సంకేతార్థముననే వాడిరని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఒకవైపు కొంత జడచైతన్యము, మఱొకవైపు కొంత మనశ్చైతన్యము, ప్రదర్శించుచున్న ప్రాణమయచైతన్యమునకు ఓజశ్శక్తికి, జీవశ్వాసశక్తికి, (ఊర్జస్వలశక్తికి), సంకేత ప్రతిరూపముగా ఋషులీ 'యశ్వ' శబ్దమును వాడి యున్నట్లు రూఢి యగుచున్నది. ఈ శబ్దమూల ధాతువు, ప్రచోదనము, బలము, ఉద్వేగము, అధికారాక్రమణము, భోగము, మున్నగు నానార్థముల ననుమతించును. ప్రాణశక్తి ప్రభావమును నిర్దేశించు జీవాశ్వ రూపమునం దీ యర్థము లన్నియు మిళితమై యున్నవి. ప్రాచీన వేదభాష, తదనంతర పరిణతివలన రూపొందిన లౌకిక సంస్కృతభాషలో నేర్పడియున్న స్థిర సాంప్రదాయిక ధర్మ

నియమములకు కట్టుబడినదేయైన యెడల నిట్టి ప్రయోగము లసాధ్యములే యగును. కాని, యనంతరము సుస్థిరరూపము చెందిన యాధునిక సంస్కృతభాషలోవలె గాక, వైదికఋషులు వాడిన ప్రాచీనార్యభాషలో శబ్దములు కేవల ప్రసిద్ధ స్థిరభావసంకేతములే గాక నానాభావస్ఫోరకము లై యుండెను. స్వేచ్ఛగా నర్థాంతర విపరిణామము నొందుచుండుట యీ ప్రాచీన భాషాశబ్దలక్షణమని గ్రహించిన యెడల నా ఋషుల ప్రయోగము లేమాత్రము ప్రయత్నితములు, కృత్రిమములు, కేవల కావ్యశ్లేషాలంకార ములునుకావని ధ్రువమగును. ఋషులకు తమ యాధ్యాత్మిక భావనాను భవముల నశ్లీలురకు దుర్బోధములుగను, సామాన్యబుద్ధికగోచరముగను, సంక్షిప్తముగా, యోగ్యముగా, సూక్తములందు సూత్రప్రాయముగా, భద్ర పరచుట కిదియే [58]సహజోత్కృష్ట పద్ధతి యని గ్రహింపవలెను. ఈ రెండవ సమస్య కిదియే యథార్థ సమాధానమని నా నమ్మకము. ఆర్య వేదభాషాపరిణతిని క్షుణ్ణముగా పరిశీలించిన యెడల, నేడు వాడుకలో నిశ్చితలౌకికార్థముల నిచ్చుచున్న శబ్దములే ప్రాచీన కాలంమందొకానొక దశలో నిగూఢమానసిక తత్త్వార్థ వివరణమునకు విశేషయోగ్యములైన వని సులభముగా తెలిసికొన వచ్చును.

[58-1] వెనుక నుడివినట్లు, నేను తొలిసారిగా తమిళ శబ్దము లను గమనించినపుడే, ప్రాచీన సంస్కృతభాషయొక్క పుట్టుపూర్వో త్తరములకు దారి చూపునట్టి యంశము లనేకములు నాకా తమిళములో కన్పించినవి. ఆ మార్గమును బట్టి పరిశోధన గావించునెడ, నార్యద్రావిడ పరస్పర సంబంధము నన్వేషింపవలెనను నా ప్రారంభోత్సాహము దూరమై పోయి, మానవ భాషోత్పత్తి వికాస పరిణతులం దపరిమిత కౌతు కము పుట్టెను. ఆధునిక భాషాశాస్త్రజ్ఞులు సాధారణాభినివేశములను విడనాడి యీ యుత్కృష్ట పరిశోధనకు పూనుకొనిన నాడే భాషా శాస్త్రముయొక్క వాస్తవోద్దేశలక్ష్యములను గ్రహింపగలమని నాకు విదిత మైనది.

[58-2] ఆధునిక భాషాశాస్త్ర ప్రారంభదశలోనే దానిమీద పెట్టు కొనిన యాశలన్నియు నడియాశలైనవి. అతి నిష్ఫలమై కేవల

యూహాజనిత సంకుచిత శాస్త్రముగా రూపొందినందువలన, దానిమీద గౌరవముతగ్గి భక్తిశ్రద్ధలుడిగి, కొందఱు విద్వాంసు లసలు భాషాశాస్త్ర మనునదే యసాధ్యమని మూర్ఖముగా వాదింప దొడగిరి. కాని యిట్టి యంతిమ నిర్ణయ మొప్పుకొన దగినది కాదు. భౌతిక విషయాభేతిహాసమందు పరిణామాభివృద్ధి వికాసానుక్రమములగు శాస్త్రీయ పద్ధతులను స్థిరపఱచుటయే యాధునిక విజ్ఞానము సాధించిన ఘనవిజయము, వాక్కుయొక్క యతఃకరణప్రకృతిమూల మేమైనప్పటికిని, దాని బాహ్య స్వరూపము మానుషభాషగా నావిర్భవించుట జ్ఞానేంద్రియ మనస్సంఘటనావ్యూహము. దాని ప్రవృద్ధి పార్థివ పరిణామమే. అయినను దానిలో నొక విశేష సుస్థిర మానసిక తత్త్వాంశమున్నందున, తదితర కేవలభౌతికేంద్రియ సంఘటనలవలెగాక నది యపరిమిత స్వేచ్ఛా మార్దవములతో నంతఃకరణావసరములకు యోగ్యముగా నెప్పటికప్పుడు మార్పుచెందగల స్వతంత్ర శక్తి గలిగి యున్నది. ఈ వాగ్విధా . రహస్యమును తెలిసికొనుట తేలిక కాదు. దీని ఘటకాంశవివరణము సామాన్య పద్ధతులతో గాక యతి సూక్ష్మ సరళ విధానము వలననే సాధ్యమగును. వాగ్భాషలు మానుష మానసిక ప్రవృత్తియైనందున నది సహజముగా నతి చంచలము నస్థిరమై యున్నది. ఇదంతయు యదార్థమైనప్పటికి, నితర భౌతిక ప్రవృత్తుల లాగుననే దీని గమనరీతులుగూడ [58] శాస్త్రనియతములే. భాషయొక్క పుట్టు పూర్వోత్తరములు శాస్త్రనియతముగనే సంభవించి యుండవలెను. దాని సుపరిష్కృత పథమును, యథార్థవిషయాంశముల నన్నిటిని పరిశీలించిన యెడల, భాషాశాస్త్ర సత్యస్వరూపముగూడ మనకు విదితమగును. ఆ పరిష్కృతపథము, విషయాంశములన్నియు విశేషముగా ప్రాచీన లౌకిక సంస్కృతభాషయందు పరిశీలనకు తయారుగా నమర్పబడి యున్నవి.

[59-1] ఆధునిక భాషాశాస్త్ర మింతవఱకు తప్పుడు త్రోవ త్రొక్కినది, భౌతికశబ్దజాతిభేద విషయములో వారి పరిశోధన యంతయు మాటల బాహ్యరూపనిర్మాణముల మీదనే కేంద్రీకృతమైనది. అటులనే, మానసిక తత్త్వాంశవిషయమునందుగూడ, సజాతిభాషలందు

స్థిరరూపములు దాల్చిన వచనముల మధ్య, వ్యాకరణకృత విభక్త్యాది కార్యరూపాంతరములమధ్యను, కన్పించు బాహ్యసంబంధముల ననుసరించియే వారి పరిశీలన సాగింపబడినది. అందువలననే వారి పరిశోధనలు తృప్తికరముగా ఫలింపలేదు కేవల ప్రత్యక్ష భౌతికాంశముల పరిశీలనవలన సామాన్యస్పష్ట వ్యక్తవిషయములను మాత్రమే తెలిసికొనగలము. యథార్థ విశిష్ట శాస్త్రీయ పద్ధతులననుసరించి, తొలినుండి భాషా బీజములను వాని యుత్పత్తి వికాసప్రకరణములను వాని ప్రవృద్ధులకు సంబంధించిన గూఢాంశములను సూక్ష్మముగా పరిశీలించినపుడే, పరిష్కృతరూపములలోని రహస్యములను లోతుపాతులను కనుగొనినప్పుడే, యంతర్భూత విషయములను భేదించి పరిశోధనగావించినప్పుడే, ప్రత్యక్షముగనున్న సంకుచిత సంగృహీత రూపముల పూర్వ సంభావ్యతా ప్రమాణములను తెలిసికొనినప్పుడే, వచనముల చారిత్రక వికాస క్రమము గోచరమై వాని యథార్థ గంభీర భావములు మనకు విదితము కాగలవు. ఇట్టి నిర్దుష్ట పద్ధతిని ప్రాచీన మానుష భాషా స్వరూప పరిశీలనకు గూడ ననువర్తింపజేసినయెడల, నిశ్చిత భాషాశాస్త్రము నొకదానిని రచింపగలమని నా నమ్మకము.

[59-2] ఈ గ్రంథోద్దేశము వేఱొకటైనందున నీ పద్ధతుల ననుసరించి నేను గావించిన భాషాశాస్త్ర విషయ పరిశోధన నంతటినిందొక యధ్యాయములో పొందుపఱచుట యసాధ్యము.(1) అయినను నా వ్యాఖ్యానమునందు కొన్ని వైదిక శబ్దములకు ప్రసిద్ధార్థములను త్యజించినప్పుడు నేనుగూడా సామాన్యాధునిక భాషాశాస్త్రజ్ఞులవలెనే యత్యంతాకర్షణీయము నతిబలహీనమైన కేవల (60) కుశాగ్రపాండిత్య స్వకపోలకల్పనల మీదనే యాధారపడుచుందునను దురభిప్రాయమునకు తావులేనట్లు, వేదభాష్యమునకు సంబంధించినంతవఱకు నా భాషాశాస్త్ర పరిశోధనా ఫలితములలోని కతిపయాంశముల నిచ్చుట సంగ్రహముగా వివరింతును.

---

(1) ఈ విషయమునుగూర్చి 'ఆర్యవచోవిన్యాసము'ను మఱొక గ్రంథము రచించుట కుద్దేశింపబడినది.

[60-1] ఓషధులు, పశువులు, మున్నగు జీవరాసుల వలెనే వాగ్రూపములు కూడ కేవలము మానవ బుద్ధిచే కృత్రిమముగ కల్పితములైనవి కావు; సజీవములైన జననోపచయ సంఘాతములు; కొన్నిమూల బీజములనదగు శబ్దముల వలన పుట్టి ప్రవృద్ధమైన సజీవ నినదములు; నే నీవిషయమును నా పరిశోధనకు పూనుకొనిన వెంటనే గ్రహించితిని. ఆ బీజాక్షరములనుండి కతిపయ మూలధాతువులు వికసించెను. ఆధాతువుల యసంఖ్యాక సంతానమే పారంపర్యముగా నభివృద్ధిచెంది, విభిన్న వర్గములుగ విడిపోయి, వేర్వేఱు జాతులు, వంశములు, కుటుంబములుగ వృద్ధిచెందినవి. మానవ శేముషీవికాస ప్రాథమిక దశలో, మానుష వ్యాపృత చిత్తమందు స్ఫుటమైన కొన్ని శబ్దములకు, కతిపయసామాన్య మనోభావములకును, కాదేని సామాన్యార్థశక్తి ప్రయోజనములకును, నడుమ నిర్మితమైన సన్నిహితసంబంధములే భాషావికాసమునకు మూలాధారములయినందున నా పదముల సంవ్యూహములం దొక్కొక్కదానికి నొక సమాన ప్రకాండము, మానసికతత్త్వచరిత్రయును గలవు. శబ్దార్థములకు మధ్య నీ సహజ సన్నిహితత్వము గూడ నేదోయొక కాదాచిత్కృత్రిమ కల్పనా శిల్పముగా గాక, సహజ నిశ్చిత సరళ మానసిక తత్త్వార్థజనిత సూత్రముల ననురించి యొక క్రమ పద్ధతిలో నిర్మితమైనదని తెలిసినది.

[60-2] తొలు దొలుత భాషాశబ్దములు, ప్రస్తుతము మనకుబోధపడు భావప్రకటములుగా ప్రయుక్తమైనవి గావు. ఆదిలో నవి కేవలము సామాన్యేంద్రియానుభూతి నివేదితములు, చిత్రవర్తనల స్ఫోటశబ్దములును మాత్రమే. ప్రారంభమున శబ్దోచ్చారణ చిత్తప్రవృత్తిజనితమేగాని; శేముషీజనితము కాదు, వైదిక పరిభాషలో చెప్పవలెనన్న, 'భాషను మొదట కల్పించినది వాయ్వగ్నులే; ఇంద్రుడు కాడు." ప్రాణేంద్రియ ప్రవృత్తులనుండియే మనస్సుద్భవించినది. మానవేంద్రియముల సాహచర్య ప్రతీకారముల ననుసరించియే మనోబుద్ధి నిర్మితమైనది. ఈ పరిణామ క్రమపద్ధతి ప్రకారమే ప్రాణేంద్రియచైతన్యముల ననుసరించి భాషాబోధనా ప్రయోగము పరిణమించినది, మొట్టమొదట నస్పష్టేం

ద్రియ శక్తి ప్రపూరవేగ నిస్సృత శబ్దములు క్రమముగా జ్ఞానప్రయుక్తములై నిశ్చిత సాకూత సంకేతములై పరిణమించినవి.

[60-3] అందువలన ప్రారంభదశలో నేశబ్దమునకే కైకనిశ్చిత భావార్థము స్థిరమై యుండదు. ప్రతివాక్యమునకు దాని మూల శబ్దముల ననుసరించి సహజ స్వభావార్థము స్ఫురించుచుండును. దానిని బట్టి యా మాట వివిధ సందర్భములలో ఓవిధ భావములను నిర్దేశింపగల శక్తి గలిగియుండును ఈ సహజ స్వభావార్థము లొకే జాతికి చెందిన శబ్దములన్నిటికిని సమానముగా వర్తించుచుండును. కావున తొలుత శబ్దములు సమాన వ్యూహములుగా (61) భిన్నకుటుంబములుగను, భిన్నశాఖీయములుగను వివిధ సంభవనీయ సిద్ధాభిప్రాయములకు సమానాధికారము గలిగి వర్తించుచుండును. అట్టియెడ నొక శబ్దమునకు సుస్థిర నిశ్చిత భావార్థమొక్కటే యను నియమము లేకుండును. శబ్దసమూహములిట్టి సమాన వ్యాప్తిగల సాముదాయిక పద్ధతినుండి విడిపోయి యే శబ్దమున కాశబ్ద మవ్యాపకముగా నేకార్థప్రతిపాదకముగా పరిణమించుటే, భాషా చరిత్ర. నానార్థములను విడదీసి యాయాశబ్దముల కాయా యర్థముల నప్పగించు కార్యక్రమము ప్రారంభమున విరళముగనుండి నెమ్మదిగా శబ్దకుటుంబములు నియతములై, చివర నొక భావార్థమున కొకే శబ్దమని యేర్పడును. భాషాపరిణామములో నంతిమదశయందు శబ్దప్రభావము దానియందలి భావప్రభావమునకు పూర్తిగా లోబడియుండును. కాని ఆరంభ దశలో శబ్ద ప్రభావమే సజీవముగా శక్త్యుపేతమై ప్రధానముగా నుండును. పరిణామక్రమములోగూడ కొంతకాలము వఱకు భావప్రభావమునకన్న శబ్దప్రభావమే ముఖ్యపాత్రవహించి యర్థమును శబ్దమే నిర్ణయించుచుండును. తుదకిది తలక్రిందై భావము శక్తివంతమై ప్రముఖపాత్ర వహించి శబ్ద మప్రధానమై పోవును.

[61-1] శబ్దములు పుట్టుకలో. సామాన్యముగ పంచేంద్రియ గ్రాహ్యమైన వెలుగు, గమనము, స్పర్శ. శీతోష్ణములు, విస్తృతి, బల ప్రయోగము, వేగము, గమనము, భౌతిక విషయార్థములు, మున్నగు స్వల్పపరిమితిగల ప్రాథమిక భావములను నివేదించుటకే మానవుల కుప

పకరించును. శేముషి వికసించిన కొలది, క్రమముగా భాషలో భావ
వైవిధ్యము, నిశ్చితత్వము పెంపొందును. సర్వసామాన్య వ్యాప్యము
నుండి వైశేషికవివక్షితము, అస్పష్టతనుండి నిశితనిశ్చితత్వము, భౌతి
కాంశములనుండి మానసికాంశములు, వ్యక్తవిషయములనుండి యవ్యక్త
భావనలు. సదృశపదార్థముల యింద్రియజ్ఞాన వైవిధ్యబాహుళ్య వ్యక్తీ
కరణమునుండి వస్తువైవిధ్య సాదృశ్యములను స్పష్టముగ విదితము
గావించుచు భాష యభివృద్ధిచెంది పురోగమించును. సర్వదా సదృశ
భావముల నిరంతరావర్తక సాహచర్యము వలన భాషయందిట్టి వికాస
మేర్పడును. భాషనుపయోగించు సామాజిక మానవుల యధార్థపరిస్థితులు,
భావనాస్ఫూర్తి పరివర్తనములు, మున్నగు ననిశ్చితాంశముల వలననే
యీ యభివృద్ధి సంభవించినప్పటికిని దీని పరిణామక్రమమొక సహజ
స్థిరవిధ్యుక్త ధర్మము ననుసరించియే సాగినట్లు తెలియుచున్నది. (62)
ఏశాస్త్రమందైనను దాని విషయాంశములు సహజ ప్రకృతినిబట్టి పరిసరా
వసరముల కనువుగా మార్పు చెందునప్పుడు వాని పరిణామములో
గోచరించు నియమిత క్రమపద్ధతియే దాని విధ్యుక్తధర్మమని యేర్పడు
చున్నది.

[62-1] ఇట్టిపద్ధతుల ననుసరించి భాషయొక్క పుట్టుపూర్వోత్తర
ములను పరిశీలించునపుడు, వేదార్థనిర్వచనమున కతిముఖ్యమైన ఫల
ప్రయోజనములు కొన్ని సిద్ధించినవి. మొదటిది:- సంస్కృతభాషలో
వాగర్థముల సంపర్క ప్రతిపత్తి నియమ సూత్రములను తెలిసికొనుటవల
నను, విభిన్న శబ్దకుటుంబ వ్యూహములను జాగ్రత్తగా సూక్ష్మముగా పరి
శీలించుటవలనను, వివిధ వాక్యముల పూర్వచరిత్రలను సమగ్రముగ పరి
శోధించుటవలనను, భాషాపరిణామమందు వివిధదశలలో వివిధ వాక్య
ములు చెందిన మార్పులను తెలిసికొని, వానిలో నొక్కొక్కదానికేర్పడిన
నానార్థముల పరస్పర సంబంధను నిర్దేశించి, యొకే శబ్దమునకు విభిన్నా
ర్థములు పరస్పర ప్రత్యక్ష వైరుధ్యముతో నున్నవిగూడ దాని కెట్లు
ప్రాప్తమైనవో వివరించి, యా యా వాక్యములయొక్క వాస్తవార్థము
లను నిర్ణయించుటకు వీలైనది, సుస్థిర శాస్త్రీయాధారములనుబట్టియు,

ప్రాచీనార్యభాషాభివృద్ధికి సంబంధించిన సహచరిత నియమముల ననుసరించియు, వివిధ వాక్యములలో నంతర్గర్భిత ఛాయలనుబట్టియు, వానికి సన్నిహితవాక్యములందలి ప్రబల సాక్ష్యములను బట్టియు, నాయాశబ్దములకు వ్యవహారలుప్తములైన ప్రాచీనార్థములను ప్రతిష్ఠించుటకు వీలైనది. వేదభాషలోని వాక్యములను విమర్శించునప్పుడు కేవలాభిమత కల్పితాధారాభాసములను త్యజించి వాస్తవ దృఢ ప్రామాణ్యములతో నత్యంత విశ్వాసముతో పరిశీలనను కొనసాగించుటకు గూడ వీలైనది.

[62-2] కాని, యే శబ్దమునకైన నొకానొకప్పుడేదో యొక ప్రత్యేకార్థముండెననిగాని, యుండి యుండవచ్చుననిగాని, తెలిసినంతమాత్రముననే, వేద సంహిత యందా శబ్దమున కదియే యర్థమని పూర్వపక్షముగావించుట న్యాయసమ్మతము కాదు. వేదోక్తమైన యా శబ్దమునకు సరియైన, సముచితమైన సంభావ్యమైన యర్థమును మాత్రమే ప్రతిపాదింపనగును. అటుపిమ్మట, వేదమందా శబ్దము ప్రయోగింపబడియున్న ఘట్టములన్నిటియందు సందర్భానుసారముగా నా యర్థమే సర్వత్ర సర్వదా సముచితముగ సమంజసముగ నున్నది, లేనిది పరిశీలించుట యవసరము. ఇట్టి పరిశీలనవలన, మనము ప్రతిష్ఠించిన యర్థము సర్వదా సర్వత్ర యన్ని సందర్భములలో నన్నిఘట్టములలో నుజ్జ్వలభావము [63] నొసంగ గలదనియు, ప్రతిపట్టునందును తదనుగుణమైన యర్థము నా యా వాక్యముల చరిత్రల ననుసరించియే తెలిసికొనగలమనియు గ్రహించితిని. ఈ పరిశోధనా సూత్రము సత్యనియతమని యుక్తవాదము కాకపోయిన ననుభవసిద్ధముగా యదార్థమే యని ఋజువైనది.

[63-1] రెండవవిషయము:— ఒకే శబ్దమున కనేకార్థములు నొకే భావమున కనేక శబ్దము లుండుట, ప్రారంభదశలోనున్న భాషాలక్షణము. క్రమముగా, నీ తామరతంపరసంతు క్షీణించి, బుద్ధి వికసించిన కొలది, భాషలో వాగర్థనిశ్చితత్వము, పదప్రయోగ పరిమితి, యేర్పడినది. శబ్దములలో ననేకార్థ ప్రతిపాదకశక్తి క్రమముగా తగ్గిపోయి తుదకొకయర్థమున కొకేమాట, యొకమాట కొకే యర్థమను సూత్రము నిర్బంధము కాకపోయినను, భాష కది యొక గౌరవనీయ లక్షణముగా గుర్తింపబడి

నది. అయినప్పటికిని, సంస్కృతభాషలో మాత్ర మీ పరిణతి చివరి సోపానము నందుకొనలేదు. అట్టి పరిణామము పూర్తిగాకమునుపే సంస్కృతము విభిన్న మాండలిక ప్రాకృతములుగా మార్పుజెందినది. అత్యంత లౌకిక రూపముతో వెలిసిన చిట్టచివరి దశలోగూడ సంస్కృతశబ్దముల నానార్థ సంపన్నతకు తఱుగు లేకుండెను; ఆ నాడుగూడ నది సమానార్థ పర్యాయశబ్ద సమూహములతో తులతూగుచుండెను. అందువలన నితర భాషలన్నిటిలో నసాధ్యమై యత్యంతకృత్రిమముగా కన్పించునట్టి యాలంకారిక ప్రయోగములు.ననేకార్థ ప్రతిపాదక శ్లేషాలంకార రూపములును, సహజశక్తితో స్వభావసిద్ధముగ సంస్కృతమునందు రాణించుచున్నది.

[63-2] వేదభాషాస్వరూప వ్యాకృతి ప్రాచీన సంస్కృతము కన్న నత్యంత ప్రాచీనదశ యందుండెను. తదనంతర ప్రాచీనభాషలయందున్న శబ్దరూపార్థనిశ్చితత్వము వేదభాషయిందు లేదు. కాని రూపవైవిధ్యము భిన్నవిభక్తి విధానములు సమృద్ధముగ కానవచ్చును: వారి భాష యస్థిరము ననియతముగ కన్పించుచున్నదేకాని, యందు విభక్తి కారకములు. క్రియా కాలములు నిశితముగను సుసంపన్నముగను ప్రయోగింపబడినవి. మరియు దాని మానసిక తత్త్వార్థప్రకరణ నిఖిలసూక్ష్మశేముషీ నిర్దిష్టముకానందున దాని రూపనిర్మాణమునకు స్ఫటికాకృతి యేర్పడలేదు, ఆనాడు వైదిక ఋషులకు వాక్కు సజీవ రూపవిన్యాస సృజనాత్మక సామర్థ్యోపేతమైన శక్తిగానుండెను. వారి కావాక్కు కేవల వ్యావహారిక సుస్థిర భావనిరూపణ సంకేతము గాక భావ స్ఫోటజనకముగ నుండెను. (64) శబ్దములు తన్మూల ధాతు సంస్మరణ ధారితములై తమ తమ పుట్టు పూర్వోత్తర చరితములను ప్రతిధ్వనించు చుండెడివి.

[64-1] ఋషుల భాషాప్రయోగ మీప్రాచీన వాక్యభావస్ఫోటశక్తి ననుసరించినట్లు విదితమగుచున్నది. ఆధునిక భాషలో "వృకము," "ధేనువు," ఆంగ్లములో "వుల్ఫ (Wolf)." "కౌ (Cow)" మున్నగు శబ్దములు కేవల మాపదములు వ్యావహారికముగ సూచించు మృగములనే నిర్దేశించును. అనగా నొక శబ్దము నుచ్చరించినప్పుడు పుట్టుకతో నా శబ్దమున కేయర్థ మెట్లేర్పడినదని హేతువాదానుసారముగా

వ్యుత్పత్త్యర్థము నూహింప నవసరములేక యీ మాటకు వ్యావహారికముగా స్థిరపడియున్న భావమే మనకు స్ఫురించును. శబ్ద శ్రవణముతోనే దాని నిశ్చితార్థము గోచరించును. రచనాశైలియం దలంకారార్థము వ్యంగ్యముగ ప్రయోగించు పట్టున తక్క మిగిలిన సందర్భములం దెల్లప్పుడు నెల్లెడలను ప్రతి శబ్దమును దాని ప్రత్యేక వ్యావహారిక సుప్రసిద్ధార్థము నందే వాడుదుము. వేద సూక్తములందు ఋషుల శబ్దప్రయోగ మిట్టిది కాదు. "వృక" శబ్దమును ప్రయోగించినప్పుడు ఋషి దాని పుట్టు పూర్వోత్తర వ్యుత్పత్తి స్వభావ సామర్థ్యముల ననుసరించి యీ శబ్దము బోధించు "చించు. ఒక్కు. పెఱుకు" మున్నగు భావముల కనుగుణముగ నొక్క తోడేలను జంతు విశేషమును మాత్రమేగాక యీ శబ్దగర్భితమైన భావార్థముల నిన్నిటిని నిర్దేశింపగలిగెను. ఆలాగుననే 'ధేను' శబ్దము; 'ధేను' వనగా పుష్టినిచ్చునది. సంవర్ధిని, యని వ్యుత్పత్త్యర్థము., కావుననే యావున కాపేరు వచ్చినది. ప్రాచీనకాలమందు వేదఋషులు శబ్దములను ప్రయోగించినప్పుడు వాని వ్యుత్పత్త్యానుగత భావార్థములనే ప్రధానముగా నిర్దేశించి , వానికి సహజ సంగతములైన విశేషార్థముల నానుషంగికములుగనే యుద్దేశించిరి. అట్టియెడ ద్రష్టయైన ఋషి నాటి భాషా పరిణామస్థితినిబట్టి, సామాన్య శబ్దములను గూడ వాని ప్రసిద్ధ వాచ్యార్థములందే కాక శబ్ద వ్యుత్పత్తిగర్భిత భావార్థ సమన్వితముగా ప్రయోగింప గలిగెను. ఉదాహరణమునకు: 'వృక' శబ్దమునకు విశేషించి తోడేలను నర్థము సంక్రమించి యుండినప్పటికిని, ఋషుల చిత్తములందు లగ్నమైన మనోభావములను విదితము చేయుటకు సంకేతముగ దాని విశేషార్థము స్ఫురించునట్లే ప్రయోగింపబడెను. తుదకు కొన్ని పట్టములలో నా తోడేలు జంతు స్వరూపమునకు సంబంధము లేకయే భావసంకేతముగ మాత్రమే యాశబ్దమును వాడియున్నారు. ఇట్టి ప్రయోగములు నాటి ప్రాచీన సంస్కృతభాషా పరిణతినిబట్టి వీలైనవి. అందువలన. మన యాధునికదృష్టి కతిస్పష్టముగా సర్వసామాన్యముగకన్పించు మాటలనుగూడ ఋషులు వేదములో వాడిన పట్టులందు పై నిరూపించిన భాషామానసికతత్త్వ దృక్పథము ననుసరించి వాని మూల సంకేతములను

గ్రహించి యర్థము చేసికొనుట యవసరము. ఈ విధముగనే వేదమందు ఘృత సోమాది పదములెన్నో ప్రయుక్తములైనవి. ఘృతమును కేవలము వెన్నకాచిన నేయిని. సోమరసము కేవలము మద్యమని యర్థములు చెప్పుట యా మహర్షుల కపచారమే యగును.

[64-2] భాషలో నొకే శబ్దమునకు గలిగిన నానార్థముల మధ్య కాలక్రమమున శేముషీ కల్పితములై యడ్డుగోడ లేర్పడినవి. కాని వేద కాలమందీ యడ్డుగోడలు దృఢముగా లేవు. శబ్దములమధ్య నీవియోగ మాధునిక భాషలలో నభేద్యములుగా దృఢపడి యున్నవి. ఉదాహరణమున కాధుని కాంగ్ల భాషలో ('Fleet) 'ఫ్లీట్' శబ్దమునకు "ఓడల సమూహమ"నియు 'శీఘ్రగమన'మనియు, రెండర్థములున్నవి. కాని, యా శబ్దమునకు "ఓడల సమూహమ"ను నర్థమునిచ్చు సందర్భమున వాడిన ప్పుడు 'శీఘ్రగమనమ'ను నర్థము స్ఫురింపదు. అట్లే 'శీఘ్రగమనమ'ను నర్థము నిచ్చు సందర్భములో కేవలము 'గమనము'గాని, తుదకు ఓడల గమనముగాని, స్ఫురింపదు. వేద భాషలో పరిస్థితి దీనికి పూర్తిగావ్యతిరిక్తము. అందొక శబ్దము వినిపించిన తోడనే సందర్భ (65) మేమైనను దాని నానార్థములు స్ఫురణకు వచ్చును. 'భగ'శబ్దమునకు సంతుష్టానుభవము', 'వంతు', 'వాటా' యని యర్థములున్నవి. వేదభాషలో నీ శబ్దమునకున్న వివిధార్థములు విడిపోయి పృథక్కృతములు కాలేదు. తదనంతరకాలక్రమ పరిణామముననే యీ విభజన స్థిరముగా నేర్పడినది. అందువలన ఋషులు సహజసౌలభ్యముతో నీ శబ్దమందలి యొక యర్థము బాహ్యముగా ప్రకటితమగునట్లును రెండవయర్థ మంతర్గతమై మొదటి యర్థమున కొక విశేషచ్ఛాయను ప్రాప్తించు నట్లును ప్రయోగింప గలిగిరి. కొన్ని తావులందీ రెండర్థములు మిళితమై సమానముగా స్ఫురించునట్లుగూడ వాడి యున్నారు. అటులనే 'చన' శ్శబ్దమునకు 'తిండి' 'ఉల్లాసమ'ను రెండర్థములున్నవి. ఆ శబ్దమును, సామాన్య ప్రజల మనస్సులో దేవతలకు యజ్ఞమునందర్పించు 'హవిస్స'ను నర్థము వచ్చునట్లు నుపనీతులకు వారిసాధనలో నన్నమయచైతన్యమగు దేహము నందు ప్రవేశించు నానందము ననగా దివ్యాపవర్గ ప్రహర్షమును నిర్దేశిం

చుటకును వాడిరి; సోమమధు ప్రతిరూపము నొకవైపు దేవతల భోజ్య మగునట్టిదిగను, మఱొకవైపు సాధకునకు సిద్ధించు దివ్యానందమునకు సంకేతముగను ప్రయోగించిరి.

[65-1] వేదసూక్త వచనములం దిట్టి ప్రయోగము లసంఖ్యాకముగ సర్వత్ర కన్పించు చున్నవి. ప్రాచీన గూఢజ్ఞులు తమ యభ్యాసానుభవములందలి యనిర్వచనీయాంశముల నీ రకమైన శబ్దప్రయోగములతో విదితము చేసిరి. కేవల బాహ్యయజ్ఞ కార్యమును నిర్వహించు సామాన్య మానవునికి 'అగ్ని' యజ్ఞ గుండములో ప్రజ్వలించు వహ్నిగానే కన్పించును; కాదేని, భౌతిక ప్రకృతి యందలి. తైజసాగ్నిగా గోచరింపవచ్చును. లేదా కేవల మజ్ఞానులై మూఢనమ్మకములు గల వారికి తమ భౌతిక వాంఛల నీడేర్చి తమకు భోగభాగ్యములను ప్రసాదింపగల యొక మానుషాతీత శక్తిమూర్తిగా తోపవచ్చును. అట్టియెడ సహజముగా ఋషులకు సాక్షాత్కరించిన యాధ్యాత్మిక యజ్ఞమూర్తి స్వరూపమును, తద్దివ్యశక్తియొక్క మానసిక తత్త్వార్థ ధర్మ స్వభావములను జిజ్ఞాసువులగు శిష్యుల కెట్లు విదితముగావించి వివరించుట యనునది వారి సమస్య. దాని పరిష్కారము వారి కా యగ్ని శబ్దార్థములోనే కన్పించినది. 'అగ్ని'యనగా ప్రబలశక్తి. దీప్తి. సామర్థ్యము. తేజస్సు. అందువలన వేదసంకేతమెఱిగిన శిష్యున కా శబ్దశ్రవణమువలన త్రిలోక నిర్మాత, మానవాత్మను సుపథమున పరమోత్కృష్టస్థితికి కొంపోవువాడు, మానవుడు సాధించుటకు పూనుకొనిన యాత్మయజ్ఞమునకు పురోహితుడు, ఉన్నతక్రతు కర్త, తేజస్స్వరూపుడునగు హవ్యవాహనుడు ప్రత్యక్షమగును.

[65-2] శ్రోతల చిత్తములందా వైదిక దేవతలందఱేకైకపరమ పురుషుని మూర్తి స్వరూపములేయని హత్తుకొనజేయుటెట్లు? ఈవిషయమును తెలిసికొనిన మహాఋషుల కిదియు నొక క్లిష్ట సమస్యయే యగును. కాని యీ సమస్యాపరిష్కారమునకుగూడ నాటి సంస్కృత శబ్దార్థ ప్రతిపత్తి వారికి సహకరించినది. దేవతలను పేర్కొనుటకు ప్రయుక్తములైన శబ్దములన్నిటి యర్థములను బట్టి, యా పేర్లు వారికి కేవల విశేషణములుగ నన్వర్థనామధేయములుగను, వర్ణనాపరములుగను

గ్రహించి యర్థము చేసికొనుట యవసరము. ఈ విధముగనే వేదమందు ఘృత సోమాది పదములెన్నో ప్రయుక్తములైనవి. ఘృతమును కేవలము వెన్నకాచిన నేయిని, సోమరసము కేవలము మద్యమని యర్థములు చెప్పుట యా మహర్షుల కపచారమే యగును.

[64-2] భాషలో నొకే శబ్దమునకు గలిగిన నానార్థముల మధ్య కాలక్రమమున శేముషీ కల్పితములై యడ్డుగోడ లేర్పడినవి. కాని వేద కాలమందీ యడ్డుగోడలు దృఢముగా లేవు. శబ్దములమధ్య నీవియోగ మాధునిక భాషలలో నభేద్యములుగా దృఢపడి యున్నవి. ఉదాహరణ మున కాధుని కాంగ్ల భాషలో ('Fleet) 'ఫ్లీట్' శబ్దమునకు "ఓడల సమూహమ"నియు 'శీఘ్రగమన'మనియు, రెండర్థములున్నవి. కాని, యా శబ్దమునకు "ఓడల సమూహమ"ను నర్థమునిచ్చు సందర్భమున వాడిన ప్పుడు 'శీఘ్రగమనము'ను నర్థము స్ఫురింపదు. అట్లే 'శీఘ్రగమనము'ను నర్థము నిచ్చు సందర్భములో కేవలము 'గమనము'గాని, తుదకు ఓడల గమనముగాని, స్ఫురింపదు. వేద భాషలో పరిస్థితి దీనికి పూర్తిగావ్యతి రిక్తము. అందొక శబ్దము వినిపించిన తోడనే సందర్భ (65)మేమైనను దాని నానార్థములు స్ఫురణకు వచ్చును. 'భగ'శబ్దమునకు సంతుష్టాను భవము', 'వంతు', 'వాటా' యని యర్థములున్నవి. వేదభాషలో నీ శబ్దమునకున్న వివిధార్థములు విడిపోయి పృథక్కృతములు కాలేదు. తద నంతరకాలక్రమ పరిణామముననే యీ విభజన స్థిరముగా నేర్పడినది. అందువలన ఋషులు సహజసౌలభ్యముతో నీ శబ్దమందలి యొక యర్థము బాహ్యముగా ప్రకటితమగునట్లును రెండవయర్థ మంతర్గతమై మొదటి యర్థమున కొక విశేషచ్ఛాయను ప్రాప్తించు నట్లును ప్రయోగింప గలిగిరి. కొన్ని తావులందీ రెండర్థములు మిశ్రితమై సమానముగా స్ఫురించునట్లుగూడ వాడి యున్నారు. అటులనే 'చన' శ్శబ్దమునకు 'తిండి' 'ఉల్లాసము'ను రెండర్థములున్నవి. ఆ శబ్దమును, సామాన్య ప్రజల మనస్సులో దేవతలకు యజ్ఞమునందర్పించు 'హవిస్స'ను నర్థము వచ్చునట్లు నుపనీతులకు వారిసాధనలో నన్నమయమై తన్మయమగు దేహము నందు ప్రవేశించు నానందము ననగా దివ్యాపవర్గ ప్రహర్షమును నిర్దేశిం

చుటకును వాడిరి; సోమమధు ప్రతిరూపము నొకవైపు దేవతల భోజ్యమగునట్టిదిగను. మఱొకవైపు సాధకునకు సిద్ధించు దివ్యానందమునకు సంకేతముగను ప్రయోగించిరి.

[65-1] వేదసూక్త వచనములం దిట్టి ప్రయోగము లసంఖ్యాకముగ సర్వత్ర కన్పించు చున్నవి. ప్రాచీన గూఢజ్ఞులు తమ యభ్యాసానుభవములందలి యనిర్వచనీయాంశముల నీ రకమైన శబ్దప్రయోగములతో విదితము చేసిరి. కేవల బాహ్యయజ్ఞ కార్యమును నిర్వహించు సామాన్య మానవునికి 'అగ్ని' యజ్ఞ గుండములో ప్రజ్వలించు వహ్నిగానే కన్పించును; కాదేని, భౌతిక ప్రకృతి యందలి తైజసాగ్నిగా గోచరింపవచ్చును. లేదా కేవల మజ్ఞానులై మూఢనమ్మకములు గల వారికి తమ భౌతిక వాంఛల నీడేర్చి తమకు భోగభాగ్యములను ప్రసాదింపగల యొక మానుషాతీత శక్తిమూర్తిగా తోపవచ్చును. అట్టియె డసహజముగా ఋషులకు సాక్షాత్కరించిన యాధ్యాత్మిక యజ్ఞమూర్తి స్వరూపమును,తద్దివ్యశక్తియొక్క మానసిక తత్త్వార్థ ధర్మ స్వభావములను జిజ్ఞాసువులగు శిష్యుల కెట్లు విదితముగావించి వివరించుట యనునది వారి సమస్య. దాని పరిష్కారము వారి కా యగ్ని శబ్దార్థములోనే కన్పించినది. 'అగ్ని'యనగా ప్రబలశక్తి. దీప్తి. సామర్థ్యము. తేజస్సు. అందువలన వేదసంకేతమెఱిగిన శిష్యున కా శబ్దశ్రవణమువలన త్రిలోక నిర్మాత, మానవాత్మను సుపథమున పరమోత్కృష్టస్థితికి కొంపోవువాడు. మానవుడు సాధించుటకు పూనుకొనిన యాత్మయజ్ఞమునకు పురోహితుడు. ఉన్నతక్రతుకర్త. తేజస్స్వరూపుడునగు హవ్యవాహనుడు ప్రత్యక్షమగును.

[65-2] శ్రోతల చిత్తములందా వైదిక దేవతలందఱేకైకపరమ పురుషుని మూర్తి స్వరూపములేయని హత్తుకొనజేయుటెట్లు? ఈవిషయమును తెలిసికొనిన మహాఋషుల కిదియు నొక క్లిష్ట సమస్యయే యగును. కాని యీ సమస్యాపరిష్కారమునకుగూడ నాటి సంస్కృత శబ్దార్థ ప్రతిపత్తి వారికి సహకరించినది. దేవతలను పేర్కొనుటకు ప్రయుక్తములైన శబ్దములన్నిటి యర్థములను బట్టి, యా పేర్లు వారికి కేవల విశేషణములుగ నన్వర్థనామధేయములుగను, వర్ణనాపరములుగను

వాడబడినవనియు, ఋషులమతమునందవి వ్యక్తదేవతాభిధాయకము లేమాత్రము కావనియు, తేటతెల్లమగుచున్నది. ప్రేమానురాగములు, స్నిగ్ధత్వము, మైత్రి, మున్నగువాని కధిష్ఠితుడుగా 'మిత్రుని' దైవత్వము; (66) ఆనందభోగప్రహర్షముల కధిష్ఠితుడుగా భగుని దైవత్వము; కాంతి తేజస్సుల కధిపతిగా సూర్యదైవత్వము; సర్వవ్యాపక మహత్త్వమునకు విశ్వధారణ పరిణతుల కధినాయకుడుగా దివ్యపవిత్రమూర్తియగు వరుణుని దైవత్వము ఋషుల మనంబులందు సాక్షాత్కరించినట్లు కన్పించుచున్నది. దీర్ఘతమ మహర్షి చెప్పినట్లు (1-164-15, పుట41) "సత్ ఒకటే. కాని విప్రులు (జ్ఞానవిదులు) దానిని నానా రూపములుగా వర్ణింతురు; దానినే యింద్రుడు, వరుణుడు, మిత్రుడు, అగ్ని, యని పేర్కొనుదురు; దానినే యగ్ని, యమ, మాతరిశ్వ, యని పిలుతురు." ప్రాచీన వేదకాలమున, నరుల కిట్టి వివరణము అవసరము లేకనే, వారి చిత్తములందా బృహత్సత్యము సుస్థిరముగా నాటుకొని యున్నందున నా యాశబ్ద శ్రవణముతోడనే యాయా దివ్యమూర్తులు వారికి సాక్షాత్కరించుచుండెడివి.

[66-1] కాని ఋషులానాడు తమ యాధ్యాత్మికవిద్యను భద్రపరచి సంరక్షించుట కుపయుక్తమైన యీ శబ్దార్థ ప్రతిపత్తి సాధనము కాలక్రమమున నష్టము తిరిగినది. భాషలో నాడుండిన సరళ మార్దవమంతరించి ప్రాచీన శబ్దముల ప్రసిద్ధార్థములు పృథఙ్నిర్దేశములుగ సంకుచితములైనవి, వానికివిశేష విషయవ్యక్తార్థములుస్థిరపడినవి. బాహ్యయజ్ఞపరమైన 'సోమ' శబ్దమునకు వెనుక నుండు పరమ సంతుష్టానందభావము లంతరించినవి. 'ఘృత' రూపము బాహ్యయజ్ఞమందాహుతి యగు నేయిగానే మిగిలిపోయినది. ఇంద్రాదిపర్జన్యాది దేవతా స్వరూపములు భౌతిక ప్రకృతి శక్తుల చేష్టలను ప్రదర్శించువారుగా నిలబడిరి. తుదకు వేదసూక్తములను భావార్థరహిత మంత్రములుగా వల్లింప దొడగిరి.

---///---

అధ్యాయము 6

అగ్ని - సత్యము

[67-1] ఋగ్వేదమఖండము; అందే మండలమును పరిశీలించిన నేకభావ మేకాభిప్రాయ మేకరూప మేకవాక్యత యేక సత్యము ప్రత్యక్ష మగును. వేదఋషులందఱి దృష్టికి సాక్షాత్కరించిన దా యేకైక సత్య మొక్కటే. కావున నా ఏకైక సత్యమును ప్రకటించి వెల్లడించుటకు వారందరు నొకేరకమైన మాటలనే యుపయోగించిరి. కాని, వేర్వేఱు ఋషుల మానసిక తత్త్వ రీతులు, వ్యక్తిమూర్తిత్వములు వేర్వేఱగుట వలన, కొందఱు వైదిక పరిభాషనే సూక్ష్మసంపన్న గంభీరముగ వాడిరి; మఱికొందఱు తమ యాధ్యాత్మికాభ్యాసానుభవములను సామాన్య సులభ శైలిలో, కవితా ప్రాగల్భ్యమును; వ్యంగ్యవైభవమును, భావగాంభీర్య మును తగ్గించి వివరించిరి. ఏక ఋషి ప్రణీతములైన సూక్తములందు గూడ కొన్ని యమిత సులభముగాను మఱికొన్ని యపూర్వశోభితములుగా నున్నవి. ఒకే సూక్తమునందుగూడ నిట్టి రీతి వైవిధ్యము, హెచ్చు తగ్గులు కాననగును. వేదమందు సూక్తములు కేవల యజ్ఞపరమైన సర్వసామాన్య సాధారణ సంకేత సంప్రదాయములతో ప్రారంభమై, యత్యంత క్లిష్ట సంఘటిత భావపటలమును వెల్లడించును. కొన్ని సూక్తములు నవీనభాషలో సరళభావముతో నున్నవి. మఱికొన్ని యతి ప్రాచీనభాషలో దుర్జ్ఞేయములుగా కన్పించుచున్నవి, ఇంత రూపవైవిధ్యము గోచరించు చున్నటిప్పటికిని, ఋషులందఱి సూత్రపరిభాష యొకే రకమైన యాధ్యాత్మిక మానసికతత్త్వాభిప్రాయములనే వెల్లడించు చున్నది. స్థిరవేదపరిభాషలోగాని, యజ్ఞపరమైన ప్రసిద్ధవ్యావహారిక సూత్రములలో గాని, తాత్పర్యమును క్లిష్టముగావించు మార్పులేవియును కనిపింపలేదు. దీర్ఘతమసౌచథ్యుని నిగూఢ గంభీర శైలియందుగాని, మేధాతిథి కణ్వుని

మనోజ్ఞ విశద శైలియందుగాని, పటుశక్తిసమన్విత విశ్వామిత్రసూత్రములందుగాని, వశిష్ఠుని మధురస్వర సమదర్శన సూక్తములందుగాని, యొకే రకమైన దృఢజ్ఞాన సంస్థాపనము కానవచ్చుచున్నది. అర్థములనుసరించుటకు విధింపబడిన పవిత్రనియమము లొక్కటీయుననే యున్నవి.

[67-2] అత్యంత విస్తారమైన వేదరచనయందీ ప్రత్యేకతవలన నా వ్యాఖ్యాన పద్ధతికి వివరణములుగా పెక్కుదాహరణములు, పది మండలములలో నచ్చటచ్చట చెదురువాటుగా కొన్ని సూక్తములను, ప్రత్యేకించి యొక్కొక్క ఋషి రచించిన కొన్ని సూక్తములను పేర్కొనుటకు వీలగుచున్నది. ప్రస్తుతము ప్రతిపాదింపబడుచున్న నిర్వచనము నిరాక్షేపముగ నుండుటకు, నతి సునిశిత విస్తార కృషి యవశ్యము. ఋగ్వేదములోని పది మండలముల నామూలాగ్రము విమర్శించి పరిశీలించుట యవసరము. ఉదాహరణమునకు, గో ఋతాది సంకేత శబ్దముల నిగూఢ భావార్థ నిర్వచనములు సక్రమమైనవే యని నిరూపించుటకు వేదమందాద్యంత మా శబ్దములలో నొక్కొక్కటి ప్రయోగింపబడిన ఘట్టముల నన్నింటిని సమగ్రముగ పరిశీలించి సకలసందర్భములందు దాని నిర్వచనము సమర్థమైనదని స్థిరపఱచుట యవశ్యము. దేవతావిషయములలో గూడ నిట్టి వేదపరిశోధన యవసరమేయగును. ఉదాహరణమునకు; ఈ వ్యాఖ్యానమందు ప్రతిపాదింపబడినట్లు, వేదములోని యింద్రు డతని మానసిక తత్త్వార్థ సత్యధర్మమందు, దివోరూపమైన తేజస్విన్మనస్సున కధిష్ఠాత యని, లేవా యుజ్జ్వల లోకత్రయ రోచనాధిపతి యని స్థిరపఱచుట క్రింద సూక్తములను, లోకనిర్దేశితములగు భావనలున్న ఘట్టములన్నిటిని పరిశీలించుట యవసరము. ఇంతమాత్రముతో గూడ తృప్తిపొందుటకు వీలు లేదు. వేదములోని వేర్వేఱు భావనలన్నియు నొకదానితో నొకటి సహజ సన్నిహితములై ముడివడి పరస్పరప్రకాశితములుగ నున్నందున, సత్య ఋతాది శబ్ద నిర్వచన పరిశీలన గావించునప్పు డా శబ్దములొక్కొక్క దానిని, తదధిగమ మానసవికాస సాధనములకు సంబంధముగల యాధ్యాత్మిక తత్త్వపరిభాషలోని యితర ప్రముఖ శబ్దములతో తూచి, పోల్చి పరిశీలింపవలెను; ఇంద్రాది దేవతల యాధ్యాత్మిక తత్త్వార్థ సత్యధర్మము

లను పరిశీలించునప్పుడు వానిని తదితర దేవతాధర్మములతో పోల్చి పరిశీలింపవలెను. వేదసత్యఋతములను గూర్చియు, వేద సంకేత రహస్యములనుగూర్చియు, వైదిక దేవతల స్వరూప స్వభావ స్వధర్మములను గూర్చియు, పరిశోధనగావించుటయే నా కృషి: కాని, నా పరిశోధన విధానమంతయుగాని, వాని ఫలితములన్నియు గాని యీ చిన్న పుస్తకములో నిముడునవి గావు. అందువలన నీ గ్రంథమందు తత్పరిశోధనా పద్ధతిని మాత్రము నుదహరించి, తత్ఫలితములను సంగ్రహముగనే వివరింపగలను.

[68-1] ఈ వ్యాఖ్యాన పద్ధతి కుదాహృతముగా ఋగ్వేద ప్రథమ మండలమందలి మొదటి పదునొకండు సూక్తములను గ్రహించి వానిలోని ప్రధాన [69] ఘట్టములందును, విడిసూక్తములందును, మానసికతత్త్వార్థ వివరణమునకు సంబంధించిన ప్రముఖ భావములు స్ఫురించుతీరును స్పష్టము గావింతును. ఆయా సూక్తముల పూర్వాపరసందర్భముల ననుసరించి వాని సమన్వయ సమగ్రభావనలందున్న యపూర్వ గంభీర రీతులను వివరింతును.

[69-1] మనకు లభ్యమైన ఋగ్వేద సంహిత పదిమండలములుగ సమకూర్పబడియున్నది. దాని కూర్పునందు రెండు పద్ధతులనుసరింపబడియున్నవి. ఆరు మండలము లొక్కొక్కటి యొక్కొక్క ఋషికి నా ఋషిసంతతికిని నియమితమైయున్నవి. ఇట్లు ద్వితీయమండలము ప్రధానముగా గృత్సమద ఋషిసంతతికి చెందినది. మూడవ మండలము విశ్వామిత్రునికి, నేడవమండలము వశిష్ఠునకు, నాల్గవమండలము వామదేవునికి, నాఱవమండలము భరద్వాజునకును చెందియున్నవి. అయిదవ మండల మాత్రేయులకు చెందినది. ఈ యాఱు మండలములలో నొక్కొక్కదానిలోను, మొదట నగ్నిసూక్తములు, తరువాత నింద్ర సూక్తములును, మండలాంతమునందు సూర్య బృహస్పత్యాది దేవతా సూక్తములును సమీకరింపబడియున్నవి. నవమమండలమంతయు సోమ సూక్తములతో నిండియున్నది. ప్రథమాష్టమదశమ మండలములు నానా

ఋషి ప్రోక్తములు. కాని. వీనిలోగూడ నాయా ఋషిసూక్తములలో, తొలుత నగ్ని, పిదప నింద్రుడు, చివర నితర దేవతలయనుక్రమముననే గ్రథింపబడినవి. ఈ కూర్పు ననుసరించి ప్రథమ మండలమున మొదటి పది సూక్తములు విశ్వామిత్ర పుత్త్రుడగు మధుచ్ఛందస్సు దర్శించినవి. పదునొకండవది మధుచ్ఛందస్సు కుమారుడు జేత్రి ప్రోక్తమని తెలియు చున్నను, శైలిలో నేమి, రీతిలోనేమి, భావసరణిలోనేమి. దానిపైనున్న పది సూక్తములతో తులతూగుచున్నది. ఈ పదునొకండు సూక్తము లొకే నుడికారము, లక్ష్యము కలవి గనుక వీని నొక వర్గముగ పరిశీలింపనగును.

[69-2] ఈ వేదసూక్తముల సంకలనములో భావనావికాసక్రమ మునుగూడ విదితము గావించు నొక పద్ధతి యవలంబింపబడినది. ప్రథమ మండలాంతర్గత సూక్త ఋషులు పెక్కుమంది వైదిక సంప్రదాయమం దత్యంత [70] ప్రసిద్ధులు. వారందఱును ప్రాయికముగ జ్ఞానులుగను, తపస్స్వాధ్యాయనిరతులుగను, సుద్గాతలుగను పరమోత్కృష్ట గౌరవ స్థానము పొందినవారు. ఇట్టి మహర్షుల వాక్కులందు నిర్దిష్టసంకేతముల మఱుగున వేదోత్సర్గ విచారసరణియొక్క వివిధాంశములు యథాక్రమముగా శ్రోతల హృద్గతమగునట్లు మొట్టమొదటిమండలమునందే యనుసంధా నము గావింపబడినది. మఱల, చివర దశమ మండలమందు నానాఋషి ప్రోక్తములైన సూక్తములలో, ప్రారంభమండలములోకన్న నెక్కువ సంకులముగా, కొన్ని ఘట్టములలో నత్యంత నవీన సరళభాషలో వైదిక భావనా పరాకాష్ఠ ప్రదర్శితమై యున్నది. ఇట్టి కూర్పు కేవల కాకతాళీ యము కాదు. పురుషమేధము, విశ్వసృష్టి మున్నగు గంభీర సూక్తము లీ యంతిమ దశమ మండలములో కూర్పబడినవి. దీనినిబట్టి వేదాంత దర్శ నమునకు, బ్రహ్మవాదమునకుమ తొలి బీజము లీ మండలమునందే క్వాచిత్కముగా కనిపించుచున్నవని యాధునిక పాశ్చాత్య విద్వాంసులు వాదింతురు.

[70-1] వారి పూర్వపక్ష మేమైనప్పటికిని ఋగ్వేదమందాద్య సూక్తములందే విశ్వామిత్ర పుత్త్రపౌత్త్రులు వేద విచార సమ్మేళనమున

కనపరమైన ప్రధాన మూల స్వరముల నుద్ఘోషించిరి. అగ్నిపరముగా ప్రోక్తమైన మొట్టమొదటి సూక్తమునందే వేదహృదయమగు సత్యభావము నుపదేశించిరి. ఇతర దేవతా సహచరుడుగా నింద్రు నామంత్రించు రెండవ మూడవ సూక్తములలో నా సత్యభావనను దృఢీకరించిరి. అనంతర మెనిమిది సూక్తములలో మరుత్తులు కలిసియున్న యొక సూక్తము తక్క మిగిలిన యేడింటికి నింద్రుడొక్కడే దేవత. వీనిలో 'గోసోమము'లు, అవరోధకుడగు 'వృత్రుని' సంకేతములు ప్రస్తావింపబడినవి. ఆత్మ పురోగమనమున కడ్డుపడునట్టి తిమిర శక్తులను పాఱద్రోలి మానవుని జ్యోతిర్మార్గమునందు నడిపించుటలో నింద్రుని ప్రముఖ పాత్ర నివేదితమై యున్నది. అందువలన వేదమందలి యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థమును విడమఱచి నిర్వచించుటకీ సూక్తము లపరిమితముగ తోడ్పడును.

[70-2] ప్రథమమండలములో ప్రథమసూక్తమందు పంచమాద్యష్టమాంతము నాలుగు ఋక్కు లగ్ని పరమైనవి. వానిలో నాధ్యాత్మిక మానసికతత్త్వార్థము సాంకేతికాచ్ఛాదనమునుండి విడివడి ప్రసన్నమై స్పష్టముగా బలీయముగా ప్రకటితమగుచున్నది.

[1-1] అగ్నిర్హోతా కవిక్రతు స్సత్యశ్చిత్రశ్రవ స్తమః ।
దేవో దేవేభి రాగమత్ ॥ 5

యదంగ దాశుషే త్వమగ్నే భద్రం కరిష్యసి ।
తవే త్తత్సత్య మంగిరః ॥ 6

ఉపత్వాగ్నే దివేదివే దోషావ స్తర్ధియావయమ్ ।
నమో భరంత ఏమసి ॥ 7

(77) రాజం తమధ్వరాణాం గోపామృతస్య దీదివమ్ ।
వర్ధమానం స్వేదమే ॥ 8

[1, 1] ఈ ఋక్కులందు మానసిక తత్త్వార్థాభిప్రాయము తేటతెల్లముగా కన్పించుచున్నది. కాదేని యట్టి యర్థశక్తి వానియందు

ప్రత్యక్షమగుచున్నది. ఈ ఘట్టమందలి సందర్భమంతయు మానసిక తత్త్వార్థచ్ఛాయలోనే నడుచుచున్నది. అయినప్పటికిని సాయణు డీ ఋక్కులకుగూడ నిర్బంధముగ కేవల కర్మానుష్ఠానపరమైన యర్థము చెప్పుటకు పూనుకొనెను. అట్టియెడ నతని యర్థప్రతిపాదన మత్రివిచిత్రముగ పరిణమించుచున్నది. మొదటివాక్యమునందు 'కవి' శబ్దమునకు ప్రసిద్ధార్థము 'ద్రష్ట' (మేధావి); 'క్రతు'శబ్దమునకు 'యజ్ఞకార్యమ'ని యర్థము చెప్పినప్పటికిని "పురోహితుడైన యగ్నియొక్క కార్యము. లేదా యనుష్ఠానము 'ద్రష్ట' (మేధావంతుడు, చేయునది" యను తాత్పర్య మేర్పడగలదు వెంటనే యీ యజ్ఞానుష్ఠానముయొక్క సాంకేతిక లక్షణము విదితమగును. వేదరహస్యార్థగ్రహణమున కిది ఋజువగును. కాబట్టి యీవాక్యము నేదో యొకవిధముగ త్రిప్పవలసిన యవసరము సాయణుని కేర్పడినది. అందు కొఱకతడు 'కవి' శబ్దమునకే దాని ప్రసిద్ధార్థమును త్యజించి వేఱొక యపూర్వాసాధారణార్థము నాపాదించెను. ("కవి శబ్దో క్రాంతవచనో నతు మేధావినామ" యని సాయణ వ్యాఖ్యానము.) పిమ్మట "అగ్ని సత్యవంతుడు- అనగా, యజ్ఞమునందు నిజమైన ఫలమునిచ్చువాడు-" అని సాయణ నిర్వచనము. 'శ్రవశ్శ'బ్దమునకు 'కీర్తి' యని యర్థము చెప్పును. 'అతిశయిత చిత్ర కీర్తి గలవాడ'ని సాయణుని వివరణము. ఈ శబ్దమునకు 'ధన' మను ప్రసిద్ధార్థమును చెప్పినను సాయణుని యసంబద్ధ వ్యాఖ్యాన మనవసరమే యగును. అట్లయిన దీనికి "పురోహితుడగు నగ్ని,యజ్ఞకార్యమును నిర్వహించువాడు (ఫలప్రదానమందు) సత్యవంతుడు; వివిధ ధనములు (సౌభాగ్యములు) గలవాడు; కావున నా దేవుడు దేవతలతో కలసి వచ్చుగాక" యని తాత్పర్యము చెప్పవచ్చును.

[71-2] ఆఱవ ఋక్కును సాయణు డనుచితముగ నసంబద్ధముగ నన్వయించి దాని భావమును కించపఱచుటవలన సూక్తశ్రావ్యత పూర్తిగా దెబ్బతిన్నది. "నీవు యజమానునకిచ్చు (హవిస్సును వేల్చువానికిచ్చు) కల్యాణము (పశుపుత్రధనాభివృద్ధి) నీదేయగును, ఓ! అంగిరా! యిది

సత్యము" అని యర్థము చెప్పి సాయణుడా ఋక్కునకు- "దీనికేమి సందేహములేదు; అగ్ని యజమానునకు ధనధాన్యాదుల నిచ్చి కల్యాణము చేకూర్చిన యెడల, యజమాను డగ్నికి మఱల మఱల క్రొత్త యజ్ఞములు చేయగలవాడగును, కాబట్టి యజమానుని కల్యాణమే యా దేవుని కల్యాణమగునని" వ్యాఖ్యానించును. ఇచ్చటగూడ [72] "ఓ: అంగిరా! నీవు యజమానున కొనగూర్చు కల్యాణమే నీ సత్యము" నియర్థము చెప్పుట యెక్కువ సమంజసముగ నుండగలదు. అటులైన వెంటనే యన్వయార్థము సులభసాధ్యమగుటయేగాక, యజ్ఞదేవతయగు నగ్నికి, 'సత్య' విశేషణము సాభిప్రాయముగా నుండును. "యజ్ఞమందు హవిస్సును వ్రేల్చు యజమానునకు వాస్తవ ప్రతిఫలముగ కల్యాణమొసంగుటే యగ్ని యొక్క సత్యమ"ను (నైజమను) తాత్పర్యము చెప్పుటకు వీలగును.

[72-1] ఏడవ ఋక్కులో నొకవాక్యమునకు తక్క మిగిలిన భాగమున కంతటికిని యజ్ఞానుష్ఠాన పరముగా నర్థము చెప్పుటకే యాటంకమును కన్పింపదు, "నమోభరంత ఏమసి" యనగా "నమస్కృతిని భరించుచు (వహించుచు) వచ్చుచున్నా" మని వాచ్యార్థము చెప్పనగును. ఈ వాక్యమునకు సాయణుడు "ప్రతి దినమును, రాత్రిందివళ్లు నమస్కరించు భావమును మనస్సులో నిడుకొని నీ యెడకు వచ్చుచున్నా" మని వ్యాఖ్యానించును. 'ధియా-' శబ్దమునకు 'బుద్ధ్యా' యనియు, 'నమః భరంతః' అను వాక్యమునకు "నమస్కారం సంపాదయన్తః" అనియు నర్థము చెప్పుచున్నాడు. ఎనిమిదవ ఋక్కులో 'ఋతస్య' శబ్దమునకు మఱల 'సత్య' మనియే యర్థము చెప్పి, ("ఋతస్య-సత్యస్యావశ్యం భావినః, కర్మ ఫలస్య" అని వ్యాఖ్యానము) యది "కర్మము యొక్క సత్యఫల" మని వివరించి, ఋక్కు మొత్తమునకు-"ప్రకాశించువాడు, యజ్ఞములను రక్షించువాడు సర్వదా (ఆ యజ్ఞఫలముల యొక్క) సత్యమును (అవశ్యము కలుగు కర్మఫలములను) ద్యోతము చేయుచుండువాడు, (తన) స్వగృహమునందు వృద్ధినొందు వాడవు నగుని"న్నని తాత్పర్యమును సాగదీయును, కాని యిచ్చటగూడ 'ఋత' శబ్దమునకు యజ్ఞమనియే

ప్రత్యక్షమగుచున్నది. ఈ ఘట్టమందలి సందర్భమంతయు మానసిక తత్త్వార్థచ్ఛాయలోనే నడుచుచున్నది. అయినప్పటికిని సాయణుడీ ఋక్కులకుగూడ నిర్బంధముగ కేవల కర్మానుష్ఠానపరమైన యర్థము చెప్పుటకు పూనుకొనెను. అట్టియెడ నతని యర్థప్రతిపాదన మతివిచిత్రముగ పరిణమించుచున్నది. మొదటివాక్యమునందు 'కవి' శబ్దమునకు ప్రసిద్ధార్థము 'ద్రష్ట' (మేధావి); 'క్రతు'శబ్దమునకు 'యజ్ఞకార్యము'ని యర్థము చెప్పినప్పటికిని "పురోహితుడైన యగ్నియొక్క కార్యము. లేదా యనుష్ఠానము 'ద్రష్ట' (మేధావంతుడు, చేయునది" యను తాత్పర్యమే ఏర్పడగలదు వెంటనే యా యజ్ఞానుష్ఠానముయొక్క సాంకేతిక లక్షణము విదితమగును. వేదరహస్యార్థగ్రహణమున కిది ఋజువగును. కాబట్టి యీవాక్యము నేదో యొకవిధముగ త్రిప్పవలసిన యవసరము సాయణుని కేర్పడినది. అందు కొఱకతడు 'కవి' శబ్దమునకే దాని ప్రసిద్ధార్థమును త్యజించి వేఱొక యపూర్వాసాధారణార్థము నాపాదించెను. ("కవి శబ్దో త్ర క్రాంతవచనో నతు మేధావినామ" యని సాయణ వ్యాఖ్యానము.) పిమ్మట "అగ్ని సత్యవంతుడు- అనగా, యజ్ఞమునందు నిజమైన ఫలమునిచ్చువాడు-" అని సాయణ నిర్వచనము. 'శ్రవశ్శ'బ్దమునకు 'కీర్తి' యని యర్థము చెప్పును. 'అతిశయిత చిత్ర కీర్తి గలవాడ'ని సాయణుని వివరణము. ఈ శబ్దమునకు 'ధన' మను ప్రసిద్ధార్థమును చెప్పినను సాయణుని యసంబద్ధ వ్యాఖ్యాన మనవసరమే యగును. అట్లయిన దీనికి "పురోహితుడగు నగ్ని,యజ్ఞకార్యమును నిర్వహించువాడు (ఫలప్రదానమందు) సత్యవంతుడు; వివిధ ధనములు (సౌభాగ్యములు) గలవాడు; కావున నా దేవుడు దేవతలతో కలసి వచ్చుగాక" యని తాత్పర్యము చెప్పవచ్చును.

[71-2] ఆఱవ ఋక్కును సాయణు డనుచితముగ నసంబద్ధముగ నన్వయించి దాని భావమును కించపఱచుటవలన సూక్త శ్రావ్యత పూర్తిగా దెబ్బతిన్నది. "నీవు యజమానునకిచ్చు (హవిస్సును వేల్చువానికిచ్చు) కల్యాణము (పశుపుత్రధనాభివృద్ధి) నీదేయగును, ఓ! అంగిరా! యిది

సత్యము" అని యర్థము చెప్పి సాయణుడా ఋక్కునకు- "దీనికేమి సందేహములేదు; అగ్ని యజమానునకు ధనధాన్యాదుల నిచ్చి కల్యాణము చేకూర్చిన యెడల, యజమాను డగ్నికి మరల మరల క్రొత్త యజ్ఞములు చేయగలవాడగును, కాబట్టి యజమానుని కల్యాణమే యా దేవుని కల్యాణ మగునని" వ్యాఖ్యానించును. ఇచ్చటగూడ [72] "ఓ: అంగిరా! నీవు యజమానున కొనగూర్చు కల్యాణమే నీ సత్యము" నియర్థము చెప్పుట యెక్కువ సమంజసముగ నుండగలదు. అటులైన వెంటనే యన్వయార్థము సులభసాధ్యమగుటయేగాక, యజ్ఞదేవతయగు నగ్నికి, 'సత్య' విశేషణము సాభిప్రాయముగా నుండును. "యజ్ఞమందు హవిస్సును వ్రేల్చు యజమానునకు వాస్తవ ప్రతిఫలముగ కల్యాణమొసంగుటే యగ్ని యొక్క సత్యము"ను (నైజమను) తాత్పర్యము చెప్పుటకు వీలగును.

[72-1] ఏడవ ఋక్కులో నొకవాక్యమునకు తక్క మిగిలిన భాగమున కంతటికిని యజ్ఞానుష్ఠాన పరముగా నర్థము చెప్పుట కే యాటంక మును కన్పింపదు. "నమోభరంత ఏమసి" యనగా "నమస్కృతిని భరించుచు (సహించుచు) వచ్చుచున్నా" మని వాచ్యార్థము చెప్పనగును. ఈ వాక్యమునకు సాయణుడు "ప్రతి దినమును, రాత్రింబవళ్లు నమస్కరించు భావమును మనస్సులో నిడుకొని నీ యెడకు వచ్చుచున్నా" మని వ్యాఖ్యానించును. 'ధియా-' శబ్దమునకు 'బుద్ధ్యా' యనియు, 'నమః భరంతః' అను వాక్యమునకు "నమస్కారం సంపాదయన్తః" అనియు నర్థము చెప్పుచున్నాడు. ఎనిమిదవ ఋక్కులో 'ఋతస్య' శబ్దమునకు మరల 'సత్య' మనియే యర్థము చెప్పి, ("ఋతస్య-సత్యస్యావశ్యం భావినః, కర్మ ఫలస్య" అని వ్యాఖ్యానము) యది "కర్మము యొక్క సత్యఫల" మని వివరించి, ఋక్కు మొత్తమునకు-"ప్రకాశించువాడు, యజ్ఞములను రక్షించువాడు సర్వదా (ఆ యజ్ఞఫలముల యొక్క) సత్యమును (అవశ్యము కలుగు కర్మఫలములను) ద్యోతము చేయుచుండువాడు, (తన) స్వగృహమునందు వృద్ధినొందు వాడవు నగుని"న్నని తాత్పర్యమును సాగదీయును, కాని యిచ్చటగూడ 'ఋత' శబ్దమునకు యజ్ఞమనియే

యర్థము జెప్పి పూర్తివాక్యమునకు "యజ్ఞములందు ప్రకాశించువాడు, ననుష్ఠానములను రక్షించువాడు నెల్లప్పుడు తేజస్సు గలవాడును, స్వగృహమునందు పెంపొందువాడునగు నిన్ను"-అని వివరించిన యెడల కర్మకాండ పరమైన యర్థముగూడ నెక్కువ సరళముగ నందముగ నుండును. వ్యాఖ్యాత యజ్ఞము యొక్క 'స్వగృహము,' 'యజ్ఞశాల'యని భాష్యము గావించును. సంస్కృతములో యజ్ఞశాల నగ్ని యొక్క 'స్వగృహము'ని పేర్కొనుట పరిపాటియే.

[72-2] వినిన వెంటనే మానసికతత్త్వార్థము ప్రత్యక్షముగను, సమృద్ధముగను గోచరించునట్టి యీ ఋక్కులనే యల్ప యుక్తితో నర్థహీనముగావించి వానికి సంపూర్ణముగ కర్మానుష్ఠాన పరమైన తాత్పర్యము నొసంగుట యెంత సులువుగ నున్నదో విదితమైనది గదా! కాని యత్యంత కుశాగ్రశేముషి నుపయోగించి యిట్టి వివరణమును సాధించినప్పటికిని, ప్రమాదఫలితము శేషించి భాష్యమంతయు కృత్రిమముగానే కన్పించుచున్నది. వేదమందంతటను, 'కవి' శబ్దమునకున్న ప్రసిద్ధార్థమును కాదని, దాని నెత్తిమీద నొక యసంగతార్థమును రుద్ద వలసి వచ్చినదా! వేదములో సర్వత్ర ప్రసన్నమైయున్న ఋత సత్యముల దృఢ సంబంధమును భేదించి 'ఋత' శబ్దమున కొక నిర్బంధార్థము నాపాదింప వలసి వచ్చినదా! తొలినుంచి మలివరకు ఋషి పలుకులందు మాఱుమ్రోయుచున్న తలంపులను పెడచెవిని పెట్టితిమిగదా!

[73-1] ఇక దీని కెదురగు నాధ్యాత్మిక పద్ధతి నవలంబించి శ్రుతి వాక్యములకు సంపూర్ణ మానసిక తత్త్వార్థ ప్రామాణ్యము నిచ్చి చూతము. సంస్కృతములో క్రతు శబ్దమునకు ప్రసిద్ధార్థము క్రియ, వ్యాపారము, చేష్టితము; విశేషార్థము 'యజ్ఞకార్యము.' కాని, యామాటకు "శక్తి, బలము, కార్యసాధకశక్తి" యని వ్యుత్పత్త్యర్థము. (గ్రీకు శబ్దము 'క్రటోస్' Kratos). మానసిక తత్త్వార్థకముగా నీ కార్యసాధక శక్తిని సంకల్ప శక్తియని లేక సంకల్ప ప్రభావమని Will) చెప్పవచ్చును. ఆ శబ్దమునకు 'మనస్సు,' 'శేముషి,' యనిగూడ నర్థముచెప్పుటకు వీలు

న్నది. సాయణుడును దీనిని గుర్తించి కొన్ని సందర్భములలో నీ మాటకు 'భావము,' 'జ్ఞానమ'ను నర్థముల నామోదించును. 'శ్రవ'శ్శబ్దమునకు మూలార్థము 'వినికి'. ఈ మూల భావము నుండియే 'కీర్తి' యను నర్థ మానుషంగికముగా గ్రహింపబడినది. కాని మానసిక తత్త్వార్థాను సారము సంస్కృతభాషలో నీ శ్రవశ్శబ్దభావము మఱొక యర్థమునకు గూడ దారి తీయుచున్నది. దానిలో నుండియే 'శ్రవణ,' 'శ్రుతి,' 'శ్రుత' మున్నగు మాటలు పుట్టినవి. ఈ యర్థముననే యిది యీశ్వరప్రేరిత జ్ఞానమగు చున్నది. దృష్టి = చూపు, శ్రుతి = వినికి, యివి యీశ్వర ప్రబోధములు, ఈశ్వర ప్రచోదనములు. ఈ దృష్టి శృతులు రెండును ప్రాచీన వైదిక భావములగు ఋతసత్యములకు చెందిన విజ్ఞానమయ చైతన్యముయొక్క ప్రముఖ శక్తులు. నిఘంటుకారులు శ్రవశ్శబ్దమున కీ యిర్థమును గ్రహింపక పోయినను, 'సూక్తము' లేదా 'వేదోక్తి.' యను నర్థముల నామో దించి యున్నారు. అందువలన నొకానొకప్పుడీ మాటకు ప్రచోదనము, ప్రచోదితమను నర్థములుండెనని స్పష్టమగుచున్నది. (అది వాక్కైన కావచ్చును, జ్ఞానమైన కావచ్చును.) ప్రస్తుతసందర్భమునందు "కీర్తి" యనుభావము పూర్తిగా నర్థరహితముగ నన్వయరహితముగ నున్నందున, కనీసము యథాప్రయుక్తముగ నీ మాట కీ యర్థము సందర్భాను సారముగా గ్రహణార్హమగును. ఇక 'నమశ్శ'బ్ద వివరణమును పరిశీ లింతము. దీనికిగూడ మానసికతత్త్వార్థ ప్రతిపాదన సమంజసముగ కన్పించుచున్నది. ఈ శబ్ద మూలార్థము "ప్రణమిల్లుట" యగుటవలన దేవుని యెడ భక్తిపూర్వక విధేయతను ప్రదర్శించుటకు మన దేహమును వినయవిధేయతలతో వంచి సాగిలబడుటను నిర్దేశించుటకు ప్రయుక్త మైనది. అందువలన "మనస్సుతో నగ్నికి నమస్కారమును ధరించ"ను వాక్యమునందు నమశ్శబ్దము మానసికాంతరంగిక నమస్కృతినే తెలుపును! అనగా నాధ్యాత్మికాత్మ సమర్పణము విశదమగు నవకాశ మేర్పడుచున్నది. ఏ దెట్లయినను యజ్ఞశాలయందున్న యగ్నికి సాష్టాంగ ముగా సాగిలబడుట యను యర్థము గాదని స్పష్టమగుచున్నది.

ఈ నిర్వచనము ననుసరించి యీ నాలుగు ఋక్కుల కీ క్రింద

నుదహరించినట్లు తాత్పర్యము చెప్పవచ్చును:

[74] "యజ్ఞ పురోహితుడా! క్రాంత దర్శనముగల క్రియాసంకల్ప శక్తి గలవాడా! సత్యమూర్తీ! చిత్రప్రచోదనా సంపన్నా! ఓ అగ్నీ! దేవతలతో గూడిన దేవుడా, రమ్ము!" (5)

"ఓ! అంగిరసా! యజమానునకు (యజ్ఞము చేయువానికి) నీవు కలిగించు కల్యాణమే నీ సత్యము." (6)

"ఓ? అగ్నీ! అనుదినము నహర్నిశములను మా ప్రణామములను మనస్సులందు వహించుచు నిను గూర్చి వచ్చుచున్నాము." (7)

"అధ్వరములందు విరాజిల్లు వాడా! (అగ్నీ! యజ్ఞ నిర్వాహకా!) సత్యతేజో రక్షకా! నీ స్వస్థానమునందు వర్ధిల్లు వాడా!" (8)

[74-1] ఈ యనువాద మందుగూడ సత్యఋతములకు రెండింటికి నొకే తాత్పర్యము చెప్పుటవలన నిది సంపూర్ణముగా నిర్దుష్టమైనదని చెప్పుటకు వీలులేదు. వైదిక విచారమందు "సత్యం ఋతం బృహత్" అను సూత్రమును బట్టి ఋతసత్య శబ్దముల నిర్దిష్టార్థము విభిన్నములని స్పష్టమగుచున్నది.

[74-2] ఇంత నిగూఢ భాషాభినివేశముతో నతి విస్తృత గంభీర సత్య ధర్మములు దాల్చిన వాడుగా వర్ణింపబడిన యీ యగ్ని యెవరు? ఎవడీ సత్య రక్షకుడు? స్వధర్మ నిర్వహణమందు తేజస్సును విరజిమ్ము నీ దేవుడెవడు? చిత్ర ప్రచోదనా సంపన్నుడైన దివ్యజ్ఞాన మయుడైన యితడెవడు? ఈ దేవుడు సంరక్షించు సత్య మెయ్యది? అనుదిన మహర్నిశము వినయవినమ్రుడై తన మనస్సును యజ్ఞమం దర్పించు యజమానున కీతడొనగూర్చు కల్యాణమేమి? ఈ దేవుడు ప్రసాదించునవి కేవలము లౌకిక సంపదలగు గవాశ్వహిరణ్యములేనా? కాదేని యేదైన దివ్య శుభసంపదలా?

[74-3] ఈ ధర్మములు నిర్వహించు తేజశ్శక్తి కేవలము యజ్ఞ గుండములోని వహ్నికిగాని, ప్రకృతి జనిత భౌతికోష్ణప్రకాశములనుండి యుద్భవించు జ్వాలకుగాని లేదను విషయము స్పష్టమే. కాని నీ యజ్ఞాగ్ని సంకేతము వేదమందంతట సర్వత్ర ప్రయుక్తమై యున్నది. అందువలన మన భౌతిక దృష్టికి గోచరించుచున్న యజ్ఞాగ్ని పురోహితాది కర్మాను

షాన విషయముల నంతర్భూతాధ్యాత్మి కోపదేశముల కత్యావశ్యకములుగ భావింపబడిన బాహ్యరూప సంకేతములుగనే ఋషులు వాడిరను విషయము స్పష్టమగును.

[75-1] ప్రాచీన వేదాంతోపదేశములందు నుపనిషత్తులందును, నెడ నెడ ఋగ్వేదసూక్తములనుండి గ్రహింపబడిన "సత్యం ఋతం బృహత్" మున్నగు పారిభాషిక సూత్రములతో వ్యక్తీకరింపబడిన 'సత్య' భావన మనకు తెలియును. వేదమునందీ సత్యమే యమృతత్వానందము లకు మానవాత్మను గొనిపోవు రాజమార్గమని ప్రశంసింపబడినది. ఈ సుపథమునందే మానవు డనృత మర్త్యత్వములనుండి ఋతామృతత్వము లకు పురోగమించును. వేదమందున్న సత్యవిచారము గూడ వేదాంతాది దర్శనములందు కన్పించుచున్న సత్యవిచారమే యను నా ప్రతిపాదన న్యాయము, సమంజసము నని దృఢమగుచున్నది.

[75-2] ఈ యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ భావన, దివ్య సత్యము కేవల మానుషేంద్రియ జ్ఞానానుభవములకు గోచరమగు సామాన్య భౌతిక విషయము కాదని చెప్పవలసిన యవసరము లేదు. 'సత్య' శబ్దమూలము 'సత్'. ఈ వ్యక్తావ్యక్త బ్రహ్మాండ విశ్వ స్థితియే 'సత్'. దీని పరిచయమే వేద సత్యాన్వేషణోద్దేశము. వేదమందుసత్య శబ్ద మీ విశ్వస్థితి నైజమును నిర్దేశించుచున్నది. క్రియావ్యాపార పరి ణామ చేష్టలలో నీ సత్యము 'ఋత' మగుచున్నది. మనః ప్రాణజడ చైతన్యముల సత్క్రియలను నియతముగావించునది ఋతము; అనంతము నుండి వికారము నొందక సూటిగా సాక్షాత్కరించు విశ్వసత్యమే 'బృహత్'. ఈ బృహత్సదృశమగు చైతన్యము వికారము చెందిన పరిమితేంద్రియ మనోబుద్ధి చైతన్యములవలెగాక, యనంతము, బృహత్తు సుమహాంతమపర్యాప్తము. అది 'భూమము', అనగా మహాంతము. ఇది 'యల్పము', అనగాస్వల్పము, పరిమితమునై నది. ఈవిజ్ఞానమునకు,సత్య చైతన్యమునకు మఱొక పేరు. మహస్సు; అనగా నపారము, విస్తృతమని యర్థము. మనః ప్రాణజడ వ్యాపారములందు సత్యభ్రాంతి ప్రయోగములు, ఋతములుకానివి, యనృతములు. ఈ యనృత మిథ్యా సంకల్ప భూయిష్టమగు భూతార్థముల యాథాస జ్ఞానోపలబ్ధికి మానుష సాధనము

లుగా నింద్రియములు, మనస్సు, వీని ప్రామాణ్యమునే యనుసరించి ప్రవర్తించు బుద్ధి యేప్పడి యున్నవి. అట్లే. విజ్ఞానమయ సత్య చైతన్యము యొక్క ఋత ప్రవర్తనకు దివ్య సాధనములుగా దృష్టి శ్రుతి వివేకము లున్నవి. ఇవియే, ప్రత్యక్ష సత్య దర్శనము, ప్రత్యక్ష సత్య వాక్ర్శవణము, ప్రత్యక్ష సత్యధర్మ వివేచనములు. ఈ విజ్ఞాన సత్య చైతన్యమును గ్రహించి దానియందు ప్రవర్తించువారు, నీ దివ్యశక్తి వ్యాపారములకు యోగ్యులైన వారును, ఋషులు, మునులు, ద్రష్టలు, విప్రులు, కవులు. అందువలన వేదమందు ఋషులీ ఋతసత్య శబ్దములను వేర్వేరుగా వాడిరి. ప్రథమ సూక్తములోనే మన కెదురగుచున్న యీ శబ్దములకు వారి భావనల కనుగుణముగనే యర్థము చెప్పుట యుచితము.

[76-1] వేదమం దగ్నిని తేజశ్శక్తిస్వరూపుడుగా ప్రదర్శించిరి. త్రిలోక నిర్మాణ విధాయికశక్తి యీ యగ్ని. అతని దివ్యశక్తి సర్వదా సర్వత్ర. సంపూర్ణ నిర్దుష్ట విజ్ఞానముతో ప్రవర్తించును. అతడు జాతవేదుడు. అనగా సర్వభూతముల నెఱిగిన వాడు. "విశ్వాని వయునాని విద్వాన్"— అనగా, వానికీ విశ్వమందు భూతజాలము సర్వము సుపరిచితము, లేదా దివ్యజ్ఞానరూపములన్నియు నతనికి చెందినవే. అంతియ కాక. దేవతలు మర్త్యులలో నమర స్వరూపముగ నగ్నిని ప్రతిష్ఠించిరనియు, నది మానవాంతరంగమందున్న దివ్యశక్తి యనియు, మానవుని యందు దేవతల కార్యనిర్వహణకు సంపూర్ణఫలసిద్ధి కలిగించు సాధక శక్తి యగ్నియే యనియు చెప్పియున్నారు. ఋషులు వేదసూక్తములలో నీ యగ్నికార్యమును యజ్ఞ సంకేతములతో ప్రదర్శించి నిరూపించిరి.

[76-2] అందువలన నాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచనము నం దగ్ని దివ్యకార్యసంకల్పశక్తి యగును. ఈ యగ్ని సంపూర్ణముగా దివ్యపైరుష్య ప్రేరితుడు; కాదేని దివ్యపైరుష్య స్వరూపుడే యగును; విజ్ఞాన సత్యచైతన్యము యొక్క కార్యనిష్పాదక శక్తి. 'కవిక్రతు' వను వాక్యమున కిదియే యర్థము. దాని వాచ్యార్థము, "ద్రష్టయొక్క సంకల్ప శక్తి గలవాడు; సత్యచైతన్యము నుండి ప్రభవించు జ్ఞానముతో భ్రాంతి దోష రహితముగా కార్యములను సంకల్పించువాడని తాత్పర్యము

ఋక్కులం దనంతర విశేషణము లీ భావములనే సమర్థించుచున్నవి. అగ్నియే సత్యము, సత్యరూపుడును. ఆత్మ సత్యమును, విషయ సత్యమును, సంపూర్ణముగా గ్రహించి యున్నందున సకల కర్మలందున్నుశక్తిప్రవర్తన లందును సత్యసమర్థుడా యగ్ని కావున నగ్నికి ఋత సత్యములు రెండును విశేషణములుగ నున్నవి. ఆ యగ్ని "చిత్రశ్రవస్తముడు"; అనగా, నిర్దుష్ట సత్క్రియల నాచరించుటకు సామర్థ్యమును ప్రసాదించు తేజస్సంపద. నానావిధ ప్రచోదనా సంపన్నత, యాతని యందు ఋతము వలన సంభవించుచున్నవి. ఈ విశేషణములన్నియు హోతయగు నగ్నికి, అనగా పురోహితునకు, యజ్ఞనిర్వాహకునకు వర్తించును. యజ్ఞ సంకేతితమైన కర్మయం దీ సత్యము ననుసంధింపజేయుటకై యగ్నిశక్తిని మానవుడామంత్రించును. (ఈ కర్మనే వేదమందు 'అపస్' అని పేర్కొనిరి.) బాహ్య కర్మలో యజ్ఞాగ్నికి గల ప్రముఖపాత్ర, మర్త్యామర్త్యుల మధ్య పరస్పర సంపర్క సంబాదాదాన ప్రదానముల నొనగూర్చు నంతర్యజ్ఞములో తేజోవీర్య సంయుక్తమైన యంతశ్శక్తియొక్క ప్రముఖపాత్ర కనురూపముగ నున్నది. [77] మఱి కొన్ని తావులం దీ యగ్నినే సంసర్గాదాన ప్రదానముల నిమిత్తమున్న దూతగా గూడ నిర్దేశించిరి.

[77-1] యజ్ఞమున కాహ్వానింప బడుచున్న యగ్ని స్వరూపమిట్లు స్పష్టమైనపిమ్మట "దేవో దేవేభి రాగమత్" అనువాక్య నిర్వచనమును పరిశీలింతము. దీని వాచ్యార్థము "దేవతలతోగూడి దేవుడు (అగ్ని) వచ్చుగాక" మర్త్యులలో నిగూఢమైయున్న యమరశక్తి, మానవాంతరంగమందున్న యీశ్వరుడు, దివ్యాతిథి యని యగ్నిదేవుని సర్వత్ర వర్ణించుటను సంస్మరించినచో, 'దేవో దేవేభి'రను ద్విరుక్తితో నగ్నిదేవుని దివ్యత్వము నేల యింత నొక్కి చెప్పవలసి వచ్చినదో విదితమగును. "ఆ దివ్యశక్తి తదితర దివ్య శక్తులతోగూడి వచ్చును గాక" యని తాత్పర్యము చెప్పిన యెడల దానిలోని యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ భావము చక్కగా కన్పించును. బాహ్య వేదార్థమందు దేవతలు విశ్వభౌతిక ప్రకృతిశక్తి స్వరూపులైనట్లే, గూఢార్థమందు నా దేవతలు, కార్య సంకల్పశక్తి, మనస్సు, బుద్ధి మొదలగు విశ్వమానసిక

ప్రకృతి శక్తి స్వరూపులుగ నుందురని సహజముగా నూహింప దగును; గాని, వేదమందీ విషయమింత సూటిగా సరళముగాలేదు. వేదమంద సర్వత్ర ఋషు లీ యాధ్యాత్మిక మానసిక శక్తులనుగూడ వాని ప్రవర్తన లను బట్టి రెండు విధములుగా పరిగణించిరి. ఈ శక్తులు సామాన్యముగా మానవాత్మలయందు ప్రవర్తించునవి యొకటి; (మనుష్వత్). అవి వాని స్వస్థానమగు సత్యమందు ప్రవర్తించునవి మఱియొకటి (దివ్యము). ఋషులు దివ్యశక్తుల ప్రవర్తనల నిట్లు రెండు విధములుగా ప్రదర్శించిరి. మానవుడంతర్యజ్ఞములో తనలోని యీ మానసిక ప్రవృత్తులను ఋజు మార్గమున వినియోగించి యాయా దేవతలకు సమర్పించుటవలన నవి తమ దివ్య సత్య స్వరూపములతో నవతరించగలవని ఋషులు తెలిసి కొనిరి. మానవుడట్టి యెడ మర్త్యత్వమును త్యజించి యమృతత్వమును పొందును. ఇది ఋషుల యంతర్యజ్ఞోద్దేశము. ఈ మార్గముననే యత్యంత ప్రాచీన కాలములో ఋభువులు మొట్టమొదట మానవమాత్రులగనో, మానవశక్తి స్వరూపులుగనో, యుండి తరువాత తమ యజ్ఞ పరిపూర్ణత వలన (స్వకృత్యయా, స్వపశ్యయా) దైవత్వము చెందిరి, కాదేని దివ్య శక్తులైరి. ఋషు లనవరతము తమ మానవత్వమును సర్వము నీశ్వర సమర్పణము గావించుచు నంతరంగమందు దివ్యత్వావతరణము, ప్రవృద్ధుల గాంచుటను యజ్ఞ సంకేతముతో నిరూపించు చున్నట్లు కన్పించు చున్నది.

(77-2) ఇట్లా ఋషులుసాధించిన యమృతత్వము సంపూర్ణముగ ఋత సత్యముల మీద నాధారపడిన యానందమని, యపవర్గమని చెప్పవచ్చును. ఈ భావమున కనుగుణముగనే తరవాతి ఋక్కును గ్రహింపవలెను. "ఓ యగ్నీ ! నీవు యజమానునకిచ్చు కల్యాణమే (ఆనందాపవర్గములు) నీ సత్యమ"ను ఋషి వాక్యమునకు తాత్పర్యము నిట్లువివరింపనగును: అగ్నిధర్మమీ సత్యసారము. దివ్య పురోహితుడగు నగ్ని పరముగా నాహూతి సమర్పించినప్పుడు మర్త్యునియందేర్పడు నట్టి ఋతధృతమైన దోషరహిత సంపూర్ణ (78) కల్యాణాపవర్గస్థితియే యగ్నిదేవుని స్వధర్మ సత్య మహత్త్వము. 'భద్ర' శబ్దమునకు "శుభకరము, శ్రేష్ఠము, ఆనంద

దాయక"మని యర్థము. విడిగా నా మాటకు నిగూఢ సంకేతాభిప్రాయ మేమియు లేక పోయినను, వేదమందు సర్వత్ర 'ఋతము' వలెనే యీ 'భద్ర' శబ్దమును గూడ నొక విశిష్టార్థముతో వాడినట్లు కన్పించు చున్నది. ఉదాహరణమునకు :

5-82 "అద్యానో దేవ సవితః ప్రజావత్సావీః సౌభగమ్ ।
పరా దుఃష్వప్న్యం సువ॥ 4
"విశ్వాని దేవసవితర్దురి తాని పరాసువ ।
యద్భద్రం తన్న ఆ సువ ॥ 5

ఈ ఋక్కులలో 'దుఃష్వప్న్యం', అనగా చెడ్డకలకు వ్యతిరేకముగా భద్ర శబ్దము వాడబడినది. ఇచ్చట దుఃష్వప్నము ఋతముకాని మిథ్యా చైతన్యము, దురితము. అనృతాచరణ; అనగా నన్ని పాపకర్మలు. దుఃఖములు, బాధలు. దురితమునకు వ్యతిరేక పదము సువితము. ఇది 'భద్ర' శబ్దమునకు పర్యాయము కావచ్చును. సత్యాచరణములు. ఋతము నకు చెందిన సకలానందములు భద్ర శబ్దాన్వితములు ఇదియే 'మయస్సు' ధన్యత, సౌభాగ్యము. సత్యచైతన్యమును ప్రదర్శించు దేవతలను "మయో భువః" అని పేర్కొని యున్నారు - అనగా, వారు మయస్సును (ధన్య తను, సౌభాగ్యమును, కల్యాణమును) ధరించి యున్నవారు, లేదా దానిని తెచ్చిపెట్టువారు. వేద శబ్దముల ప్రయోగార్థములను సక్రమముగా తెలిసికొనుట కిట్టి పరిశీలన యవశ్యము. దానిలో ప్రతి భాగము మిగిలిన యన్ని భాగములను విదితము గావించుటకు తోడ్పడునని తెలియనగును. దానిలోని యాచ్ఛాదనములు పెడత్రోవ పట్టించినప్పుడే వివిధభాగము లసంగతములుగ కన్పించును.

[78-1] తరువాతి ఋక్కులో యజ్ఞమును సాఫల్యముగ నిర్వ హించుట కవసరమైన నియమము వివరింపబడినది. నిరంతర మనుదిన మహర్నిశములు మానవుడు తన త్రికరణ కర్మలను భక్తిశ్రద్ధలతో నాత్మ పూర్వకముగా నీశ్వరార్పణము గావించి ప్రణుతించుచు దివ్యసంకల్ప క్రియా శక్తిస్వరూపుడగు నగ్ని నాశ్రయించుటయే దీనికి నియతమైన

మార్గము. 'అహర్నిశములు' (నక్తోషాసా) వేదమందు దేవతల లాగుననే సాంకేతికములుగా చెప్పబడినవి. బాహ్య భౌతిక ప్రకృతియందివి రాత్రిం బవళ్ళు. నిగూఢాధ్యాత్మిక మానసికతత్త్వార్థమునందివి సంకేతములు. చైతన్యము గూడ నానా వస్థలను పొందుచుండును. ఒకప్పుడు తేజోమయమగును. మఱొకప్పుడు తమోవృతమగుచుండును. దివ్య సత్యాధికారమునకు సర్వకార్యనివేదనార్పణము సర్వావస్థలం దచంచలముగా కొనసాగించుట యవశ్యమని దీని యంతరార్థము.

[78 2] ఏలనన యజ్ఞము సాగించు యజమానుని యగ్ని సర్వదా సత్యమును, మానవాత్మయందలి ఋతమును గాపాడుచుండును. ఆ సత్యమునకు, ఋతప్రవర్తనకు తిమిరశక్తులవలన నేర్పడు నిరోధాతంకాభ్యంతరములనుండి వానిని రక్షించుచుండును. మనస్సు, బుద్ధి, మున్నగు నూర్ధ్వ చైతన్య ప్రవృత్తులు తిమిర శక్తులచే నావరింపబడి గహనమై యున్నప్పుడుగూడ నాత్మయందగ్ని తపించుచు ఋత మణగారకుండునట్లు ప్రకాశింపజేయు చుండును. అష్టమ ఋక్కునందు సంగ్రహముగ సూచింపబడిన యీ భావము ఋగ్వేదములో నగ్నిసూక్తములలో సర్వత్ర ప్రకటతముగ నున్నది.

[78-3] చివర, 'స్వ నివాసమందు వర్ధిల్లువాడ'ని యగ్ని వర్ణింపబడెను. పూర్వ ఋక్కుల యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ వివరణమును గ్రహించిన పిమ్మట నా యగ్ని స్వగృహము కేవలము కర్మనైష్ఠికుని యింటిలోని యజ్ఞశాలయని చెప్పి తృప్తిజెందలేము. [79] దీని నిర్వచనము వేదమందే మఱొక ఋక్కులో స్పష్టముగా కన్పించుచున్నది.

[1-75-5] "యజానో మిత్రా వరుణా, యజా దేవాన్ ఋతం బృహత్।
అగ్నే యక్షి స్వందమం"॥

"ఓ యగ్నీ! మా కొఱకు మిత్రావరుణులను యజింపుము, దేవతలను, ఋతమును బృహత్తును యజింపుము; నీ స్వగృహమును యజింపుము."

[79-1] ఈ ఋక్కులో-"ఋతము, బృహత్, స్వందనమం" -ఇవి యజ్ఞ లక్ష్యమును వ్యక్తీకరించుచున్నట్లు విదిత మగుచున్నది. వేదమందు యజనము దేవతలవైపు పయనము చేయుచున్నట్లును, మానవుడు గూడ తేజస్సత్య కల్యాణముల కభిముఖగా సాగిపోవుచున్న బాటసారి లాగునను, చిత్రింపబడిన వర్ణన లనేక ఘట్టములలో కన్పించుచున్నవి. ఈ ఋక్కులో చెప్పిన నికాయము గూడ నా వర్ణనలతో సరిపోలు చున్నది. వీని నన్నిటిని బట్టి యగ్నియొక్క స్వనివాసమే యజ్ఞలక్ష్యమగు ఋతము, బృహత్తని స్పష్ట మగుచున్నది. అంతియగాక, నగ్నితోసహా దేవతలందఱును సత్యమునందు పుట్టినవారని, మహత్తునందు బృహత్తునందు వసించువారనియు వేదమందు పదేపదే వివరించియున్నారు. అట్టియెడ నెనిమిదవ ఋక్కులోని యీ వాక్యమునకు తాత్పర్యము- "మానవాత్మయందున్న దివ్య సంకల్ప శక్తియగు నగ్ని తన స్వస్థానమైయున్న, యనృత మిథ్యా పరిమితుల నతిక్రమించిన ('ఉరావని బాధే') యనంత విస్తార సత్య ఋతచైతన్యమందు వృద్ధి జెందును"- అని చెప్పవచ్చును.

[79-2] విజ్ఞానమయ దివ్య సత్య చైతన్యభావము, మర్త్య దేహమందలి మనస్సులోని యనృతములనుండి మానవు నుద్ధరించుటకై సత్య శక్తులుగా దేవతల నామంత్రించుట, ఋతమువలన సత్యమునందు సంపూర్ణ కల్యాణాపవర్గామృత పదవిని పొందుట, పూర్ణ దివ్యత్వావతరణమునకై మానవుడు సత్యసాధనముగా తనకు చెందిన సర్వస్వము ననంత శాశ్వతాక్షయున కంతర్యజ్ఞమునందు వినమ్రముగా సమర్పించుట, ఋగ్వేదాద్య సూక్తములలోనే, నాలుగు ఋక్కులందు మనకు స్పష్టముగా గోచరించు వైదిక ఋషుల ప్రధాన భావములు. వేద భావనా సర్వస్వము దాని యాధ్యాత్మిక దృక్పథము ననుసరించి యీ ప్రధానాంశముల చుట్టును పరివేష్టితమై యున్నది.

---///---

[80]

అధ్యాయము 7

మిత్రావరుణులు - సత్యము

[80-1] ఋగ్వేదమందు మొట్టమొదటి సూక్తముననే మనము గ్రహించిన ఋత సత్య భావనలందు మనకు స్ఫురించిన యర్థములన్నియు యథార్థములైన యెడల, నమృతత్వాపవర్గప్రాప్తి కుపాధియగు విజ్ఞానమయ చైతన్యమే యాసత్యమైన యెడల, వైదిక ఋషుల ప్రధాన యిజ్ఞ లక్ష్యమిదియేయైన యెడల, వేదమందు వివరించిన తక్కిన మానసికాధ్యాత్మికానుభవము లన్నియు దీనిమీదనే యాధారపడినవై వానికన్నిటికి నిదియే మూలముగా సూక్తములందెల్లడలను తప్పక పునరావృత్తమగుచు నుండవలెను గదా. ఇది వాస్తవమని యీ ప్రథమ మండలమునందే యీ ఘట్టమునకు వెనువెంటనే రెండవ సూక్తములో ఋజువగుచున్నది. ఆ సూక్తముగూడ మధుచ్ఛందః ప్రోక్తమైనది. ఇంద్రవాయువుల నుద్దేశించినవి. అందొక ఘట్టములో మొదటి యగ్ని సూక్తములోకన్న నత్యంత దృఢముగా తిరుగులేనట్లు ఋతభావనను ఋషి నొక్కి వక్కాణించెను, ఆ ఘట్ట మట్టిది యగుటవలన, నా రెండవ సూక్త మామూలాగ్ర మనివార్యముగా స్పష్ట మానసికాధ్యాత్మిక తత్త్వాభిప్రాయ పూరితమై గోచరించుచున్నది. దిగువ నుదహరించిన మూడు ఋక్కులు నా ఘట్టములోనివి.

1-2. "మిత్రం హువే పూతదక్షం వరుణం చ రిశాదసమ్।
ధియం ఘృతాచీం సాధంతా॥ 7
ఋతేన మిత్రా వరుణావృతా వృధావృత స్పృశా।
క్రతుం బృహంత మాశాథే॥ 8
కవీనో మిత్రావరుణా తువిజాతా ఉరుక్షయా।
దక్షం దధాతే అపసమ్॥ 9

[80.2] మొదటి పిడవ) ఋక్కునందు సుస్పష్ట మానసిక తత్త్వార్థాభిప్రాయముగల 'దక్ష' శబ్దమునకు, సాయణుడు కేవలము 'బల మ'ని సామాన్యార్థమునే చెప్పును. ఈ ఋక్కునందే 'ఘృతాచీం' అను వాక్యములో వేదసంకేత పరిభాషలో నతి ప్రముఖమైన 'ఘృత' శబ్దము యొక్క గుణవాచక రూపము కన్పించుచున్నది. 'ధియం ఘృతాచీమ'ను వచన మత్యంతోత్కృష్ట భావమును వెల్లడించుచున్నది. ఈ ఋక్కునకు వాచ్యార్థము- (81) పవిత్రమైన బలము (నిర్మలమైన వివేకమని చెప్ప నగును) గల మిత్రుని మనశ్శత్రువులను ధ్వంసము చేయువాడు నుద్దీప్తావబోధమును సాధించువాడునగు వరుణు నా మంత్రింతును."

[81-1] ఈ రెండవ ఋక్కునందు 'ఋత' శబ్దము ముమ్మాఱావృత్తమైనది. వేదమం దాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచనమున కత్యంత ప్రధానములైన క్రతు. బృహచ్ఛబ్దములు రెండు నిందు ప్రయుక్తములైనవి. ఈ సందర్భమున 'క్రతు' శబ్దమునకు యజ్ఞకార్యమనిగాని, కల్పనా శక్తియని గాని (కార్యసాధక శక్తి) యర్థము చెప్ప వచ్చును. మొదటి యర్థమున కనుకూలముగ వేదమునం దింకొకచోట దీని కనురూప వాక్యమొకటి "యజ్ఞం బృహంత మాశాథే" యని యున్నది. అచ్చట, "మిత్రావరుణులు సత్యమువలన బృహద్యజ్ఞమందు తుష్టి చెందుతున్నార"ని, లేదా "బృహద్యజ్ఞము నధిగమించు చున్నార"ని యర్థము కావచ్చును. కాని, ప్రస్తుత సందర్భమున నాసామ్యము నిరాక్షేపము కాదు. ఏలనన నొకచోట కేవల యజ్ఞమును గూర్చియు, మఱొకచోట యజ్ఞ కార్యనిర్వహణ శక్తిని గూర్చియు, చెప్పినట్లు కన్పించుచున్నది. ప్రస్తుత మీ ఋక్కునకు వాచ్యార్థము, "సత్యముతో సత్యమును వృద్ధి చేయుచు సత్యమును స్పృశించుచు బృహత్కార్యమును లేదా మహత్తరమైన (అత్యంత సాధక యోగ్యమైన) శక్తి ననుభవించు చున్నారు. (లేదా పొందుచున్నారు)."

[81-2] తుదకు మూడవ (నవమము) ఋక్కులో మఱల 'దీక్ష' శబ్దము, 'కవి' శబ్దముతో ప్రయుక్తమై యున్నది. పూర్వ సూక్తములో ఋషి మధుచ్ఛందస్సే యీ శబ్దమును 'క్రతు' శబ్దముతో సమానముచేసి

ప్రయోగించినప్పుడు దీని యర్థమును గమనించితిమి. ఈ ఋక్కులో 'సత్య' భావముగూడ నిమిడియున్నది. 'ఉరుక్షయ' సమాసమునందు శబ్దమునకు 'విశాలము, విస్తృతము'ని యర్థము. ఇది సత్య చైతన్యమును, సత్య లోకమును వర్ణించు బృహచ్ఛబ్దమునకు పర్యాయపదము. ఇదియే యగ్నియొక్క స్వనివాసమని తెలిసికొని యున్నాము. అందువలన నీ ఋక్కునకు నేను చెప్పు వాచ్యార్థము- "ద్రష్టలు బహు జన్మలు గలవారు, విశాలమైన నివాసము గలవారు నైన మిత్రావరుణులు మన కొఱకు క్రతు నిర్వహణ శక్తిని (వివేకమును) వహించుచున్నారు."

[81-3] ప్రథమసూక్తములో సుస్థిరాధారముగా నేర్పడిన భావనా సరణియు, దానిలో నుదాహృతములైన పెక్కువిషయములు వెనువెంట నీ సూక్తమందీ ఘట్టములో స్పష్టముగా కన్పించుచున్నవి. కాని వాని యనుసంధానములు వేఱుగా నున్నవి. మఱియు, విమలవివేకవిన్యాసము, సంపన్నోజ్జ్వలావబోధము, ('ధియంఘృతాచీం'), యజ్ఞకార్యమునందు (అపస్) ఋతవ్యవహారము, మున్నగు(82)ఋషుల మహా సంకల్పముల నితోధికముగా ప్రకటితముగావించు ప్రత్యగ్రనిశ్చితార్థములు గూడ నీ ఘట్టమందు కన్పించుచున్నవి.

[82-1] ఈ త్రిచములో, 'దక్ష'శబ్దముయొక్క పే తాత్త్వికముగా కొంత సందిగ్ధముగ నున్నది. సాయణు డీశబ్దమునకు 'బలము'ను సామాన్యార్థమును చెప్పెను. ఈ శబ్దమునకు మూలముతో సహజమైన దశ్, దిశ్, దహ్ మున్నగు ధాతువులన్నియు తొలుత సమానముగా బలాత్కారమైన పీడనము, తన్మూలమున నేదో యొక సకమైనహింస, విశేషముగా విడగొట్టుట, నఱకుట, నొక్కుట, కొన్నితావులందు తగులబెట్టుట, యను నట్టి నానా విధములైన విశిష్టార్థములను తెలుపుచుండినవి, ప్రారంభదశయందాదిమ మానవుడు పుట్టుకతో తనకు సంక్రమించిన యీ భూమిమీద బలప్రయోగముతో సుస్థావర మేర్పఱచుకొనుట కుద్యుక్తుడైనయెడ నతనికి పరమాభీప్సితమైన ప్రాణాంతక హింసాకాండకు బలాత్కారభావమునకును సంబంధించిన శక్తిసముదాయమును సూచించు పెక్కుశబ్దముల మూలములందీ యర్థమే యుండెను. లౌకిక సంస్కృతమునందు

బల శబ్దార్థమునకును, గ్రీకు భాషయందలి 'బల్లో' (Ballo = నేను కొట్టుచున్నాను), 'బెలోస్. (Belos = ఆయుధము) మున్నగు శబ్దములకు నిట్టి మూలములే యుండెను. అందువలననే 'దక్ష' శబ్దమునకు 'బల' మను నర్థము చెప్పగలిగిరి.

[82-2] భాషా వికాసమునకు సంబంధించిన మనస్తత్వ మీ శబ్దార్థ మందున్న 'విచ్ఛేద' భావమే, తద్బలభావమునకు పూర్తి భిన్నమైన మఱొక భావపరంపరకు గూడ దారి తీసినది. మానవుడు తన మనోభావము లను వ్యక్తము గావించుటకు మాటలను సృష్టించినపుడా మనోవ్యాపారము లను తదనుగుణ భౌతిక కార్యరూపములతో ననుసంధింపజేసి గ్రహించుట సహజ సుగమ పద్ధతి. ఈ విధానమును బట్టి వివేచనా విచక్షణ భావ ములు విచ్ఛేద భావముతో సమన్వయమై మానవ బుద్ధికి గోచరించినవి. మొట్టమొదట నా మాటలు చాక్షుష వివేచనమున కనువర్తింపబడి క్రమ ముగా మానసిక కార్యవిభేదముల కనగా, విచక్షతకు, విచార పరిచ్ఛేద నమునకును వర్తింపబడినవి. ఇట్లే సంస్కృతములో 'విద్. ధాతువు 'తెలిసికొనుట' యను నర్థము నిచ్చుచున్నను, గ్రీకు, లాటిన్ భాషలలో నా ధాతువే 'చూచుట' యనునర్థమును బోధించుచున్నది. లౌకిక సంస్కృ తము నందు 'చూచుట' యను నర్థము నిచ్చుచున్న 'దృశ' ధాతువు యొక్క తొలి మూల భావము 'చించు, విఱచు, వేఱుచేయు' యని యుండెను. 'పశ' ధాతువునకు గూడ నిట్టి మూలమే కన్పించుచున్నది. "పిస్, పిష్, పిశ్" అను మూడు ధాతువుల పరిణామ చరిత్ర లీ విష యమును చక్కగా నవగతము గావించును. పిస్, పిష్, ధాతువులకు "హింసించు. గాయపఱచు, బలీయముగానుండ"ని యర్థములు. పిషధాతువు నకు "నొక్కు, చూర్ణముచేయు' యని గూడి నర్థములు కలవు. పిశ ధాతువునకు "రూపొందించు, ఆకృతి కల్పించు, నిర్మించు, అవయవిచ్ఛే దము చేయు" యని యర్థములు; ఈ యర్థములన్నియు "విడదీయుట, వేఱుపఱచుట, భాగించుట, విడివిడిగా నఱకుట. యను మూలభావములను [83] వెలువరించుచున్నవి. ఈ ధాతువులనుండి నిష్పన్నములైన 'పిశాచ' శబ్దము 'దయ్యమ'నియు, 'పిశున' శబ్దమొక చెంప 'కఠినము, క్రూరము,

దుష్టము, ద్రోహము, నింద', మున్నగు నర్థములను 'హింస' భావము నుండి గ్రహించి, మఱొక చెంప 'సూచించు, వెల్లడించు, ప్రదర్శించు, స్పష్టీకరించు' అను నర్థములను 'వివేచనా' భావమునుండి బోధించు చున్నవి. ఇటులనే సంస్కృతభాషలో 'కృ', 'కౄ' ధాతువులు 'హింసించు, విభజించు, విక్షేపించు' యను నర్థములను చెప్పుచుండ, గ్రీకు భాషలో 'కృణో' (Krino) యను రూపము 'చెరుగు, ఎన్నుకొను, నిర్ణయించు, నిశ్చయించు'ను నర్థములను బోధించు చున్నది. 'దక్ష' శబ్ద చరిత్ర గూడ నిట్టిదే. లాటిన్ భాషలో 'దోశియో' (Doceo) యనగా 'నేను బోధించుచున్నాను; సంస్కృతములో దశ్; గ్రీకుభాషలో 'దోకియో' (Dokeo) యనగా 'ఆలోచన, నిర్ణయము, లెక్కించు; 'దొకాజో', (Dokazo) యనగా 'నవలోకనము,అభిప్రాయము"; దీనికిసంబంధించిన ధాతువే 'దిశ్' అనగా 'నిరూపించు, బోధించు"; గ్రీకులో 'దేక్నూమి' (Deiknumi); 'దక్ష'తో దాదాపు సమానరూపమైన గ్రీకు 'దోక్ష' (Doxa) యనగా 'అభిప్రాయము, నిర్ణయము"; 'డెక్షియోస్' (Dexios) అనగా 'చతురత, నైపుణ్యము, కౌశలము, కుడిచేయి"; సంస్కృతములో 'దక్ష్' ధాతువునకు 'హింసించు, చంపు, సామర్థ్యముగలిగియుండు, శక్తిమత్' యనియు నర్థము లున్నవి: విశేషణవాచకముగ 'దక్ష' శబ్దమునకు, 'నిపుణమైన, చాతుర్యముగల, సామర్థ్యముగల, యోగ్యమగు, జాగ్రత్తగల, అప్రమత్తమైన", యని యర్థములు. 'దక్షిణ' శబ్దమునకు గ్రీకు 'డెక్షియోస్' (Dexios) లాగుననే 'నిపుణమైన, చతురమైన, కుడిచేయి' యని యర్థములున్నవి;నామవాచకమగు 'దక్ష' శబ్దమునకు, 'బలమ'ను నర్థముతో బాటు, హింసించు', భావమునుండి 'దుష్టత' యనియు, దాని సహజాతీయ పదముల వలెనే 'బోధనాశక్తి' లేక 'యోగ్యత' యను నర్థములనుగూడ నిచ్చుచున్నది; 'బుద్ధిగ్రహణము'ను నర్థము కలిగిన 'దశ' శబ్దముతో దీనిని పోల్చవచ్చును. ఈ నిరూపణ సంతటిని సమగ్రముగ పరిశీలించినయెడల నొకానొకప్పుడు, 'దక్ష' శబ్దమునకు 'వివేకము, వివేచనము, నిర్ధారణము, నిర్ణయము, విచక్షణాశక్తి' యను నర్థములుండెననియు, దాని మానసిక సామర్థ్య భావము భౌతిక సామర్థ్యభావమునుండి పరివర్తితమైనదిగాక.

యీ మానసిక విచక్షణా భావమునుండియే నిష్పన్నమైనదనియు, విశదమగును.

[83-1] అందువలన వేదమందు 'దక్ష' శబ్దమునకు సర్వసామాన్యముగ నున్న 'బల'మనియు, లేక మానసిక శక్తియనియు, విశేషించి 'బుద్ధి వివేచనా నిర్ధారణ సామర్థ్యము'నియు, మూడర్థములు చెప్పుటకు వీలున్నది. ప్రస్తుత సందర్భము నందేయర్థము సముచితమగునో విచారింతము. వేదమందు సర్వత్ర 'దక్ష', 'క్రతు' శబ్దములు సన్నిహితములుగా ప్రయుక్తములై యున్నవి; ఋషులు వానిని రెండింటిని మిళితము చేసి కాంక్షించిరి:- 'దక్షాయక్రత్వే'- అనగా, కేవలము సామర్థ్యముగాని, కార్యసాధక శక్తిగాని, కావచ్చును. అయినను, సర్వదా మానసిక వ్యాపారములకు సంబంధించిన సందర్భములందే యీ శబ్దము వాడబడినదను విషయమును గమనింపవలెను. మఱియు వేదమందు దక్షిణయను పేరుగల దేవతగూడ కన్పించుచున్నది. ఈమె దక్షునకు స్త్రీ రూపము కానగును. దక్షుడుగూడ పూర్వము దేవుడే; తరువాత పురాణములలో ప్రజాపతులలో నొకడుగా పేర్కొనబడెను. అంతియగాక 'దక్షిణ' శబ్దము జ్ఞానావభాసముతో కలిసియున్నది. అచ్చటచ్చట కాంతిప్రదము, దివ్య ప్రభాతము నైన యుషోదేవతగానే గుర్తింపబడినది. సత్యచైతన్య ఋతముల యొక్క చతుర్విధ ప్రభావములలో సుప్రసిద్ధములైన యిళా సరస్వతీ సరమలతోబాటు 'దక్షిణ' నాలుగవ దేవతగా నాకు గోచరమైనది. ఇళ సత్యదృష్టి, దర్శనము; సరస్వతి సత్య శ్రవణము ప్రచోదనము, దివ్యవాణి; సరమ దివ్య ప్రబోధము; దక్షిణ దివ్య విచక్షణా వివేకము. దీనిని బట్టి యిచ్చట 'దక్ష' శబ్దమునకు మనోమయమందు బుద్ధి వివేచనమునుగాని, సత్య (ఋత)మునందు దివ్యవివేచనా శక్తినిగాని, నిర్దేశించుచున్నదని నా యభిప్రాయము.

[84-1] ద్వితీయ సూక్తములోని మొదటి త్రిచము వాయుదేవతాకము. తరువాత త్రిచ మింద్రవాయుదేవతాకము. మనము పై నుదహరించి వివరించినది మూడవ త్రిచము, సూక్తాంతమునందున్నది. ఆధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచనములో నింద్రుడు మనశ్శక్తి సంకేత

మను విషయము మున్ముందు విశదము కాగలదు. దేహములో విషయ-గ్రాహకముల కింద్రియములను పేరీ యింద్ర నామము నుండియే నిష్పన్నమైనది. ఇంద్రుని స్వస్థానము స్వర్లోకము. స్వర్శబ్దమునకు సూర్యుడు లేక 'ప్రకాశించునది' యని యర్థము. సూర, సూర్యపదములు దీని సజాతీయములు. ఇది మూడవ వ్యాహృతి. వైదిక భువనములలో స్వర్లోక మనబడు మూడవలోకము నిదియే. త్రిపాదములందు విశిష్ట నిర్మల బుద్ధి తత్త్వమునకు (లేదా యా శక్తికి, నాధార కారణమునకు) సదృశము. బుద్ధి కూర్ధ్వోద్భూత ఋత ప్రకాశ సంకేతమే సూర్యుడు. మనోమయ చైతన్యములో నీ సూర్య తేజస్సును సూటిగా గ్రహించు నుపరితలమే స్వర్లోకము. మఱొకవైపు ప్రాణచైతన్యము లేక జీవశక్తి సర్వత్ర వాయుదేవునితో సంశ్లిష్టమైయున్నది. మానవదేహ కల్పనలో నింద్రాదికృత మానసిక శక్తుల కాధార భూతములైన యూర్జస్వల వ్యాపార సముదాయమును ప్రవర్తింపజేయున దీప్రాణశక్తి. ఈ రెండింటి సమ్మేళనము వలన రూపొంది వృద్ధి చెందుచున్నది మానవుని యథావిధ మనస్తత్వము. తరువాతి సూక్తములో సోమ స్వీకరణమునకు నీ యుభయ దేవతలను (ఇంద్రవాయువులను) కలసి రమ్మని ఋషి యాహ్వానించును. విజ్ఞానమయ సత్య చైతన్యమున (85) ఋతముఖముగా మనస్సులో ప్రసరించు దివ్యానందాపవర్గ ప్రమోదము యొక్క సంకేతమే సోమరస పానోన్మత్తమను సంగతి వేదమందెల్లడలను, విశేషించి నవమమండల శతాధిక సూక్తములందు విశదముగా నిరూపింప బడినది. ఈ నిర్వచనాంశములు సముచితములైన యెడల ప్రస్తుతము పరిశీలించుచున్న సూక్త మానసిక తత్త్వార్థాభిప్రాయము సులువుగా విదితమగును.

[85-1] చైతన్యములో (చేతథః) నింద్ర వాయువులు 'సోమ మధ్యస్రావముచే నుత్తేజితులగు చున్నారు;' అనగా మానవుని మనస్సులో కలిసి వ్యవహరించుచున్న మనఃప్రాణ శక్తు లూర్ధ్వ సత్య చైతన్యము నుండి యవతరించిన యా యమృతానందములకు, ప్రమోదయుతమైన యమర్త్యత్వమునకు ప్రబుద్ధులగుచున్నారు. మనః ప్రాణశక్తుల సంపూర్ణో

త్యేకము లోనికి వానిని గ్రహింతురు;(1-2-5) "చేతథః సుతానామ్ వాజినీ వసూ." ఇట్లవతరించిన యానందము మర్త్యునియందు సత్యామృత చైతన్యసిద్ధి కవసరమైన ప్రవృత్తిని సంస్థాపించును. ధీశక్తి సంయోగముతో నీ యపూర్వ ప్రవర్తనాభివృద్ధి పరిణామమును శీఘ్రముగా ప్రపూర్ణము గావించుట కింద్ర వాయువులా మంత్రితులగుచున్నారు. "ఆయాతం ఉపనిష్కృతమక్షు ధియా" (1-2-6) ఇంద్రవాయు మిథున సంకేతమైన సామాన్య మానవ మనస్తత్వమునకును, సత్య ఋత చైతన్యమునకును మధ్యస్థితమై యున్నదే ధీ శక్తి.

[85-2] ఈ దశయందు మిత్రావరుణులు రంగములోని కవతరింతురు. ఇదియే మనమిప్పుడు వ్యాఖ్యానించుచున్న ఘట్టమందు చిత్రితమైనది. ఈ యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థానుసంధానమే లేనియెడల, సూక్తములోని పూర్వ ఘట్టములకును చివరనున్న యీ త్రిచమునకు నున్న సుసాంగత్య సంబంధము కన్పింపదు. అట్టి సాంకేతిక సంబంధార్థమును గ్రహించితిమేని, యింద్ర వాయువులకు (పూర్వత్రిచములందా మంత్రితులు) మిత్రా వరుణలకు (ప్రస్తుత త్రిచములో నా మంత్రితులు) మధ్యనున్న యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ సంబంధము విశదమగును. నిగూఢార్థ సంధానముతో నివి రెండు నాచ్ఛాదనమునుండి వెలువడి ప్రసన్నమగును. యదార్థముగా నవి యొకదానిమీద నొకటి యాధారపడి యున్నవి. సూక్తములో ప్రథమ దశయందున్న త్రిచములో ప్రత్యేకముగ నా మంత్రింపబడిన వాయు సంకేతములైన ప్రాణశక్తుల ప్రథమ యోగ నిష్పత్తి వివరింపబడినది. అటుపిమ్మట (86) మానవాత్మలో ఋత చైతన్య ప్రవర్తనకై యింద్రవాయు మిథున సంకేతమైన కేవల మానుష మనస్తత్వనిష్పత్తి వివరింపబడినది. అంత్య త్రిచములో ధీశక్తి యొక్క పరిపూర్ణ సిద్ధికొఱకు, సత్యఋత ప్రవర్తనా సంవర్ధనముకొఱకు తత్పూర్వయోగ నిష్పత్తివలన తయారై యున్న మనస్తత్వము మీద ఋతకార్య ప్రభావము వర్ణింపబడినది. మానుష సహజ స్వభావ బుద్ధిలో నీ ఋత ప్రవృత్తిని కొనసాగించు నాలుగు సంకేత శక్తులలో మిత్రావరుణులిద్దరు.

[86-1] ఇట్లొక భావనాసరణి నుండి మఱొక భావనాసరణి కుపక్రమించునపు డారెండింటి మధ్య నన్వయ సంబంధమును సూచించుటకై, పూర్వ సరణిలోని చివరి వాక్యములందలి ప్రముఖ శబ్దము నొక దానిని తరువాతి సరణిలో నావృత్తి గావించుట వైదికశైలియొక్క ప్రత్యేక లక్షణము. దీనిని పునరుక్తి వ్యంగ్యమని చెప్పవచ్చును. ఋషు లందఱు నీ పద్ధతిని సామాన్యముగా నవలంబించినట్లు సూక్తములందు సర్వత్ర కన్పించుచున్నది. ప్రస్తుత ఘట్టమందట్టి సంయోజక శబ్దము 'ధీ'. 'ధీ' శబ్దమునకు సామాన్యార్థము బుద్ధి, భావన 'ధీ' శబ్దమునకు 'మతి' శబ్దమునకు వ్యత్యాసమున్నది. మతి శబ్దార్థము సామాన్య మనస్తత్త్వము; మానసిక వ్యాపారము; కొన్ని సందర్భములందు సాధారణ మనోభావన; మఱికొన్ని సందర్భములలో మానసికానుభూతి. సంవేదనము; ఇంకకొన్ని తావులందు పూర్ణ మానసిక సంస్థితి. 'ధీ' శబ్దార్థము, విశేష శేముషి; కల్పనా విచార యుక్తమైన బుద్ధి; ఉత్కృష్ట ప్రజ్ఞ; ఇది మేధస్సుగా ప్రవర్తించుచు, ననుభవముల నన్నిటిని గ్రహించి తనలో నిముడ్చుకొనును; అన్ని విషయములను దృఢముగా నిర్ధారణచేసి యాయా విషయములను తత్తద్యోగ్య స్థానములందు సంస్థాపించును; 'ధీ' ధాతువునకు, గ్రహించు, సంస్థాపించు, అను నర్థములున్నవి. తఱచుగా నా శబ్దము శేముషీ వ్యాపారమును, వ్యక్త భావనలను, విశేషమైన ప్రత్యేక భావనను, సూచించును. ఈ ధీ శక్తితో ('నిష్కృతంధియా') నూర్జస్వల మనస్తత్త్వమును పరిపూర్ణముగ సిద్ధము గావించుటకు ఋషి యింద్ర వాయువుల నామంత్రించును. కాని, మానుష బుద్ధికి ఋత చైతన్యముతో స్వేచ్ఛా సంసర్గ సామర్థ్యము కలుగుటకు పూర్వ మా ప్రవృత్తి సాధనమైన ధీ శక్తి నిర్మల సంపన్న భావనను సాధించుటకు సత్యఋత శక్తులగు మిత్రావరుణు లామంత్రింప బడుచున్నారు. ('ధియం ఘృతాచీం సాధంతా')

[86-2] వేదమందు 'ఘృత' శబ్దము దాని విశేషణ రూపమందిచ్చుటనే మొదటిసారి ప్రయుక్తమైనది. దీనిని యుత్కృష్ట బుద్ధికి పర్యాయమైన వైదిక 'ధీ' శబ్దమునకు విశేషణముగా ప్రయోగించుట గమనింప

వలసిన విషయము (87) ఇతర ఘట్టములలో గూడ సర్వదా యీ శబ్దమును 'మనస్', 'మనీషా' యను శబ్దములతో నన్వయించియో, లేదా శేముషీ ప్రవృత్తుల యవగాహనా సందర్భములలోనో, ప్రయోగించినట్లు కన్పించుచున్నది. 'ఘృ' ధాతు వగ్నియొక్కగాని, నిదాఘసూర్యుని యొక్కగాని, యుజ్జ్వల ప్రకాశమును, లేదా తీక్షణ తపనమును నిర్దేశించును. దానికి 'చల్లు, చిలుకరించు ప్రోక్షించు, అభిషేకించు' అను నర్థములు గూడ నున్నవి. దీనిని గ్రీకు 'ఖ్రియో' (Chrio) శబ్దముతో పోల్చవచ్చును. సామాన్యముగ నేదైన నిర్మల ద్రవమును, విశేషించి తళతళ మెఱయుచుండు చిక్కని ద్రవమును నిర్దేశించును. ఇట్లు రెండు రకములైన యర్థములను చెప్పగలిగిన సామర్థ్యముతో సందిగ్ధముగ నున్నందుననే ఋషులీ శబ్దమునొక చెంప బాహ్య యజ్ఞ కార్యములో నాహుతి గావించు నేతిని నిర్దేశించుచు మఱొకచెంప నాంతరంగిక యజ్ఞములో తేజోమయమైన బోధనయొక్క సారాధారమగు ధీశక్తియొక్క యుజ్జ్వల స్థితిని, లేదా ధీశక్తి ప్రవృత్తిని నిర్దేశించుటకు నుపయోగించిరి. అందువలన 'ధియం ఘృతాచీం' అన్నప్పుడు 'వైభవోజ్జ్వల బుద్ధి ప్రవర్తనా సమృద్ధమైన మేధస్స'ని యర్థము చెప్పవచ్చును.

[87-1] ఈ పరిపూర్ణ బుద్ధి వైభవ సాధనకు తోడ్పడు దేవతలు మిత్రావరుణులు. వీరిని విభిన్న విశేషణములతో విశిష్టము గావించిరి. మిత్రుడు 'పూతదక్షుడు' అనగా, నిర్మల వివేక విచక్షణ గలవాడు; వరుణుడు రిశాదసుడు. అనగా, బాధగలిగించు శత్రువులను ధ్వంసము చేయువాడు. వేదమందు ఋషులు కేవలాలంకార విశేషణములు వాడరు. ఋక్కులోని ప్రతిశబ్దమూ వాక్యమందలి భావముతో సుసంగతాన్వయము కలిగి యేదోయొక విశేషార్థమును బోధించును. మేధస్సు సత్య ఋతచైతన్యమున కుజ్జ్వల స్వచ్ఛ దర్పణముగా పరిణమించుటకు రెండు చిక్కులున్నవి. మొదటిది: సత్యమును సంకులము గావింపగలది; సామాన్య మేధస్సుయొక్క వివేచనా విచక్షణ శక్తిలో నుండు మోహ కలుషిత దోషములు. రెండవది: ఋతానుష్ఠాన సంపూర్ణతను విచ్ఛేదము గావించు నల్ప విషయక సంకుచిత చరితము; లేదా, సత్యప్రబోధాన్వయ

మేళనములను విఘటితము గావించి దానియందలి విషయములను స్వ్యానా నృతములుగా జేసి ఋత ప్రవృద్ధి కడ్డుపడు పెక్కు కారణ శక్తులు. వేదమందు సత్యఋత చైతన్యమునుండి యవతరించి త్రిభువనముల మేళ నమును మానవునియందు పరిపూర్ణ పరిణామము గావించి యూర్ధ్వ సత్యానందామృతత్వములను మనః ప్రాణదేహము లందు సుస్థిరముగా నిర్మించు విశ్వశక్తులకు సంకేతములుగా దేవతలను పేర్కొనినట్లే, యాలక్ష్యోద్దేశములను నిరోధించు ప్రతిబంధక శక్తులకు సంకేతములుగా, దస్యులను, వృత్రులు మున్నగు దేవశత్రువులను పేర్కొనిరి. దేవతలు మానవాత్మ యందు గావించు పురోభివృద్ధిని విచ్ఛిన్నము చేయువారు, నిగ్రహించువారు, కాదు లేదనువారే (88) వృత్రాదిదస్యులు. వేదమందు సర్వత్ర వరుణుని నిర్మల మహత్తర శక్తిగా వర్ణించిరి. ఆ వరుణుడు మానవాత్మయందు సత్యఋత చైతన్యములతో సాక్షాత్కరించినప్పుడు దానికడ్డు తగులునట్టి విచ్ఛేదక శక్తులు మానుష సహజ స్వభావములో పాప దోషములను తలపెట్టు చుండును. వరుణ దేవుని స్పర్శవలన నా దుశ్శక్తులన్నియు ధ్వంసమగును. అందువలన ఋషి వరుణుని రిశాదసు డని వర్ణించుచున్నాడు. ఆ వాక్యమునకు "అభివృద్ధిని నిరోధించు శక్తులను పరిహరించు వాడ'ని తాత్పర్యము. వరుణునితోపాటు మానవాత్మాధ్యాత్మి కాభివృద్ధికి సహకరించు మఱొక తేజశ్శక్తి 'మిత్రుడు'. అతడు మయస్సు నకు, నానందాపవరమునకును మూలములగు ప్రేమప్రమోదమేళనముల కధిష్ఠాత. మిత్ర ధర్మ ప్రవృత్తిలో వరుణ పవిత్రత మేళవించినప్పుడు మానుష వివేచనా జ్ఞానము పునీతమై ప్రకాశించి బుద్ధియందలి యసంగత మోహ సంకులమును నివారించి భాసురశక్తి సంపన్నమైన ధిషణయొక్క ఋజు వర్తనమును సుప్రతిష్ఠితము గావించును.

[88-1] ఈ ప్రవృద్ధి పరిణామము వలన మానవ మనస్తత్త్వ ములో సత్య చైతన్యమనగా, ఋతప్రవృత్తి గలుగుచున్నది. ఈ ఋతము వలన (ఋతేన) మానవాత్మలో సత్యకార్యము వృద్ధియై (ఋతవృధా). మానవాత్మ యా సత్యము నుపగమించి ('స్పృశించి'), మనోమయ చైతన్యము సత్యచైతన్యమును పొందును. (ఋతస్పృశా). అట్టి యెడ

మానవాత్మ యందవతరించిన మిత్రావరుణులు బృహత్తర సాధన సంకల్పశక్తి ప్రయోజన ప్రమోదమును పొందుదురు. ('క్రతుం బృహంతం ఆశాథే'). అంతర్యజ్ఞమందు క్రతు సంకల్పశక్తియే ప్రముఖ సాధనమైనను, మొట్టమొదట నా సంకల్పశక్తి ఋత ప్రవృత్తి మేళనము పొంది పరిశుద్ధ వివేక విచక్షణోపదేశకము కావలసియున్నది. ఆ సంకల్పశక్తి బహ్వాత్సత్యచైతన్యము లోనికి చొచ్చినకొలది యదిగూడ ననంత బృహత్తై నిరవధిక దృక్పథము చెంది, కార్య సాఫల్యమును పొంది, భౌతిక ప్రవృత్త్యవరోధ ప్రతి బంధములనుండి విముక్తి పడయును. అప్పుడది పరిమితములైన గోడలు, మున్నగు నిరోధములులేని మహత్తునందు (ఉరౌ అనిబాధే) వర్తింపవొడగును.

[88-2] బుద్ధిని పరివర్తించు సత్యజ్యోతి 'ధియం ఘృతాచీం') ప్రబుద్ధమై సాధన సామర్థ్యముతో సంకల్పక చిత్తమందు ప్రవర్తించు ఋతశక్తి (కృతం బృహంతం) వైదిక ఋషులకు తమ యంతర్యజ్ఞమందవశ్యం భావులగు తేజశ్శక్తులు. వారి తేజశ్శక్తులను సాధించుకొనుటనే యీ సూక్తమునందు వివరించిరి తత్ఫలితముగ మిత్రావరుణుల ఋత ప్రవర్తన మీ సూక్తమందు చివరి ఋక్కులో ప్రదర్శింపబడినది. (89) "కవి తువి జాతా ఉరుక్షయా"—ఈవాక్యమందు 'కవి' యనగా సత్య చైతన్యఋత సంపన్నతను పొంది, దానిదృష్టి ప్రచోదనము, ప్రబోధము, వివేచనముల నుపయోగించు వాడని తెలిసికొనినాము. ఇక 'తువిజాతా' యను వాక్యార్థమును పరిశీలింతము. దీనికి "పెక్కు పుట్టుకలు గలవాడ"ని వాచ్యార్థము; 'తువి' శబ్దమున కాదిలో 'బలము, శక్తి,' యను నర్థములున్నను, ఫ్రెంచి (French) భాషలో 'ఫోర్స్' (Force) అను పదము లాగుననే యీ 'తువి' శబ్దము "అనేక సంఖ్యగల" యను నర్థమునందు ప్రయుక్తమయ్యెను. కాని వేదమందు సర్వత్ర 'దేవతల పుట్టుక' యనగా దేవతల యవతరణమనియే ఋషుల భావము. అందువలన నీ సందర్భమందు, 'తువిజాతా' యను సమస్త పదమునకు ననంఖ్యావతారములు, రూప బాహుళ్య మనగా "నానాకార్య రూపములందు"ని తాత్పర్యము. 'ఉరుక్షయా' అనువాక్యమునకు "మహత్తు

నందు వసించు"ని యర్థము. ఈ భావము వేద సూక్తములలో తఱచు కన్పించుచున్నది. 'ఉరు'నగా బృహత్తు, మహత్తు. ఇది సత్యచైతన్యము యొక్క యనంత స్వైరతను నిర్దేశించుచున్నది. బృహదృత మందాసీనమై విజ్ఞానమయ చైతన్య ప్రభావములను వినియోగించుచు నానారూప సమృద్ధముగా మానవాత్మయందు విస్తృత సుశ్రావ్య శుద్ధానంద ప్రతిభలను సాక్షాత్కరించుట యీ ఋత ప్రవర్తనా ప్రవృద్ధి ఫలితము.

[89-1] సత్యశక్తులు సాక్షాత్కార ప్రవృత్తులయందు జ్ఞాన వివేచనమున కాధారముగానుండి దానిని దృఢము గావించును. ('దక్షం దధాతే అపసం') అట్లు జ్ఞాన వివేచన మాధారితమై పునీతమై సత్యార్థమందు ఋత శక్తిగా వ్యవహరించి మానవుని చిత్తమును, భావనలను, మనః ప్రవర్తనలను, కార్య ఫలితములను దోష భ్రాంతులనుండి విముక్తి గావించును. తన్మూలమున నింద్ర వాయువుల ప్రవృత్తి పరిపూర్ణత నెందును.

[89-2] ఈ సూక్తమునందలి ఋక్కులకు నేను చేసిన వ్యాఖ్యానము సరియైనదని దృఢముగావించుటకు నాలుగవ మండలములోని యొక ఋక్కు నుదహరింపవచ్చును. ఇది యగ్ని నుద్దేశించి వామదేవఋషి ప్రోక్తము:

[4-10-2] "అధా హ్యగ్నే క్రతోర్భద్రస్య దక్షస్య సాధోః ।
రథీ రృతస్య బృహతో బభూథ" ॥

"ఓ యగ్నీ! అప్పుడు వివేచనమును, పరిపూర్ణముగావించు బృహత్సత్యమైన యానందచిత్తమునకు, నీవు సారథి వైతివి గదా!" అని ఆ ఋక్కు [90] తాత్పర్యము సత్యచైతన్య (ఋత) స్వభావమైన యానందాపవర్గ స్థితియందు కల్యాణమును (భద్రమును) కలిగించు క్రియానంకల్ప చిత్తము, 'కవిక్రతు' వను ప్రథమమండలాంతర్గత ప్రథమ సూక్త

మందలి భావమే యిందు కనిపించుచున్నది. ఈ ఋక్కునందున్న 'దక్ష స్యసాధోః' అను వాక్యము ద్వితీయ సూక్తమందలి 'దక్షం అపసం' (అనగా మానవుని యంతరంగ యజ్ఞ కార్య పూర్ణసిద్ధి నొనగూర్చు వివేచనాజ్ఞానము) అను వాక్యమందలి భావమునే మఱొక విధముగా ప్రకటించుచున్నది. చిత్తవివేకము, క్రతుదక్షత యను రెండు తేజశ్శక్తికి కల్ప క్రియల పూర్ణసిద్ధియే బృహత్సత్యమని భావము. ఈలాగుననే వేదమందెల్లెడలను, పదేపదే సమానభావములను, భావముల పరస్పర సామ్యసంపర్కములను, వైదిక సంకేత పరిభాష నొకే రీతిగా ప్రయోగించి పలువురు ఋషులు వేర్వేఱు సందర్భములలో నుద్ఘాటించినందున సూక్తముల పరస్పర ప్రమాణములు సుదృఢమై యున్నవి. దీనిని బట్టి "కవి, క్రతు, దక్ష, భద్రం, ఋతం," మున్నగు వైదిక స్థిర పరిభాషా శబ్దములను విశిష్టార్థములతో ప్రయోగించిరను సిద్ధాంతము రూఢి యగుచున్నది. అసంఖ్యాకఋషులు కొన్నివేలసంవత్సరముల తరబడి శిష్యసంతతి పారంపర్యముగా నీ సూక్తములను రచించు, పఠించుచు. నధ్యయనము చేయుచుండినందువలన నీ సాహిత్య మీ రీతిగా సాధ్యమగుట కవశ్య మీ సంకేత పరిభాషకొక ప్రామాణిక సిద్ధాంతము స్థిరమై యేర్పడి యుండవలెను. కాదేని ఋక్సంహితామూలాగ్రము ప్రత్యక్ష ప్రమాణముగా గోచరించుచున్న యాధ్యాత్మిక మానసికతత్త్వార్థ మంతయు నస్థిరములు, నిరర్థకములు నసంగతములే యగును. సూక్తములమధ్య సర్వత్ర ప్రత్యక్షమగుచున్న పరస్పర సంబంధములు నిర్హేతుకములనియు కాకతాళీయముగ నేర్పడినవనియు, నైరాశ్యములనియు చెప్పవలసివచ్చును.

[90-1] ప్రథమసూక్త ప్రసంగము ననుసరించియే ద్వితీయ సూక్తములోని భావములు నిర్దేశితములైనవని స్పష్టముగా కన్పించుచున్నది. మానవుని యాంతరంగిక మనస్తత్త్వము క్రమముగా దాని పరిణతాశయము, ప్రపూర్ణసిద్ధి స్వరూపమునగు విజ్ఞానమయచైతన్యము లేక సత్యలోకమున కభిముఖముగా పురోగమించుచున్నదను వైదిక మతము మీదనే యిదంతయు నాధారపడి యున్నదని రూఢి యగుచున్నది. ప్రథమ

సూక్తమం దిదియే యజ్ఞోద్దేశమనియు, యజ్ఞపురోహితుడైన యగ్ని యొక్క ప్రత్యేక ధర్మమనియు, చెప్పబడినది. ద్వితీయసూక్తమందు దీని కవసరమైనట్లు సామాన్య మానవ మనస్తత్త్వమును సన్నద్ధము గావించు పద్ధతి నిర్దేశింపబడినది. ఈ కార్య మింద్రవాయువులచేతను, మిత్రావరుణులచేతను, సోపానక్రమముగా బృహత్సత్యానంద ప్రభావము వలన కొనసాగునని విధింపబడినది.

[90-2] ఈ పురోభివృద్ధి రెండు ప్రకరణములలో సిద్ధించునట్లు చిత్రితమైయున్నది. మానవుని యాంతరంగికాత్మయందు కవిక్రతువైన యగ్ని పౌరోహిత్యముతో సత్యానందామృతత్వము లవతరించి సాక్షాత్కరించుట మొదటి ప్రకరణము. అటుపిమ్మట మానవుని యంతరంగ యజ్ఞఫలితముగా నా సత్యానందామృతత్వము వృద్ధిచెంది తన్మూలమున మానవుని మనఃప్రాణదేహములు దివ్యత్వము చెందుట రెండవ ప్రకరణము. దరిదాపుగా ఋగ్వేదమందంతట నీ ప్రకరణ ద్వయమే యనేక రూపములతో నివర్తింపబడి యున్నది.

---///---

అశ్వినీ దేవతలు - ఇంద్రుడు - విశ్వేదేవతలు.

[91-1] ప్రథమమండలములోని మూడవసూక్తము సోమయజ్ఞపరముగా మధుచ్ఛందఃప్రోక్తమైనది. రెండవసూక్తములాగుననే యిదియు త్రిచములుగా కూర్పబడినది. మొదటి త్రిచమున కశ్వినులు, రెండవ త్రిచమున కింద్రుడు, మూడవత్రిచమునకు విశ్వేదేవతలు, నాలుగవ త్రిచమునకు సరస్వతి దేవతలు. ఈ సూక్తాంత త్రిచమునందున్న సరస్వతీ స్తోత్రము సందేహమున కీషణ్మాత్రముగూడ తావులేనట్లు విశిష్టాధ్యాత్మిక మానసికతత్త్వార్థభావమును స్పష్టముగా ప్రకటించి పూర్వఘట్టముల కన్నిటి కన్న నత్యంత ప్రస్ఫుటముగా వేదరహస్యార్థమును వెల్లడించుచున్నది.

[91-2] ఈ సూక్తమందలి ఋక్కులన్నియు మానసిక తత్త్వార్థ భావములతో నిండియున్నవి. బుద్ధివికాసము దాని యంతిమోజ్జ్వలదీప్తి, చేతనాప్రవృత్తి దాని యంత్య సకలసాధక పరమ పరాక్రమములు, ప్రమోదము దాని యత్యంతోత్కృష్టాధ్యాత్మికానందములు మూడును మానవాత్మయొక్క పరమార్థములని యెఱిగి వైదిక ఋషులు వీని మూలములను, పరస్పర సంబంధములను, శోధించి యా మూడింటి మధ్య స్థిరముగా సంపూర్ణ సుశ్రావ్య సమ్మేళనమును తెలిసికొని యా విజ్ఞానము నీ సూక్తములో భద్రము గావించినట్లు విదిత మగుచున్నది. మానవునియొక్క సామాన్యేంద్రియానుభూతప్రమోద స్థానమున దివ్యానందపూరణమే సోమరసపానోన్మత్తతచే నిగూఢమైయున్న వైదిక సంకేతము. మన మానసిక శేముషీ వ్యాపారములను దివ్యములుగా జేయుటవలననే మానుష ప్రమోద మీ రీతిగా మార్పు చెందును. ఇది వృద్ధిజెందిన కొలది దీనికి కారణభూతమైన యోగగమనము యథాతథముగా పరిపూర్ణత నొందును. గవాశ్వ సోమములను మూడింటిని మానవుడు యజ్ఞమందు సమర్పింపవలెను. గవ్య ఘృతసమర్పణము, గోమేధము, అశ్వమేధము, సోమార్పణము - ఇవి మానవుడు చేయవలసిన యజ్ఞముయొక్క ప్రధాన రూపములు. వీనికన్న

తక్కువ ప్రాధాన్యముగల పిండప్రదానము లన్న సంకేతమైన భౌతిక దేహ కార్య సమర్పణము.

[92-1] ఈ సూక్త మశ్వినుల నామంత్రించు త్రిచముతో మొదలగును.

1-3- "అశ్వినా యజ్వరీ రిషో ద్రవత్పాణీ శుభస్పతీ।
పురు భుజా చనస్యతమ్॥ 1.
అశ్వినాపురుదంససానరాశవీరయాధియా।
ధిష్ణ్యావనతంగిరః॥ 2.
దస్రా యవాకనః సుతా నాసత్యావృక్తబర్హిషః।
ఆయాతం రుద్రవర్తనీ॥" 3.

ఈ యశ్వినులు గుఱ్ఱములపై స్వారి చేయువారు, మధ్యధరా సముద్రప్రాంతీయుల ప్రాచీన పురాణ కాల్పనిక కవల సోదరులు కాస్టరు పాలిడ్యూససులు (Castor, Polydecuces) కావచ్చునని యూహింపవగును. నానా దేశ దేవతా సాదృశ్యతత్త్వజ్ఞు లీ దేవతాయుగ్మమును గగన మండలములోని రెండు సన్నిహిత తారలని భావించిరి. అగమ్యమైన కాల ఖాంతరములవలన నితర తారాగణములకన్న నీ రెంటింటికి నాద్యమతమున విశేషపూజార్హత యదృష్టవశమున సంభవించెనని వారి యభిప్రాయము. ప్రస్తుతము పరిశీలించుచున్న సూక్తములో నీ దేవతల నెట్లు చిత్రించిరో చూతము. మొదట వారిని 'ద్రవత్పాణీ శుభస్పతీ పురుభుజా' యని వర్ణించిరి. 'ద్రవత్పాణీ' యనగా త్వరితపాదులు, వేగముగా పరుగులిడునట్టి పాదములుగలవారు; 'శుభస్పతీ' యనగా సుఖపురుషులు, మంగళాధిపతులు; 'పురుభుజా' యనగా నత్యంత ప్రమోదభరితులు; అని వ్యాఖ్యార్థము చెప్పవచును. 'శుభ' శబ్దమునకు, రత్న, చంద్ర శబ్దములకు వలెనే కాంతి, ప్రకాశమని గాని, సుఖము, ప్రమోద మనిగాని రెండు రకములైన యర్థములు చెప్పుటకు వీలున్నది. అయిన నీ ఘట్టములో నీ మాట 'పురుభుజా' (అత్యధికముగా ననుభవించి) యను విశేషణ

వాక్యముతోను 'చనస్వతం' (ప్రమోదముచెందు) అనుక్రియావాచకము తోను కలిసి యున్నందున నా 'శుభ' శబ్దమునకు తప్పని సరిగా 'ఆనందము, ప్రహర్షము, కుశలము, కల్యాణము' అను నట్టి యర్థములనే చెప్పదగును.

[92-2] ఇంక నీ దేవతాద్వయము నశ్వినులని పేర్కొనిరి. వేదమందీ దేవతలు గుఱ్ఱముమీద స్వారి చేయువారని చెప్పి తృప్తి చెందలేము. అశ్వినులనగా దివ్యాత్మలు, నానా కార్య సాధకులు, భావధారకులు; ఈ మంత్రములోని 'పురుదంససా నరాశవీరయా ధియాధిష్ణ్యా' అను వాక్యములను బట్టి, వారు వీర్యవంత మైన శేముషిగలవారని చెప్పవలసి యున్నది. వేదమందు 'నృ' శబ్దము మానవులకు, దేవతలకును సమానముగా వాడబడి యున్నది. అందువలన నా శబ్దమునకు మర్త్య మానవుడు మాత్రమే యర్థమని తలంపరాదు. భాషాప్రారంభదశయందీ 'నృ' శబ్దమునకు 'బలీయమైన', కార్యోత్సాహముగల' యను నర్థము లుండెననియు, తరువాత 'పురుషుడ'నియు, తదనంతరము పురుష దేవతల కభి ముఖముగా వారి వారి శక్తి స్వరూపిణులగు స్త్రీ దేవతలను (గ్నాః, కార్యనిర్వాహక దేవతాత్మలను) ప్రత్యేకించి నిర్దేశించు నప్పుడా పుందేవతలను సూచించుటకు వాడబడెననియు నా యభిప్రాయము. ఋషుల మనంబులందు 'నృ' శబ్దమున కింకను దాని పూర్వ ప్రాచీన భావమే స్ఫురించుచుండెననుటను, నృమ్ణ = బలము, నృతమా, నృణం = దివ్య శక్తులందతి బలిష్ఠమైనది, మున్నగు శబ్ద ప్రయోగముల వలన విశదమగుచున్నది. 'శవశ్శ'బ్దము, దాని విశేషణ వాచక రూపము 'శవీర' శబ్దము, శక్తి భావమును తెలుపుచున్నను విశేషముగా సర్వత్ర నామాట 'జ్వాల, ప్రకాశమ'ను భావముతో కలిసియున్నది. అందువలన 'ధీ' శబ్దమున కిచ్చట 'శవీర' శబ్దమత్యంత సముచిత విశేషణమై, 'ఉజ్జ్వల ప్రతిభతో నిండియున్న బోధమ'ను తాత్పర్యము నొసంగుచున్నది. ధిషణా శబ్ద సంబంధమైన 'ధిష్ణ్య' శబ్దమునకు సాయణుడు 'బుద్ధిమంతు'లని యర్థము చెప్పుచున్నాడు.

[92-3] ఇంతేగాక యశ్వినులను "దస్రా నాసత్యా రుద్రవర్తనీ" అని వర్ణించిరి. కార్యఫల సాధకులు, గమనశక్తులు, (93) ప్రచండ వేగముతో నడచువారని దాని తాత్పర్యము. వైదిక విశేషణములగు

'దస్ర, దస్మ' శబ్దములకు, సాయణుడు వైలక్ష్యముగా నవసరమును బట్టి, తనకు తోచినట్లు 'ధ్వంసము గావించు. అందమైన, సమృద్ధమైన' అని పెక్కు రకములైన యర్థములను చెప్పెను. 'దస్' ధాతువునకున్న 'ఛేదించు భేదించు' భావములనుండి నిష్పన్నములైన 'ధ్వంసము గావించు, దానముచేయు' అను రెండర్థములతోగాక, 'ఈక్షించు, దర్శించు, చూచు' అను భావములనుండి సాయణుడు సాధించిన, 'దర్శనీయ (అందమైన) యను నర్థముతోను గాక, రెండవ ఋక్కునందలి 'పురు దంససా' యను వాక్యములో నున్నట్లు, 'చేయు. చరించు, రూపుదాల్చు, సాధించు' అను నర్థములతోనే యా శబ్దమును నేను సర్వత్ర నన్వయింతును. 'నాసత్యా'యను వాక్యమును కొందఱు అపత్య వాచకముగా ('పితృ ప్రాప్తినామ') నిర్వచింతురు. ప్రాచీన వైయాకరణులు కుశాగ్రబుద్ధితో నీ వాక్యమునకు 'సత్యమైన, అసత్యముకాని' యను నర్థమును సాధింతురు. కాని నేనా మాటకు 'నస్' (కదలు, దగ్గరకువచ్చు) ధాతువును బట్టి, యర్థము చెప్పుదును. అశ్వినులు గుఱ్ఱముమీద స్వారిచేయు వర్ణనను బట్టియు, తఱచు వారిని వేగముగా చరించువారు, ప్రచండ వేగముగల వారని చిత్రించుటను బట్టియు, వారు గమనభావమునకు సంబంధించిన వారను విషయ మీ సందర్భమున స్మరణ యోగ్యమై యున్నది. గ్రీకు లాటిన్ పురాణ కాల్పనిక గాథలలో కాస్టరు పోలక్సులు (Castor and Pollux) ప్రచండ వాతములనుండి, నౌకా వినాశములనుండి రక్షించు వారని చెప్పబడియున్నది. ఋగ్వేదమందు గూడ, నశ్వినులు ఋషులను సముద్రముమీద నావలలో లాగున సురక్షితముగ భరించువారనియు, ఋషులు సముద్రములో మునిగి పోకుండ కాపాడువారనియు వర్ణింపబడి యున్నారు. అందువలన నాదేవతలు యజ్ఞయాత్రకును మానవాత్మయొక్క పురోగమనమను సముద్ర యానమునకు నధీశ్వరులని గాని రక్షణ శక్తులని గాని చెప్పవచ్చును. ఆధునిక పండితులు 'రుద్రవర్తనీ' యను వాక్యమున కెఱ్ఱని మార్గముగల యను నర్థము చెప్పి, యీ విశేషణమునక్షత్రములకు చక్కగా వర్తించునని మెప్పించుచు, దీనికి సాదృశ్యముగా 'హిరణ్యవర్తని' (బంగారు రంగుగల, లేదా బంగారమువలె ప్రకాశించు

మార్గముగల) యను వాక్యము నుదహరించు చున్నారు. 'రుద్ర' శబ్దమున కొకప్పుడు, 'రుష్, రుశ్' ధాతువులనుండి నిష్పన్నమైన 'రుధిర' (రక్తము, ఎఱుపురంగు), లాటిన్ 'రూబెర్' (Ruber), రూటిలస్ (Rutilus), రూఫస్ (Rufus) శబ్దములకువలెనే, 'ఎఱ్ఱని' యను నర్థముండె ననుట నిజమే. పృథివీ వ్యోమములకు వేదమందు వాడబడిన 'రోదసి'యను శబ్దముగూడ, బహుశః 'రజస్, రోచనా' మున్నగు తత్పర్యాయ శబ్దముల లాగుననే 'ప్రకాశించు' అను నర్థము కలిగి యుండ నోపును. అన్యత్ర, యీ పద సముదాయములలోను, వాని నిష్పన్న ధాతువులలోను సర్వ సామాన్యముగా 'హింస, దౌర్జన్య బలాత్కార' భావములు గర్భితములై యున్నవి. అందువలన, 'రుద్ర' శబ్దమున కెఱుపను నర్థముతోబాటు 'ఉచ్చండ, భీకరమైన' యను నర్థములుగూడ సముచితములే యగును. అశ్వినులిద్దఱు (94) సూర్యజ్వాల దీప్తి శక్తులైనందున వారు హిరణ్యవర్తనులే గాక రుద్ర వర్తనులుగూడ నగుచున్నారు. ఒక దశలో వారి గమనము ప్రకాశవంతమై బంగారువర్ణము గలదై యుండును. మఱొకదశలో వారిగమనము ప్రచండముగ నుండును. (5-75-3) ఒకానొక ఋక్కునందొకే వాక్యమున నీ రెండు విశేషణములను కలిపి 'రుద్రా హిరణ్యవర్తనీ' యని ప్రయోగించిరి. అట్టియెడ దాని యర్థము 'ప్రచండులై దీప్తి మార్గమున నడుచువార'ని యగునేగాని, యశ్వినులు నక్షత్రములని చెప్పి యవి యెట్టివైనను వాని గమనము బంగారు వన్నెగలదని యని యర్థము చెప్పుట యసంగతముగను ననుచితముగ నుండును.

[94-1] అట్టియెడ నీ త్రిచములో వర్ణింపబడిన యశ్వినులు గగన మండలములో నున్న నక్షత్రయుగళమే యైన యెడల వారికి వేదమందపారముగా నాపాదించిన యత్యంతాపూర్వాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ ధర్మ పరంపర యంతయు వింతగానే కన్పించును. గ్రీకు దేవతా తత్త్వములో కన్పించు భౌతికమూల మొకప్పుడు వీరికి నుండెనని భావించి నప్పటికిని, వేదకాలము నాటికే ఋషుల మనంబులందు వీరి యా నక్షత్రతత్త్వమెప్పుడో యంతరించెనని రూఢియగు చున్నది. గ్రీసులో నుషోదేవతయైన 'ఎథీనీకి' (Athene) లాగుననే యీ దేవతాద్వయమునకు గూడ మానసిక తత్త్వార్థగుణ ధర్మములు సంక్రమించినవి. అశ్విను

లక్ష్యారోహకులు. అశ్వము శక్తికి, విశేషించి ప్రాణ శక్తికిని, యూర్జస్వల బలమునకు ననగా ప్రాణమయ చైతన్య శక్తికి సంకేతమని విదితమైనది. వారిద్దఱును సరి సామానులైన ప్రమోద దేవతలు; సోమ పిపాసులు; భిషగ్వరులు; వృద్ధాప్యమును పోగొట్టి పునర్యౌవనమును ప్రసాదించు వారు; వ్యాధులను రూపుమాపి యాయురారోగ్యముల నొసంగు వారు; వికలాంగుల కవయవ సౌష్ఠవము నందించువారు. అప్రతిహత చండవేగము వారి విశేష లక్షణము. వారి మర్దాంత త్వరాన్విత రథము వేదమందనుక్షణము ప్రశంసింప బడుచున్నది. ఈ ఘట్టమందు గూడ వారిని త్వరిత గమనులని, ప్రచండ గాములని వర్ణించిరి. విహంగముల వలె వారాశుగమనము గలవారు; వారివి వాయువేగ మనోవేగములు. (5-77-3; 5-78-1.) తమ రథములో సంసిద్ధమైయున్న యఖండ సంతుష్టిని మానవుని కొఱకు వారు కొని వత్తురు. పరమ సుఖమును (మయస్సును) కల్పించువారు. ఈ ద్యోతనములన్నియు వేదమందు స్పష్టముగ కన్పించుచున్నవి. మానవుని యంతరంగమం దూర్జస్వల ప్రాణ సంబంధమైన ప్రవర్తనాప్రమోదముల నఖండములుగ గావించుటయే తమ ప్రత్యక్ష విశేషధర్మముగా గల దివ్య శక్తిద్వయమే యాయశ్వినులను విషయము స్పష్టముగా కన్పించుచున్నది. కాని వారి శక్తులు సత్య దిషణాయోగ్య ప్రవర్తనానుభవములకు సంబంధించినవి. ఉషోదేవి ననుసరించియే యశ్వినులు ప్రత్యక్షమగుదురు. భవాబ్ధిజనిత ప్రవృత్తి సాధక శక్తులయ్యును వారు దివ్యులగుటవలన, బృహన్నృత సత్యార్థ సంపదలను ధీ శక్తితో తెలిసికొని గ్రహించి తత్పారమార్థిక సుభగములను మనస్సునందు (95) భద్రము చేయగలరు. సత్యతేజమే విశిష్ట ధర్మముగా గలిగి మానవుని తమస్సునుండి తరింపజేయు సుత్కృష్టకృషి కవసరమైన యుత్సాహశక్తిని ప్రసాదించువారు. తమ నావయందు మానవుని బుద్ధి భావనాస్థితుల నావలి యొడ్డునకు (అనగా విజ్ఞానమయ లోకమునకు) తీసికొని పోవుదురు. సత్యాధిదేవతయగు సూర్యదేవుని పుత్రిక సూర్యయే వారి వధువై వారి రథము నారోహించును. ఈ భావములను విశదపఱచు కొన్ని ఋక్కుల నుదహరింతము :

(1-4) "ఏషో ఉషా అపూర్వ్యా వ్యుచ్ఛతి ప్రియాదివః।
స్తుషే వామశ్వినా బృహత్"॥ 1
"యాదస్రా సింధుమాతరా మనోతరా రయీణాం।
ధియా దేవా వసువిదా"॥ 2
"వచ్యస్తే వాంకకుహాసో జూర్ణాయా మధివిష్టపి।
యద్వాం రథో విభిష్పతాత్"॥ 3

*　　*　　*　　*

"ఆదారో వాం మతీనాం నా సత్యామత వచసా।
పాతం సోమస్య ధృష్ణుయా॥" 5
"యానః పీపర దశ్వినా జ్యోతిష్మతీ తమ స్తిరః।
తామస్మే రాసాథా మిషమ్॥" 6
"ఆ నో నావా మతీనాం యాతం పారాయ గంతవే।
యుంజాథా మశ్వినా రథమ్॥" 7
(5-73-5) "ఆ యద్వాం సూర్యా రథం తిష్ఠద్ర ఘుష్యదం సదా।
పరి వామరుషా వయో ఘృణా వరన్త ఆతపః॥"

[95-1] ప్రస్తుతము విమర్శించుచున్న ప్రథమమండలాంతర్గత మూడవ సూక్తమందలి త్రిచములో నశ్వినులు సత్వరగమన ప్రహర్షాదీసులుగను, నసంఖ్యాక ప్రమోదభరితులుగను, యజ్ఞమును ప్రోత్సహించు శక్తులందు కుతూహలము గలవారుగను నామంత్రితులైరి. ఈ యజ్ఞ ప్రోత్సాహక శక్తులు సోమరసాస్వాదనము వలన పుట్టినవియేయని స్పష్టమగుచున్నది. సోమరసపానమనగా నంతర్దివ్యానంద స్వాదనమే యని

తెలిసికొంటిమి. చైతన్యములో నపూర్వరూపముల సంకల్పప్రబోధ నాదములు ('గిరః') సాక్షాత్కరించుట దానిమూలముననే సంభవించును; "యజనస్థాన మమర్పబడినది, వీర్యవంతమైన సోమరసము లభిషితములై యున్నవ"ని చెప్పిరి (యువాకవః సత్యావృక్తబర్హిషః"). ఇక యశ్వినులు కార్యసాధకశక్తులుగా విచ్చేసి ("పురుదంససానరా") యా నాదములతో ప్రమోదభరితులై వానిని శేముషియందు గ్రహించి తేజఃపూరిత [96] ధీశక్తి వ్యవసాయముకొఱకు, బుద్ధియందు నిక్షేపించుటయే తడవుగా నున్నది. -("శవీరయా ధియా ధిష్ణ్యావనతంగిరః"). సోమరసనివేదనమునకు, యజ్ఞకార్యసాఫల్యమునకు, ('దస్రా') నుద్యమప్రమోదోత్సాహమునకు, తమ ప్రచండ గమనమును ('రుద్రవర్తనీ') ప్రసాదించి సుపథమునందు నన్ని యంతరాయములను ప్రతిఘటించి యప్రతిహతముగా నడిపించి కార్యసిద్ధిగావించుటకై యశ్వినులురావలెను. ఆర్యయాత్రాధినాయకులుగా ('నాసత్యా') వారేతెంతురు. ఈ యశ్వారూఢులు ప్రసాదించునది వీర్యశక్తి; ఈ విషయము వేదమందు సర్వత్ర కన్పించుచున్నది. వీరు యజ్ఞప్రవృత్తి ప్రభావములందు ప్రమోదభరితులగుదురు; శక్తివంతమైయున్న భావనయందు వాక్కు నుపాశ్రితము గావింతురు! యజ్ఞపథములో దాని గమనమునకు తమ ప్రచండవేగమును ప్రసాదింతురు. ఈ యశ్వినుల శక్తి నపేక్షించుట యీ యుత్కృష్టాధ్యాత్మిక యజ్ఞయాత్ర సత్వరముగా కొనసాగుటకొఱకు, నాత్మపురోగమనోద్దేశ సాఫల్యము కొఱకు నని స్పష్టముగా గోచరించుచున్నది. అగాధ వివేకపూరిత వేదవిజ్ఞానమును, నత్యున్నత వేద సంప్రదాయమును విస్మరించు వ్యాఖ్యానములలో కన్పించునట్టి కీసరబాసరలకు కడు విరుద్ధముగా నిశ్శేషముగా వేదసూక్తములన్నియు ఋషుల యాధ్యాత్మిక మానసికతత్త్వార్థ భావములను, సుసంగత సమగ్ర సమైకసుశ్రావ్యతను, విశిష్ట నిర్దుష్టరచనను, స్పష్టసులభశైలిని, సునిశ్చితనిర్దేశమును, ప్రదర్శించుచున్నవను విషయము నడుగడుగున నిరూపింపగలను.

[96-1] ఇప్పుడీ ప్రథమ త్రిచమునకు వాచ్యార్థ మీ క్రింద నుదహరించనట్లు చెప్పవచ్చునని యేర్పడుచున్నది:

"ఓ యశ్వారూఢులారా! త్వరితపదులారా! సంతుష్ట్యానందాధీశు లారా; యజ్ఞోద్యమ ప్రభావములందు ప్రమోదము పొందుదురుగాక!"

"ఓ యాశ్వికులారా! నానా కార్యములను నిర్వహించు పురుష లారా! మంత్రప్రమోదమును పొందుదురుగాక! తేజోభరిత ధీశక్తిచే బుద్ధి యందు గ్రహించు వారలారా!"

"నేను బర్హ్యాస్తరణ మమర్చితిని. నేను వీర్యవంతమగు సోమ రసముల నభిషుతముగావించితిని. కార్యములను సంపూర్తిగావించువార లారా; గమనశక్తులారా! వానిని స్వీకరించుటకు సుపథమందు మీ ప్రచండ వేగముతో రండు!"

[97-1] రెండవ సూక్తమువలెనే మూడవ సూక్తమునుగూడ ఋషి యూర్జస్స్వల ప్రాణ శక్త్యామంత్రణముతో ప్రారంభించుచున్నాడు. కాని రెండవ సూక్తములో ప్రాణచైతన్య శక్తిని. ప్రాణాశ్వములను ప్రసా దించు వాయుదేవు నామంత్రించెను. ఇచ్చట మూడవ సూక్తములో నా శక్తుల నుపయోగించు నట్టి, నా యశ్వముల నారోహించునట్టి యశ్వినీ దేవతల నామంత్రించు చున్నాడు. రెండవ సూక్తములో లాగుననే యీ మూడవ సూక్తములో గూడ నూర్జస్స్వల ప్రాణ చైతన్యమునుండి మనో మయ చైతన్యమునకు ఋషి యుపక్రమించు చున్నాడు. దాని కొఱకు ద్వితీయ త్రిచములో నింద్ర ప్రభావ సామర్థ్యముల నామంత్రించు చున్నాడు.

(1-3) "ఇంద్రాయాహి చిత్రభానో సుతా ఇమే త్వా యవః।
అణ్వీభి స్తనా పూతాసః॥" 4

"ఇంద్రాయాహి ధియేషితో విప్రజూత స్సుతావతః॥
ఉప బ్రహ్మాణి వాఘతః॥" 5

"ఇంద్రాయాహి తూతుజాన ఉప బ్రహ్మాణి హరివః।
సుతేదధి ష్వనశ్చనః॥" 6

ప్రమోదకరాభిషుత సోమరసము లాతనికై నిరీక్షించుచున్నవి. ('సుతా ఇమేత్వాయవః'). ఉజ్జ్వల ధిషణా ప్రయత్నములకుగాను తమ్ము గ్రహింపవలయునని కోరుచున్నవి. అవి పునీతములు గావింపబడినవి. 'అణ్వీభి స్తనా' యను వాక్యమునకు 'వ్రేళ్ళతోను దేహముతో' నని సాయణుడు చెప్పినట్లుగాక, 'పవిత్ర బుద్ధియొక్క సూక్ష్మధీశక్తులచేతను, భౌతిక (అన్నమయ) చైతన్యములో విసరించుటచేతన'ని యర్థము నాకు గోచరించుచున్నది. పదివ్రేళ్లు చేతి వ్రేళ్ళే యయినను నవి సూర్యజయు నశ్వినీదేవతల వధువునైన సూర్యాదేవి చేతివ్రేళ్ళు. ఇచ్చట నీ విషయము సూచనప్రాయముగ చెప్పబడినది; ఈ ఋషి మధుచ్ఛందస్సే నవమ మండల ప్రథమసూక్తములో దీనిని విపులీకరించి యున్నాడు. ఆ ఋక్కు నందు ఋషి సోమదేవుని సంబోధించుచు,

(9-1-6) పునాతి తే పరిస్రుతం సోమం సూర్యస్య దుహితా।

వారేణ శశ్వతా తనా॥

"అభిషవణి నుండి యీ సోమరసము నిరంతరముగా వ్యాపించుచు ప్రస్రవించునపుడు సూర్యపుత్రిక దానిని పవిత్రము గావించును;" 'వారేణ శశ్వతాతనా'. దాని వెంబడే యేడవ ఋక్కులో ఋషి యిట్లు చెప్పు చున్నాడు.

[9-1-7] "తమీమణ్వీః సమర్య ఆ గృభ్ణంతి యోషణో దశ।

స్వసారః పార్యే దివి॥

"సూక్ష్మశక్తులగు దశవధువులు, (అనగా, నతిక్రమింపవలసిన స్వర్లోక జామినులు) తమకృషియందు (మహాకార్యమునందు, యత్నము నందు మహోన్నతోద్యమములో) ('సమర్యే') దానిని (ఆ సోమమును) పరిగ్రహింతురు." వెంటనే యీ వాక్యములవలన మనోభావనాతీత చైత న్యమునకు మానవాత్మను కొనిపోవు నశ్వినుల నావ మనకు స్ఫురించును.

ఏలనన వేదమునందు భూః, భూలోకము, భౌతిక (అన్నమయ) చైతన్యమునకు సంకేతమైనటులనే స్వః, స్వర్లోకము, శుద్ధమనోమయచైతన్యమునకు సంకేతమైనది. విశుద్ధబుద్ధియందు వసించు నీ దశజామినులు(తోబుట్టువులు)సూక్ష్మరూపిణులు (అణ్వీః). దశవధువులు, 'దశయోషణాః'' మఱొక సందర్భమందు 'దశక్షిపః' (ముందునకు త్రోయుపదిమంది)యని వర్ణింపబడిరి. అనగా, సోమరసమును గ్రహించి వీరు దానిని సుపథమున సత్వరముగా ముందుకునడిపింతురని యర్థము. బహుశః వేదమందు కొన్నిచోట్ల 'దశగావః' (పదికిరణములు) అని పేర్కొనబడినవారు గూడ వీరే కానోపును. మఱొక ఋక్కులో (9-14-5 వీరిని సూర్యుని మనుమరాండ్రుగను లేక, సంతానముగను ('నప్తీభిర్వివస్వతః') వర్ణించిరి. పవిత్రముగావించు [91] నీ కృషియందు భావనాచైతన్య సప్తరూపములు (సప్తధీతయః -9-9-4) వీరికి సహకరించునని చెప్పియున్నారు. దిగువ నుదహరించిన నవమ మండలాంతర్గత ఋక్కులీ సందర్భమున గమనింపదగియున్నవి:

[9-15] "ఏషధియా యాత్యణ్వ్యాశూరో రథేభి రాశుభిః।
గచ్ఛన్నింద్రస్య నిష్కృతం"॥ (1)
"ఏషపురూధియాయతే బృహతే దేవతాతయే।
యత్రామృతాస ఆసతే।। (2)

"సోమదేవుడు పరాక్రమశాలియై తన యాశుగ రథముల వలన సూక్ష్మ ధీశక్తి ప్రభావమువలన ('ధియా అణ్వ్యా') నింద్ర కార్యమును సంపూర్ణముగా నెరవేర్ప (లేదా, సుక్షేత్రము నుద్దేశించి) పురోగమించి, యమర్త్యులువసించు దివ్య మహర్లోకమును (లేదా బృహద్రూపమును) చేరుటకు నానాభావ రూపములను దాల్చున"ని దీని తాత్పర్యము.

[92-1] వైదిక ఋషుల సోమము సంపూర్ణముగా సంకేతమే యను ముఖ్య విషయమును, నా సోమ మత్యంత యాధ్యాత్మిక మానసిక

తత్త్వార్థ భావ సంపన్నమను సంగతిని నిరూపించుట కీ యంశము నింత విపులముగా చర్చించితిని. మహోజ్జ్వల సంకేతములతోను, నాధ్యాత్మిక భావ నిదర్శనములతోను సుశోభితమైన మానసిక తత్త్వార్థ నిర్దేశములను ప్రదర్శించుచున్న నవమ మండలము నెంతమాత్రము పరిశీలించిన వారికిది తేట తెల్లమగును.

[98-2] కాని ప్రస్తుతము మనము విమర్శించుచున్న ఘట్టమందు ప్రధాన విషయ మింద్రుని మానసిక తత్త్వార్థ ధర్మము. సోమరస పవిత్రత మాత్రమేకాదు. ఇచ్చట నింద్రుని నానారూపసంపన్నునిగా ('చిత్రభానో') సంబోధించు చున్నాడు. సోమరసము లాతని నభిలషించుచున్నవి. ప్రమోద భరితమగు సోమరసము నభిషుతము జేసి ప్రచోదిత మంత్రములందును, వాక్యములందును (సుతావతః ఉపబ్రహ్మాణి వాఘతః) ప్రదర్శించుటకై నిరీక్షించు ఋషియొక్క యాత్మగత భావములను గూర్చి బుద్ధి ప్రేరణవలన, నంతరంగము నందలి యుజ్జ్వల ధీశక్తి వలనను (ధియేషితో విప్రజూతః) ప్రోత్సహింపబడి యా యింద్రుడేతెంచును. (తూతుజాన ఉపబ్రహ్మాణి హరివః). సోమరసాహవన ప్రమోదమును సుదృఢము గావింపుమని ఋషి యింద్రుని ప్రార్థించుచున్నాడు. (సుతే దధి ష్వనశ్చనః). అశ్వను లానందమయ చైతన్యము నందు ప్రాణమయ చైతన్యము యొక్క సంతుష్టిని సమకూర్చి శక్తివంతము గావించినప్పుడా ప్రమోదము చైతన్యమునుండి సడలి జారి పోకుండునట్లుజ్జ్వల బుద్ధి యందు దానిని దృఢముగా నిక్షేపించుట కింద్రు డవశ్యమగును. అట్టియెడ నీత్రికమునకు వాచ్యార్థమీ క్రింద నుదహరించినట్లు చెప్పవచ్చును.

[99] "ఓ యింద్రా! ప్రతిభాసంపదతో సోమరసములు నీ కొఱకెదురు చూచు చున్నవి. రమ్ము. అవి సూక్ష్మ శక్తులవలన దేహమందు వ్యాప్తి గాంచుటచే పవిత్రము గావింపబడినవి."

"ఓ యింద్రా! నా యాత్మయందు పొడచూపుచున్న భావములను వాగ్రూపమున వెలువరించుటకు యత్నింతును. బుద్ధి ప్రేరితుడవై దీప్తధీశక్తిచే ముందునకు నడిపింపబడిన వాడవై వాని కడకు రమ్ము."

"ఓ యుజ్జ్వల హయాధీశా! ఇంద్రా! ప్రబల వేగమున నా

యాత్మ భావముల గూర్చి రమ్ము. సోమరసానందమును సుదృఢము గావింపుము."

[99-1] అటుపిమ్మట ఋషి విశ్వేదేవతలను గూర్చి యుపక్రమించును. వేదమందు 'విశ్వే దేవతల'ని పేర్కొనబడిన వారొక ప్రత్యేక దేవతా గణమునకు చెందినవారా, లేక సర్వ దేవతా సముదాయమా యను సమస్యపై వాదోపవాదములు మెండుగ నున్నవి. ఈవాక్యము వేదములో నెల్లెడల సకలదివ్య శక్తి సముచ్చయమును కలిపి నిర్దేశించునని నా యభిప్రాయము. వారి నా మంత్రించుచు సూక్తముల కీ యర్థమే వాస్తవముగ యోగ్యమైనట్లు కన్పించుచున్నది. ప్రస్తుత సూక్తమం దింద్రాశ్వినుల కండగా నిలబడి యజ్ఞకార్య సంపూర్ణ సాఫల్యము కొఱకు దేవతలందఱి సాముదాయిక కృషికై వారందఱాహ్వానింపబడు చున్నారు.

(1-3) "ఓ మాసశ్చర్షణీ ధృతో విశ్వే దేవాస ఆగత।
దాశ్వాంసో దాశుషస్సుతం" ॥ 7

"విశ్వేదేవాసో అప్తురఃసుత మాగంత తూర్ణయః।
ఉస్రా ఇవ స్వసరాణి"॥ 8

"విశ్వేదేవాసో అస్రిధ ఏహి మాయాసో అద్రుహః।
మేధం జుషంత వహ్నయః"॥9

యజ్ఞముచేయు యజమానుడు సమర్పించు సోమరసమును యథాభాగముగా విభజించుకొని దివ్యానందముతో తమతమ ధర్మములను నిర్వహించుటకై సకల దేవత లుమ్మడిగా రావలెను; 'విశ్వేదేవాస ఆగత దాశ్వాంసో దాశుషః సుతం'. ఋషి తరువాతి ఋక్కునందు మఱింత పట్టుదలతో నా దేవతల రాకను నిరీక్షించుచున్నాడు. వారా సోమ నివేదమునకు సత్వరముగా రావలెను; 'తూర్ణయః'; ఈ వాక్యమునకు మఱొక నిగూఢాధ్యాత్మికార్థముగూడ స్ఫురించుచున్నది. "మానవ భౌతిక ప్రవృత్తిని తమ దివ్యత్వమునుండి వేర్పరించుచు పృథివీ వ్యోమముల దివ్య సత్య సంసర్గమున కంతరాయములతో నిండియున్న మధ్యస్థిత చైతన్యము

తత్త్వార్థ భావ సంపన్నమను సంగతిని నిరూపించుటకీ యంశము నింత విపులముగా చర్చించితిని. మహోజ్జ్వల సంకేతములతోను, నాధ్యాత్మిక భావ నిదర్శనములతోను సుశోభితమైన మానసిక తత్త్వార్థ నిర్దేశములను ప్రదర్శించుచున్న నవమ మండలము నెంతమాత్రము పరిశీలించిన వారికిది తేట తెల్లమగును.

[98-2] కాని ప్రస్తుతము మనము విమర్శించుచున్న ఘట్టమందు ప్రధాన విషయ మింద్రుని మానసిక తత్త్వార్థ ధర్మము. సోమరస పవిత్రత మాత్రమేకాదు. ఇచ్చట నింద్రుని నానారూపసంపన్నునిగా ('చిత్రభానో') సంబోధించు చున్నాడు. సోమరసము లాతని నభిలషించుచున్నవి. ప్రమోద భరితమగు సోమరసము నభిషుతము జేసి ప్రచోదిత మంత్రములందును, వాక్యములందును (సుతావతః ఉపబ్రహ్మాణి వాఘతః) ప్రదర్శించుటకై నిరీక్షించు ఋషియొక్క యాత్మగత భావములను గూర్చి బుద్ధి ప్రేరణవలన, నంతరంగము నందలి యుజ్జ్వల ధీశక్తి వలనను (ధియేషితో విప్రజూతః) ప్రోత్సహింపబడి యా యింద్రుడేతెంచును. (తూతుజాన ఉపబ్రహ్మాణి హరివః). సోమరసాహవన ప్రమోదమును సుదృఢము గావింపుమని ఋషి యింద్రుని ప్రార్థించుచున్నాడు. (సుతే దధి ష్వనశ్చనః). అశ్వను లానందమయ చైతన్యము నందు ప్రాణమయ చైతన్యము యొక్క సంతుష్టిని సమకూర్చు శక్తివంతము గావించినప్పుడా ప్రమోదము చైతన్యమునుండి సడలి జారి పోకుండునట్లుజ్జ్వల బుద్ధి యందు దానిని దృఢముగా నిక్షేపించుట కింద్రు డవశ్యమగును. అట్టి యెడ నీత్రిచమునకు వాచ్యార్థమీ క్రింద నుదహరించినట్లు చెప్పవచ్చును.

[99] "ఓ యింద్రా! ప్రతిభాసంపదతో సోమరసములు నీ కొఱకెదురు చూచు చున్నవి. రమ్ము. అవి సూక్ష్మ శక్తులవలన దేహమందు వ్యాప్తి గాంచుటచే పవిత్రము గావింపబడినవి."

"ఓ యింద్రా! నా యాత్మయందు పొడచూపుచున్న భావములను వాగ్రూపమున వెలువరించుటకు యత్నింతును. బుద్ధి ప్రేరితుడవై దీప్తధీశక్తిచే ముందునకు నడిపింపబడిన వాడవై వాని కడకు రమ్ము."

"ఓ యుజ్జ్వల హయాధీశా! ఇంద్రా! ప్రబల వేగమున నా

యాత్మ భావముల గూర్చి రమ్ము. సోమరసానందమును సుదృఢము గావింపుము."

[99-1] అటుపిమ్మట ఋషి విశ్వేదేవతలను గూర్చి యుపక్రమించును. వేదమందు 'విశ్వే దేవతల'ని పేర్కొనబడిన వారొక ప్రత్యేక దేవతా గణమునకు చెందినవారా, లేక సర్వ దేవతా సముదాయమా యను సమస్యపై వాదోపవాదములు మెండుగ నున్నవి. ఈవాక్యము వేదములో నెల్లెడల సకలదివ్య శక్తి సముచ్చయమును కలిపి నిర్దేశించునని నా యభిప్రాయము. వారి నామంత్రించుచు సూక్తముల కీ యర్థమే వాస్తవముగ యోగ్యమైనట్లు కన్పించుచున్నది. ప్రస్తుత సూక్తమం దింద్రాశ్వినుల కండగా నిలబడి యజ్ఞకార్య సంపూర్ణ సాఫల్యము కొఱకు దేవతలందఱి సాముదాయిక కృషికై వారందఱాహ్వానింపబడు చున్నారు.

(1-3) "ఓమాసశ్చర్షణీ ధృతో విశ్వేదేవాస ఆగత।
దాశ్వాంసో దాశుషస్సుతం" ॥ 7
"విశ్వేదేవాసో అప్తురః సుత మాగంత తూర్ణయః।
ఉస్రా ఇవ స్వసరాణి"॥ 8
"విశ్వేదేవాసో అస్రిధ ఏహి మాయాసో అద్రుహః।
మేధం జుషంత వహ్నయః"॥ 9

యజ్ఞముచేయు యజమానుడు సమర్పించు సోమరసమును యథాభాగముగా విభజించుకొని దివ్యానందముతో తమతమ ధర్మములను నిర్వహించుటకై సకల దేవత లుమ్మడిగా రావలెను; 'విశ్వేదేవాస ఆగత దాశ్వాంసో దాశుషః సుతం'. ఋషి తరువాతి ఋక్కునందు మఱింత పట్టుదలతో నా దేవతల రాకను నిరీక్షించుచున్నాడు. వారా సోమ నివేదమునకు సత్వరముగా రావలెను; 'తూర్ణయః'; ఈ వాక్యమునకు మఱొక నిగూఢాధ్యాత్మికార్థముగూడ స్ఫురించుచున్నది. "మానవ భౌతిక ప్రవృత్తిని తమ దివ్యత్వమునుండి వేర్పరించుచు పృథివీ వ్యోమముల దివ్య సత్య సంసర్గమున కంతరాయములతో నిండియున్న మధ్యస్థిత చైతన్యము

లనన్నింటిని యధిగమించి" యని యర్థము చెప్పవచ్చును; 'అప్తురః సుత మాగంత తూర్ణయః'. సంజవేళ పశువులు తమ కొట్టములోనికి విశ్రమించుటకు బిరబిర వచ్చునట్లు విశ్వేదేవతలు యజ్ఞమునకు రావలెను; 'ఉస్రా ఇవ స్వసరాణి'. అట్లత్యంతాహ్లాదముతో నేతెంచి హవిస్సును ముదముతో పరిగ్రహించి యజ్ఞమున కండగా నిలబడి యందు నిమగ్నులై దాని గమ్యము, దేవతావాసమైన బృహత్సత్యముకడ కారోహణాగమన మందు దానిని వహించి కొనిపోవుదురుగాక! ('మేధంజుషంత వహ్నయః')

[100-1] విశ్వేదేవతల వైశిష్ట్యమును దెలుపుటకు ప్రయుక్తములైన విశేషణ వాచకములు, సోమాహవనమున కాహ్వానితులై వారు నిర్వహింపవలసిన కర్మకలాపములన్నియు, సర్వసామాన్యముగా దేవతలందరికి సమానముగ వర్తించునవే. అవి యన్నియు వేదమందెల్లడల నేదేవతకైనను సముచితముగ పేర్కొనబడినవే. దేవతలందఱు మానవులను పోషించి వృద్ధిగావింతురు. మానవ కార్యమైన యజ్ఞము నుద్ధరింతురు. 'ఓమాసశ్చర్షణీధృతః'. సాయణు డీ వాక్యమునకు 'మానవులను పోషించువారు; సంరక్షించువార'ని యర్థము చెప్పెను. నేననుసరించు శబ్దార్థనిర్వచనావిధానము నిదివఱకే వివరించి యున్నాను. గాన నా వాక్యమునకీ సందర్భమున నేను చెప్పునట్టి యర్థమును విశదముగా సమర్థించుట యనవసరము. ఋక్సూక్తములందు విరివిగా గానవచ్చు 'అవ్' ధాతు నిష్పన్నమైన, 'అవస్, ఊతీ, ఊమా,' మున్నగు శబ్దములకు 'రక్షణ' యను నర్థమును సర్వత్ర నన్వయించుటకు సాయణునికే వీలుకాలేదు. అతడొకే శబ్దమునకు సందర్భానుసారముగా నానావిధములైన యర్థములను పరస్పరాసంబద్ధ వ్యతిరిక్తములై యున్నను సమర్థించుటకు పూనుకొనెను. అట్లే పరస్పర సన్నిహిత సంబంధముగల 'చర్షణీ', 'కృషి' శబ్దములు రెండును వ్యస్తములుగా ప్రయోగింపబడినతావులందు వానికి 'మానవుడ'ను నర్థము చెప్పుటకు వీలున్నను, 'విచర్షణి' 'విశ్వచర్షణి', 'విశ్వకృష్టి' మొదలగు సమస్తరూపములం దగమ్య కారణాంతరములవలన నా యర్థమం

తర్జితమైనది. సాయణుడు సైతము, 'విశ్వచర్షణి' యను వాక్యమునకు 'ఎల్లమనుజుల'ని యర్థము చెప్పుటకువీలేమాత్రము లేకపోయిసందుననే 'అంతటినిచూచు'ననునర్థమును సమర్థించుటకు పూనుకొనెను. ప్రామాణిక వేద పరిభాషలో నింత యగాధమైన నిర్వచనవైరుధ్యమున కవకాశము లేదు. అవధాతువునకు 'ఉండు, కలిగియుండు, ఉంచు, ఇముడ్చుకొని యుండు, రక్షించు, అగు, సృజించు, పోషించు, వృద్ధిజేయు, పెంపొందు, వర్ధిల్లు, సంతోషింపజేయు, సంతసించు' అను నానార్థములు ప్రసిద్ధములుగా నున్నవి. 'చర్', 'కృ' ధాతువులనుండి యేర్పడిన 'చర్ష్' 'కృష్' అను శబ్దములు రెండింటికిని, తొలుత 'చేయు' అనియర్థము. కృషధాతువు నకు శ్రమతోగూడినపని, లేక గమనమను నర్థములింకను నిలిచియున్నం దున నామాట 'లాగు, దున్ను' అను నర్థములను సమర్థించుచున్నది. అందువలన 'చర్షణి, కృషి' శబ్దముల కాయాసముతో, లేక శ్రమతో గూడిన పని, లేక కార్యము లేదా యట్టి పనులు, కార్యములు చేయువార నియు నర్థము చెప్పవచ్చును. ఈ రెండు శబ్దములును వైదిక కార్యమును, యజ్ఞమును మానవాశయకృషిని. ఆర్యుల యరతిని, నిర్దేశించుటకు వాడిన 'కర్మ, అపస్, కార, కీరి, దువస్,' మున్నగు శబ్ద సముదాయమునకు చేరినవి.

[101-1] మానవార్థ సంపదల నన్నిటిని వృద్ధిజేసి పోషించుట బృహత్సత్య చైతన్యపూర్ణ సౌభాగ్యోన్ముఖముగా మానవాత్మను నిరంత రము పెంపొందించుట, యిట్టి యుత్కృష్ట ప్రయత్నములందు మానవున కండగా నుండుట, వైదిక దేవతల సామాన్యాభినివేశములు. వారప్తురు లనగా నుదకముల నధిగమించువారు. కాని, సాయణుడు 'అప్తురుల'ను వాక్యమునకు 'నీటినిచ్చు వార'ని యర్థముచెప్పి వరమును ప్రసాదించు వారని తాత్పర్యము లాగును. వేదమందు పేర్కొనబడిన దేవత లందఱును 'వర్షము నొసంగువార'ని చెప్పుటకు వీలు కన్పింప వచ్చును గాని యా వర్షము గగనమునుండి నేలమీద పడునట్టి నీళ్ళుకావు. అది స్వర్గ సమృద్ధత యని స్పష్టముగా చెప్పబడినది. 'వృష్టి' శబ్దమునందీ

రెండర్థములున్నవి. కొన్నిచోట్ల దీనినే 'సారోదకము' ('స్వర్వతీరాపః') అని వర్ణించిరి. ఆ వాక్యమును 'ఉజ్జ్వల స్వర్లోక తేజస్సును వహించుచున్న యుదకముల'ని వివరింప వచ్చును. ఇటులనే వేదమునందింకను సముద్రము, నదులు, జలములు, మొదలగు వానిని చైతన్య స్థితి సంఘాతమునకును, దాని గమనములకును, సంకేతములుగా వాడినట్టి ఘట్టముల సంఖ్యాకములు కన్పించును. దేవతలీ దివ్య సమృద్ధోదకములను, విశేషముగా సూర్ధ్వజలములను, స్వరాపములను, సత్యస్రోతస్సులను,'ఋతస్య ధారాః.' వాని యవతరణమును నిగ్రహించి నిరోధించు నడ్డుల నన్నిటిని దాటించి మానవుని యైహిక చైతన్యములోనికి క్రుమ్మరింతురు. ఈ యర్థమునందు దేవత లెల్లరును 'అప్తురులే' కాని. మానవుడుగూడ నుదకములను దాటి తన నిజనివాసమగు సత్య చైతన్యము నధిగమించుననియు దేవతలు మానవుల నా మార్గమున నచ్చటికికొనిపోవు వారనియు, పెక్కుచోట్ల వర్ణించియున్నారు. ప్రత్యేకించి 'అప్తురః'.........'తూర్ణయః' అను నీ రెండు పదము లన్వర్థముగా నన్యోన్య సంబంధముతో ప్రయోగింపబడి యున్నందున నేను ప్రతిపాదించిన తాత్పర్యమే సమంజస మని కన్పించును.

[101-2] తమ్ము వ్యతిరేకించి ప్రతిఘటించి సాధింపగలవారు గాని. నిరోధించి హింసింపగల శక్తులుగాని, లేనందున నా దేవతల ప్రజ్ఞాభరిత వివేకకల్పిత (మాయా) రూపములు నిరాఘాటాముగా విస్తృత గమనముతో నిర్దిష్ట లక్ష్యమును చేరుకొన గలవు. "అస్రిధ ఏహిమా యాసో అద్రుహః". యజ్ఞమొక ప్రయత్నము, కృషి. ప్రయాణము, యాత్ర, పర్వతారోహణము. ఇవన్నియు సంకేతములే. దానిగమ్యోద్దేశము తేజోవృద్ధి, యుదకసంపద్వృద్ధి, సత్య చైతన్యమైన ఋత ప్రపూర్ణత. వాని తుది ఫలితము మయస్సు. సత్యామృతానంద ప్రాప్తి. ఈ విషయము ననంఖ్యాక సూక్తములందు ఋషులు విదితము గావించి యున్నారు. వాని నన్నిటిని సమగ్రముగ పరిశీలించి (102 పరిగణించినచో. నీ త్రివమునందు వివరింప బడినవి గూడ నా సత్యప్రాప్తియే యని విశదమగును. ఈ నామధేయము లన్నియు నాయనంత పూర్ణ సత్య చైతన్య

శక్తులన్నిటికిని సామాన్యముగా వర్తించునను విషయముగూడ వేద పరిశీలనలో తొలుదొల్తనే గోచరించినది. విశ్వే దేవతలు మానవుని పెంపొందింతురు. అతని యుత్కృష్టోద్యమము నుద్ధరింతురు. 'స్వరాప' సమృద్ధిని అనగా, దివ్యస్రోతస్సులను కొని వత్తురు. దుర్భేద్య సర్వవ్యాప్త పూర్ణ సత్యచైతన్య ప్రవృత్తిని, దాని విస్తృత జ్ఞాన రూపములతో (మాయాః) సమాగమ మొనరింతురు.

[102-1] "ఉస్రా ఇవ స్వసరాణి" యను వాక్యమును కేవల వాచ్యార్థమునందే యనువదించితిని. కాని, వేదములో నెచ్చటను కావ్యోపమానములనుగూడ కేవల మలంకారార్థము ఋషులు ప్రయోగింపరు. ఆధ్యాత్మిక మానసిక తత్త్వార్థమును నిపులీకరించి దృఢతరము గావించుటకు సంకేతములుగనో, శ్లేష రూపములుగనో ప్రయోగించిరి. వేదమునందు సర్వత్ర 'గో' శబ్దము లాగుననే 'ఉస్ర' శబ్దమును గూడ వృషభము లేక గోవను స్పష్ట సంకేతముతో మానవుని యంతరంగ సత్యముయొక్క యుజ్జ్వల ప్రభావములను, తేజశ్శక్తులను, సూచించునట్లు రెండర్థములతో ప్రయోగించిరి. విశ్వే దేవతలట్టి తేజశ్శక్తులుగా రావలెనని ఋషి భావము. ఆ దేవత లానందశాంతి స్థానములకడకు, లేదా స్వరూపములను గూర్చియో వచ్చుచున్నారా యన్నట్లు సోమరసముకడకు వత్తురు. 'స్వసరాణి' 'స్వస్' ధాతువు 'సస్' మొదలైనట్టి ధాతువుల లాగుననే 'విశ్రమించు, సంతసించు' అను రెండర్థములను బోధించును. మనః ప్రాణచైతన్య ప్రవర్తనల చేతను, నింద్రుని విశుద్ధ బుద్ధి చైతన్య ప్రవర్తనల చేతను అశ్వినులు సంసిద్ధము గావించిన మానవుని యానంద ప్రవాహములో నవతరించు సత్య శక్తులే విశ్వేదేవతలు.

[102-2] యజమానునికి యజ్ఞమం దండగానుండు పోషకులారా! ఓ విశ్వేదేవతలారా! నేను పంచిపెట్టు సోమరసమున భాగమును స్వీకరించుటకు రండు" (7) "మా కుదకములనొసంగు విశ్వేదేవతలారా! తేజశ్శక్తులుగా దానిని ప్రవేశించి మీ యానంద పదములకు నా సోమాహవనమును గూర్చి రండు" (8) "స్వకీయ భావనా స్వరూపములందు స్వేచ్ఛగా విహరించుచున్న ప్రతిహతులక్షకులు నైన యో విశ్వేదేవతలారా! నా

యజ్ఞమందు నిమగ్నులై దాని నుద్ధరింతురుగాక !" (9)- యీ ఋక్కులకు నాకు గోచరించిన తాత్పర్యమిది.

[103-1] తుదకు, సత్యచైతన్యాధిగమనమే యజ్ఞోద్దేశ మనియు, సోమాహవనము దాని కొఱకే యనియు, నశ్వినులు విశ్వేదేవతలు నింద్రుడను మనఃప్రాణ చైతన్యములలో గావించిన పరిణామ ప్రవృత్తి కంతిమ ఫలిత మిదియే యనియు, సరస్వతీదేవి కుద్దిష్టమైన యీ సూక్తాంత్య త్రిచమునందు స్పష్టముగా నెట్టి సందేహమునకు తావు లేకుండ చెప్పబడినది. సరస్వతి దివ్యవాణి; సత్యచైతన్యము నుండి యవతరించు ప్రచోదనా స్రోతస్సునకు సంకేతము.

(1-3) "పావకాన స్సరస్వతీ వాజేభిర్వాజినీ వతీ।
యజ్ఞంవష్టు ధియావసుః"॥ 10
"చోదయిత్రీ సూనృతానాం చేతంతీ సుమతీనాం।
యజ్ఞం దధే సరస్వతీ"॥ 11
"మహో అర్ణః సరస్వతీ ప్రచేతయతి కేతునా।
ధియో విశ్వా విరాజతి"॥ 12

ఈ మూడు ఋక్కుల వాచ్యార్థము :

"పునీతము గావించు సరస్వతి, తన సంపూర్ణ సమృద్ధ రూపములతో మేధ స్సంపన్నమైన మాయజ్ఞము నభిలషించును గాక" (10) "సమృద్ధ సత్యములను ప్రచోదించునదియు, చైతన్యమునందు సద్బోధముల నుత్తేజపఱచునదియు నగు నా సరస్వతి మా యజ్ఞము నుద్ధరించుచున్నది." (11) సరస్వతి యాగమనముతో చైతన్యమునందు మహా ప్రవాహమును (బృహదృతమును) ఉద్బుద్ధము గావించి భావనలను సంపూర్ణముగా ప్రకాశింప జేయును" (12).

[103-2] ఈ యుజ్జ్వలాంతిమ త్రిచముయొక్క దీప్తిసూక్తమందు సాంతము ప్రసరించుచున్నది. వైదికయజ్ఞమునకును యజమానుని యంతఃకరణములందు ప్రాప్తించిన యొక నూతనోత్కృష్ట స్థితికినిగల యన్యోన్య సన్నిహిత సంబంధమును.—అనగా నాజ్యసోమరసాహుతులకును, దీప్తధీశక్తికిని, మనస్తత్త్వార్థ సంపదకును, సత్యవ్రతమైన బుద్ధికిని, దానియందు దయించు ప్రచోదనా ప్రబోధములకును, నడుమనున్న యన్యోన్యాశ్రయ భావములను — నీ త్రిచము విశదీకరించుచున్నది. ఇందు సరస్వతీ స్వరూపము ప్రచోదనా దేవతగా, శ్రుతి మూర్తిగా సాక్షాత్కరించి వైదిక స్రోతస్వినులకును, బుద్ధియొక్క మానసికతత్త్వార్థతలములకును స్థిరసమన్వయము గావించుచున్నది. తమ సంకేతిత రచనలం దుద్దిష్టములై వక్రోక్తియందు నిగూఢముగ భద్రముగావింపబడిన రహస్యమును గ్రహించుటకు వీలుగా ఋషులచ్చటచ్చట సూచనాప్రాయముగా నిక్షేపించిన ఘట్టములలో నిది యొకటి.

———///———

సరస్వతీ-తత్సహచరులు

[104-1] వేదసంకేతము సరస్వతీ స్వరూపమునందు సుస్పష్టముగా కానవచ్చుచున్నది. తదితర పెక్కు దేవతల విషయమున వారి బాహ్యస్వరూప సాంకేతికార్థముల సామ్యత యత్యంత తుల్యముగను, జాగ్రత్తగను, నిక్షిప్తమైయున్నది. సామాన్యముగ ముసువు తొలగదు. కాదాచిత్కముగా కొన్నితావులందు పరిశీలకుల కా యాచ్ఛాదనము కొంత తొలగి యంతరార్థము సూచనాప్రాయముగా విశదము కావచ్చును. కాని పూర్తిగా తెరమఱుగులేని ఘట్టము వేదమం దెచ్చటను కనిపింపదు. అగ్ని కేవలము యజ్ఞవేదికలోని వహ్నిగాని, వస్తువులలోని భౌతికోష్ణప్రకాశ తత్త్వముగాని, కాదనియు, నింద్రుడు కేవలము వర్షవ్యోమముల దేవుడుగాని, భౌతిక కాంతిస్వరూపముగాని, కాదనియు, వాయువు కేవలము నభోవాతరూపముగాని, భౌతిక జగత్ప్రాణవాతముగాని, కాదనియు, చెప్పుటకు కొంత శంకింపనగునేమో! తదితరాల్పతర దేవతల విషయమం దిట్టి ప్రకృతితత్త్వ నిర్వచనము దృఢవిశ్వాసముతో చెప్పుట కాధారము లంతగా కన్పింపవు. వేదమందు వరుణుడు కేవలము 'ఉరనసు' (Uranus) లేక 'నెప్ట్యూన్'(Neptune) అని చెప్పుటకు తావులేక, పరమోత్కృష్ట నైతిక ధర్మములను నిర్వహించు దేవుడుగానే కన్పించును. భగ మిత్రులుగూడ నిట్టి మానసిక తత్త్వార్థ స్వరూపములు గలవారుగనే కన్పింతురు. ధిషణా విషయ రూపకల్పనలు చేయువారును, సుకృతవ్రతమువలన నమృతత్వమును సాధించి దివ్యులైనవారునగు ఋభువులను ప్రకృతితత్త్వ దేవతా గణరూపములలోనికి కుదించుట యసాధ్యము. అయినను, వైదిక ద్రష్టలైన ఋషుల భావములు సహజముగా గందరగోళములైనవని ప్రతిపాదించి వైదికదేవతలందఱి విషయమందిట్టి ప్రకృతి తత్త్వార్థ నిర్వచనము నేదోవిధముగా గావించి తృప్తిపడుదురేమో! కాని సరస్వతీదేవి విషయ

మందు మాత్రము దీని కట్టి యవకాశ మీషణ్మాత్రము గూడ చిక్కదు. వేదమందు వాదేవి ప్రచోదనాదేవియే యని స్పష్టముగ నున్నది.

[104-2] కాని యింతమాత్రముతోనే మన నిరూపణ సాధ్యము కాదు. వైదిక ఋషులు ప్రకృతిశక్తులను పూజించు కేవలాటవికులు కారనియు. వారికి కొంత మానసిక తత్త్వార్థాభిప్రాయములు గూడ గలిగి యుండెననియు, పశుపోషణే ప్రధాన జీవనోపాధిగా గలిగి చెట్టు నీడల నివసించు కర్షకసమాజమునకు చెందినవారికి సహజమైన భౌతికప్రకృతి వ్యాపారములతోబాటు [105]మానసిక సంస్కృతి కొంత యలవఱచుకొని పౌరాణికగాధల సంకేతములను కల్పించి తమ చిత్తవృత్తులను నిరూపింప గల శక్తిని గూడ గలిగియుండెననియు, చెప్పుటకు మాత్రమే యీ విషయములవలన నవకాశ మేర్పడును. ప్రాచీనమతభావములు చారిత్రికముగా భౌతిక విషయములతో ప్రారంభమై క్రమముగా నాధ్యాత్మిక విషయముల వైపు పురోగమించినవనియు. ప్రపంచము. ప్రకృతి. దేవతలు మున్నగు విషయములను గుఱించిన యభిప్రాయములు కేవలము ప్రకృతితత్త్వము నుండి క్రమముగా నైతికాధ్యాత్మిక దృక్పథములవైపు పెంపొందిన వనియు, రూఢిగానున్నను ప్రస్తుతము లోకసమ్మతమైన యభిప్రాయము. అయినందున (1) వైదిక ఋషుల దేవతాదృక్పథము వేదకాలమునాటికే భౌతిక ప్రకృతి తత్త్వము నధిగమించి నైతికాధ్యాత్మిక దృక్పథమువైపు పురోగమించుచుండెనని దృఢముగా చెప్పనగును, కాని, వేదమందు సరస్వతి ప్రచోదనాదేవి మాత్రమేగాక ప్రాచీనార్యలోకమందలి సప్త స్రోత

(1) మత తత్త్వ మూలములను. పూర్వచరిత్రను, నిర్ణయించుటకు యధార్థ సాధన విషయములు లేవని నా యభిప్రాయము. ప్రాచీన మతములందు ప్రకృతి తత్త్వార్థాభిప్రాయములు, మానసిక తత్త్వార్థాభిప్రాయము లేకకాలముననే కనిపించి నట్లు సహేతుకముగా నిరూపణమగు చున్నది అనగా వారి యుపదేశములు ద్విముఖ ముగా నున్నవి. మానసికతత్త్వార్థభావములు యథాతథముగా నస్పష్టమైనవే. కాని ఐర్బరాటవిక జాతులలో గూడ నవి పూర్తిగా నస్పష్టమైనట్లు కన్పించదు. ఉదాహరణ మునకు ఉత్తరమెరికాలోని యనాగరిక ఐర్బరులలో గూడ నవి పూర్తిగా లుప్తము కాలేదు. ఆ యుపదేశములు ప్రాగైతిహాసికములు కావచ్చునేగాని యాటవికములే మాత్రము కావు.

స్వినులలో నొకటిగా గూడ పరిగణింపబడినది గాన నీ యపూర్వ సాదృశ్య మెట్లేర్పడినదను సమస్య పొడగట్టుచున్నది. అందువలన వేదసూక్తము లలో నీ రెండు భావనల సాంగత్య మెట్లు ప్రదర్శింపబడినదో పరిశీ లింపవలసిన యవసర మేర్పడుచున్నది. అంతేగాక, సరస్వతికి స్వతం త్రముగనే గాక తదితర దేవతలతో నామెకుగల సన్నిహితసంబంధముల వలనగూడ నత్యంత ప్రాధాన్యత యేర్పడియున్నది. అందువలన తొలుత నా సరస్వతీ సాంగత్యములను కొంత గమనించి యవి నిర్దేశించు విష యములను తెలిసికొందము.

[105-1] ప్రాచీన గ్రీకు పౌరాణిక కాల్పనిక గాథలలోగూడ కవి తావేశము జలప్రవాహము నుత్ప్రేక్షితమైనది. కాని, వారి సారస్వతములో వాగ్విద్యాదేవతలు స్రోతస్వినులుగా భావింపబడలేదు; అస్పష్టముగా నొకా నొక భూలోక ప్రవాహముతో లీనమైనట్లు మాత్రమే కన్పించుచున్నది. ఆ ప్రవాహమును 'హిప్పోక్రీన్'(Hippocrene) నది లేక 'అశ్వజలధార' (The fountain of the horse) యని పేర్కొనిరి; 'పెగాసస్' (Pegasus) అను దివ్యాశ్వముయొక్క గిట్టలనుండియది ప్రవహించిన దను నితిహాసమునుబట్టి దానికా పేరు వచ్చినది.

[106] ఆ దివ్యాశ్వమొక యద్రిని తన గిట్టలతో మొత్తుటవలన నేర్పడిన బీట నుండి యా చోదనాప్రవాహము వెలువడినదని యితిహా సము. ఇయ్యది కేవలము నిరర్థకమైన కట్టుకథయేయను పూర్వపక్షము నిర్హేతుకము. ఆ యితిహాసమందొక యంతరార్థమున్నదనియు నది యొక మానసిక తత్త్వార్థ భావమును వెల్లడించుచున్నదనియు, మానవ శేముషి యందు ప్రచోదనాప్రవాహమును నిర్దేశించుచున్నదనియు, స్పష్టముగ కన్పించుచున్నది. అందువలన నా యితిహాసములను తప్పనిసరిగా మానసికతత్త్వార్థభావములకు సంబధించినదే యనియు, నట్టిభావములలో నొక విశేషప్రవృత్తిని వ్యక్తముగావించుటయే దాని యుద్దేశమనియు విదితమగుచున్నది. 'పెగాసస'ను (Pegasus) గ్రీకు మాట ప్రాచీనార్య భాషాధ్వన్యను సంధానమును బట్టి, 'పజస' శబ్దమునకు సదృశమైనది; సంస్కృత భాషలో 'పాజశ్శ'బ్దమునకు సన్నిహితసంబంధముగలది.

దీనికి 'శక్తి, చలనమ'నియు, కొన్నిచోట్ల 'కాలు మోపుట' యనియు మూలార్థములు. గ్రీకు భాషలోగూడ నిది 'పెగే' (Pege) యనగా 'స్రోతస్విని' యను మాటలతో సంబంధము కలిగియున్నది. అందువలన నీ యితిహాసములో నుజ్జ్వలప్రచోదనాగమనము ప్రతిబింబితమై యున్నదని విశదమగుచున్నది. వైదిక సంకేతములందుగూడ నశ్వ మూర్జస్వలశక్తి, జీవశక్తిగమనము. ప్రాణచైతన్యములకు సంకేతముగ ప్రయుక్తమైనట్లు కన్పించుచున్నది. సర్వత్ర నితర చైతన్య సంకేతములతో జోడింపబడియే ప్రయుక్తమైయున్నది. భౌతికస్థితికి, విశేషించి భౌతిక, జడస్వభావమునకు 'పర్వతము, అద్రి, శిల మున్నగునవి సంకేతములుగ నున్నవి. వేదమందు గూడ నిట్లే కొండను బ్రద్దలుగొట్టి సూర్య గో బృందములను విముక్తి గావించి యుదకములు ప్రవహించునట్లు చేసెనని వర్ణింపబడి యున్నది. ఈ సాదృశ్యము "గుఱ్ఱము యొక్క గిట్టల తాకిడివలన నద్రి బ్రద్దలై ప్రచోదనాప్రవాహము వెలువడుచున్నద"నుదానినిటట్టి. గ్రీకు గాథ గూడ మానసికతత్త్వార్థ రూపమే యని రూఢి యగుచున్నది. ఈ సందర్భమున సోమమధువాహినులు గూడ నద్రినుండియే పుట్టుచున్నదను సంకేతము గమనార్హము. ప్రాచీన గూఢజ్ఞుల రహస్య విజ్ఞానమంతయు నిగూఢరూపకల్పనల సంకేతముల మాటున భద్రమై యున్నందున, ప్రాచీన భారతీయ ద్రష్టలు గాని, గ్రీకు గూఢజ్ఞులుగాని, యిటువంటి మానసిక తత్త్వార్థ విషయములను తెలిసికొని చిత్రింపలేరని చెప్పుట కవకాశము లేదు.

[106-1] ఇంతేగాక గ్రీకు బెల్లెరోఫోన్ (Bellerophon) గాథకును వేదమందు బలహంతకుడగు నింద్రునిగాథకును గల మూల సాదృశ్యమును గూడ నుదహరింపవచ్చును. బెల్లెరోఫోను దివ్యాశ్వారూఢుడు; బెల్లెరను చంపినవాడు; కాంతిని కైవశము చేసికొని దాచుకొన్న శత్రువగు బలుని (వలుని చంపినవాడింద్రుడు. (107) ఈ పుస్తకములో నీ విషయమును సాంతముగా విపులముగా పరిశీలింపనవసరములేదు. ప్రస్తుత సందర్భమునందు, ప్రాచీన గూఢజ్ఞులు సహజ కల్పనాప్రజ్ఞవలన, ప్రచోదనా స్రోతస్సును భౌతిక జలప్రవాహ సంకేతరూపముగా భావించి

చిత్రింప గలిగినను విషయమును నిరూపించుటకై యీ పెగేసస్సాదృశ్యము నుదహరించితిని. సరస్వతీ శబ్దమునకు 'స్రోతస్విని' యని లేదా 'గమనరూపిణి' యని రెండర్థములు చెప్పవచ్చును. అందువలన నా శబ్దమునకు సహజముగా లౌకికార్థమున నదియనియు, నాధ్యాత్మికభావనయందు 'ప్రచోదనాశక్తిస్వరూపిణి' యనియు రెండర్థములు స్ఫురించును. అయినను ప్రచోదనా స్రోతస్వినీ భావమునకు లౌకిక నదీ విశేషముతో సామ్యమెట్లు కలిగెనను విషయమే యిప్పుడు చర్చనీయాంశముగా మిగిలినది. ప్రపంచమునందలి పెక్కునదులలో నేదో యొక ప్రత్యేక ప్రవాహమున కన్పించిన సహజ పరిస్థితులను బట్టిగాని, యితిహాసమును బట్టిగాని యథార్థముగానో, కాకతాళీయముగానో దానికొక విశేషవిచిత్రత యేర్పడినందున ఋషులు ప్రచోదనాభావమును దానికి ముడిబెట్టి సమన్వయించిరని యూహించుటకు వీలులేదు. అట్టి యూహ యథార్థవిరోధము. వేదమందిట్లు ప్రత్యేకించి పేర్కొనబడిన వేవో యొకటి రెండునదులు కావు. అవి యెల్లెడల సప్తస్రోతస్వినులుగా ప్రసిద్ధములై యున్నవి. ఆ యుదకముల మూలమును పరివేష్టించి వాని ప్రవాహములను నిరోధించుచున్న దస్యుని నింద్రుడు కొట్టిచంపగా నవి యేడును నొక్కుమ్మడిగా విముక్తి జెంది ప్రవహింప జొచ్చెనను గాథ ఋషులందఱి మనస్సులలో సర్వదా మెదలుచున్నట్లు విదిత మగుచున్నది. అట్టియెడ నా సప్తనదులలో నొకటి మాత్రము మానసిక తత్త్వార్థానుసారము విశిష్ట పవిత్ర ప్రాధాన్యత వహించినదని, తక్కిన యాఱును కేవల ఋతుపవన వర్షపాతమువలన సంభవించిన లౌకిక నదీ ప్రవాహములే యను నిర్వచన మసంగతమే యగును. సరస్వతి విషయమందు స్పష్టముగా కన్పించు నాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ సంకేతము యథాతథముగా వైదికోదకముల కన్నింటికిని నిరవధికముగ వర్తింపవలెను.(1)

(1) అనంతర హిందూమతవిచార సరణిలో నదుల కొక సంకేతార్థ మేర్పడినది. ఉదాహరణమునకు తాంత్రిక పరిభాషలో గంగా యమునా సరస్వతులు, వాని సంగమమును యోగసంకేతములే. ఆ రూపములతోనే గాకపోయినను, వేర్వేఱు రూపములతో తదితర సామాన్య యోగవిధానములలో గూడ నవి సంకేతములుగనే ప్రయుక్తములై యున్నవి.

[107-1] సరస్వతియిట్లు తదితర ప్రవాహములతోనేగాక, సుస్పష్ట మానసిక తత్త్వార్థ సంకేతములైన పెక్కు దివ్యశక్తులతోను, విశేషించి యిళా భారతులతో సన్నిహిత సంబంధముగలిగి వర్తించునట్లు విదితమగు చున్నది అనంతర పౌరాణిక పూజావిధానములందు సరస్వతి వాగ్విద్యా సాహిత్యముల కధిదేవతగాను, భారతి యాసరస్వతికే మఱొక నామము గాను, కన్పడుచున్నది. కాని, వేదమందు భారతీ సరస్వతులు విభిన్న ధర్మములను నిర్వహించు వేర్వేఱు మూర్తులుగనే స్తుతింపబడిరి. (108) భారతిని 'మహీ' యనగా 'మహత్తర, పరమ, విస్తృత' యని వర్ణించిరి. ఆహావనమున కగ్ని యీ దివ్యశక్తుల నామంత్రించు సూక్తములలో నిళ, మహి లేక భారతి, సరస్వతులను ముగ్గురిని కలిపి యేక వాక్యమున సంబద్ధముగావించి పేర్కొనిరి. ఉదాహరణమునకు

[1-13-9]"ఇళాసరస్వతీ మహీం తిస్రో దేవీర్మయోభువః।
బర్హిః సీదం త్వస్రిధః॥"

"ఇళ, సరస్వతీ, మహీ, ముగ్గురు దేవత లానందము చేకూర్చు వారై, యకుంఠితులై (లేదా, అక్షతులై, పీడకలిగింపనివారై) దర్భాసనముల నలంకరింతురుగాక।" అని దాని యర్థము. ఇచ్చట "అస్రిధ"శబ్దమునకు చెడుఫలితములను కలిగించు తప్పుత్రోవల నడువని వారని ('దురితమ్') యర్థము. 'పాపదోషములనెడి గోతులలో పడని వార'ని తాత్పర్యము. దశమమండలములో

[10-110-8]"ఆనో యజ్ఞం భారతీ తూయమేత్విళా
మనుష్వదిహ చేతయంతీ।
తిస్రో దేవీర్బర్హిరేదం స్యోనం సరస్వతీ స్వపసః సదంతు॥

ఈ ఋక్కునందు వారీవిషయమును మరింత విపులముగా జెప్పిరి: "భారతి యజ్ఞమునకు సత్వరము వచ్చునుగాక। చైతన్యమును (అనగా జ్ఞానమును లేక యనుభూతిని) పౌరుషేయముగ నుద్బుద్ధము గావించుచు నిళ యిచటికి వచ్చునుగాక, సరస్వతియు నేతెంచునుగాక। ఈ దివ్య

మూర్తులు ముప్వురును వారి ధర్మములను చక్కగా నిర్వర్తించుచు నా యానందమయమైన యాసనములమీద నాసీనులగుదురుగాక।

[108-1] కావున నీ ముప్వురు దివ్యమూర్తుల సన్నిహితసంబంధ ధర్మములు సరస్వతియొక్క ప్రచోదనాశక్తి సామ్యములైనవే యని స్పష్టమగుచున్నది. మున్ముందివి యింకను వివరముగా తేటతెల్లము కాగలదు. సరస్వతి యనగా వాణి-ప్రచోదనము; అది సత్యచైతన్యమగు ఋతమునుండి యవతరించునదని నా మతము. ఇళా భారతులు సైతము వాణీ స్వరూపములే యగుదురు; విజ్ఞానమునకు రూపాంతరములు. ప్రథమ మండలమందు మధుచ్ఛందః ప్రోక్తమగు నష్టమ సూక్తమందలి యొక ఋక్కులో భారతినే మహియని పేర్కొనెను. [109]

(1-8-8) "ఏవాహ్యస్య సూనృతా విరప్శీ గోమతీ మహీ।
పక్వా శాఖా న దాశుషే॥"

"ఇంద్రునకు కిరణ సంపన్నత గలిగించునది. పెంపొంగుచున్నది. సంతోష సత్య స్వరూపియైన మహి యజమానునకు పక్వఫల సంపన్నమైన శాఖవలెనున్నది" అని యీ ఋక్కునకు తాత్పర్యము.

[109-1] వేదములో కిరణములు సూర్యరశ్ములు గదా। అట్లయినచో నీ దేవతను భౌతిక ప్రకాశమునకధి దేవతయని చెప్పనగునా? లేక గో శబ్దమున కావని యర్థముజెప్పి, మహి యజమానునకు గోసంపదను ప్రసాదించునదని నిర్వచింపదగునా? ఇట్టి యసంగత వ్యాఖ్యానమును నిరాకరించుటకు సరస్వతి యొక్క ప్రసిద్ధ మానసిక తత్త్వార్థ సంకేతము సహకరించును. అంతేగాక యది ప్రకృతి తత్త్వార్థనిర్వచనమును సైతము తిరస్కరించును. యజ్ఞమందు సరస్వతీ సహచారిణి, ప్రచోదనా దేవికి సహోదరి, యనంతర పురాణేతిహాసములందు సరస్వతీ స్వరూపిణియే. యైన మహి యిచట గోమతి యని వర్ణింపబడినది. వేదమందు, కాంతి ప్రకాశములు విజ్ఞానాధ్యాత్మిక తేజములకు సంకేతములగుటకు వేదములోని యసంఖ్యాక నిదర్శనములందిది యొకటి. ఆ సూర్యుడు గూడ పరం

జ్యోతి, బృహజ్జ్యోతి. ఋతంజ్యోతి. వేదములో ఋతమునకు బృహత్తునకును గల నిరంతరాన్యోన్య సంబంధము వందలకొలది ఋక్కులలో శంకకు తావులేక కనిపించుచున్నది.

[109-2] ఈ వాక్యములు బృహత్సత్య ఋతస్వరూపమైన యుజ్జ్వల చైతన్యస్థితిని నిర్దేశించుచున్నవి. దీనిని శంకించుటకు తావు లేదు. ఇదియే దివ్య చైతన్యము. అగ్నిని 'ఋతచిత్త'నుట. మహిని గోమతియనుట. యామె దీధితిని వహించుచున్న దనుట. యిందులకు నిదర్శనములు. సరస్వతిని 'చోదయిత్రీ సూనృతానా'మన్నట్లే మహిని గూడ 'సూనృతి'యని ప్రశంసించిరి. అంతియగాక యామె 'విరప్శి'. అనగా మహాత్మురాలు, లేక సౌభాగ్య సంపదలను విరజిమ్మునది. ఈ ప్రయోగము. సత్యముగూడ (110) 'ఋతంబృహత్' అనువిషయమును మనకు జ్ఞాపకము చేయుచున్నది. మరొక 1-122-10. ఋక్కునందామెను 'పర్యత్రీ ధిషణా' అనగా 'నత్యంత విస్తార పరివేష్టనము లేక పరిగ్రహణముగల ధీశక్తి' యని వర్ణించిరి. దీనినిబట్టి మహి సత్యబృహత్తేజమని తెలిసికొన నగును. ఆమెయే మన యంతరంగమందు సత్యధారిణియగు పరాచైతన్యము. అందువలన యజమానునకామె పక్వఫల భరితమైన కొమ్మ వంటిది.

[110-1] ఇళగూడ సత్యవాణియే. తరువాత నేర్పడిన వర్ణ సాంకర్యము వలన నీమె శబ్ద కల్పనాశక్తిగా పరిగణింప బడినది. సమ్యగ్భావములను, సముచిత మానసికస్థితులను చైతన్యమం దుద్బుద్ధము గావించు సరస్వతీదేవి లాగుననే (చేతంతీ సుమతీనాం) యిళాదేవి గూడ చైతన్యమందు జ్ఞానము నుద్బుద్ధము గావించుచు (చేతయంతీ) యజ్ఞమున కరుదెంచును. ఆమె వీర్యవంతులు లు (సువీరా); విజ్ఞానమును చేకూర్చును.

(5-4-4) "జుషస్వాగ్న ఇళయా సజోషా యతమానో
రశ్మిభిః సూర్యస్య।
జుషస్వనః సమిధం జాతవేద ఆచదేవాన్హ్వా విరద్యాయ వక్షి"॥

"సంకల్ప శక్తి స్వరూపుడైన యగ్ని యిళతో నేకమనస్కుడై సత్యతేజో రూపుడైన సూర్యుని కిరణములతో శ్రమించుటకు నా మంత్రింపబడిన యీ ఋక్కులో నిళాదేవి సూర్యునితోగూడ సన్నిహిత సంబంధము గలిగి వర్తించుచున్నదని తెలియుచున్నది. ఈమె గవ్యములకు (సూర్య కిరణములకు) తల్లి; 'ఇళ' యనగా 'నన్వేషించి పొందునది' యని యర్థము. ఋతము ఋషియను శబ్దములందు గోచరించు భావ సంబంధమే యిళయందు కన్పించుచున్నది. దీనినిబట్టి సత్యమును చేకొనునట్టి ఋషియొక్క దివ్య దృష్టియే యిళ యని కాన్పించును.

[110-2] సరస్వతి వాక్ప్రచోదన గావించు శ్రుతియైనట్లే యిళ సత్యదీప్తి నొసంగు దివ్యదృష్టి. దృష్టి శ్రుతులు కవి 'విప్రుడు' సత్యద్రష్టయైన ఋషియొక్క శక్తిద్వయమగుటచే నిళా సరస్వతుల పరస్పరగాఢ సంబంధము మనకు విదితమగుచున్నది. ఇక నా మూడవ దివ్యమూర్తి మహి, భారతి సత్యచైతన్యముయొక్క బృహద్రూపమే. మానవుని పరిమిత బుద్ధియందా భారతీదేవి యుదయించి నప్పుడు వెంటనే తనతోటి శక్తులగు నిళా సరస్వతులను కలుపుకొని వచ్చును. వైదిక రహస్య విజ్ఞానము క్షీణించిన కొలది, యీ త్రిమూర్తులమధ్య నున్న సునిశిత భేదములు విస్మరింపబడి యిళా భారతీ సరస్వతులు ముగ్గురు కలిసిపోయి తుద కానామములు మూడు నొకే దేవతకు నామాంతరములుగ స్థిరపడినవి.

[110-3] మానవాత్మయం దానందమును (మయస్సును) కలిగించు దేవత లీ ముగ్గురు నను సంగతినిగూడ మనము గుర్తింపవలెను. వైదిక ద్రష్టలకు గోచరమైన సత్యానందముల మధ్యనున్న సుస్థిర సంబంధమును మునుపే వివరించి (111) వక్కాణించితిని. మానవుడు తన హృదయములోని కనంత సత్య చైతన్యము నాకర్షించుకొని, శ్రమబాధా ప్రపూరితమై యనృత పాప భూయిష్ఠముగనున్న యీ ద్వంద్వ దుస్స్వప్నమయ జగత్తునుండి తరించి పొందగల యానందమయ స్థితినే వేదములో భద్రమనియు, మయస్సనియు, స్వస్తియనియు నా మాటలకన్న స్వల్ప సాంకేతికములైన 'వార్యం, రయిః, రాయః' అనుమాటలతోను వర్ణించిరి. వైదిక ఋషి సత్య మార్గమును బట్టి సుపథమున పయనించి సత్యలోక

ప్రాంగణమును ప్రవేశించి క్రమముగా దాని నధిగమించి తన యంతిమ గమ్యమగు దివ్యానంద పదమును చేరుకొనును: లేదా, వైదికఋషికి సత్యము ప్రతిష్ఠాన మనియు నానందము పరమార్థమనియు చెప్పనగును.

[111-1] ఇట్లు సరస్వతీదేవి యొక్క యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ గుణ విశేషము, నామె విశిష్ట ధర్మము, నామె కితర దేవతలతో గల సన్నిహిత సంబంధములను తెలిసికొనిన పిమ్మట నీ ప్రతిపత్తి వేదమందా సరస్వతికి నదీదేవతగా తోటి యాఱు ప్రవాహములతో నాపాదింపబడిన వర్ణనలను గ్రహించుట కెంతమాత్రము తోడ్పడగలదో పరిశీలింతము. అన్యప్రాచీన భావనా సంప్రదాయములందున్నట్లే వేదమందు గూడ నీ సప్త సంఖ్యకు విశేష ప్రాముఖ్యము కన్పించుచున్నది. ఉదాహరణమునకు సప్తరత్నములు, సప్తార్చులు, సప్త జ్వాలలు, సప్తదీధితులు, సప్తగోవులు. (దేవమాతయగునదితియొక్క యవధ్య గోరూపము లేదు) సప్త కిరణములు, సప్తమాతలు, సప్తధేనువులు (ధేను శబ్దము కిరణములకు, నదులకు గూడ నభేదముగా వాడబడి యున్నది.) ఈ బ్రహ్మాండ మందు స్థితి చైతన్య తత్త్వముల వర్గీకరణ మూలమును బట్టియే ఋషుల కీ సప్తవ్యూహము గోచరించినదని నా మతము. ప్రాచీన దార్శనికులు తత్త్వ సంఖ్య విచారణ యందు నిమగ్నులైరి. భారతీయ దర్శనములందీ సంఖ్య యొకటితో మొదలిడి వింశతుల వఱకేర్పడి యున్నది. వేదమందు ఋషు లిహపర లోకముల నంతటిని సత్యచైతన్య స్థితిప్రవృత్తి గమనముగా నెఱిగి యుండినందున వారి యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థభావనలందు కన్పించు సప్తసంఖ్య సూత్రమున కదియే మూలముగా పరిణమించినది. ఆధునిక పాశ్చాత్య భౌతిక హేతువాదపూరిత బుద్ధికి ఋషుల [112] ప్రత్యక్షజ్ఞాన మూలమైన వర్గీకరణము విచిత్రముగను, నిర్హేతుకముగను, వ్యర్థప్రగల్భముగను కన్పించినప్పటికి నవి కేవలమూహాజనితమైన యప్రత్యక్ష ప్రామాణికాంతరములు కావు. తపస్స్వాధ్యాయనిరతులైన ఋషుల యాధ్యాత్మిక యోగదృష్టి కవి దృఢమైన యాధారములతో గోచరమైనవి. వారి యాధ్యాత్మికాఖ్యాన పురోగమనమంతయు దాని ననుసరించియే కొన

సాగెను. ఆ విషయ మేదైనప్పటికిని కాలానుసారముగ మనకు సుదూర మైపోయిన యీ ప్రాచీన విజ్ఞానమందలి సిద్ధాంతముల యథార్థాభిప్రాయము లను గ్రహించుట కీ విషయముల నవశ్యము స్పష్టముగా తెలిసికొనవలెను.

[112-1] వేదమందీ తత్త్వసంఖ్య నానావిధములుగా కన్పడు చున్నది. సర్వమును తనలో ధరించి విశ్వప్రవృత్తినివృత్తికంతటికి నేకైకాధారభూతముగా నున్న 'తదేకము' వారు తెలిసికొనిరి. ఈ యేకత్వమందు ఋషులు దివ్య మానుషత్వములు, మర్త్యామర్త్యత్వములను రెండింటిని గుర్తించిరి, ఈ రెండంశములనే మఱొక ద్వంద్వ రూపముగా పృథివీ వ్యోమములకు, మనోదేహములకు, జననీజనకులని వర్ణించిరి. మనోమయాన్నమయ చైతన్యములుగా సాక్షాత్కరించిన యీ రెండు సహజ దివ్యశక్తులకు సంకేతములుగా పృథివీవ్యోమములను పేర్కొను నప్పుడు వానిని మాతాపితలుగా గాకుండ మాతృద్వయముగా నిరూపించిన విషయముగూడ గమనింపవలెను. త్రిత్వమును రెండు విధములుగా గుర్తించిరి: ఒకటి; తదనంతర దార్శనికులు సచ్చిదానందమని పేర్కొనిన దివ్య స్థితి చైతన్యానందము; ఇది దివ్యత్రితము. రెండు; వేదపురాణేతి హాసములందు ముల్లోకములు లేక త్రిభువనముల కాధారభూతములుగా పేర్కొనబడిన మనఃప్రాణదేహములను నైహిక త్రయము. కాని సర్వ సామాన్యముగా తత్త్వసంఖ్య పూర్ణముగా నేడని వివరింపబడి యున్నది. పర దివ్యత్రితము, నైహికత్రయమును కలిపి, వానికనుసంధానముగ 'ఋతంబృహత్' అనబడు సత్యచైతన్యమును జోడించి యీ సప్త సంఖ్యను సాధించిరి. తరువాత నీ ఋతంబృహత్తునే విజ్ఞానమని, మహస్సని, వివరించిరి. మహస్సు, బృహత్తు పర్యాయ పదములుగా నేర్పడి నవి. ఇవిగాక, వేదమందు తత్త్వమును వివిధములుగావర్గీకరించి యైదు, ఎనిమిది, తొమ్మిది, పది, కొన్నిచోట్ల పండ్రెండుగా గూడ వివరించినట్లు కన్పించును. కాని ప్రస్తుత చర్చకా సంఖ్యలనవసరములు.

[112-2] ఈ తత్త్వములన్నియు నవిభేద్యములు, సర్వోపగ తములు; అనగానవి యన్యోన్య సమవాయ సంబంధము గలవి; ఈ విషయమును గూడ ఋషులు తెలిసికొని ప్రకటించి యున్నారు. ప్రకృతి

ప్రవృత్తియందు సకల రూపములలో నొక్కొక్క దానియందు నివి యన్నియు ప్రత్యక్షముగానో పరోక్షముగానో నివ్వటిల్లు చుండును.(113) ఉదాహరణమునకు మన సత్య మేదు భువనములందు నేడు పదములుగా సాక్షాత్కరించును. అనగా మనోమయ చైతన్య మన్న ప్రాణ మనస్స త్త్యాది సప్త తలములందును సప్తవిధ మానసికములుగ ప్రవర్తించును. భౌతికబుద్ధి, ప్రాణిబుద్ధి, శుద్ధబుద్ధి, సత్యబుద్ధియని ఇట్లు సప్తవిధతత్త్వము లందు సప్తవిధములుగావ్యాపించెందు మనోమయచైతన్యముయొక్క పరాకాష్ఠయైన యేడవ పదమే పరమ పరావర్తమగును. సప్తకిరణములు లేదా సప్తగోవులే యదితి; అనంతజనని; అవధ్యగోవు; పరాప్రకృతి; అనంత చైతన్యము; తదనంతర దర్శనములందు ప్రకృతి (పురుష ప్రకృతులలో రెండవ యంశము) లేక శక్తియని పేర్కొనబడిన భావనకు వేదమం దిదియే యాది మూలము. (ఇటులనే పురుష భావమునకు గూడ ప్రాచీన పశుపోషకుల యనుకార కల్పన 'వృషభము') ఈ యదితి (సప్తగోవులు) ప్రకృతిమాత. చైతన్యస్థితి గమన శక్తిగా తన యైహిక ప్రవర్తన లకు సప్తతలములందాయా రూపములు దాల్చి కొనసాగించును. ఇట్టివే సప్త చైతన్యవాహినులు, సప్తనదులు. ఇవి చైతన్య పారావారమందున్న సప్తతత్త్వార్థ సదృశములు; వీనినే పురాణేతి హాసములలో సప్త పదము లని, సప్త తలములని, సప్త భువనములని పేర్కొనిరి. ఈ సప్తవాహినులు మానవ చైతన్యమందు సమృద్ధిగా, నిరాటంకముగా, ప్రవహించుట వలననే మానవచైతన్య ప్రవృత్తి సంపూర్ణముగా ఫలించును. ఇదియేమానవుని సంపూర్ణ సంపన్నత; అతనిశక్తి పరిణామ విలాస సంపూర్ణత. మానవుని గోవు లీ సప్త నదీజలములను త్రాగుచున్నవని వైదిక సంకేత రూపకల్పన.

[113 I] ఈ రూపకల్పనలకు యథార్థాధారములున్నందున నీభావనలు సమ్మతమగుచున్నవి. నేటి మన సంస్కృతిని బట్టి పురాణేతి హాసములలోను, నూతన దివ్యజ్ఞాన సరణిలోను వీనిని సప్తలోకములుగా చిత్రించుట వలన నివి మనకు సహజముగ విదితమగుచున్నది. అటులనే ప్రాచీనార్యుల జీవిత విధానము, సామాజిక పరిసర స్థితి గతులను బట్టి

నాటి ఋషులు తదనుగుణ రూపకల్పనలతో చిత్రించి వివరించుట వారికి సహజము, సముచితమే యగును. ఈ విధముగా సప్త నదులలో సరస్వతికి గల స్థానము తేటతెల్లమగుచున్నది. మహాస్వనయగు ఋతసత్యతలమునుండి యవతరించునదే సరస్వతీ ప్రవాహము. వేదమందీ విషయము స్పష్టముగా వివరింపబడి యున్నది. మనము వ్యాఖ్యానించిన ప్రథమ మండలములోని మూడవ సూక్తమందు చివరి ఋక్కు దీనికొక యుదాహరణము. అందు 'మహో అర్ణః' (అపార పారావారము) అను వాక్యము దాని వెంబడే వాడబడిన 'మహా'స్వను శబ్దముయొక్క మూలమును సాక్షాత్కరించుచున్నది. దీనినే కొన్ని చోట్ల 'మహార్ణవః' అని వర్ణించిరి. ఇట్టి సూక్తములో సరస్వతీదేవికి 'మహో అర్ణము'నకు గల సహజ దృఢ సంబంధము వెల్లడియగుచున్నది. పిమ్మట వైదికగోవులను, వానికి (114) నింద్రునకును, సరస్వతి కాప్త బంధువైన సరమకును గల పరస్పర సంబంధములను పరిశీలింతము. కాని తత్పూర్వము సరస్వతికి మహార్ణవమునకు గల యన్యోన్యతను మఱికొంత గాఢముగా శోధించుట యవసరము. నా సిద్ధాంతానుసారము ధీశక్తికి, విశేషించి మానవాంతరంగ స్థితమైయున్న స్వయంప్రకాశ దివ్యబుద్ధికి సంకేతమైన దివస్పతియగు నింద్రుని పరముగా ప్రోక్తమైయున్న తక్కిన సముదుపృంద సూక్తముల పరిశీలనను సాగించుటకు గూడ పైన పేర్కొనిన మహార్ణస్సరస్వతీ సంబంధ నిర్వచన మత్యవసర మగుచున్నది.

పారావార స్రోతస్వినుల సంకేతము

[115-1] మధుచ్ఛందః ప్రోక్తమైన మూడవసూక్తములోని సరస్వతీపరమైన త్రిచమును (పుట 109 చూడుడు) విపులముగా పరిశీలింతము. సరస్వతి సత్యచైతన్య ప్రచోదనాశక్తియని గుర్తించితిమేని మొదటి రెండు ఋక్కుల (10, 11) యర్థము స్పష్టమగును. ఆ సత్యప్రచోదనము, సరస్వతి యనృతమును పూర్తిగా తొలగించి పునీతుని గావించును. పాపమంతయు నపవిత్రత; కేవలానృతాధర్మప్రేరిత చిత్తవికారములు; మిథ్యాప్రవృత్తసంకల్ప కార్యములు. మానవుడా యనృతమూలముగా జీవాహంకార ప్రవృత్తికుపక్రమించును. అందువలన విషయార్థ గ్రహణమంతయు ననృతములే యగును. ఋతసత్యము దృష్టశ్రుతములుగా నుపలభ్యమగుచున్నవి. వానివలన మానవాత్మకు విషయార్థములయెడ, పరిసర విషయములన్నిటియెడ నొక సత్యదృక్పథమేర్పడి మనగ్రహణశక్తియందు బలీయమైన పరిణామము సంభవించును; సత్యదృష్టివలన నంతరంగమందు సత్యస్థితి యేర్పడును; దాని మూలమున సహజముగా సత్యచిత్తప్రవృత్తులు, సత్యసంకల్పములు, సత్యకార్యములు ప్రభవించును. ఇదియే వేదములోని ప్రచోదనా తాత్పర్య ఫలితముల ముఖ్యాంశము.

[115-2] చోదయిత్రీ. ప్రచోదనముగావించునది. సరస్వతి. తేజస్పందనతో నిండి ధిషణాసమృద్ధయై యున్నది. మానవుడు సరస్వతీ తేజోవర్షముల సత్యానుగతముగా తన చైతన్యమును ధర్మచిత్తవర్తనముగాను, సద్భావమనోవర్తనమగునట్లును, ప్రబుద్ధుడై, వైదికఋషుల మతానుసారము [116] మానవ స్థితి జీవితముల ననృత దౌర్బల్య పరిమితులనుండి విముక్తిగావించు సత్యముల నాచైతన్యమందుత్తేజపరచి. తన వ్యాపారములనన్నిటిని పరమ పురుషునికి సమర్పించుచు జీవితమును పరమానందకైవల్యము వైపు సుపథమున నడిపించుటయే వేద యజ్ఞకార్యము. ఈ యజ్ఞము నుద్ధరించు దివ్యశక్తి యా సరస్వతి.

[116-1] నిరంతరము సరస్వతి ప్రసాదించు నీ యుత్తేజ ప్రబోధ మును 'కేతు' శబ్దమునందు సంగ్రహించిరి. సామాన్య మర్త్యుల యనృత గోచరమునుండి వేఱుగా వ్యక్తపఱచుటకు దీనిని తఱచు 'దివ్యకేతు' వని విశేషించి వివరించిరి. ఈ నిరంతరోత్తేజ ప్రబోధముల వలన మానవ చేతనా జాగ్రదవస్థలోనికి సరస్వతి మహాప్రాచుర్యము. నుత్కృష్టగమ నమును. సత్యచైతన్యమును. గొనివచ్చి వానితో మానవ భావనలన్నిటి నుజ్జ్వలములు గావించును. వైదిక ఋషులు నిరూపించిన యీ సత్య చైతన్యము సామాన్య మానవబుద్ధి కతీతమైన విజ్ఞానపదము ను విషయమును. నీ మానవాస్తిత్వాద్రి సానువుల మీది కెక్కుట కత్యంత ప్రయాసతో పూనుకొనవలెనను విషయమును. విస్మరింపరాదు. ఇది మన స్వాభావిక జాగ్రదవస్థకు జెందిన సహజప్రవృత్తిగాదు. ఇది పరాచైతన్యసుషుప్తి యందు మన సామాన్యేంద్రియముల కగోచరముగ నిగూఢమై యున్నది. "సరస్వతి తన నిరంతర ప్రచోదనా ప్రవృత్తివలన మన చిత్తములందు సత్యప్రబోధము గావించున"ను మధుచ్ఛందస్సు యొక్క వాక్య మిప్పుడు చక్కగా నర్థమగును.

[116-2] అయిన నీ ఋక్కునందు ప్రయుక్తమైయున్న శబ్దముల కేవల వ్యాకరణ రూపములను బట్టి. దీనిని మఱొక విధముగా ననువదించు టకు వీలుగలదు. 'మహో అర్ణః' అను వాక్యమును సరస్వతికి వర్తింప జేసి. "సరస్వతి మహా స్రోతస్విని. ప్రదర్శనమువలన మనలో జ్ఞాన ప్రబోధముగావించి మన భావనల నన్నింటియందు ప్రకాశించును" అని తాత్పర్యము చెప్పవచ్చును. ఏదెట్లయినను. సాయణుడు చెప్పినట్లు మహా స్రోతస్విని. సరస్వతి పంజాబుదేశములోని యొక లౌకిక నదియే యైన యెడల నీ ఋక్కు తాత్పర్యమంతయు నవకతవకయై. గందరగోళమైన పిచ్చివాగుడుగానే కన్పించును. అట్లుకాకపోయినను. మహాస్రోతస్విని నుత్కృష్ట ప్రచోదనా ప్రవాహముగా నిర్వచించినప్పటికిని. దానికి మహా సత్యచైతన్యాబ్ధితో సంబంధములేని విధముగా వేఱొక యర్థము చెప్పుటకు గూడ వీలున్నది. కాని యితర ఘట్టములందు తఱచు మహార్ణవ ప్రబల శక్తివలననే దేవతలు తమ కార్యములను నిర్వహించుచున్నట్లు స్పష్టముగా

నిర్దేశింపబడియున్నది. ఉదాహరణమునకు 10-67-12 వ ఋక్కులో "మహ్నామహతో అర్ణవస్య" [117] అని యున్నది. ఆ సందర్భమునందు సరస్వతి ప్రసక్తియే లేదు; ఆ వాక్యము సరస్వతిని నిర్దేశించుచున్నట్లూహించుట కెట్టి యవకాశముగూడ కన్పింపదు. వైదిక మంత్రములలో సరస్వతి నింద్రుని యంతరాత్మగా వర్ణించిన సంగతి సువిదితమే. అట్టియెడ నింద్రుడు వ్యోమాధిపతియై, సరస్వతి మాత్రము కేవలముగా నుత్తర భారతదేశములోని యొకానొక లౌకిక నదీప్రవాహమగుట యర్థరహితమే యగును. కాని యింద్రు డుజ్జ్వలబుద్ధికిని, సరస్వతి నిగూఢ విజ్ఞాన సత్యములనుండి యుపక్రమించు ప్రచోదనకును, సంకేతములైన యెడల, నా వాక్యభావ మతి గంభీరముగను నిర్దిష్టముగను స్ఫురించును. కాని, యట్టి నిర్వచనము వలన 'మహ్నామహతో అర్ణవస్య'యను వాక్యమునకు 'సరస్వతి యొక్క మహచ్ఛక్తి వలన'నని తాత్పర్యము చెప్పవలసి యుండును. ఇట్టి నిర్వచనములో సరస్వతి కపరిమిత ప్రాధాన్యత యేర్పడును. కాని ప్రముఖ దేవతలతో సమానముగ సరస్వతికింత ప్రముఖ స్థానము కానేరాదు. వేదమందెల్లెడల దేవతలందఱు సత్యశక్తివలననే (ఋతేన) వ్యవహరింతురని పదేపదే చెప్పబడియున్నది. అంతేగాక సరస్వతి యా సత్యమునకు సంబంధించిన దేవతాగణములో నొక్కతె మాత్రమే. వారందఱిలోను నామె సర్వగతమైనదియు కాదు. వారందఱి కన్న నున్నతమైనదియు కాదు. అందువలన "మహ్నామహతో అర్ణవస్య"యను వాక్యము ప్రయుక్తమైన ఘట్టములన్నిటి పిండీకృతాభిప్రాయమును బట్టి, నా వ్యాఖ్యానమే నవ్యము సమంజసము నైనదని దృఢమైనది.

[117-1] ఆ మహా స్రోతస్విని సరస్వతియేయని గాని, సత్య సాగరమని గాని, యెట్లు నిర్వచించి నప్పటికిని, వైదిక ఋషు లుదకములను, స్రోతస్వినులను, సముద్రమును, వ్యంగ్యముగాను, మానసిక తత్త్వార్థ సంకేతములుగాను, వాడి రనుటకు సందేహ మేమాత్రము లేదని దీనినిబట్టి తెలియుచున్నది. దీనివలన నికకొన్ని విషయములు గ్రహింపగలము. భారతీయ వేద వేదాంత పురాణ సారస్వతము నందంతటనేగాక

దార్శనిక తత్త్వ విచారములన్నిటిలో నస్తిత్వ వర్తనము నిరంతర పారావారముగ నుత్ప్రేక్షితమై యున్నదను సంగతి నీ సందర్భమున గమనింప వలెను. వేదమం దూర్ధ్వాధోజలములని రెండుదధులను పేర్కొనిరి. అధోజలము జడమనియు, నంతశ్చైతన్యమనియు, నిశీథమనియు, నవ్యక్తమనియు, నూర్ధ్వజలములు పరాచైతన్యమనియు, నుజ్జ్వలమనియు, సనాతనవ్యక్తమనియు, నివి మానవ బుద్ధి కగోచరములనియు చెప్పబడినది. వామదేవర్షి చతుర్థ మండలాంతిమ సూక్తమందీ సముద్రములను గూర్చి యిట్లు చెప్పెను.

(4-58-1) "సముద్రా దూర్మిర్మధుమాన్ ఉదార
దుపాంశునా సమమృతత్వమానట్।
ఘృతస్యనామగుహ్యం యదస్తి జిహ్వాదేవానా
మమృతస్యనాభిః"॥

"తేనెలొలుకు తరంగ మొకటి సముద్రమునుండి పైకి లేచును. అట్లు పైకెగయుచున్న తరంగమే సోమము (అంశు); దానివలన సంపూర్ణామృతత్వమును పొందును; (118) అది యుజ్జ్వల నైర్మల్య నిగూఢనామము; ('ఘృతస్య'-ఇచ్చట నేయి సంకేతము); ఇది దేవతల నాలుక; అమృతత్వముయొక్క నాభి." అని దాని యర్థము.

[118-1] ఈ ఋక్కులో వాడిన సముద్రము, మధువు,సోమము, ఘృతము సంకేతములనుట కెట్టి సందేహము లేదు. వామదేవుడు వర్ణించిన మధుతరంగము, హిందూమహా సముద్రములోగాని బంగాళాఖాతములోగాని యున్న యుప్పు నీటినుండి, లేదా గంగాసింధునదములలోని మంచి నీటనుండిగాని యెగసిన యుప్పెన కానేరదు. అంతకన్న నా మధువు నేతికి నిగూఢ నామముకాదు. అందువలన నా మాటలకు మానసికతత్త్వార్థము లవశ్యమని విదితమగుచున్నది. "మనలో గుప్తమైయున్న యంతశ్చైతన్యాగాధమునుండి (సముద్రము) యానంద మధుతరంగము (ఇదియే విశుద్ధాస్తిత్వము యొక్క ప్రహర్షము) పైకెగయుననియు, నా యానం

దము వలన మన మమృతత్వమును పొందగలమనియు, నీ యానందము నిగూఢాస్తిత్వము, బుద్ధి యందుద్భవించు నిర్మలోజ్జ్వలప్రబోధముల వెనుక నున్న నిగూఢ సత్యముగూడ నా యానందమే యనియు", వామదేవుని యభిప్రాయము. మనస్సు, మానసికేంద్రియానుభూతి యానందాధిదేవత యగు సోమదేవుని ప్రభావమే యని వేదాంతము గూడ చెప్పుచున్నది. ఇంద్రియ మనోనుభూతి యంతయు నస్తిత్వము తనలో నిగూఢముగా ధరించియున్న యానందరహస్యమును వెల్లడించు (వ్యక్తముగావించు) నుద్యమమందు గలుగు ప్రహర్షమే యని చెప్పవచ్చును. అందువలన నా యానందమును దేవతల జిహ్వ యని యుత్ప్రేక్షించిరి. దానితో నా దేవత లస్తిత్వ ప్రమోదము నాస్వాదింతురు. దానియందే యమర్త్యత్వ స్థితి యొక్క దివ్యప్రవర్తనా వ్యాపారములన్నియు కేంద్రీకృతమై ముడిపడి యున్నందున నది యా యమృతత్వముయొక్క నాభియై యున్నది. తరువాత రెండవ ఋక్కులో నీ విషయము నింకను విపులముగా వివరించెను.

[4-58-2] [119] "వయం నామ ప్రబ్రవామా ఘృతస్య
అస్మిన్ యజ్ఞే ధారయామా నమోభిః।
ఉప బ్రహ్మా శృణవచ్ఛస్యమానమ్
చతుః శృంగః అవమీ ద్గౌరఏతత్॥

ఈ ఋక్కు నవగాహనము చేసికొనుటకు ముందు, ఘృతసోమములు సంకేతములై నంచున యజ్ఞమే సంకేతమను విషయమును జ్ఞాపకముంచుకొనవలెను. [118] "ఈ నైర్మల్యనిగూఢ నామమును వ్యక్తముగావింతము. అనగా నిగూఢాస్తిత్వ ప్రహర్షమగు నీ సోమరసమును వెలువరింతము. అస్తిత్వాధిపతియగు చైతన్యశక్తి (దివ్య సంకల్పశక్తి), యగ్నికి నమస్కారము లర్పించుటవలన నీ యైహిక యజ్ఞమందది ధరింపబడునుగాక। ఆ యగ్ని ముల్లోకములకు చతుశ్శృంగోపేత వృషభము. అతడు మానవాత్మభావము నాకర్ణించిన తోడనే యా నిగూఢ ప్రహర్షనామమును దాని రహస్య స్థానమునుండి యుత్సర్జనము గావిం

చును." అని యీ ఋక్కునకు తాత్పర్యము చెప్పవచ్చును. వామదేవ ప్రోక్తమైన యీ ఋక్కునందు వలెనే యిటువంటి యితర ఘట్టములు కొన్నిటియందు వైదిక ఋషులు బహు జాగ్రత్తగా పరిష్కృతము గావించి నిర్మించిన కర్మపరమైన యీ చ్ఛాదనము మనకంటి ముందున్న పొగమంచు మటుమాయమై వేదరహస్యము. వేదాంతసత్యము బయ ల్పడుచున్నది.

[119-1] వామదేవుడు వర్ణించిన సముద్ర మెట్టిదోయని శంకింప నవసరము లేకుండ నా సూక్తములోనే యయిదవ ఋక్కులో దానిని ప్రస్ఫుటముగా హృదయ సముద్రమని పేర్కొని దానినుండి యుజ్జ్వ లోదకధార ప్రభవించునని వివరించెను. ఆ ప్రవాహము క్రమముగా నంతర్హృదయముచేతను బుద్ధిచేతను పునీతము గావింప బడునని చెప్పెను ("అంతర్హృదా మనసా పూయమానాః"). ఆ సూక్తాంతిమ ఋక్కులో నీ యస్తిత్వమంతయు త్రితయముగా ప్రతిష్ఠితమైనట్లు వివరించెను. మొదటిది యగ్నిపదమందు; ఇది సత్యచైతన్యమని యితర ఋక్కులవలన తెలిసికొనియున్నాము; ఇది యగ్నియొక్క స్వస్థానము; "స్వందమం ఋతం బృహత్". రెండవది హృదయమందలి పారావారమందు; ఇదియే హృదయసముద్రము: మూడవది మానవజీవితమందు.

[4-58-11.] "ధామంతే విశ్వం భువనం అధిశ్రితం
అంతః సముద్రే హృద్యంతరాయుషి।"

అనగా "పైన పరాచైతన్యము. క్రింద నంతశ్చైతన్యము. నీ రెండింటికి మధ్య ప్రాణి జీవితము": ఇదియే యస్తిత్వమును గూర్చి వైదికభావము.

[119-2] ఉజ్జ్వల స్రోతస్విను లగమ్య మా పరాచైతన్యము. [120] హృదయమందున్న యంతశ్చైతన్యము వాని జన్మస్థానము. ఆ యుజ్జ్వల స్రోతస్వినియే మధుతరంగము. ఊర్ధ్వసముద్రమును 'సింధు' వని గూడ పేర్కొనిరి. ఈ శబ్దమునకు సముద్రమని మాత్రమేగాక నది యనిగూడ నర్థము చెప్పవచ్చును. కాని యీ సూక్తమందు దాని యర్థము

సముద్రమే యని స్పష్టమగుచున్నది. ఈ యుజ్జ్వల స్రోతస్వినులను గురించి వామదేవుని విశిష్ట వివరణమును గమనింతము. పణులు గోవునందు (గవి) త్రితయముగా దాచిపెట్టిన యుజ్జ్వలనైర్మల్యమును(ఘృతం) దేవతలు వెదికి కనిపెట్టిరని మొట్టమొదటనే చెప్పెను. వేదమందు 'గో' శబ్దము 'ఆవ'ని, 'కాంతి' యని రెండర్థములతో వాడబడినదని తెలిసికొంటిమి. ఆవు బాహ్యసంకేతము; కాంతి యంతరార్థము. పణులు గోవులను దొంగిలించి దాచిరను రూపకము వేదమందు సర్వత్ర కన్పించుచున్నది. ఈ ఘట్టములో సముద్రము, (హృదయసముద్రము), సోమము, ఘృతము, మానసికతత్త్వార్థసంకేతములే యైనందున పణులు దాచగా దేవతలు కనుగొనిన ఘృతధారిణియైన గోవుగూడ కేవల లౌకిక పశువుగాని, భౌతిక కాంతిగాని, గాక యంతః ప్రకాశమునకు సంకేతమే యగును. యథార్థముగా నీ గోవు "అదితి"; అంతశ్చైతన్యమందు నిగూఢముగా పదిలమై యున్న యనంతచైతన్యము; విముక్తి జెందిన మానసేంద్రియానుభూతి గ్రహించు ప్రమోదరహస్యము, ధిషణయొక్క యుజ్జ్వల ప్రచోదనాగ్రహణము, పరమ విజ్ఞాన దృష్టియునగు నీ మూడింటి భాసుర నైర్మల్యమే గోవునందు త్రితయముగా దాచబడిన ఘృతము. ఈ విషయము మఱొక ఋక్కులో విదితము గావింపబడినది:

[4-58-4] "త్రిధాహితం పణిభి ర్గుహ్యమానం గవి దేవాసో
ఘృత మన్వవిన్దన్।
ఇంద్ర ఏకం సూర్యఏకం జజానవేనాదేకం స్వధయా
ని ష్టతక్షుః॥"

ఈ ఋక్కులో రెండవపాదమునకు "ఇంద్రుడొకదానిని, సూర్యుడొకదానిని, పుట్టించిరి. ఒకదానిని సహజముగా దేవతలు వేనునినుండి పెంపొందించిరి"; అని తాత్పర్యము. ఇంద్రుడు ధీ శక్తి కధిపతి; సూర్యుడు విజ్ఞానతేజమున కధిపతి; వేనుడు (సోమ) మనః ప్రమోదస్థితి కధిపతి, మానసేంద్రియమును సృజించువాడు.

[120-1] ఈ సందర్భమునందే పణు లాధ్యాత్మిక పురోగమనమును నిరోధించు శక్తులనియు, తమ శ్శక్తులనియు, ద్రవిడదేవతలుగాని ద్రావిడజాతివారుగాని ద్రవిడవ్యాపారులుగాని కారనియు, స్పష్టమగుచున్న విషయముగూడ గమనింపదగును. దీని యనంతర ఋక్కు:

[4-58-5] "ఏతా అర్షన్తి హృద్యాత్సముద్రా చ్ఛతవ్రజా రిపుణా నావచక్షే,
ఘృతస్యధారా అభిచాకశీమి హిరణ్యయో వేతసో మధ్యఆసామ్॥".

ఈ ఋక్కునం దాఘృతధారలు హృదయసముద్రమునుండి ప్రభవించు
ననియు, నవి కనిపించకుండునట్లు శత్రువుచే వందగోష్ఠములలో (చెర
లందు) దాచబడినవనియు, చెప్పెను. [121] ఇచ్చట 'ఘృతస్యధారా'
యను వాక్యమునకు నేతినదులనిగాని, జలప్రవాహములనిగాని యర్థము
జెప్పుట యసమంజసము నసంగతము. నేతిధారలు, జలప్రవాహములు
హృదయసముద్రమునుండి పుట్టవు; ఏ లౌకిక సముద్రమునుండియు పుట్టు
నవి కావు; అట్టి ధారలనుగాని ప్రవాహములనుగాని దారిలో దుష్టద్రావిడు
లడ్డుపెట్టిరని యనుకొన్నప్పటికిని వానినార్యదేవతలకుగాని యార్యులెవ
రికిగాని యీషన్మాత్రముగూడ కనిపింపకుండ జేసిరనుట కర్థములేదు.
అయినను వాని నెవరైనను వందగోష్ఠములలో నెట్లు బంధింపగలరో
యూహించుటకుగూడ వీలు లేదు. మన పూర్వులు వారి ప్రాచీన చరి
త్రాంశములను తమ సంతతివారికి తెలియకుండునట్లు కప్పియుంచుటకు
గందరగోళముచేసి యతిక్లిష్టమైన కట్టుకథలలో నిట్లు రహస్యముగా భద్ర
పఱచిరనుట యుక్తముగా తోపదు. ఈ ఘట్టమందు వృత్రుడుగా వ్యవహ
రించిన శత్రుశక్తియగు పణి కార్యము మానసికతత్త్వార్థప్రవృత్తి కాదని
శంకించుటకు తావు కనిపింపదు. తా నతిజాగ్రత్తగా కర్మసంకేతపరముగా
రూపొందించి భద్రపఱచిన యీ నిగూఢ గంభీరాధ్యాత్మిక భావము నిట్లతి
ఘోరముగా నపార్థము గావింతురని ఋషి కలలోనైన తలపోసి యుండడు.

తన పవిత్ర మంత్రముల కిట్టి గతి పట్టుటను చూచినయెడల వామదేవ మహర్షి తప్పక నిలువున నిర్ఘాంతుడగును. కాకున్న, ఘృతమునకు నీరని యర్థముచెప్పి, హృదయసముద్రము నొక వినోదసరస్సని భావించి, ద్రావిడులా సరోవరప్రవాహములకు కట్టలువేసి యార్యుల కా నీటిని కని పింపకుండ జేసిరని వ్యాఖ్యానించుట కేమాత్రము వీలులేదు. ఏలనన, పంజాబు దేశమందలి నదులు హృదయానురంజకమైన యొక సరోవరము నుండి పుట్టుచున్నట్లు భావించుట కవకాశమున్నప్పటికి నా ప్రవాహములను త్రితయముగా గోవునందు భద్రముగావించుటకు, నా గోవు నొక గుహలో దాచుటకు, నెంత తెలివిగల ద్రావిడునికైన నెంత కల్పనాచాతుర్యముగల మేధావికైన శశవిషాణమే.

[121-1] "ఇది కనిపించకుండునట్లు వందగోష్ఠములలో శత్రువుచే బంధింపబడి హృదయసముద్రమునుండి యుద్గమించునని ఋషి చెప్పెను.

[4-58] "సమ్యక్స్రవన్తి సరితో న ధేనా
అన్తర్హృదా మనసా పూయమానాః।
ఏతే అర్షన్త్యూర్మయో ఘృతస్య
మృగా ఇవ క్షిపణోరీషమాణాః॥ 6.
సిన్ధోరివ ప్రాధ్వనే శూఘనాసో
వాతప్రమియః పతయన్తి యహ్వాః।
ఘృతస్య ధారా అరుషో న వాజీ
కాష్ఠా భిన్దన్నూర్మిభిః పిన్వమానః॥ 7.
అభి ప్రవన్త సమనేవ యోషాః
కల్యాణ్యః స్మయమానాసో అగ్నిమ్।
ఘృతస్య ధారాః సమిధో నసన్త తా
జుషాణో హర్యతి జాతవేదాః॥ 8.

"వానిమధ్య బంగారు వెన్నెగల తుంగ (వేణు) యున్నందున నేనా యుజ్జ్వల ధారలవంక జూచుచున్నాను. అవి యఖండముగా బుద్ధి చేతను, నంతర్హృదయము చేతను. పునీతములు గావింపబడుచు నదీ ప్రవాహములవలె స్రవించుచున్నవి. సారథియొక్క యదుపు లోనున్న మృగములవలె నా యుజ్జ్వలతరంగము లుద్గమించుచున్నవి. ఊర్జస్వల శక్తుల వలన ("వాత. వాయువు". అనగా ప్రాణశక్తులవలన) నిగ్రహింప బడుచున్నప్పటికి సముద్రోన్ముఖపథమున ('సింధు' అనగా మూర్ధ్వోదధి) పరుగిడుచున్నట్లు తత్తరంగ పోషణ బలముతో తన యావచ్ఛక్తిని వినియోగించి తన్ను పరిమితముగావించు నవధుల నన్నిటిని భేదించుటకు ప్రయాసోత్సాహములను ప్రదర్శించు నశ్వమువోలె యా యుజ్జ్వల ధారలు నవిరళ ప్రబలవేగముతో నధిగమించుచున్నవి." యని వర్ణించెను. ఇదియంతయు గూఢజ్ఞ కవితా చాతుర్యమని ప్రత్యక్షమగుచున్నది. ఋషి తన భావము లపవిత్రుల కనర్హులకును దుర్జ్ఞేయముగా నుండునట్లు సంకేతములతో నతి చమత్కారముగా గుప్తము గావించెను. జిజ్ఞాసువులకు దాని రహస్యము యథావిధిగా విశదమగును. ఈ ఘట్టములో ఋషి ప్రదర్శించిన విషయము — "ఆ దివ్యజ్ఞానము సర్వదా యనవరతము మన చిత్తమందు ప్రసరించు చున్నను (122) నది మనకు గోచరింప కుండునట్లు తమశ్శక్తు లంతరంగము నావరించి మన బుద్ధి విషయముల నింద్రియ చేష్టలకును నింద్రియానుభూతికిని పరిమితము గావింతురు. తన్మూలమున ననంత పరాచైతన్య తీరములకు నిరంతర మొరసికొనుచున్న యాయస్తిత్వానంద తరంగములు మానసేంద్రియ ప్రాణశక్తి వ్యాపారములచే నిబద్ధమై కనిపింపక పోవుచున్నవి. అవి కశ్యములతోను పగ్గములతోను బంధింపబడి యదుపులో నుంచబడిన గుఱ్ఱములవలె నున్నవి. కాంతితరంగములవలన వాని బలము సంపూర్ణముగా పెంపొంది యుఱుకుట కుత్సాహముతో నాయాసపడుచున్న గుఱ్ఱములాగున బంధనములను భేదించుకొని సోమరస యజ్ఞమూల పదమున కభిముఖమై యథేచ్ఛముగా ప్రవహించును.

(4-58) "కన్యాఇవ వహతుమే తవా ఉ అంజ్యంజానా
అభిచాకశీమి।
యత్ర సూమః సూయతే యత్ర యజ్ఞో ఘృత
స్యధారా అభితత్పవన్తే। 9
అభ్యర్షత సుష్టుతింగవ్య మాజిమస్మా సుభద్రా
ద్రవిణా నిధత్త।
ఇమం యజ్ఞం నయత దేవతానో ఘృత
స్యధారా మధుపత్ప వన్తే। 10
ధామన్తే విశ్వం భువన మధి శ్రితమన్తః సముద్రే
హృద్యన్త రాయుషి।
అపామనీకే సమిథేయ అభృత స్తమశ్యామ
మధుమన్తంత ఊర్మిమ్॥ 11

[122-1] ఈ గమ్యమునే పైన నుదహరించిన దశమ ఋక్కులో మధుమంతమని (మధుమత్) వివరించెను. అదియే పరమానందపదవి. కైవల్యము, ముక్తి, అపవర్గము. చివరి ఋక్కులో నీగమ్యమే 'సింధువు' పరాసముద్రమను విషయమును స్పష్టము గావించెను. ఈ తుది ఋక్కులో వామదేవుడు- "ఉదకములన్నియు కలిసి సమకూడునెడ వాని బలముమీద నిలబడిన నీ (అనగా అగ్నియొక్క, దివ్యపురుషుని, చతుశ్శృంగ వృషభుని) మధుతరంగము నాస్వాదింతుముగాక!"- అని స్తుతించెను.

[122-2] వైదిక ఋషులయొక్క యీ ప్రధాన మూల భావమునే దశమమండలములో సృష్టి ప్రతిపాదికమైన నూటయిఱువదితొమ్మిదవ సూక్తమందు వివరించిరి. అందంతశ్చైతన్య మిట్లు వర్ణింపబడియున్నది:

[10-129] "తమ ఆసీ_త్తమసా గూ_ళ్హమ_గ్రే ఽ_ప్రకేతం
సలిలం సర్వమా ఇదమ్।
తుచ్ఛ్యేనాభ్వ పిహితం యదాసీ త్తపస_స్తన్మ
హినా జాయ_తైకమ్॥ 3

కామ_స్తద_గ్రే సమవ_ర్తతాధి మనసో రేతః ప్రథమం
యదాసీత్।
సతో బన్ధు మసతి నిరవిన్దన్ హృది ప్రతీష్యా
కవయో మనీషా॥ 4

తిరశ్చీనో వితతో రశ్మిరేషామధః స్విదాసీ దుపరి
స్విదాసీత్।
రేతోధా ఆసన్మహిమాన ఆస_న్త్స్వధా అవస్తా
త్ప్రయతిః పరస్తాత్॥ 5

"ఆదియందంతయును తమోగర్భితమైన తమస్సుగా నుండెను. అది మనశ్చైతన్యములేని మహోదధి .... దానినుండి దాని శక్తిప్రభావము వలన నేకత్వముద్భవించెను. ప్రారంభమున నది యందులోనే మనస్సునకు ప్రథమబీజమైన యభిలాషగా సంచరించెను. ధీమంతు లసత్తునందు సత్తును నిర్మించు దానిని [123] కనుగొనిరి. హృదయమందు సంకల్పిత ప్రేరణమువలన ధిషణతో దానిని తెలిసికొనిరి. ఆ కాంతిరేఖ క్షితి సమాంతరముగా వ్యాప్తించినది. ఉపరి తలమందొకటియు. నధోతలమందొకటియు నుండెను." ఇది దానిలోని భావసంగ్రహము. ఈ త్రిచమందు వామదేవుడు చతుర్థమండలములో ప్రదర్శించిన భావములే కాల్పనికాచ్ఛాదనరహితముగా తేటతెల్లము గావింపబడినవి. ఆదిలో నంతశ్చైతన్య సముద్రమునుండి హృదయమందది యొక కాంతిగా నవతరించి యా హృదయసముద్రమునం దవ్యక్త సదానందాభిలాషగానే సంచరించును.

తదనంతర మావిర్భవించు మానసేంద్రియమునకే యభిలాషయే తొలి బీజము. దేవత లంతశ్చైతన్యమనస్సునుండి చైతన్యప్రవృత్తినిర్మాణమున కుపాయము నీ యభిలాషవలననే తెలిసికొందురు. హృదయ సముద్రమునందు సంచరించుచున్న యీ యవ్యక్తాభిలాషను దేవతలు గుర్తించి సంకల్పిత ప్రేరణను, ధిషణను, పెంపొందించుట వలన దానిని వ్యక్తపఱచి వెలువరింతురు. ఇదియే 'ప్రతీష్యా'; అనగా, ధిషణాసంకల్పమని యర్థము. అంతశ్చైతన్యమునుండి ప్రకృతియొక్క కేవల యూర్జస్వల ప్రాణచైతన్యమునందు పుట్టునట్టి యస్ఫుట ప్రాథమి కాభిలాష కీ ధిషణాసంకల్ప మెంతో భిన్నమైనదని స్పష్టముగావించుటకై యీ విశిష్ట వాక్యము ప్రయుక్తమైనది. ఈ విధముగా జనించిన చైతన్య ప్రవృత్తి దాని పైన, క్రింద, నున్న రెండు వ్యాప్తులకు మధ్య దిగంతరాళ మంతయు విస్తరించునట్లు కన్పించును. దాని క్రింద తమోమయ నిద్రాణాంతశ్చైతన్యము; పైన నుజ్జ్వల నిగూఢ పరాచైతన్యము. ఈ రెండు నూర్ధ్వాధస్సముద్రములు.

[123-1] పురాణేతిహాసములందు కన్పించు సాంకేతిక కల్పనలు, వానిలో విశేషించి ప్రళయానంతరము శ్రీ మహావిష్ణు వనంత యాదిశేష తల్పముపై శయనించి పాలకడలిమీద నిద్రించు రూపకల్పన, మీ వైదిక సంకేతరూపము వలన నతి స్పష్టముగా విశదమగుచున్నది. "రాహుకేతువులనెడు సర్పములు సూర్యచంద్రులను మ్రింగుటవలన గ్రహణములు సంభవించునను నట్టి పెక్కు పుక్కిటి కథలను నమ్ముచు మూఢ విశ్వాసములు గల హైందవమతాస్పృకులు, కవులు, పురాణకర్తలు నెంతో చులకనగా సృష్టికి పూర్వము మనవంటి యింద్రియాత్మక దేహధారియైన విష్ణువను వాడొకడు వాస్తవ సర్ప రూపముగల పాన్పు నొకదానిమీద శయనించి యథార్థమైన పాల సముద్రము నొకదానిమీద తేలుచు నిద్రించు చుండెనని నమ్మినవారైనందున, వారు కల్పించిన యిట్టి గాథల కొక యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ భావము నాపాదించుట వ్యర్థ పాండిత్య ప్రకర్షయే"యని పూర్వపక్షము గావింతురు. కాని, యీ గాథల కీ యర్థము చెప్పుట కెట్టి త్రిప్పుట లవసరము లేదనినా యుత్తరవాదము.

ఆ పురాణ కవు లెంతటి మూఢ విశ్వాసము గలవారలై నప్పటికిని, వారి గాథలందు మాత్రము వారు విశదము చేయదలచిన భావములు కన్నులు చెవులున్న వారందఱికిని (124) వినినంతటనే సువిదిత మగునట్లు ప్రకటించిరి. వారా విష్ణుమూర్తి శయ్యగా చిత్రించిన పామున కనంతుడని పేరిడిరి. అనంతమనగా నంతములేనిది. ఆ యొక పేరును బట్టియే యీ కల్పన యంతయు సంకేత గర్భితమని రూఢియగుచున్నది. సర్వవ్యాపియైన విష్ణువు సృష్టికి పూర్వ మనంత వలయములపై నిద్రితుడై యుండును. పైన నుదహరించిన వైదిక సంకేతకల్పన వలన నది శాశ్వతాస్తిత్వ పారావారమని స్పష్టమగు చున్నది. ఈ సముద్రమే యానందమయము. మధుమంతము; మధుక్షీరములుగూడ వైదిక సంకేత రూపములే. వామదేవుని సూక్తమునందు దర్శించిన మధు విస్పుట పేర్కొనబడిన తీయని పాలు తప్ప వేఱుకాదు.

[124-1] దీనినిబట్టి పురాణేతిహాసములలో సాంప్రదాయికముగా వాడిన సంకేతము లన్నియు వైదికరూపములేయని రూఢియగుచున్నది. వారిదృష్టిలో సముద్ర మనంత సనాతనస్థితికి సంకేతము. స్రోతస్విని లేక నదీరూప మస్తిత్వ చైతన్య ప్రవాహమునకు సంకేతము. సప్త స్రోతస్వినులలో నొకటియగు సరస్వతి సత్యచైతన్యమునుండి వెలువడు ప్రచోదనా ప్రవాహ మైనందున తక్కిన యాఱును మానసిక తత్త్వార్థ సంకేతములుగనే యుండవలెను.

[124-2] కాని, యీవాదన యత్యంత సాధ్యముగను, పృథ సమ్మతముగ నున్నను, మన సిద్ధాంత మీ కేవలానుమాన ప్రాతిపదికల మీదనే యాధారపడునది కాదు. వామదేవ సూక్తమందు 'ఘృతస్య ధారా' యని చెప్పబడిన నదులు నేతినదులు కావనియు, మానసిక తత్త్వార్థ సంకేతములే యనియు గ్రహించినట్లే యన్యసూక్తములందు పేర్కొనబడిన తక్కిన నదులుగూడ సంకేతరూపములే యని దృఢపఱచుటకు వేదమందు ప్రబల నిదర్శనము లున్నవి. ఈ యుద్దేశముతో నగ్నిపరముగా విశ్వామిత్ర ప్రోక్తమైన తృతీయ మండల ప్రథమ

సూక్తము నొకదానిని పరిశీలింతము — వామదేవు డుజ్జ్వల నైర్మల్య స్రోతస్వినులను గూర్చి ప్రయోగించిన సునిశ్చిత విస్పష్ట భాషతోనే విశ్వామిత్రుడు తన సూక్తమందు సప్తస్రోతస్వినులనుగూర్చి స్ఫుటముగా నసందిగ్ధముగా ప్రశంసించెను. ఈ యిరువురు మహర్షుల మంత్రములలో నత్యంత విభిన్న సందర్భార్థములందును, నిశ్చిత భావ సామ్యత కన్పించుచున్నది.

———///———

సప్త స్రోతస్వినులు

వేదమందు సర్వత్ర జలములనుగూర్చి, నదులనుగూర్చియు, విశేషించి దివ్యోదకములనుగూర్చి ('ఆపో దేవీః, ఆపోదివ్యాః'). క్వాచిత్కముగా నుజ్జ్వల సూర్యలోక కాంతిని ధరించుచున్న యుదకములనుగూర్చి లేదా సూర్యదేవుని భాసురోదకములనుగూర్చి (స్వర్వతీరాపః) చెప్పబడియున్నవి. దేవతలుగాని, దేవతల సహాయముతో మానవుడుగాని యుదకములను ప్రవహింపజేయు సంకేత రూపకల్పన వేదమం దెడనెడ వర్ణింపబడియున్నది. వేదములో సర్వత్ర మానవుడు కాంక్షించునవి, పణివృత్రాదులతో నిరంతరము పోరాడి దేవతలు మానవుని కందజేయునవి, మూడు విజితార్థములు - గోవులు, జలములు, సూర్యుడు లేదా సూర్యలోకము. (గావః, అపః, స్వః). వేదమందు ఋషులు ప్రశంసించిన యుదకములు కేవల లౌకిక వర్షోదకములే యనియు, వైదిక స్రోతస్వినులు ద్రావిడులు బంధించి కట్టడిలో నుంచుకొన్న యుత్తర భారతదేశమందలి జలప్రవాహములేయనియు, పణివృత్రాదులు ద్రావిడులేయనియు, వైదిక గోవులు కేవల లౌకిక పశువులేయనియు, నా యావులను వలస వచ్చిన యార్యుల యొద్దనుండి దోచి దాచిన పణివృత్రాదులా ద్రావిడులే యనియు, వ్యాఖ్యాతలు వేదసూక్తములనుబట్టి సాధించుచున్నారు. కాని స్వర్విషయ నిర్వచనమం దిట్టి వ్యాఖ్యానములకు తావేమియు కనిపించుటలేదు. నల్లని ముక్కిడి ద్రావిడ శత్రువు లార్యులకు సూర్యుని కనబడకుండ దాచిపెట్టిరని చెప్పుటకు వీలు లేదు. అట్టి యెడ స్వర్విజయము, కేవలము వానమబ్బుల మాటున నుండిగాని, గ్రహణములనుండిగాని, నిశీధమున కానరాక పోయిన సూర్యుని విముక్తి గావించుటయే యని చెప్పవలసి వచ్చును. కాకున్న యజ్ఞములు చేయుట వలన వచ్చిన తరువాత పరలోకప్రాప్తియే స్వర్విజయమని చెప్పవలెను. అయినప్పటికిని, వేదసూక్తములలో గుప్తమైయున్న గంభీరమైన యాధ్యాత్మిక భావముల

మాటయటుంచి. గోవులను, జలములను, సూర్యుని, స్వర్గమును మిళితము గావించు విచిత్ర సంస్థాపనకు తప్పక యేదైన నొక యంతరార్థ ముద్దేశింపబడెనని తోచుట సహజము. అట్టి పరామర్శ కేమాత్రము పూనుకొన్నను వెంటనే వేదమంత్రము సంకేతార్థప్రయోగమే యని స్ఫురింపక తప్పదు. ఆవులని, కాంతికిరణములని రెండు ప్రసిద్ధార్థములను బోధించు [126] గో శబ్దము సత్యభాస్కరుడు, జ్ఞానాదిత్యుడు నగు సూర్యదేవుని వలన నుదయించు తేజఃకాంతులనే సూచించు చున్నవని విదితమగును. వేదమందు ఋతం బృహత్తని సత్యతేజమని పేర్కొనబడిన సూర్యదేవుని సత్యజ్ఞానప్రతిభతో నధిగమింపగల యమర్త్యలోకమే 'స్వః' యను విషయము స్పష్టము కాగలదు "ఆపో దేవీః, దివ్యాః, స్వర్వతీః" అని పేర్కొనబడిన దివ్యోదకములా యమర్త్యస్థలమునుండి మానవ బుద్ధిలోనికి వర్షించు నూర్ధ్వచైతన్య ప్రవాహములే యను విషయమునుగూడ తెలిసికొందుము.

[126-1] వేదమందు కొన్ని వ్యస్త సూక్తములపై ఖరి పంజాబు దేశములోని లౌకిక నదీ జలముల కొఱకు గావించిన సమర వృత్తాంతము లాగుననో, వరము కొఱకు గావించిన స్తుతి ప్రార్థనల లాగుననో స్థూల దృష్టికి కన్పించును. దానినిబట్టి యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ వ్యాఖ్యానము వ్యర్థమనియు ననవసరమనియు కొందఱి వాదన. కాని, వేదములో సూక్తముల నిట్లు విడగొట్టి యే ఘట్టమున కాఘట్టమునకు తోచిన యర్థము లాగుట యుక్తముకాదు. వేదమంతటిని సమగ్రముగా నేక సూత్ర ప్రకారము వ్యాఖ్యానించుటయే సక్రమమైన పద్ధతి. సాయణుడు గోశబ్దమునకు సందర్భానుసారముగా కొన్నిచోట్ల నావులని, కొన్నిచోట్ల కిరణములని యచ్చటచట చౌకబారుగా నీళ్ళని గూడ నర్థము చెప్పినట్లు, వైదిక పరిభాషలో మాటల కన్నిటికి నే ఘట్టమునకా ఘట్టమునందు తోచినట్లు విభిన్నార్థముల్లు చెప్పి దుర్బోధములుగా నున్న సందర్భములను తప్పించుకొని ఋషులు చెప్పదలచిన భావములను తలక్రిందులు చేయవచ్చును. (సాయణుడు ఋత శబ్దమునకు గూడ నిట్లే నీరని, యజ్ఞమని, సత్యమని పరస్పర వ్యతిరేకములైన నానార్థములను

జెప్పెను. విశేషించి యైదారు ఋక్కులుగల చిన్నచిన్న సూక్తములలో గూడ నొకే శబ్దమునకు నొకే సూక్తములో మూడు రకములైన యర్థము లను జెప్పి తన కభిమతమైన తాత్పర్యమును సాగదీసిన ఘట్టములు కన్పించుచున్నవి.) ఇట్లేదో యొకవిధముగా కేవల వ్యక్త సందర్భ శుద్ధి గల తాత్పర్యములను సాధించుట సలక్షణ వ్యాఖ్యానము కానేరదు. అట్టి నిర్వచన మశాస్త్రీయము ననుచితము నగును. అంతేగాక యిట్టి పద్ధతుల నవలంబించి యెవరికి తోచిన యర్థమువారు చెప్పుకొని తమతమ యభి మత తాత్పర్యములను సాధించుకొన వచ్చునేగాని వివేచనగల నిష్పాక్షిక బుద్ధి కవి ఋషులుద్దేశించిన యర్థములుగా దృఢము కానేరవు.

[126-2] ఇట్లుగాక సుసంగతమైన స్థిరపద్ధతి నొకదానిని సర్వత్ర నవలంబించిన యెడల వేదమునకు కేవల లౌకికార్థము చెప్పుట యసా ధ్యమేయగును. ఉదాహరణమునకు వశిష్ఠ ప్రోక్తమైన సప్తమమండలము లోని నలుబది తొమ్మిదవ సూక్తమును గ్రహింతము. ఇది నాలుగు ఋక్కులుగల చిన్న సూక్తము.

(7-49) "సముద్ర జ్యేష్ఠాః సలిలస్య మధ్యాత్పునానా యంత్య నివిశమానాః।

ఇంద్రో యా వజ్రీ వృషభో రరాద తా ఆపో దేవీ రిహ మామవంతు॥ 1

యా ఆపో దివ్యా ఉతవా స్రవంతి ఖనిత్రిమా ఉతవా యాః స్వయంజాః।

సముద్రార్థాయాః శుచయః పావకాస్తా ఆపో దేవీ రిహ మామవంతు॥ 2

యాసాం రాజా వరుణోయాతి మధ్యే సత్యానృతే అవ పశ్యం జనానాం।

మధుశ్చుతః శుచయోయాః పావకాస్తా ఆపోదేవి రిహ మామవంతు॥ 3

యాసు రాజా వరుణో యాసు సోమో విశ్వే దేవా
యాసూర్జం మదంతి।
వైశ్వానరో యాస్వగ్నిః ప్రవిష్టస్తా ఆపో దేవీ
రిహ మామవంతు॥ 4

ఈ సూక్తము దివ్యోదకముల కుద్దిష్టమైనది. ఇందు రెండవ ఋక్కునకు విడిగా సామాన్య లౌకికార్థము చెప్పుట సులభమే. "స్వయముగా నేర్పడిన కాలువలనుంచి గాని, త్రవ్వబడిన కాలువలనుంచి గాని, సముద్రోన్ముఖముగా ప్రవహించునట్టి పవిత్రములైన, పునీతము గావించునట్టి, దివ్యజలములు నన్ను రక్షించునుగాక!" యని యర్థము సాధ్యమయినదే. (127) ఇచ్చట భౌతిక నదులని, సామాన్య జలములని, కాలువలని చెప్పుట కవకాశ మున్నది. 'ఖనిత్రిమా' యను వాక్యమును బట్టి కేవలము నూతులని గూడ చెప్పవచ్చును. వశిష్ఠమహర్షి యీ ఘట్టమునందు భౌతిక జలముల నుద్దేశించె ననియు, 'దివ్య' శబ్దము స్తుతి పరముగా నలంకారార్థము ప్రయుక్తమయ్యెననియు సాధింపవచ్చును. లేదేని వశిష్ఠు డిందు 'వాననీరు, నూతినీరు, ఏటినీరు' అను మూడు రకములైన నీటిని వర్ణించెనని యీ ఋక్కును మఱొక విధముగా వ్యాఖ్యానింపవచ్చును. కాని యీ లౌకికార్థవ్యాఖ్యానములను సూక్తమునకు సాంతముగా వర్తింపజేయుటకు ప్రయత్నించినయెడల నా యర్థమంతయు పటాపంచలై పోవును. "వజ్రాయుధుడు, వృషభుడునగు నింద్రునిచే విదీర్ణమై విరామములేక పునీతముగావించుచు సముద్రాగ్రజమై పరువిడు ప్రవాహము మధ్య సాగిపోవుచున్న దివ్యజలములు నన్ను పెంపొందించునుగాక! స్వయముగానేర్పడినవి, లేక త్రవ్వబడినట్టి, కాలువలనుంచి సముద్రోన్ముఖముగా ప్రవహించుచు పవిత్రములై పునీతము గావించుచున్న దివ్యజలములు నన్ను రక్షించునుగాక! వేనిమధ్య వరుణరాజు సత్యానృతములను గమనించుచు సంచరించుచుండునో, యేవి పవిత్రములై పునీతముగావించు తేనెలొలుకుచుండునో, యాదివ్యజలములు

నన్ను పెంపొందించునుగాక। వేని శక్తియందు వరుణరాజు సోమదేవుడు, నెల్లదేవతలు, నెక్కువగా ప్రమత్తులగుచున్నారో, వేనియందు వైశ్వానరు డగ్ని ప్రవేశించెనో, యా దివ్యజలములు నన్ను పెంపొందించునుగాక।" అని యా సూక్తమునకు పూర్తితాత్పర్యము.

[127-1] ఈ సూక్తమునందు వశిష్ఠుడు వివరించు జలములు, ప్రవాహములు. వామదేవ ప్రోక్తములైన సముద్రమున నుద్భవించి, సముద్రములోనికి పారు జలములు. హృదయ సముద్రమునుండి పైకెగయు మధుతరంగము, లుజ్జ్వల నైర్మల్య ప్రవాహములే ('ఘృతస్య ధారాః') యను విషయము స్పష్టముగా కనిపించుచున్నది. దేనినుండి వరుణుడు మర్త్యుల సత్యానృతములను గమనించుచు సంచరించుచు నుండునో యా పరా విశ్వానచ్చైతన్య ప్రవాహమే యిది. ఆ వాక్యము గగనమునుండి (128) కురియు వాన నీటికిగాని, భౌతిక సముద్రమునకు గాని, వర్తింపనేరదు. వేదమందు వరుణుడు భారతీయ నెప్ట్యూన్ (గ్రీకు సముద్రదేవత) అనిగాని, పాశ్చాత్యులు తొల్లి యూహించినట్లు నిర్దిష్టముగా గ్రీకు 'ఉరనస'నిగాని, చెప్పుటకు వీలులేదు. ఆ వరుణుడు నభోవైశాల్యమునకు, నూర్ధ్వసముద్రమునకు, సన్మహత్తునకును, దాని పవిత్రతకు, నధిష్ఠాత. ఆ బృహత్తునం దా యగమ్యానంతమందు, సత్యతేజోధిదేవత యగు సూర్యుడు చరించుటకు సుపథములను వరుణు డేర్పఱచునని వేదమందు వేఱొక చోట చెప్పబడినది. ఆ వరుణుడు బృహత్తునుండి మర్త్యచైతన్యముయొక్క సత్యానృత మిశ్ర ప్రవృత్తి నవలోకించుచుండును. ఇంద్రునిచే విదారితమై భూమిమీద (ఇహలోకము మీద) ప్రవహింపజేయబడిన దివ్యజలములే వశిష్ఠు డుద్దేశించినవి. ఈ యుదకవర్ణనము వేదమందెల్లెడల ఋషులందఱి సూక్తములలోను సప్తస్రోతస్వినుల కనువర్తింప బడినది.

[128-1] వామదేవుని మహాసూక్తమందు 'మధుమా నూర్మిః', 'ఘృతస్య ధారాః' అని వర్ణింపబడిన యుదకములనే వశిష్ఠు డీ సూక్తమం దుద్దేశించెనని చెప్పుట కేదైన సందేహమునకు తావులేనట్లీ సూక్తము

నకు పూర్వమే నలుబదియేడవ సూక్తములో నీ విషయమును విశదీకరించి యున్నాడు. పై నుదహరించిన నలుబది తొమ్మిదవ సూక్తమునందు వశిష్ఠుడీ జలములను గూర్చి సంగ్రహముగా 'మధుశ్చుతః' (తేనెలొలుకు) అనియు, 'ఊర్జంమదంతి' (దేవతలు దాని శక్తివలన ప్రమత్తులై యానందించుచున్నారు.) యనియు, వర్ణించెను. దీనినిబట్టి యా మధువు సోమమనియు, నానందరసమనియు, దానివలన దేవతలు పరమానందభరితులగుదురనియు, తెలియుచున్నది. అయినను వశిష్ఠుడీ విషయమును దీనికి పూర్వమే యెట్లు వివరించెనో చూతము.

(7–47) "ఆపోయంవః ప్రథమం దేవయంత ఇంద్రపానమూర్మి
మకృణ్వతేళః!
తంవో వయంశుచి మరి ప్రమద్య ఘృతప్రుషం
మధుమంతం వనేమ॥ 1
తమూర్మిమాపో మధుమత్తమం వో ౽ పాం నపాద
వత్వాశుహేమా।
యస్మిన్నింద్రోవసుభిర్మాదయాతే తమశ్యామ
దేవయంతోవో అద్య॥ 2
శతపవిత్రాః స్వధయా మదంతీర్దేవీర్దేవానామపియంతి
పాథః।
తా ఇంద్రస్య న మినంతి వ్రతాని సింధుభ్యో
హవ్యం ఘృతవజ్జుహోత॥ 3
యాః సూర్యోరశ్మిభిరాతతానయాభ్య ఇంద్రో అర
దద్గాత మూర్మిం।
తేసింధవో వరివోధాతనా నోయూయం పాత
స్వస్తిభిః సదానః॥ 4

"ఓ జలములారా! పవిత్రము, నప్రతిహతమునై యుజ్జ్వలనైర్మల్యమును స్రవించుచు తేనెలొలుకుచున్న దేవాన్వేషకులు తమకై సిద్ధముచేసికొనిన యింద్రపానమగు మీ యుత్తుంగ తరంగమును మేము నేడాస్వాదింతుము గాక! ఓ జలములారా! జలమునందు పుట్టినవాడు (తనూనపాత్), శీఘ్రగమనముగల యగ్ని యత్యంత మధుమంత మగు మీ తరంగమును పెంపొందించునుగాక! దేనియం దింద్రుడు వసువులతో సహా యానంద ప్రమత్తుడగు చున్నాడో యా మీ తరంగమును దేవాన్వేషకులమగు మేము నేడాస్వాదింతుము గాక! నూరు పవిత్రీకరణములలో నుండి యభిషుతములై, స్వభావసిద్ధముగా నానందమయములైన యా జలములు దివ్యములు; దేవతల గమ్యస్థానమును గూర్చి (129) (ఊర్ధ్వోదధిని గూర్చి) యుద్గమించుచున్నవి; అవి యింద్రకార్యములను నిగ్రహించునవి కావు. ఉజ్జ్వల నైర్మల్య పూరితమైన హవిస్సును స్రోతస్వినుల కర్పింతురుగాక. వేనిని సూర్యుడు తన కిరణములతో నేర్పఱచెనో, వేనినుండి యింద్రుడుద్గమించు తరంగమును విదీర్ణము గావించెనో, యా ప్రవాహములు మనకు పరమ కళ్యాణమును సుస్థాపితము చేయునుగాక! ఓ దేవతలారా: శుభాపవర్గ స్థితులతో మమ్ములనెల్లప్పుడు రక్షింతురు గాక!" అని యా సూక్తముయొక్క తాత్పర్యము.

[129-1] ఈ సూక్తమందు వామదేవుడు వర్ణించిన ప్రమత్తము గావించు తేనెలొలుకు తరంగమే ('మధుమాన్ ఊర్మిః') కానవచ్చుచున్నది. ఈ మధు వే తీయదనము సోమమనియు నింద్రపానమనియు స్పష్టముగా వివరింపబడినది. 'శతపవిత్రాః' అను విశేషణము వేద పరిభాషయందొక సోమమునకు మాత్రమే వర్తించును. ఆ విశేషణమును వాడుటవలన దాని యర్థము విశదము గావింపబడు చున్నది. ఈ విశేషణమును స్రోతస్వినులకు గూడ వాడినవిషయము గమనింపదగి యున్నది. ఇంద్రుడా మధు తరంగమును స్రవింపజేసి తెచ్చెననియు, వృత్రుని సంహరించిన వజ్రాయుధముతో నద్రిని భేదించి దానికి దారి కలిగించెననియు. చెప్పబడినది, గమనింపవలెను. అవరోధకుడు, తిరోధితుడునగు వృత్రుని నిర్బంధమునుండి యింద్రునిచే విముక్తి గావింపబడి క్రిందికి

భూలోకమున ప్రవహించునట్లు చేయబడిన జలములే యీ సప్త స్రోతస్వినులను విషయము గూడ స్పష్టము చేయబడినది.

[129-2] సోమ మధుపూరితములు, ఘృతపూరితము లూర్జస్వినులు నైన తరంగములుగల యీ నదులు, దేవతల గమ్యస్థానమునుగూర్చి ప్రవహించు నీ స్రోతస్వినులు, మానవునికి పరమకల్యాణమును ప్రతిష్ఠించు నీ జలము లేవైన కావచ్చునుగాని పంజాబుదేశములోని లౌకిక నదులు మాత్రము కానేరవు. వైదిక ఋషుల బుద్ధు లెంత యసంగత సంకుల సంక్షోభముగల వెట్టివే యనుకొన్నప్పటికిని, వారు వాడిన భాష కట్టి భావము నాపాదించుటకు వీలు కానరాదు. ఆ జలము లూర్ధ్వోదధి నుండి స్రవించు సత్యానందాపములే యని తేటతెల్లమగుచున్నది. ఈ నదులు భూలోకమునందు గాక స్వర్గమునందు ప్రవహించునవి. దివ్య ధీశక్తి మూర్తి యగు నింద్రుడు తన విద్యుత్కాంతులతో నిరోధకుని తునిమి పార్థివ చైతన్యాద్రిసానువులమీద నొక మార్గమును విదీర్ణముగావించి యీ నదుల నవరచైతన్యములోనికి ప్రవహించునట్లు చేయును. ఇంద్రునిచే నీ కార్యము నిర్వహింపబడనంతవఱకు నా నిరోధకుడు నవరోధకుడునగు వృత్రుడు వానిని బంధించి మర్త్యుల పార్థివ చైతన్యములోనికవి ప్రవహింపకుండున ట్లడ్డు పడుచుండును. వైదిక ఋషుల భాషా భావములకు [130] వివేచనాయుతమైన సుసంగతార్థమిదియే. మిగిలిన విషయములను వశిష్ఠుడే విశదముగ వివరించెను. సూర్యుడు తన కిరణములతో నీ యుదకముల నేర్పఱచెననియు, నివి భౌతిక గమనముల లాగున నింద్రుని (ఉత్కృష్టోజ్జ్వలధీశక్తియొక్క) ప్రవృత్తిని నిరోధింపవు, నిగ్రహింపవనియు, వశిష్ఠుని యుద్బోధ. అనగా "నీ జలములు బృహదృతమునకు చెందినవి; ఈ ఋతసత్యము సర్వత్రయానందజనకము; అందువలన నివి సత్యోదకములు; ('ఋతస్యధారాః')"; అని భావము. ఈ భావమునే పెక్కు సూక్తములలో నితర ఋషులు గూడ స్పష్టముగా ప్రదర్శించిరి. ఉదాహరణమునకు:

[5-12-2] "ఋతం చికిత్వఋతమిచ్చి కిద్ధ్యృతస్యధారా అను
తృంధి పూర్వీః।
నాహంయాతుం సహసా నద్వయేన ఋతం సపామ్య
రుషస్య వృష్ణః॥

"ఓ సత్యద్రష్టా ! సత్యమునే తెలిసికొనుము. పెక్కు సత్య స్రోతస్విను లను విదీర్ణము గావింపుము" ఇది మానవుల కుత్కృష్ట కల్యాణమును ప్రతిష్ఠించును. ఈ కల్యాణమే (అపవర్గము, కైవల్యము) పరమసుఖము, దివ్యసదానందము.

[130-1] అయిన నీ సూక్తములలోగాని, వామదేవ సూక్తములో గాని, స్ఫుటముగా సప్త స్రోతస్వినులు పేర్కొనబడలేదు. అందువలన విశ్వామిత్ర ప్రోక్తమైన తృతీయ మండలమందలి యగ్ని పరముగనున్న ప్రథమ సూక్తములోని కొన్ని ఋక్కుల నుదహరింతును.

(130నుండి134)(3-1) "ప్రాంచం యజ్ఞం చకృమ వర్ధతాంగీః.
సమిద్భిరగ్నిం నమసా దువస్యన్। 1
దివఃశశా సుర్విదథా కవీనాం।
గృత్సాయ చిత్తవసే గాతు మీషుః॥" 2

"పరమపద ప్రాప్తికై యజ్ఞము చేసితిమి; వాక్కు వర్ధిల్లుగాక ! వారు సమిధలను ప్రజ్వలింప జేయుటతోను, నమస్కారములతో నగ్ని సమర్చిరి. స్వర్గమునందు ద్రష్టల విజ్ఞానమును శాసించిరి. అతని శక్తి కోలది, యతని వాగభిలాషకొలది, వారతనికొక గమన మార్గమును కాంక్షింతురు."

"మయోదధే మేధిరః పూతదక్షో,
దివః సుబంధుర్జనుషా పృథివ్యాః।

అవిందన్ను దర్శతమప్స్వంత
ర్దేవాసో అగ్నిమపసి స్వసౄణాం॥" 3

"మేధస్సంపన్నుడు, విజ్ఞానమందు పవిత్రుడు నైనవాడు, నాప్త మిత్రుడునగు నగ్ని (లేక యుత్తమ నిర్మాతయగు నగ్నియని చెప్ప వచ్చును) తన పృథివీవ్యోమ జననము వలన నానందమును ప్రతిష్ఠించును. ఉదకములందును, తోబుట్టువులందును కన్పించు నగ్నిని దేవతలు కాంచిరి."

"అవర్ధయన్ త్సుభగం సప్తయహ్వీః,
శ్వేతం జజ్ఞాన మరుషం మహిత్వా।
శిశుం న జాత మభ్యారురశ్వా,
దేవాసో అగ్నిం జని మన్వపుష్యన్॥ 4

"శ్వేతవర్ణుడై జనించి పెరిగినకొలది యరుణవర్ణుడై సంపూర్ణ సౌభాగ్య సంతుష్టి ననుభవించువానిని సప్తమహిమలు వృద్ధి గావించినవి. వాజినులు కిశోరము చుట్టు తిరుగునట్లు మహిమ లతనిచుట్టు తిరుగుచు శ్రమించెను. పుట్టుకతోనే యగ్నికి దేవతలు విశిష్ట రూపము నొసంగిరి."

"శుక్రేభిరంగై రజ ఆతతన్వాన్,
క్రతుం పునానః కవిభిః పవిత్రైః।
శోచిర్వసానః పర్యాయురపాం,
శ్రియోమిమీతే బృహతీ రనూనాః॥ 5

"తెల్లగా ప్రకాశించు తన యంగములతో విస్తరించి మధ్య లోకమును నిర్మించి పవిత్ర విజ్ఞానముగల ధీమంతుల సాయముతో కార్య సంకల్పశక్తిని పునీతము గావించును. ఉదకములయొక్క యాయువు నంతటి నావరించు కాంతిని వస్త్రముగా ధరించి యెట్టి లోపములేని మహామహిమల నతడు తనయందు రూపొందించెను."

"వ్రవాజాసీమ నదతీ రదబ్ధా,
దివో యహ్వీరవసానా అనగ్నాః।
సనా అత్ర యువతయః సయోనీ
రేకం గర్భం దధిరే సప్తవాణీః।" 6

"అతడు స్వర్గమందంతట మహిమలచుట్టు చరించెను. వారు భక్షింపలేదు, అతిక్రమింపబడను లేదు. వారు వస్త్రధారులు కారు; దిగంబరులును గారు. ఇచ్చట శాశ్వత యువతులైన సప్తవాణు లేక గర్భమున నొకే శిశువును ధరించిరి."

"స్తీర్ణా అస్యసంహతో విశ్వరూపా,
ఘృతస్య యోనౌ స్రవథే మధూనాం।
అస్థుర్త్ర ధేనవః పిన్వమానా,
మహీ దస్మస్య మాతరా సమీచీ॥" 7

"ఉజ్జ్వల నైర్మల్య గర్భమునందు మధు ప్రవాహములలో నతని బాహాంశ్యములు విశ్వరూపములుగా విస్తరించినవి. ఇచ్చట పోషించు నదులు తమ్ముతాము పెంపొందించు కొనుచున్నవి. సంకల్పసిద్ధి యొన గూర్చు దేవుని తల్లులిద్దరు మహత్తులై సుసంగతులైరి."

"బభ్రాణః సూనో సహసో వ్యద్యౌ,
ద్దధానః శుక్రా రభసా వపూంషి।
శ్చోతంతి ధారా మధునో ఘృతస్య,
వృషాయత్ర వావృధే కావ్యేన॥" 8

"ఓ శక్తిధారకా! వారివలన నుత్పాదితుడవై యుజ్జ్వల పరమానంద భరిత రూపములను దాల్చుచు నీవు ప్రజ్వలించితివి. ఎచట వైదుష్యముచే సంపద్వృషభము పెంపొందినదో యచటనేయుజ్జ్వల నైర్మల్య మధు పూరములు ప్రవహించును."

"పితుశ్చి దూధర్జనుషా వివేద,
వ్యస్యధారా అసృజద్వి ధేనాః।
గుహాచరంతం సఖిభిః శివేభి,
ర్దివో యహ్వీభిర్న గుహా బభూవ॥" 9

"పుట్టకతోనే తండ్రియొక్క సంపత్సమృద్ధి మూలమును తెలిసికొనెను. అతని ధారలను, నదులను విస్తారముగా విద్రుతము గావించెను. ఆత్త మిత్రులవలన, దివ్యప్రభావంతుల వలనను స్థితి గుహాంతరము లందు సంచరించువానిని కనుగొనెను. కాని వారి విగూఢ సంవృతమునందతడు విలీనము కాకుండెను.

"పితుశ్చ గర్భం జనితుశ్చ బభ్రే,
పూర్వీరేకో అధయ త్పీప్యానాః॥
వృష్ణే సపత్నీ శుచయే సబంధూ,
ఉభే అస్మై మనుష్యే3ని పాహి॥" 10

"పితరునకును, తన్ను పుట్టించినవానికిని, జన్మించిన శిశువు నాతడు భరించెను. ఒక్కడయ్యును పెక్కుతల్లుల సమృద్ధతవలన పెంపొందెను. మానవునియందలి శక్తిద్వయమునకు (పృథివీవ్యోమములకు) నీ విశుద్ధ పురుషుడు ప్రేయసియు, ప్రియుడును నైతమగును. ఉభయులను నీవు రక్షింతువుగాక।"

ఉరౌ మహాఁ అనిబాధే వవర్ధాపో,
అగ్నిం యశసః సంహి పూర్వీః॥
ఋతస్య యోనావశయద్దమూనా,
జామీనా మగ్ని రపసి స్వసౄణాం॥ 11

"అతడడ్డులేవి మహత్తునందు గొప్పవాడుగా వృద్ధిచెందెను. అనేక జలము లగ్నిని విజయవంతముగా పెంపొందించుచున్నవిగదా। సత్యమూలమున

నతడు శయనించెను: అవిభక్తజామినుల ప్రవృత్తియం దగ్ని తన వాసము చేసికొనెను.

"అక్రోన బభ్రిః సమిథే మహీనాం
దిదృక్షేయః సూనవే భాఋజీకః।
ఉదుస్రియా జనితా యోజజానా పాం
గర్భో నృతమో యహ్వో అగ్నిః॥" 12

"అత్యంతశక్తివంతుడు, ప్రబలుడైన కృపీటయోని, యగ్ని విషయార్థము లందు చరించుచు, వానిని వృద్ధిగావించుచు. మహిమలను కలిసికొనుటచే దర్శనాకాంక్షగలిగి ఋజుతేజస్కుడై సోమరసము నభిషుతము చేయువాని కొఱకు తనవలన పుట్టిన కాంతుల కిప్పుడు వాని యుత్కృష్ట జన్మమును ప్రసాదించెను.

"అపాం గర్భం దర్శత మోషధీనాం,
వనా జజాన సుభగా విరూపం।
దేవాస శ్చిన్మనసా సం హి జగ్ముః,
పనిష్ఠం జాతం తెవసం దువస్యన్॥" 13

"ఆనంద దేవత (సుభగ) యుదకముల ప్రత్యక్షోత్పాదనమునకు, నోషధులకు, (పార్థివోపచయములకు) నిపుడే యనేక రూపములను పుట్టించెను; ఆమె పరమ కల్యాణ స్వరూపిణి. ధిషణవలన నతనియందు దేవత లైక్యతనొందిరి. కార్యోత్సాహ శక్తితోను, సంపూర్ణబలము తోను జన్మించిన యతని నాతని పనులందు నియోగించిరి"

"బృహంత ఇద్భానవో భాఋజీక
మగ్నిం సచంత విద్యుతో న శుక్రాః।
గుహేవ వృద్ధం సదసి స్వే అంత
రపార ఊర్వే అమృతం దుహానాః॥" 14

"ఋజు తేజస్కుడైన యగ్నిలో నా బృహద్దీప్త లుజ్జ్వల విద్యుత్తుల వలె సంలగ్నమై యుండెను. అపార బృహత్తునందతని స్వస్థానములో నస్తిత్వ రహస్య స్థావరములందు వృద్ధిచెందు నతనినుంచి యమృతత్వమును పిదికిరి."

[134-1] ఈ ఋక్కుల యంతరార్థ మేమైనప్పటికి నీ వాక్యములు కేవల బర్బరుల కర్మకాండ కౌలకేర్పడిన బలియాగాది హోమ మంత్రములు కావనియు, ఋషి వీనిలో నేదోయొక గూఢార్థమును భద్రపలచి యున్నాడనియు స్పష్టముగ కనిపించుచున్నది. ఇచ్చట పేర్కొనిన సప్త స్రోతస్వినులు, జలములు, జామినులు, పంజాబు దేశమందలి యేమి భౌతికనదీ ప్రవాహములు కానేరవు. దేవతల కగ్ని ప్రత్యక్షముగా కనిపించు నుజ్జ్వలోదకములను కేవల పార్థివ లౌకిక జల ప్రవాహములని చెప్పుటకెట్టి యవకాశము కానరాదు. విజ్ఞానమువలన పెంపొందు వాడును. బృహత్సత్యము స్వనివాసము, స్వాశ్రయముగా గలవాడును. పృథివీ వ్యోమములు రెండింటికిని సమానముగా ప్రేయసిగాను, ప్రియుడుగాను వర్తించువాడును, స్వస్థానమైన యద్దులేని బృహత్తునందు దివ్యోదకముల వలన ప్రవృద్ధి చెందువాడు నపారానంతమందు వసించుచు ప్రభాసితులగు దేవతలకు పరమామృతత్వమును ప్రసాదించువాడునగు నీ యగ్ని కేవలము యజ్ఞ గుండములోని వహ్నిగాని, ప్రకృతి భౌతికాగ్ని కధిష్ఠాన దేవత గాని, కానోపదు. ఇట్టి తక్కిన పెక్కు ఘట్టములలో లాగుననే యీ సూక్తమందు (135) గూడ మహర్షి వేద నిగూఢాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ పిండీకృత పల్లవమును కర్మకాండాచ్ఛాదనముతోగాక ప్రత్యక్షముగా ప్రదర్శించెను. ప్రచ్ఛన్నమైనను ప్రసన్నముగనున్నది. వేద సత్య రహస్యము విశ్వామిత్రుడీ సూక్తమందు చెప్పినట్లే నగ్నముగాలేకనే యాచ్ఛాదితముగాను లేకున్నది. ('అవసానా అనగ్నాః')

[135-1] ఉజ్జ్వల వైర్మల్యముతోను, మధువుతోను, సన్నిహిత సంబంధముగలిగిన- ('ఘృతస్య యోనౌ స్రవథే మధూనాం'; 'శ్చోతంతిధారా మధునో ఘృతస్య'.)- యీ యుదకములు, వశిష్ఠవామదేవ సూక్తములలో

పేర్కొనిన జలములే యని స్పష్టముగా కనిపించుచున్నది. ఈ యుదకములు సత్యమునకు దారి తీయును; ఇవియే సత్యమూలము; ఇవి యడ్డులేని యపార బృహత్తునందు, నిచ్చట భూతలము మీదను ప్రవహించును: ఈ యుదకముల నావులని (ధేనవః) యాడుగుఱ్ఱములని (అశ్వాః) వర్ణించిరి; వీనిని 'సప్త వాణీః' అనియు పేర్కొనిరి; అనగా సృజనాత్మయగు వాగ్దేవియొక్క సప్త వాక్కులు; ఇదియే యదితియొక్క ప్రకృతి శక్తి; అదితి పరాప్రకృతి; దీనిని గోరూపముగా చిత్రించిరి. ఇకులే యీశ్వరుని, పురుషుని, వేదములందు వృషభముగా (వృషన్) చిత్రించిరి. అందువలన నీ సప్తస్రోతస్వినులే కైక చైతన్యస్థితియొక్క గమనమునకు చెందిన సప్తప్రవాహములు, విశ్వవిషయస్థితియొక్క సప్తతంతువులు.

[135-2] వేదమందు మొట్టమొదటనే మధుచ్ఛందసూక్తములో కనిపించిన భావముల దృక్పథము వలనను, మన కిప్పుడు స్పష్టమైన సాంకేతిక నిర్వచనముల దృక్పథము వలనను, పైకి దుర్జ్ఞేయముగ నవ్యక్తముగ నగమ్యగోచరముగ నున్న యీ ఘట్టము నిర్దుష్టముగా సుబోధమగుచున్నది. ఇట్టి పద్ధతినవలంబించి ప్రముఖ సంకేత సూత్రములను గ్రహించిన తోడనే వేదమందంతటను ప్రస్తుత వ్యాఖ్యాతల నిర్వచనములందు దుర్బోధములుగ నున్న ఘట్టములన్నియు సుఖముగా సుసంగతార్థము నిచ్చును. ఇక నీ సందర్భములో, పురోహితుడు, యోధుడు, కర్త, సత్యద్రష్ట, మానవున కానందప్రదుడునగు నీ యగ్నియొక్క యాధ్యాత్మిక మానసికతత్త్వార్థ ధర్మ నిరూపణమే మిగిలి యున్నది. ఋగ్వేదములో ప్రథమసూక్తమునందే మధుచ్ఛందస్సీ యగ్ని "ద్రష్టయొక్క కార్యసంకల్పశక్తియనియు, సత్యవంతుడనియు, నానావిధ ప్రచోదనా సంపన్నుడనియు," ప్రదర్శించెను. ప్రత్యక్ష చైతన్యశక్తిగా
[136] సాక్షాత్కరించిన విశ్వద్రష్టయగు దేవుడే యగ్ని. ఆధునికభాషలో నితనిని దివ్యసంకల్పశక్తియని, లేదా విశ్వసృష్టి సంకల్పశక్తియని చెప్ప వచ్చును. తొలుత నీశక్తి నిగూఢముగానుండి సనాతన లోకములను నిర్మించి తరువాత మానవాత్మయందు సాక్షాత్కరించి మానవ ప్రవృత్తిలో సత్యానందామృతత్వములను నిర్మించును.

[136-1] దేవతలు, మానవులు సంతర్యజ్ఞాగ్నులను వెలిగించి దివ్యశక్తిని ప్రజ్వలింప జేయుదురు; దానియెడ భక్తి శ్రద్ధలతో దాని కార్యము నది నిర్వహించునట్లు ప్రవర్తింతురు; ద్యులోకమునందు (అనగా విశుద్ధోజ్జ్వల బుద్ధియందు) విప్రవిదితములను (అనగా బుద్ధి కతీతమైన సత్యచైతన్య ప్రబోధములను) వ్యక్తము గావింతురు; ఆత్మయొక్క స్వధర్మమును వ్యక్తముచేయు వాణిని తెలిసికొనుటకు తన బలమువలన సర్వదా యత్నించుచు బుద్ధి నధిగమించుట కుత్సహించుచున్న యీ దివ్య శక్తి గమనమునకు మార్గమేర్పఱచుటయే వారి యుద్దేశము. ఈ దివ్య సంకల్పశక్తి తన సకల వ్యాపారములందు నీ దివ్యజ్ఞాన రహస్యమును ధరించుచు (కవిక్రతుః) మానవునియం దన్నమయ మనోమయ చైతన్యములను ('దివః పృథివ్యాః') నిర్మించును; మేధస్సును విశిష్టము గావించుటవలనను, వివేకమును పునీతము చేయుటవలనను ద్రష్టలవిజ్ఞాన గ్రహణమున కవి యున్నత పొందునట్లు వృద్ధిచెందును. ఈ విధముగా పరాచైతన్య సత్యము మనయందు వికసించి యానందమును సుస్థిరముగా ప్రతిష్ఠించును. ఇదియే విశ్వామిత్రసూక్తమందలి రెండుమూడు ఋక్కుల తాత్పర్యము.

[136-2] అంతర్యజ్ఞమందు మానవుని సామాన్య చిత్త సంకల్ప స్థానము నధిష్ఠించి మర్త్యులలో నమర్త్యుడై వర్తించు దివ్య చైతన్య శక్తియగు నీ యగ్ని భౌతిక మర్త్య చైతన్యమునుండి సత్యానందామృ తత్వము నధిరోహించుటను విశ్వామిత్రుడు తక్కిన ఋక్కులలో వర్ణించెను. మానవునికి పంచ జన్మలని వైదిక ఋషుల మతము. ప్రాణుల పరిణామ కార్య కలాపములకు చెందిన పంచలోకములే యివి. (పంచ జనాః, పంచకృష్టిః) వీనిలో ద్యావాపృథ్వులు విశుద్ధ మనోమయాన్నమయ చైతన్యములకు సంకేతములు (బుద్ధి, జడము.) ఈ రెండింటికి మధ్య సంపర్కము గావించు సమతలము ప్రాణమయ చైతన్యము. (ఊర్ధ్వస్థలలోకము, అంతరిక్షము). దీనినే యంతరిక్షమని సంకేతముగా పేర్కొనిరి. ద్యావాపృథ్వులనెడి రెండు భువనములు కలిపి రోదసియని పేర్కొనిరి. కాని యీ రెండిటిని యధిగమించినప్పుడే యా

విశుద్ధ బుద్ధికన్న నితరమైన వేఱొక యూర్ధ్వ స్వర్లోకమును ప్రవేశింతుము. ఆ స్వర్గమునే మహత్, బృహత్తని పేర్కొనిరి. అది యనంతాపరిమిత చైతన్యమగు నదితికి మూలము. (ఆధారము) (137) దీనిని 'బర్హా'యను శబ్దమును వాడి వివరించిరి. ఈ బృహత్తే సత్యము. పరలోక త్రయమునకీ బృహత్సత్యమాధారము. పరలోకములు మూడును విష్ణువుయొక్క యున్నతపదములు; ఉత్కృష్ట స్థానములు; అగ్నియొక్క స్వస్థానము; (పదాని. సదాంసి). అవి విశ్వజననియగు అదితియొక్క (గోవు) పరమాభిధానములు. బృహత్సత్యమునే యగ్నియొక్క స్వస్థానమనియు. సదనమనియు. (స్వందమం. స్వంసదః) పేర్కొనిరి. ఈ సూక్తమం దగ్ని పృథివినుండి తన స్వస్థానమున కారోహించుటను ఋషి వర్ణించెను.

[137-1] దేవతల కీ దివ్యశక్తి యుదకములలోను. తోబుట్టువుల ప్రవృత్తులలోను ప్రత్యక్షమగుచున్నది. ఇంద్రుడు స్థితి చైతన్యాద్రి సానువులనుండి క్రిందికి గొని వచ్చిన దివ్యజలములే యీ సప్త సత్య స్రోతస్వినులు. మొదట నది యోషధులందు (అనగా పృథివియొక్క ప్రవృద్ధులందు) గుప్తమైయుండును. ఆ యోషధులు పృథివియొక్క తపనములను ధరించియుండును. పృథివీవ్యోమములనెడు రెండరణుల రాపిడివలన కలుగు నొకానొక శక్తివలన నా నిగూఢ స్థానమునుండి వెలువడును. కావున దాని నోషధుల శిశువనియు. పృథివీ వ్యోమముల శిశువనియును పేర్కొనిరి. మానవుని భౌతిక స్థితిపై విశుద్ధ బుద్ధి ప్రవర్తన వలన నత్యంత శ్రమాయాసములతో మానవుని హృదయమందీ యమర్త్య శక్తి యుద్భవించును. కాని దివ్యోదకములందు మాత్ర మాయగ్ని ప్రత్యక్షమగుచు, పరిపూర్ణశక్తితో జాతవేదుడగుటవలన సులభముగా నానందమయుడై జననమొందును. అట్లు పుట్టినప్పుడు నిఖిల శ్వేతవర్ణుడై పూర్ణ పవిత్రుడుగ నుండును. స్వప్రవృత్తులవలన నతడు వృద్ధిచెందుచు వెలువెక్కును (మూదవబుక్కు). పుట్టుకతోనే యతనికి దేవతలు శక్తి ప్రభావ తనువుల నొసంగుదురు. సప్తమహాస్రోతస్వినులాతనియందు తుష్టిని పెంపొందింతురు. బాడబములు (అడుగుఱ్ఱములు) తమ కిశోరము

చుట్టు తిరుగునట్లా స్రోతస్వినులు క్రొత్తగా నుద్భవించిన యీ విశిష్ట విశ్రుత శిశువు చుట్టును పరిభ్రమించుచు నతనిని ప్రోత్సహించును. (నాల్గవ ఋక్కు).

[137-2] గోవు చైతన్యవిజ్ఞానమునకు సంకేతమైనట్లే యశ్వము చైతన్యశక్తికి సంకేతమగుటవలన సాధారణముగా ధేనువులని పేర్కొనబడిన స్రోతస్వినుల నిచట నాడుగుఱ్ఱములని (అశ్వాః) వర్ణించిరి. అశ్వము ప్రాణతేజస్సాధకశక్తి. స్రోతస్వినులు పార్థివాగ్నిని ప్రోత్సహించుచు ప్రాణచైతన్యోదకము లగుచున్నవి. ఇదియే సర్వత్ర చరించుచు, ప్రవర్తించుచు, కర్మలుచేయుచు, నభిలషించుచు, తుష్టినొందుచు నున్న యూర్జస్వల తేజస్సాధనము, విషయగతిసాధనము, ప్రాణచైతన్య ప్రవాహము. అగ్నియును మొదట భౌతిక తపనశక్తిగా నుద్భవించి దివ్యాశ్వ సాక్షాత్కారము (138) కలిగిన యనంతరమే దివ్యాగ్నిగా పరిణమించును. తొలుత నుదకముల శిశువుగా మధ్యలోకమున కనగా నూర్జస్వల తేజ సాధకతలమునకు ('రజ ఆతతన్వాన్') దాని పరిపూర్ణ స్వరూప వైశాల్యములను, పవిత్రత నొసంగుటయే యగ్నియొక్క ప్రథమ కర్తవ్యము. ఆ యగ్ని పరమసత్య చైతన్య వివేకముల పవిత్ర శక్తివలన ('కవిభిః పవిత్రైః') మానవోర్జస్వల ప్రాణమును తన పవిత్ర భాసురావయవములతో క్రమ్ముకొని దాని యుత్సుకతల నభిలాషలను, పవిత్ర ప్రవృత్తి సంకల్పశక్తి నుద్ధరించుచు పునీతము గావించును. అటుపైన నుదకముల ప్రగతియందతని ప్రవృత్తులు, కామములచేతను, నైసర్గిక బుద్ధిచేతను, పరిమితములు భగ్నములును, గాక యతడు తన బృహన్మహిమలను దాల్చును (4,5 ఋక్కులు).

[138-1] ఇట్లీ సప్తాయితజలము లూర్ధ్వగాములై స్వర్గ మహిమలుగా విశుద్ధబుద్ధి ప్రవర్తనలుగా పరిణమించును. స్వర్లోకమందవి సనాతన నిత్యయౌవన శక్తులుగా నేకోదరులైనను విభిన్న స్రోతస్వినులుగా సాక్షాత్కరించును; అవి యన్నియు నేకైక పరమ సత్యచైతన్య గర్భము నుండి ప్రవహించు సప్తవాక్కులు; అనగా దివ్యధీశక్తి యొక్క ప్రధా

నోత్పాదక ప్రవ్యక్తములు (సప్త వాణీః) ఊర్జస్వల ప్రాణశక్తి ప్రవర్తనలో నది తనకందిన విషయములను భక్షించుచునే తన మర్త్యస్థితి నుద్ధరించు కొనుచుండును. విశుద్ధబుద్ధి ప్రవర్తన యట్టిదికాదు. దాని యుదకములు భక్షించునవి కావు. అయిన నవి యమోఘములు. అవి ప్రసన్నాచ్ఛాదనా వసనములైన శాశ్వత సత్యభావనా రూపములు. అందువలన వానిని 'అవసానా అనగ్నాః' అని వర్ణించిరి. (ఆఱవ ఋక్కు).

[138-2] దాని పురోగమన మంతటితో నాగదు. ఉదకములు దివ్య మధు స్రోతస్వినులుగా నెచ్చటినుండి ప్రవహించునో, యుజ్జ్వలనైర్మల్య విజ్ఞానమున కేది మూలమో యాగర్భములోనికి శక్తి యుద్గమించును. ఆ మూలస్థానములో నది బృహద్బాహుళ్యములైన యనంతచైతన్యము యొక్క విశ్వరూపములను ధరించును. తత్ఫలితముగా నీ యుత్కృష్ట మధు నవతరించుటవలన నిహలోకప్రవాహములు పుష్టి జెందుచున్నవి. ఇట్లా యమందానందముచే పోషింపబడుటవలన, సత్యమును సాధింపగల సంకల్పశక్తిని తొలుత పుట్టించిన యిద్దరు తల్లులు పృథివీవ్యోమములు (అన్నమయ మనోమయ చైతన్యములు) వాని యఖండ బాహుళ్యమునందీ సత్యతేజముతో సంపూర్ణ సమాన సుసంగతత్వమును (సుశ్రావ్యతను) పొందుచున్నవి. అవి యగ్ని యొక్క సంపూర్ణశక్తి, నుజ్జ్వలకాంతులను, విశ్వరూపముల యనంతతేజములను [139] ధరించును; ఎచ్చట సమృద్ధ వృషభుడు, పురుషుడునగు నీశ్వరుడు పరమ సత్యచైతన్య విజ్ఞానముచే పెంపొందునో యచ్చట నెల్లప్పుడు నుజ్జ్వల నైర్మల్య ప్రవాహము. లానందస్రోతస్వినులు ప్రవహించును. (7, 8 ఋక్కులు)

[139-1] విశ్వజనకుడీశ్వరుడు, పురుషుడు విషయమూల మందు నిగూఢముగా దాగియుండును. (అనగా పరాచైతన్యమందు నిగూఢమై యుండును.) అగ్ని తన సహచర దేవతలతోను సప్తోదకములతో నా పరాచైతన్యములోనికి ప్రవేశించును. కాని యంతమాత్రముననే మన యైహిక జాగ్రదవస్థనుండి యంతర్హితుడు కాకుండును. ఈ విధముగా నా పరాచైతన్యమును ప్రవేశించి యచ్చట విశ్వజనకుని మధు సమృద్ధతా మూలమును కనుగొని దానిని మన చైతన్య ప్రవృత్తులందు వర్షించును.

అందువలన నతడు కొడుకుగా పుట్టియు తండ్రిని పుట్టించువాడగు చున్నాడు; అతడు విశుద్ధకుమారుడు. విశుద్ధ పురుషుడు. విశ్వాత్మకముగా మానవాత్మయందు ప్రత్యక్షమగువాడు. మానవుల మనోమయాన్నమయ చైతన్యములు రెండు నతనిని భర్తగాను ప్రేయసిగాను వరించును. అయిన నొకడుగా నుండియే నానావిధ విశ్వశక్తులైన యనేక స్రోతస్వినుల గమనములందు తుష్టి చెందుచుండును. (9. 10. ఋక్కులు).

[139-2] అతడు ప్రవేశించునదియు, నతనిని తనలో పెంపొందించునదియు, నతనిని ప్రవృద్ధిగావించు బహుశోదకములు విజయవంతముగా నధిగమించునదియు, నా యుదకములకు గమ్యస్థానమునగు (యశసః) వీ యనంతానందామృత చైతన్యమే సత్యమూలము, నపారానంతము, నగ్నికి స్వస్థానము. స్వాశ్రయము, నని స్పష్టముగా చెప్పబడినది. జామినులు, సప్తస్రోతస్వినులేకోదరులైనను పృథ్వీతలముపై మర్త్యచైతన్యమునందు వేర్వేఱు ధర్మములను వేర్వేఱుగ నిర్వహింతురే గాని యా సత్యానంతామృతానందపదమునందు వాఁ భేదుగురు నభేద్యులై సుశ్రావ్యసన్నిహితులుగా నైక్యప్రవర్తనగలిగి యుందురు. (జామీనామపసిన్వస్వసౄణాం). ఈ మహిమలు పూర్తిగా నేకోన్ముఖులైన యెడ నగ్ని నకలచరితుడగును; సకలము నుద్ధరించును, అంతటినుండి యతని దృక్కిరణము లైహిక కుత్సితములచే బాధింపబడక సమగ్ర ఋజుగాములగును. జ్ఞానకాంతు లుజ్జ్వలగోసంపద లెవనిలోనుండి యుద్భవించినవో యాతడే యిప్పుడు వానికి పరమోత్కృష్ట జన్మమును ప్రసాదించును. వానిని దివ్యజ్ఞానముగా, నమృతచైతన్యముగాను మార్చును. (11. 12 ఋక్కులు)

[139-3] అతనికి గూడ నిదియే యంత్య పునర్జననము. పార్థివ ప్రవృద్ధిలో నుండి యెవడు పరాశక్తి తనయుడై జనన మొందెనో, యుదకముల కెవడు శిశువై జననమొందెనో, (140) యతడే యిపుడు పూర్ణ సుభగ యగు నానందదేవి కపారానంతమందు, (అనగా దివ్యానంద చైతన్యమునకు సత్యామృతము నందు) నానా రూపములతో పుట్టు చున్నాడు. మానవాంతరంగమందు దేవతలు (అనగా దివ్యశక్తులు) విశుద్ధ బుద్ధిని సాధనముగా గొని హృదయమందతనిని కలిసికొని, యతని

చుట్టు నేకోన్ముఖులై యీ ప్రబల నూతన సార్థక జననమందు మహా ద్విశ్వ కార్యమున కతని నుద్యుక్తుని గావింతురు. ఆ బృహచ్చైతన్యో జ్జ్వల తేజము లీ దివ్యశక్తియందు దాని భాసుర కాంతులుగా లీనమై యుండును. పరాచైతన్య మపార బృహత్తు నగు నతని స్వస్థానమందవి యతనినుండి మానవునికొఱ కమృతత్వమును పిదుకును.

[140-1] మానవుడు మహాద స్తిత్వాద్రి సానువుల మీద నొకదాని నుండి మఱొకదాని కుపక్రమించు నప్పుడు ('సానోంసానుం') తన యంతరంగ మందు క్రమక్రమముగా రూపములు దాల్చు దివ్యశక్తులను (దేవతలను), మానవాత్మ యొక్క యూర్ధ్వ గమనమును (ప్రయాణమును), వైశ్వానరుని జనన వృద్ధి పురోగమనమగు నమర్త్యామర్త్యుల పరమపద యాత్రను, సప్త స్రోతస్వినుల నుదకములను, పంచలోకము లను, మున్నగు వైదిక పవిత్ర సాంకేతిక భావములను నిగూఢ పరిభాషా వృతముగ నైనను ప్రసన్నముగా, గంభీరముగా, సముచితముగా, నుజ్జ్వలముగా ప్రదర్శించిన విశ్వామిత్ర సూక్త తాత్పర్యమును విశదము గావించితిని. దీని ననుసరించి దేవతల యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ ధర్మముల యథార్థ భావములను గోసోమ సంకేతముల వాస్తవార్థములను గ్రహించితిమేని వెంటనే యీ ప్రాచీన గ్రంథమందు స్థూలదృష్టి కస్పష్ట సంకీర్ణ సంకులాసంగతానౌచిత్యములుగా కనిపించు సూక్తములన్నియు నేకైక వేద రహస్యమును, దాని యుజ్జ్వల గంభీర సిద్ధాంతమును సునాయాసముగా, సుగమముగా వెల్లడించును.

---///---

ఉషస్సు యొక్క గోగణములు

[141-1] వేదపరి భాషలో సప్త నదుల నుదకములను ('ఆపః') సాధారణముగా సప్త ధేనువులని ('సప్తమాతలని' లేక సప్త గోవులని) పేర్కొనిరి. అపశబ్దమునకు వ్యంగ్యముగా రెండర్థములున్నవి. 'అప్' ధాతువునకు సామాన్యార్థము 'గతి' దీనిని బట్టి బహుశః జలములను నర్థ మేర్పడి యుండవచ్చును. కాని యాదియందీ ధాతువునకు "ఉండు, పుట్టించు" అను నర్థములు గూడ నుండినవి. ఆ యర్థములను బట్టియే 'అపత్యము'. దాక్షిణాత్య బాషలో 'అప్ప' (తండ్రి)యను శబ్దము లేర్పడినవి. వేదమందు సప్తజలము లస్తిత్వ ప్రవృత్తి ప్రవాహములను విషయము స్పష్టమైయున్నది. అవి సచ్చైతన్య రూపములను సకలమును పుట్టించు మాతలు. కాని యీ సందర్భములోనే వేదమందు 'సప్తగావః' (ఏడావులు)'సప్తగు'(ఏడుకిరణములు గలది) అనువాక్యములుగూడ వాడ బడియున్నవనువిషయమును గమనింపవలెను. 'గు' (గవః)'గో'(గావః) అను నీ రెండు శబ్దములు వేదమందెల్లెడల 'నావులు, కాంతుల'ను రెండ ర్థములందును వాడబడినవి. ప్రాచీన భారతీయ విజ్ఞానమందు సచ్చైతన్య ములు పరస్పర ప్రతిపాదక వ్యవస్థలు. దేవతలగన్నతల్లి యనంత సత్త్వ మైన యదితిని సప్తనామములు. సప్తధామములుగల విశ్వ జననిగా చిత్రించిరి; సప్త ప్రభావములలో సువ్యక్తమైన పురాణ దీప్తియని. గోవని, యనంత చైతన్యమని గూడ నామెను భావించిరి. ('సప్తగావః') సప్తాయితమైన సచ్చైతన్యము నొక దృక్పథమందు సముద్రమునుండీ యుద్భవించిన నదీ రూపములను, మఱొక దృక్పథమందు విశ్వజననుని కిరణములుగాను (సూర్యసావిత్రి. సప్తగావః) వర్ణించిరి.

[141-2] వైదిక సంకేతము లన్నింట నత్యంత ముఖ్యమైనది 'గో' రూపము. కేవల యాజ్ఞికునకు గో శబ్దము లౌకిక పశువుగానే యర్థమగును. అట్లే దాని సన్నిహిత శబ్ద మశ్వము, లౌకికమైన గుఱ్ఱమే

యగును. ఘృతము సేయి, కాకున్న నీరని, వీరశబ్దము (142) పుత్రుడు, సేవకుడు, లేక యనుచరుడనియు బాహ్యయజ్ఞ కర్మ పరముగా నర్థములు చెప్పుదురు. ఋషి యుషోదేవతను 'గోమ ద్వీరవద్దేహి రత్నం ఉషో 'అశ్వావత్' అని స్తుతించినప్పుడు, కర్మకాండ కనుగుణముగా వ్యాఖ్యాత భాయావు లశ్వము లనుచరులతో (పుత్రులతో) నిండిన సుఖావహమైన ముగ్యమును ప్రసాదింపు'మని తాత్పర్యము చెప్పును. అన్యత్ర యీ పద యోలే సంకేతములైనచో నా వాక్యమునకు 'తేజముతో, విజయశక్తితో, నూర్థ్వసస్వల బలముతోను నిండిన యానందస్థితిని మాయందు నెలకొల్పు మ'ని యర్థమగును. అందువలన నీ 'గో' శబ్ద నిర్వచనమును తిరుగు లేనట్లు స్థిర పఱచుట యవశ్యమగు చున్నది. దాని సంకేతము దృఢ ముగా ఋజువైన యెడల సర్వత్ర దానితో సన్నిహితమైయున్న యశ్వ వీరా పత్య ప్రజా హిరణ్యవాజాది శబ్దము లన్నియు యథావిధిగా సన్ని హిత సాంకేతి కార్థములనే బోధించునవి యగును.

[142-1] ఈ సదర్భమునందు గమనింపవలసిన ప్రధానాంశము వేదమందు సర్వత్ర యీ గో రూప ముషస్సుతోను, సూర్యునితోను సం బంధించియున్నది. అంతర్హితములైన గోవులను 'సరమ' యను దేవ శుని సహాయముతో నంగిరసఋషుల ప్రోత్సాహ ప్రోద్బలముల వలన నింద్రబృహస్పతులు పణులగుహనుండి మఱల్చి తెచ్చిన గాధయందీ గో శబ్దము తఱచుగ వాడబడి యున్నది. ఉషఃకల్పనము, నంగిరసులగాధ యును, వైదిక మత హృదయానుగత ముఖ్యాంశములు. వేదరహస్యార్థ గ్రహణమున కివి కీలకమలని చెప్పవచ్చును. అందువలన మన పరిశోధ నకు దృఢప్రమాణ మేర్పడుట కీ రెండంశములను గాఢముగా పరిశీలించుట యవసరము.

(142-2) సూర్యోషస్సులతో నత్యంత సన్నిహిత సంబంధముగల యీవైదికగోవులు తేజస్సంకేతమేగాని వేఱుకాదను విషయ ముషస్సూక్త ముల స్థూలపరిశీలన వలననే విదితమగును. సర్వసామాన్యముగా సుస్థిర వ్యాఖ్యాన లక్షణ సూత్రములను పాటింపని సాయణు డసంఖ్యాక సూక్త ములలో గో శబ్దమున కావులని యర్థము చెప్పినప్పటికి ననివార్యముగా

కొన్ని ఘట్టములలో నా శబ్దమునకు కిరణములనియే యర్థము చెప్పవలసి వచ్చినది. అంతేకాదు; సాధారణముగా సత్యమను నర్థమునిచ్చు ఋత శబ్దమునకువలెనే యీ గో శబ్దమునకుగూడ సాయణుడు క్వాచిత్కముగా జలమనియు నర్థము చెప్పెను. సాయణవ్యాఖ్యాన్నమేమైనప్పటికిని వేద మందీ గో శబ్దము తేజమను వాస్తవార్థముతోను 'ఆవు' అను వ్యక్త వాచ్యార్థముతోను రెండర్థము లిచ్చునట్లు వాడబడినదని యథార్థముగా ఋజువగుచున్నది.

[143-1] ఉదాహరణమునకు ప్రథమమండలములో నీ ఋక్కునందు:

(1-7-3) "ఇంద్రో దీర్ఘాయ చక్షస ఆ సూర్యం రోహయద్దివి।
విగోభిరద్రి మైరయత్ ॥

గో శబ్దమున కావను నర్థ మసాధ్యమని స్పష్టముగా కన్పించు చున్నది. "ఇంద్రుడు దూరదృష్టి కొఱకు సూర్యుని ద్యులోకము మీది కెక్కించెను. కిరణములతో (గోవులతో ననగా నావులతో నని యిచ్చట నర్థము చెప్పుట యసాధ్యము) కొండమీద నంతటను చరించునట్లు జేసెను," అనియే యీ ఋక్కు తాత్పర్యము-1. ఇట్టి ఘట్టము లనేకము లున్నందున గోశబ్దమునకు కిరణములను నర్థము నిర్వివాద మగుచున్నది. దీనికితోడు. సూర్యకిరణములను సూర్యుని గో గణమని పేర్కొనిరి. గ్రీకు పురాణగాథయగు నొడిస్సీయం దొడిసియస్సు (Odyssey) యొక్క సహచరులు చంపినవియు. హోమరు (Homer) హెర్మెసు పరముగా (Hermes) రచించిన సూక్తమం దపోలో (Appolo) యొద్ద నుండి యతని తమ్ముడు హెర్మెసు దొంగలించినవియు. సూర్యదేవత

(1). 'అతడు కులిశమును తేజములతో సర్వత్ర వ్యాపింప జేసెన'ని గూడ నర్థము చెప్పుటకు వీలున్నది: కాని, యీ యర్థమంత యుచితముగను సుసంగతముగను కనిపించదు. అయిన నీ యర్థమును బట్టి గూడ 'గోభిః' అను వాక్యమునకు 'కాంతుల'నియే యర్థము వచ్చును: ఆవులని యర్థము చెప్పుట కెట్టి యవకాశము కనిపించదు.

యగు హెలియోసు (Helios) యొక్క గోవులే (Kine) యనదగును. పణివలాది శత్రువులు దాచిన గోవులే యివి. మధుచ్ఛంద స్సింద్రునితో 'నీవు వలుని బిలమును తెఱచితి'వని చెప్పినప్పుడు, వలుడు తేజమును నిగ్రహించి దాచువాడనియు, నట్లతనిచే దాచబడిన తేజము నింద్రుడు యజమానునకు మరల నందజేయు ననియే గ్రహింపవలసి యున్నది. అంతర్హితములైన లేదా దొంగిలింపబడిన గోవులను పునర్గ్రహణము గావించిన యీ గాథ వేద సూక్తములలో సర్వత్ర పదేపదే వర్ణింపబడి యున్నది. పణ్యంగిరస గాథను పరిశీలించునప్పుడీ యర్థము సువిదితము కాగలదు.

[143-2] ఈ యర్థమునే యంగీకరించినచో వేదమం దావులను కోరుట యను లౌకిక నిర్వచనము పరాస్తమగును. అపహృత గోవులను వెదకి తెచ్చి యిమ్మని యింద్రుని నామంత్రించు సందర్భమున నా గోగణము ద్రావిడులు దొంగిలిన లౌకిక గోవులు కావనియు, సూర్య తేజస్సు యొక్క భాసుర కిరణములే యగుననియు చెప్పినచో నట్టి శత్రు నిరోధములేని సందర్భములలో ఋషు లావులను ప్రసాదించుమని మాత్రము వేడునప్పుడు గూడ నా తేజోరూపమే వర్తించునని చెప్పుట సమంజస మగును. ఇందుల కుదాహరణముగా ప్రథమ మండలాంతర్గత చతుర్థ సూక్తమందలి మొదటిరెండు సూక్తములను పేర్కొన వచ్చును :

[1-4-] "సురూపకృత్ను మూతయే సుదుఘామివ గోదుహే ।
జుహూమసిద్యవిద్యవి ॥ 1.

ఉపనః సవనాగహి సోమస్య సోమపాః పిబ ।
గోదా ఇ ద్రేవతో మదః ॥ 2.

"సురూపకర్తయగు నింద్రు డావు పాలు పిదుకుటయం దుత్తమ దోగ్ధయై నందున యనుదిన మాతని నామంత్రించుచున్నాము." (1) సోమపానము చేయునట్టి యో యింద్రా! మా సవనముల కడకు వచ్చి సోమమును పానము చేయుము. అతనికి సోమరసపానమువలన గలిగిన యానందము

గో ప్రదమే యగును" (2) ఈ వాక్యముల కింద్రు డత్యంత ధనసంపన్నుడైన దేవుడనియు, నతడు మధుపానోన్మత్తుడైనప్పుడు గోప్రదానమం దత్యంతోదారశీలుడగు ననియు [144] నర్థము చెప్పుట యత్యంతావివేకమైన యసంగత ప్రలాపమే యగును. మొదటి ఋక్కునందు గోదోహన మలంకారికముగా చెప్పినట్లే, రెండవ ఋక్కున గో ప్రదానము గూడ నలంకారవచనమే యగును. వేదమందితర ఘట్టములనుబట్టి గోవు తేజస్సునకు సంకేతమని గ్రహించినందున నిచటగూడ నింద్రుడు సోమరసపానమువలన నున్మత్తుడైనప్పుడు యజమానునకు ప్రసాదించునది తప్పక తేజమే యని గ్రహింపవలెను.

[144-1] ఉషస్సూక్తములలోగూడ నిటులనే గో శబ్దమునకు తేజః కిరణములను నర్థమే సమంజసమని తెలియుచున్నది. సర్వత్ర యుషస్సును 'గోమతి' యని వర్ణించిరి. దీని యర్థము 'భాసుర' యనిగాని తేజస్విని యనిగాని కావలయును. కాదేని, యుషస్సన 'కావులు గలది' యను విశేషణమును నిరంతరము ప్రయోగించుట యవివేకమే యగును. ఈ విశేషణమునందు గో రూపము సాక్షాత్కరించుచున్నది. మఱియు నుషస్సును గోమతియని మాత్రమేగాక యశ్వావతి యనిగూడ జెప్పిరి. అనగా నామె గోవులశ్వములు నెల్లప్పు డామెతో నుండునని వాచ్యార్థము. క్రింద నుదహరించిన ఋక్కులో

[1-92-4] "అధిపేశాంసి వపతే నృతూరివాపోర్ణుతే వక్ష
ఉస్రేవ బర్జహం।
జ్యోతిర్విశ్వస్మై భువనాయ కృణ్వతీ గావో న
వ్రజం వ్యుషా ఆవర్తమః॥

"గోవులు గోశాలలో ప్రవేశించి విస్తరించినట్లుగా నుషస్సు చీకట్లను తరిమివైచి జగము నంతటిని ప్రకాశితము గావించును." అని చెప్పినప్పుడు గోశబ్దము నిస్సందేహముగా తేజస్సంకేతమే యగును. ఆసూక్తమందే మఱొక ఋక్కులో :

1-92-16 "అశ్వినా వర్తిరస్మదా గోమద్దస్రా హిరణ్యవత్ ।
అర్వాగ్రథం సమనసా ని యచ్ఛతం॥

ఈ ఋక్కులో నశ్వినులను తమరథమును భాసుర స్వర్ణమయ పథమున క్రిందికి నడిపింపుమని కోరినప్పుడు గో శబ్దార్థ మావు కావచ్చునని శంకించుటకు వీలులేదు.

1-124-11 "అవేయమశ్వైద్యువతిః పురస్తాద్యుంక్తే గవా మరుణానామనీకం ।
వి నూనముచ్ఛాదసతి ప్ర కేతుర్గృహం గృహము ప తిష్ఠాతే అగ్నిః॥

ఉషస్సు యొక్క రథమొకప్పు డెఱ్ఱని గుఱ్ఱములతోను మఱొకప్పు డెఱ్ఱని యావులతోను లాగబడుచున్నద"ని చెప్పబడినది. ఇచ్చట "యుంక్తే గవామరుణానామనీక" మను వాక్యమున 'కరుణ కిరణ సమూహమ'ని యర్థము చెప్పినప్పుడే రూపచిత్రణ భావము ప్రస్ఫుటము కాగలదు.

1-124-5 "పూర్వే అర్ధేరజసో అప్త్యస్య గవాం జనిత్ర్య కృత ప్ర కేతుం।
వ్యుప్రథతే వితరం వరీయ ఓభావృణంతీ పిత్రోరుపస్థా॥ 1

ఈఋక్కునందు "గవాం జనిత్ర్యకృతప్రకేతుం" అను వాక్యమున కర్థము "గోవులకు జనని దృష్టి భాగ్యమును కలిగించునద'ని యగుట వలన నిచట గోవులు స్పష్టముగా కిరణములే యగును. మఱొక సందర్భ మున నుషస్సుయొక్క యీ ప్రవర్తనను గూర్చి "సర్వభూస్యమున నీ దృష్టి (లేక యుపలబ్ధి) యుదయించెన'ని వర్ణింపబడినది. అందువలన గోవులు తేజస్సుయొక్క భాసుర కిరణములేయని స్పష్టమగు చున్నది.

సప్తమ మండలమందు డెబ్బదియాఱవ సూక్తములో నాఱవ ఋక్కున "నేత్రీగవాం" (7-76-6) అనగా 'భాసుర గోగణమును నడిపించునద'ని యుషస్సును స్తుతించిరి. మఱొక సూక్తమందు (7-77-2) స్ఫుటముగా నీ రెండు భావములను మేళవించి "గవాం మాతా నేత్రీ అహ్నాం" అనగా గోగణముల జననియు, సహస్సును నడిపించు నదియు'నని చెప్పిరి. నపరిచ్ఛిన్నముగా నీ రూపకాచ్ఛాదనమును తొలగించుటకో యన్నట్లు (145) వేదములోనే సప్రమాణముగా "ప్రతిభద్రా అదృక్షతగవాం సర్గాన రశ్మయః" (4-52-5) అనగా "బంధ విముక్తి గావింపబడిన యావులు తరలివచ్చునట్లామె యొక్క సుందర కిరణములు దృగ్గోచర మగు చున్నవ'ని చెప్పి గోగణములు తేజః కిరణముల కాలంకారికములే యని స్పష్టము చేసిరి. ఇంతకన్న నింకను స్పష్టముగా (7-79-2) "సంతేగావస్తమ ఆవర్తయంతి జ్యోతిర్యచ్ఛంతి" అనగా "నీ గోవు లంధకారమును తుడిచిపెట్టుచున్నవి; వెలుగు నొసంగుచున్నవ"ని చెప్పి నప్పుడు గోశబ్దమునకు కిరణములు గాక మఱి యే యర్థము పొసగదు.(1)

[145-1] భాసురగోగణములచే నుషస్సుయొక్క రథము లాగబడు నదేగాక యా యుషస్సు యజమానునకా గోగణములను ప్రసాదించునది గూడ యగును. సోమపానోన్మత్తుడైన యింద్రునివలెనే యుషస్సుగూడ తేజస్సునిచ్చును. ఉదాహరణమునకు వశిష్ఠప్రోక్తమైన రెండు ఋక్కులు గమనింపనగును.

[7-75] "సత్యాసత్యేభి ర్మహతీ మహద్భి ర్దేవీ దేవేభి ర్యజతా
యజత్రైః।

(1). వేదమందు గోశబ్దమునకు తేజస్సను నర్థమున్నదనుటకు సందేహములేదు. ఉదాహరణమునకు వృత్రుడా 'గోవుచే' ('గవా') చంపబడునన్నప్పు డా శబ్దమున కావను నర్థము చెప్పుటకెట్టి వీలును కనిపించదు. గోశబ్దమునకు రెండర్థములున్న వనుటయు, నా శబ్దము సంకేతముగా వాడబడినదను విషయము మాత్రమే చర్చనీయాంశముగా మిగిలియున్నది.)

రుజద్దృళ్హాని దద దుస్త్రియాణాం ప్రతిగావ ఉషసం వావశంత॥ 7.

సూనో గోమద్వీరవద్ధేహిరత్నముషో అశ్వావత్పురుభోజో అస్మే।

మానో బర్హిః పురుషతా నిదేకర్యూయం పాత స్వస్తిభిః సదానః॥ 8.

ఈ ఋక్కులందు దుర్గములను భేదించి యందు దాపబడిన గోగణమును విముక్తిగావించి మానవులకు ప్రసాదించు దేవతకృషియం దుషస్సుగూడ భాగస్వామిని యని చెప్పబడినది. "సత్యస్వరూపులైన దేవతలతో తుల్యమైన సత్యస్వరూపిణి, ఘనులైన దేవతలతో తుల్యమైన ఘనురాలు నగు నామె (ఉషస్సు) బలమైన తావులను బ్రద్దలుగొట్టి తెఱచి భాసుర గోగణమును ప్రసాదించును; ఆ గోవు లుషస్సున కభిముగా నఱచుచున్నవి". (7). తరువాత నెనిమిదవ ఋక్కులో యజమానులకు గవాశ్వ రత్నములు (తేజములు నూర్జస్వలశక్తులు నానావిధసౌభాగ్య సంపదలని యర్థము) సమృద్ధిగానున్న యానందపదవి ననుగ్రహింపవలసినదని కోరబడినది. అందువలన నుషస్సానగు గోగణములే పణివలాదులు దుర్గములందు దాచిపెట్టగా నంగిరసులు దేవతలతోగూడి రాబట్టిన భాసురతేజస్సమూహమని విదితమగుచున్నది. మహర్షులు నిరత మర్థించు గవాశ్వసంపద వానికి సంకేతమే యని దృఢమగుచున్నది. సప్తమ ఋక్కునం దుషస్సిచ్చునదని పేర్కొనబడిన గోవులే యష్టమ ఋక్కులో పేర్కొనబడిన గోవులగునే గాని [146] తద్భిన్నముగా కేవల లౌకిక పశువులు కానేరవు. ఈ గో శబ్దమునకు పూర్వఋక్కునందు తేజస్సని యర్థము చెప్పి వెంటనే యుత్తరఋక్కునం దావని నిర్వచించుట వ్యర్థవాచాలతయే యగును. తొలుత ప్రదర్శించిన రూపచిత్రణమును మహర్షి యనుక్షణమే మఱచి పోయె ననుట యపచారమే యగును.

[146-1] మహర్షి లోకొక్కప్పుడు భాసురానందమునుగాని,

పూర్వ పక్షము గావింప వచ్చును. కేవల మాలంకారిక ప్రయోగమునకు సంకేతార్థమును ప్రతిపాదించుట యనవసరమని వారివాదన కావచ్చును. మొదట గో శబ్దమునకు తేజస్సని యొక యాలంకారి కార్థమును జెప్పి దానికి పై పెచ్చు తేజస్సే యేదేనొక యంతర్జ్యోతికి సంకేతమని దొంతి రూపకము గావించి వ్యాఖ్యానమును క్లిష్టతరము చేయవలసిన యనవసరమేమని యడుగవచ్చును. ఋషుల ప్రార్థనలన్నియు సామాన్య సూర్య కాంతి కొఱకేగాని యాధ్యాత్మిక ప్రకాశమునకు చేనికిని కాదని యాక్షేపింతురు.

[146-3] ఈ ప్రశ్నలకు వాదనలకును తిరుగులేని జవాబులు పెక్కున్నవి. [147] వేద సూక్తములు భారతదేశ రచనలేయైన యెడల, వైదికఋషులు వర్ణించిన యుషస్సు భారతదేశములో ననుదిన ముదయించు నుషస్సేయైన యెడల, వారు వర్ణించిన తిమిరము భారతావనిని పది పంద్రెండు గంటలకాల మావరించు నిశీథమేయైన యెడల, వేదసూక్తములలో నత్యంత సుందర కవితా ప్రభావమును వెల్లడించిన యా మహర్షులనుదిన ముషస్సు తన తోబుట్టువైన నిశీథి కౌగిటనుండి బయట వడి యాకాశమందు సూర్యుడుదయించుట తమ సవనముల వల్లను ప్రార్థనవల్లనే జరుగుచున్నదను మూఢ నమ్మకము గలవారనియు, నహర్నిశములు ప్రకృతి సిద్ధముగా రోజు కనిపించునవే యను నత్యంత సామాన్య విషయము గూడ తెలియని యాటవిక దశయందుండి రనియు, నక్తంచరులతో నిండినట్టిదని నిశీథమును చూచి భయ భ్రాంతులగు వెఱ్ఱి వెంగళులనియు, చెప్పవలసి వచ్చును గదా! కాని యా ఋషులే, "దేవతలు లేశమాత్రము గూడ వ్యత్యాసము లేక వారి వారి ధర్మ మార్గములందు వర్తింతురనియు, నుషస్సు సర్వదా సనాతన సత్యధర్మమార్గమున నడుచుననియు, స్పష్టముగా చెప్పియున్నారు. ఋషి యమందానంద భరితుడై, "తిమిరమునుంచి తరించి యావలి యొడ్డు చేరితి"మనియు ఘోషించునెడ నా ఋషికి గోచరించినది యనుదినము ప్రకృతిసామాన్యముగా ప్రభవించు సూర్యోదయము కానేరదు. వైదిక యాజ్ఞికు లనుదిన మా వెలుగును ప్రసాదించుమని కోరుచు సవనమున కుషఃకాలమందు

నడుము కట్టుకొనుట. యప్పటికే గగనమందుదయించి కనిపించుచున్న యుషఃకిరణముల భౌతికకాంతి కొఱకని చెప్పుటకు వీలులేదు. ఇట్టి యసంభావ్యముల నన్నిటి నొప్పుకొని నప్పటికిని, యంగిరస ఋషులు తమ యనుష్ఠానమును తొమ్మిది, పదినెలలు కొనసాగించిన తరువాతనే యా యంతర్హిత సూర్య తేజస్సును మరల పొందగలిగిరని స్పష్టముగా చెప్పిన మాటలు మన కెదురగుచున్నవి. మఱియు నీ తేజస్సు పితరులచే కనుగొన బడినదని వేదమందు సర్వత్ర చెప్పియున్నారు. అట్టియెడ దాని యర్థమేమగును ?

[7-76-4] "గూళ్హం జ్యోతిః పితరో అన్వవిన్దన్సత్యమన్త్రా
(రెండవ పాదం) అజనయన్నుషాసం ।

"మన పితరులు గూఢముగ నున్న తేజస్సును కనుగొనిరి; వారి మంత్రములందలి సత్యము వలన నుషస్సు జననమొందినది." అని దాని యర్థము స్పష్టముగానున్నది. ఇంకే యితర దేశ సాహిత్యమం దిట్టి కవనమే కనిపించినచో, తప్పనిసరిగా దానికొక యాధ్యాత్మిక మానసిక తత్త్వార్థ నిర్వచన మవశ్యముగ చెప్పుదురు. వేదమందు మాత్రము దీని నాటవికుల ప్రగల్భములుగ నిర్వచించుటకు కారణమేమియు కనిపింపదు.

[147-1] ఏదెట్లయినను, వేదసూక్తములకు కేవలము ప్రకృతి తత్త్వార్థమే యుక్తమని ప్రతిపాదించినచో, వేదమందలి యుషానిశీథముల వర్ణనలు భారతదేశమునకు సంబంధించినవి కానేరవని దృఢమగుచున్నది. వైదిక ఋషు లుషస్సునుగూర్చిగాని యంగిరసులనుగూర్చిగాని ప్రశంసించిన యభిప్రాయములు [148] కేవలము ప్రకృతిలో సామాన్యముగా దృష్టికి గోచరించు సూర్యోషస్సులను గూర్చియే యైన యెడల, నా వర్ణన లన్నియు నుత్తరధ్రువమండలమునకు సంబంధించినవను సిద్ధాంతమే యర్థదాయక మగును. కాని, వేదముయొక్క బాహ్యార్థమునకు సంబంధించినంతవఱకు వారి యుత్తర ధ్రువమండల నివాసస్మృతి సంభావ్యమే

కానగును. కాని, ఋషు లా ప్రకృతి స్వరూపములనుండి గ్రహింపబడిన యాలంకారికముల మాటున నొక యంతరార్థమున్నదను సంగతి యార్యుల యుత్తరధ్రువవాదమువలన వ్యతిక్రమముకాదు. అంతేగాక యావాదములో సత్యాసత్యము లెట్లున్న దానివలన యుషస్సూక్తములకు సుసంగత స్పష్ట వివరణార్థము చెప్పవలసిన యావశ్యకత తొలగిపోదు.

[148-1] ఉదాహరణమునకు ప్రస్కణ్వ కణ్వ ప్రోక్తమైన యశ్వినీపరసూక్తమందు (1-46] మానవులను తమస్సునుండి తరింపజేసి యావలి తీరమునకు కొంపోవు భాసుర ప్రేరణలను గూర్చి చెప్పబడినది. ఈ సూక్త ముషానిశీథినుల కతి సన్నిహిత సంబంధము గలిగియున్నది. సత్యపథము, నదీతరణము, సూర్యోదయ, మశ్వియుష్యస్సుల పరస్పర సంబంధము, సోమరస పిండీకృతభావము, దాని గూఢప్రభావము, మున్నగు ననేక వైదిక రూపసంకేతము లందు పేర్కొనబడినవి.

[1-46] "ఏషో ఉషా అపూర్వ్యా వ్యుచ్ఛతి ప్రియాదివః ।
స్తుషేవామశ్వినా బృహత్ ॥ 1.
యాదస్రా సింధుమాతరా మనోతరా రయీణాం ।
ధియా దేవావసువిదా ॥ 2.
వచ్యన్తేవాం కకుహాసో జూర్ణాయామధి విష్టపి ।
యద్వాం రథో విభిష్పతాత్ ॥ 3.
హవిషాజారో అపాం పిపర్తి పపురిర్నరా ।
పితా కుటస్య చర్షణిః ॥ 4.
ఆదారోవాం మతీనాం నాసత్యామతవచసా ।
పాతం సోమస్య ధృష్ణుయా ॥ 5.
యానం పీపర దశ్వినా జ్యోతిష్మతీ తమస్తిరః ।
తామస్మే రాసాథా మిషమ్ ॥ 6.
ఆనో నావా మతీనాం యాతం పారాయగంతవే ।

యుం జాథా మశ్వినా రథమ్ ॥ 7.
అరిత్రంవాం దివస్పృథు తీర్థే సింధూనాంరథః ।
ధియా యుయుజ్ర ఇన్దవః ॥ 8.
దివ స్కణ్వాస ఇన్దవో వసు సిన్ధూనాం పదే ।
స్వం వవ్రిం కుహ ధిత్సథః ॥ 9.
అభూదుభాఉ అంశవే హిరణ్యం ప్రతి సూర్యః ।
వ్యఖ్యజ్జి హ్వయా సితః ॥ 10.
అభూదుపారమేతవే పంథా ఋతస్య సాధుయా ।
అదర్శి విస్రుతిర్దివః ॥ 11.
తత్తదిదశ్వినో రవో జరితా ప్రతిభూషతి ।
మదే సోమస్య పిప్రతోః ॥ 12.
వావసానా వివస్వతి సోమస్య పీత్యా గిరా ।
మనుష్వచ్ఛంభూ ఆ గతమ్ ॥ 13.
యువోరుషా అను శ్రియం పరిజ్మనో రుపాచరత్ ।
ఋతావనథో అక్తుభిః ॥ 14.
ఉభా పిబత మశ్వినోభానః శర్మయచ్ఛతమ్ ।
అవిద్రియాభి రూతిభిః ॥ 15.

"ఓహో! అత్యంతోత్కృష్టతరమైన యీ యపూర్వోషస్సు స్వర్గమందు ప్రమోదభరితముగానుదయించుచున్నది; మీమహిమనుస్తుతింతును. ఓ యశ్వినులారా! కార్య సాఫల్యం గావించువారును, ధిషణతో వసువును తెలిపికొనువారును. మానసము నధిగమించి సౌభాగ్యములను పొందువారు నగు, సింధుతనయులారా! సముద్ర యానాధిష్ఠులారా! వాక్కును మతిస్థము గావించు వారలారా! మీ మతులు దీనిలో లీనమగును - గాఢముగా సోమపానము చేయుడు; ఓ యశ్వినులారా! తమస్సుయొక్క-

యావలి యొడ్డునకు మమ్ములను కొంపోవు భాసుర ప్రేరణములను మీరు ప్రసాదింతురుగాక ! మనోమతుల నధిగమించి యావలి యొడ్డును చేరుటకు మీనావలో మాతో పయనింపుడు. ఓ యశ్వినులారా ! స్వర్గమందలి నదులను దాటుటకు తగిన మహత్తరమైన తెడ్లుగల నావ యగు మీ రథమును సంసిద్ధము గావింపుడు. ధిషణచే ప్రమోదశక్తులు రథమునకు బంధింపబడినవి. స్వర్లోకానంద సోమప్రభావములే యా యుదకముల తత్త్వము. కనిపించనట్లు వేసికొనిన మీ ముసుగు నెచ్చట తొలగింతురు ? సోమ ప్రమోదము కొఱకు తేజోద్భవమైనదిగదా !- తమోవృతుడైన సూర్యుడు హిరణ్యమువైపు తన జిహ్వను చాచెను. మన మావలి (149) యొడ్డునకు పయనించుటకై సత్యపథ మేర్పడినది. స్వర్గమందెల్లెడ విశాల మార్గమంతయు కన్పించుచున్నది. అశ్వినులు సోమపాన ప్రమోదముచే తుష్టినొందినప్పు డన్వేషకుడగు యజమానుని స్థితి యా యశ్వినులు ప్రదర్శించు నున్నత తలములందొక దానినుండి మఱొకదానికి వృద్ధిజెంది యధిగమించును. వివస్వతునియందు (అనగా, నంతటను ప్రకాశించు సూర్యునియందు) వసించు (లేదా శోభించు) మీరు సోమపానముచే వాక్కువలన మానవులలోని కానంద జనకులై విచ్చేయుదురు గాక ! మీరు మా లోకములందంతట సంచరించుచు తిమిరములనుండి సత్యములను గ్రహించునప్పుడు మీ మహిమ ననుసరించుచు నుషస్సేతెంచును. ఓ యశ్వినులారా ! మీరిరువురు కలిసి పానముచేయుడు. అవిచ్ఛిన్న విస్తృతులతో మీరుభయులు మాకు శాంతిని ప్రసాదింతురు గాక !" అని యా సూక్తముయొక్క తాత్పర్యము.

[149-1] స్పష్టముగా నీ సూక్తమున కిదియే సహజ సుసంగత సమంజస తాత్పర్యము. వైదికమతభావనారూపములను జ్ఞాపకమందుంచుకొనిన యెడల, దీని యభిప్రాయము సుళువుగా విదితమగును. ఇచ్చట చీకటి, రాత్రి, తిమిరము, తమస్సాంతరంగిక నిశీథమును సూచించుచున్న దనుటకు సందేహములేదు, ఉషస్సు రాకడతో నా తిమిరమునుండి సత్యము గ్రహింపబడుచున్నది. కనుపెట్టకుండ నంతర్హితమై

యున్న సూర్యుడు (సత్యసవిత్రుడు)దయించుట యనగా నిదియే. అంతర్హితుడై యున్న సూర్యుడు దేవతలచేత నంగిరసులచేతను పునర్లబ్ధము గావింపబడినట్లు చెప్పియున్న సుపరిచిత సాంకేతిక రూపకమిదియే - ఆ సూర్యుడిప్పుడు తన యుజ్జ్వల జిహ్వను హిరణ్యతేజము వైపు చాచుచున్నాడు. వేదమందు హిరణ్యము సత్య హిరణ్యోత్కృష్ట కాంతికి వ్యక్త సంకేతము; ఋషులు దేవతలను స్తుతించిన దీ భాగ్యమునకేగాని, బంగారు నాణెముల కొఱకు గాదు. అంతరంగమందున్న తమస్సునుండి తరింప జేసి విజ్ఞాన ప్రకాశము నొసంగు వారీ యశ్వినీ దేవతలు. ఊర్ధ్వ స్వల శక్తులయొక్క, మనోమయ చైతన్యముయొక్క ప్రమోదారోహణ కార్యాధిష్ఠాతలైన యశ్వినులా మనోదేహములలోనికి వర్షించు నానందామృతము నచ్చుటగ్రోలి దానివలన నాంతరంగికతమస్సును ప్రకాశవంతముగా జేయుదురు. 'పశ్యతోవాక్కు'ను మానసికము గావింతురు. తమఃపరమైయున్న స్వర్లోకమునకు మనలను కొనిపోవుదురు. అచ్చట ధిషణతో ప్రమోదశక్తులను ప్రవృత్తికై ప్రోత్సహింతురు. అంతేకాకవారు దివ్యోదకములను గూడ నధిగమింతురు; ధిషణా నిర్మాణముల నన్నింటిని గూడ ప్రలీనములు గావించుట కీ సోమశక్తి తోడ్పడును. అట్టియెడ వారు తమకు సహజమైన ముసుగును గూడ త్రోసిపుచ్చి, బుద్ధి నధిగమింతురు. అంతిమ సిద్ధిని నదీతరణముగా చిత్రించిరి. 'విశిష్ట బుద్ధియగు (150) స్వర్లోకములోనుండి సత్య పథమున పయనించి యావలి యొడ్డునకు పోవుట' యనగా నిదియే. ఉత్కృష్ట మానవ సంసారయానమును చివరివఱకు కొనసాగించి యీ 'పరమాపరావత్' అనగా పరమోత్కృష్టదశను పొందినప్పుడే మానవుడీ ప్రయాణమునుండి విశ్రమింతుడు.

[150-1] ఈ సూక్తమందే గాక, వేదమందెల్లెడల నుషస్సు సత్య ప్రదాత్రియేగాక భాసుర సత్య స్వరూపిణియునని విశదమగుచున్నది. ఆమె దివ్యోషస్సు. భౌతికోషస్సు కేవల మామెయొక్క ఛాయారూపము, భౌతిక జగత్సంకేతము.

—///—

ఉషస్సు - సత్యము

[151-1] ఉషస్సును గోమాతయని తఱచు వర్ణించిరి. కావున గోవు వేదమందు తేజస్సంకేతమైనయెడ నుషస్సు పగటివెలుగుయొక్క భౌతిక కిరణముల కెట్లు నెలవు కాగలదు? అట్లుగాక యా గో వాధ్యాత్మిక తేజస్సంకేతమే యైనచో నుషస్సు పరమాహస్తేజమై తన కిరణములతో నంతర్దీప్తిశోభా నైర్మల్యమును కలిగించునది యగును. వేదములో దేవమాతయగు నదితిని గోవనియు, విశ్వజనని యనియు, వర్ణించిరి. ఆమె పరంజ్యోతి, పరాశక్తి. సకల తేజశ్శక్తు లామె నుండియే వెలువడును. ఆధ్యాత్మిక మానసికతత్త్వార్థానుసారముగా నదితి యనంత పరాచైతన్యము. దేవమాత. ఈమెకు ప్రత్యర్థి దనువు, దితి. (1) ఈ దితి విభేద చైతన్యము; అనేకత్వమును వృద్ధిగావించునది. దేవతలకు విరోధులును, మానవుల యభివృద్ధి పురోగమనములను నిరోధించు శత్రువులునగు వృత్రాది దానవులకు తల్లి. సామాన్య దృక్పథమునం దీ యదితి యన్నమయచైతన్యమునుండి యూర్ధ్వముఖముగా నుపక్రమించు సకల విశ్వచైతన్యరూపములకు మూలము. సప్త గోవు లామె స్వరూపములే. ఈ మహాజననికి సప్తనామములు, సప్తధామములు నున్నట్లు చెప్పబడినది దీనినిబట్టి గోమాత యని వర్ణింపబడిన యా యుషస్సు పరంజ్యోతికి, పరాచైతన్యమునకు మూలమైన యదితియొక్క వివిధస్వరూపములందు లేదా, శక్తులం దొకటి యగును. ఇదియే వాస్తవార్థమని ప్రథమ మండలమందలి యొక ఋక్కువలన తెలియుచున్నది. (1-113-19) అందుషస్సును

---

(1) సామాన్యముగా నదితి శబ్దము దితి యొక్క యభావార్థమని (నఞ్పదమని) యభిప్రాయ పడవచ్చును; కాని యిది పొరపాటు. శబ్ద శాస్త్రానుసారముగా నీ దితి యదితి శబ్దములు 'ది', 'అద్' అను వేర్వేఱు ధాతువులనుండి యేర్పడినవి. అద్ = అనంతము; పరిమితిలేమి. ది = భేదించు, చించు.

"మాతా దేవానామదితే రనీకమ్" అని వర్ణించిరి. "దేవజనని యదితి స్వరూపము లేదా శక్తి" యని దాని యర్థము.

[151-2] కాని, పరమైక చైతన్యముయొక్క యుజ్జ్వలోదయము సర్వదా [152] సత్యోదయమే యగును. అందువలన నుషస్సే యీ యుదయమైనచో, వేదములో తప్పనిసరిగా నామె రాకడ ఋత భావముతో సన్నిహిత సంబంధము కలిగి యుండవలెను. ఈ సాహచర్యము వేదమం దెల్లెడల స్పష్టముగా కన్పించుచున్నది. [1-124-3] తొలుత నుషస్సును 'ఋతస్యపంథామన్వేతిసాధు'- అనగా, సత్యపథమును చక్కగా ననుగమించునద'ని వర్ణించిరి. ఇచ్చట ఋత శబ్దమునకు యాజ్ఞికార్థము గాని ప్రకృతి సంబంధమైన యర్థముగాని పొసగదు. ఏలన, నుషస్సు యజ్ఞపథమునుగాని, యుదక పథమునుగాని నిరంతరముగా ననుగమించు నని చెప్పుట నిరర్థకమే యగును. కాదేని యా వాక్యమును 'ఋతస్యపంథా' యనిగాక, 'పంథాఋతస్య' యని యన్వయించి యది సత్యముయొక్క పథము కాదనియు, సూర్యుని పథమనియు నర్థము చెప్పి ప్రసిద్ధార్థమును త్యజించి తప్పించుకొన వచ్చునేమో ? కాని, వేదమందు గూడ సూర్యు డుషస్సుయొక్క మార్గము ననుసరించునని చెప్పిరిగదా ? భౌతికోషస్సు స్థూలదృష్టికి గూడ సహజముగా సూర్యుని పురోగమించునుగదా ? అంత్రియగాక, యితర ఘట్టములం దీ వాక్యమునకు 'సత్యపథమ'ను ప్రసిద్ధార్థము స్పష్టముగా ననివార్యము కాకపోయినను, మానసిక తత్త్వార్థాభిప్రాయము మాత్రము సర్వత్ర విదితమగుచున్నది; "విజ్ఞానోదయము సత్యస్వరూపుడగు సూర్య సవిత్రుని మార్గము ననుసరించున'ను తాత్పర్యమే సమంజసమని దృఢమగుచున్నది.

[152-1] పైన నుదహరించిన ఋక్కునందీ భావము మానసిక తత్త్వార్థసంపన్నముగా నిశితముగను, స్ఫుటముగను చెప్పబడినది. "ఋతస్య పంథామన్వేతిసాధు, ప్రజానతీవ న దిశో మినాతి"యని చెప్పిరి. "సత్యపథానుసారిణియై యామె చరించును; జ్ఞానవతి యైనందున దిక్పరిమితముగాద"ని దాని తాత్పర్యము. 'దిశ' శబ్దమునకు గూడ రెండర్థము లున్నను నీ సందర్భమున దాని చర్చ యనవసరము. ఉషస్సు సత్యపథ

ముసు విడనాడదు. దీనిని తెలిసికొనినందున బృహత్తేజస్స్వరూపిణియగు నామె యీ యనంత బృహత్తును పరిమితము గావింపదు. ఆ ఋక్కున కిదియే యర్థమనియు, ప్రయుక్తమైన తాత్పర్యమనియు, మఱింత స్పష్టముగా సందేహమున కేమాత్రము తావులేనట్లు పంచమమండలాంతర్గతమైన యొక ఋక్కు నిరూపించుచున్నది. (5-80-1) అందుషస్సును "ద్యుతద్యామానమ్ బృహతీమ్ ఋతేన ఋతావరీమ్ స్వరా వహన్తీమ్" అని ప్రశంసించిరి."ఉజ్జ్వలగామిని, సత్యమువలన బృహత్స్వరూపిణియైనది, సత్యపరత, లేదా సత్యమును పొందినది, తనతో స్వర్గమును తెచ్చునద"ని దాని యర్థము స్పష్టముగా నున్నది. బృహత్తు సూర్యతేజము, సత్యము, స్వర్లోకములను భావములన్నియు నిందిమిడి యున్నవి. వాస్తవముగా నీ భావముల కన్నిటికి (153) నింత నిర్బంధముగను, గాఢముగను, సన్నిహితమై యున్నట్టిది సామాన్య భౌతికోషస్సు కానేరదని విదితమగు చున్నది. అయినను సప్తమమండలాతరగతమైన మఱొక ఋక్కును గూడ దీని కుదాహరణముగా చూపెదను. (7-75-1) "వ్యుషా ఆవో దివిజా ఋతేన ఆవిష్కృణ్వానా మహిమానమాగాత్." "స్వర్లోకమున జనించిన యుషస్సు సత్యముచే విషయముల నావిష్కరించును; తన మహిమను ప్రదర్శించుచు నే తెంచున"ని దాని తాత్పర్యము. ఈ ఋక్కునందు గూడ నుషస్సు సత్యశక్తివలన విషయములను ప్రదర్శించునను భావము స్పష్టముగా కన్పించుచున్నది. ఈ ఫలిత మా బృహత్ప్రభావముగానే చిత్రింపబడినది.

[153-1] ఋత శబ్దము వలె నన్యార్థస్ఫోరకముగాని సత్యశబ్దమును ప్రయోగించి పై నుదహరించిన సూక్తమందే యెడవ ఋక్కులో మఱల నీ భావమునే స్పష్టముగా ప్రకటించిరి. (7-75-7) "సత్యాసత్యేభిర్మహతీమహద్భిర్దేవీ దేవేభిః" అని యుషస్సును ప్రశంసించిరి. "సత్యస్వరూపులగు దేవతలతో సత్యరూపిణిగా, మహత్స్వరూపులగు దేవతలతో మహద్రూపిణగా" నున్నదని తాత్పర్యము నిశ్శంకనీయము. నాలుగవ మండలమందొక ఋక్కులో (4-51-5) వామదేవుడుగూడ నుషస్సు యొక్క యీ సత్యమును నొక్కి వక్కాణించెను. అందా యుషస్సులను

గుఱించి "ఋతయుగ్భిరశ్వైః" అనగా "సత్యబద్ధములైన యశ్వము లతో", వెనువెంటనే లోకములను నావరించువారని చెప్పుటమాత్రమేగాక, తరువాత నేడవఋక్కులో (4-51-7) నా యుషస్సులు "భద్రాఋతజాత సత్యాః", అనగా "ఋతమునుండి యావిర్భవించిన సత్యశోభితులని" గూడ వర్ణించిరి. (ఈ వర్ణనను 6-65-2 వ ఋక్కుతో పోల్చి చూడ వచ్చును.) అనంతర మెనిమిదవఋక్కులో నుషస్సులను "సత్యపథము నుండి ప్రబుద్ధులగు దేవతల"ని స్పష్టముచేసిరి.

[153 2] అగ్నిపరముగా మధుచ్ఛందః ప్రోక్తమైన యొక సూక్త మందు గూడ నీభద్రాఋతముల సన్నిహిత సంబంధము కన్పించు చున్నది. వేదమునకు మనము చెప్పునట్టి మానసికతత్త్వార్థ నిర్వచన మందు సత్యపథమే యానందామృతమునకుదారి యను ప్రాచీన భావ మడు గడుగున సాక్షాత్కరించుచున్నది. అందువలన సత్యతేజోదయమగు నుషస్సుగూడ తప్పనిసరిగా నీ యానందాపవర్గములను గొని వచ్చునదిగా నుండవలెనని న్యాయముగా నూహించవచ్చును. ఈ యూహ సరియైనదే యని వేదము ఋజువు చేయుచున్నది. వేదమందు సర్వత్ర నుషస్సా నంద దాత్రియను భావముగూడ ప్రకటితమైయున్నది. సప్తమ మండ లములో వశిష్ఠ మహర్షి ప్రోక్తమైన యొక ఋక్కు నుదహరింతుము. (7-81-3) అందుషస్సును గూర్చి "యావహాసి పురుస్పార్హం రత్నంన దాశుషే మయః" అనగా, "యజమానునకు నీవు కోరదగిన నానా విధా నందములను కొనివచ్చు దానవ"ని స్తుతించెను.

[153-3] 'సూనృత' వాక్యము వేదమందు విరివిగా ప్రయోగింప బడినది. సాయణుడీ వాక్యమునకు "ప్రీతికర సత్యవచనమ"ని యర్థము చెప్పెను. కాని ప్రీతికర మనుటకంటే 'మనోజ్ఞమైన' యను ప్రసిద్ధార్థమే తఱచుగా సమంజసముగా వర్తించును. (154) ఉషస్సును కొన్నిచోట్ల 'సూనృతావరి' యనియు మఱికొన్నిచోట్ల 'ఋతావరి' యనియు (సత్య సంపూర్ణయని) వర్ణించియున్నారు. ఆమె "సూనృతా ఈరయంతీ," అనగా మనోజ్ఞ సత్య శబ్దములను పలుకుచువచ్చును." ఆమె "యుజ్జ్వల గోగణమును, సహస్సులను, నడిపించునది"యని చెప్పినట్లే "భాస్వతీ

నేత్రీ సూనృతానాం" (1-92-7) "మనోజ్ఞమగు సత్యము నుజ్జ్వలముగా నడిపించునది" యని గూడ నామెను వర్ణించిరి. వైదికఋషుల హృదయమందు తేజో భావమునకు, గోవులయొక్క (కిరణములయొక్క) భావమునకు, సత్య (ఋత) భావమునకు, నడుమనున్న యీ సన్నిహిత సంబంధము నింతకన్న స్పష్టముగా మఱొక ఋక్కులో ప్రకటించిరి. (1-92-14) అందుషస్సును "గోమత్యశ్వావతి విభావరి...... సూనృతావతి," "భాసుర గోగణముతో, తన యశ్వములతో, విస్తృత ప్రకాశముతో, మనోజ్ఞ సత్య ప్రపూర్ణగా" నున్నదని వర్ణించిరి. ప్రథమ మండలాంతర్గతమైన మఱొకఋక్కులో (1-48-2) నింతకన్న విపులముగా నీ విశేషణ సముదాయ తాత్పర్యమును "గోమతీరశ్వావతీర్విశ్వసువిదః." భాసుర కిరణములతో (గో) నుద్వేగములతో (అశ్వ) సమస్తమును చక్కగా తెలిసికొనినవి యుషస్సుల"ని వివరించిరి.

[154-1] వైదికోషస్సుయొక్కమానసికతత్త్వార్థధర్మమును ప్రదర్శించుసూక్తములు, ఋక్కులు వేదమందిక ననేకములున్నవి. ఉషస్సు మానవుని జ్ఞానదృష్టి, కవగాహనమునకు, సత్యప్రవృత్తికి, ప్రబుద్ధుని గావించునని సతతము చెప్పుచుండు. ఉదాహరణమునకు. గౌతమరహూగుణ ప్రోక్తమైన ఋక్కు:

[1_92-9] "విశ్వానిదేవీ భువనాభిచక్ష్యా ప్రతీచీ చక్షు
రుర్వియా విభాతి।
విశ్వం జీవంచరసే బోధయంతీ విశ్వస్య వాచ
మవిదన్మనాయోః॥

దీనియందు, "ఉషోదేవి లోకముల నన్నిటి కభిముఖియై యవలోకించుచున్నది; జ్ఞానచక్షు వుర్వియంతట నుజ్జ్వలముగా ప్రకాశించుచున్నది. సకల ప్రాణులను చైతన్యప్రబోధము గావించుచు సర్వ మనంబులకు వాక్కును విదితముగావించును"— (విశ్వస్యవాచమవిదన్మనాయోః) అని చెప్పిరి. ఈ ఋక్కునం దుషస్సు మనఃప్రాణములను సంపూర్ణముగ విస్తరించు

నట్లు ప్రోత్సహించునని చెప్పబడినది. మహర్షి ప్రోక్తమైన యిట్టి మంత్రముల యర్థమును కేవల భౌతికోషస్సు గావించు భూతల ప్రాణి కోటి యొక్క పునరుజ్జీవనమునకు పరిమితము గావించినచో, నా ద్రష్టలు సాభిప్రాయముగా ప్రయోగించిన వాక్యశక్తిని గ్రహింపలేని వారమే యగుదుము. ఉషస్సు ప్రసాదించు దృష్టిని తెలుపుటకై యిచ్చట ప్రయోగింపబడిన చక్షుశ్శబ్దము కేవల భౌతికమైన కంటిచూపునకే యన్వయించునను కొనుటకు వీలుండవచ్చునుకాని, యితర ఘట్టములందీ విషయమునే తెలుపుటకు 'కేతు' శబ్దము ప్రయుక్తమైనందువలన, దీని యర్థము జ్ఞాన దృష్టి, మనోమయచైతన్యమునకు సంబంధించిన దృష్టి, జ్ఞాన ప్రభావమే యనియు, కేవల ప్రాణ చక్షురింద్రియప్రవృత్తికి సంబంధించిన చూపు కాదనియు, దృఢమగుచున్నది. ఉషస్సును 'ప్రచేతాః' అనిరి; "జ్ఞాన దృష్టి గలిగినద"ని దాని యర్థము. ఆమెను గూర్చి "గవాం జనిత్ర్యకృత ప్రకేతుం" (1-124-5) "కాంతికిరణజనని, మనస్సుయొక్క జ్ఞానదృష్టిని
[155] కలిగించునద"ని వర్ణించిరి. ఆమెయే యా జ్ఞానదృష్టి యనిగూడ చెప్పిరి. (1-124-11) "అసత్తునం దిపుడు జ్ఞానదృష్టి విస్తృతోషస్సుగా నావిష్కృతమైనదని చెప్పిరి. "వినూనముచ్ఛాదసతిప్రకేతుః". ఇటులనే మరొకఋక్కునందు (4-52-4) "చికిత్విత్సూనృతావరి", ఆమె తన జ్ఞాన గోచరశక్తివలన మనోజ్ఞసత్యములను కలిగియున్నద"ని వర్ణించిరి.

[155-1] ఈ గోచరశక్తి, నీ జ్ఞానదృష్టిని "అమృతస్యకేతుః" అమర్త్యదృష్టి" లేదా "దివ్యచక్షు"వని చెప్పిరి. మరొక మాటలో చెప్పవలెనన్న నిది యమర్త్య (పరా)చైతన్యముయొక్క తేజస్సత్యానంద స్వరూపమనదగును. వేదమందు నిశీథ మజ్ఞానపూరితమైన ప్రస్ఖలిత సంకల్పవ్యాపారములుగల యైహిక తమోవృతావ్యక్తచైతన్యమునకు సంకేతము. అందువలన నది సకలవిధ బాధలకు, తాపములకు, కష్టములకు సంకేతమైనది. సత్యానంద ప్రాప్తి హేతువగు సుజ్జ్వల పరాచైతన్యోదయమునకు కాంతి, వెలుగు సంకేతముగా నున్నది. ఎడనెడ దురిత, సువిత శబ్దములను పరస్పరవ్యతిరేకార్థద్యోతకములుగా ప్రయోగించిరి. దురిత శబ్దమునకు వాచ్యార్థము తడబాటు, తప్పుత్రోవ త్రొక్కుట; ఆ

లంకారికార్థములు, "తప్పు, కీడు, పాపము, దోషము, విపత్తు, మున్నగునవి. సువితశబ్దమునకు వాచ్యార్థము, "ఒప్పు, ధర్మము, మంచిత్రోవ త్రొక్కుట, అలంకారికార్థములు, శుభసంతోషకరాది విషయములు. సత్పథ గమనమున గలుగు శుభము, దాని విశేషార్థము. దీని కుదాహరణముగా వశిష్ఠప్రోక్తమైన యొక ఋక్కునందలి (7-78-2) "విశ్వాతమాంసిదురితా" అనగా వెలుగుతో చీకటిని, కీడునంతటిని, నిర్మూలము గావించుచు దివ్యముగా నుషస్సు ప్రాదుర్భవించున"న్న వాక్యమును పేర్కొనవచ్చును. పెక్కు ఋక్కులందుషోదేవత మానవులను సత్పథమున, శుభస్థితివైపు నడుచునట్లుగా ప్రేరేపించును, ప్రోత్సహించును, ప్రబోధించునని (సువితాయ) చెప్పిరి.

[155 2] అందువలన నుషస్సు సత్యసౌభాగ్యములకేగాక.నాధ్యాత్మికానందసంపదలకుకూడా మార్గదర్శిని; మానవు డందుకొనగల యట్టి శుభముల నుషస్సు కొనివచ్చును; సత్యము మానవున కొనగూర్చునట్టి సంపత్సౌభాగ్యముల నుషస్సు తెచ్చిపెట్టును. "ఏషానేత్రీ రాధసఃసూనృతానాం" (7-76-7) అను వాక్యమునకు తాత్పర్యమిదియే. మహర్షి కాంక్షించు నీయాధ్యాత్మిక సంపత్సౌభాగ్యముల నాలంకారికములుగా లౌకిక సంపదల రూపములతో చిత్రించిరి. ఉషస్సును "గోమదశ్వావదీర్వవత్" అని "గోమదశ్వావత్ రథవచ్చరాధః" అనియు ప్రశంసించిరి. యాజ్ఞిక పరమైన వ్యాఖ్యానుసారము, వైదిక ఋషులు వాంఛించిన సంపద యావులు, గుఱ్ఱములు, సంతానము, సేవకులు, పరివారము, బంగారము, తిండితిప్పలు మున్నగు విషయార్థములేయని స్థూలదృష్టికి తోచును. యథార్థముగా నింతకన్న కేవల లౌకిక భౌతికవాంఛలు వేఱుండవు.(156)విషయవాంఛలోలుపు, లైహికైశ్వర్యలాలసులు, భోగపరాయణులునగు ననాగరికక బర్బరులు తమ పురాణదేవతలను వేడునట్టి వరము లివియే. కాని వేదమందు హిరణ్యశబ్దము లౌకిక స్వర్ణమను నర్థమునందుగాక మఱొక గూఢార్థమునందు ప్రయోగించిరని గ్రహించితిమి. గోశబ్దము నిరంతర ముషశ్శబ్దముతో సన్నిహితమై వెలుగునకు సంకేతముగా వాడబడినట్లు విశదమైనది. ఈ వెలుగు జ్ఞానదృష్టితో నానందప్రదసత్యముతోను సంబంధముగలదని

తెలిసికొంటిమి. ఇట్లు వ్యక్తమగుచున్న మానసిక తత్త్వార్థధ్వనియందు గో సంకేతముతోనే యశ్వరూపము సర్వత్రమిశ్రితమై యున్నదని నిరూపింపబడినది. మఱియు ("గోమతీ అశ్వావతీ") వశిష్ఠ ప్రోక్తమైన యీ క్రింది ఋక్కులో నీ వైదికాశ్వసంకేతము సుస్పష్టముగాను ఒలీయము గాను కన్పించుచున్నది.

[7-77-3] "దేవానాం చక్షుః సుభగావహంతీ శ్వేతంనయంతీ సుదృశీక మశ్వం।
ఉషా అదర్శి రశ్మిభిర్వ్యక్తా చిత్రా మఘూ విశ్వ మను ప్రభూతా॥

"సౌభాగ్యముతో దివ్యజ్ఞానదృష్టిని కొనివచ్చుచు, విశిష్ట దృష్టిగల తెల్లని గుఱ్ఱమును నడిపించుచు కిరణములచే పూర్ణముగా వ్యక్తమగుచు, తనకు నానావిధ సంపన్నోపేతముగా విశ్వమందన్నిట తనయావిర్భావమును ప్రకాశితముగావించుచున్న యుషస్సు కన్పించుచున్నద"ని దాని తాత్పర్యము. దీనినిబట్టి యిచ్చట పేర్కొన్న "శ్వేతం సుదృశీకమశ్వం" (తెల్లని మంచి దృష్టిగల గుఱ్ఱము) సంపూర్ణ సాంకేతికమే యని విదితమగుచున్నది. 5-1-4 వ ఋక్కునందీ చిత్రణమునే కవిక్రతువగు నగ్నిదేవునకు వర్తింపజేసిరి. అందగ్నిదేవుడు దేవకార్యమునందు దివ్యసంకల్పముయొక్క విశిష్ట దృక్శక్తి సంకేతమే యని బోధపడుచున్నది. (1) ఆ యుషస్సు కొనివచ్చు నానా శుభసౌభాగ్యములుగూడ నాలంకారికములుగావర్ణింపబడినవనియు, నవి లౌకిక సంపదలుకావనియు, ధృవపడుచున్నది.

---

(1) ఈ యశ్వ సంకేతము యజ్ఞాశ్వపరముగా దీర్ఘతమః ప్రోక్తమైన సూక్తములందును. 'దధి క్రావన్న'ను నశ్వపరముగా నానాఋషులు చెప్పిన సూక్తములందు, నత్యంత విపులముగా చిత్రింపబడిన రూపముగల బృహదారణ్యకోపనిషత్తునందు "ఉషావా అశ్వస్యమే ధస్యశిరః" (ఉషస్సశ్వ శీర్షము) అను తొలి మాటలవలనను, విదితమగుచున్నది.

[156-1] ఉషస్సును గోమతి, యశ్వావతి, వీరవతి, యని వర్ణించిరి.

[157] ఇందు గోమతి, యశ్వావతి, యను రెండు విశేషణములకు నావులు, గుఱ్ఱములు, కలది యను నర్థముగాక 'జ్ఞానకాంతులతో భాసించుచున్న దనియు, శక్తివేగసంభరితయనియు, సంకేతార్థము లని దృఢమగుటచే, మూడవ విశేషణము వీరవతి యనినపుడుగూడ పరివారవముగలది యనిగాని, వీరసేవక సంతానసహితయనిగాని, గాక "విజయశక్తులతోగూడినద"ను నర్థమే యుచితముగ కన్పడుచున్నది. అట్లుగాకపోయినను దీనికి తత్సంబంధమైన యేదోయొక సంకేతార్థమే యుండనోపును. 1-113-18 వ ఋక్కులో "యా గోమతీ రుషసస్సర్వవీరాః.........తా అశ్వదా అశ్నవత్ సోమ సుత్వా" యని చెప్పియున్నందువలన "వీరాః" అను మాటయొక్క సంకేతార్థము స్పష్టమగుచున్నది. "గోవులు, సర్వమానవులు, లేక సర్వ సేవక పరివారములుగల యుషస్సులు; ఒక మానవుడు సోమమును నివేదింపగా వారు తుష్టిజెంది యశ్వదాతలగుదురు"ని యా వాక్యమున కర్థము చెప్పుట యత్యంతమనుచితముగా కన్పించును. ఈ ఋక్కులో నుషస్సు స్పష్టముగా నంతర్జ్ఞానోదయము. మానవున కతని యఖండ సత్త్వము యొక్క నానా శక్తులను, చైతన్యమును సంపూర్ణములుగజేసి ప్రమోదమును కొనివచ్చు నా యుషస్సు స్వయంప్రకాశముతో భాసించును. అది సకల సంభావ్య శక్తులతోను బలములతోను గూడియున్నది. ఆయపార పరమపదమందలి యనంతానందము ననుభవించుటకు దగిన సంపూర్ణోర్జస్వల శక్తిబలముల నది మానవున కనుగ్రహించును. ఇదియే ఋషి యభిప్రాయము.

[157-1] "గోమదశ్వావ ద్వీరవద్రాధః" అను వాక్యమునకు భౌతిక ప్రకృతిపరమైన వాచ్యార్థ ముపాదేయముకాదు. వేదమందలి యీ పరిభాష మఱియొక సత్యమును నిరూపించుచున్నది. అందువలన దివ్య ప్రదత్తములైన యీ సంపదలకు సంబంధించిన యితర విషయార్థములను గూడ తప్పనిసరిగా తత్తుల్యమైన యాధ్యాత్మికార్థమునందే గ్రహింపవలెను. సంతానము, హిరణ్యము, వాహనములుగూడ సంకేతములే యగును. ఋషుల మనంబులందు శ్రవస్సు కీర్తిగాని, యన్నముగాని కాదు. ఇందొక

మానసిక తత్త్వార్థము సూచింపబడినది. మానవేంద్రియములకు గోచరము కానిదియు, సత్యముయొక్క దివ్యశ్రవణ దివ్యదృష్టులకు గోచరించునదియు, నగు పరమవిజ్ఞానమనియే దాని యర్థము. "రాధః దీర్ఘశ్రుత్తమం" (7-81-5) "రయింశ్రవస్యుం" (7-75-2) అని చెప్పినప్పుడు "సత్యముయొక్క శోభనీయమైన స్థితి, యనంత దిగంతములనుండి వచ్చు శబ్దబ్రహ్మమును వినగలిగిన దూరశ్రవణ శక్త్యుపేతమైన, విజ్ఞానాభిముఖమైన యాధ్యాత్మికానందవైభవము"నియే యర్థము. ఈ యుషస్సే యపిహితమైయున్న వేదకవాటముయొక్క గడియను విదళించి వేదరహస్యార్థ హృదయమునకు ప్రవేశమొసంగును.

——///——

అధ్యాయము 14

గోవు – అంగిరసగాథ

[153-1] వేదరహస్యార్థమును గ్రహించుటకు మనకు గో సంకేతము ప్రధానకీలకముగా నుపయోగపడుచున్నది. ఈ గో సంకేతము వేదమందలి యంగిరస గాథలో కన్నులకు గట్టుచున్నది. వైదిక కల్పనాగాథలన్నిటిలో నీ యంగిరసగాథ యతి ప్రధానమైనందున దానిలో నీ గో సంకేతమును పరిశీలింతము.

[153-2] వేద సూక్తముల యితర బాహ్యార్థములెట్టివైనప్పటికిని, తొల్లి కవులని, ఋషులని, విప్రులని ప్రశంసింపబడిన యుద్గాతలు ద్రష్టలును తాము ప్రధానములుగను పరమోత్కృష్టములుగను భావించిన వరములను పొందుటకై మానవులకు సహకరించు మిత్రులను నార్యదేవతల నామంత్రించి యాహ్వానించు స్తుతులని స్పష్టమగుచున్నది. వారు వాంఛించిన వరములను "రయి, రాధ" శబ్దములందు నిక్షిప్తముగావించిరి. ఈ శబ్దములకు వాచ్యార్థము సంపద, సౌభాగ్యము కావచ్చునుగాని, మానసిక తత్త్వార్థపరముగా నా శబ్దముల కర్థము కొన్నివిధములైన యాధ్యాత్మిక సంపత్సమృద్ధ్యనుభోగములని చెప్పనగును. ఈ దేవ మానవుల సంయుక్త ప్రయత్నమునందు మానవుడు తనవంతును యజ్ఞకార్యముగను, మంత్ర సోమఘృతాది రూపముగను సమర్పించును. దేవతలు యజ్ఞసంభూతులు. వారు మంత్రఘృతసోమముల వలన ప్రవృద్ధులగుదురు. వాని బలముతో సోమపానోన్మత్తులై యజమానుని యాశయములను సాధింతురు. ఈ విధముగా యజమానుడా దేవతలతోడ్పాటుతో నార్జించు సంపదలలో ప్రధానములైనవి గవాశ్వములు. కాని యివిగాక వీరవాహన సంతాన హిరణ్యాదులను గూడ పొందుదురు. యజ్ఞమున కవశ్యోపకరణములైన సోమాగ్నిఘృతములనుగూడ నా దేవతలే సమకూర్తురు. మంత్ర యజ్ఞములను ద్వేషించుచు యజమానునిపై దాడి సలిపి యజమానాభిలషిత సంపదలను విరోధించి నిగ్రహించువారు గలరు. అట్టి శత్రుశక్తుల నెదుర్కొని సాగించు యుద్ధమందు యజమానునికి సహాయముగా నిలబడి పోరాడు

పేరులుగూడ నీ దేవతలే, కాన యజ్ఞమునందు పురోహితులుగాను, పావకులుగాను, నుద్గాతలుగాను, నధ్వర్యులుగానేగాక నా సమరమందు యోధులుగా నీ దేవతలే యానన్నులగుదురు. ఋషులింత గాఢముగా వాంఛించు సంపత్సౌభాగ్యములకు ముఖ్యోపాధు లుషస్సూర్యోదయములేగాక, వేదములో దివ్యమహిమలుగా ప్రశంసింపబడిన [159] స్వర్గలవర్షము, సప్తస్రోతస్వినుల ప్రవాహము. (ఇవి కేవల భౌతిక ప్రకృతి రూపము లుగా కన్పించును, కాని నిగూఢ కాల్పనిక రూపములేయవి.) అంతేకాదు; ఋషులీ సంపత్సౌభాగ్యములను కేవలము వాని కొఱకే యపేక్షింపలేదు. ఆ మహర్షుల యంతిమ లక్ష్యము పరలోకముల కుపక్రమించుట. స్వర్విజయము, సూర్యలోకారోహణము, సత్యపథగమనము, మర్త్యున కమృతత్వమునిచ్చు ననంతదివ్యానందతేజము. ఈ లక్ష్యసాధనమున కుపాయోపకరణములుగనే యా సౌభాగ్య సంపదల నన్నింటిని వారాశించిరి.

[159-1] వేద సారాంశ మిదియే యనుటకు సందియ మావంతయైనను లేదు. అతి ప్రాచీన కాలమునుండి వేదమున కాపాదింపబడిన యాజ్ఞిక దేవగణేతిహాసపరనిర్వచనములు సువిదితములే యైనందున వానినిచ్చట విశేషముగా చర్చింప నవసరము లేదు. మానవు డైహిక సుఖానుభవమునకును, జీవితానంతరస్వర్గప్రాప్తికిని, విధ్యుక్తముగా నాచరింపవలసిన యజ్ఞకర్మానుష్ఠానమే వేదమని వారి మతసారాంశము. సూర్యచంద్రనక్షత్రోషావాయువర్షాగ్నివ్యోమనద్యాది ప్రకృతి దేవతా పూజలు, యజ్ఞ యాగాదులలో బలిప్రదానములతో నా దేవతల నారాధించుట యైహిక జీవితమందు దుష్టరాక్షసులనుండి, దోపిడిగాండ్రనుండి, విశేషించి ద్రావిడ శత్రువులనుండి యైశ్వర్యమును సంపాదించి రక్షించుకొనుట, జీవితానంతరము స్వర్గలోకప్రాప్తి. మున్నగువానినే వేద ముద్దేశించుచున్న దను నవీనశాస్త్రజ్ఞుల మతముగూడ మనకు తెలిసినదే. పామరులకీ భావము లెంత యథార్థములుగా కన్పించినను, వేదకాలమునాటి ప్రబుద్ధజ్ఞానులైన మహర్షులకు (వారు కవులు, విప్రులు) వేదముయొక్క యంతరార్థము లివి కావని మన విమర్శనవలన నిప్పటికే స్పష్టమైనది. ఆ ఋషులకీ భౌతిక లౌకికవిషయములన్నియు పారమార్థికములకు సంకేతములు; గోవులు దివ్య

జ్ఞానోషస్సుయొక్క భాసురకిరణములు; రథాశ్వములు గమనమునకు, శక్తి
కిని సంకేతములు; హిరణ్యము కాంతికి సంకేతము; అది దివ్యసవితృ
భాసుర సంపద; సత్యతేజము; (ఋతంజ్యోతిః); యజ్ఞమును. దానివలన
పొందగల సకలసంపదలును, దానికి సంబంధించిన ప్రత్యంశమును, పర
మార్థమైన యమృతత్వసిద్ధికై మానవునిచేయు ప్రయత్నమునకును, దాని
వలన పొందు ఫలితములకును, దాని కుపకరించు సాధనములకును, సం
కేతములు. మానవస్థితిగతులను విస్తృతము,సుసంపన్నమును, గావించుట
వలన. తన జీవిత యజ్ఞమునందు సాక్షాత్కరించు దివ్య స్వరూపముల
సృజన నిర్మాణములు, దివ్యప్రభావములగు తేజస్సత్యశక్త్యానందముల
[160] ప్రవృద్ధి. తన్మూలమున విశాలములై నిరంతరముగ వివృతము
చెదుం మానవాస్తిత్వ లోక పరంపరల నధిగమించుచు మహోన్నత
స్థితికెగయు మానవాత్మయొక్క పిలుపు నందుకొని యొక్క యూపున
తెఱచుకొను దివ్యద్వారములను (దేవీర్ద్వారః) సందర్శించి, పృథివీ
వ్యోమముల కతీతమైన పరమదివ్యాపవర్గములోనికి ప్రవేశించుటయే,
వైదిక ద్రష్టల పరమాశయము. ఈ యాత్మారోహణమే యంగిరసుల గాథ
యందు వివరింపబడినది.

[160-1] దేవతలందఱును గవాశ్వసంపదలను గెలిచి యొసంగు
వారే, గాని యీ సమరమందు విశేషముగా మానవునకు తేజశ్శక్తులను
సంపాదించి ప్రసాదించి తోడ్పడు ప్రముఖ వీరుడు యోద్ధయు మహేం
ద్రుడు, కావున, సర్వదా యింద్రుని 'గోపతి'యని సంబోధించిరి, అంతే
గాక యింద్రుడే గవాశ్వస్వరూపుడని గూడ చిత్రించిరి. ఋషి వాంఛించు
నుత్తమ దోగ్ధయు నతడే. ఆ యింద్రుడు విశిష్ట రూపములను పరమో
త్కృష్ట భావములను ప్రసాదించును. అతడు వృషభుడు, గోగణనాథుడు
మానవుడాశించు గవాశ్వ సంపదే యాతడు. (6-28-5)వ ఋక్కులో
"ఇమాయా గావః సజనాస ఇంద్ర ఇచ్ఛామీద్ధృదా మనసాచిదింద్రం"
అనగా "జనులారా! గోవులే యింద్రుడు; మనస్సుతోను హృదయము
తోను నేనుకోరుచున్నది యింద్రునే" యని ఋషి చెప్పెను. గోవులే

యింద్రుడను నీ విషయ మత్యంత ముఖ్యముగా గమనింప తగినది. మధుచ్ఛందః ప్రోక్తమైన యింద్ర సూక్తములను పరిశీలించు సందర్భమున నీ సంగతిని విమర్శింతము.

[160_2] కాని, సాధారణముగా దుష్ట శక్తులగు దస్యుల నెదుర్కొని సమరమందు గెలుపొందుట వలననే యీ సంపత్సౌభాగ్యములు లభ్యమగునని ఋషులందఱు సర్వత్ర చిత్రించిరి. వారు వాంఛించు సంపద లా దస్యుల యధీనమున నున్నవనియు, నా రక్కసులతో పోరాడి బలాత్కారముగానే వానిని లాగికొన గలమనియు, చెప్పియున్నారు. కొన్ని చోట్ల నా దస్యు లా గోవుల నార్యుల యొద్దనుండి యపహరించి దాచినట్లు నా విధముగా తాము కోలుపోయిన సంపద నార్యులు దేవతల సహకారముతో నన్వేషించి, కనుగొని మఱల సంపాదించుకొన వలసి నట్లును చెప్పిరి. ఈ విధముగా గోవులను నిగ్రహించి, యపహరించి దాచిపెట్టుకొను దస్యులను పణులని పేర్కొనిరి. ఈ పణి శబ్దమునకు "చేయువారు, బేరగాండ్రు, వణిజుల"ని మూలార్థములున్నవి; కాని యీ శబ్దములో 'లోభి' యను నర్థము ధ్వనించును. పణుల నాయకుడు వలుడు. 'వృత్ర' శబ్దమునకు "ప్రతిరోధకుడు, వైరి, నిరోధకుడు, నిగ్రహించి క్రమ్మివేయువాడ"ను నర్థములున్నట్లే, యీ 'వల' శబ్దమునకు గూడ "చుట్టుముట్టువాడ"నియు "నవరోధించు వా"డనియు, నర్థములున్నవి. వేదములో (161) వీలైనంత ప్రాచీన చరిత్రాంశములను వెదకుటయే పనిగా పెట్టుకొని వేద పరిశోధనగావించు శాస్త్రజ్ఞులకు, పండితులకును, పణులు ద్రావిడులనియు, వలుడు వారి నాయకుడనియు, లేదా ద్రావిడ దేవుడే యనియు చెప్పుట సులభమే కావచ్చును; కాని యీ భావము వేదములో వ్యస్తైక దేశ భాగములందు మాత్రమే సమర్థనీయముగా కనిపించును; పెక్కు సూక్తములలో ఋషుల వాక్యములకీ యర్థము పొసగక నసంగతముగా నుండుటయేగాక, దానివలన వారు ప్రయోగించిన యాలంకారిక రూపములన్నియు నసంబద్ధ వ్యర్థాడంబర ప్రలాపములుగా కన్పించుచున్నవి. ఇంతకు మున్నే యిట్టి యనౌచిత్య నిర్వచనములను కొన్నిటిని

గమనించితిమి. ఈ యపహృత గోగణేతిహాసమును సహృదయముగాను, సూక్ష్మముగాను పరిశీలించితిమేని యిది మఱింత స్పష్టముగా విదితము కాగలదు.

[161-1] ఈ వలుడు పర్వత గుహాయందో, బిలమందో నివసించును; అతడు గోవులకు సంబంధించిన వలుడు; అతనిని "వలస్య గోమతః" అనిరి. (1-11-5) అందువలన నిద్రాంగిరసు లాగుహాలోని కథని వెన్నాడి, బలాత్కారముగా నా గోసంపద నతడు వదలునట్లు చేయుదురు. పణులు గూడ నపహృత గోవుల నొక పర్వతగుహాలో దాచినట్లు వర్ణించిరి. ఈ గుహను "గోవులను దాచి బంధించు కారాగారమని" (వవ్ర), లేదా "గోశాల" (వ్రజ) యని పేర్కొనిరి. కొన్ని సందర్భములందు దీనినే సాభిప్రాయముగా "గవ్యమూర్వం" అని పేర్కొనిరి. ఈ వాక్యమునకు వాచ్యార్థము, "గో సంఘాతమైన విశాల ప్రదేశమ"ని చెప్పవచ్చును. కాని, గో శబ్దమునకుగల వ్యంగ్యార్థము ననుసరించి దీని లక్షణార్థము "తేజోమయమైన విశాలప్రదేశమ"ని, లేదా మహత్తరమైన భాసుర గో గణసంపద" యని యగును. అపహృత సంపదను మఱల సంపాదించుటకుగాను యజ్ఞము చేయవలసినట్లు చెప్పిరి; అంగిరసులు, లేదా బృహస్పతితో యంగిరసులు కలిసియైనను, సత్యవాక్కును, మంత్రమును గానము చేయుదురని చెప్పిరి; పణుల గుహాలోనున్న గోవులను దివ్యశుని, సరమ కనుగొనును; సోమరస పానోన్మత్తుడై ప్రబలుడగు నింద్రుడు తన సఖులు, ద్రష్టలునగు నంగిరసులతో, సరమ చూపిన మార్గము ననుసరించి పణుల గుహను ప్రవేశించి, లేదా వారి పర్వతదుర్గమస్థావరములను బ్రద్దలుగొట్టి, వారి నోడించి విమోచిత గోగణము నూర్ధ్వముఖముగా తరలింపవలసినట్లు చెప్పిరి.

[161-2] ఈ కల్పన యందలి యుపమానా వివరణమును నిర్ణయించుటకు పూర్వము, తత్సందర్భమున గమనింపవలసిన కొన్ని ముఖ్యాంశముల నుదహరింతము. దీనియందలి రూపము లత్యంత నిశ్చితములుగ నున్నప్పటికిని, వేదమందిది యింకను కేవల సాంప్రదాయిక గాథగా

దృఢపడ లేదు. ఆ నాటి ఋషు లాపవిత్ర సంప్రదాయమునందు నిగూఢమైన రూపముల భావము విశదమగునట్లు స్వేచ్ఛతో విద్రుతముగా వినియోగించిరి. తఱచు దానిలోని కాల్పనిక దృక్పథమును నిగ్రహించి, కొందఱు ఋషులు స్వనిమిత్తాకాంక్షల కనువర్తింపజేసిరి. ఏలననింద్రున కీ ప్రవృత్తి సాధన యెల్లప్పు డేయంతరంగ యజ్ఞమందైనను (162) సాధ్యమైనదే. ఒకానొకప్పు డంగిరసుల సాధనతో మనుష్యలోకమునకంతటికి నొక్కుమ్మడిగా నిది సాధితమైనదైనప్పటికి నెప్పటికప్పుడు నిరంతరము, నేటికిని మానవు లెవరికివారు తమ జీవిత యజ్ఞమందు యోగమార్గమనమున నా ప్రవృత్తి నావృత్త మొనర్చుచునేయుందురు. మానవాంతరంగ యజ్ఞమున నామంత్రితుడైన యింద్రుడు సర్వదా గోవుల నన్వేషించుచుండును (గవేషణా); గుహాంతర్గతాపహృత సంపదల నెల్లప్పుడు మఱల మఱల మానవునికై రాబట్టుచుండును.

[162-1] వేదమందు కొన్నిసందర్భములలో సరమాంగిరసపణుల ప్రస్తావములేక కేవలము గోగ్రహణమును, వానిని మఱల నింద్రుడు రాబట్టుటను మాత్రము వర్ణించియున్నారు. కాని గోవులను మఱల కొని తెచ్చుట యన్ని ఘట్టములలో నింద్రుని కార్యముగా కానరాదు. ఉదాహరణమున కగ్ని పరముగా నత్రిప్రోక్తమైన పంచమమండలాంతర్గత ద్వితీయ సూక్తమును చూడదగును. ఈ సూక్తములో నుద్గాత, యందలి సంకేతము స్పష్టమగునట్టి భాషలో నపహృతగోగణరూపమును తనకే వర్తింపజేసికొనును:

[5-2-] "కుమారం మాతా యువతిః సముబ్ధం గుహా బిభర్తి
నదదాతి పిత్రే।
అనీకమస్య నమినజ్జనాసః పురః పశ్యన్తి నిహితమరతౌ॥ 1

కమేతంత్వం యువతే కుమారం పేషీ బిభర్షి మహిషీ
జజాన।

పూర్వీర్విహ్వా గర్భః శరదోవవర్ధా పశ్యంజాతం యదసూత మాతా॥ 2

హిరణ్యదన్తం శుచివర్ణమారాత్ క్షేత్రాదపశ్యమాయుధా మిమానమ్।
దదానో అస్మా అమృతం విపృక్వత్కిం మామనింద్రాః కృణవన్ననుక్థాః॥ 3

క్షేత్రాదపశ్యం సనుతశ్చరన్తం సుమద్యూథంన పురు శోభమానమ్।
నతా అగృభ్రన్నజనిష్ట హిషః పలిక్నీ రిద్యువతయో భవన్తి॥ 4

కేమే మర్యకం వియవన్త గోభిర్నయేషాం గోపా అరణశ్చిదాస।
యఈం జగృభురవతే సృజన్త్వాజాతి పశ్వ ఉపనశ్చికిత్వాన్॥ 5

వసాంరాజానంవసతిం జనానా మరాతయో ని దధుర్మర్త్యేషు।
బ్రహ్మాణ్యత్రేరవతం సృజంతు నిన్దితారో నిన్ద్యాసో భవన్తు॥ 6

"తల్లియగు భూమి యగ్నిని తండ్రియగు వ్యోమమున కప్పగించుట కిచ్చగింపక చిరకాలము తాను సంపీడితయై సంకుచితరూపము(పేషీ)గలిగి యున్నంతసేపతనిని తన గర్భమందణచిపెట్టుకొని దాచియుంచెను. ఎట్ట కేలకామె మహిషి యైనపుడు (మహత్తై, బృహద్రూపిణియైనప్పుడు) ఆ యగ్ని జననమొందెను. అతని పుట్టుకతోనే భాసుర గోగణములను సాక్షాత్కరించెను. దూరముగా నొక క్షేత్రమున తన యాయుధములను

సురూపములుగావించుచున్న శుచివర్ణుని, హిరణ్యదంతుని, నొకని గాంచితిని; నేనాతని కమృతమును (అమృతత్వ సారమగు సోమమును) వియుక్తభాగములుగా పంచి యిత్తును. ఇంద్రప్రాప్తిలేనివారును, మంత్రహీనులును నన్నేమి జేయగలరు? ఎడతెరిపి లేక తిరుగుచున్న యసంఖ్యాక శోభన భాసుర గోగణ మహా క్షేత్రమందున్నట్లు కనిపించినది. అతడు (అగ్ని) యుద్భవించియున్నందున వారు వాని నాక్రమించి యపహరింపలేరు. వానిలో వయస్సు మళ్ళినవి (ముసలివి) సైతము, పునర్యౌవనమందినవి." (ఇచ్చట నింద్రప్రాప్తిలేని మంత్రహీనులైన దస్యులీ తరుణమున నా భాసుర గోగణము నపహరించుట కశక్యులై రన్నప్పుడు మహా భీషణ తేజస్స్వరూపుడైన యగ్ని దేవుని జననమునకు పూర్వ పరిస్థితి దీనికి వ్యతిరిక్తముగా నుండెనను నర్థము వ్యంజితము.) "నా బలమును గోగణమునుండి వేఱుచేసిన వారెవరు? (మర్యకం = నా మనుష్యని వహము, నా వీరులు). వారి కట్టియెడ (నా బలములకు) గోరక్షకుడైన యోధుడు లేడాయెను. నా యొద్దనుండి యపహరింపబడినవానిని వారు విముక్తిగావింతురు గాక! అతనికి విదితమే! అతడా గోగణమును మన కడకు తరలించుకొని వచ్చును."

[162-2] ఈ భాసుర గోగణము, పునర్యౌవనము చెందు నీ వృద్ధ గోవులేమిటి? యను ప్రశ్న యథార్థముగా నుదయించును. అవి భౌతిక పశువులు కావను విషయము స్పష్టముగా కనిపించుచున్నది. మహర్షి కెదుట సాక్షాత్కరించిన హిరణ్యదంతుడైన వీరదేవతయు, భాసురగోగణములున్న మహాక్షేత్రమును యమునా, (163) జీలము నదీ తీర భూములు కానేరవు. ఆ గోగణము లుషఃకాంతులనుటకు సందేహములేదు; భౌతికోషస్సుగాని, దివ్యజ్ఞానోషస్సుగాని కావచ్చును. అయినను సూక్తమందలి భాషా భావనలంతయు భౌతికోషస్సున కెంతమాత్రము ననువర్తింపదుగాన నా మహర్షికి సాక్షాత్కరించిన నిగూఢ దర్శనమొక దివ్య భాసుర రూపమే యనుట కావంతయు ననుమానములేదు. తమశ్శక్తు లపహరించి దాచిన తేజః కాంతులే యా గోవులు. ఋషి వర్ణించిన తీరున వానినిప్పుడు పునర్గ్రహించు దివ్యశక్తి కేవలము లౌకికాగ్ని గాని, యా

యగ్నికధిష్ఠాన దేవతగాని, గాక సంకుచిత భౌతికస్థితియందు చిరకాలము సంశ్లేషితముగా గర్భితమై గుప్తముగానుండి యిప్పుడు దీప్తప్రబుద్ధ మనః ప్రవృత్తుల నైర్మల్యములలోనికి విముక్తిగావింపబడిన యుజ్జ్వల తేజశ్శక్తియే యగును.

[163-1] అందువలన నీ దుర్గమగుహను భేదించి యపహృత కాంతులను తిరిగి సంపాదింపగలిగిన దేవు డొక యింద్రుడు మాత్రమే కాడను విషయము స్పష్టమగుచున్నది. ఈ ఘన విజయము నన్య దేవతలకు గూడ సంక్రమింపబడిన సూక్తములు పెక్కు గలవు. అట్టి విజయములు సంపాదించు దేవతలలో గోగణజనని యుషస్సొకతె. సప్తమ మండలములో నొక ఋక్కులో నిట్లు చెప్పబడినది:

[7-75-7] "సత్యాసత్యేభిర్మహతీ మహద్భిర్దేవీ దేవేభిర్యజతా యజత్రైః।
రుజద్దృళ్హానిదదదుస్త్రియాణాం ప్రతిగావ ఉషసం వావశంత॥.

సత్యస్వరూపులైన దేవతలందు సత్యస్వరూపిణి, మహద్రూపులైన దేవతలందు మహద్రూపిణి, యజ్ఞస్వరూపులైన దేవతలందు యజ్ఞస్వరూపిణియైన యామె దుర్గమ స్థావరములను భేదించి భాసురగోగణములను ప్రసాదించును. ఆ యుషస్సున కభిముఖముగా నా గోవు లంబారవము గావించుచు వచ్చును." ఈ విజయమును సాధించు దేవతలలో యగ్ని యొకడు. ఒక్కొక్కప్పుడతడే స్వయముగా నీ సమరమునకు పూనుకొనుట నింతకు మునుపే నుదహరించితిమి. మఱికొన్నిచోట్ల నీ యగ్ని యింద్రునితో కలిసి యుద్ధము చేయును. ఉదాహరణమునకు ఒక ఋక్కులో:

[6-60-2.] "తా యోధిష్టమభిగా ఇంద్రనూనమపః స్వరుషసో అగ్న ఊళ్హాః।

దిశః స్వర్షస ఇంద్ర చిత్రా అపోగా అగ్నే యువసే నియుత్వాన్॥

"ఓ యింద్రా! ఓ అగ్నీ! మీ రుభయులు గోవులకై యుద్ధమొనర్చితిరి" అని చెప్పిరి. అట్లే మఱొక ఋక్కులో సోమ దేవునితో కలిసి యగ్ని సమరమొనర్చినట్లున్నది:

[1-93-4] "అగ్నీషోమా చేతి తద్వీర్యంవాం యదముష్ణీతమవసం పణింగాః।

అవాతిరతం బృసయస్య శేషో విన్దతం జ్యోతి రేకం బహుభ్యః॥

"ఓ సోమాగ్నులారా! మీరు పణి యొద్దనుండి గోవులను గ్రహించునపుడు మీ వీర్యప్రతిభ వెల్లడియైనది." అని చెప్పిరి. ఇంకొక ఘట్టములో సోమ దేవుడింద్రునితో గలిసి యీ విజయమును పొందినట్లు చిత్రించిరి.

[6-44-22] అయం దేవః సహసా జాయమాన ఇంద్రేణయుజా పణిమ స్తభాయత్।

అయంస్వస్య పితురాయుధానీ న్దురముష్ణా దశివస్య మాయాః॥

"శక్తి ప్రాదుర్భూతుడైన యీ సోమదేవుడు తన సఖుడగు నింద్రునితో కలిసి పణిని నిరోధించి దేవతలకు దస్యులకు మధ్య జరిగిన యుద్ధమునందు పాల్గొని విక్రమ కార్యములను సాధించెను." మఱొక ఋక్కులో నశ్వినులు కూడ నీ విజయమును సాధించినట్లున్నది:

[6-62-11] "ఆ పరమాభిరుత మధ్యమాభిర్నియుద్భిర్యాతమనువ మాభిరర్వాక్।

"ఓ మరుత్తులారా! మీరు పోషించువాడు వ్రజమును భేదించి తెఱచును గాక."

దృళ్హా స్యచిద్గోమతో విబ్రజస్య దురోవర్తం గృణతే చిత్రిరాతీ॥

"మీరిరువురును గోగణముతో నిండియున్న దృఢ దుర్గ ద్వారములను తెరతురు గాక ! యని యున్నది. మఱి యొకచోట

[1-112-18]: "యాభిరంగిరో మనసానిరణ్య థోగ్రింగచ్ఛథో వివరే గో అర్ణసః।

యాభిర్మనుం శూర మిషా సమావతంతాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥

"ఓ అంగిర !" (అశ్వినులను క్వాచిత్కముగా నేకవచనమున సంబోధించుట గలదు) "మీరుభయులును మనస్సుతో నానందించి గో ప్రవాహ ద్వారమును మొట్టమొదట ప్రవేశింపుడ"ని యున్నది. ఇచ్చట విమోచితములై వెలువడుచున్న ప్రవాహము, లేదా తేజఃపారావారమనియే దీని యర్థమని స్పష్టముగ కన్పడుచున్నది.

[164-1] ఈ దేవతలందఱికన్న నెక్కువగ పలుమాఱ్ విజయమందు బృహస్పతి నాయకత్వము వహించినట్లు చెప్పిరి.

[4-50] "బృహస్పతిః ప్రథమం జాయమానోమహోజ్యోతిషః పరమే వ్యోమన్।

సప్తాస్యస్తువిజాతో రవేణ విసప్తరశ్మిరధమత్తమాంసి॥ 4

సుస్తుభాస ఋక్వతాగణేన వలం రురోజ ఫలిగం రవేణ।

బృహస్పతి రుస్రియా హవ్యసూదఃకనిక్రదద్వావశతీ రుదాజత్॥" 5

"సప్తాస్యుడు, ననేకజన్ములు గలవాడును, సప్తకిరణములతో వెలుగువాడునగు బృహస్పతి పరమవ్యోమమునందు మహాతేజస్సునుండి మొట్టమొదట పుట్టి తమస్సును పారద్రోలెను. స్తుతి (స్తుభ్) ఋక్కులు గలిగిన గణముతో నతడు తన యారావముతో వలుని చీల్చి చెండాడెను. బృహస్పతి యఱచుచు హవ్యములను వేగిరపెట్టి భాసురగోగణముల నూర్ధ్వముఖముగా తరలించెను. అతనికి ప్రత్యుత్తరముగా నవి యంబారవము గావించినవి.

[6-73-] "యో అద్రిభిత్ప్రథమజా ఋతావా బృహస్పతి
రాంగిరసో హవిష్మాన్।
ద్విబర్హజ్మా ప్రాఘర్మసత్పితా న ఆ రోదసీ వృషభో
రోరవీతి॥ 1

... ...

బృహస్పతిః సమజయద్వసూని మహో వ్రజాన్
గోమతో దేవ ఏషః।
అపః సిషాస న్త్స్వర ప్రతీతో బృహస్పతిర్హం త్య
మిత్రమర్కైః॥ 3

"అద్రిని భేదించు బృహస్పతి మొదట పుట్టిన వాడంగిరసుడు........ బృహస్పతి వసువులను (ధనములను) జయించెను; ఈ దేవుడు గోవులతో సమృద్ధమైన మహా వ్రజములను సంపాదించెను." బృహస్పతి లాగున ఋగ్గాతలైన మరుత్తులుగూడ నీ దివ్యకార్యమునందు సాక్షాత్కర్తలు గాకపోయినను కొంత సహకరించువారే యని తెలియుచున్నది.

[6-66-8] "నాస్య వర్తా న తరుతా న్వస్తి మరుతో యమవథ వాజ
సాతౌ।
తోకే వా గోషు తనయే యమప్సు స వ్రజం దర్తా
పార్యే అధ ద్యోః॥

"ఓ మరుత్తులారా! మీరు పోషించువారు వ్రజమును భేదించి తెఱచునుగాక."

[1-38-2] "క్వనూనం కద్వో అర్థంగన్తా దివోన పృథివ్యాః ।
క్వవోగావో నరణ్యన్తి ॥

ఈ ఋక్కులో మరుత్తుల యొక్క గోవుల ప్రశంస కన్పించుచున్నది.

[6-54] "పూషాగా అన్వేతునః పూషారక్షత్వర్వతః ।
పూషావాజం సనోతునః॥ 5
పూషన్ననుప్రగా ఇహియజమానస్య సున్వతః ।
అస్మాకం స్తువతాముత ॥ 6

* * *

పరిపూషా పరసాద్ధస్తం దధాతు దక్షిణం ।
పునర్నోనష్ట మాజతు ॥ 10

"పూషుడు మా గోవులవెంట వచ్చును గాక! అతడు మా యశ్వములను రక్షించుగాక! ....హే పూషా! గోవులవెంట పొమ్ము. అత డపహృతములైన వానిని మా యెడకు మఱల్చును గాక!" సూర్యదేవ స్వరూపములలో నొకడైన పూషుడు (పోషించువాడు) కూడ నపహృత గోవుల వెంబడించి మఱల్చుటకై యామంత్రింపబడెను.

[1-11-5] "త్వం వలస్య గోమతోఽపావరద్రివో బిలమ్ ।
త్వాం దేవా అబిభ్యుషస్తుజ్యమానాస
ఆ విషుః ॥

ఓ వజ్రీ! గోవులున్న వలునిబిలమును తెఱచితివి; దేవతలు నిర్భయులై నిన్ను వేగిరము ప్రవేశించిరి. (వారి శక్తిని నీలో ప్రవేశింప జేసిరి.)" మధుచ్ఛందసూక్తమందలి యీ ఋక్కులోని రూప మత్యద్భు

తముగ చిత్రింపబడినది. సరస్వతియు పణులను సంహరించు దేవతగా చిత్రింపబడియున్నది.

[164-2] ఇట్లు నానావిధ రూపములతో నిండియున్న యీ కథనములన్నిటికిని యొక నిశ్చిత సమగ్ర సంఘటిత సమన్విత భావము లేనట్లు స్థూలదృష్టికి కన్పించవచ్చును. కాదేని యపహృతములైన తమ గో సంపదను మఱల్చుకొనుటకు ఋషులెవరికి తోచినట్లు వారన్వేషించుచు నొకప్పుడొక దేవతను మఱొకప్పుడింకొక దేవతను ప్రార్థించుచుండిరని పాశ్చాత్య పండితులు చెప్పవచ్చును. వ్యాఖ్యాతలు సూక్తముల ననియతముగ నసంబద్ధముగ నిర్వచింపవచ్చును. కాని, విభిన్నవాగ్విస్తార వ్యాఖ్యాన విలాసమందు సంభ్రమమునకు లోనుగాక వేదములోని భావ సరణిని పరిపూర్ణముగను సమగ్రముగను తెలిసికొనుట కిచ్ఛగించినయెడల నీసమస్యకు నిర్వ్యాజ సమర్థ సమాధానము వేదమందే కనిపించును. మొదటి విషయమేమనిన వేదములోని పరిపూర్ణ సుసంగత సంఘటిత కాల్పనిక సంకేత సమాఖ్యయందీ యపహృత గోవుల విషయమొక యంశము మాత్రమే. యజ్ఞమువలన నీగోగణములు ప్రతిగ్రహింప బడును. ఆ యజ్ఞజ్యోతి,శక్తి, పురోహితుడుజ్జ్వల తేజోమూర్తి,(165)యగ్నిదేవుడు; బృహస్పతి మంత్రజనకుడు; అతని మంత్రశక్తిచేతనే యజ్ఞఫలము సాధ్యమగు చున్నది; మరుత్తులా మంత్ర గాయకులు, లేదా బ్రహ్మలు (బ్రహ్మణో మంత్రః); సరస్వతి తత్ప్రచోదయిత్రి; సోముడు మధు దేవత; మధువుగూడ యజ్ఞ సాధనమే, అశ్వినులు దానినన్వేషించి కనుగొనువారు దాని నాస్వాదించువారును ప్రసాదించువారు గూడ నా యశ్వినులే; గోగణములు తేజః పుంజములు; ఆ తేజస్సుషస్సు వలనను, పూషరూపుడగు సూర్యదేవుని వలనను సంభవించును; ఇంద్రుడు సకల దేవతాగ్రణి; తేజస్సునకు నాధుడు, భాసుర స్వర్గాధిపతి; మనమతం నుజ్జ్వల మనీషియని లేదా దివ్యజ్ఞాని యని పేర్కొందుము; దేవతలము జాతనిలో ప్రవేశించి నిగూఢముగ నున్న విజ్ఞాన తేజస్సును ప్రకటితము గావించు కార్యక్రమమున పాల్గొందురు. అందువలన నీ విజయదనుని నానా దేవతల నిర్వహణముగా చిత్రించుట సమంజసమే యగును. ఈ

సందర్భమున "వలుని సంహరించుటకై దేవత లింద్రునియందు ప్రవేశింతురు"ను వర్ణన సాభిప్రాయముగా భావ గర్భితముగా నున్నది. మహర్షులు చేసినదేదియు నవిచారితము నసంబద్ధమును గాదు. వారి భావము లెక్కడ నెంతమాత్రము గజిబిజిగా గాని, నీరసముగా గాని లేవు. వేద మామూలాగ్రము సమన్వితార్థ ప్రతిపాదకమై యతి రమణీయముగ నున్నది.

[165-1] వారి మహోన్నత వైదిక యజ్ఞకార్యములో నీ విజ్ఞాన విజయ మొక యంశము మాత్రమే యని వివరించితిమి. (ఇదియే యపహృతగోగణపునర్గ్రహణము). అంతిమాశయమగు నమృతత్వ సిద్ధి కావశ్యకములైన యన్ని వరములను (విశ్వావారా) దేవత లీ యజ్ఞము వలననే పొందుదురు. నిగూఢమై యున్న తేజస్సును ప్రకటితము గావించుట యీ మహోద్యమములో నొక భాగము. గోవు (అనగా తేజస్సు)తో సరి సమానమైన ప్రాధాన్యతగలది యశ్వము. (అనగా శక్తి). వలునిపై దండెత్తి వాని దురాశాబంధమునుండి తేజస్సును సాధించుటయేగాక వృత్రుని సైతము సంహరించి యుదకములను గూడ విముక్తి గావింపవలెను. గోగణావిర్భూతి యనగా సూర్యోషస్సు లుదయించుటయే. కాని, యది యజ్ఞాగ్ని మధువులు వినా యపర్యాప్తమే. ఇవియన్నియు సంపూర్ణసిద్ధికి, సంయుక్తైకకార్యమునకు చెందిన వివిధాంశములు. కొన్నిచోట్ల వీనిని ప్రత్యేకించి విడివిడిగాను, కొన్నిచోట్ల భిన్నసమూహములుగాను, మఱి కొన్నిచోట్ల వీనినన్నిటిని కలిపి యీ యఖండ దిగ్విజయము వీనియొక్క యేకైక ఫలమో యనునట్లును వివరించిరి. ఈ సాధనా ఫలితము, బృహత్సత్య సాక్షాత్కారము, తఱచుగా 'ఉరుండులోకమ'ని, 'ఉలోకమ'ని పేర్కొనబడిన దివ్యలోకప్రాప్తి; అదియే స్వర్విజయము. ఋగ్వేదమందు వివిధ ఘట్టములలో నీ సంకేతములను వేర్వేఱుగా ప్రయోగించి వివరించుటలోగల రహస్యము నవగతము చేసికొనవలెనన్న తొలుత నీ మహోద్యమముయొక్క యేకత్వమును సంపూర్ణముగా నర్థము చేసికొనవలెను.

[166-1] ఇంతకు మున్నుదహరించిన 6-73-3 వ ఋక్కులో నీ సంకేతముల నన్నిటిని మేళవించి వాని యొక్క సంయోగమును సంగ్ర

హముగా ప్రతిపాదించిరి. వేదార్థ సంకేత సమైక్యతను బుద్ధిస్థము గావించు కొనుటకై స్మృతిసహాయభూతముగా చెప్పబడిన పెక్కు-సూక్తములలో నిది యొకటి. ఆ సూక్తమందలి మూడు ఋక్కులను మఱల నిచ్చట నుదహరించి వివరించుట యుక్తము.

[6-73-] "యో అద్రిభిత్ప్రథమజా ఋతావా బృహస్పతి
రాంగిరసో హవిష్మాన్।
ద్విబర్హజ్మా ప్రాఘర్మ సత్పితాన ఆ రోదసీ వృషభో
రోరవీతి॥ 1
జనాయ చిద్య ఈవత ఉలోకం బృహస్పతిర్దేవహూ
తౌ చకార।
ఘ్నన్వృత్రాణి విపురోదర్దరీతి జయఞ్ఛత్రూం రమి
త్రాన్పృత్సుసాహన్॥ 2
బృహస్పతిః సమజయద్వసూని మహోవ్రజాన్
గోమతో దేవఏషః।
అపఃసిషాస న్త్స్వ రప్రతీతో బృహస్పతిర్హంత్యమిత్ర
మర్కైః॥ 3

"అద్రి భేదకుడు, ప్రథమజుడు, సత్యయుతుడు, పృథివీవ్యోమములను గూర్చి వృషభమువలె ఱంకె వేయుచున్నాడు (1). మానవునికొఱకు పయనించువాడు బృహస్పతి వృత్రశక్తులను సంహరించి పురద్వారములను తెఱచి తన యుద్ధములందు మిత్రులుకానివారి నందఱి నధిగమించి శత్రువులను జయించి దేవతాహ్వానమందు తదన్యలోకసృష్టి గావించెను(2). అప్రతీతుడగు నీ దేవుడు బృహస్పతి స్వర్లోక విజయాభిలాషియై మానవునకు వసువులను (అనగా గోవులతో నిండిన గొప్ప వ్రజములను) సంపాదించును. బృహస్పతి యర్క (బాసుర) సూక్తములతో శత్రువులను

సంహరించును" (3). ఇందీ బహురూపసంకేత సమైక్యత కన్నులకు గట్టి నట్లు కన్పించుచున్నది.

[166-2] బృహస్పతి పరమైన యీ సంగ్రహ సూక్తమునందు సూర్యతేజస్సుయొక్క నూతనావిర్భూతి ప్రభాతములు సూచనా ప్రాయముగా పేర్కొనబడినవి. దీని వివరణ యతి నిగూఢ పరిభాషలో 6-44వ సూక్తములో నొక త్రిచమందు కన్పించుచున్నది. (22, 23, 24వ ఋక్కులు). దీనియందలి మొదటి వాక్యము మఱొక సందర్భము నందింతకు మునుపుదహరింప బడినది. ఇచ్చట నా త్రిచము నుదహరింతము.

[6-44] "అయం దేవః సహసా జాయమాన ఇంద్రేణయుజా పణిమస్తభాయత్ ।
అయం స్వస్యపితు రాయుధాన్యిందురముష్ణా దశివస్య మాయాః ॥ 22
అయమకృణో దుషసః సుపత్నీరయం సూర్యే అదధా జ్జ్యోతి రంతః ॥
అయం త్రిధాతుదివి రోచనేషు త్రితేషు విందదమృతం నిగూళ్హం॥ 23
అయం ద్యావా పృథివీ విష్కభాయదయం రథమయు నక్స్సప్తరశ్మిం।
అయంగోషు శచ్యా పక్వమంతః సోమో దాధారదశ యంత్రముత్సం॥ 24

"శక్తి ప్రాదుర్భూతుడైన యీ దేవుడు (సోమదేవుడు) తనసఖుడగు నింద్రునితో కలిసి పణిని నిరోధించెను; అపవర్గ రహితుడైన (అమంగళుడైన) (లేక, ద్వంద్వ మోహితుడైన) తన తండ్రి యొద్ద నుండి యతని యాయుధములను, జ్ఞాన రూపములను (మాయాః) (మనః కల్పనలను) బలాత్కారముగా గ్రహించిన దేవుడీతడే; ఉషస్సులను వారి

నాధునియందు మహోజ్జ్వలములు గావించిన దీతడే; సూర్యునియం దంత ర్భూతమైన తేజస్సును ప్రసాదించు దేవుడీతడే; దానికి సహజమైన దివ్య భాసుర ప్రదేశములందు (అనగా, నూర్ధ్వలోకములగు స్వర్లోకములు మూడింటి యందు) త్రిధాతువును (అనగా నమృతత్వమును) త్రిలోకములందు నిగూఢముగ నున్న యమృ తత్వమును. తెలిసికొనిన వాడీతడే." (అగ్ని పరమైన యత్రి సూక్తములో, మూడు తలములం దనగా నన్నమయ, ప్రాణమయ, మనోమయ, లోకములందు (త్రిషు సానుషు) త్రివిధ సోమార్పణమని వివరింపబడినది గూడ నీ యమృతము నీ సూక్తములో చెప్పినట్లు మూడు వేర్వేఱు భాగములుగా పంచి పెట్టుటయే.) "ద్యావాపృథ్వుల ధర్తయు ధాతయు నీతడే; సప్త కిరణములుగల (167) రథమును నిర్మించిన వాడీతడే; గోవులందు పరిపక్వమైన ఫలితమును, (మధువు, లేక ఘృతమును) దశభ్రమణ ధారాయంత్రమును గూడ తన శక్తితో ధరించిన వాడీతడే." ఇటువంటి గంభీరభావ గర్భిత సూక్తముల నధ్యయనము గావించియు, సునిశిత కుతూహలాయత్తచిత్తులైన బుద్ధిమంతులు పెక్కండ్రు వేదము నిగూఢ సంకేతజ్ఞుల పవిత్ర గీతములను విషయమును గ్రహింపలేక పోగా నవి కేవలము ప్రకృతి శక్తుల నారాధించు నాటవికుల స్తోత్రములనియు, లేదా నాగరికులైన వేదాంత ద్రావిడులతో కేవల గవాశ్వ సంపదల కొఱకు నిరంతరము సమర మొనర్చుచుండిన యుద్ధకాములు ననాగరికులు నైన యార్యుల కవనములేయనియు ననుమతించుట యచ్చెరువు గొలుపుచున్నది.

[167-1] ఈ సంకేత సముదాయము వికీర్ణముగా నున్న సన్నివేశములను మఱి కొన్నిటిని వేర్వేఱు మండలములలోని ఘట్టములను పరిశీలింతము. అద్రియందుగాని యన్యత్రగాని యీ గుహా గోష్ఠరూపమునందు ఋషులెల్లెడల గవాశ్వములను రెండింటిని జోడించి చిత్రించి రను విషయమును, గోవుల నన్వేషించుటకును నశ్వములను సంరక్షించుటకును ఋషులు పూషు నా మంత్రింతురను విషయమును గమనింపవలెను. అనగా నార్యుని యుత్కృష్ట వాంఛితములైన సంపద్రూపము

లలో నీ గవాశ్వములు రెండును సర్వదా హంతకుల గుప్పిళ్ళలోనున్నట్లు కన్పించుచున్నది। కాని దీనిలోని సత్యమేమిటో చూతము.

[8-32-5] "సగోరశ్వస్య వివ్రజం మందానః సోమ్యేభ్యః।
పురం న శూర దర్షసి॥"

"ఓ వీరుడా! (ఇంద్రా;) సోమపానోన్మత్తుడవై నీవు పురము వంటి గవాశ్వగోష్ఠమును భేదించి తెఱచితివి"

[8-34-14] "ఆనో గవ్యాన్యశ్వ్యాసహస్రా శూరదర్ద్రుహి"
అనగా మా కొఱకు వేనవేలు గవాశ్వములను భేదించి ప్రదర్శింపుము"

[8-97] "యమింద్ర దధిషే త్వమశ్వంగాం భాగ మవ్యయం।
యజమానే సున్వతి దక్షిణావతి తస్మిన్ తం
ధేహిమాపణౌ॥ 2

య ఇంద్ర స స్త్యవ్రతో౽నుష్వాపమ దేవయుః।
స్వైఃష ఏవైర్ముమురత్ పోష్యం రయిం
సనుతర్ధేహితం తతః॥ 3

"ఓ యింద్రా! నా యాధారములో నున్నట్టి గవాశ్వముల నవ్యయానందమును పణియందుగాక యజమానునియందు సుస్థిరముగా దృఢీకరింపుము; నిద్రాముద్రితుడు, (దేవకార్యమును విస్మరించువాడు) నిష్కర్ముడు. దేవతల నన్వేషింపనివాడు (ఆ పణి) తనంతటతాను నశించునుగాక! అనంతరము వృద్ధిగావలసిన సంపదను శాశ్వతముగ నెలకొల్పుము." మఱొక సూక్తమందు పణులు గవాశ్వసంపదలను నిగ్రహింతురని స్పష్టముగా చెప్పబడినది. సర్వదా వాంఛిత సంపదలను గ్రహించియు, వానిని సద్వినియోగము చేయక నిద్రాసక్తులై దేవకార్యమును (వ్రత) విస్మరించువారు పణులు. ఈ సంపదలు యజమానునియందు నెలకొల్పబడుటకు పూర్వమా తమశ్శక్తులు నాశనమైనగావలెను, లేదా జయింపబడవలెను. ప్రబల

దివ్యశక్తివలన విముక్తిగావింపబడి బహిర్గతమై ప్రకాశింపవలసిన నిగూఢ నిబద్ధసంపదలని గవాశ్వములను వర్ణించిరి.

[167-2] సూర్యోషస్సుల ప్రకాశము, లేదా వాని యుదయముగాని, విజయముగాని యుజ్జ్వల గోగణ విజయముతో సర్వదా సర్వత్ర సన్నిహితమైయున్నది. (68) అయినను నీ యంశమునకుగల ప్రత్యేక వైశిష్ట్యము నింకొక యధ్యాయమున పరిశీలింతము. అంతియగాక గోగణములను సూర్యోషస్సులతో కలిపి యుదకములని పేర్కొనిరి. ఏలనన, వృత్రుని వధించి యుదకవిమోచనము గావించుటయు, వలుని నోడించి గోగణములను విడిపించుటయు, పరస్పర సన్నిహితములైన గాథలే. (1-32-4)ఋక్కులో లాగుననే కొన్ని ఘట్టములందు వృత్రసంహారమును గూడ సూర్యోషస్స్వర్గముల యావిర్భావమునకు ప్రాథమిక చర్యగా చిత్రించిరి. ఈ రెండింటికినిగల సామాన్య సంబంధమును విశదీకరించుటకు కొన్ని ఋక్కుల నుదహరింతము.

[7-90-4] "ఉచ్ఛన్నుషసఃసుదినా అరిప్రాఉరుజ్యోతిర్వివిదుర్దీధ్యానాః।
గవ్యం చిదూర్వముశిజోవివవ్రుస్తేషామను ప్రదివః ససుస్రాపః॥

"భాసురోషస్సు లక్షత పరిపూర్ణతతో నుదయించినవి. వారు (అంగిరసులు) ధ్యానముచేసి బృహత్తేజమును గ్రహించిరి. ఆసక్తిగలవారు గోవిస్తారమును (గవ్యము) తెఱచిరి; వారికొఱకుదకములు స్వర్గమునుండి ప్రవహించినవి."

[1-72-8] "స్వాధ్యోదివ ఆసప్తయహ్వీరాయో దురోవ్యృతజ్ఞా అజానన్।
విదద్గవ్యం సరమాదృళ్హమూర్వం యేనానుకంమానుషీ భోజతేవిట్॥"

"సప్తదివ్యశక్తులు (సప్తస్రోతస్వినులు) యుక్తమంత్రములతో సత్యమును గ్రహించినవి; ఆనంద ద్వారమును కనుగొనినవి; పరమ ప్రబల గోవిస్తారమును కనిపెట్టినది. తన్మూలమున మానవుడు ప్రమోద మొందును."

[1. 100. 18.] "సనత్క్షేత్రం సఖిభిః శ్విత్న్యేభిః సనత్సూర్యం సనదపః సువజ్రః॥ (ఉత్తర పాదం)

ఇంద్రమరుత్తులనుగూర్చి "అతడు (ఇంద్రుడు) తన యుజ్జ్వలాను యాయులతో (మరుత్తులతో) క్షేత్రమును లోగొనెను; సూర్యుని లోగొనెను; అపములను లోగొనెను."

[5-14-4] "అగ్నిర్జాతో అరోచతఘ్నన్దస్యూ జ్యోతిషా తమః।

అవిన్దద్గా అపః స్వః॥

అగ్నిని గూర్చి - "అగ్నియుద్భవించి దస్యులను చంపుచు ప్రకాశించెను; తేజస్సుతో తమస్సును పరిమార్చెను. గోవులను, స్వర్గము, నాపములను కనుగొనెను."

[6-60-2] "తా యోధిష్టమభిగా ఇన్ద్ర నూనమపః స్వరుషసో అగ్న ఊళ్హాః।

దిశః స్వరుషస ఇన్ద్ర చిత్రా అపోగా అగ్నే యువసే నియుత్వాన్॥

ఇంద్రాగ్నులను గూర్చి - "మీరుభయులు నపహృతములైన గోవుల, నాపములను, స్వర్గము, నుషస్సులను గూర్చి సమర మొనర్చిరి. ఓ యింద్రా! ఓ అగ్నీ! (మాకు) భువనములను, స్వర్గము నుజ్జ్వలోషస్సు, నాపములను, గోవుల, నొసంగు చున్నారు."

[1-32-12] "అజయో గా అజయః శూర సోమ మవా సృజః సర్తవే సప్త సింధూన్ ॥

(ఉత్తర పాదము) ఇంద్రునిగూర్చి - ఓ వీరా! నీవు గోవును జయించితివి గదా! సోమమును జయించితివి గదా! సప్తవాహినులు ప్రవహించునట్లు విముక్తి గావించితివి"

[168-1] చివర నుదహరించిన ఋక్కులో నింద్ర విజయములలో సోమము గోవులతో కలిపి పేర్కొనబడినది. సామాన్యముగా నింద్రుడు సోమపానోన్మత్తు డైనపుడు తద్బలముతో గోవులను జయించునట్లు చిత్రింప బడినది. ఉదాహరణమునకు :

[3-43-7] "ఇంద్రపిబ వృషధూతస్య వృష్ణా ఆయంతే శ్యేన ఉశ తేజభార।
యస్యమదే చ్యావయసిప్రకృష్టీర్యస్య మదే అపగోత్రా వవర్థ॥
"సోమరస ప్రమత్తుడపై నీవు గో వ్రజములను తెఱచితివి;"

[2-15-8] "భినద్వల మంగిరోభిర్గృణానో విపర్వతస్యదృంహితాన్యైరత్।
రిణ గ్రోధాంసి కృత్రిమాణ్యేషాం సోమస్యతా మద ఇంద్రశ్చకార॥

"అంగిరసులచే నామంత్రితుడై యతడు (ఇంద్రుడు) వలుని భేదించి, పర్వత దృఢ ప్రదేశములను (169) ఛిన్నాభిన్నము గావించెను; వాని కృత్రిమావరోధములను చీల్చి చెండాడెను. ఇంద్రుడీ కార్యములను సోమరసోన్మత్తుడై చేసెను."

కొన్ని, కొన్ని ఘట్టములలో దీనికి భిన్నముగా విపర్యాసమైన వర్ణన కన్పించుచున్నది; తేజః కిరణములే (గోవులే) యింద్రుని సోమరసోన్మత్తునిగా జేయునట్లును, లేదా నవి రెండు నేకత్రావస్థితములుగా నైనను పేర్కొనబడినవి.

[1.62.5] "గృణానో అంగిరోభిర్దస్మ వివరుషసా సూర్యేణ గోభిరన్ధః । (మొదటి పాదము)

"ఓ కార్యసాధకా ! నీ వంగిరసులచే నా మంత్రింపబడి సూర్యుని వలన (తో) నుషస్సులును, గోవులవలన (తో) సోముడును, కనబడు నట్లు చేసితివి."

[169-1] సోమదేవుని లాగుననే యజ్ఞమందగ్నియు నతి ప్రముఖుడు సపరిత్యాజ్యుడైన దేవుడు. అందువలన నీసాహచర్యవిధినియమము లలో సమీకృతుడాయెను. ఉదాహరణమునకు :

[7.99.4] "ఉరుం యజ్ఞాయ చక్రథురులోకం జనయన్తా సూర్యముషాస మగ్నిం"

"అగ్ని సూర్యోషస్సులను ప్రాదుర్భవింపజేసి నీవు యజ్ఞార్థము (అనగా, యజ్ఞముయొక్క యంత్యాశయ సిద్ధికై) విస్తృత పరలోకమును నిర్మించితివి", 3-31-5వ ఋక్కులో నీవిధినే పథముతో గలిపి చెప్పిరి. 7-44-3వ ఋక్కులో దీనినే గోవులతో జోడించి చెప్పిరి.

[169-2] పైన పేర్కొనిన యుదాహరణములను పరిశీలించితిమేని వైదిక సంకేతములు, గాథలు, పరస్పరమెంత సన్నిహిత సంబంధము కలిగి యున్నవో విశదమగును. అందువలన నీ పణ్యంగిరసగాథను ప్రత్యేకించి విడిగా గ్రహించుటకు చేయు ప్రయత్నమువలన సముచిత వివరణాపథమునుండి తప్పిపోదుము. కావున వేదమందలి సమగ్ర భావములో దాని సముచిత స్థానమును విసర్జించి దానిని మనచిత్తము వచ్చినట్లు వ్యాఖ్యానించుటకు వీలుపడదు. ఈ విషయమును మాత్రమేగాక యీ గాథను చిత్రించిన సాంకేతిక భాషపై వేదార్థ భావనా ప్రభావమును జాగ్రత్తగా గుర్తించి వ్యాఖ్యానించుటకు పూనుకొనవలయును.

—///—

అధ్యాయము 15

హృత సూర్యుడు - అపహృత గోవులు

[170-1] సూర్యోషస్సుల విజయము, లేదా పునర్గ్రహణము వేదమం దెడనెడ చిత్రితమైయున్నది. కొన్ని తావులందు సూర్యుని కనుగొనుట, మఱికొన్నితావులందు సూర్యలోకమగు స్వర్లోక జయము, లేదా స్వర్లోకాధిగమనము వర్ణితమైనది. సాయణుడీ స్వశ్శబ్దమునకు సూర్య పర్యాయముగానే యర్థము చెప్పెను. కాని, వేదసూక్తములను జాగ్రత్తగా పరిశీలించిన యెడల నీ స్వశ్శబ్దము సామాన్య పృథివీవ్యోమముల కతీతమైన పరమస్వర్లోకమొకదాని నామమనివెల్లడియగుచున్నది. కొన్ని సందర్భములలో నీ శబ్దమే సూర్యునికి, నతని దీప్తివలన రూపొందిన లోకమునకును, యథోచిత సూర్య తేజమను నర్థమున ప్రయుక్తమైనది. స్వర్లోకము నుండి నిర్గతములైనవియు, లేదా యింద్రునిచేతను నతని సహకారము వలన మర్త్యులచేతను సంపాదితమై యనుభవింపబడుచున్నవియు, నైన యాపములను (ఉదకములను)- "స్వర్వతీరాపః" అని వర్ణింపబడిన విషయమును తెలిసికొని యున్నాము. సాయణుడీ జలములను లౌకికోదకములుగా వివరించుటచే 'స్వర్వతీ' రను వాక్యమునకు, వేఱొక యర్థమును చెప్పవలసిన యవసర మతని కేర్పడినది. తన్మూలముగా 'స్వర్వతీ' రను వాక్యమునకు 'సరణవతీః' అను వివరణము గావించి, 'కదలిక గలది' యని యర్థము సాగదీసెను. కాని, యిది యప్రస్తుతము, నసంభవము, ననుచితము, నను విషయము స్పష్టముగా కన్పించుచున్నది. ఈ యర్థము బలాదాకృష్టమైనదని చెప్పుటకు సందేహము లేదు. ఇంద్రుని పిడుగు కైదువును 'స్వర్యమశ్మానం' అనగా 'స్వర్గపాషాణమ'నిరి. భాసుర సూర్యలోక కాంతియే దాని తేజస్సను విషయము విదితమే. ఆ ఇంద్రుడే 'స్వర్పతి': తేజోలోకమైన స్వర్లోకమున కధిపతి.

[170-2] అంతేగాక, సోమాగ్నుల కర్తృత్వముతోను, మంత్ర

యజ్ఞోపకరణములతోను, తఱుచుగ నంగిరసుల తోడ్పాటుతో సాధింపబడు. గవాన్వేషణ పునర్లబ్ధి నింద్రకార్యముగా చిత్రించినటులే సూర్యుని కనుగొని పొందగలుగుటనుగూడ నా కర్తృత్వనియోజకత్వములకే యాపాదించిరి. వేదమందీ రెండు ప్రవృత్తులు నిరంతర సంయోగము కలవైయున్నవి, (71) ఈ విషయములన్నియు యథార్థముగా నేకైక మహాత్కార్యముయొక్క వివిధాంశములని ఋషుల దృఢభావనయని చెప్పుటకు వేదప్రమాణము లసంఖ్యాకములు గోవులు నిగూఢ సూర్యకిరణములు, లేదా యుషస్సుయొక్క గుప్తకిరణములు; తిమిరాంతర్హితమైయున్న సూర్యోషస్సుల వెలుగులు వీని విమోచన మా తిమిరాంతర్హిత సూర్యప్రబోధమునకు త్రోవ తీయును, లేదా యా వెలుగుల విమోచనమే సూర్యోదయ చిహ్నమగును సర్వదా. యజ్ఞమువలన తత్పరికరములతోను, తదుపకారక దేవతల తోడ్పాటుతోను పరమతేజోలోకమగు స్వర్లోకజయమునకు గోగణముల విమోచనము నియమితోపాధిగానున్నది. ఈ విషయములన్నియు వేదసూక్తములలో ఋషులు వాడిన భాషవలననే యెట్టి సందేహమునకు తావులేక విదితమగుచున్నది కాని. యీ సూర్యుడు దివ్య తేజస్సునకు సంకేతమనియు, నివి వైదిక ఋషుల వాస్తవాశయములనియు, వారి సూక్తములందలి నిగనియుగూడ వారి భాషనుబట్టియే తెలిసికొనవచ్చునని నా యభిప్రాయము. దీనిని నిరూపించుట కవసరమైన వేదప్రమాణములను పరిశీలింతము.

[171-1] ఋషుల మతములో నీ స్వస్సూర్యులు వేర్వేఱు రూపకల్పనలైన నవి వేదమందంతట సన్నిహితసంబంధముగలిగి యున్నవి. ఈ విషయము నవశ్యము తొలుత గ్రహింపవలయును. ఉదాహరణమునకు: ఇంద్ర సోమ పరముగా భరద్వాజప్రోక్తమైన ఋక్కులో నిట్లు చెప్పబడియున్నది;

[6. 72. 1] “ఇంద్రసోమా మహి తద్వాం మహిత్వం యువం
మహాని ప్రథమాని చక్రథుః।

యువం సూర్యం వివిదథుర్యువం స్వర్విశ్వాతమాంస్యహతం నిదశ్చ॥

"మీరిరువురు సూర్యుని కనుగొంటిరి; మీరు స్వర్గమును తెలిసికొంటిరి; మీరు తమస్సును పరిమితత్వము (హద్దుల) నంతరింపజేసితిరి." ఇంద్రాంగిరసుల విజయమును శ్లాఘించు నింద్రపరముగా వామదేవప్రోక్తమైన సూక్తమందిట్లు చెప్పబడినది:

["4.16.4] స్వర్యద్వేది సుదృశీకమర్కైర్మహి జ్యోతీరురుచుర్యద్ధవస్తోః।
అంధా తమాంసి దుధితా విచక్షే నృభ్యశ్చకార నృతమో అభిష్టౌ॥

"అర్క-సూక్తముల వలన స్వర్గము సంపూర్ణముగా దృగ్గోచరము గావింపబడినప్పుడు. వారు (అంగిరసులు) తమస్సులోనుండి బృహత్తేజమును ప్రకాశింపజేసినప్పుడు మానవులు జ్ఞానదృష్టి పొందునట్లుగా నతడు (ఇంద్రుడు) తమస్సులను నడలించెను."

తొలి యుదాహరణమును బట్టి స్వస్సూర్యులు వేర్వేఱు రూపములనియు, స్వశ్శబ్దము సూర్యశబ్ద పర్యాయ మేమాత్రము కాదనియు. స్పష్టమగు చున్నది. అయినప్పటికిని స్వర్గము గోచరించుట, సూర్యుని తెలిసికొనుట, యను రెండు విషయములు సన్నిహిత సంబంధము గలవిగా చిత్రించుటయే గాక యవి రెండు నేక ప్రవృత్తికి జెందినవిగాను, తమస్సంతరిత మగుట. పరిమితత్వమును తరించుటయు, దాని ఫలితములు గాను వర్ణింపబడినవి. అటులనే రెండవ యుదాహరణములో స్వర్దర్శనము, సూర్యుని కనుగొనుట, యను రెండు ప్రవృత్తులును. తమస్సులో నుండి బృహత్తేజము ప్రకాశమగు విషయముతో మిళితమై యున్నట్లు తెలియుచున్నది. దీనితో ననురూపమైన ఘట్టములను బట్టి యీ బృహత్తేజము తమస్సునుండి ప్రకాశమగు విషయమునే యంగిరసులు తమోవృతమై నిగూఢముగ నున్న సూర్యుని ప్రత్యాహృతి గావించు

నట్లు వర్ణించిరని స్పష్టమగు చున్నది. (172) అంగిరసులు తమ సత్య మంత్రముల వలన సూర్యుని కనుగొందురు. అటులనే యార్క సూక్త ములవలన నంగిరసులు స్వర్గమును ప్రత్యక్షము గావింతురు. దీనినిబట్టి స్వర్గ వైభవ సంపత్తే సూర్యుడనియు, నా బృహత్తేజము సూర్యతేజ మనియు స్పష్టమగు చున్నది.

[172-1] తక్కిన పెక్కు ఘట్టములవలన స్వర్శబ్ద మొక లోకము యొక్క పేరను విషయము తెలియుచున్నందున నా మాటకు తేజస్సని గాని, యాకాశమనిగాని, సూర్యుడనిగాని యర్థములు చెప్పుటకు వీలు లేదు. తఱచుగా నా శబ్దమును పృథివీవ్యోమములకు (రోదసికి) మీద నావలనున్న యూర్ధ్వ లోకమని చెప్పుదురు. ఉరు తేజముతో నిర్భయ విస్తృత స్వేచ్ఛతో గోగణములు (సూర్యకిరణములు) స్వచ్ఛందముగా విహరించు లోకమని వానిని వర్ణించిరి. ఉదాహరణమునకు :

[6.47.8] "ఉరుంనో లోక మనునేషి విద్వాన్స్వర్వ జ్జ్యోతి రభయం స్వస్తి।
ఋష్వాత ఇంద్రస్థవిరస్య బాహూ ఉప స్థేయామ శరణా బృహన్తా ॥

"ఓ యింద్రా ! నీ జ్ఞానముతో మమ్ముల నా యురులోకమున కభయమనదగు జ్యోతియెడకు, కేవల స్వర్గమునకు భద్రముగా నడి పింతువు" 3-2-7వ ఋక్కునందు "అగ్నివైశ్వానరుడు పృథివీవ్యో మములను మహత్స్వర్గమును (ఆ రోదసీ అపృణదా స్వర్మహత్) వ్యాపించిన"ట్లు చెప్పబడినది. ఇటులనే విష్ణు పరముగా వశిష్ట మహర్షి ప్రోక్తమైన ఋక్కులందిట్లు చెప్పబడి యున్నది :

[7.99] "ఇరావతీ ధేనుమతీహి భూతం భూయవసి నీ మనుషే దశస్యా।
వ్యస్తభ్నా రోదసీ విష్ణవేతే దాధర్థ పృథివీ మభితో మయూఖైః॥ 3

ఉరుం యజ్ఞాయ చక్రథురులోకం జనయన్తా సూర్య
ముషా సమగ్నిం ।
దాసస్య చిద్వృష శిప్రస్య మాయా, జఘ్నథుర్నరా
పృతనా జ్యేషు ॥ 4

"ఓ విష్ణూ! నీవు (సూర్యుని) కిరణములతో పృథివీవ్యోమము లను సుస్థిరముగా భరించి, పృథివి నెల్లెత నుద్ధరించితివి" (3) "ఓ యింద్రవిష్ణువులారా! మీరు యజ్ఞార్థము (ఫలముకొఱకు) సూర్యుని, నుషస్సు, నగ్నిని, పుట్టించిన వారై యురులోకమును సృష్టించితిరి." (4) ఈ ఋక్కులలో సైతము స్వర్గమునకు, నురులోకమునకు, సూర్యోషస్సుల ప్రాదుర్భావములను, నున్న సన్నిహితసంబంధము మనకు స్పష్టముగా గోచరించుచున్నది. దానిని యజ్ఞఫలమని, యంతిమ లక్ష్యమనియు, యజ్ఞకార్యమును సక్రమముగా నిర్వహించువారు పొందునట్టి బృహద్గేహమనియు, పరలోకమనియు వర్ణించిరి. ('సుకృతం ఉలోకం').

[3. 3. 2,] "అంతర్దూతో రోదసీదస్మ ఈయతే హోతా
నిషత్తో మనుషః పురోహితః।
క్షయం బృహన్తం పరిభూషతి ద్యుభిర్దేవేభి రగ్ని
రిషితో ధియావసుః॥

"అగ్ని పృథివీవ్యోమముల నడుమ దౌత్యము నిర్వహించును. అట్టి యెడ నత డురులోకమునందంతట వ్యాపించును." ('క్షయం బృహంతం పరిభూషతి') అది యానందమయ లోకము. అది వైదిక మహర్షులు కాంక్షించిన సకల సంపత్సమృద్ధి.

[5. 4. 11] "యస్మైత్వం సుకృతే జాతవేద ఉలోకమగ్నే
కృణవః స్యోనం।
అశ్వినం సపుత్రిణం వీరవంతం గోమంతం రయిం నశతే స్వస్తి॥
[17?] ఓ అగ్నీ! జాతవేద! స్వకర్మమును చక్కగా నిర్వ

హించుటవలన నెవనికి నీవానందమయ పరలోకమును కలిగించెదవో యాత డశ్వములతోను సూర్యులతోను వీరులతోను గోవులతోను నిండిన శుభసంతోషస్థితిని పొందును." తేజస్సువలన నీ యానందము కలుగును; కాంక్షించు యావద్మానవజాతికొఱకు అంగిరసులు సూర్యునుషస్సు నహస్సులను ప్రాదుర్భూతము గావించి యీ పరమానందమును సాధించిరి.

[3-34-4] "ఇంద్రః స్వర్షా జనయన్నహాని జిగాయోశిగ్భిః పృతనా అభిష్టిః।
ప్రారోచ యన్మనవే కేతు మహ్నా మవిన్ద జ్యోతి ర్బృహతే రణాయ॥

"స్వర్విజేతయగు నింద్రు డహస్సులను ప్రాదుర్భూతముగావించి. కాంక్షించువారలతో, తన్నెదుర్కొను సేనలను జయించెను." ("ఉశిగ్భిః" అనువాక్యను 'నృ' శబ్దములాగుననే మానవులకు. దేవతలకుగూడవర్తించునట్లు వాడబడెను, గాని 'నృ' శబ్దమువలెనే యిది గూడ కొన్ని సందర్భములలో ప్రత్యేకించి యంగిరసులను మాత్రమే యుద్దేశించును.) "ఆ యింద్రుడు మానవునికై యహర్దర్శనము ప్రకాశితమగునట్లు గావించెను. ('కేతు మహ్నాం'): మహదానందమునకై జ్యోతిని రూపొందించెను." ('అవిందజ్యోతి ర్బృహతే రణాయ')

[173-1] పైన నుదహరించిన ఋక్కులను గాని, యిట్టి యితర భాగములను కొన్నిటినిగాని, విడివిడిగాదీసి వేఱొక విధమునా వివరించి వ్యాఖ్యానించుటకు కొంత యవకాశము కానవచ్చును. భూమ్యాకాశముల కావలివైపొక విస్తృత లోకమున్నట్లు, నాలోక మతివిస్తారమైనదనియు, సూర్యకిరణములచే నేర్పడినదనియు, నందు మానవులు భయరహితులై నిరవధికముగా తమ యభీష్టము లన్నిటి నెట్టికొఱతలేక నెరవేర్చుకొనగలరనియు, నచ్చట వారసంఖ్యాక గవాశ్వములు, సంతానము, సేవకులను కలిగియుందురనియు, నాదిమానాగరికుల మనస్సులలో కల్పించుకొనిన గాలిమేడ యని చెప్పుటకు కొందఱు వ్యాఖ్యాతలకు వీలుకావచ్చునేమో। కాని,

నా నిరూపణము దానికి పూర్తిగా వ్యతిరేకము. తన యాధ్యాత్మిక జీవితములో మానవుడు పృథివీవ్యోమముల నతిక్రమించి యావలివైపునకు తరలి పొందగలిగిన మహర్లోకమే యిది యని ఋషులు స్పష్టముగా నిరూపించిరి. (బృహద్ద్యౌః లేక స్వర్) వేదమందీ లోకము పరమ దివ్య విస్తృతమనియు, ననంత తేజమనియు, నమృతానందమయ లోకమనియు ఋషులు దర్శించిన విషయము నెత్తి చూపుటయే నా యుద్దేశము. దీని కుదాహరణములు పెక్కు ఘట్టములలో కన్పించుచున్నవి. 1-36-8 వ ఋక్కులో, "ఘ్నన్తో వృత్రమతరన్రోదసీ అప ఉరుక్షయాయ చక్రిరే" అనగా "(మనుష్యులు) వృత్రుని సంహరించి పృథివీ వ్యోమములను రెండింటిని దాటి యావలి వైపున నురు లోకమును తమ నివాసముగా జేసికొనిరి" అని చెప్పబడినది. అయినను, మన భౌతికదృష్టి కగోచరముగ తిమిరావృతమై యున్న యా లోకమును తెలిసికొని దానిని ప్రత్యక్షము చేసికొనుట కుషోదయము, సూర్యదర్శనము, రహస్య గుహాంతర్గత సౌరగోగణ ప్రబోధ కల్లోలము (174) లాధారములను విషయమును తొలుత దృఢపఱచినచో ప్రస్తుత విచారణకు చాలును. యజ్ఞ సాఫల్యమొందిన యాత్మలు 'స్వర్దృశ్' (స్వర్గమును చూచువారు) 'స్వర్విద్' (స్వర్గమును తెలిసికొనువారు. లేదా స్వర్గమును పొందినవారు); 'విద్' ధాతువునకు "తెలిసికొను లేక పొందు" అను రెండర్థము లున్నవి; ఒకటి రెండు సందర్భములలో నీ ధాతువునకు బదులుశంకించుటకు తావులేనట్లు 'జ్ఞా' ధాతువు ప్రయోగింప బడినది. "తిమిరములో నుండి కాంతిని సాధించు" అనిగూఢ వేదమందు చెప్పబడియున్నది. ఇంతియ కాదు; ఈ స్వర్లోకము లేక యురు లోకముయొక్క స్వభావ పరిశీలన వేద నిర్వచనమున కత్యంత ప్రధానము. ఏలనన, వేదము కేవలము బర్బరుల గీతములే యను వాదనకును, నది నిజముగా 'వేదమే' యనగా నుత్కృష్ట విజ్ఞాన ప్రబంధమను వాదనకును మధ్య యదార్థమును నిరూపించుట కిది యెక్కువగా తోడ్పడగలదు. కాని యీ విషయము నైనా సాకల్యముగా పర్శించుట కా 'ఉరు' లోకమును గుఱించి ప్రస్తావింపబడిన వందలకొలది ఘట్టముల నన్నిటిని పరిశీలించి వివరింపవలెను

గదా! అట్లు చేయుటకీ చిన్న పొత్తము చాలదు. అయినను దీనికిసంబంధించిన విషయమును కొద్దిగా మాత్రము తరువాతి యధ్యాయములలో నంగిరస సూక్త పరిశీలనా సందర్భమున వివరింతును.

[174-1] అందువలన స్వర్దర్శనమునకు, స్వర్గ ప్రాప్తికిని సూర్యోషస్సుల ప్రబోధ ముపాధిగా గ్రహింపనగును. వేదమందీగాథకు, రూపకల్పనకు, నింత గురుతర ప్రాధాన్యత యేర్పడియుండుట కిదియే కారణము. సత్యసూక్తము లేక సత్య మంత్రముతో తిమిరములో నుండి జ్యోతి నావిర్భవింప జేయుటకు (లేదా ప్రకాశింప జేయుటకు, కనుగొనుటకు) గూడ దీని వలననే యంత ప్రాముఖ్యత యేర్పడినది. ఈ కార్యము ను నిర్వహించువా రింద్రాంగిరసులని చెప్పబడినది. దీనికి సంబంధించిన ఘట్టములు వేదమందు లెక్కలేనన్ని యున్నవి. ఇంద్రాంగిరసులు స్వర్గమును లేదా సూర్యుని తెలిసికొనినట్లు (అవిదత్), ప్రకాశింప జేసినట్లు (అరోచయత్), పుట్టించినట్లు (అజనయత్), జయించి పొందినట్లు (సనత్), చిత్రించిరి. ఈ సందర్భమున, వేదమునందు నిరంతరము యజ్ఞములో దేవతలు ప్రత్యక్ష మగుటను వారి జననముగా చిత్రించి యున్న విషయము గూడ గమనింపవలెను. తటుచుగ నీ కార్య నిర్వహణ కింద్రు నొక్కనినే నిర్దేశించిరి. "అతడు చీకటిలో నుండి వెలుగును రప్పించును; సూర్యుని పుట్టించును"; (క్షపాంవస్తా జనితా సూర్యస్య 3-49-4) "ఆతడు సూర్యోషస్సులను పుట్టించినవాడు" (2-12-7) మఱింత విపులముగా (175) నొక్క వాక్యములో "నీతడు సూర్య స్వరోషస్సుల నుదయింప జేసినట్లు" చెప్పబడినది. (6-30-5) "అతని ప్రభతో నుషస్సును ప్రకాశింపజేయును. తన జ్యోతివలన సూర్యుని ప్రజ్వలింప జేయును." ("హర్యన్నుష సమర్చయః సూర్యం హర్యన్నరోచయః," 3-44-2) ఇవి యతని యత్కృష్ట పరాక్రమ విజయములు. ("జజాన సూర్య ముషసం సుదంసాః" 3-32-8) తన భాసుర సహచరులతో నతడు క్షేత్రమును జయించి స్వాధీనము చేసికొనును. (ఇచ్చట పేర్కొనిన క్షేత్ర మత్రి కనుగొనిన భాసుర గోగణోపేత క్షేత్రమే యని నిస్సం

దేహము.గా జెప్పవచ్చును.) అతడు సూర్యుని వశము గావించు కొనును; ఉదకములను సంపాదించును.("సనత్ క్షేత్రం సఖిభిః శ్విత్న్యేభిః సనత్సూర్యం సనదపస్సువజ్రః" 1-100-18) అహస్సులను పుట్టించి స్వర్గమును సంపాదించుకొనిన వాడితడే (స్వర్ష)యను విషయము నింతకు మునుపే యుదహరించితిమి. వ్యస్త ఘట్టములందీ 'సూర్య జనన వర్ణన" సృష్ట్యాదిలో దేవతలు గావించిన లౌకిక సూర్య సృష్టియే యని యూహించుటకేమైన కొంత యవకాశము కనిపించునేమో కాని, దీనికి సంబంధించిన సూక్తములన్నిటిని సమగ్రముగా పరిశీలించినచో నట్టి వివరణ మసంగతమేయని దృఢమగును. తమస్సులోనుండి యావిర్భవించు నాసూర్యజనన ముషస్సుయొక్క పుట్టుకతో ముడివడియున్నది; అది యజ్ఞ ఫలితము; "ఇంద్రస్సు యజ్ఞ ఉషసః స్వర్జనత్" (2-21-4) "ఇంద్రుడు యజ్ఞమును చక్కగా నిర్వహించి యుషస్సులను స్వర్గమును పుట్టించెను."— "అస్మాకేభిర్నృభి సూర్యం సనత్" (1 100-6); "మా మనుష్యులతో గూడి యతడు సూర్యుని పొందుచున్నాడు" ఈ కార్య మంగిరసుల కృషి ఫలిత మనియు, నిది గోగణ విమోచనముతో, నద్రి విఘట్టనముతోను ముడిపడి యున్నట్లు పెక్కు సూక్తములలో చిత్రింప బడినది.

[175-1] ఇందువలనను, తక్కిన పెక్కు కారణములను బట్టియు, నీ సూర్య జననము, సూర్యుని కనుగొనుటయు, గగనమందుషః కాలానంతర మనుదినము కనిపించు కేవల భౌతిక సూర్యోదయమని చెప్పుటకే మాత్రము వీలులేదు. ఈ యింద్రకార్యమును వివరించునప్పుడు ఋషి "యింద్రుడీ వెలుగును కటిక చీకటియందు గూడ కనుగొనున"ని చెప్పినందున. —"సో అంధే చిత్తమసి జ్యోతిర్విదత్"— నిచ్చుట పేర్కొనిన వెలుగు లేక జ్యోతి, "సోమాగ్నులు పణులకడ నుండి గోవుల నపహరించినపుడు బహుజనుల కొఱకు కనుగొనిన యేకైక జ్యోతి."— అవిందతం జ్యోతిరేకం బహుభ్యః (1-93-4): - "సత్యము ను వృద్ధిగావించు వారు దేవునికి దేవుడుగా పుట్టించిన ప్రబుద్ధ జ్యోతి."- "జ్యోతి రజనయన్నృతా వృధో దేవం దేవాయ జాగృవి".

(8-89-1)-; "పితరులు (అంగిరసులు) వారి సత్య మంత్రములతో నుషస్సు 17b) నా విర్భవింప జేసినపుడు వారు కనుగొనిన నిగూఢ జ్యోతి",— గూళ్హం జ్యోతిః పితరో అన్వవిన్దన్సత్య మంత్రా అజనయ న్నుషాసం"—(7-76-4); అని స్పష్టమగు చున్నది. విశ్వేదేవతాపరముగా వైవస్వతుడు లేదా కశ్యప ప్రోక్తమైన యొక నిగూఢ సూక్తమందొక ఋక్కులో (8-29-10) "అర్చంత ఏకే మహి సామ మన్వత తేన సూర్య మరోచయన్—" అనగా "వారిలో కొందఱు ఋక్కును గానము చేయుచు మహిమగల సామమును తెలిసికొనిరి; దాని వలనవారు సూర్యుని ప్రకాశింపజేసిర"ని చెప్పబడినది గూడ నీ జ్యోతిని గూర్చియే. అందువలన ఋషులీ సూక్తములలో వర్ణించిన విషయము మానవ సృష్ట్యాది యందు భౌతిక ప్రకృతిలో జరిగిన సంఘటనను నిర్దేశించిరని చెప్పుటకు వీలులేదు. మఱొక ఋక్కులో స్పష్టముగా నిట్లు చెప్పబడి యున్నది.

[7-91-1] "కువిదంగ నమసాయే వృధాసః పురాదేవా అనవద్యాస ఆసన్।
తేవాయవే మనవే బాధితా యావాసయన్నుష సం సూర్యేణ॥

మన నమస్కారములతో వృద్ధినొందు పురాణదేవతలు దోష రహితులై శమోవృతుడుగనున్న మానవునికొఱకు సూర్యునితోబాటుషస్సు ప్రకాశించునట్లు చేసిరి." అంగిరసులు పదిమాసములు యజ్ఞమును కొన సాగించి నందువలన తమస్సులోనున్న సూర్యుని తెలిసికొనిరను గాథ యొక్క సారాంశముగూడ నిదియే. ఈ గాథయొక్క వివిధ రూపములు, వాని పుట్టుపూర్వోత్తరము లేవైనప్పటికిని, మొత్తముమీద నిది యత్యంత ప్రాచీనమైనదనియు, సర్వజన విదితమైనదనియు, చెప్పవచ్చును. మానవుడు చిరకాలము తిమిరబాధితుడై సూర్య వెలుగకుండె ననుటయే వీని యన్నిటి తాత్పర్యము. ప్రాచీన భారతదేశమందలి యార్యులేగాక బహుశః

ఈజిప్టు వాసుల సంస్కృతికన్న పురాతనమైన యల్పపరిణామము చెందిన యమెరికా ఖండాదిమవాసులగు మయులుగూడ నిట్టి నమ్మకమునే గలిగి యుండిరి. వారి యితిహాసములలోగూడ సూర్యుడనేక మాసములు చీకటిలోనుండి కనబడకుండెననియు ప్రబుద్ధుల (అంగిరసఋషుల) యన్వేషణల వలన సూక్తములవలనను, మానవుల కా సూర్యుడు తిరిగి లభించెననియు చెప్పుదురు. వేదమందు సప్త విప్రులగు నంగిరసులే మొట్టమొదట నీ వెలుగును పునర్గ్రహణము గావించినట్లు చెప్పిరి: వీరిని సప్తమహర్షులని, ప్రాచీనమానవ పితరులని, పేర్కొనిరి. తదనంతరము నిరంతరముగ ఋషులెవరికివారు తమ యభ్యాసానుభవములలో నా యంగిరసుల నియోగమువలన దీనిని మరల మరల గ్రహించుచుండిరి.

[176-1] ఇంద్రాంగిరసులచే యజ్ఞమంత్రములవలన హృత సూర్యపునర్లబ్ధినిగూర్చిన గాథయు, నట్టిమంత్రములతోనే యపహృత గోగణమును మరల సంపాదించుకొనుగాథయును, వేర్వేఱు పరస్పరాసంబద్ధోపాఖ్యానములు కాక యేకైక కల్పనారూపమునకు సన్నిహితమైన యంశములే యని యీ పరిశీలనవలన దృఢమగుచున్నది. గోవులకు నుషస్సునకు గల పరస్పర సంబంధమును గూర్చి చర్చించినయెడ వాని సాదృశ్య మితఃపూర్వమే దృఢపడినది. గోవులు షఃకిరణములే యనియు, నవి సూర్యమయూఖములేగాని లౌకికపశువులుగావనియు, నపహృత గోవులు హృతార్కరశ్ములనియు, నా గోవుల పునర్గ్రహణము హృత సూర్య (177) పునఃప్రాప్తికి తొలిమెట్టనియు, తెలిసికొంటిమి. అయిన నిప్పుడా సాదృశ్యము నెట్టి సందేహమునకు తావులేనట్లు సుస్పష్టవేద ప్రమాణముతో నిరూపించుట యత్యవసరము.

[177-1] గోవులు వెలుగే యనియు, దానిని దాచి యుంచిన వ్రజము తమస్సేయనియు వేదము ప్రస్ఫుటముగా చాటుచున్నది. వెనుక నుదహరించిన 1-92-4వ ఋక్కులో 'గో', 'వ్రజ', శబ్దములు కేవలమాలంకారికముగా వాడబడినవేయని స్పష్టమగు చున్నది.

[1-92-4] "అధిపేశాంసి వపతే నృతూరివా పోర్ణుతే వక్ష
ఉస్రేవ బర్జహం।
జ్యోతిర్విశ్వస్మై భువనాయ కృణ్వతీ
గావోన వ్రజంవ్యుషా ఆవర్తమః॥

"ఉషస్సు గోవ్రజమును వలె చీకటిని తొలగించును" ఈ క్రింద నుదహరించిన ఋక్కులలో గోవుల పునర్గ్రహణమునకును వెలుగును కనుగొనుటకును గల పరస్పర సన్నిహిత సంబంధమెట్లు నిరూపింపబడినదో గమనింపనగి యున్నది.

[1-93-4] "అగ్నీ షోమా చేతి తద్వీర్యంవాం యదముష్ణీతమ
వసం పణిం గాః।
అవాతిరతం బృసయస్య శేషోవిందతం
జ్యోతిరేకం బహుభ్యః॥

"మీరిరువురు పణులనుండి గోవుల నపహరించితిరి...... మీరు పలువుర కొఱ కేకైక జ్యోతిని కనుగొనిరి."

[2-24-3] "తద్దేవానాం దేవతమాయ కర్త్వమశ్రథ్నన్ద్రుళ్హా
వ్రదన్త వీళితా।
ఉద్గా ఆజదభినద్బ్రహ్మణా వలమగూహ
త్తమో వ్యచక్షయత్స్వః॥

"ఈ కార్యము దేవతలలో దేవోత్తమునకై చేయునది; దృఢస్థిర స్థానములు కూలద్రోయ బడినవి; దుర్గమ ప్రదేశములు దుర్బలములు గావింపబడినవి; బృహస్పతి గోవులను ముందునకు నడిపెను. సూక్తముతో (బ్రహ్మణా) వలుని భేదించెను; తమస్సు నంతరింపజేసెను; స్వర్గమును ప్రత్యక్షము గావించెను.

[5-31-3] "ఉద్యత్సహః సహస ఆజనిష్ట దేదిష్ట ఇంద్ర ఇంద్రి
యాణి విశ్వా।

ప్రాచోదయ త్సుదుఘా వవ్రే అంతర్వి
జ్యోతిషా సంవవృత్వ త్తమోఽవః"॥

"గోష్ఠాంతర్నిహితములుగ నున్న చక్కని పాడియావులను ముందునకు నడిపెను. సర్వమును గాఢముగా కప్పియుంచిన తమస్సును తేజముతో ఆవిష్కరించెను." ఇట్టి యుదాహరణములు పెక్కులున్నను వేదమందొకే వాక్యములో గూడనొక భాగమునకు మఱొక భాగమునకును సంబంధము లేకుండుట సర్వ సామాన్యమైన విషయమనియు, సూక్తములలో ఋషుల మనోభావములు నిష్కారణముగా నర్థములేకయే గోవుల నుండి సూర్యునివైపు, తమస్సునుండి ద్రావిడుల గుహలవైపు స్వైర విహారము చేయుచు కుప్పిగంతులు వేయుట సహజమే యనియు చెప్పగల వ్యాఖ్యాతల నిర్వచనములు వితండ వాదములే యగును. కాని యట్టి మూర్ఖవాదమునకు గూడ ప్రత్యుత్తరమో యనునట్లే రెండుభావముల సంపూర్ణ సమైక్యత నొకే ఋక్కులో నిట్లు వెలువరించిరి:

[1. 33. 10] "నయేదివః పృథివ్యా అంతమాపుర్నమా యాభిర్ధ
నదాం పర్యభూవన్।
యుజం వజ్రం వృషభశ్చక్ర ఇంద్రోనిర్జ్యోతిషా
తమసోగా అదుక్షత్॥

వృషభుడైన యింద్రుడు వజ్రమును చేకొని (యుజమ్) జ్యోతిచే గోవులను (కాంతి కిరణములను) తమస్సునుండి పితికెను;"— ఈ సందర్భమున నింద్రుని వజ్రము 'స్వర్యశ్మ' యను విషయము, నది స్వర్తేజమును కలిగినదను విషయమును గమనింపవలెను. పణి నిరూపణముతో కలిసియున్న మఱొక ఋక్కులో నిట్లు చెప్పబడినది:

[4. 51. 2] "అస్థురుచిత్రా ఉషసః పురస్తాన్మితా ఇవ స్వర
వోధ్వరేషు।
వ్యూవ్రజస్యతమసోద్వారోచ్ఛన్తీరవ్రఞ్ఛుచయః
పావకాః॥"

"వారు (ఉషస్సులు) పవిత్ర ప్రభాతముగ నుదయించి పావనము గావించుచు వ్రజముయొక్క ద్వారములను గూడ తెఱచివైచిరి." ఇట్టి ప్రస్ఫుట వేదప్రమాణములను గూడ నిరాకరించి గోవులు, పణులును చారిత్రిక లౌకిక కల్పనా చిత్రిత (178) రూపములే యని వాదించువారివ్యాఖ్యానములు శుద్ధ కైతనమే యని చెప్పవలెను. కాదేని పణులు దాచిన పరమ నిధి ("నిధిం పణీనాం, పరమం గుహాహితం;" 2-24-6) కేవలము లౌకిక గోగణ సంపదకాదనియు, పురుచ్ఛేపదైవోదాసి యొక ఋక్కులో దివోదాస పుత్రస్య పరుచ్ఛేపస్యార్షం (1-130-3) చెప్పినట్లది. "యనంతాశ్మయంమ గోవ్రజమువంటి నిగూఢగుహాంతరమున పక్షిగూన లాగున దాచబడిన స్వర్నిధి"యేయని ("అవిందద్దివో నిహితంగుహానిధిం వేర్న గర్భం పరివీత మశ్మన్యనంతే అంతరశ్మని, వ్రజం వజ్రీ గవామివ సిషాసన్....") యంగీకరింపక తప్పదు.

[178-1] ఈ రెండుగాథల పరస్పర సంబంధమును, కాదేని వాని సాదృశ్యమునే స్పష్టము గావించునట్టి ఘట్టములు వేదమందసంఖ్యాకము లున్నవి వానిలో నాదర్శప్రాయములైన వానిని కొన్నిటిని మాత్ర ముదహరింతును. ప్రథమ మండలమునందఱువది రెండవ సూక్తములో నీ గాథ విపులముగా వివరింపబడినది:

[1-62] "ససుష్టుభా సస్తు భాసప్త విప్రైః స్వరేణాద్రిం స్వర్యోఽ నవగ్వైః।
సరణ్యుభిః ఫలిగ మింద్ర శక్రవలం రవేణ దరయో దశగ్వైః॥ 4
గృణానో అంగిరోభిర్దస్మ వివరుషసా సూర్యేణ గోభిరన్ధః।
విభూమ్యా అప్రథయ ఇంద్రసాను దివోరజ ఉపర మస్తభాయః"॥ 5

ఓ యింద్రా! ఓ పరాక్రమశాలీ! నీవు దశగ్వులతో (అంగిరసులతో) నీ రవమువలన వలుని చూర్ణము చేసితివి; అంగిరసులచే స్తుతింప

బడి సూర్యునితో నుషస్సు గోవులతో సోముడు కనిపించునట్లు చేసితివి". మఱొక ఋక్కులో :

[6. 17. 3] "ఏవా పాహి ప్రత్నథా మన్దతు త్వాశ్రుధి
బ్రహ్మ వావృధస్వోత గోభిః।
ఆవిః సూర్యం కృణుహి పీపి హీషో జహి
శత్రూం రభిగా ఇంద్రతృంధి"॥

"ఓ యింద్రా! సూక్తమును విని యంత్రమువలన వృద్ధి పొందుము; సూర్యుని ప్రత్యక్షము గావింపుము. శత్రువును సంహరింపుము, గోవులను స్ఫుటము గావింపుము;" ఇంకొక ఋక్కులో :

[7. 98. 6] "తవేదం విశ్వమభితః పశవ్యం యత్ పశ్యసి
చక్షుసా సూర్యస్య।
గవామసి గోపతి రేక ఇంద్రభక్షీ మహితే
ప్రయతస్య వస్వః"॥

"సూర్య చక్షువులతో నీ చుట్టును నీవు చూచుచున్న యీ పశు సంపద యంతయు నీదే. ఆ గోవులన్నిటికి నేకైకాధిపతివి నీవే; ఓ యింద్రా!..." ఇంద్రాధిపత్యమున నున్న యీ గోవు లెటువంటివో స్పష్టము గావించుటకు గో పరమల పరముగా చెప్పబడిన సూక్తములో నిట్లున్నది,

[3. 31. 4] "అభిజైత్రీ రసచన్త స్పృధానం మహి జ్యోతి
స్తమసో నిరజానన్।
తం జానతీః ప్రత్యుదాయన్నుషాసః పతి
ర్గవా మభవదేక ఇంద్రః॥

"విజయమును పొందిన యుషస్సు లతనియందు లీనమై యుండెను. అవి తమస్సులోనుండి యొక మహత్తేజమును తెలిసికొని

నవి; తెలిసికొని యుషస్సు లతనిని గూర్చి పై కెగసినవి; ఇంద్రుడు గోవుల కేకైకాధిపతి యాయెను." అటు పిమ్మట నా సూక్తమందే సప్త విప్రులు (అంగిరసులు) తమ ధీశక్తివలన సత్యపథమును పూర్తిగా తెలిసి కొనుటతో నా గోవులు వాని దురమమైన చెఱనుండి వెలుపలికి విడుదల కాబడు విషయము, సరమ తెలిసికొనిన యక్షయమైన యా గోవుల రవము జాడబట్టి యద్రి గుహాయొద్దకు వచ్చిన విషయము, మున్నగునవి విశదముగ చెప్పబడినవి. ఉషస్సునకు విస్తృత స్వర్గసౌర తేజమునకును గల యీ పరస్పర సంబంధము గూడ నొక ఋక్కులో వివరింప బడినది :

[7-90-4] "ఉచ్ఛన్నుషసః సుదినా అరిప్రా ఉరు జ్యోతిర్వి విదుర్దీధ్యానాః।
గవ్యం చిదూర్వముశిజోవివవ్రు స్తేషా మను ప్రదివః సస్రురాపః॥

[179] "ఉషస్సు లబాధితములై విశిష్టతేజముతో వెలువడినవి. వారు (అంగిరసులు) ధ్యానముచేయుచు నురుజ్యోతిని కనుగొనిరి; కాంక్షించువారు గోవిస్తారమును వివృతము గావించిరి. స్వర్గమునుండి యుదకములు వారి మీద ప్రవహించెను.

[179-1] ఈ లాగుననే యొక ఋక్కులో నహస్సులు, సూర్యుడు, గోవులనుగూర్చి చెప్పబడినది:

[2-19-3] "సమాహిన ఇంద్రో అర్ణో అపాంప్రైరయదహిహాచ్ఛా సముద్రం।
అజనయత్సూర్యం విదద్గా అక్తునాహ్నాంవయునాని సాధత్॥"

"అతడు సూర్యజననము గావించెను, గోవులను తెలిసికొనెను, అంధకారమునుండి యహస్సులను ప్రత్యక్షముగావించెను." మఱొక ఋక్కులో నిట్లు

[4. 1. 13] "అస్మాకమత్ర పితరో మనుష్యా అభిప్రసేదు
ఋృత మాశుషాణాః।
అశ్మవ్రజాః సుదుఘావవ్రే అంతరుదుస్రా ఆ
జన్నుషసోహువానాః॥"

"చెఱయందు దాచబడినవి, ప్రకాశించుచున్నవి; వాని పిలుపున
కుషస్సులు ప్రతిధ్వనించుచుండగా నద్రి వ్రజముగా గలిగిన యా చక్కని
పాడియావులను వారు ముందునకు నడిపిర"ని చెప్పబడినందువలన యుష
స్సుల గోవుల సమాగమము నిరూపింపబడుచున్నది; లేదా యీ ఋక్కులో
పూర్వపాదమున పేర్కొనబడిన "మనమానుష పితరులు" (అంగిరసులు)
ఉషస్సులను పిలిచిరని యర్థము చెప్పుటకు గూడ వీలున్నది. ఇంకొక
ఋక్కులో వ్రజమును భేదించుటవలన సూర్యు డుజ్జ్వలముగా ప్రకాశించు
నని చెప్పిరి:

6. 17. 5] "యేభిఃసూర్యముషసంమందసానోऽవాస యోऽప
దృళ్హాని దర్ద్రత్।
మహామద్రిం పరిగా ఇంద్రసంతం నుత్థా అచ్యుతం
సదసః పరిస్వాత్॥

దృఢమైన స్థావరములను భేదించి నీవు సూర్యోషస్సులను ప్రకా
శ జేసితివి, గోవులను చుట్టుముట్టి కప్పివేసిన పెద్దకొండను పునాదులతో
లించితివి." తుద కీ రెండు రూపకల్పనలు పూర్తిగా నొకటే యని
క్షముగా వివరించు నొక ఘట్టము నుదహరింతము:

39-] "నకి రేషాం నిందితా మర్త్యేషుయే అస్మాకం
పితరో గోషు యోధాః।
ఇంద్ర ఏషాందృంహితామాహినా వానుద్గోత్రాణి
ససృజేదంసనావాన్॥ 4

సఖాహ యత్రి సఖిభిర్నవగ్వైరభిజ్ఞ్వా సత్వభిర్గా అనుగ్మన్।

సత్యంతదింద్రో దశభిర్దశగ్వైః సూర్యం వివేద తమసి క్షియన్తమ్॥ 5

("పణులు) గోవులకై యుద్ధముచేసిన మన యా పితరులను నిందించువారు మర్త్యులలో నెవరును లేరు." ("నిరోధించగల మర్త్యశక్తులేవియును లేవ"ని యర్థము చెప్పుట బాగుగా నుండునని నా యభిప్రాయము)"ప్రభావముగల యింద్రుడు, కార్యసాధకుడైనయింద్రుడు వానికై దృఢముగా మూయబడిన వ్రజములను తెఱచెను. నవగ్వులైన సఖులతో నొక సఖుడుగా తన మోకాళ్ళమీద గోవులవెంట నడచినప్పుడు దశగ్వులైన పదుగురితో నింద్రుడు తమస్సునందు వసించు సత్యసూర్యుని (సత్యమును, సూర్యుని యని నా అభిప్రాయము) కనుగొనెను" దీని తాత్పర్యము నిషణ్మాత్రముగూడ శంకించుటకు వీలులేదు. దీనిలో పేర్కొనిన గ్గావు లంగిరసులు చేతులూది మోకాళ్ళ మీద దోగాడుచు గుహలోనికి ప్రవేశించి వెన్నాడిన పణులుదాచిన గోవులే. ఇతర సూక్తములలో నవగ్వులని దశగ్వులని పేర్కొనబడిన యంగిరసు లింద్రుడు నీ గోవులను కనుగొనినవారు. అద్రిగుహలోని పణులవ్రజములను ప్రవేశించి యిట్లు కనుగొనబడిన దార్యులయొక్క యపహృత సంపదకాదనియు, నవి తమస్సులో నిగూఢముగా వసించు సూర్యుడు, కాంతికిరణములనియు స్పష్టమగుచున్నది.

[179-2] అందువలన వైదిక గోవులు, పణులుదాచిన గోవులు, ఇంద్రునితో కలిసి (180) వెన్నాడి సమరమందు జయించి మఱల కొన్నగోవు, లపహృత గోవులు, మహర్షుల కామధేనువులు, ఋషులు ... చిన గోవులు సూక్తములతో యజ్ఞఫలితముగా పొందబడిన ... ప్రజ్వలించునగ్నిచేతను, దేవతలను వృద్ధిగావించు మంత్రముల ... దేవతలనున్మత్తముగావించు సోమము వలనను పొందగల గోవులు,

సాంకేతిక గో సంపద, తేజః కిరణములు, వేద నిగూఢార్థమునందు 'గో, ఉస్ర, ఉస్రియా' యనగా నుజ్జ్వలములైనవి, ప్రకాశించుచున్నవి, కాంతికిరణము, ఉషస్సుయొక్క భాసుర స్వరూపములే. ఈ నిరూపణము వలన వేద నిర్వచన మూల స్తంభము, ఋషివరుల యశ్లీల కుత్సిత భౌతికా రాధనలకు బహుదూరముగ నున్నదను విషయము సుప్రతిష్ఠితమైనది. వేదము సాంకేతిక సుప్రసిద్ధాధ్యాత్మిక పవిత్ర గ్రంథమనియు, సుప్రతిష్ఠిత పూజ్య లాక్షణిక (ప్రామాణిక) రూపకమనియు స్థిరపడినది. ఆ రూప కల్పనము సూర్యోషస్సుల పూజనమే కావచ్చును. లేదా మానవాజ్ఞాన తిమిరమందు దాగియున్న యనంతాద్రియగు జడ భౌతిక స్థితిలోపల పక్షి కూనలాగు గూఢమైయున్న పరమహంస యనదగు సత్యసూర్యుని (సత్యం సూర్యం) యుత్కృష్టాంతరంగ తేజో విధానమే కావచ్చును. "అనంతే అంతరశ్మని" (1-130-3).

[180-1] ఈ యధ్యాయములో గోవులు "తమస్సునందు దాచ బడిన సూర్యతేజస్స"ను విషయమును మాత్రమే నిరూపించుటకు పూను కొన్నప్పటికివి పెక్కుదాహరణములలో నా గోవులకును సత్యతేజము నకును విజ్ఞాన భాస్కరునకును గల సన్నిహిత సంబంధము గూడ కాన వచ్చినది. ఇచ్చట సూచనప్రాయముగా కనిపించిన యీ సంబంధ మీ యంగిరస సూక్తములలోని వ్యస్త ఋక్కులనే గాక సంపూర్ణ ఘట్టము లను పరిశీలించునప్పు డత్యంత స్పష్టముగా విదితము కాగలదు. కాని, తొలుత నీ యంగిరస ఋషులను గూర్చియు, నీ భాసుర గోగణ సంపా దనకై వారు పోరాడి యోడించిన నిశాచరులుగను, గుహావాసులుగను వర్ణింపబడిన వారిని గూర్చియు, నానార్థములకు తావిచ్చుచు నత్యంత నిగూఢముగా నున్న పణులను గూర్చియు తెలిసికొనుట యవసరము.

---///---

[181]

అధ్యాయము 16

అంగిరస ఋషులు

[181-1] వేదమందంగిరస ఋషుల పేరు 'అంగిర' యని. 'అంగిరస' యని రెండు రూపములతో కనిపించుచున్నది. 'అంగిరస' నామము తఱచుగా వాడబడినది. బృహస్పతిని పెక్కు సందర్భములలో నంగిరసుడని పేర్కొనిరి. అనంతర వంశపారంపర్యమును సూచించుట కంగిరసులు, భార్గవు, లాత్రేయులని యా యా ఋషి పేరును వారివారి గోత్రకులకు వర్తింప జేయుటవలన భృగువు మున్నగు మహర్షుల లాగుననే యీ యంగిరసుడు గూడ నాద్యఋషులలో నొకడుగా పరిగణింపబడెను. వేదమందుగూడ నిట్టి ఋషిపారంపర్యము లత్రులు, భృగువులు, కణ్వులని పేర్కొనబడినవి. అత్రుల సూక్తములలో నొకదానియందు (5-11-6,7) పవిత్రాగ్ని నంగిరసఋషులు కనుగొనినట్లు చెప్పబడినది. కాని మఱొక ఋక్కులో (10-46-9) దీనినే భృగువులు కనుగొనినట్లు చెప్పిరి. (1). పూర్వులైన సప్తాంగిరస ఋషులను మానవ పితరులని తఱచుగా పేర్కొనిరి. ("పితరో మనుష్యాః"). వీరే జ్యోతిని కనుగొనిరనియు, సూర్యుడు ప్రకాశించునట్లు జేసినవారు వీరేయనియు, పరమ సత్యలోకమునకు పురోగమించినవారుగూడ వీరేయనియు, చెప్పబడినది. దశమ మండలములో కొన్నిసూక్తములందు వీరు యమునితో సన్నిహితులైన పితృదేవతలని వర్ణించిరి. కాని యము నిట్లొక దేవుడుగా పరిగణించుట వేదములో చిట్టచివరి సూక్తములలోనే కాదాచిత్కముగా కనిపించుచున్నది. యజ్ఞములో పవిత్రబర్హిమీద దేవతలతోబాటు స్థానము, యజ్ఞహవిస్సునందు భాగముగూడ వీరి కున్నట్లు చెప్పబడినది.

[181-2] వేదమందు వారి చరిత్ర యింతయే యైనచో గోవులను తెలిసికొను కార్యక్రమనం దీ యంగిరసుల పాత్రకు స్పష్టమైన బాహ్యార్థ

---

(1). కాని, యంగిరసు లగ్ని జ్వాలాప్రతిభలుగను, భృగువులు సూర్య ప్రతిభలుగ నుండ వచ్చునని నా యభిప్రాయము.

వివరణము సమంజసముగనే యుండును. వారు కేవలము వైదికమతము నొకదానిని స్థాపించిన పూర్వులు మాత్రమేయని చెప్పవలసివచ్చును. అట్టియెడ వేదమందు వారి ప్రాధాన్యత కొంతవఱకు వారి వంశీయులు తదనంతరము కల్పించినదే యనియు. క్రమేణ వారి యనుచరులు వారిని దేవతలుగా పరిగణించి పూజించుటకు ప్రారంభించిరనియు, నార్కిటిక్ ప్రాంత మండలి(ఉత్తర ధ్రువప్రాంతమండలి) దీర్ఘ నిశీథినినుండి సూర్యోషస్సుల సంపాదనకు వీరు దేవతలకు (182) తోడ్పడినారనియు, తేజస్సత్యములను జయించుటకు వీరు దేవతలతో కలిసి కృషిచేసి నారనియు గూడ చెప్పవచ్చునేమో గాని, వేదమందు మాత్రము వీరి గాథ యింత నిర్వ్యాజముగాను సరళముగాను చిత్రింపబడలేదు. అవి యంతయు నత్యంత నిగూఢ గంభీర భావములతో నిండియున్నది. మొదటి విషయము: అంగిరసులు కేవలము దేవతాపాదన వడసిన మనుష్య పితరులు మాత్రమే గాక సుర విప్రులుగను, దేవ పుత్రులుగను, స్వర్గ సంభూతులుగ నసుర శక్తులుగను, లేదా యసుర శూరులుగను, వర్ణింపబడిరి. (ఆ యసురుడు మహా ప్రభువు; "దివస్పుత్రాసో అసురస్య వీరాః" 3-53-7) ఈ వచనమును, వారి సప్త సంఖ్యను వినగానే మనకు ఐరేనియన్ల కల్పనాగాథలందలి యహూర్మజ్దా యొక్క సప్త దేవదూతలు స్మరణకు వత్తురు. ఈ సామ్యము కేవలము కాకతాళీయమే కావచ్చును. ఇంతియగాక వారిని కేవలము సాంకేతికాన్వితులుగా చిత్రించిన ఘట్టములు పెక్కులున్నవి. కొన్ని ఘట్టములలో వారిని పూర్వాంగిరసుడగు నగ్నియొక్క పుత్రులుగాను, సాంకేతికోజ్జ్వల జ్యోతులయొక్క ప్రతిభలుగాను పేర్కొనిరి. ఒకానొక సూక్తమందు (4-51-4) వారినందరి నేకముచేసి "యెవరిమీద నెవరివలన నుషస్సు సర్వ సమృద్ధ ప్రమోదముతో వెల్లివిరిసి ప్రకాశించునో యట్టి నవగ్వ దశగ్వ సప్తాస్య నైకాంగిరసుడ"ని పేర్కొనిరి. ("నవగ్వే అంగిరే దశగ్వే సప్తాస్యే".) ఈ మూడు ప్రదర్శనము లిట్లు వేఱువేఱుగ నున్నప్పటికి నన్యథా వారి గుణధర్మముల సామ్యతనుబట్టి యీ విభిన్న విశేష చిత్రణ త్రయము నొకే యంగిరసులకు వర్తించునట్లు కనిపించుచున్నది.

విభిన్న దివ్యమానుష ద్వంద్వ లక్షణములుగల యీ విప్రులను గూర్చి పూర్తిగా వ్యతిరేకములైన వేర్వేఱు వ్యాఖ్యానములు గావించుట కవకాశము లేకపోలేదు. తొలుత వారు కేవలము మానవ మాత్రులైన ఋషులుగానుండి కాలక్రమేణ వారి సంతతివారు, వారి యనుచరులును వారిని దేవతలుగా కొండాడి యుండవచ్చును. అట్టియెడ వారికి దివ్యాంశ సంభూతి, దివ్య ధర్మములు నిర్దేశితములై యుండనగును; లేదా మొట్ట మొదటినుండియే దివ్య సంభూతులుగా, సుజ్వలజ్యోతి ప్రతిభా శక్తులు గానే గణనీయులై మానుష పితరులుగా, మానవ వివేక విజ్ఞానములను ప్రబోధించిన వారుగాను పరిగణింప బడుటవలన వారికి మానుషత్వము గూడనేర్పడి యుండవచ్చును. ప్రాచీన పురాణ కాల్పనిక దివ్య గాథలలో నీరెండు రకములైన పరిణామ సరణులు కనిపించుచున్నవి. ఉదాహరణ మునకు : గ్రీకు గాథలలో కాస్టరు (Castor), పాలిడ్యూసను (Poly-deuces), వారి సహోదరి హెలెను (Helen), జ్యూసు (Zeus) దేవునకు పుట్టినవారైనను, తొలుత మానవ మాత్రులుగానే ప్రశంసింపబడి గతించిన తరువాత దేవతలుగా పరిగణింపబడిరి. కాని, బహుశః ఆదిలో వీరు ముగ్గురును దేవతలుగానే భావింపబడి గూడ నుండవచ్చును. ఈ కాస్టరు పాలిడ్యూసను లశ్వారోహకులు, కవలు, సముద్రయానమందు నావికుల రక్షణదేవతలు;(183) వేదమందు కవలైన యశ్వినులు, దివ్యరథారూఢులు. భుజ్యువును సముద్రమునందు రక్షించినవారు, మహోదధిని దాటించువా రుషస్సుయొక్క సోదరులు, వీరికి సదృశులని చెప్పవచ్చును. అశ్వినుల చెలియ లుషస్సు వివిధ స్వరూపములలో నొకటైన దివ్యకుని సరమయీ హెలెను కావచ్చును. ఏదెట్లయిన నీ దేవతలు, లేదా దేవ సంభూతులు, తదనంతర పరిణామములో నీలాగుననే యెథీనీ (Athene) (ఉషస్సు ?) విజ్ఞానమునకు దేవతగా, నపోతో (Apollo) (సూర్య ?) దివ్యగాయకుడు గాను, కవితా దేవతగాను పరిణమించిరి.

[183-1] వేద సరణిలో నిట్టి మార్పులకు మఱొక ప్రవణత కారణముగా నుండనోపును. ప్రాచీన గూఢజ్ఞుల హృదయములందు ప్రబ

లముగ ముద్రితమై యుండినట్లు విదితమగుచున్న సర్వవ్యాప్త సంకేతిక బోధనమే యది. ప్రతి విషయమును, రాజులపేర్లను, యజ్ఞ నిర్వాహకుల యభిధేయములను, స్వకీయ నామములతో సహా, తుదకు తమ నిత్య సామాన్య జీవితార్థములను గూడ, సంకేతములుగా గ్రహించి వారి రహస్యాభిమతములను వాని మఱుగున గుప్తపఱుచుచుండిరి. వారు దేవతల యొద్దనుండి యపేక్షించిన యాధ్యాత్మిక సంపదయొక్క ముఖ్యాంశమైన యంతరంగ జ్యోత్యర్థమును నిగూఢముగా నుంచుటకును, తమ సామాన్య దైనందిన గ్రామీణ జీవితమునకు ప్రధానమైన గోసంపదయను భావార్థము వ్యక్తమగునట్లును, 'ఆవు,' కిరణము'ను రెండర్థముల నిచ్చు 'గో' శబ్దమును సందిగ్ధముగా నుపయోగించినట్లే. వారి నామధేయములందు గూడ 'గోతమ' (అత్యంత సంపూర్ణ తేజస్సు గలవాడు). గవిస్థిర' (స్థిరజ్ఞాని); మున్నగు పేర్లను వాడుచు వారియొక్క యసాధారణ విస్తార శేముషీ ప్రజ్ఞలను, స్వార్థ స్వాపేక్షల మాటున కప్పిపుచ్చిరి. ఋషులు స్వకీయ బాహ్యాంతరంగానుభవములను, సాధించిన విజయములనుగూడ రహస్యముగా భద్రపఱచుట కిట్టి శబ్దములనే సంకేతార్థములతో వాడిరి. శునశ్శేపుని యజ్ఞ పశువుగా యూపస్తంభమునకు బంధించుట వాస్తవము కావచ్చును కాకపోవచ్చును; కాని, ఋగ్వేదమందు మాత్ర మీ గాథను త్రివిధ పాప బంధనముచే కుదించబడిన మానవాత్మ యగ్నిసూర్యవరుణుల దివ్యశక్తివలన విముక్తి నొందునను విషయమును బోధించుటకు సంకేతముగానే యుపయోగించిరను సత్యము నికముందు తెలిసికొనగలము. అలాగుననే కుత్సకణ్వోశనస్కావ్యాది ఋషులొక్కొక్కరు వారివారి ప్రత్యేకాధ్యాత్మిక విజయానుభవాభ్యాసముల యాదర్శముల కొక్కొకదానికి సాంకేతిక నిదర్శనములుగా స్థిరపడుటవలన వారి యా విశేష ప్రతిభాశక్తిని బట్టి దేవతుల్యులుగా గణుతికెక్కిరి. ఇట్టి నిగూఢ (184) సాంకేతిక విధానమందు సప్తాంగిరసులు తమ చారిత్రిక సాంప్రదాయిక మానుషత్వమును పూర్తిగా కోలుపోకుండగనే దివ్యశక్తులుగా నాధ్యాత్మిక ప్రవృత్తిలో సజీవమూర్తులుగాను పరిణమించినట్లు కన్పించుచున్నది. అయిన నా యంగిరసుల పాత్రాభిధాన

రూపవిశేషములనను౦చి. ప్రస్తుత చర్చనీయాంశములగు గోరూపకము లోను, తమస్సునుండి సూర్యోషస్సులను ప్రకాశములుగావించు రూప కల్పనయందు నీ యంగిరస మూర్తిస్వరూపముల పాత్రను పరిశీలింతము.

[184-1] వేదమందు గోవులకు నుషస్సులకును సంబంధించిన ఘట్టములలో తఱచుగా నీ యంగిరశ్శబ్దము విశేషణముగా వాడబడినదను విషయమును ప్రధానముగా గమనింపవలెను. అంగిరశ్శబ్ద మగ్నిపర్యా యముగా గూడ వాడబడినదను విషయము గమనింపవలసిన రెండవ యంశము. ఇంద్రుడే యంగిరసుడైనట్లు చిత్రింపబడినది; బృహస్పతి నంగిరసుడనియు నాంగిరసుడనియు పేర్కొనిరి; ఇట్టి ప్రయోగములన్నియు కేవల మాలంకారికములు కావు; కాల్పనిక గాథలకు సంబంధించిన నామాంతరములునుగావు. ఆ యంగిరశ్శబ్దము సుస్థిర మానసికతత్త్వార్థ మొకదానికి, లేదా సాంకేతికార్థమొకదానికి, సంబంధించి హేతుగర్భిత ముగా వాడబడినదని స్పష్టమగుచున్నది. కొన్ని సందర్భములం దశ్వాను లనుగూడ సముచ్చయముగా నంగిరస యని సంబోధించిరి. అందువలన వేదములో నీ యంగిరశ్శబ్దమును కేవల మొక ఋషికుటుంబీకుల పేరుగా గాక యా శబ్దసంసర్గముగల యొక విశేషార్థముతో వాడిరని రూఢియగు చున్నది. కేవలము నామవాచకముగా వాడిన సందర్భములలో గూడ దానికి సహజమైన యర్థము నుద్దేశించియే వాడిరని చెప్పవలెను. అంతే గాక వేదమందెల్లెడలనుగాకపోయినను సామాన్యముగా నామవాచకము లను, విశేషించి దేవతలు, ఋషులు, రాజుల పేర్ల నన్వర్థముగానే వాడి రని తెలియుచున్నది. ఉదాహరణమున కింద్ర శబ్దమును సాధారణముగా నామవాచకముగానే వాడినప్పటికి నుషస్సును 'ఇంద్రతమా అంగిరస్తమా' యని వర్ణించినయెడ, పణులను 'అనింద్రాః' అని వివరించినయెడ, నింద్రాం గిరశ్శబ్దములు తద్గుణవిశేషములను గలిగియుండుటనో, లేకపోవుటనో సూచించుట కొఱకు ప్రయుక్తములైనవని స్పష్టమగుచున్నది. ఇట్టి పెక్కు ప్రయోగముల వలన వేదశైలిలో నీ శబ్దములను వాడిన పద్ధతి మనకు విశదమగుచున్నది. అందువలన నీ యంగిరశ్శబ్దము నే యర్థ

ముతో నెందుకు వాడిరను విషయములను తన్మూలమున నంగిరస ఋషుల సహజ గుణధర్మములేవై యుండునోయను విషయమును పరి శీలింపవలెను.

[184-2] అంగిరశ్శబ్ద మగ్ని శబ్దముతో సన్నిహిత సంబంధము కలిగియున్నది. 'అంగిర'శ్శబ్దమునకు మూలాధాతువు 'అంగ్'; 'అగ్ని' శబ్దమునకు మూలము 'అగ్'. 'అంగ్' ధాతువు 'అగ్' ధాతువుయొక్క సానుస్వారరూపమే. ఈ రెండు (185) ధాతువులును సహజముగా పర మోత్కృష్టస్థితిని, లేదా యత్యంతబలీయస్థితిని. చిత్తవ్యాపారమును, కార్య మును.వెలుగును, సూచించును (1).చివర చెప్పిన యీ'వెలుగ'ను నర్థము నుండి 'అగ్ని', 'అంగతి . 'అంగార', 'అంగిరస్' పదము లేర్పడినవి. అందువలన నంగిరశ్శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము "జ్వలితము, మెరయు చున్న యింగలమ'ని చెప్పవచ్చును. వేదములోను, బ్రాహ్మణముల సంప్రదాయములో నంగిరసుల పుట్టుక యగ్నితో సన్నిహితసంబంధము కలిగి యున్నట్లు ప్రసిద్ధమైయున్నది. బ్రాహ్మణములలో నగ్ని సామాన్య ముగా మండుచున్న నిప్పునియు, నంగిరసులు రగులుచున్న యింగలము లనియు చెప్పబడినది. కాని వేదమంత్రమాత్ర మంగిరసు లగ్నిజ్వాలలు, లేక తేజములుగా చిత్రింపబడినవి.

[10-62] "విరూపాస ఇదృషయ స్త ఇద్గంభీర వేపసః।
తే అంగిరసః సూనవ స్తే అగ్నేః పరిజజ్ఞిరే॥ 5

(1). స్థితిని సూచించు పదములు 'అగ్ర' = ప్రధానమైన, ఉన్నతమైన, మున్నగునవి; గ్రీక్ 'ఆగన్' = అత్యంతాధిక్యతగల; చిత్తవృత్తిని సూచించు పద ములు గ్రీక్ 'అగపే' = ప్రేమ; సంస్కృతములో 'అంగనా' కావచ్చును; కార్య మును, చలనమును సూచించు పదములు గ్రీకు, లాటిన్, సంస్కృతములలో ననే కములు కనిపించును.

యే అగ్నేః పరిజజ్ఞిరే విరూపాసోదివస్పరి ।
నవగ్వోను దశగ్వో అంగిరస్తమః సచా
దేవేషు మంహతే॥ 6

ఇంద్రేణ యుజానిఃసృజన్త వాఘతో వ్రజం గోమన్త
మశ్వినమ్ ।
సహస్రంమే దదతో అష్ట కర్ణ్యః శ్రవో
దేవేష్వక్రత॥ 7

ఈ సూక్తమంగిరస పరముగా చెప్పబడినది. "అంగిరసు లగ్ని పుత్రులు; స్వర్గమంతట నగ్ని చుట్టును నానా రూపములతో వారు జన్మించిరి." తదనంతర వాక్యములో నా యంగిరసులనందఱి నేకముచేసి "నవరశ్మియుతుడు దశరశ్మియుతుడంగిరస్తము డీ యంగిరసుని వంశము దేవతలతో (లేక దేవతలయందు) సమృద్ధసంపన్నగా కలిసిపోవుమను; ఇంద్రుని సహాయముతో వారు గవాశ్వముల వ్రజమును విడుదల గావింతురు; యజమానునకు వారు నిగూఢమైన యష్టకర్ణ్య (ఎనిమిది చెవులు గల) గోవులను ప్రసాదింతురు; తన్మూలమున దేవతలయందు శ్రవస్సును పుట్టింతురు;" (శ్రవస్సనగా దివ్య శ్రవణము, లేక సత్య ప్రచోదనము). దీనిని బట్టి యంగిరస ఋషులు దివ్యాగ్ని యొక్క స్వర్గోద్భవ భాసుర తేజము లను విషయము స్పష్టమగుచున్నది. అందువలన నవిదివ్యజ్యోతి ప్రభలేగాని లౌకికాగ్ని జ్వాలలు కావని తెలియుచున్నది. అవి నవగ్వములను దశగ్వములను పొంది యంగిరస్తము లగుచున్నవి; అనగా దివ్యాగ్ని యొక్క యుజ్జ్వల తేజముతో నిండినవగుట వలన గుహాంతర్గతమైన వెలుగును, శక్తిని విముక్తి గావింపగల విజ్ఞానమయ బోధమును పుట్టించును.

[185-1] ఈ సాంకేతిక నిర్వచన యంగీకార్యము కాకపోయినను. దానిలో నేదేనొక సాంకేతిక ప్రజ్ఞ గుప్తమై యున్నదని యొప్పు

కొనక తప్పదు. ఈ యంగిరసులు మానవ మాత్రులైన యజమానులు కారు. వారు (186) స్వర్గమందగ్నికి జన్మించిన సంతానమైనప్పటికిని. వారి ప్రవృత్తి పితరులైన మానుషాంగిరసుల కార్యమే యగుచున్నది. ('పితరో మనుష్యాః') వారు నానావిధ రూపములతో పుట్టుదురు; ('విరూపాసః') ఈ వివరణముల నన్నిటిని బట్టి వారగ్ని ప్రభావముయొక్క నానా స్వరూపములేయని దృఢపడుచున్నది. ఈ యగ్ని యేమి యనునదే సమస్య: అది కేవలము యజ్ఞ వేదికలోని భౌతికాగ్నియా? లేకమఱొక ఋక్కులో "అగ్నిర్హోతా కవిక్రతుః సత్యశ్చిత్రశ్రవస్తమః" యని(1-1-5) వర్ణించినట్టి "ద్రష్టయొక్క కల్పనాచిచ్ఛక్తిగల పురోహితుడైన. లేదానానా విధ ప్రచోదనా జ్యోతి సంపన్న సత్య దృష్టయు. సంకల్ప నిర్వాహకుడు నగు, నాధ్యాత్మిక పవిత్ర జ్వాలాగ్నియా? ఆ యగ్ని కేవలము పంచ భూతములలో నొకటైన భౌతికాగ్నియే యైనచో నంగిరసులుగా రూపొందిన యుజ్జ్వల ప్రభలు సూర్యునికి చెందినవి కావలెను; అగ్నితేజము సూర్య కిరణములుగా ప్రసరించునని నిర్వచనము చేయవలసి యుండును. అట్టి యంగిరసు లింద్రునితో, ననగా భౌతికాగ్నియే యైనచో నంగిరసులుగా రూపొందిన యుజ్జ్వలప్రభలు సూర్యునికి చెందినవి కావలెను: అగ్నితేజము సూర్య కిరణములుగా ప్రసరించునని నిర్వచనము చేయవలసి యుండును. అట్టి యంగిరసు లింద్రునితో, ననగా భౌతిక గగనముతో, కలిసి యుషస్సును కల్పింతురని వ్యాఖ్యానము చెప్పవలసి వచ్చును. అంగిరస గాథకు సంబంధించిన వివిధాంశములను పొందుపఱచునట్టి లౌకికార్థ వ్యాఖ్యాన మింతకన్న సమంజసమైన వేఱొకదానిని యూహించుట యసాధ్యము. కాని. యంగిరసులు ఋషులని. విప్రులని. సూక్త గాయకులని. బృహస్పతి శక్తులేగాక సూర్యోషశ్శక్తులని గూడ వర్ణింపబడుట, యీ లౌకికార్థ వ్యాఖ్యానముతో నేమాత్రము పొసగదు.

[186-1] వేదమందు మఱొక ఘట్టములో నీ దివ్యాంగిరసు లగ్నియొక్క యుజ్జ్వల ప్రభలేయని స్పష్టముగా సునిశ్చితముగను చెప్పబడినది:

[6-6] "వి తే విష్వగ్వాత జూతాసో అగ్నే భామాసః శుచే శుచేయశ్చరన్తి।
తువిమ్రక్షాసో దివ్యా నవగ్వావనా వనన్తి ధృషతా రుజనన్తః॥ 3
యే తే శుక్రాసః శుచయః శుచిష్మః క్షాం వపన్తి విషితాసో అశ్వాః।
అధ భ్రమస్త ఉర్వియా విభాతి యాతయమానో అధిసాను ప్రశ్నేః॥ 4
అధజిహ్వా పాపతీతి ప్రవృష్ణో గోషు యుధోనాశనిః సృజానా।
శూరస్యేవ ప్రసితిః క్షాతి రగ్నేర్దుర్వర్తుర్భీమో దయతే వనాని॥" 5

"ఓ సర్వవ్యాపీ! ఓ యుజ్జ్వల పావకా! నీ పవిత్రోజ్జ్వల ప్రభలను (భానూసః) పరిభ్రమింప జేయుము. బలవంతముగా దివ్యనవగ్వులను లొంగదీసి వనములను తీవ్ర వేగముతో బ్రద్దలుగొట్టి భుజింపుము" (1). ('వనావనన్తి'యను వాక్యము సాభిప్రాయముగా "భోజ్యార్థముల యనుభోగమ"ను నర్థమును వ్యంగ్యముగా నిర్దేశించుచున్నది). "ఓ పరిశుద్ధ నిర్మల భాసురోత్తమా? పరిశుద్ధ ప్రకాశము గలవా రుర్వి నంతటిని ముట్టడించుచున్నారు" (లేదా, యాక్రమించు కొను చున్నారని గాని. లొంగదీయు చున్నారనిగాని, చెప్పవచ్చును) (2); "అన్నిదశల నుఋకులు వేయుచు పఋగిడుచున్నవి నీ యశ్వములు. అప్పుడు నీపరిభ్రమణముబహు

(1) సాయణుడు 'వన' శబ్దమునకు యజ్ఞ సమిధలని యర్థము చెప్పెను.

(2) సాయణుడు "పృథివియొక్క రోమములముండనమని యర్థము చెప్పెను.

విస్తారముగా ప్రకాశించి వానిపయసమును చిత్రవిచిత్రవర్ణములైన యున్నత తలములమీదికి త్రిప్పును."(187) (గోవు. పృష్ణి. మరుత్తులతల్లి). "అట్టి యెడ ద్వితయముగా" (పృథివీ వ్యోమముల రెండిటియందు)గోవులకొఱకు యుద్ధములో లంఘించు వృషభముయొక్కయశనివలె నీదు జిహ్వ ముందు నకు దూకుచున్నది." సాయణుడు నవగ్వశబ్దమునకు"క్రొత్తగాపుట్టిన కిర ణముల"ని యర్థము చెప్పి యగ్నిజ్వాలతో నంగిరసుల రూప సమీకర ణమును పరిహసించెను. కాని యిచ్చట చెప్పిన 'దివ్యనవగ్వాః' యును, (10-62) వ సూక్తములో చెప్పిన "స్వర్గమునందగ్నికి జన్మించిన నవగ్వు లైన పుత్రులు నొకరేగాని వేఱుగారను విషయము స్పష్టముగా కన్పించు చున్నది. దీని కింకను దృఢీకరణ మవసరమైన యెడల "నవగ్వుల చర్య వలన కలుగు నీ యగ్ని పరిభ్రమణములో నతని జిహ్వ గోవులకొఱకు పోరాడు వృషభుడైన యింద్రుని చేతినుండి సడలింపబడి స్వర్గాద్రియం దలి తమశ్శక్తులను తిరుగులేక తునుముటకు ముందున కుఱుకు నశని రూపమును ధరించె"నను వర్ణన మొకటి చాలును; ఇచ్చట నవగ్వుల ప్రవృత్తి యుర్విఁయంతటను విస్తరించినపిమ్మట నద్రి తలము నారో హించునట్లు (సానుపృష్ణేః) వర్ణింపబడినదిగదా!

[187-1] దీనినిబట్టి జ్యోతిర్జ్వాలలు సంకేతములను విషయము స్పష్టమగుచున్నది. దివ్య జ్వాల లుర్విని మ్రింగివేసిన పిమ్మట స్వర్గా శనియై సూర్యశక్తుల తేజము లగుచున్నవి; వేదమం దగ్ని సూర్య తేజము; ఉదకములలో విదితమగునట్టిదియు, పృథివిమీద ప్రకాశించునట్టిదియు, నశని జ్వాలలును నీ యగ్నియే. అంగిరసు లగ్నిప్రభ లగుటవలన నతని ధర్మముల నన్నిటిని గూడు నిర్వహించు వారగుదురు. యజ్ఞము వలన ప్రజ్వలింపబడు దివ్యజ్యోతి తమశ్శక్తులను ధ్వంసముజేసి గోవు లను సూర్యతేజమును సంపాదించుటకై యింద్రున కాయుధముగా (స్వర్యాశ్మా) స్వర్గాశనిని గూడ సంసిద్ధముగావించి యిచ్చుచున్నది.

[187-2] అంగిరసుల జనకుడగు నగ్ని యీ దివ్యజ్వాలలకు మూల పురుషుడని మాత్రమేగాక వేదమం దతడే మొదటి యంగిరసుడని, ('ప్రథమో అంగిరాః') పరము మూలాంగిరసుడని గూడ వివరించిరి.

ఈ విశేషణమును భాసుర జ్వాలాదేవునకు వర్తింపజేసిన మఱికొన్ని ఘట్టములను పరిశీలించిన యెడల ఈ వర్ణనవలన ఋషులు చెప్పదలచిన విషయమేమో. మనకు విదితమగును. అగ్నిదేవునకు శక్తిసూనుడు, లేక యూర్జస్వీన్పుత్రుడను మఱొక విశేషణము వేదమందు ప్రతిష్ఠితమై యున్నది. అతనిని వర్ణించునపు డంగిరస విశేషణము నీ విశేషణముతో జోడించి ప్రయోగించిన ఘట్టములు రెండు ముఖ్యముగా గమనింపదగినవి. ('సహసఃసూనుః, ఊర్జో నపాత్'). (188) ఇట్లు 8-60-2 వ ఋక్కులో 'సహసః సూనో అంగిరః' అనియు, 8-84-4 వ ఋక్కులో 'అగ్నే అంగిర ఊర్జోనపాత్' అనియు, నగ్నిదేవుని సంబోధించిరి. మఱొక ఋక్కునం దిట్లు చెప్పబడియున్నది:

[5-11-6] "త్వామగ్నే అంగిరసో గుహాహిత మన్వవిన్ద ఞ్ఛ్రిశ్రియాణం వనే వనే।
సజాయసే మథ్యమానః సహో మహత్త్వా మాహుః సహసస్పుత్రమంగిరః॥

ఓ యగ్నీ! నిగూఢ ప్రదేశమందు ప్రతిష్ఠితమై యా వనము నావనము నాశ్రయించుచుండు ('వనే వనే') నిన్నంగిరసులు కనుగొనిరి." (లేదా 'వనావనన్తి' యను వాక్యమునకు మునుపు చెప్పినట్లే యిచ్చటగూడ వ్యంగ్యార్థముగా "భోజ్యమగు ప్రతివిషయమందు" నని యర్థము చెప్పవచ్చును.) "సంపీడనము వలన ('మథ్యమానః') నొక మహత్తర మహిమగా నీవు జన్మించితివి గాన నో యంగిరా! నిన్ను వారు సహసస్పుత్ర యని పిలుతురు." అందువలన వేదమం దీ 'సాహస' భావ మంగిరస సారాంశవిషయమని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఆ భావ మా శబ్దార మందొక యంశముగా నిమిడి యున్నది. అగ్నియంగిరశ్శబ్దములకు మూలధాతువులైన 'అగ్', 'అంగ్'లకు స్థితి, ప్రవృత్తి, గతి, తేజోను భవములందు సాహసము సహజభావమని చెప్పవచ్చును. ఈ ధాతువులు తేజమునేగాక సాహసమునుగూడ సూచించును. అంగిరసులుగూడ తేజస్సుయొక్క యుజ్జ్వల మహిమలు.

[188-1] కాని యీ తేజస్సు కేవలము భౌతిక ప్రకాశమేనా? లేక యది యేదో యొక యాధ్యాత్మిక నిగూఢ జ్యోతి నాలంకారికముగా సూచించుచున్నదా? యను సమస్య యింకను మిగిలి యున్నది. సామాన్యముగా భాష లన్నిటలో లౌకికకాంతిని మానసికవిజ్ఞానజ్యోతికి, నాంతరంగిక ప్రకాశమునకును పరిస్ఫుటరూపకముగా వాడుట జగద్విదితమే. అయిన నది వైదిక కవులకు తెలియదనియు, చేతగానిదనియు, నా ఋషులు సామాన్యమైన తెలివిగూడ లేని యసంస్కృతులగు కేవలాటవికులనియు, వేదభాష్యకారులేల భావించుచున్నారో తెలియదు. వేదములో సుస్పష్టముగా 'ద్యుమతో విప్రాః'(6-17-14)అనగా "భాసురవిజ్ఞానముగల విప్రుల"ని పేర్కొని యున్నారు. 'ద్రష్ట' యనునర్థము నిచ్చు 'సూరి' శబ్దము, దానియొక్క వ్యుత్పత్తి ననుసరించి సూర్యశబ్ద సంబంధమై, తొలుత 'ప్రకాశిం'చను నర్థమును సూచించుచుండెను. ఒకానొక ఋక్కులో నీ జ్వలనదేవు నుద్దేశించి యిట్లు చెప్పబడి యున్నది:

[1-31-1] "త్వమగ్నే ప్రథమో అంగిరా ఋషిర్దేవో
దేవానా మభవః శివః సఖా ।

తవవ్రతే కవయో విద్మనాపసోఽజాయన్త
మరుతో భ్రాజ దృష్టయః ॥

ఓ యగ్నీ, నీ వంగిరసులలో ప్రథముడవు. కవివి, శుభ సఖుడవు, దేవతలకు దేవుడవు; నీ ప్రవర్తనా ధర్మమువలన (లేదా ధర్మమునందు) భాసుర శల్యములతో మరుత్తులు జన్మించిరి, వారు వారి పనులను ప్రజ్ఞతో నిర్వహించు ద్రష్టలు." దీనినిబట్టి యగ్నియంగిరస భావనలో జ్ఞానకర్మలు రెండు నిమిడియున్నవని స్పష్టమగుచున్నది. (189) వారి జ్ఞానదీప్తివలన, ఉజ్జ్వలాగ్నియు, భాసుర మరుత్తులును విజ్ఞానద్రష్టలు, ఋషులు, కవులు నగుచున్నారు. ఆ జ్ఞానదీప్తివలననే ప్రబల మరుత్తు లగ్నివ్రతకర్మమునందు వుట్టి (లేక సాక్షాత్కరించి) తమ పనులను నిర్వహింతురు. అగ్నినిగూడ 'కవిక్రతుః' అనగా 'సంకల్ప

విస్ఫూర్తిగల ద్రష్ట', ప్రచోదితమైన పరమ విజ్ఞానము (శ్రవస్) ననుసరించి పనులను నిర్వహించుశక్తి. యని వర్ణించిరి. 'కవి' శబ్దభావ మా విజ్ఞానమేగాని సామాన్య శేముషి కాదు. ఇట్టి విశేషణములను ప్రయోగించి మరుత్తులను 'విజ్ఞానముతో తమ ధర్మములను నిర్వహించు ద్రష్టలని వర్ణించినటులే, 'కవయో విద్మనాఅపసః' యని వివరింపబడిన యీ మహనీయ ప్రతిభలుగల యగ్న్యంగిరసులు ('సుమహోమహత్') గూడ నకుంఠిత సంపూర్ణతతో వర్తించునట్టి యనుగుణ తేజశ్శక్తి ద్వయోపేత చైతన్యముయొక్క యుజ్జ్వల మహిమతే. ఉషస్సు దివ్యజ్ఞానోదయమే గాని కేవల భౌతికోదితము కాదని సహేతుకముగా నిరూపితమైనది గదా. ఉషస్సుయొక్క గోవులు, సూర్యోషః కిరణములు, దివ్యచైతన్యోదయ ప్రభలనియు, పృథివీవ్యోమముల కావలివైపున నున్న సూర్యలోకమనబడు స్వర్లోకము దివ్యసత్యానంద లోకమే యనియు, నొకమాటలో చెప్పవలె నన్న వేదమందు 'జ్యోతి' (వెలుగు) విజ్ఞానమునకు. దివ్యసత్యప్రభావమునకు సంకేతమే యనియు, నిర్ణయించుటకు ప్రబల కారణములు, ప్రమాణము లసంఖ్యాకములు కన్పించుచున్నవి.

[183-1] మఱొక ఘట్టములో 6-11-3 వ ఋక్కునందు "వేపిష్ఠో అంగిరసాంవిప్రః" (అంగిరసులలో నత్యంతోజ్జ్వలతముడైన ద్రష్ట) యని చెప్పబడినది; కాని, యీ ఋక్కులో నీ విషయ మంత స్పష్టముగా కన్పించదు. 'వేపిష్ఠ' వాక్యార్థము 'విప్రతము'డని (ఉత్తమద్రష్ట, ఉజ్జ్వలతముడైన విప్రుడు) దృఢముగావించు 'వేపిష్ఠోవిప్రః' అను సన్నివేశమును విస్మరించి, సాయణుడా సూక్తసాంప్రదాయిక ఋషియగు భరద్వాజుడిచ్చట తన్ను తానే "దేవతల యొక్క యుత్తమోత్తమ ప్రశంసకుడ" నని పొగడుకొనుచున్నట్లు వ్యాఖ్యానించెను. ఈ వివరణ మతి శంకనీయము. ఇచ్చట హోతా, పురోహితు డగ్నిః అతడే దేవతల యజ్ఞమును నిర్వహించువాడు— అనగా తన మూర్తిమత్త్వమునకును (6-11-2) ('తన్వంతవస్వాం') మరుత్తులకు, మిత్రావరుణులకు, పృథివీవ్యోమములకు యజ్ఞముచేయు వాడా యగ్నియే.

[6-11-]. "త్వం హోతామన్ద్రతమో నో అధ్రుగన్తర్దేవో విదథా మర్త్యేషు।
పావకయా జుహ్వావహ్నిరాసా గ్నే యజస్వ తన్వం తవ స్వామ్॥ 2

ధన్యా చిద్ధి త్వే ధిషణా వష్టి ప్ర దేవా ఞ్జన్మగృణతే యజధ్యై।
వేపిష్ఠో అంగిరసాం యద్ధ విప్రో మధుచ్ఛందో భవతి రేభ ఇష్టౌ॥ 3

(190) "ఏలన, నీ యందు బావన సంపూర్ణ సమృద్ధ సంపదతో నిండియున్నప్పటికి నంగిరసులలో సుజ్వాలితముడైన విప్రుడు యజ్ఞమున మధుర ఛందస్సుతో సన్నుతించునప్పుడు ప్రశంసకుడు వారికి యజనము గావింపగలందులకై యతని కొఱకా (దివ్య) జననముల నపేక్షించు చున్నది. (అనగా, నా దేవతల సాక్షాత్కారముల నపేక్షించుచున్నది)." ఇట్టి వివరణవలన నంగిరసులలో నత్యంతోజ్జ్వలుడైనవా డగ్నియే యని స్పష్టమగుచున్నది. కాకున్న నా వర్ణనయంతయు బృహస్పతికే యత్యంతోచితముగా కన్పడుచున్నది.

[190-1] ఏలనన బృహస్పతిగూడ నొక యంగిరసుడే, లేదా యంగిరసుడైనవాడు. అత డుజ్జ్వలగోగణ సంపాదనలో నంగిరసులతో సన్నిహితసంబంధము గలిగినవాడనియు, నటులనే ప్రచోదిత పవిత్ర మంత్రాధిష్ఠానమందు గూడ (బ్రహ్మన్) బ్రహ్మణస్పతిగా నంగిరసులతో నతనికి సంబంధముగలదనియు, మనుపే నిరూపింపబడినది; అతని రవముచే వలుడు ముక్కలైనపుడు గోవు లపేక్షతో నంబా యని యరచుచు నతనికి ప్రతినాదము గావించునని చెప్పబడి ది. అగ్నిశక్తులైనందున నీ యంగిరసులుగూడ నగ్నిలాగుననే కవిక్రతులు; దివ్యజ్యోతిని పొందిన వారు; దానివలన తమ పనులను దివ్యశక్తితో నిర్వహించువారు; వారు

కేవలము ఋషులేగాక వైదిక సమరమున యోధులుగూడ; "దివస్పుత్రాసో అసురస్య వీరాః" (3-53-7); స్వర్గసంభూతులైన వారు ప్రతాపుడగు పరమేశ్వరుని యొక్క వీరులు. మఱొక ఋక్కులో వారి నిట్లు వర్ణించిరి.

[6-75-9] "స్వాదుషం సదః పితరో వయోధాః
కృచ్ఛ్రేశ్రితః శక్తివంతో గభీరాః।
చిత్రసేనా ఇషుబలా అమృధ్రాః సతో వీరా
ఉరవో వ్రాతసాహాః॥

"స్వాదువునందు (ఆనందమయ లోకమునందు) వసించువారు విస్తృత జననమును ప్రతిష్ఠించువారు, దుర్గమ ప్రదేశములందు సంచరించువారు, శక్తివంతులు, గభీరులు, (1)సహజవీరులు, అస్త్రబలము వలన నుజ్జ్వలులై యజేయులైనవారు, శత్రు నివహములను ఘనముగా లొంగదీసినవారు, పితరులు"; అంతేగాక దీని తరువాత ఋక్కులో "బ్రాహ్మణాసః పితరః సోమ్యాసః"; అనగా 'దివ్యవాక్కును దానితో వచ్చు ప్రచోదనా జ్ఞానమును పొందినవార'ని గూడ వీరి నందరినికలిపి వర్ణించిరి(2). (10). సత్యమంత్రమే యీ దివ్యవాక్కు. అంగిరసు

(1) ఈ వర్ణనను 10-62-5 వ ఋక్కులో నీ యంగిరసుల నగ్ని మిత్రులుగా పేర్కొని మఱొకవిధముగా 'గంభీరవేపసః' అనగా 'గంభీరమైన విజ్ఞానము గలవార'ని వర్ణించిన వాక్యముతో పోల్చదగును.

(2) వేదమందు 'బ్రహ్మన్' శబ్దమునకు 'దివ్యవాక్కు' లేదా 'దివ్యమంత్ర'మని యర్థమే గాని, బ్రాహ్మణకులమునకు చెందినవారనియు, బ్రాహ్మణ వృత్తి (పురోహిత వృత్తి) నవలంబించువారనియును, కాదని రూఢిగా చెప్పవచ్చును. ఇచట పితరులు విప్రులేగాక యోధులుగూడ. చాతుర్వర్ణ్యమును ఋగ్వేదమందొక్కచోట మాత్రమే పేర్కొనియున్నారు. ఆవాక్యముగూడ నెంతో గంభీరమైన దైనప్పటికిని తక్కిన వేదసూక్తముల కన్నిటికిని చిరకాలానంతరము రచింపబడిన పురుషసూక్తములోనే కనిపించుచున్నది.

లీ మంత్ర సత్యమువలననే యుష స్సావిర్భవించునట్లును, హృత
సూర్యుడు స్వర్గమం దుద్భవించునట్లును చేయుదురు. ఈ వాక్కును 'అర్క' యనిగూడ పేర్కొనిరి. ఈ 'అర్క' శబ్దమునకు 'సూక్తము' నియు, 'వెలుగ'నియు రెండర్థము లున్నవి. కొన్ని సందర్భములలో నీ పదము సూర్యునిగూడ సూచించును. అందువలన వాక్కు తేజో మంత్రము, సూర్యదేవతాకమైన సత్యమును వ్యక్తము గావించు మంత్రము; నిగూఢ సత్యసదనమునుండి దీని యావిర్భావము సూర్య కిరణజాల ప్రసారముతో సన్నిహిత సంబంధము గలిగి యున్నది, దీనినే మఱొక ఋక్కులో నిట్లు వర్ణించిరి;

[7-36-1] "ప్ర బ్రహ్మైతు సదనా దృతస్య విరశ్మిభిః ససృజే
సూర్యోగాః ।
విసానునా పృథివీ స స ఉర్వీ పృథు ప్రతీక
మధ్యేధే అగ్నిః ॥

"సత్యసదనమునుండి వాక్కు ముందునకు వెలువడునుగాక ! సూర్యుడు తన రశ్మివలన గోవులను బహువిధముగా విముక్తి గావించెను," సూర్యునివలెనే దానినిగూడ (వాక్కునుగూడ) నెల్లరు సాధించుకొనవలెను. స్వర్గ సూర్య సంపాదనలకు వలెనే దీనికిగూడ దేవతలు సహకరింపవలెను. (అర్కస్య సాతౌ, సూర్యస్య సాతౌ, స్వర్సాతౌ.)

[191-1]కాన నంగిరసు డగ్నిశక్తియే గాక బృహస్పతిశక్తిగూడ నగును. పెక్కుచోట్ల బృహస్పతి నాంగిరసుడని పేర్కొనిరి. ఉదాహరణమున కొక ఋక్కులో (6-73-1) "యో అద్రిభిత్ ప్రథమజా ఋతావా బృహస్పతి రాంగిరసో హవిష్మన్" అనగా "అద్రిని బద్దలుగొట్టు (పణుల గుహను భేదించు) బృహస్పతి సత్యవంతుడు, ప్రథమజు, డాంగిరసుడు, హవిష్మంతు"డనియు, మఱొక ఋక్కులో (10-47-6) మఱింత సాభిప్రాయముగా "ప్రసప్తగుమ్ ఋతధీతిమ్ సుమేధామ్ । బృహస్పతి మ్మతిరచ్ఛా జిగాతి, య ఆంగిరసో నమసా ఉపసద్యః" అనగా "నమస్క

రించుచు సమీపింపదగిన యాంగిరసుడు సప్తకిరణములతో ప్రకాశించుచు సత్యభావుకుడును. సుమేధస్సుగలవాడు నగు బృహస్పతియందు బుద్ధి ప్రసరించుచున్న" దనియు బృహస్పతి నాంగిరసు డని చెప్పిరి. వేఱొక ఋక్కులో గావోదకముల విముక్తి సందర్భమున గూడ బృహస్పతి నాంగిరసుడని సంబోధించిరి.

[2-23-18] "తవ శ్రియే వ్యజిహీత పర్వతో గవాం గోత్ర
ముదసృజో యదంగిరః ।
ఇంద్రేణ యుజా తమసా పరివృతం బృహస్పతే
నిరపామౌబ్జో అర్ణవం" ॥

ఓ బృహస్పతీ! నీ శ్రేయస్సుకొరకు పర్వతము బ్రద్దలైనది, అప్పుడు నీవు గోవ్రజము నూర్ధ్వముగా విముక్తి గావించితివి, ఇంద్రునితో కలిసి నీవు తమోవృతమైన యుదక ప్రవాహమును బహిర్గతము చేసితివి." ఈ సందర్భమున వృత్రగాథ విషయమగు యుదకముల విమోచనమునకును పణ్యంగిరసుల గాథ విషయమగు గోవుల విముక్తి (192) కినిగల సన్నిహిత సంబంధము గమనింప దగును. వృత్ర పణి లిపువురును తమశ్శక్తు లనువిషయముగూడ దీనివలన విదితమగుచున్నది. గోవులు సత్యముయొక్క వెలుగు; సూర్యునియొక్క సత్యతేజములు; "సత్యం తత్ ... సూర్యం"; కొన్నిచోట్ల వృత్రుని యొక్క తమోవృతినుండి విముక్తిగావింపబడిన యుదకములు "సత్యవాహినులు"గా పేర్కొనబడినవి. "ఋతస్య ధారాః" మఱికొన్నిచోట్ల వీనినే "స్వర్వతీ రాపః" అనగా స్వర్గోదకములనియు, లేదా యుజ్జ్వల సూర్యలోక జలములనియు పేర్కొనిరి.

[192-1] అందువలన నంగిరసుడు ప్రధానముగా కవిక్రతువైన యగ్నియొక్క శక్తులలో నొకడని తెలియుచున్నది. అతడు విజ్ఞానముతోను తేజస్సుతోను పనులను సాధించును. వామదేవుడు 4-1-1ఋక్కులో చెప్పినట్లిహలోకమునం దీ మహత్కార్యమును (అరతిని) సాధించగలందులకుమర్త్యులలోనమర్త్యుడుగా దేవతలుప్రతిష్ఠించిన ప్రబలశక్తియు,

నీ యాత్రకు నేతగా యజ్ఞమునకు పురోహితుడుగాను భూలోకమునందు పుట్టిన మహత్తర శక్తియు, నైన పవిత్రాగ్నిజ్వాలయే యీ యంగిరసుడు. రెండవ విషయము :- బృహస్పతి ఋతమతి. సప్తరశ్ములు గలవాడు. అతనియొక్క తేజఃకిరణము లేడు నతడు తలపోయు సత్యమును దాల్చియున్నవి. ('ఋతధీతిం') అతని సప్త ముఖములు సత్యమును వ్యక్తముగావించు వాక్కు నుచ్చరించును. ఈ బృహస్పతినిగూర్చి యొక సూక్తములో నిట్లు చెప్పబడియున్నది :

[4-50-] "బృహస్పతిః ప్రథమం జాయమానో
మహోజ్యోతిషః పరమే వ్యోమన్।
సప్తాస్య స్తువిజాతో రవేణ విసప్త రశ్మి
రధమత్తమాంసి ॥ 4

సుస్టుభా స ఋక్వతా గణేన వలం రురోజ
ఫలిగం రవేణ ।
బృహస్పతి ర్ముస్రియా హవ్యసూదః కనిక్రదద్వా
వశతీ రుదాజత్ ॥ 5

"పరమవ్యోమమునందు మహోజ్యోతిలోనుండి మొదటివాడుగా జననమొంది, బృహస్పతి బహురూపములుదాల్చి సప్తముఖుడై సప్త కిరణములుగలిగి తన రవముతో తమస్సును పోగొట్టెను. అతడు ఋగ్విదులును, స్తుతియుతులు నైన తన గణములతో (దేవతలను ప్రతిష్ఠించు దివ్య సూక్త గానములతో) తన రవమువలన వలుని ముక్కలుచేసెను." అందువలన నాబృహస్పతి ప్రభావమే యంగిరసుడు, కాకున్న బృహస్పతి శక్తిని పొందినవాడైన కావచ్చును. పైనుదహరించిన ఋక్కులలో పేర్కొనబడిన- "సుష్టుభా ఋక్వతా గణేన"-బృహస్పతి గణములేయంగిరసులని స్పష్టముగా కనిపించుచున్నది. సత్యమంత్రములతో నా గొప్ప విజయమునకు తోడ్పడిన వారా యంగిరసులే గదా!

(192, 2) ఇంద్రుడుగూడ నొక యంగిరసుడైనట్లు, లేదా యంగిరస గుణవిశేషములను పొందినట్లు, వర్ణించిరి.

[1-100-4] "సో అంగిరోభి రంగిర స్తమోభూ ద్వృషా
వృషభిః సఖిభిః సఖాసన్ ।
ఋగ్మిభిరృగ్మీ గాతుభి ర్జ్యేష్ఠో మరుత్వా న్నో
భవ త్విన్ద్ర ఊతీ ॥

"వృషభములతో వృషభుడును (కిరణముల,నుదకములను 'గావః' 'ధేనవః' అను సంకేతనామములతో సూచించునప్పుడు, దానిననుసరించి వాని పుంభావమునకు, లేదా పురుషస్వరూపమునకు, 'నృ', వృషభము సంకేతమగుచున్నది.) సఖులతో (193) సఖుడును, ఋగ్మలతో ఋగ్మియును, యాత్రికులతో ('గాతుభిః' - బృహత్సత్యపథమున పయనించు నాత్మలతో) జ్యేష్ఠుడునగు నింద్రు డంగిరసులతో నంగిరస్తము డగునుగాక। ఇంద్రుడు మరుత్తులతో కలిసి మన ప్రవృద్ధికి తోడ్పడునుగాక।" ఈ ఋక్కులో ప్రయుక్తమైన విశేషణములన్నియు నంగిరసులకు వర్తించునవియే. ఇంద్రు డంగిరసప్రాప్తికై యవశ్యముగా నీ గుణములనన్నిటి (లేదా ప్రవృత్తుల) నావాహనము చేసికొనును. అటులనే మఱొక ఋక్కులోగూడ చెప్పబడినది:

[3-31-7] "అగచ్ఛదు విప్రతమః సఖీయన్నసూదయత్సుకృతే
గర్భమద్రిః।
ససానమర్యో యువాభిర్మఖస్యన్నథా భవదంగిరాః
సద్యో అర్చన్॥"

"ఉత్కృష్ట భాసుర విజ్ఞానముగలవాడు ('విప్రతమః'-6-11-3 వ ఋక్కులోని "వేపిష్ఠో అంగిరసాం విప్రః" అను వాక్యము ననుసరించును) సఖుడై ('సఖ్యాం'-మహా సమరమం దంగిరసులు సహకరించు సహయోధులు) వెళ్ళెను. ('అగచ్ఛత్'-సరమ కనిపెట్టిన సుపథమును

బట్టి - ఈ వాక్యమును 'గాతుభిః' అను వాక్యముతో పోల్చవచ్చును.); సుకృతున కద్రి తనలో గర్భితమై యున్న ఘన ఫలములను వేగిరముగా ప్రసాదించెను. యువకులతో పుంస్త్వబలముగలిగి ('మర్యోయువభిః' - యౌవన మక్షయనిర్జర శక్తినిగూఢ సూచించుచున్నది) యతడు సమృద్ధ సంపదలను కాంక్షించి పొందెను ('ససానమఖస్యన్'); కాన, వెంటనే సూక్తార్చనము వలన నత డంగిరసుడాయెను." అంగిరసధర్మముల నన్నిటిని నిర్వహించువాడుగా వృద్ధిచెందిన యీ యింద్రుడు స్వర్గాధిపతి, విస్తృత సత్యలోకమునకు, లేదా సూర్యలోకమునకు ప్రభువు. తమస్సూనులతో యుద్ధముసాగించుటకు, మహాప్రస్థానమునకు తోడ్పడుటకును సూర్య విజ్ఞానదృగ్గోచరశక్తిద్వయమగు ('సూర్యస్యకేతూ') 'హరీ' యని పేర్కొనబడిన యుజ్జ్వలాశ్వములతో మన కడకేతెంచు వాడీ యింద్రుడే యను విషయము గమనార్హము. వేద రహస్యార్థమును గుఱించి మన నిరూపణములు నిజమైన యెడల, మానవాంతరంగమం దుద్భవించి యిహ మందు మంత్రసోమములచే వృద్ధిపొంది తన సహజ దివ్యత్వ సంపూర్ణ తకు పరిణతినొందు పరమ ధీశక్తియే యీ యింద్రుడని తెలియగలదు. (ఈ (1) 'ఇంద్ర' శబ్దోత్పత్తినిబట్టి దీని యర్థము 'ప్రబలుడు, పరాక్రమ వంతుడైన ప్రభువ"ని చెప్పవచ్చును, లేదా బహుశః "భాసురప్రభువ"ని కావచ్చును.) ఈ ధీశక్తి పెరుగుదల తేజస్సంపాదనా ప్రవృద్ధివలన మఱింత యెక్కువగా సాగి, చివర నది 'సూర్యచక్షువు'తో చూచునట్టి భాసురగోగణము లన్నిటికిని ప్రభువుగాను, సకల విజ్ఞాన ప్రతిభల కధిపతి గాను, దివ్యశేముషిగాను సాక్షాత్కరించును.

[194-1] ఇంద్రు డంగిరసుడుగా వృద్ధినొందునెడ నతడు మరుత్వం తుడుగూడ నగుచున్నాడు. అనగా నింద్రుడు మరుత్తులను పొందినవాడో లేదా మరుత్తులు సహచరులుగా గలవాడో యగును. మరుత్తులు విద్యు త్స్ఫురిభంజనముల కధిదేవతలు, నుగ్ర తేజస్కులు, ప్రచండ వాయుశక్తి,

---

(1). ఇందు = చంద్రుడు; ఇన = యశస్విన్ = సూర్యుడు; ఇంధ్ = రగులు

యనిలప్రభావము, ప్రాణవీర్యము. సత్త్వ చైతన్య సామర్థ్యము, కవిక్రతు వగు నగ్నిదేవుని ప్రతిభాశక్తులు వీరిలో నైక్యమై మూర్తీభవించును. అందువలన నీ మరుత్తులు విజ్ఞానముతో కార్యమును నిర్వహించు కవు లగుదురు. ('కవయో విద్మనా అపసః') తమ దివ్య ప్రాణ చేతనా శక్తిప్రభావమువలనను, దివ్యవిద్యుత్ప్రీతిభవలనను. స్థిర ప్రతిష్ఠితార్థము లను పరివర్తనముగావించి, తిమిరోద్భవులకు సుస్థావరములైన కృత్రిమ నిరోధములను ('కృత్రిమాని రోధాంసి') ధ్వంసముచేసి వృత్రదస్యులను జయించుట కింద్రునికి తోడ్పడు యుద్ధవీరులగుచున్నారు. వేదరహ స్యార్థములో మానవచైతన్యము సత్యానందామృతత్వముగా ప్రవృద్ధియగు టకు చేయు ప్రయత్నమందు. ధీశక్తియొనర్చు కృషికి తమ యూర్జస్వల ప్రతిభలతో సహకరించునట్టి ప్రాణచైతన్య శక్తులే యీ మరుత్తులని చెప్ప వచ్చును. ఏదెట్లయినను నొక ఋక్కులో నీమరుత్తులుగూడ నంగిరస త్వముతో పనిచేయుదురని వివరింపబడినది:

[6-49-11] "ఆ యువానః కవయో యజ్ఞియాసో మరుతో
గంతగృణతో వరస్యాం।
అచిత్రంచిద్ధిజిన్వథా వృధన్త ఇత్థా నక్షన్తోనరో
అంగిరస్వత్ ॥

"ఓ తరుణులారా! కవులారా! యజ్ఞశక్తులారా! మరుత్తులారా! ఊర్ధ్వతలమునుగూర్చి మంత్రము నుచ్చరించుచు రండు. (ఇచ్చట 'వర స్యాం' అను వాక్యమున కర్థము బహుశః 6-6-4 వ ఋక్కులో చెప్పిన "అధిసానుపృశ్నేః"- అనగా, 'నపేక్షణీయమైన భూతలము, లేదా యద్రి సానువు కావచ్చును) అంగిరసుని వలె వృద్ధియగుచు సుపథమునందు నడుచుచున్న ('గాతు') శక్తులు నిస్తేజములైన దానికి గూడ ('అచిత్రం' అనగా 'నుషస్సుయొక్క చిత్ర దీప్తిని పొందని' దని యర్థము చెప్ప వచ్చును.) ఆనందమును ప్రసాదించును". ఈ ఘట్టమందు నిత్య యౌవనము, మంత్రగ్రహణోచ్చారణము, ఋషిపదము, యజ్ఞ కార్యనిర్వ

హాణము, సుపథగమనము, (ఈ గమనము బృహత్తేజోమయానందసత్య లోకమునకే యను విషయము ముప్పందు నిరూపితమగును) అగ్నిప్రతిభ, ('అగ్నేయవిష్ఠ') మున్నగు నంగిరస కార్యలక్షణములు పేర్కొనబడినవి. (1). ఇంతేగాక మఱొక ఋక్కులో(10-78-5) "విశ్వరూపా అంగిరసో నసామభిః". అనగా "నంగిరసులు వారి సామగానము వలన విశ్వరూపములను ధరింతుర"ని గూడ వివరించిరి.

[195-1] ఈ యోగ గమనమంతయు నుషస్సు ప్రాదుర్భూతమగుట వలననే సాధ్యమగు చున్నది. ఉషస్సునుగూడ నంగిరస్తమా యని మాత్రమే గాక నింద్రతమా యనియు వర్ణించిరి. అంగిరసప్రభావము నగ్నిప్రతిభయు. నింద్రునియశనిలో నుషఃకిరణములలోనుగూడ ప్రత్యక్షమగు చున్నవి. అంగిరస ప్రభావమునకు సంబంధించినంతవఱకీ యంశ నిరూపణమునకు రెండు ఘట్టముల నుదహరింతును: మొదటిది;

[7-79-] "వ్యుజ్ఞా తే దివో అంతేష్వక్తూన్విశోనయుక్తా ఉషసో యతన్తే।
సంతే గావస్తమ ఆవర్తయంతి జ్యోతిర్యచ్ఛన్తి సవితేవబాహూ॥ 2
అభూదుషా ఇంద్రతమా మఘోన్యజీజనత్సువితాయ శ్రవాంసి।
విదివో దేవీ దుహితాదధాత్యంగిరస్తమా సుకృతే వసూని॥3

(1). అయిన నీ ఘట్టమును వివరించునప్పుడు సాయణు డంగిరశ్శబ్దమునకు, 'అఙ్' గమించు ధాతువును బట్టి యుద్గమించు కిరణములని ('గమనశీలారశ్మయః) లేదా యంగిరస ఋషులని యర్థము చెప్పుటకు గూడ సాహసించిన విషయము గమనార్హము. ఆ మహాపండితుడు తన ప్రజ్ఞకు తోచిన యిట్టి యూహలనే మఱింత ధైర్యముతోననుక్రమించి యుండెనేని హేతువాదానుసారముగనే యీ నూతన సిద్ధాంతముల ప్రధానాంశములను పూర్వాస్వాదనము గావించియుండును.

"స్వర్గాంతములందుషస్సులు తమ కిరణములను ప్రకాశింపజేయు చున్నవి. కార్యనిర్వహణమునందు నిమగ్నులైన మానవులలాగున శ్రమించుచున్నవి. నీ కిరణములు తిమిరమును పారద్రోలు చున్నవి. సూర్యుడు తమ చేతులను రెండింటిని చాచెనేమో యన్నట్లు వారు తమ వెలుగును విస్తరింపజేయుదురు. ఉషస్సేంద్రతమయై. (ప్రామన్నవించి), యనగా నుషస్సింద్రుని ప్రతిభతోనిండినదై, సమృద్ధసంపదగలిగి మన శుభగమనము కొఱకు (లేదా, మనయానందాపవర్గములకై) విజ్ఞాన ప్రచోదనములను ప్రాదుర్భూతము గావించెను; దివోమహితయగు నాదేవి యంగిరస్తమయై (అంగిరసత్వముతోనిండినదై) సుకృతికి శుభసంపదలను కటాక్షించును." ఉషసునందు సమృద్ధముగనుండు సంపద సత్యప్రభావము, తేజోవిభములే. ఇంద్రశక్తిసమన్వితయై, దివ్యభాసురధీశక్తిగలిగి ఆమె మనల నానందమునకు కొంపోవును; అంగిరస ప్రతిభయగు భాసురజ్యోతి యామెలో నిండి యుండుటవలన నీ ఘనకార్యమును సక్రమముగా నిర్వహించువారి కామె తన సంపదలను సమీకరించి ప్రసాదించును. యాశేముషియొక్క దివ్యప్రచోదనములను ('శ్రవాంసి') ప్రసాదించును. తన్మూలమున వారు సుపథగాము లగుదురు. "ఇత్థా నక్షంతో అంగిరస్వత్." (6-49-1.)

[195-2] రెండవ యుదాహరణము సప్తమ మండలములో నొక ఋచము:

[7-75] "వ్యుషా ఆవో దివిజా ఋతేనా విష్కృణ్వానా మహిమాన మాగాత్ ।
అప ద్రుహ స్తమ ఆవరజుష్ట మంగిర స్తమా పథ్యా అజీగః ॥ 1

మహే నో అద్య సువితాయ బోధ్యుషో మహే సౌభగాయ ప్రయన్ధి ।

చిత్రం రయిం యశసం దేహ్యస్మే దేవి మర్త్యేషు
మానుషి శ్రవస్యుమ్ ॥ 2

ఏతే త్యే భానవో దర్శతాయాశ్చిత్రా ఉషసో అమృ
తాస ఆగుః ।

జనయన్తో దైవ్యాని వ్రతాన్యాపృణన్తో అన్తరిక్షా
వ్యస్థుః ॥ 3

"దివిజయైన యుషస్సు (తిమిరముయొక్క ముసుగును) ఋతముతో నావిష్కరించెను; మహిమను ప్రత్యక్షము గావించుచు వచ్చును. ఆవరించి యున్న హానికరమైన తమస్సు, నప్రియములను, పారద్రోలెను; ఆమె యంగిరస్తమయై సుపథములను (మహాప్రస్థానములను) గోచరము గావించును. ఓ యషోదేవీ! నేడు మాకు (196) మహానందము నుద్దేశించి పయనించుటకు ప్రబోధయిత్రి వగుము; మర్త్యులమైన మాయందు ప్రచోదిత సమృద్ధ విజ్ఞాన విచిత్ర యశోవిభవమును దృఢము గావింపుము. ('శ్రవస్యుం' - 'చిత్రం'); అమృత రూపములుగను, విచిత్ర ప్రభావములతోను, వచ్చినట్టియివి ప్రత్యక్షమైన యుషస్సుయొక్క ప్రతిభలు; దివ్య వ్రతములను పుట్టించుచు నంతరిక్షమందలి వానిని నింపివైచుచు నవి సర్వగాములై వ్యాపించును." ('జనయంతో దివ్యాని వ్రతాని', 'అపృణంతో అంతరిక్షా వ్యస్థుః') మఱల నీ సూక్తమందు గూడ నంగిరస ప్రతిభ మహాప్రస్థానముతో, తిమిరోత్సరణము వలన నుషః కిరణాగమనమువలన నాప్రయాణమునకు సుపథ ప్రదర్శనముతో, సమీకృతమైయున్నది; మానవులకు దుశ్శక్తులు కలిగించు నప్రియములకు, దోషములకు, హానులకు ప్రతిమూర్తులు పణులు:('ద్రుహః' అనగాహాను, లప్రియములు, దోషములు, లేదా యప్రియములను, దోషములను, హానులను కలిగించువారు.) తమస్సు వారినివాసమైన గుహ;మనము తేజశ్శక్తి విజ్ఞానసంపదల ప్రవృద్ధివలన దివ్యాపవర్గము నమృతానంద స్థితిని గూర్చి పురోగమించుటయే యీ మహా ప్రయాణము; మానవాత్మయందు దివ్య

సంచలనములను (ప్రవర్తనలను) పుట్టించి పృథివీవ్యోమముల మధ్య నున్న యంతరిక్షముయొక్క గమనములను (అనగా, మానవుని యన్నమయ మనోమయ లోకములకు మధ్య సంయోగ శృంఖలముగా వాయువుయొక్క యధిష్ఠానమందున్న యూర్జస్వల ప్రాణతలము యొక్క ప్రవర్తనలను) వానితో (అనగా నా దివ్య సంచలనములతో) నింపివైచునట్టివే యీ యంగిరశ్శక్తులు. అవి నిగూఢ దివ్య వర్తనముల నవిచ్ఛిన్నముగా సమర్థించుట వలన వృద్ధిచెంది ఋతమును పోషించును. ('అమర్ధంతో దైవ్యా వ్రతాని') ఆ దివ్యోషస్సు, సాక్షాత్కరించి ప్రత్యక్షమైన యా దేవి, తన శుభ సంపదలను మర్త్య ప్రకృతిలో నింపుచు నచ్చటనే దివ్యమానుషత్వములతో నేకమై యుండునట్లు రాబట్టుటయే యా యంగిరశ్శక్తుల ధర్మము. "దేవీ మర్తేషు మానుషి," అనగా మర్త్యులలో మానుషత్వమును ధరించు దేవియని యర్థము.

—///—

సప్తముఖభావన, స్వర్, దశగ్వులు

[197-1] సూక్త వచనములను బట్టి యంగిరసుల వైఖరి రెండు రకములుగ నున్నట్లు కన్పించుచున్నది. వానిలో నొకటి వేద బాహ్యార్థ స్వరూపమునకు చెందినది; అది వేదమందలి గవాశ్వసోమాగ్నిసూర్యోషస్సూక్తముల ప్రకృతిరూపకల్పలనన్నిటిని జోడించి సమీకృతముగావించును. రెండవది యీ యాలంకారిక కల్పనలనుండి వేదముయొక్క యంతరార్థమును విడమఱచును. అంగిరసులు జ్వాలనసంభూతు. లుషఃకాంతులు, సోమరసప్రదాతాస్వాదకులు, సూక్తోద్గాతలు, నిత్యయౌవనులు, తమఃపుత్రులనుండి మానవులకొఱకు సర్వసంపదలను సూర్యగవాశ్వములను బలాత్కారముగా జయించు శూరులు. ఇంతేకాదు. వారు సత్యద్రష్టలు, సత్యమంత్రమును తెలిసికొని యుచ్చరించువారు. వేదమందు సత్యంఋతంబృహత్తనియు, నా యంగిరసులను పుట్టించిన జ్వాలయొక్క స్వనివాసమనియు, వర్ణింపబడిన విస్తృత మహదానందామృతతేజోలోకము నా సత్యప్రభావముతో జయించి మనకు ప్రసాదించు మహనీయులా యంగిరసులు. కాని, యీ ద్వంద్వరూపములు, భౌతికరూపకల్పనలు మానసికతత్త్వార్థనిర్దేశములు, నొకదానినుండి మఱొకదానిని విడదీయుటకు వీలుకానట్లు గాఢసన్నిహితములుగా సంఘటితములై యున్నవి. అందువలన సర్వసామాన్య వివేచనమునకుగూడ సత్యఋతములయొక్క స్వనివాసమైనా యగ్నిజ్వాల యా ఋతసత్యజ్వాలయే యని కన్పడును. సత్యముచేతను, సత్యమంత్రముచేతను విజితమగు నీ వెలుగు కేవలము భౌతికకాంతి కాదనియు, సత్యపథమందు నరమ సూచించునట్టి గోవులు కేవలలౌకిక పశుగణములు కావనియు, నా వైదికాశ్వము లార్యజాతిజనులు దాడిజేసి జయించి ద్రావిడజాతిజనులయొద్దనుండి బలాత్కారముగా సంపాదించుకొనిన గుఱ్ఱములు కాదనిమాత్రమేగాక యాగవాశ్వములు లౌకికోషః

కాంతులును దాని జవన కిరణములనుగూడ (1-8) కావనియు. వృత్ర పణుల రక్షణలో నున్న తిమిరము కేవలము భౌతీయ నిశీథముగాని. యుత్తరధ్రువప్రాంతీయాంధకారముగాని కాదనియు. రూఢియైనది ఈ కాల్పనిక ప్రతిరూపముల వాస్తవికార్థమును విడమఱచి యీ భాసుర దేవగణములయొక్క, దివ్యతేజోమయ విప్రులయొక్క, సత్యాధిదేవతను తెలిసికొనుటకు వీలుగా సహేతుక ప్రతిపాదనను సాహసించి నిరూపించితిని.

[198-1] పదంపడి యంగిరసఋషు లొక్కపెట్టున దివ్యమానుష విప్రులుగ నుందురు. వేదమందే యేకపూర్వరూపద్వైవిధ్య మంగిరసులకు మాత్రము ప్రత్యేకమైనది యసాధరణమైనదియుగాదు. వేదమందంతట దేవతలందఱిట్టి కృషి ద్వైవిధ్యమును ప్రదర్శించువారే. పూర్వ దివ్యాత్మస్థితి గలవారైనను మానవులలో మహాప్రస్థానమగు స్వర్గారోహణమును గూర్చి ప్రవృద్ధిచెందునెడ మర్త్యతలమందు వారి కృషి మానుషమేయగును. (7-75-2)వ ఋక్కులో నుషోధర్మమును "దేవీమర్తేషు మానుషి" (అనగా, మర్త్యులలో మానుషియైన దేవి) అని వివరించుట వలన నీ విషయ మత్యంత హృదయంగమముగా సూచింపబడినది. కాని, సాంప్రదాయికముగా నంగిరసఋషులు మానుష పితరులుగాను. సుపథమును గమ్యమును కనుగొనిన వారుగాను నిర్దేశింపబడుటచే, వారి విషయమం దీ ద్వంద్వ రూపకల్పన మఱింత క్లిష్టముగా కన్పట్టుచున్నది. వైదిక సంకేతములనుగుఱించి మనము గావించిన సిద్ధాంతము మీద నీ సంకీర్ణత యొక్క ప్రభావమును పరిశీలింతము.

[198-2] సాధారణముగా నంగిరసు లేడుగురని చెప్పుదురు. సప్త విప్రులని పురాణములలో పేర్కొనిరి. (వీరి పేర్లు మాత్రము వేద పురాణములందు వేర్వేఱుగా కాన వచ్చును.) భారతీయ జ్యోతిషములో ఖగోళమందేడు నక్షత్రముల సమూహ మొకటి వీరి కంకితమై సప్తర్షిమండల మని పేర్కొనబడినది, కాని వేదమం దీ యంగిరసులను నవగ్వులని దశగ్వులనియు వర్ణించిరి. 6-22-2 వ ఋక్కులో "పూర్వే పితరో

నవగ్వాః సప్తవిప్రాసః", అనగా "పూర్వ పితరులు సప్త విప్రులు నవగ్వులైనవారు"ని చెప్పినప్పటికిని మఱొక ఋక్కులు నవగ్వులని దశగ్వులని వేర్వేఱు వర్గములను పేర్కొనిరి. — (3-39-5) "సఖా హయత్ర సఖిభిర్నవగ్వైరభిజ్ఞ్వా సత్వభిర్గా అనుగ్మన్, సత్యంతదింద్రో దశభిర్దశగ్వైః సూర్యం వివేద తమసి క్షియంతమ్" — (199) "ఇంద్రుడు తన సఖులైన నవగ్వులకు సఖుడై గోవుః ననుగమించి పదుగురైన దశగ్వులవలన తమస్సులో లీనమైయున్న సూర్యుని సత్యమును తెలిసి కొానెను." (ఇచ్చట దశగ్వులు పదుగురని స్పష్టముగా చెప్పబడినది; నవగ్వులు తొమ్మిదిమంది యని స్పష్టముగా చెప్పకపోయినను గ్రహింప వలసియున్నది.) వేఱొక సందర్భమున (4-51-4) వ ఋక్కులో నంగిరసుల నందఱిని కలిపి సప్తముఖులని, సప్తరశ్ములుగలవారని దశకిరణములు గలవారని వర్ణించిరి. ("నవగ్వే అంగిరే దశగ్వేసప్తాస్యే") (10-108-8) వ ఋక్కులో 'అయాస్య' యను ఋషి నీ నవగ్వాంగిరసులతో కలిపిరి. (అయాస్యో అంగిరసో నవగ్వాః). (10-67-1) వ ఋక్కులో మన పితరుడైన యీ యయాస్యుడు ఋతప్రజాతమైన సప్తాస్యభావనను తెలిసికొని నింద్రసూక్తగానము చేసినవాడని చెప్పిరి. నవగ్వు లేడుగురైన యెడల నయాస్యు డెనిమిదవ ఋషిగాను, నవగ్వులు తొమ్మండుగురైన యెడల నయాస్యుడు పదవఋషిగాను పరిగణింప వలెను.

[10-67-1] ఇమాం ధియం సప్తశీర్ష్ణీం పితాన

ఋతప్రజాతాం బృహతీ మవిందత్।

తురీయం స్విజ్జనయద్విశ్వజన్యో ఽయాస్య

ఉక్థ మింద్రాయ శంసన్॥

[199-1] అంగిరస ఋషులలో రెండువర్గములవారున్నారని వైదిక సంప్రదాయము. నవగ్వులు నవమాసములు యజ్ఞము చేసినవారనియు, దశగ్వులయజ్ఞము పదినెలలు కొనసాగినదనియు చెప్పుదురు. దీనినిబట్టి

నవగ్వులు తొమ్మిది గోవులవారనియు దశగ్వులు పదిగోవులవారనియు చెప్పవలసి వచ్చును. (యజ్ఞ కాలమానములో నొక మాసమనగా ముప్పది యుషస్సులు; ఈ ముప్పది యుషస్సులను కలిపి యొక గోవని చెప్పుదురు). కాని, ఈ సాంప్రదాయిక నిర్వచనమునకు పూర్తి వ్యతిరిక్త ఘట్ట మొకటి కొట్టవచ్చినట్లు ఋగ్వేదమునందు కనిపించును. ఆ ఋక్కులో దశమాసములు యజ్ఞమును కొనసాగించి సూక్తములను గానము చేసిన వారిని దశగ్వులనక నవగ్వులుగనే పేర్కొనిరి: ఆ ఘట్టము నుదహరించి పరిశీలింతము:

[5-45-7] "అనూనోదత్ర హస్తయతో అద్రిరార్చన్యేన దశ
మాసో నవగ్వాః।
ఋతం యతీ సరమా గా అవింద ద్విశ్వాని సత్యాం
గిరాశ్చకార॥

"హస్తప్రేరితమై యిచ్చట నద్రి యరచెను (లేదా చలించెను); అందుచే (దానినిబట్టి) నవగ్వులు దశమాసములు సూక్తమును గానము చేసిరి; ఋతమువై పుడగమించిన సరమ గోవులను కనుగొనెను; అంగిరసులు విశ్వమంతటిని సత్యము గావించిరి." పదునొకండవ ఋక్కులో మరల నీ విషయమునే పునరావృత్తము గావించిరి.

[5-45-11] "ధియంవో అప్సుదధిషే స్వర్షాం యయాతర న్దశ
మాసో నవగ్వాః।
అయాధియాస్యామ దేవగోపా అయాధియా
తుతుర్యామాత్యంహః॥

[200] "స్వర్గమును జయించి స్వాధీనము చేసికొనగల ప్రజ్ఞను నీ కొఱకు నే నుదకములలో (సప్తస్రోతస్వినులలో) పరిగ్రహింతును"

(1). ఇచ్చట పేర్కొనబడినది గూడ నయాస్యుడు కనిపెట్టిన సత్య జనిత సప్తముఖప్రజ్ఞ (భావన). "దీనిని బట్టియే నవగ్వులు పదిమాసములు గడిపిరి; ఈ ప్రజ్ఞవలన మా పాపములు తరించునుగాక!" ఈ ఋక్కులింత స్పష్టముగా నున్నప్పటికిని సాయణుడు 5-45-7 వ ఋక్కులో నున్న 'దశమాసో' యను వాక్యమును దశగ్వులకు విశేషణముగా చేకొని వారు 'దశమాసీయుల"ని యర్థము చెప్పుటకు విఫల ప్రయత్నము గావించెను. అయిన నీ దుష్కట నిర్వచనమును పాక్షికముగానే ప్రతిపాదించి 11 వ ఋక్కులో దానిని విడనాడెను.

[200-1] ఈ సూక్తప్రోక్తయైన ఋషి సంప్రదాయమును విస్మరించి దశగ్వ నవగ్వ శబ్దములను వ్యత్యస్తము గావించెనని చెప్పుటకు వీలులేదు. నవగ్వ దశగ్వాంగిరసులు రెండు వేర్వేఱు వర్గములకు చెందిన వారుగా వైదిక ఋషులభిప్రాయపడిరను వ్యాఖ్యాత యపోహమువలననే యీ యిబ్బంది యేర్పడినది. వాస్తవముగా నవగ్వ దశగ్వము లంగిరసత్వమునకు చెందిన రెండు ప్రతిభలే యగును. అట్టియెడ బహుశః నవగ్వ ప్రతిభను పొందినవారే తమ నవ మాసాధ్వరమును పదినెలలకు పొడిగించి దశగ్వప్రతిభను పొందుదురు. సూక్తములోని "దశమాసో అతరన్" అను వాక్యమువలన యజ్ఞకార్యమును సంపూర్ణముగా దశమాసపర్యంతము నడిపించుట కేదోయొక యభ్యంతరమువాటిల్లినట్లు కనిపించుచున్నది. ఈ యభ్యంతర కాలమందే తిమిరసూనులు యజ్ఞమును నిరోధించగల

---

(1). సాయణుడు దీనికి "నీళ్ళనగా వర్షమ"ని చెప్పి "వర్షము కొఱకు నేను సూక్తముల నుచ్చరింతున"ని యర్థము చెప్పెను. కాని, యా శబ్దము సప్తమీ (అధికరణము) బహువచనములో నున్నది; 'దధిషే' యను క్రియకర్థము 'నే నుంచుదును, ధరింతును,' లేదా మానసికతత్త్వార్థానుసారము 'స్మరింతును, హృద్గతము గావింతును, ధ్యానింతును;' 'ధిషణా' వాక్యము 'ధీ' శబ్దములాగుననే 'భావన, ప్రజ్ఞ' యను నర్థముల నిచ్చును; అందువలన 'ధియం దధిషే' యను వాక్యమునకు "నేనా మంత్రమును, భావనను, లేదా ప్రజ్ఞను స్మరింతును, లేదా ధ్యానము చేయుదుననియే యర్థము సమంజసముగనున్నది.

రేమో ! ఏలనన సూర్యలోకమగు స్వర్గమును జయించు నీ సప్తముఖ ప్రజ్ఞ దృఢముగ ప్రతిష్ఠితమైనప్పుడే ఋషులు తమ యజ్ఞమును దశమాసములు కొనసాగించ గలరని ప్రకటితమై యున్నది. అయిన నీ ప్రజ్ఞ (భావన) కన్పడుటతోనే వారికి దేవతల రక్షణ సునిశ్చితమగును; పాపాభియోగమంతరించును; వృత్రపణులు (201) కలిగించు హానులు తొలగి పోవును. నవగ్వులసఖుడగు నయాస్యుడు కనిపెట్టిన ఋతప్రజాత సప్తాస్య భావనయే యీ స్వర్విజయమును సాధించు ప్రజ్ఞ యనుట కెట్టి సందేహమునులేదు. ఏలనన, నా ప్రజ్ఞతోనే యయాస్యుడు సూర్యలోకమందలి పుట్టువుల నన్నిటిని పరివేష్టించి విశ్వాత్మయై దానివలన లోకచతుర్థమును లేదా చతుర్థలోకమునొకదానిని కనిపెట్టెను. ద్యావాపృథివ్యంతరిక్షములను నీ మూడు తలముల కతీతముగనున్న బృహల్లోక మనబడు విజ్ఞానమయ లోకమే యీ చతుర్థలోకము. "వృత్రుని సంహరించి రోదసీయుగ్మము నధిగమించి మానవులు సాధనవలన నిర్మించు. లేదా పొందునట్టి లోకము"ని ఘోర పుత్రుడగు కణ్వుడు వివరించిన లోకముగూడ నిదియే. కాన నీ చతుర్థ లోకమే స్వర్లోకమని చెప్పవచ్చును. అయాస్యుడు కనిపెట్టిన సప్తముఖ ప్రజ్ఞ యీతనిని విశ్వజన్యునిగా చేయగలిగినది; అనగా, బహుశః ఆ యయాస్యు డా ప్రజ్ఞవలననే సకల భువనములను లేదా యాత్మ యొక్క పుట్టువుల నన్నిటిని పొందగలిగెను, లేక యా భువనములనన్నిటి నాక్రమింపగలిగెను; కాదేని, యా యయాస్యుడు సర్వభూతములతో నైక్యమై విశ్వజన్యుడనిపించుకొనెను. ఇదియే దాని తాత్పర్యము. అట్టియెడ నా యయాస్యుడు ప్రత్యక్షముగావించిన, లేదా సృజించిన ('స్వర్') చతుర్థ లోకము వేఱేదియును కానేరదు. "తురీయం స్విజ్జనయ ద్విశ్వజన్యః" (10-67-1). నవగ్వఋషులు తమ యజ్ఞమును పది మాసములు గడుపుటకు వీలు కలిగించునట్టుదకములలో దృఢప్రతిష్ఠితము గావింపబడు నీ ప్రజ్ఞను 'స్వర్షా' యని గూడ పేర్కొనిరి; అనగా నిది స్వర్లోకమును సంపాదించునని దాని యర్థము. ఇచ్చట పేర్కొనిన యుదకములు సప్తస్రోతస్వినులే యను విషయముగూడ స్పష్టముగనే యున్నది. ఈ రెండు భావనలు నొకటే యనునదియు విదితమగుచున్నది. నవగ్వుల

నవసంఖ్యత్వమును దశసంఖ్యత్వమునకు పెంపొందించునది యయాస్యుని కలయిక యనియు, ఋషుల నవగ్వాయజ్ఞమును దశమాసములకు పొడిగించుటకు వీలు కలిగించునది యీ యయాస్యుని స్వర్విజయ సప్తముఖ ప్రజ్ఞయే యనియు దృఢమైనది. దీనిని శంకించుట కవకాశము లేదు. యజ్ఞమునకు పూనుకొనిన ఋషులు దశగ్వులగుట కిదియే మార్గము. ఈ సందర్భమునందే స్వఃప్రతిభను ('స్వర్ పురుష, స్వర్ణర') ప్రత్యక్షముగావించి వృద్ధి చేయునట్టి, యింద్రుని సోమరసప్రమోదము గూడ దశగ్వమై ప్రకాశము చెందినట్లు, వర్ణించి నను విషయము గూడ గమనింపదగియున్నది. ('దశగ్వాం వేపయంతమ్' (8-12-2)

[201-1] వెనుక నుదహరించిన (3-39-5) వఋక్కీ నిర్వచనమును పూర్తిగా దృఢపరచుచున్నది. ఏలనన, దానిలో నింద్రుడు నవగ్వుల సహాయముతో నపహృతగోవుల యభిజ్ఞానమును వెన్నాడు ననని చెప్పినప్పటికిని, పదిమంది దశగ్వుల సహకారముతోనే చివరకా గవాన్వేషణమును విజయవంతముగా (202) కొనసాగించి 'తత్సత్యము'ననగా తమశ్శాయియైపోయియుండిన సూర్యుని కనుగొనును. మఱొక విధముగా చెప్పవలెనన్న, నవగ్వులైన వారు యజ్ఞమును పదవ మాసముగూడ పొడిగించినపుడే, దశమ ఋషియైన యయాస్యుని సప్తముఖప్రజ్ఞవలన, ననగా నా నవగ్వులు (పదిమంది) దశగ్వులైనప్పుడే, వారికి సూర్యదర్శనమగును; మానవుడు స్వర్ద్రష్టయై భాసుర స్వర్లోకమును విజయవంతముగా పొంది సత్యాన్వితుడును, తదేక విశ్వేదేవసమాగతుడు నగును. ఈ స్వర్విజయమే యజ్ఞోద్దేశము, మహాప్రస్థానగమ్యము; అంగిరసులు సాధించిన మహోత్కృష్ట కార్య మిదియే.

(202-1) ఇట్లీ నవగ్వ దశగ్వాంగిరసుల గాథయంతయు నొక యంతరార్థ నిదర్శనమున కుపమానమను విషయము విదితమైనయెడ మాసముల సంకేతార్థమును కొంత విచారింతము. సంవత్సరము, మాసములును సంకేతములుగనే ప్రయోగింపబడినవి. (పురాణములలోగూడ క్షణములు, మాసములు, యుగములు గూడ సంకేతములుగా ప్రయుక్తమైన విష

యము. మానవ శరీరమునకు సంవత్సరము సంకేతమను విషయము గమనింపవలెను.) అపహృతసూర్యగోగణముల పునఃప్రాప్తి సంవత్సర పరిభ్రమణములో జరుగునట్లొక ఋక్కులో స్పష్టముగానున్నది:

[10-62-2] "య ఉదాజన్ పితరో గోమయం వస్వృతేనాభి
న్దన్ పరివత్సరే వలం।
దీర్ఘాయుత్వమంగిరసోవో అస్తుప్రతి గృభ్ణీతమానవం
సుమేధసః॥

ఈ ఋక్కులో 'ఋతేనాభిన్దన్ పరివత్సరేవలం' అనగా 'సంవత్సరము తిరిగెడిసరికి వారు సత్యముతో వలుని భేదించిర'ని స్పష్టముగా చెప్పబడినది. సాయణుడీ వాక్యమున 'కొక సంవత్సర కాలము నడిచిన యజ్ఞమువలన'నని యర్థము చెప్పెను. ఈ ఘట్ట ముత్తరధ్రువప్రాంతమార్యుల పూర్వ నివాసమను సిద్ధాంతమునకు ప్రబలమైన యాధారముగా కన్పించును: ఏలనన, సూర్యుడు ప్రతిదినముగాక సంవత్సరమునకొక పర్యాయ ముదయించునట్లు వర్ణించిరిగదా! కాని యీ విషయము ప్రస్తుతము మన చర్చకనవసరము. ఆ బాహ్యార్థ సిద్ధాంతముయొక్క నిజానిజములకు మన సిద్ధాంతము మీద నెట్టి ప్రభావమును లేదు. ఆ విచారము మన కిప్పు డప్రయోజకమే యగును. నిజముగా తొలుత నార్యులుత్తర ధ్రువప్రాంత వాసులే యనుకొన్నను, సాంవత్సరిక సూర్యదర్శనము నిరంతరోషస్సులు మున్నగు ప్రకృతి చిత్రము లానాటి ఋషుల హృదయములందు గాఢముగా నాటుకొని యున్నందుననే వారి యాధ్యాత్మిక సాధనలో నెదురొ్కను తిమిరము, దానిని విడగొట్టి భాసుర విజ్ఞా దీప్తిని సంపాదించుకొనుటకు వారి తీవ్రప్రయాస, తత్ఫలితముగా వారు పొందిన యాధ్యాత్మిక విజయ సంపదల కా ప్రకృతి జీవితానుభవములను సంకేతములుగా గ్రహింపగలిగిరని చెప్పనగును. అది యేమైనకానిండు; సంవత్సరము, మాసములు మున్నగు కాలమానములనుగూడ వేదమందు నిగూఢ సంకేతములుగానే వాడిరను విషయము పెక్కు ఘట్టముల వలన విశద

మగుచున్నది. వానిలో గృత్సమదప్రోక్తమైన బృహస్పతి సూక్తము నొక దాని నిచ్చట నుదహరింతుము.

[2-24-] "తద్దేవానాం దేవతమాయ కర్త్వమశ్రథ్నన్దృళ్హా వ్రదన్త వీళితా।
ఉద్గా ఆ జదభిన ద్బ్రహ్మణా పలమగూహత్తమో వ్యచక్షయత్స్వః॥ 3
అశ్మాస్యమవతం బ్రహ్మణస్పతిర్మధుధారమభియ మోజసా తృణత్।
తమేవవిశ్వేపపిరే స్వర్దృశో బహుసాకంసిసిచురుత్స ముద్రిణమ్॥ 4
సనాతాకాచిద్భువనాభవీత్వామాద్భిః శరద్భిర్దురో వరన్తవః।
అయతన్తాచరతో అన్యదన్యదిద్యాచకారవయునా బ్రహ్మణస్పతిః॥ 5
అభినక్షన్తో అభియే తమానశుర్నిధింపణీనాం పరమం గుహాహితం।
తేవిద్వాంసః ప్రతిచక్ష్యానృతా పునర్యత ఉఆయన్త దుదీయురావిశం॥ 6
ఋతావానః ప్రతిచక్ష్యానృతా పునరాత ఆతస్థుః కవయోమహస్పథః।
తేబాహుభ్యాంధమిత మగ్నిమశ్మని నకిఃషో అస్త్యరణోజహుర్హితమ్॥ 7

[202-2] ఈ సూక్తమందు బృహస్పతి గోవులను ముందునకు తరలించుచున్నట్లు, దివ్యమంత్రములతో (బ్రహ్మణా) వలుని భేదించునట్లు, స్వర్దర్శనముగావించునట్లు, వర్ణించెను. (203) (3 వ ఋక్కు). మధుధారలుగలిగి యద్రిముఖముతోనున్న నూతిని బలవంతముగా భేదించుట ప్రథమసిద్ధి (ఋక్కు 4) పరమమూలతత్త్వములగు సచ్చిదానందముల మూటిమీద నాధారపడిన పౌరాణిక కల్పనా సరణిలో సత్యతపోజ్ఞానలోకములని పేర్కొనబడిన పరమానందలోక త్రితయముయొక్క దివ్యాపవర్గమే యీ రాతిమూతగల మధుధార; వానికి మూలాధారము సత్యలోకము, పురాణేతిహాసములలో పేర్కొనిన మహర్లోకము, వేదమందలి స్వర్లోకము. (పురాణములలో,నుపనిషత్తులలోను స్వర్లోకమునకు, ద్యులోకమునకు భేదము కనిపంపదు. అందువలన సత్యలోకమును ప్రత్యేకించి నిర్దేశించుటకు నాల్గవ పేరు మఱొకటి యవసరమైనది. తైత్తిరీయోపనిషత్తులో మహాచమస్య ఋషి చతుర్థవ్యాహృతిగా కనిపెట్టినట్లు వివరింపబడిన మహర్లోకమే యిది; తక్కిన మూడు వ్యాహృతులు భూర్భువస్స్వర్లోకము లనగా, వేదమందలి పృథివ్యంతరిక్షద్యులోకములు. ఈ నాలుగు కలిసి చాతుర్మయ చతుర్థలోకమాయెను. వీనినే ఋగ్వేదములో నాలుగు పరమనిగూఢపదములనియు, నూర్ధ్వచతుస్స్రోతస్విపుల మూలమనియు వర్ణించిరి. కాని, కొన్ని సందర్భములం దీయూర్ధ్వలోకమును రెండుగా జేసి స్వర్గమును మూలముగాను, మయస్సు లేదా దివ్యాపవర్గమును శిఖరముగాను పేర్కొనిరి. అందు వలన నాత్మారోహణపథమందు మొత్తముగా నైదు తలములు లేక జననములు కన్పించుచున్నవి. తక్కినమూడధస్స్రోతస్వినులు సత్త్యమున కవర ప్రభావములు. ఇవి మూడధోతలములకు మూలభూతములు.

[203-1] స్వర్దర్శనము చేసిన వారందఱీ నిగూఢమధుధారలనాస్వాదించి దాని మధోత్సర్గ ప్రవాహమును బహుముఖ స్రోతస్వినులుగా ప్రవహింప జేయుదురు. ("తమేవవిశ్వేపపిరే స్వర్దృశోబహుసాకంసిసిచురుత్సముద్రిణం," ఋక్కు 4) ఈ బహుముఖ స్రోతస్వినులేక ముఖముగా ప్రవహించునవియే యింద్రుడు వృత్రసంహారానంతర మద్రితలము

నుండి క్రిందికి ప్రవహింపజేయు సప్తస్రోతస్వినులు. ఇవియే సత్య ధారలు ('ఋతస్యధారాః'.) మన సిద్ధాంతానుసారము సత్త్వ చేతనము సత్యాపవర్గమందు దివ్యప్రపూర్ణతను పొందు సరణిలో కనిపించు సప్త సాధనావ్యవస్థలివియే. అందు కొఱకే (204) సప్తముఖప్రజ్ఞను, అనగా సప్తముఖములు లేక సప్తప్రభావములుగల దివ్యస్థితి వివేకమును, బృహస్పతియొక్క సప్తరశ్మియుత విజ్ఞానమును, ('సప్తగుమ్') ఉదకముల యందు (అనగా సప్తస్రోతస్వినులయందు) దృఢస్థము గావింపవలెను; (లేదా వివేకమందు సుస్థిరముగావింపవలెను); అనగా దివ్యచైతన్యము యొక్క సప్తస్వరూపములు (సప్తస్రోతస్వినులు) దివ్యసత్త్వముయొక్క సప్తగమనములందు (లేదా రూపములందు) ప్రతిష్ఠితము గావింప వలెను. ('ధియంవో అప్సుదధిషేస్వర్షాం') (దాని యర్థము- 'నేను స్వర్విజయము గావించు ప్రజ్ఞ నుదకములయందు దృఢపరతును'.)

[204-1] స్వర్ద్రష్టనుల చక్షువులకు స్వర్గము గోచరమగుట. వారు దివ్యోదకములను ప్రవహింపజేయుట. నూతిలోని మధుధారల నాస్వాదించుట. మానవుని కపూర్వలోకములను ప్రత్యక్షముగావించుట. యను విషయములు తదనంతరము 2-24-5 వ ఋక్కులో విశదీకరింప బడినది. "సనాతనమైన కొన్నిభువనము లావిర్భంపవలసి యున్నవి. మాసములతో, సంవత్సరములతో నా భువన ప్రవేశములు మూయబడి యున్నవి (లేదా తెఱవబడును): అప్రయత్నముగ నొకటి (భువనము) మఱొకదానిలో సంచరించును; వీనినే బ్రహ్మస్పతి ధిషణకు ప్రత్యక్షము గావించెను." (సాయణుడు 'వరంత' వాక్యమునకు 'తెఱచెన'ని యర్థము చెప్పెను. కాని 'వృ'ధాతువునకు 'మూయు, ఆచ్ఛాదనముగావించు, ముకశించు', అని సామాన్యార్థములు. విశేషించి, స్రోతస్వినులప్రవాహాము నకును గోవుల ప్రోద్గమనమునకును మూలమైన యద్రి ద్వారములకు వర్తించునపుడీ యర్థమే సమంజసమగును. వృత్రుడీ ద్వారములను మూయువాడు. 'వివృ', 'అపవృ, శబ్దములకు 'తెఱచ'ని యర్థము చెప్పినప్పటికిని మన ప్రతిపాదననే బలపఱచును.) 'వయునా' శబ్దమున కవబోధమని యర్థము. బ్రహ్మణస్పతి సృజించినరెండు

రూపములు దివ్యమయమైన పృథివీవ్యోమములు. ప్రచ్ఛన్నముగా నిగూఢస్థానమందున్న ('గుహా') నాలుగు సనాతన లోకము లవియే. సత్త్వముయొక్క యవ్యక్త పరాచైతన్యాంశములే యా నిగూఢ స్థానములు. ఇవి సహజముగా సనాతన భువనములై సప్పటికిని ('సనాభువనా') మనకుమాత్రమవ్యక్తములును భావికాలికములునై సృజింపబడవలసి యున్నవి; ('భవిత్వా') అనగా భవిష్యత్కాలమున సాక్షాత్కరించుననని భావము. (205) అందువలన వేదమందు స్వర్గమునుగుఱించి కొన్నిచోట్ల నిచ్చట చెప్పినట్లు 'ప్రదర్శింపబడు 'నియు ('వ్యచక్షయత్ స్వః'. 2-24-3) మఱికొన్నిచోట్ల 'కనిపెట్టబడి పరిగ్రహింపబడుననియు ('అవిదత్', 'అసనత్') నింక కొన్నిచోట్ల 'సృజింపబడున'నియు. ('భూ', 'కృ') చెప్పిరి. ఈ నిగూఢ సనాతన భువనములు మనకు కాలగతిచేత ననగా సంవత్సరములచేతను, మాసములచేతను. మూయబడినట్లు ఋషి చెప్పెను. కావున సహజముగా కాలగతిలోనే లేదా మఱియొకదృష్టిలో నా కాలము నతిక్రమించుటవలననే యవి మనలో సాక్షాత్కరించును. లేదా మనకవి గోచరించును, లేదా మన కవి ప్రత్యక్షముగావింపబడును, లేదా మనము వానిని జయించుకొనగలము, లేదా మనలోనవి సృజింపబడును. ఆంతరంగికమైన, లేదా మానసికతత్త్వార్థకమైన కాలగతిననుసరించి మనలో సంభవించు నీ పరిణామమునే యాజ్ఞిక సంవత్సరమని సాంకేతికముగా వివరించిరి. మానవాత్మ కీ భువనములను వివృతము గావింపగల శక్తిమంత్రము. (బ్రహ్మ) నీ స్వర్విజయమును సాధించు సప్తముఖ ప్రజ్ఞను సాధించుట కవశ్యమైన పదిమాసముల యజ్ఞకాలగతియు, సంకేతములే. ఇదియే చిట్టచివర మనలను వృతపణుల యప్రియహానుల కతీతులుగ జేసి సుపథగమనమున దూరము కొనిపోయి గట్టెక్కించగల శక్తి.

[205-1] స్రోతస్వినులకు నీభువనములకును గల సంబంధమును 1-62 వ సూక్తములో ఋషి నోధుడు స్పష్టముగావించెను:

[1-62] "సుష్టుభా సస్తుభా సప్తవిప్రైః స్వరేణాద్రిం స్వర్యో నవగ్వైః।

సరణ్యుభిః ఫలిగమింద్ర శక్ర వలం రవేణ దరయో
దశగ్వైః ॥ 4

గృణానో అంగిరోభిర్దస్మవివరుషసా సూర్యేణ గోభి
రన్ధః ।

విభూమ్యా అప్రథయ ఇంద్రసానుదివోరజ ఉపరమస్త
భాయః ॥ 5

తదు ప్రయక్ష తమమస్యకర్మదస్మస్యచారు తమ
మస్తిదంసః ।

ఉపహ్వరే యదుపరా అపిన్వన్మధ్వర్ణసోనద్యశ్చ
తస్రః ॥ 6

ఈ ఋక్కులలో నింద్రుడు నవగ్వుల సహాయముతో నద్రిని భేదించినట్లును దశగ్వుల సహాయముతో వలుని భేదించినట్లును వర్ణించెను. అంగిరస ఋషులచే స్తుతింబడి యింద్రుడుషస్సుతో సూర్యునితో గోవులతో తమస్సును భేదించుచు; పార్థివాద్రిమీది యున్నత తలమును విస్తృతము గావించి దానికన్న నుత్కృష్టమైన ద్యులోకము నుద్ధరించును. ఇంద్రుడు సాధించిన విజయములలో నిది యుత్తమోత్తమమైనది. ఆ పరాక్రమ వంతుని పరాక్రమములో నత్యంత సుందరమైనది. మధువును స్రవించు నుపరితల మంచలి నాలుగు స్రోతస్వినులు కుటిలములైన రెండులోకములను పోషించును." నానారూప స్రోతస్సు లేకమై ప్రవహించు మధుధారల రూపమే మఱల నిచ్చట పేర్కొనబడినది; దివ్య సత్త్వము (సత్) దివ్యచైతన్యము (చిత్) దివ్యానందము, దివ్యసత్యము, నను నాలుగు నూర్ధ్వ (లోకముల) స్రోతస్వినులు. వాని మధు ప్రవాహములతో నవి యన్నమయ (దేహము) మనోమయ (బుద్ధి) లోకముల లోనికి ప్రవేశించి వానిని పోషించును. అధోలోకములైన యీ రెండును (రోదసి) సహజముగా కుటిల లోకములు (వక్రములు), అనగా నన్నృత

లోకములు-ఋతము లేక సత్యము ఋజువైనది. (206) సురూపము గలది. యకుటిలము-తమఃపుత్రులు పృథఃకరణ (విచ్ఛిన్న) శక్తులు; వారే పణి వృత్రాది దస్యుశక్తులు. వారు కలిగించు దోషములు, హాను, లప్రియములకు గుఱియగుటవలన నీ యధోలోకములకు కుటిలత్వము ప్రాప్తించును. మానవాత్మ పురోగమించుటవలన నవి బాహ్య కర్మాను గుణముగా ఋతస్వరూపములు విజ్ఞాన స్వరూపములు (వయునా) పొందును. గృత్సమదుని "చరతో అన్యదన్యద్," "యాచకారవయునా బ్రహ్మణ స్పతిః" అను వాక్యముల తాత్పర్య మదియే. తరువాత ఋషి యయాస్యుని సాధనా ఫలితమును నిరూపించెను:

[1-62-7] "ద్వితావివవ్రే సనజాసనీళే అయాస్యః స్తవమానే భిరర్కైః।
భగోనమేనే పరమే వ్యోమన్నధారయ ద్రోదసీ సుదంసాః ॥"

"అయాస్యుడు తనసూక్తములతో సనాతనమై యొక గూటిలో నున్న రెంటిని వాని ద్వితయమందు (దివ్యమానుషములుకావచ్చును ?) వివృతము గావించెను; ఇద్దఱు భార్యలతో భోగమనుభవించు వానివలె నతడు విశిష్టముగ సాధించి రోదసిని (పృథివీవ్యోమముల రెంటిని) (సాక్షాత్కరించిన పరాచైతన్యముయొక్క, 'పరమం గుహ్యం') పరమోత్కృష్ట వ్యోమమునం దుద్ధరించెను." ఈ ఋక్కులో నయాస్యుడు ప్రత్యక్షముగా సాధించిన పృథివీవ్యోమముల సనాతన సత్యైక్యస్వరూపమును వర్ణించెను. తన యన్నమయ మనోమయ చైతన్యములు (దేహము, బుద్ధి), దివ్యమయమైనప్పు డంతరాత్మ పరమోత్సాహముతో నత్యున్నత దశనుపొంది యనుభవించు పరమానందము నింతకన్న నందముగా స్పష్టముగాను వర్ణింపలేము.

[206-1] ఈ సూక్తములో నుడివిన భావములు వచస్పరణి యధికభాగము గృత్సమదఋషి సూక్తములో చెప్పిన తీరుననే యున్నవి.

నోధుడు ప్రథమమండలములో నఱువదిరెండవ సూక్తమందు రెండు ఋక్కులలో రాత్రిందినములను గూర్చి యిట్లు చెప్పెను:

[1-62-] "సనాద్దివం పరిభూమా విరూపే పునర్భువా యువతీ స్వేభిరేవైః ।
కృష్ణేభి రక్తోషా రుశద్భిర్వపుర్భిరాచరతో అన్యాన్యా ॥ 8

సనేమిసఖ్యం స్వపస్యమానః సూనుర్దాధార శవసా సదంసాః ।
ఆమాసుచిద్దధిషే పక్వమన్తః పయః కృష్ణాసు రుశద్రోహిణీషు ॥ 9

"నిశోషస్సులు (అంధకారమగు తమస్సుచే నావృతమైన యన్నమయచైతన్యము, భాసురకాంతితో ప్రకాశించు మనోమయచైతన్యము) పునర్భవమై వాని నుద్ధరించుచున్న వాని పుత్రుడు సాధించిన యున్నత పరాక్రమ ఫలితముగా నేర్పడిన సనాతన సఖ్యమందు ద్యులోకమును భూలోకమును పరిభ్రమించి తమకు యుక్తమైన గమనములతో నొకదానిలో నొకటి చరించుచున్నవి." (1). (1-62-9) నోధుని సూక్తములో (207) లాగుననే గృత్సమదుని సూక్తములోగూడ నంగిరసు లనృతమును బయట పడవేయుటవలనను (కనుగొనుటవలనను), సత్యమును గ్రహించుట వలనను స్వర్లోకమును చేరుదురు. తొలుత వారెందుండి యుపక్ర

(1). ఈ యభిప్రాయమునే వెల్లడించు గృత్సమద ప్రోక్తమైన "అయ తంతచరతో అన్యద్ అన్యద్" అను వాక్యముతో దీనిని పోల్చవచ్చును.

ఈ ఘట్టములేకాక పెక్కితర సందర్భములను బట్టియు 'అన్యదన్యద్' అను వాక్యము స్పష్టముగా, రూఢిగాను, సర్వత్ర పృథివీవ్యోమములకు (అనగా, కేవలమన్నమయచైతన్యముమీద నాధారపడు మానవ భౌతిక చరితమునకు, నూర్ధ్వలోకమైన స్వర్లోకముమీద నాధారపడు దివ్యచరితమునకును.) వర్తించునని నా మతము. "స్వేభిరేవైః........చరతో అన్యాన్యా." 1-62-8.

మించిరో, దివ్యపురుషులందఱి యాత్మావాసమెద్దియో, యా సత్యమే యీ స్వర్లోకము. (2-24-6, 7) ఋక్కులలో నిది వివరింపబడినది. "గమ్యము వైపు ప్రయాణము చేయువారు రహస్యముగా గుహలోదాచబడిన యుత్కృష్టనిధిని, పణులసంపదను పొందుదురు. విద్యను పొందినవారై, యనృతమును తెలిసికొనినవారై, తా మెచ్చటనుండి వచ్చినారో యా చోటుననే మఱల నుద్భవించి యాలోకమునుపొందుదురు. సత్యసంపన్నులై, యసత్యమును వీక్షించి, కవులైనవారు మఱల నా మహాపథము నందు తృప్తులగుదురు." ఇదియే సత్యపథ, మున్నతోరులోక, ముపనిషత్తులలోని మహస్సు.

[207-1] ఇప్పు డీనిర్వచనమువలన వైదికభావనారూపకల్పన వ్యూహబంధనము సడలి మనకు దాని రహస్యములు గోచరమగుచున్నవి, బృహస్పతి సప్తరశ్మియుత విప్రుడు ('సప్తగుః', సప్తరశ్మిః'), నానారూపములతో జన్మించు సప్తాస్యాంగిరసుడు, ('సప్తాస్యః', తువిజాతః')నవగ్వదశగ్వుడు, మంత్రాధీశుడు, బ్రహ్మణస్పతి. సత్యస్థానమగు స్వర్లోకమునుండి యతని దివ్యవాక్కు (బ్రహ్మ) నుద్ఘోషించు సప్తాంగిరసులతని సప్తాననములు. ఇవి యొక్కొక్కటి యా బృహస్పతి యొక్క సప్తరశ్ములలో నొక్కొక్క దాని కనురూపముగ నున్నది. అందువలన నాయంగిరసులు సప్తవిప్రులు, సప్తఋషులునై యా విజ్ఞానముయొక్క సప్తరశ్ముల పృథఙ్మూర్తులుగా పరిణమించిరి. ఈ సప్తకిరణములే సూర్యుని సప్తభాసురాశ్వములుగా (సప్తహరితః) రూపొందినవి. వీని సంపూర్ణసమైక్యతయే హ్నృత సూర్యసత్యమును పునర్గృహీతతము గావించు నయాస్యుని సప్తముఖప్రజ్ఞయైనది. ఈ ప్రజ్ఞ సప్తస్రోతస్వినులలో ప్రతిష్ఠితము గావింపబడినది, అవియే దివ్య మానుషస్థితుల సప్తపదములు. వీని సమాహారమే సంపూర్ణాధ్యాత్మికవైభవమునకు మూలాధారము. వృత్రాధీనమైన మానవ సత్త్వము యొక్క యీ సప్త స్రోతస్వినులను, వలాధీనమైన యీ సప్తకిరణములను, సంపాదించుకొనుట వలనను, నిరవగ్రహ సత్యావరోహణముచే ననృతములనన్నిటినుండి విముక్తిగావింపబడిన పరిపూర్ణ దివ్యచైతన్యమును పొందుటవలనను,

మన యంతరంగమందు స్వర్లోకసంపన్నత దృఢప్రతిష్ఠితమగును. దివ్యాంశము లంతరంగములోనికి ప్రవహించుటచే మన భౌతిక మానసిక సత్త్వములు తమోవృతమునుండి, మృత్యువునుండి, యనృతమునుండి, తరింపబడి, విశిష్టముగావింపబడి యీశ్వరాయత్తమగునెడ మనయాత్మయీ సత్త్వములను పరిశుద్ధప్రమోదములతో ననుభవింపగలదు. ఈ విజయ సంపాదనము మన యూర్ధ్వగమనమందు ద్వాదశ దశలలో పూర్తియగును. ఈ ద్వాదశదశలనే (208) యజ్ఞ సంవత్సర పరిభ్రమణమందు పంద్రెండునెలలుగా నిర్దేశించిరి. ఈ దశలే సత్యమును క్రమక్రమముగా విస్తరింపజేయు నుషఃపరంపరలతో సమీకృతములైనవి. పదియవ దశను చెందినతోడనే విజయము నిష్పన్నమగును. నవగ్వ దశగ్వముల నిగూఢ నియతార్థమును నిశ్చితముగా చెప్పుట కష్టతరమగుటవలన నిచ్చట వెంటనే దానిని విశదీకరింపలేము. కాని ఋగ్వేదములో నితర ప్రధాన రూపకల్పనములను యథాక్రమముగా వివరించుటకు మనకిప్పుడు తెలిసిన వివరణము యథేష్టము.

[208-1] మానవ జీవితము నొక పోరాటముగాను, ప్రయాణముగాను, యజ్ఞముగాను, చిత్రించుట వైదిక సంకేతమునకు మూల ప్రామాణ్యము. మానవుని యాధ్యాత్మిక జీవిత పురోగమనమే ప్రాచీన మర్మజ్ఞుల ప్రబంధార్థము. అయినను వారి పరిశోధనాప్రదర్శనానుభవాభ్యాసము లన్నియు నుపనీతులకే వ్యక్తమగునట్లు నసమర్థులైన తదితరులకు తెలియకుండునట్లును రహస్యముగా నాటి బాహ్య సామాన్యసామాజిక జీవితసరణి నుండి గ్రహించిన కావ్యాలంకారరూపముల మాటున నిక్షిప్తముగావించిరి. ఆ కాలమందు సామాన్యప్రజలు కర్షకులుగను, గోపాలకులుగను జీవించుచుండిరి. నానా రాజుల పరిపాలనలకు లోబడి గోకులములు విడివిడిగా తటుచుగావలసపోవుచు, పరస్పరసమరములు మెండుగ సాగించుచుండెడివారు. కర్షకులు తమ వ్యవసాయమున కత్యవసరమైన జలసమృద్ధతను, తమ జీవితావసరములైన గవాశ్వసంపదను, క్షేత్రమును, హిరణ్యమును, పరివారమును, యుద్ధభటుల, నైశ్వర్యమును, సమరములందు విజయమును, ప్రయాణరక్షణలను, పొందుటకై యజ్ఞయాగాది

పూజానుష్ఠానములను నిర్వహించు చుండిరి. అందువలన ప్రజల నిత్య జీవితమంతయు నీ యజ్ఞ కర్మకు ముడివడి యుండెను. దేవతలనుద్దేశించి వారు గావించుచుండిన యట్టి పవిత్ర యజ్ఞములు వారి దైనందిన జీవితములో నత్యంతోత్కృష్ట గంభీర విషయమై గుర్తింపబడెను. ఆ కాలమందు భూమిమీదగాని సముద్రముమీదగాని ప్రయాణసౌకర్యములు తక్కువగుటవలనను, సమాజము సుసంఘటితముగాక పరస్పరము పోరాటములతో నిండియుండినందునను, పయనములందు ప్రజలనేక కష్టములకు, నపాయములకు గుఱియగు చుండిరి. ఋషుల చుట్టునుండిన యిట్టి సామాజిక బాహ్య జీవిత సరణిలోని ముఖ్య విషయముల నన్నిటిని తమ యాధ్యాత్మిక తపో జీవితానుభవములను వర్ణించుట కన్వర్థ రూపములుగా గ్రహించిరి. మానవ జీవితమునే దేవతలకర్పించు హవనముగా చిత్రించిరి; జీవగమనము నొక యాత్రతో పోల్చిరి; విశేషించి ప్రయాణములందత్యంతాపాయకరమైన సముద్ర యానముగా నిర్దేశించిరి; కొన్ని సందర్భములందు మానవస్థితినే యొక యద్రితో పోల్చి జీవిత గమనమును, దానిలో పొందు విజయములను, పర్వతారోహణముతోను దాని మార్గమున నందుకొను సానువులతోను పోల్చిరి; మఱికొన్నిచోట్ల విరోధులతో చేయు యుద్ధములతో పోల్చిరి. యజ్ఞమును గూడ నొక ప్రయాణముగా చిత్రించిరి. యజ్ఞకార్యమంతయు నొక గమ్యమును గూర్చి చేయు పయనము వంటిదేయని వర్ణించిరి. వారి యుద్దేశములో నా యజ్ఞ ఫలము, పయనమునకు గమ్యస్థానము, దివ్యలోక ప్రాప్తి; ఈయజ్ఞయానమును నిరంతరము నిరోధించు (209) తిమిరశక్తుల నెదుర్కొని సాగించు పోరాటములను విరోధులతోగావించు సమరములుగా చిత్రించిరి;

[209-1] అంగిరసగాథలో నీ వైదిక రూపకల్పనా చిత్రణములన్నియు మిళితమై యున్నవి. అంగిరసుల యాత్రాగమ్యము పరమజ్యోతి 'నక్షంతః,' 'అభి నక్షంతః', అను వాక్యముల నంగిరసుల విశిష్ట కార్యములను వివరించునప్పుడు తఱచుగా ప్రయోగించిరి. ఉదాహరణమునకు 2-24-6వ ఋక్కులో "అభినక్షంతో అభియేతం ఆనశుర్ నిధింపరమమ్"

అనగా "ప్రయాణమును చక్కగా కొనసాగించి పరమనిధిని పొందువా ర"నియు 3-53-7వ ఋక్కులో "సహస్ర సావే ప్రతిరంత ఆయుః", అనగా "మానవ జీవితమును గమ్యమును గూర్చి ముందునకు వేగిరముగా నడిపించుట కంగిరసుల సాహసము నభ్యర్థింతురని"యు చెప్పిరి. ఈ ప్రయాణముయొక్క ప్రధానోద్దేశ మొక యన్వేషణము; ఆ గుప్త జ్యోతిని వెదకి కనుగొనుటయే. అయిన నీ యన్వేషణమును తిమిర శక్తులు నిరోధించుటవలన నీ ప్రయాణ మొక విధమైన సంగ్రామముగూడ నగుచున్నది. అందువలన నంగిరసులు తిమిర శక్తులతో నా పోరాట మును సాగించు శూరులుగాను. "గోషుయోధాః" గోవులకొఱకు లేక కిర ణములకొఱకు యుద్ధము చేయువారుగాను చిత్రింపబడిరి. ఇంద్రుడు సుపథమునందు తనతోడి యాత్రికుల వలె వారితో ననుగమించును ('సరణ్యుభిః'). వారిని 'సఖిభిః, ఋగ్మిభిః. కవిభిః' అని మాత్రమేగాక 'సత్వభిః' అనగా యుద్ధశూరులుగా గూడ వర్ణించిరి. ఇంద్రుడు భాసుర గోగణములను జయించు నెడ 'అస్మాకేభిఃనృభిః', అనగా "మామను ష్యులతో"నని చెప్పినట్లే పెక్కు సందర్భములలో వారికి 'నృ'. 'వీర' శబ్దములను విశేషణములుగా వాడిరి. వారి బలము వలన సంగ్రామము నందు జయముపొంది గమ్యమును చేరును. ("నక్షద్దాభంతతురిం") ఈ ప్రయాణము, లేదా యన్వేషణము దివ్యశుని సరమ కనిపెట్టిన మార్గము నందు సాగునని చెప్పిరి. ఇదియే సత్యమార్గము. ("ఋతస్య పంథా", "మహస్పథః")ఈ మార్గము సత్యలోకములకు దారి. ఇదియే యజ్ఞయాత్ర, యజ్ఞముయొక్క నవగ్వదశలను యాత్రామార్గమందలి వసతులతో పోల్చిరి. సోమ పానోన్మత్తతతో, పవిత్ర మంత్రశక్తితో నీ ప్రయాణము కొనసాగింపబడును.

[209-2] సామర్థ్యమును పొందుటకును, విజయమునుసాధించు టకు, నాశయసిద్ధికి ముఖ్యసాధనము సోమపానమని వేదమందంతట చాటబడినది. ఇంద్రాశ్వినులే (210)యత్యధికముగా సోమపానము చేయు వారు; కాని తదితర దేవతలందఱుగూడ నమృతానందమునొసగు సోమ పానమున భాగస్వాములే. అంగిరసులుగూడ సోమపానమువలన గలిగిన

శక్తితోనే విజయమును సాధింతురు. (10-108-8) వ ఋక్కులో 'నయాస్యుడును నవగ్వాంగిరసులును సోమపానోన్మత్తులై వచ్చుచున్నార'ని సరమ పణులను బెదరించెను.— "ఏహగమన్ నృషయః సోమశితా అయాస్యోఅంగిరసోనవగ్వాః"— అనగా సోమపానము సత్యపథమున నడుచుటకు సామర్థ్యము నొసంగు ప్రబలశక్తి యని వర్ణించిరి; ఉదాహరణమునకు:

[8-12] "యేనా దశగ్వమద్రిగుం వేపయంతం స్వర్ణరమ్ ।
యేనా సముద్రమావిథా తమీమహే ॥ 2
యేనా సింధుంమహీరపోరథాన్ ఇవప్రచోదయః ।
పంథాం ఋతస్య యాతవే తమీమహే ॥" 3

"ఓ యింద్రా। ఏ సోమపానానందావేశముతో నీవు స్వర్శక్తిని, లేదా, స్వరాత్మను ('స్వర్ణరం') వృద్ధిగావించితివో, యేదశగ్వానందావేశము జ్ఞానదీప్తిని ప్రకాశితముగావించునో (లేదా, ఏది తనశక్తితో నీ సత్త్వమునంతటి నూపివేయునో. "దశగ్వంవేపయంతం") దేనివలన నీవు సముద్రమును పోషింతువో, యే సోమపాన మదముతో నీవు రథములనువలె సప్తస్రోతస్వినులను వాని కడలికడకు ముందునకు తరలింతువో, యా సోమపానానందావేశమును సత్యపథమునందు నడుచుటకై యపేక్షింతుము." ("పంథాంఋతస్యతమీమహే"). ఆ సోమపాన శక్తితోనే యద్రి బద్దలై తెరువబడినది; తమః పుత్రులు జయింపబడిరి; ఆ సోమరసము నిగూఢోర్ధ్వలోకమునందలి వాహినుల నుండి స్రవించును; సప్తస్రోతస్వినులలో ప్రవహించును; నిగూఢ యజ్ఞములో నాహుతియగు ఘృతమును దీప్తముగావించునది సోమమే; జీవితోదధిలో నుద్భవించు తరంగము గూడ నా సోమమే. ఇట్టి రూప గుణవిశేషములతో చిత్రింపబడినది, సర్వసత్త్వములందు గుప్తమైయుండి వ్యక్తమైనప్పుడు ప్రాణచైతన్యముయొక్క యుత్కృష్టకార్యములలో ప్రత్యగ్రమై వాని నుద్ధరించునది, తుట్టతుదకు మర్త్యత్వమున కమృతత్త్వము నొసగూర్చు శక్తి దేవతల పీయూషమైన యమృతమేగాని మఱియేదియు కానేరదు.

[2-20-1] అంగిరసులు ప్రత్యేకముగా విశేషించి గ్రహించినది వాక్కు (మంత్రము). ద్రష్టలగుటయే వారి గుణవిశేషము. 6-75-10 వ ఋక్కులో చెప్పినట్లు వారు "బ్రాహ్మణాసో పితరః సోమ్యాసః...... ఋతావృధః", అనగా సోమముతో నిండినవారు, వాక్కును (మంత్రమును) పొందినవారు సత్యమును వృద్ధిగావించువారు." (2-20-5)వ ఋక్కులో "అంగిరసాం ఉచథాజుజుష్వాన్ బ్రహ్మతూతోద్గాతుమిష్ణన్", అనగా "వారిని సుపథమునందు ప్రోత్సహించుటకై ఛందోయుతమైన వారి మంత్రముతో నింద్రుడు స్వయముగా కలిసి (21.) వారి యాత్మ వాణికి సంపూర్ణతను, బలము నిచ్చుచున్నాడ"ని చెప్పిరి. అంగిరసుల వలన మంత్రశక్తి తేజోసంపన్నత కలిగినప్పుడే యింద్రుని ప్రయాణము విజయవంతముగా కొనసాగి కొండమీది గమ్యస్థానమును చేరును. ఇట్లొక ఋక్కులో:

[6-22-2] "తమునఃపూర్వే పితరోనవగ్వాః సప్తవిప్రాసో అభి
వాజయంతః ।
నక్షద్దాభం తతురిం పర్వతేష్ఠామద్రోఘవాచం
మతిభిః శవిష్ఠం ॥"

వారి సమృద్ధతను మన పూర్వ పితరులు, సప్తవిప్రులు, నవగ్వా, లతనియందు వృద్ధికావింతురు. అతని గమనమందతనికి విజయము చేకూర్చి యద్రిమీద నిలబడి యక్షతవచనములతో నత్యంత ప్రబలోజ్జ్వల మంత్రములతో మతుల వలన (గమ్యమునుగూర్చి) నతడభిగమించునట్లు జేయుదురు."

[1-62-2] ప్రవో మహే మహి సమో భరధ్వ
మాంగూష్యం శవసానాయసామ ।
యేనా నః పూర్వే పితరః పదజ్ఞాః
అర్చంతో అంగిరసోగా అవిందన్ ॥

"భాసురోజ్జ్వల సూక్తమును, ఋక్కును గానము చేయుటవలన మానవ సత్త్వ గుహాంతర్గతమై యున్న సూర్యతేజమును వారు కనుగొందురు." (వేదములో 'అర్చన్ - ఋక్' శబ్దమునకు 'ప్రకాశించు' లేదా 'ఋక్కును గానముచేయు' అని యర్థము; అర్క శబ్దమునకు సూర్యుడనియు తేజమనియు, వేద సూక్తమనియు నర్థములున్నవి.) ఇంతకు మునుపుదహరించిన 1-62-4వ ఋక్కులో చెప్పినట్లు "అభ్యర్చనము వలన (స్తుభ్) సర్వము నుద్ధరించునట్టి సప్త విప్రులయొక్క ఛంద స్సూక్తములతో నవగ్వులయొక్క ప్రకంపిత నాద బ్రహ్మమువలన నింద్రుడు సర్వశక్తి సమృద్ధి గలవాడగును; దశగ్వుల రవముతో నతడు వలుని ఛిన్నాభిన్నము చేయును." మఱొక ఋక్కులో నిట్లు చెప్పిరి:

[7-42-1] "ప్ర బ్రహ్మాణో అంగిరసో నక్షన్త ప్ర క్రందనుర్నభ
న్యస్య వేతు ।
ఘునవ ఉదప్రుతో నవన్త యుజ్యాతా
మద్రీ అధ్వర స్యపేశః ॥

"ఈ ధ్వని, యూర్ధ్వ స్వర్గారావ మింద్రుని యశని ప్రభాకంపన మందు ఘోషించు నుఋము, సుపథమం దంగిరసుల ప్రగమన మీ స్వర్స్వనము యొక్క ప్రగతియే." ఇంకొక ఋక్కులో:

[10-67-5] "వీభిద్యాపురం శయథే మపాచీంనిస్త్రీణి సాక
ముదఘేరకృంతత్ ।
బృహస్పతి రుషసం సూర్యం గామర్కం
వివేద స్తనయ న్నివద్యాః॥

"సూర్యుని, యుషస్సును, గోవును, వాగ్జ్యోతిని, కనుగొనునట్టి బృహస్పత్యంగిరసునివాణి స్వర్గ గర్జనమే"యని చెప్పిరి.

[7-76-4] "త ఇద్దేవానాం సధమాద ఆసన్నృతావానః కవ
యః పూర్వ్యాసః ।

గూళ్హంజ్యోతిః పితరో అన్వవిందన్ సత్యా
మంత్రా అజనయన్నుషాసం॥"

సత్యమంత్రమువలన (ఛందోయుతమైన సత్య వాక్కుతో నుచ్చరింప బడిన వారి సత్యప్రజ్ఞవలన) నిగూఢ జ్యోతి కనుగొనబడును; ఉషస్సు జననమొందున"ని చెప్పిరి. 6-18-5వ ఋక్కులో "సత్యము నుచ్చరించినవారే యంగిరసులనియు" (ఇత్థావదద్భిః అంగిరోభిః"). 6-32-2వ ఋక్కులో "తమ ప్రజ్ఞను సుప్రతిష్ఠితము గావించు మంత్రాధీశుల"నియు ("స్వాధీభిరృక్వభిః") చెప్పిరి. చివర 10-67-2వ ఋక్కులో నిట్లు చెప్పిరి:

[10-67-2] "ఋతం శంసన్త ఋజుదీధ్యానాదివ స్పుత్రాసో
అసురస్య వీరాః।
విప్రంపదమంగిరసో దధానాయజ్ఞస్య ధామ
ప్రథమం మనన్త॥"

"వారు దివస్పుత్రులు, అసురవీరులు (పరాక్రమ ప్రభువీరులు) సత్య ప్రశంసులు, ఋజుభావుకులు; అందువలన వా రుజ్జ్వల విజ్ఞాన పదము నాక్రమించి యజ్ఞముయొక్క పరంధామమును మనస్సునధ్యానము చేయగలుగు చున్నారు."

[212-1] ఇట్టి యుత్కృష్ట వర్ణన లేదేని యొక దేవతచేత, నతని శునకముచేతను నడుపబడిన కొందఱార్య విప్రులు గుహానివాసులైన ద్రావిడుల యొద్దనుండి యపహృత గోవులను మఱల్చి తెచ్చుకొన్నట్టి కేవలమైన యల్ప విషయమునకు వర్తించునని చెప్పుట యా మహర్షుల విజ్ఞాన ప్రతిభల కపచారమే యని వేఱుగా చెప్పనవసరములేదు. ఈ సూక్తములలో నెడనెడ మనకెదురగుచున్న వాణి, మంత్రము, ప్రజ్ఞ, సత్యము. ప్రయాణ, మనృతమును జయించుట, మున్నగు నుత్కృష్ట మానసిక తత్త్వార్థ భావనల గురుత్వ, మా రూపణముల సమ్మేళనము,

కేవల ముత్తర ధ్రువప్రాంతములో కనిపించు నద్భుతోషః కాంత్యుదయ ములవలన ప్రోద్బలితమైన కార్యకల్పన మాత్రమేయని చెప్పనలవికాదు. నిశ్యనంతరము ప్రతిదినము కనిపించు భౌతికోషః కాంతులనే యిట్లు చిత్రించిరనుటయు నుచితముగా కనిపింపదు. సామాన్య ప్రజాదృష్టికి పరస్పరాసంబద్ధములుగా కనిపించు భావసాంకర్యమున కంతటకిని సమగ్ర సమంజస సరళ విశుద్ధార్థమును ప్రసాదించు నట్టిది, నానాఋషుల వివిధ రూపకల్పనములను సమైక్యము గావించు నట్టిది, మనము ప్రతిపాదించు నీ సిద్ధాంత మొక్కటియే. ఈ సిద్ధాంతము పారదేశికముగా నూహించి వేదోక్తము మీద రుద్దినది కాదు. సరాసరి సూక్త వచనము లనుండియు, ఋషి ప్రోక్తమైన భాషనుబట్టియు, ప్రసన్నమగుచున్న సిద్ధాంతమే యిది. వేదమందంతర్గర్భితమైయున్న ప్రధాన భావములను, వైదిక ఋషుల ముఖ్య మనోభిప్రాయములను గ్రహించుచే తడవుగా నా మహాసీయుల మనస్తత్త్వ మా మహాకవుల సాంకేతిక పరిభాషా సూత్రములు ప్రస్ఫుటముగా విదితమై తత్త్వార్థము దుర్జ్ఞేయములుగా కనిపించిన ఋక్సూక్తములు. వేదములో నసంబద్ధములుగా తోచిన ఘట్టములన్నియు గంభీర భావగర్భితములుగా స్పష్టమగుచున్నవి. వేదమందు ఋషులెల్లరు వాడిన సంకేతములన్నియు సుస్థిరములై యొక విశిష్ట సమగ్ర విధానమునే యనుసరించుచున్నవి. చివరనున్న యేవో కొన్ని యల్ప సంఖ్యాక సూక్తములలో తప్ప వేదమంతట నీ సంకేత విధానములో నీషణ్మాత్రముగూడ మార్పు కనిపింపదు. ఇట్టి యేకైక సంకేత విధానము ననుసరించుటవలననే ఋగ్వేదమం దామూలాగ్రమే ఋషియొక్క సూక్తమును చదివినను వెంటనే వేదరహస్యము స్ఫురించును. సామాన్యకావ్యప్రయుక్త రూపణలలో లాగుననే-(ఉదాహరణములు ప్రముఖ వైష్ణవ గీతములలో గూడ కనిపించును)- వేదములో నీ సంకేత స్వరూపముల సమవాయమందు నియతమైన స్వేచ్ఛాప్రయోగము కానవచ్చుచున్నది. అయినను మొత్తముమీద వాని వెనుకనున్న భావనలు మాత్ర మెట్టి మార్పును లేక సమైక్యతగలిగి ప్రకటితమగుచున్నవి.

———///———

[213] # అధ్యాయము 18

మానుష పితరులు

[213-1] వేద విధానములో నంగిరసఋషుల గుణవిశేషములను బట్టి వారి బాహ్యమూ ర్తిత్వమునందు, లేదా వాగ్జ్యోతిప్రకాశస్వరూపములందు, వారు దేవగణమునకు చెందిన వారుగా, కనిపింతురు. అయినను మన పరిశీలనను క్షుణ్ణముగా, గాఢముగా, సమగ్రముగాను కొనసాగించిన యెడల నంతరంగ నిజస్వరూపములందు వారు సత్యశక్తులనియు, సమరమందు దేవతలకు తోడ్పడువారనియు, తెలియుచున్నది. దివవిప్రులు, స్వర్నాను, లసురశూరులైనప్పటికిని, వారుత్తమగతి నాకాంక్షించు మానవులకు మార్గదర్శకులైరి. వా రాదిలో (దేవపుత్రాః) దివ్యసంభూతు, లగ్నిసూనులు, నానారూపములుగా జననమొందిన బృహస్పతి యనియు, వారధిగమించు సత్యలోకము వారి పూర్వ జన్మస్థానమే యనియు, స్వనివాసమనియు, పేర్కొనబడినవి నిజమే; కాని, వారి విశేషగుణములు సహజముగా గలవారైనప్పటికిని యా సత్యలోకము నుండియే మొదట తిరోహితులై మఱల దానినే యధిగమింపవలసియున్న మానవాత్మల కిహలోకమందు ప్రతినిధులుగా వర్తించినవారాయంగిరసులే. మానవాత్మ తొలుత కేవలమూర్ధ్వ మనోమయతత్త్వమే. దానినిగూడ 'నమృతస్యపుత్రః' అని వర్ణించిరి. అది పూర్వము స్వర్గములో స్వర్జనితమైనదే; దాని మర్త్యస్వరూపమునకు మూలకారణము జడావతరణమైన దేహధారణమే. అంతేగాక, యజ్ఞనిర్వహణమందు వాక్కునుగ్రహించుట, దేవతలనుగూర్చి యాత్మసూక్తమును గానముచేయుట, హవిస్సులతోను సోమరసార్పణలతోను, స్తోత్రములతోను దివ్యశక్తులనుద్ధరించుచు వృద్ధిగావించుట, దేవతల సహకారముతో దివ్యోషస్సును ప్రాదుర్భాతముగావించుట, విశ్వవ్యాప్తమైన సత్యభాసుర స్వరూపములనన్వేషించి గ్రహించుట, యత్యంతదూరోన్నతస్థిత రహస్య సత్యధామము నధిరో

హించుట, మున్నగు నా యంగిరసుల ప్రవృత్తులు మానుష క్రతులుగానే కన్పడుచున్నవి.

[213-2] యజ్ఞనిర్వహణములో నంగిరసుల పాత్ర రెండురూపములుగా నున్నది. (1). దివ్యాంగిరసులు (214) ('ఋష్యోదివ్యాః') దేవతలలాగుననే కొన్ని ప్రత్యేక మానసిక తత్త్వార్థశక్తుల కధీశులై వారి ధర్మములను నిర్వహించువారు. మానుషపితరులుగ ('పితరోమనుష్యాః') ఋభువుల లాగున వీరి ప్రవృత్తులు కొన్ని చిత్రింపబడినవి. వీరు మానవులుగా, లేదా మానుషశక్తులుగా తమ విధులను సక్రమముగా నిర్వహించుటవలన గమ్యమునధిగమించి యమృతత్వమును పొందినట్లు కన్పించుచున్నది. అయిన నట్లమృతత్వమును పొందిన యనంతరము మానవ సంతతి. యా దివ్యవిజయమును పొందుటకై మార్గదర్శకులుగా సహకరించగలందులకు తమయజ్ఞమున కా యంగిరసులను పదంపడి యాహ్వానింతురు. దశమమండలములో యమపరమైన కొన్ని చివరి సూక్తములందధర్వణ భృగువులతోబాటుగ నంగిరసులుగూడ బర్హిషత్పితరులుగ నాహ్వానింపబడి యజ్ఞములో వారికి ప్రత్యేకింపబడిన హవిర్భాగమును స్వీకరించునట్లు స్పష్టముగా చెప్పిరి. మిగిలిన వేదమందంతటనుగూడ నింత స్పష్టముగా నిర్దిష్టముగా కాకపోయినను బహుళ విశేషతర రూపకల్పనలతో నీ యంగిరసులు యజ్ఞమున కాహ్వానింపబడుచున్నారు. మానవుల మహాప్రస్థానమునకు మార్గదర్శకులుగా నాహ్వానితులగుచున్నారు. ఆ యంగిరసులు మానుషపితరులుగా మర్త్యత్వమునుండి యమృతత్వము ననృతమునుండి ఋతమును సాధించి తమ సంతతివారికి విప్పిచూపిన సుపథమే యా ప్రస్థానమార్గమని స్పష్టమగుచున్నది.

[214-1] అంగిరసుల ప్రవృత్తిధర్మగుణ విశేషములు విపులముగా సప్తమమండలాంతర్గతమైన 42. 52 వ సూక్తములలో ప్రోక్తమైనవి.

---

[213] (1). ఈ వేద సంప్రదాయమునే పురాణములుగూడ ననుసరించినట్లు కన్పించుచున్నది. పిత్రుదేవతలు, పితరులని వేర్వేరునిర్దిష్టలక్షణములుగల రెండు విభిన్న పితృదేవతాగణములు పేర్కొనబడినవి. వీరందరికిని వేర్వేరుగా పిండప్రదానము లర్పింపబడునట్లు పురాణములలో చెప్పబడియున్నది.

వీనిలో మొదటిది 42వ సూక్తము విశ్వేదేవపరముగా వశిష్ఠ మహర్షి దర్శించినది:

[7_42-] "ప్రబ్రహ్మాణో అంగిరసో నక్షన్త ప్రక్రందను
ర్నభన్యస్య వేతు ।
ప్రధేనవ ఉదప్రుతో నవంత యుజ్యాతామద్రీ అధ్వ
రస్య పేశః ॥ 1
సుగస్తే అగ్నే సనవిత్తో అధ్వాయుక్ష్వాసు తే హరితో
రోహితశ్చ ।
యేవాసద్మన్నరుషా వీరవాహో హువే దేవానాం
జనిమానిసత్తః ॥ 2
సముహోయజ్ఞం మహయన్నమోభిః ప్రహోతా
మంద్రోరిరిచ ఉపాకే ।
యజస్వసు పుర్వణీక దేవానా యజ్ఞియా మరమతిం
వవృత్యాః ॥ 3
యదావీరస్య రేవతోదురోణే స్యోనశీరతిథిరాచి
కేతత్ ।
సుప్రీతో అగ్నిః సుధితోదమ ఆ సవిశేదాతివార్య
మియత్యై ॥ 4
ఇమంనో అగ్నే అధ్వరం జుషస్వమరుత్స్వింద్రేయశ
సంకృధీనః ।
ఆనక్తా బర్హిఃసదతాముషాసోశన్తా మిత్రావరుణా
యజేహ ॥ 5
ఏవాగ్నిం సహస్యంవసిష్ఠోరాయస్కామో విశ్వ
ప్స్న్యస్యస్తౌత్ ।

ఇషంరయింప్రపథద్వాజమస్మేయూయం పాత స్వస్తి
భిఃసదానః ॥ 6

ఈ సూక్తతాత్పర్యమునుబట్టి యిందు దేవతలు కేవల మీ ప్రస్థానము నుద్దేశించియే యామంత్రింపబడిరని చెప్పనగును. అధ్వరయజ్ఞ మనగా ప్రోద్గమించు. లేదా పయనముచేయు యజ్ఞమని యర్థము. (1). కాకున్న దివ్యమూర్తులయొక్క స్వనివాసమునుగూర్చి పయనమును, సంగ్రామమునుగూడ నిర్దేశించును ఓ యగ్ని! ఆ మార్గము నీకు సుగమముగానున్నది. (215) నీకది పురాతనకాలమునుండి విదితమే. వీర వాహకములగు నీ రోహితాశ్వములను (లేదా, యుత్తేజ గమనముగల నీ యశ్వములను) సోమహవనమునందు జోడింపుము. ఆసీనుడనై దివ్య జననములను నిమంత్రింతును." (2 వ ఋక్కు)- అని ఋషి గానము చేసెను. దేవతలు స్వస్థానమునుండి యంతరిక్షముఖముగా ప్రాణతలము లోనికి దిగి పార్థివయజ్ఞమున కభిముఖముగా పయనించుటకును, మానవుడు నిర్వహించు యజ్ఞము తన్మూలమున యజమానుడును దేవతల స్వస్థానమునధిగమించు ప్రయాణమునకును, దివ్యామృత తలమునకు పార్థివ

---

(1). సాయణు డీ శబ్దమును 'అ-ధ్వర' యజ్ఞమని విడతీసి 'యనుపద్రవ' యజ్ఞమని యన్వయము గావించెను; కాని 'యనుపద్రవ' వాక్యము యుజ్ఞపర్యాయముగా వాడబడుటకు వీలులేదు. 'అధ్వర' శబ్దమునకు 'పయనించు', 'ఉద్గమించు', అని యర్థములు. ఈ శబ్దము 'అధ్వ' శబ్దముతో సన్నిహిత సంబంధము కలిగియున్నది. 'అధ్వ' మనగా మార్గము, ప్రయాణము,ని యర్థము. దీనికి లుప్త మూలధాతువు'అద్', కదలు, విస్తరించు, విస్తారముగనుండు, సంహననము, 'అధ్వన్నధ్వర' శబ్దములకుగల సన్నిహితసంబంధము, గాలి, గగనమను నర్థములు గల 'అధ్వ' శబ్దముమూలమున నట్టి యర్థమునే యిచ్చు 'నధ్వర' శబ్దమువలనను గ్రహింపగలము. వేదమం దధ్వరము లేక నధ్వరయజ్ఞమను మాటలు 'ప్రయాణము, యాత్రచేయు, మార్గమందు పురోగమించు'నను నర్థములను తెలుపునట్లు ప్రయుక్తములైన ఘట్టములు పెక్కు గానవచ్చును.

మ ర్త్యతలమునకును మధ్య నేర్పడి యున్న మార్గమునే యీ బుక్కులో వర్ణించిరి. సంగ్రామ ప్రయాణమును కొనసాగించు మానవునికి, వీరునకు, మానుషహృదయస్థితశ క్తికి, వాహనములుగా నగ్ని పూన్చునట్టి దివ్య ప్రతిభలే (లేక జ్వాలలు) యతని రోహతాశ్వములు. వేదమందంతట దివ్యమూర్తులుగా చిత్రింపబడిన దేవతలే మానవాత్మలో యజ్ఞమందు, దివ్యజీవనగమనమందు సాక్షాత్కరించు దివ్య శ క్తిస్వరూపములు: ఆ దివ్యశక్తుల సాక్షాత్కారలమును, దేవతలజననములను దివ్యమూర్తుల ప్రాదుర్భావముల నీ బుక్కులో వివరించిరి. ఈ సూ క్తముయొక్క తాత్పర్యమిదియే యని నాలుగవ బుక్కు దృఢీకరించుచున్నది: "ఆనందాశ్రితుడైన యతిథి సౌభాగ్యసంపన్నోపేతుడగు వీరునియొక్క ద్వారయుత గృహములో విజ్ఞానచైతన్యమయుడైనప్పు, డగ్ని సంపూర్ణ సంతృప్తుడైనప్పుడు, పయనముచేయు జీవునకు కోరదగిన శుభముల నన్నిటిని ప్రసాదించును." (లేదా "జీవునకు ప్రయాణార్థము శుభముల నన్నిటిని ప్రసాదించును.")

[215-1] అందువలన నీ సూ క్తము పరమ సౌభాగ్యకల్యాణమును గూర్చి, దివ్యజననముకొఱకానందమయలోకమునకు పయనించుటకై యగ్ని నామంత్రించునదని విశదమగుచున్నది. దానిలోని మొదటి బుక్కు పయనమున కవసరమైన యధికరణము నిమి త్తము స్తుతించుచున్నది. అవి ప్రస్థానయజ్ఞవిధియొక్క రూపార్థవిశేషములు. వానినే యా బుక్కు వివరించు చున్నది. ('అధ్వరస్య పేశః') ఆ యధికరణములలో మొట్టమొదటిది యంగిరసుల పురోగమనము. "మంత్ర పురోహితులు, వాక్కునెరిగిన విప్రు లంగిరసులు. ('ప్రబ్రహ్మాణః') పురోగమింతురుగాక! స్వర్గారావము ముందునకు పోవుగాక! (లేదా స్వర్గవిషయము, మేఘము లేదా యశని యని చెప్పుటకు వీలున్నది.) తమ యుదకములను సర్వత్ర వ్యాపింపజేయు పాడియావులు ముందునకు నడుచుచున్నవి, ప్రస్థాన యజ్ఞ తంత్రముగా పేషణశిలలు రెండును: తమపనికి యు క్తముగా జోడింపబడును గాక! (మొదటిబుక్కు) అనగా, దివ్య మంత్రముగల

(వాగీశులు) యంగిరసులు, సరారావమన బడిన స్వర్నాదము. భాసుర స్వర్గము. (216) మెఱపులతో గర్జించుదాని వాణి. స్వర్గాధీశుడగు నింద్రునియొక్క స్వర్గాశని పాతము వలన విముక్తి గావింపబడి ప్రవహించు దివ్యోదకములగు సప్త స్రోతస్వినులు, నా దివ్యోదకములతోబాటమృతత్వము నొసంగు సోమరస పేషణములు, నివి యన్నియు నధ్వర యజ్ఞపేశమందిమిడి యున్నవి. పురోగమించుటే దాని సామాన్య సహజ స్వభావము: అది దివ్య గమ్యస్థానము వైపుగ్గమించును. ఈ సూక్తములో ప్రతి వాక్యమందును గమనమును నిర్దేశించు నక్షన్త, వేతు, నవంత, మున్నగు క్రియావాచకములతోబాటు ముందు దృఢావధారణమును సూచించు 'ప్ర'యుపసర్గను వాడుటవలన ఋషి తన ముఖ్యాభిప్రాయమైన పురోగమనమును మఱిమఱి నొక్కి చెప్పదలచెనని గ్రహింపనగును.

[216-1] ఇక 52వ సూక్త మీ విషయము నింతకన్న రూఢిగాను స్పష్టముగాను వివరించుచున్నది.

[7-52] "అదిత్యాసో అదితయః స్యామ పూర్దేవత్రా వసవో మర్త్యత్రా।
సనేమ మిత్రావరుణా సనన్తో భవేమ ద్యావాపృథివీ భవన్తః॥ 1
మిత్రస్తన్నోవరుణో మామహన్త శర్మతోకాయ తనయాయ గోపాః।
మావోభుజేమాన్యజాతమేనో మాతత్కర్మ వసవోయచ్చయద్వే॥ 2
తురణ్యవోఽంగిరసో నక్షంతరత్నం దేవస్య సవితురియానాః।
పితాచతన్నో మహాన్యజత్రో విశ్వేదేవాః సమనసో జుషన్త॥ 3

"ఓ యాదిత్యులారా! ('ఆదిత్యాసో' అనగా 'ననంత జనని యొక్క పుత్రులారా'యని యర్థము) మే మనంత స్థితిని పొందుదుము గాక! ('అదితయఃస్యామ'); మర్త్యత్వములోను దేవత్వములోను వసువులు రక్షింతురుగాక! ('దేవత్రా మర్త్యత్రా'); ఓ మిత్రావరుణులారా! పొందియుండి మిమ్ము పొందుదుము గాక! ఓ ద్యావాపృథువులారా! ప్రవర్తించుచు మీ ప్రవర్తిని పొందుదుముగాక!" (మొదటి ఋక్కు భావము) స్పష్టముగా నాదిత్యతను పొంది యాదిత్యుల మగుదుమనియే దీని యభిప్రాయము. మిత్రావరుణులు తేజస్సత్యముల కధీశుడైన సూర్య సవితృ శక్తులను విషయును విస్మరింపరాదు. మూడవ ఋక్కునకర్థము- "గమ్యస్థానమును గూర్చి సత్వరగమనులైన యంగిరసులు తమ ప్రస్థానమున కుద్గమించి దివ్య సవితృనియొక్క యానందస్థితిని పొందుదురు గాక! మహత్పిత యజత్రుడు (యజ్ఞ పురుషుడు), విశ్వేదేవతలు, నేకమనస్కులై దానిని (ఆ యానందమును) హృద్గతము గావించుకొందురు గాక!" వేదమందు సర్వత్ర విదితమైనట్లే ఈ ఋక్కువలన గూడ, పణులనుండి బలవంతముగా గ్రహించిన భాసుర గోవులందు జననమొందు సూర్యసవితృనియొక్క తేజస్సత్యములను గూర్చియు, తేజస్సత్యములమీద నాధారపడిన యానందమును గూర్చియు పయనము చేయువారే యంగిరసులను విషయము స్పష్టమగుచున్నది. పై నుదహరించిన త్రిచములోని రెండవ ఋక్కునందు వివరించినట్లు మర్త్యత్వమందును మానవుని రక్షించు వసు మిత్రావరుణుల యాచరణ వలన మానవుడు దివ్యత్వమందును పొందు శాంతి సౌభాగ్యముల ప్రవృద్ధివలన సంభవించు మానవ పరమేశ్వర సాదృశ్య పరిణతియే ప్రస్థాన గమ్యమను విషయముగూడ నీ సూక్తము స్పష్టము గావించుచున్నది.

[217-1] ఈ రెండు సూక్తములలో నంగిరస ఋషులను గూర్చి సాధారణ ప్రశంసయే కన్పించుచున్నది. వీరు తొలుత తేజమును కనుగొని మంత్రవాక్కులను గ్రహించి నిగూఢ భాసురానందలోకములకు విజయవంతముగా పయనము చేసినట్టి మానుషపితరులని ప్రస్ఫుటముగా వివరింపబడిన యితర సూక్తములు పెక్కు కాన వచ్చుచున్నవి. ఆ

మానుష పితరలు కనిపెట్టిన యీ ప్రముఖ దర్శనమును స్తుతించు పరమ నిగూఢ గంభీర మనోజ్ఞభాసుర సూక్తములలో ముఖ్యమైన వాని నిపుడు మన సిద్ధాంత సాధనమున కనుగుణముగనన్న వానిని పరిశీలింతము. అట్టి యుదాహరణములందు వైదిక గూఢజ్ఞులు సర్వదా తమ దృష్టిని కేంద్రీకరించిన యున్నతాశయముగూడ కనిపించును. "అదియే వారి ప్రస్థాన గమ్యము; తమ యనంతర తరతరముల సంతతివారి కా భాసుర పితరులు నిర్మించిన యాదర్శ లాక్షణిక కల్పన; వారి పురాణ సమరవిజయ ప్రధాన ఫలసిద్ధి. అవర చైతన్యలోకములలో నవతరించిన తేజోవీర్యములను, దివ్యసౌభాగ్యసంపన్నతలను, దివ్యోదకప్రభావములను, తమలోను తమ తిమిర మోహావిద్యామాయా దుర్గమ పురములలోను, శేముషీయుత మానవునికి చెందనట్లు తారును యుక్తవినియోగము చేయ కుండునట్లును రహస్యముగా దాచి రక్షించుకొనుచున్న నిరోధక నిగ్రహాంతశ్చేతనా శక్తులగు వృత్ర శంబర వలాది సంయమిత తమ శ్శక్తులతో యుద్ధముచేసి వారి నోడించి మానవులకొఱకు మానుష పితరులు సాధించిన పరమవిజయము. మానవుల యజ్ఞ సాధనయందు తిమిరశక్తులు కలిగించు నవిద్యానృతదోష నిరోధములు యజమానులను బాధింప కుండునట్లు ఛేదంచిన సరిపోదు. ఆ తమశ్శక్తులను పూర్తిగా నోడించి వారి దుర్గమ పురములను గుహావాసములను ఛేదించి వానిలో దాచబడి నిగూఢముగానున్న యనంత తేజోవీర్య సౌభాగ్యసంపదలను మానవులకొఱకు విముక్తి గావింపవలసెను. మృత్యువాతనుండి యమృతత్వము సాధింపవలెను. ఈ యవిద్యమాటున నిగూఢముగా విజ్ఞాన ముత్కృష్టమైన సత్యజ్యోతి దాగి యున్నది. అనంత కల్యాణార్థ మీ దోషబంధనమువలన విషమస్థితిని పొందియున్నది. అపరిమితామృతత్వముయొక్క మూలబీజమీ మృత్యుపరిమితియందు నిబిడీకృత మైయున్నది," యను విషయములు సూక్తములలో కన్పించుచున్నవి. ఉదాహరణమునకు; 1-11-5 వ ఋక్కులో 'వలస్యగోమతః' అనగా భాసుర రశ్మితో విరాజిల్లువాడ"ని వలుని వర్ణించిరి. అతని దేహము 'గోవపుషోవలస్య' యనగా 'తేజోనిర్మితమని

చెప్పిరి. (10-68-9). అతనిబిలమును (గుహను) నిధులతో నిండియున్న నగరమని వర్ణించిరి. "అతని దేహము ముక్కలయి పోవలెను; అతని నగరమును భేదింప వలెను; అతని నిధులను బలాత్కారముగా గ్రహింప వలెను. మానవ జన్మముయొక్క పురోగమన కర్తవ్యమిదియే. పూర్వ పితరులు మానవజాతికై యా కార్యమును జయప్రదముగా నిర్వహించి తదనంతర సంతతికి మార్గమును ప్రదర్శించి గమ్యమును నిర్దిష్టముగా నిర్దేశించిరి. ఆ మార్గమున నడచి. తేజస్సంపన్నులైన యా దివ్యసఖుల సహాయముతోనే మానవుడా గమ్యస్థానమును చేరగలడ"ని మానుష పితరులు నిరూపించిరి.

[6-18-5] తన్నః ప్రత్నం సఖ్యమస్తు యుష్మే ఇత్థావద
ద్భిర్వల మంగిరోభిః ।
హన్నచ్యుతచ్యుద్దస్మేషయన్త మృణోః పురో
విదురో అస్యవిశ్వాః ॥

"ఓ కార్యసాధకా! ప్రతిష్ఠితమైన దానిని పడద్రోసి నీవు నీమీదికురికిన వలునిసంహరించి(218)యతని నగరద్వారముల నన్నిటినొక్క దెబ్బతో తెఱచినప్పుడు వాక్కును యుక్తముగా ప్రవచించిన యంగిరసులతో మీకు కలిగిన పురాణ సఖ్యమే మీ మధ్య గాఢమై యుండుగాక!" మానవ సంప్రదాయములం దీ ప్రాచీన సంస్మృతిసామాన్యముగా కానవచ్చును—ఇంద్రుడు, వృత్రభుజంగము; అపోలో, అజగరము; థారు, రక్కసులు; సిగర్డు, ఫాఫ్నరు;—ఇట్టివే కెల్టిక్ కాల్పనిక గాథలలో గూడ పరస్పరవైరుధ్యముతో పోరాడు దేవతలు కానవచ్చును. కాని యిట్టి యత్యంత ప్రాచీన మానుష వైదుష్యమును, తీవ్రమనోరథాకాంక్షను, గుప్తముగావించు రూపకల్పనల వివ్వచన సూత్రము మనకొక ఋగ్వేదమందే కనపడుచున్నది.

[218-1] మొట్టమొదట విశ్వామిత్ర ప్రోక్తమైన 3-39వ సూక్తము నుదహరించి వివరింతుము :

[3 ·39] "ఇంద్రం మతిర్హృద ఆ వచ్యమానాచ్ఛాపతిం సోమ
తష్టా జిగాతి।
యా జాగృవిర్విదథేశస్యమానేంద్రయత్తేజాయతే విద్ధి
తస్య॥ 1
దివశ్చిదా పూర్వ్యాజాయమానా వి జాగృవిర్విదథే
శస్యమానా।
భద్రా వస్త్రాణ్యర్జునా వసానా సేయమస్మేసనజా
పిత్ర్యాధీః॥ 2
యామా చిదత్ర యమసూరసూత జిహ్వాయా అగ్రం
పతదాహ్యస్థాత్।
వపూంషిజాతా మిథునాసచేతే తమోహనా తపుషో
బుధ్న ఏతా॥ 3
నకిరేషాంనిందితామర్త్యేషుయే అస్మాకంపితరోగోషు
యోధాః।
ఇంద్రఏషాందృంహితా మహినావానుద్గోత్రాణి ససృ
జేదంసనావాన్॥ 4
సఖాహయత్ర సఖిభిర్నవగ్వై రభిజ్ఞ్వాసత్యభిర్గా
అనుగ్మన్।
సత్యం తదింద్రోదశభిర్దశగ్వైః సూర్యం వివేదతమసి
క్షియంతమ్॥ 5
ఇంద్రో మధుసంభృత ముస్రియాయాంపద్వద్వివేద
శఫవన్నమేగోః।

గుహాహితంగుహ్యంగూళ్హమప్సు హస్తేదధే దక్షిణే
దక్షిణావాన్ ॥ 6

జ్యోతిర్వృణీత తమసోవిజానన్నారేస్యామ దురితా
దభీకే ।

ఇమాగిరః సోమపాఃసోమవృద్ధజుషస్వేంద్ర పురు
తమస్యకారోః ॥ 7

జ్యోతిర్యజ్ఞాయరోదసీ అనుష్యాదారేస్యామదురి
తస్యభూరేః ।

బూరిచిద్ధి తుజతో మర్త్యస్యసుపారాసో వసవో
బర్హణావత్ ॥ 8

శునం హువేమ మఘవానమింద్రమస్మిన్భరే నృతమం
వాజసాతౌ ।

శృణ్వంతముగ్రమూతయే సమత్సుఘ్నంతంవృత్రాణి
సంజితంధనానామ్ ॥ "9

ఈ సూక్తము మనము ప్రస్తుతము విమర్శించు విషయమును సాకల్యముగా విశదము గావించుచున్నది. ఇది పితరుల ధీశక్తి వివరణముతో ప్రారంభమగుచున్నది. 'పిత్ర్యాధీః' అనగా 'పితరుల ధీశక్తి'. ఆప్తులచే స్తుతింపబడిన స్వర్సంపన్న ధీశక్తియే యిది. అయాస్యుడు నవగ్వులకొఱకు కనిపెట్టిన సప్తముఖ భావనయే యిది. ఈ సూక్తమందు గూడ నిది పితరులగు నంగిరసుల ప్రసక్తి సందర్భముననే ప్రోక్తమైయున్నది. మొదటిఋక్కులోనే "హృదయోచ్చరితభావన స్తోమరూపముతో దాని కధిపతియగు నింద్రుని కడ కుద్గమించుచున్నద"ని వర్ణింపబడినది. ఇంద్రుడు భాసుర ధీశక్తియని నిరూపితమైనది. ఆ యింద్రుడు తేజోలోకమునకును దాని ప్రతిభలకు నధీశుడు; భావనలను

గోపులుగాను లేక వనితలుగాను, తద్భావనాధీశు నింద్రుని వృషభముగాను లేక వనితల నాధుడుగాను వర్ణించినట్లు వేదమందు సర్వత్ర కన్పించును. ఆ భావనలు తమ నాధుడైన యింద్రు నభిలషించుచు నాతని వెంటబడి యతని పై కుఱుకు చున్నట్లు చిత్రింపబడినది. ఉదాహరణమునకు 1-9-4వ ఋక్కులో "గిరః ప్రతిత్వాముద హాసత........వృషభం పతిమ్" అని చెప్పిరి. భాసుర గోగణములు బంధింపబడిన వ్రజము నుండి, యనగా నంతశ్చేతనాద్రి గుహలోనుండి, విముక్తి గావింపబడి యాత్మ యందుండి పైకెగయునట్లు చిత్రింపబడిన వైదిక మంత్ర భావనా లక్ష్య మా భాసురస్వరోద్బోధమే. స్వర్గాధీశుడగు నింద్రుడా వృషభము, గోగణాధీశుడు ('గోపతిః')

[218-2] ఋషి యీ భావన నింకను విపులముగ వివరించెను. "ఆ భావన యుచ్చరింపబడినప్పు డది విజ్ఞానమందు జాగరూకత వహించి యుండును;" (అనగా పణులయొక్క నిద్రకు లోబడకుండును); "ఓ యింద్రా! నీ యందు (నీకై) పుట్టినదానిని (219) గ్రహింపుము." "వేదమందీ సూత్ర మెడనెడ కన్పించును. మానవాత్మయం దుదయించి దైవాభిముఖముగా ప్రసరించు పరమార్థముల నా దేవుడు (దివ్యమూర్తి) కనిపెట్టి మానవ విజ్ఞానమందు దాని నెఱిగి, దానియెడ జాగ్రత్త వహింప వలెను. ('విద్ధి, చేతతః" మున్నగునట్టి వాక్యములను గమనింపవలెను.) వానియెడ నట్టి జాగరూకత లేనప్పు డవి మానుషార్థములుగానే యుండి పోయి దేవతలకు చెందకపోవును. ("దేవేషు గచ్ఛతి"). "అది పురాతనమైనది (సనాతనము), స్వర్జనితము. అది యుచ్చరితమైనపుడు జ్ఞాన మందు జాగరూకతతో నుండును. మంగళ శ్వేత వస్త్రములనుధరించినదై యది మన యంతరంగములో పితరులయొక్క పురాణ విజ్ఞానముగా నున్నది." ("సేయమస్మే సనజా పిత్ర్యాధీః") - (2వ ఋక్కు). తరువాత ఋషి యీ భావనను గుఱించి మఱియు నిట్లు వివరించును. "కవల తల్లి యుహామందు కవలను కనుచున్నది; జిహ్వాగ్ర పతితమై నిలుచు చున్నది; కవల దేహములు పుట్టినప్పుడొకదాని నొకటి యంటుకొని

యుండి తిమిర హంతలై దాహక శక్తియొక్క మూలమందు చరించు చున్నవి." (శివ ఋక్కు) ఈ ఋక్కులో పేర్కొనిన కవల గూఢార్థ మును గుఱించిన చర్చ ప్రస్తుత సందర్భమున కనవసరము. కాని యితర ఘట్టములందు వీరిరువురి నంగిరసులతోను. పరమోత్పత్తిని (సత్యపద మును) ప్రతిష్ఠించు ప్రవృత్తితోను మేళవించిరి. ఆ సందర్భములం దింద్రుడు వ్యక్తముచేసిన మంత్రము నా కవలలో ప్రతిష్ఠించెనని చెప్పిరి. (1-83-3) ఆ కవలు చరించు మూల స్థానాధీశుడైన దాహకశక్తి. తిమిర హంతకుడైన సూర్యశక్తియే. అందువలన నా మూలస్థానమే, పరమ పదము, సత్యమూలము, "ఋతస్య బుధ్నః"; "యమయము"లని పేర్కొనబడిన సూర్యజాత మిథునము గూఢ నీ కవలతో సంబంధము కలవారే యను విషయమును గూడ గమనింపవలెను. దశమ మండ లములో నంగిరస ఋషులతో సన్నిహిత సంబంధము కలిగి యున్నట్లు చిత్రింపబడిన 'యము'డు నితడే. (1).

[219-1] పైతృక భావనను. తిమిరహంతకులగు దాని పుత్ర యుగ్మము నీవిధముగా వర్ణించిన పిదప [220] విశ్వామిత్రుడా భావనను తొలుదొలుత రూపొందించిన పూర్వ పితరులను గుఱించియు. తిమిర శాయియైయున్న సూర్యుని, సత్యమును వారు తెలిసికొని సాధించిన విజ యమును వివరించి ప్రశంసించెను. "గోవులకై పోరాడిన పూర్వపితరు లను దూషించు మానవులెవరును లేరు." ("పూర్వపితరులను బం ధించి నిగ్రహింపగల మర్త్యశక్తి యేదియునులేద"ని యర్థము చెప్పిన బాగుగా నుండునని నా యభిప్రాయము.) పరాక్రమవంతుడు, కార్యసాధ

---

(1). దశమ మండలాంతర్గతమైన యమయమీ సంభాషణ నీ తత్త్వార్థ దృక్పథముతోనే యవగాహన చేసికొనవలెను. అందు చెలియలైన యమి తన సోదరుని కలసికొనుటను 'తదనంతర జన్మల' వఱకాపివేసినట్లు వివరింపబడినది. ఆ ఋక్కులో ప్రయుక్తమైన 'ఉత్తర' శబ్దమున కర్థము 'కాలాంతరమున' నని చెప్పుటకన్న 'ఉన్నతాంతర స్థితి' యని చెప్పుట సమంజసముగా నుండును.

కుడునైన యింద్రుడు వారికొటలను దుర్గమవ్రజముల నూర్ధ్వముఖముగా తర లించెను. —అచ్చట తన సఖులైన నవగ్వయోధులతో సఖుడుగా నింద్రుడు మోకాళ్ళమీద దోగాడుచు గోవులను వెంబడించి పదుగురైన దశగ్వులతో సత్యమును (సత్యమ్ తద్). తిమిరశాయియైయున్న యా సూర్యునిగూడ కనుగొనెను." (4-5 ఋక్కులు). ఈ హృతసూర్యుని తెలిసికొనుట, భాసురగోగణసంపాదన వేదమందు సర్వసామాన్య రూప కల్పనలే. కాని, వేదమం దెడనెడ వీనితో మేళవించి వర్ణింపబడియున్న మఱి రెండు రూపకల్పలగు గోక్షేత్రము, గోవునందు కన్పించి మధువును జోడించి విశ్వామిత్రుడు దీని యనంతర ఋక్కులో వివరించెను. "గోక్షేత్రమందు పాదములు గిట్టలునుగల (సంపదను), భాసురగోవు లందు కూడబెట్టబడిన మధువు నింద్రుడు కనుగొనెను." (6 వ ఋక్కు) (1). 'గో' శబ్దమునకు లాగుననే 'ఉస్రియా' (ఉస్రా) శబ్దమునకుగూడ కిరణమని యావని రెండర్థములున్నందున వేదమందిది సర్వత్ర 'గో' శబ్ద పర్యాయముగా వాడబడినది. వేదమందంతటను ఘృతము గోవులో కూడబెట్టబడినట్లు వర్ణించిరి. పణులీ ఘృతమును మూడు భాగములుగా గోవునందు దాచినట్లు వామదేవుడు చిత్రించెను; కాని కొన్ని ఘట్టము లలో దీనినే 'మధుమద్ఘృతమ'నియు (9-86-37) మఱికొన్ని ఘట్టము లలో కేవలము 'మధు'వనియు పేర్కొనిరి. ఘృతసోమములకు గల యీ సన్నిహితసంబంధమును మునుపే యితరసూక్తములలోగూడ గమనించి తిమి. 'గో' శబ్దార్థము నిశ్చితముగా తెలిసినందున నింతవఱకసంబద్ధముగను విచిత్రముగను కన్పడిన మధుఘృత సమన్వయ మిప్పుడు స్పష్టమగును. 'ఘృత' శబ్దమున 'కుజ్జ్వలముగ ప్రకాశించ'ని గూడ నర్థమున్నందున దానిని భాసుర గోవులందుత్పన్నమైన దీప్తి (గోతేజః ఫలితదీప్తి) యని

---

(1). 'నమేగోః'— 'నం' ధాతువునుండి పుట్టిన 'నమ' శబ్దమున కర్థము 'చరించు' 'బారులు తీరు'. గ్రీకు భాషలో 'నేమో' (Nemo). అందువలన 'నమ' శబ్దమున కర్థము "పశువులు బారులు తీరియుండుచోటు", లేక "పశువులు మేయు పచ్చిక బయలు"ని చెప్పవచ్చును.- గ్రీకులో (Namos.)

వివరింప వచ్చును. ఉజ్జ్వలోద్దీపిత చైతన్యమును (221) కూడబెట్టబడి యా గో (కాంతి) విమోచనముతోబాటుగా నుద్వారితమగునట్టి దేదీప్య భావనలోని ప్రవిమల విజ్ఞానముయొక్క భాసుర స్వరూపము; ఉత్తేజిత స్థితియం దనివార్యముగా సంభవించు ప్రహర్షము, కైవల్యానందమే సోమము. వేదానుసారము మానవ భావనయందు మూడు దశలున్నందున నామూడు దశల కధీశులగు సూర్యేంద్ర సోమ దేవతలమీద నాధారపడి యా ఘృతము గూడ మూడు భాగములుగా ప్రతిష్ఠితమగు చున్నది. అందు వలననే సోమ మద్రియొక్క మూడు సానువులమీద వేర్వేఱుగా మూడు భాగములుగా నర్పింపబడునట్లు చెప్పిరి. ఆ ముగ్గురు దేవతలయొక్క విశేష ధర్మములను బట్టి, సోమదేవుడు భౌతికేంద్రియ ప్రజ్ఞనుండియు, నింద్రు డూర్జస్వల ప్రజ్ఞనుండియు, సూర్యుడు పరిశుద్ధ మంత్రప్రజ్ఞ నుండియు, దివ్యతేజస్సును విడుదల గావింతురని యూహించుటకు సాహసించితిని. తన భాసుర సఖులకై యింద్రుడు దస్యులయొద్దనుండి జయించిన క్షేత్రమే యీ ఋక్కులో వర్ణింప బడినది; జరతములుగూడ మఱల తరుణములుగ పరిణమించునట్టి భాసుర గోగణములయాలవాలము, ప్రరాక్రమ యోధుడుగానున్న యగ్నియు నత్రికి కన్పించిన క్షేత్రమే యిది. దేవతలు యజ్ఞ ఫలితముగా మానవాత్మను కొనిపోవు దీప్త వాస మునకీ క్షేత్రము మఱొక రూపకల్పనము. ('క్షయ')

[221-1] అటుపిమ్మట విశ్వామిత్ర ఋషి 6,7 ఋక్కులలో నీ రూపకల్పనములోని గూఢార్థమును విశదీకరించును. "ఉదకములందు గుప్తముగా నిగూఢగుహ స్థితములుగా గావింపబడిన రహస్య విషయ మును తాను దక్షిణతో తన దక్షిణ హస్తమున ధరించెను. విజ్ఞానియై యతడు తమస్సునుండి జ్యోతిని విడదీయునుగాక! ("జ్యోతిర్వృణీత తమసో విజానన్"); మేము దురితమునుండి దూరమగుదుముగాక!" ఈ ఋక్కులలో నిర్దేశించిన విషయములు దక్షిణాదేవి స్వరూప మును తెలిసికొనుటకు గూడ తోడ్పడును. ఇతర ఘట్టములు కొన్నింటిలో నీ 'దక్షిణ'శబ్ద ముషోదేవికి విశేషణముగా వాడబడి

నట్లు కన్పించుచున్నది. మఱికొన్ని సందర్భములలో నీ దక్షిణాదేవి యజ్ఞ హవిస్సును పంచి పెట్టునట్లు వర్ణింపబడినది. ఉషస్సు దివ్య దీప్తి; దక్షిణ యుషస్సుతో నేతెంచు విజ్ఞాన వివేక ప్రతిభ. విశిష్ట విజ్ఞానములో యుక్తాయుక్తముల నెఱిగి తిమిరమునుండి తేజస్సును. కుటిలత్వమునుండి ఋజుత్వము. ననృతమునుండి సత్యమును విడదీయగల యింద్ర ప్రతిభయే దక్షిణ. విజ్ఞానములో నింద్రుని దక్షిణవామహస్తములు రెండు కార్యశక్తులు. (222) ఈ రెండు హస్తములను కలిపి 'గభస్తి' యని పేర్కొనిరి. ఈ గభస్తి శబ్దమునకు సామాన్యార్థము 'సూర్యకిరణము'; కాని 'ముంజేయి' యనిగూడ మఱొక యర్థమున్నది. ఈ హస్తద్వయ మింద్రుని యవగాహనాశక్తిద్వయము. బాహుర తురంగయుగ్మము. ('హరీ'). ఇంద్రునియొక్క యీ రెండు గుఱ్ఱములను సూర్యచక్షువు లనియు ("సూర్యచక్షసా") ("సూర్యస్యకేతూ") సూర్యగోచరశక్తు లనియె వర్ణించిరి. ఈ రెండుచేతులలో కుడిచేతి శక్తి కధిష్ఠానదేవి దక్షిణ. దీనిని దక్షిణశక్తియని గూడ పేర్కొనిరి. "దక్షిణో దక్షిణావాన్" అను వాక్యమునకు మూలమిదియే. యజ్ఞకార్య విశిష్టధర్మముల కధ్యక్షత వహించునది యీ విజ్ఞానవివేచనాశక్తి దక్షిణయే. హవిర్భాగములను సక్రమముగా పంచిపెట్టగల దీ శక్తియే. ఈ శక్తివలననే యింద్రుడు తన దక్షిణహస్తమందు సమీకృతమైన పణులనిధిని నిరాబాధముగా సురక్షితముగా పదిలము గావించును. మనకొఱకు గుహాలో సత్త్వోదకములందు గుప్తముగా నుంచబడిన యీ రహస్య విషయ మేమియో చివర చెప్పబడినది. పితరుల భావన యీ యుదకములందే ప్రతిష్ఠితముగావింపవలసినది. ("అప్సుధియందిషే"). అదియే హృతసూర్యుడు. తిమిరమునందు దాచబడి విజ్ఞానమువలన తెలిసికొనబడి బయటికి ప్రకటితముగావలసియున్న మానుష దివ్యసత్త్వమందలి నిగూఢ తేజము గూడ నిదియే. ఈ వెలుగు కేవలము భౌతిక కాంతి గాదను విషయము 'విజానన్' అను వాక్యమును ప్రయోగించినందువలన విదితమగుచున్నది. విశిష్టవివేకము వలననే దానిని కనుగొనగలము; సూర్యుని తెలిసికొనిన పిదప, దివ్యోషస్సు ప్రాదుర్భూతమైన తరువాత, తత్సూ

ర్వాను సత్త్వతిమిరమందు మానవులను బాధించుచుండు నొడుదుడుకులు, తప్పుడుస్రోవలు, దోషములు, పాపములనుండి (దురితాద్) దూరమై పోగలము. ఈ ఫలితములు ధర్మానురూపములగుటవలన నిచ్చటవర్ణింప బడిన ప్రకాశ మెట్టి సందర్భములోను భౌతిక కాంతి కానేరదు.

[222-1] యజ్ఞ కర్మానుష్టాన పరముగా చెప్పబడిన వ్యాఖ్యానము లలోను, ప్రకృతి శక్తుల పరముగా చేయు నిర్వచనములోను, పితరుల కార్యముగా నంగిరస గాథలో పేర్కొనబడిన యంశముల కూర్పు కేవల మతుకుల బొంతగానున్నది. ఆర్య ద్రావిడ ప్రజల చరిత్రముగా చేసిన యైతిహాసిక వివరణముగూడ నత్యంతాసంభవముగానే యున్నది కాని గో సూర్య సోమ మధువుల సంకేతములను తెలిసికొనిన తోడనే యా గాథలోని యంశముల పరస్పర సంబంధములన్నియు విశదమై సుసంగతములుగా స్పష్టమగుచున్నవి. ప్రతి సూక్తముయొక్క సమగ్ర సంపూర్ణార్థము, నానాసూక్తముల పరస్పర సన్నిహిత సంబంధ భావము సుబోధమగుచున్నది. మధువు (అనగా నానందము) గోవులో (అనగా సత్య తేజములో) నెట్లు సంక్షిప్తమై యుండునో (223) యవగతమగు చున్నది. మధువును ధరించియున్న గోవునకును (అనగా నానంద మంత ర్వ్యాప్తమైయున్న సత్యతేజమునకును) సూర్యునకును (అనగా దీప్తిమూల మగు తేజోధీశునకును) గల పరస్పర సంబంధము, నంగిరసుల పణిగో విజయమునకును (పణులను జయించి గోవులను మరల పరిగ్ర హించుటకును) తిమిర శాయియైన సూర్యుని తెలిసి కొనుటకును గల సంబంధము, దాని నేల సత్యావగమనమని పేర్కొనిరను విషయము, పాదములు గిట్టలున్న నిధికి (గోక్షేత్రమునకు) సంకేతార్థము, మున్నగు నిగూఢ విషయములన్నియు సుబోధములగుచున్నవి. పణులగుహ, వలుని బిలములో నుదకములందు గుప్తముగా దాచబడినవియు వృత్ర బంధమునుండి విముక్తి గావింపబడినవియు నగు సప్త స్రోతస్విను లయాస్యుని స్వర్విజయ సప్తముఖభావనచే గ్రహింపబడుట, సూర్యుడు గహలో నుండి విముక్తి గావింపబడుట, విశ్వవివేకవిజ్ఞానము తిమి రములోనుండి తేజమును విడదీయుట, దక్షిణా సరమల స్వరూపములు,

నట్లు కనిపించుచున్నది. మఱికొన్ని సందర్భములలో నీ దక్షిణాదేవి యజ్ఞ హవిస్సును పంచి పెట్టునట్లు వర్ణింపబడినది. ఉషస్సు దివ్య దీప్తి; దక్షిణ యుషస్సుతో నేతెంచు విజ్ఞాన వివేక ప్రతిభ. విశిష్ట విజ్ఞానములో యుక్తాయుక్తముల నెఱిగి తిమిరమునుండి తేజస్సును. కుటిలత్వమునుండి ఋజుత్వము. ననృతమునుండి సత్యమును విడదీయగల యింద్ర ప్రతిభయే దక్షిణ. విజ్ఞానములో నింద్రుని దక్షిణవామహస్తములు రెండు కార్యశక్తులు. (222) ఈ రెండు హస్తములను కలిపి 'గభస్తి' యని పేర్కొనిరి. ఈ గభస్తి శబ్దమునకు సామాన్యార్థము 'సూర్యకిరణము'; కాని 'ముంజేయి' యనిగూడ మఱొక యర్థమున్నది. ఈ హస్తద్వయ మింద్రుని యవగాహనాశక్తిద్వయము. బాహుక తురంగయుగ్మము. ('హరీ'). ఇంద్రునియొక్క యీ రెండు గుఱ్ఱములను సూర్యచక్షువులనియు ("సూర్యచక్షసా") ("సూర్యస్యకేతూ") సూర్యగోచరశక్తులనియె వర్ణించిరి. ఈ రెండుచేతులలో కుడిచేతి శక్తి కధిష్ఠానదేవి దక్షిణ. దీనిని దక్షిణశక్తియని గూడ పేర్కొనిరి. "దక్షిణే దక్షిణావాన్" అను వాక్యమునకు మూలమిదియే. యజ్ఞకార్య విశిష్టధర్మముల కధ్యక్షత వహించునది యీ విజ్ఞానవివేచనాశక్తి దక్షిణయే. హవిర్భాగములను సక్రమముగా పంచిపెట్టగల దీశక్తియే. ఈ శక్తివలననే యింద్రుడు తన దక్షిణహస్తమందు సమీకృతమైన పణులనిధిని నిరాబాధముగా సురక్షితముగా పదిలము గావించును. మనకొఱకు గుహలో సత్త్వోదకములందు గుప్తముగా నుంచబడిన యీ రహస్య విషయమేమియో చివర చెప్పబడినది. పితరుల భావన యీ యుదకములందే ప్రతిష్ఠితముగావింపవలసినది. ("అప్సుధియంధిషే"). అదియే హృతసూర్యుడు. తిమిరమునందు దాచబడి విజ్ఞానమువలన తెలిసికొనబడి బయటికి ప్రకటితముగావలసియున్న మానుష దివ్యసత్త్వమందలి నిగూఢతేజము గూడ నిదియే. ఈ వెలుగు కేవలము భౌతిక కాంతి గాదను విషయము 'విజానన్' అను వాక్యమును ప్రయోగించినందువలన విదితమగుచున్నది. విశిష్టవివేకము వలననే దానిని కనుగొనగలము; సూర్యుని తెలిసికొనిన పిదప, దివ్యోషస్సు ప్రాదుర్భూతమైన తరువాత, తత్పూ

ర్వను సత్యతిమిరమందు మానవులను బాధించుచుండు నొడుదుడుకులు, తప్పుడుత్రోవలు, దోషములు, పాపములనుండి (దురితాద్) మారమై పోగలము. ఈ ఫలితములు ధర్మానురూపములగుటవలన నిచ్చటవర్ణింప బడిన ప్రకాశ మెట్టి సందర్భములోను భౌతిక కాంతి కానేరదు.

[222-1] యజ్ఞ కర్మానుష్ఠాన పరముగా చెప్పబడిన వ్యాఖ్యానము లలోను, ప్రకృతి శక్తుల పరముగా చేయు నిర్వచనములోను. పితరుల కార్యముగా నంగిరస గాథలో పేర్కొనబడిన యంశముల కూర్పు కేవల మతుకుల బొంతగానున్నది. ఆర్య ద్రావిడ ప్రజల చరితముగా చేసిన యైతిహాసిక వివరణముగూడ నత్యంతాసంభవముగానే యున్నది కాని గో సూర్య సోమ మధువుల సంకేతములను తెలిసికొనిన తోడనే యా గాథలోని యంశముల పరస్పర సంబంధములన్నియు విశదమై సుసంగతములుగా స్పష్టమగుచున్నవి. ప్రతి సూక్తముయొక్క సమగ్ర సంపూర్ణార్థము, నానాసూక్తముల పరస్పర సన్నిహిత సంబంధ భావము సుబోధమగుచున్నది. మధువు (అనగా నానందము) గోవులో (అనగా సత్య తేజములో) నెట్లు సంక్షిప్తమై యుండునో (22.1) యవగతమగు చున్నది. మధువును ధరించియున్న గోవునకును (అనగా నానంద మంత ర్వ్యాప్తమైయున్న సత్యతేజమునకును) సూర్యునకును (అనగా దీప్తిమూల మగు తేజోధీశునకును) గల పరస్పర సంబంధము, నంగిరసుల పణిగో విజయమునకును (పణులను జయించి గోవులను మరల పరిగ్ర హించుటకును) తిమిర శాయియైన సూర్యుని తెలిసి కొనుటకును గల సంబంధము, దాని నేల సత్యానగమనమని పేర్కొనిరను విషయము, పాదములు గిట్టలున్న నిధికి (గోక్షేత్రమునకు) సంకేతార్థము, మున్నగు నిగూఢ విషయములన్నియు సుబోధములగుచున్నవి. పణులగుహ, వలుని బిలములో నుదకములందు గుప్తముగా దాచబడినవియు వృత్ర బంధమునుండి విముక్తి గావింపబడినవియు నగు సప్త స్రోతస్విను లయాస్యుని స్వర్విజయ సప్తముఖభావనచే గ్రహింపబడుట, సూర్యుడు గహలో నుండి విముక్తి గావింపబడుట, విశ్వవివేకవిజ్ఞానము తిమి రములోనుండి తేజమును విడదీయుట, దక్షిణా సరమల స్వరూపములు,

గిట్టలుగలనిధి నింద్రుడు తన దక్షిణహస్తమునందు ధరించుట, మున్నగు రహస్య విషయములకు సమాధాన మిప్పుడు విదితమగుచున్నది. ఈ యుత్తర పక్షావధారణమును సాధించు ప్రమాణముల శబ్దార్థములు మూలము నుండి బలాత్కరించి గ్రహింపబడినవి కావు. వేదమండలి స్థిరవాక్యము లలో దేనికిని యథేచ్ఛముగా సందర్భానుసారముగ నవసరమును బట్టి వేర్వేఱర్థములను తోచినయెడ తోచినట్లు చెప్పలేదు; ఒకే వాక్యము వేర్వేఱు సూక్తములలో ప్రయుక్తమైనప్పటికిని దానికి వేర్వేఱర్థములను చెప్పలేదు. వేద నిర్వచనమునకు మూలసూత్రమసంగతత్వమే యను వితర్క సిద్ధాంత మవసరములేకపోయినది. అంతేకాక వివిధ ఋగ్రూప ములయెడ చూపిన భక్తిశ్రద్ధాసక్తుల మేరకు వేదార్థము నిశ్చితముగాను, సంపూర్ణముగాను, సుసంగతముగాను, సరళముగాను, విశుద్ధముగాను క్షుణ్ణముగాను విదితమైనది.

[223-1] అందువలన నిప్పుడు విదితమైన యీ నిర్వచనమును యథార్థముగా వశిష్ఠసూక్తములవంటి నిగూఢ ఘట్టముల కన్వయించుట యుక్తమగును. అట్టి సూక్తములలో నొకటి 7-76. దీని నిప్పుడు పరిశీలిం తము. స్థూలదృష్టి కీసూక్తము భౌతికోషో వర్ణనగా కనిపించును. కాని, యాసూక్తమును గాఢముగా పరిశీలించినకొద్దీ యీ ప్రాథమి కాభిప్రాయ మంతరించి దానిలో నిగూఢముగా గర్భితమైయున్న గంభీరార్థము ప్రకటిత మగును. మనము నిరూపించిన సంకేతమును వర్తింపజేసిన తోడనే దాని వాస్తవార్థము స్పష్టముగా గోచరించును.

[7-76] "ఉదుజ్యోతి రమృతం విశ్వజన్యం విశ్వానరః సవితా దేవో అశ్రేత్ ।
ఋత్వా దేవానా మజనిష్ట చక్షురావిరకర్భువనం విశ్వముషాః ॥ 1
ప్రమేపంథా దేవయానా అదృశ్రన్నమర్ధన్తో వసుభి రిష్కృతాసః ।

అభూదు కేతురుషసః పురస్తాత్ప్రతీచ్యాగాదధి
హర్మ్యేభ్యః ॥ 2

తానీ దహాని బహులాన్యాసన్యా ప్రాచీనముదితా
సూర్యస్య ।

యతః పరి జార ఇవా చరన్త్యుషో దదృక్షే న పు
నర్యతీవ ॥ 3

త ఇద్దేవానాం సధమాద ఆసన్నృతావానః కవయః
పూర్వ్యాసః ।

గూళ్హం జ్యోతిః పితరో అన్వవిన్దన్త్సత్య మన్త్రా
అజనయన్నుషాసమ్ ॥ 4

సమాన ఊర్వే అధి సంగతాసః సంజానతే న యతన్తే
మిథస్తే ।

తే దేవానాం న మినన్తి వ్రతాన్యమర్ధన్తో వసుభిర్యా
దమానాః ॥ 5

ప్రతి త్వా స్తోమైరీళతే వసిష్ఠా ఉషర్బుధః సభగే తుష్టు
వాంసః ।

గవాం నేత్రీ వాజపత్నీ న ఉచ్ఛోషః సుజాతే
ప్రథమా జరస్వ ॥ 6

ఏషా నేత్రీ రాధసః సూనృతానాముషా ఉచ్ఛన్తీ
రిభ్యతే వసిష్ఠైః ।

దీర్ఘశ్రుతం రయిమస్మే దధానా యూయం పాత
స్వస్తిభిః సదా నః ॥

దేవతలచేత నంగిరసులచేతను సాధింపబడిన పరమోషః కాం

లందు సుర్యప్రభాత వర్ణనతో (224) సూక్తము ప్రారంభించుచున్నది. "సవితృదేవుడు విశ్వానరుడు విశ్వజన్యమగు నమృత జ్యోతిలోని కధిగ మించెను; ("జ్యోతి రమృతం విశ్వజన్యం"). (యజ్ఞ) కార్యమువలన దేవతల చక్షువు జననమొందెను; (లేదా, దేవతల సంకల్పశక్తివలన దివ్యదృష్టి యుద్భవించెను;) ఉషస్సు సర్వజగత్తును (లేదా సర్వభూతము లను భవ్యములను "విశ్వం భువం") వ్యక్తముగావించెను." (మొదటి ఋక్కు) మఱొక సందర్భమునం దీ సూర్యోది తామృత జ్యోతినే సత్య తేజమని ("ఋతం జ్యోతిః") పేర్కొనిరి. వేదమందు సత్యామృతములు సర్వదా సన్నిహితములుగ నుండును. అయాస్యుడు విశ్వజన్యుడై నప్పుడు కనుగొనిన సప్తముఖభావనచే ప్రసాదింపబడిన విజ్ఞాన తేజమే యిది. అందువలననే యీ వెలుగునుగూడ విశ్వజన్యమని వర్ణించిరి. ఈ కాంతి 'తురీయం స్విద్' అని పేర్కొన బడిన యయాస్యుని చతుర్థతలమునకు చెందినది. దానినుండియే మిగిలినవన్నియు సంభవించినవి, దాని సత్యము వలననే మిగిలినవన్నియు ననృతకుటిలముల పరిమిత రూపము లను త్యజించి బృహత్సర్వగతాత్మకముగా పరిణమించుచున్నవి. అందుచే దానిని దేవతల చక్షువనియు సకల భూతములను సాక్షాత్కరింపజేయు దివ్యోషస్సనియు పేర్కొనిరి!

[224-1] ఈ దివ్యదృష్టి కలుగుటవలన తత్ఫలితముగా మాన వునికి సుపథము ప్రత్యక్షమగును. ఈ దేవయానములు (ఇవి దేవత యానములు కావచ్చును, లేదా దేవతలగూర్చి యానములు కావచ్చును.) అనంత విస్తార దివ్యప్రవర్తనమునకు దారితీయునవి. "వసువులు రూపొందించిన గమనములుకలిగి యతిక్రమింపని (లేక, యుల్లంఘింపని) యానములు, దేవయానముల సుపథములు, నా యెదుట ప్రత్యక్షమైనవి. ముందుగ నుషోనేత్రము పొడచూపెను. మన నివాసములమీదుగా నామె మన సమక్షమున కేతెంచెను." (2 వ ఋక్కు) వేదమందు సర్వత్ర మానవాత్మ యధిగమించి విశ్రమించు నున్నత తలములను క్షేత్రము, ధామ మని నిర్దేశించినట్లే, యాత్మావాసములైన దేహములను గృహములు, హర్మ్యములని పేర్కొనిరి. మానవుడు పరంధామము నుద్దేశించి పయ

నము చేయు మార్గమే సుపథము. ఆత్మ వృద్ధిచెంది పొందవలసిన దివ్య జీవితధర్మములను, దివ్యవర్తనములను దేవయానము ఉల్లంఘింపవు. (అతిక్రమింపవు) ఐదవ ఋక్కులో నీ వాక్యము పునశ్చరితమైనయెడ నీ విషయము చక్కగా విశదీకరింపపడినది. మూడవ ఋక్కులో నుత్తరధ్రువప్రాంత మార్యుల పూర్వనివాసమను సిద్ధాంతమును బలపఱచు నట్టి యద్భుతరూపకల్పనము కనిపించుచున్నది. (225) "ఓ యుషోదేవి! పెక్కు రోజులు సూర్యోదయము కానక, నీవు నీ జారునివెంట నట్లే తిరుగుచు మఱల రానొల్లవేమో యనినట్లు కనిపించినది." ఈ చిత్రణము వాస్తవముగా నిశ్యంతరాయములేని యుత్తరధ్రువప్రాంతమందలి నిరంత రోషస్సుల దర్శనమే కావచ్చును, కాని దీనిలో నిమిడియున్న మానసిక తత్త్వార్థాభిప్రాయముగూడ స్పష్టముగానే కన్పించుచున్నది.

[225-1] మానుష పితరులైన పూర్వాంగిరసులు సాధించినవి యీ యుషస్సులే. "వారు (అంగిరసులు) సత్యాన్వితులు, పూర్వవిప్రులు, దేవతలతోబాటు ప్రముదితులైరి;" ("సధమాదః") ఈ వాక్యమునకు సాంప్రదాయికార్థము సముచితముకాదని సందేహముగా నున్నను, ప్రస్తుత మిచ్చట నా యర్థమునే గ్రహించితిని. (అనగా నంగిరసులుగూడ దేవతలతోబాటు సోమరసోన్మత్తులైరని దాని తాత్పర్యము.); పితరులు నిగూఢజ్యోతిని కనుగొనిరి; వారు సత్యమంత్రమును పొంది (అనగా, ప్రచోదితవాక్కులో నుచ్చరింపబడిన సత్యభావనను పొంది) యుషస్సును జననము గావించిరి. ('అజనయన్'); (4 వ ఋక్కు). ఆ యుషస్సు, సుపథము, దివ్యయానము, పితరుల నెచ్చోటికి గొనిపోయెనో ఋషి యైదవ ఋక్కులో జెప్పెను. ఆ గమ్యస్థానమును విస్తృత సమతలమని వివరించెను. దీనినే మఱొక చోట "ఉరౌ అనిబాధే", అనగా, "బాధింపబడని విస్తారము"ని పేర్కొనిరి. వృత్రుని సంహరించి, రోదసి నధిగమించినపుడు మానవులు పొందు విస్తృతపదము లేక భువనమని కణ్వుడు వివరించినది గూడ నీ గమ్యస్థానమే. అది యదితి యొక్క యనంత భువనము, బృహత్సత్యము. "ఉరుతర సానువునందు వారు సమీకృతులై వారి విజ్ఞానమును సమీకరించుకొందురు; (లేదా వారికి విశిష్టావబోధము కలుగును); అచ్చట పరస్పర సంఘర్షణమునకు తావు లేదు. వారు దేవ

కార్యములను క్షయముగావింపక (లేదా, పరిమితిగావింపక లేక, హాని లేనట్లు) యతిక్రమింపక (ఉల్లంఘింపక) వసువుల (బలము)తో (గమ్యము) నధిగమింతురు." (5 వ ఋక్కు). సప్తాంగిరసులు (దేవతలుగా గాని, మానుషపితరులుగా గాని) భావనయొక్క విభిన్నాంశముల కధినేతలని స్పష్టమగుచున్నది; ఆ భావన విజ్ఞానమే కావచ్చును, లేదా వాక్కు కావచ్చును; అది సప్తముఖభావన. బృహస్పతియొక్క సప్తాస్య వాణి; ఆ యురుతర సానువునందు (బృహత్సత్యపదమందు) నా సప్త భావనలు, వాక్కులును విశ్వవిజ్ఞానములో సమైక్యమగును. మానవులు దివ్యప్రవర్తనల నతిక్రమించునట్లు (ఉల్లంఘించునట్లు). దోషకౌటిల్యానృతములు, (226) మానుషస్థితి చేతనా భావనల యొక్క విభిన్నాంశముల మధ్య పరస్పర సంఘర్షణములను గలిగించి. మానవులను సంభ్రాంత మోహితులుగా జేయును. అట్టి దోషకౌటిల్యానృతములు దివ్యదృష్టిచేతను. దివ్యోషస్సులచేత నంతరించును.

[226-1] చివరి ఋక్కులలో దివ్యానందమయమైన యుషస్సును గోగణనేత్రిగాను సౌభాగ్యసమృద్ధి కధినేతగాను. సత్యానందములకు మార్గదర్శిగాను (సూనృతానామ్) వశిష్ఠులు స్తుతించి వేడుకొనిరి. పూర్వవిప్రులగు మానుష పితరులు సాధించిన విజయమునే వారు కాంక్షించుచున్నారు. అందువలన నా యంగిరసులు మానవులు.గానుండినవారేయనియు కేవలము దేవతలు గారనియు తెలియుచున్నది. అదియేమైనప్పటికి నంగిరసగాథలోని ముఖ్యాంశములన్నియు వేదమందు నిర్దిష్టముగా నిర్ణీతములై యున్నవి. ఇక పణి సరమల నిర్ధారణానిరూపణములు మిగిలియున్నవి. ఇప్పుడు చతుర్థమండలములోని ప్రారంభసూక్తములలోకొన్ని ఘట్టములను పరిశీలింతము. దానియందు మానుష పితరులను స్ఫుటముగా పేర్కొని వారు సాధించిన విజయములను వర్ణించియున్నారు. వామదేవ ప్రోక్తమైన యీ సూక్తము లత్యంత భాసురములై విజ్ఞానమును వెదజల్లుచున్నవి. వేదసూక్తములలో నత్యంత హృదయంగమములు నాకర్షణీయములైన యీ సూక్తము లంగిరసగాథలోని యీ యంశములను తెలిసికొనుటకు తోడ్పడుచున్నవి.

పితరుల విజయములు

[227-1] దివ్యజ్వాల, కవిక్రతువగు నగ్నిదేవతాకముగా వామదేవఋషి ప్రోక్తమైన చతుర్థమండలాంతర్గత సూక్తముల భాష ఋగ్వేదములో నత్యంత నిగూఢమైనది. అయినను వైదిక ఋషులు ప్రయోగించిన యన్వర్థరూపకల్పనములను దృష్టిలో సుస్థిరముగా నుంచుకొనిన యెడల నా సూక్తాభిప్రాయములు గూడ సుజ్ఞేయమే యగును. వేదసంకేతములను విస్మరించినవారి కదియంతయు దుర్బోధమై తళతళమని ప్రకాశించు నస్పష్టమైన మెఱపులలాగున నసందర్భ ప్రలాపముగా కనిపించును. దర్శనముల నభ్యసించు విద్యార్థియా శాస్త్ర పరిభాషను విధిగా తెలిసికొనవలసినట్లే, వ్యాకరణ శాస్త్రము నభ్యసించు నతడు పాణిని సూత్రములకు వర్తించు పరిభాషను తెలిసికొనుట యవసరమైనట్లే. వేదాధ్యేత లనుక్షణము మనము నిరూపించిన సుస్థిర సంకేతములను విస్మరింపక యనువర్తించినప్పుడే సూక్తాభిప్రాయముల నవగాహనము చేసికొనగలరు. వామదేవుడు మానుషపితరుల విజయములను గుఱించి చెప్పిన విషయములను తెలిసికొనుట కవసరమైన వైదిక సంకేత రూపకల్పనా జ్ఞాన మిప్పటికి లభ్యమైనది.

[227-2] తొలుత నా విజయమేమి యని స్పష్టముగా హృద్గతము చేసికొనుటకు శక్తిపుత్రుడు పరాశరు డొక ఋక్కులో సూత్రప్రాయముగా చెప్పిన వివరణము నుదహరింతుము.

[1-71-2] "వీళూచిద్దృళ్హా పితరో న ఉక్థైరద్రిం రుజన్న
ఙ్గిరసో రవేణ।
చక్రుర్దివో బృహతో గాతు మస్మే అహః స్వర్వి
దుః కేతుముస్రాః॥"

"మా పితరులు తమ మంత్రములతో దుర్గమ దృఢ స్థావరములను బ్రద్దలు గొట్టి తెఱచిరి; అహో! అంగిరసులు తమ రవముతో నద్రిని పగులగొట్టి తెఱచిరి; బృహద్దివమునకు త్రోవ జేసిరి; వారహస్సును, స్వర్గమును, దృష్టిని, భాసురగోవులను, కనుగొనిరి." ఇది మనల నమృతత్వమునకు నడిపించునని యీ పరాశరుడే మఱొక ఋక్కులో చెప్పెను:

[1-72-9] "ఆ యే విశ్వా స్వపత్యాని తస్థుః కృణ్వానాసో అమృతత్వాయగాతుమ్ ।
మహ్నామహద్భిః పృథివీ వితస్థేమాతా పుత్రైరదితిర్ధాయసేవేః ॥

"వారు సుఫల భరితములగు నన్నిటిలో ప్రవేశించి యమృతత్వమునకు మార్గముగావించిరి. (228) తనమహత్తువలనను మహాత్ముల వలనను పృథివి వారికై విస్తృతమై నిలబడినది. తల్లి యదితి తన పుత్రులతో నుద్ధరించుట కేతెంచెను." — "అనంతోద్వ్యతలముల మహత్తుచేతను, నానాభువనాధీశుల గొప్పదివ్యశక్తుల బలముచేతను, భౌతికస్థితి తన పరిమితి బంధ శృంఖలములను త్రెంచివైచి విజ్ఞానము కొఱకు వికసించును; ఈ నూతనవిస్తృతియం దనంతచైతన్యము, మాతృదేవియునగు నదితి తన పుత్రులతో (అనగా పరమపురుషుని దివ్యశక్తులతో) విచ్చేసి పృథివి యొక్క నూతన విస్తృతి నుద్ధరించు" నని దాని తాత్పర్యము. ఇదియే వేదమందం తట వివరించిన యమృతత్వము.

[228-1 దీనిని కనిపెట్టి వృద్ధిగావించు సాధనములనుగూడ పరాశరుడే సిగూఢముగానైనను స్పష్టహృదయంగమ శైలిలో సంక్షిప్తముగా వేఱొక ఋక్కులో వివరించెను:

[1-71-3] "దధన్నృతం ధనయన్నస్యధీతి మాదిదర్యోదిధిష్వో విభృత్రాః ।
అతృష్యన్తీరపసోయన్త్యచ్ఛా దేవాఞ్జన్మ ప్రయసా వర్ధయన్తీః ॥"

"వారు సత్యమును పరిగ్రహించిరి; (ధరించిరి); వారు దాని భావనా సమృద్ధతను వృద్ధిగావించిరి; పిమ్మట నా యార్యులు (ఉన్నతాశయమునకు పాటుపడువారు) భావనయందు దానిని ధరించి (పరిగ్రహించి) తమ సత్త్వవర్తనమునందంతట ప్రసారితముగావించి భరించిరి."— 'విభృత్రాః' అను వాక్యములో చిత్రించిన రూప మా సత్యముయొక్క బోధనాభావనను మన సత్త్వవర్తనములో సర్వాంశములందును పరిగ్రహింపబడుటను సూచించుచున్నది. దీనినే సామాన్యవైదికరూపముతో దాదాపిదే భాషలో మఱొక సందర్భమునందు "అప్సుధియంధిషే" యనగా సప్తజలములందన్నిటియందున్న సప్తముఖభావన యని చెప్పిన వాక్యమును మునుపే గ్రహించితిమి. పైన నుదహరించిన ఋక్కులో వెంటనే రెండవ పాదమునందు చిత్రించిన రూపకల్పన మీ విషయమును దృఢపఱచుచున్నది. "కర్మలను చేయువారు దాహములేని దానికడకు (ఉదకముల కడకు) పోవుదురు. అట్లానందభరితులగుటవలన దివ్యజననములు వృద్ధియగును."— "సప్తగుణ (సప్తధాయక) సత్యచైతన్యము సంతృప్తినొందిన సప్తవర్తనసత్త్వమందు మన యాత్మయొక్క తృష్ణను పరితుష్టిగావించి యంతరంగములో దివ్య జననములను వృద్ధిగావించున"ని దాని తాత్పర్యము. ఇదియే యమృతత్వప్రవృద్ధి. తదనంతర వేదాంతులు సచ్చిదానందమని పేర్కొనిన దివ్య పరమాత్మయొక్క త్రి-ఏక రూపసాక్షాత్కారము (సత్-చిత్-ఆనంద).

[223-2] మన ప్రస్తుత పరిమిత మర్త్యత్వ స్థానమున నమర విశ్వాత్మక జీవితమును దృఢనియతముగావించు నట్లు మానవాత్మలో విశ్వేదేవతల సత్యజనన ప్రవర్తనలు సర్వత్ర వ్యాప్తిజెందునను నర్థమును మఱింత స్పష్టముగా నీపరాశరుడే మఱొక సూక్తములో విశదముగావించెను.

[1-68] "శ్రీణన్నుపస్థాద్దివం భరణ్యుః స్థాతుశ్చరథమక్తూన్ వ్యూర్ణోత్ ।

పరియ దేషా మేకో విశ్వేషాం భువద్దేవో దేవానాం
మహిత్వా॥ 1. 2
ఆదిత్తే విశ్వే క్రతుం జుషన్త శుష్కాద్యద్దేవ జీవో
జనిష్ఠాః ।
భజన్త విశ్వే దేవత్వన్నామ ఋతం సపన్తో
అమృతమేవైః॥ 3. 4.
ఋతస్య ప్రేషా ఋతస్య ధీతిర్విశ్వాయుర్విశ్వే
అపాంసిచక్రుః ।
యస్తుభ్యం దాశాద్యోవాతే శిక్షాత్తస్మై చికిత్వాన్ర
యిందయస్వ॥ 5. 6

"దివ్య కవిక్రతువగు నగ్ని స్వర్గారోహణముచేసి తన మహిమతో నీ విశ్వేదేవతల నందఱిని పరివేష్టించి యేకైకదేవుడైనప్పుడు చరాచరములన్నిటియొక్క యంధకారాచ్ఛాదనమును వివృతము గావించును. అప్పుడే ఓ దేవా! నీవు శుష్కమైనదానినుండి. (అనగా కేవల మన్నమయతత్త్వమునుండి)....(సత్యస్రోతస్వినుల యుదకములచే తడుపబడనందువలన దాని నెండిపోయిన యెడారియందురు) జీవాత్మగా జననమొందినప్పుడే విశ్వమంతయు సంకల్పమును సమ్మతించి యా కార్యములో (క్రతువులో) విలీనమగును; గమనమువలన సత్యామృతత్వమును పొంది దేవత్వము ననుభవించును; ఋతప్రేషణము. ఋత ధీతి (సత్య ప్రచోదనము, సత్యభావనము) విశ్వజనీనము సర్వవ్యాప్తము నగును. దానియంధు విశ్వప్రవర్తన యంతయు పరిపూర్ణసిద్ధి పొందును.

[229-1] ఆధునిక శాస్త్రవిజ్ఞానమందు వైదిక సప్తస్రోతస్వినులు పంజాబు రాష్ట్రములో ప్రవహించు లౌకిక నదులని పాశ్చాత్యపండితుల దౌర్భాగ్య వ్యాఖ్యానములు చాటుచున్నవి. మానుష పితరులు, పూర్వ విప్రు లంగిరస ఋషులు తమ యాధ్యాత్మిక జీవితమందు తపోయజ్ఞముల

వలన సంపాదించిన విజ్ఞానానుభవములలో నీ సప్తస్రోతస్వినుల భావన పాశ్చాత్యుల దురభిప్రాయమున కెంత దూరముగా నున్నదో తెలిసికొనుటకు పరాశరు డీ వాహినులనుగుఱించి నిర్దిష్టముగా స్పష్టముగా జెప్పిన రెండుఋక్కులనుదహరించి పరిశీలింతము:

[1-73-6] "ఋతస్యహి ధేనవో వావశానాః స్మదూధ్నీః పీపయన్త ద్యుభక్తాః ।
పరావతః సుమతిం భిక్షమాణా విసిన్ధవః సమయా సస్రురద్రిమ్ ॥

సంతుష్టమైన పొదుగులుగల సత్యమును పోషించు ధేనువు లంబాయని యఱచుచున్నవి. స్వర్గములో ననుభవించునవి యతనిని పోషించెను. పరమ పదమునుండి (ఊర్ధ్వతలమునుండి) భిక్షగా సుబోధమును (విజ్ఞానమును) గైకొని స్రోతస్విను లద్రిమీద విస్తారముగాను సమముగాను (ఒడుదుడుకులులేక) ప్రవహించెను."

[1-72-8] "స్వాధ్యో దివ ఆ సప్తయహ్వీ రాయో దురో వ్యృతజ్ఞా అజానన్ ।
నిదద్గవ్యం సరమా దృళ్హమూర్వం యేనానుకం మానుషీ భోజతే విట్ ॥"

ఇతర సూక్తములలో సామాన్యముగా నదులకు వర్తించు వచనములనే యీ ఋక్కులో గోవులకు వర్తింపజేసి యిట్లు వర్ణించెను. "సప్తదివ్య మహిమలు భావనను యుక్తముగా (230) ప్రతిష్ఠించి సత్యము నెఱిగి యపవర్గద్వారములను విజ్ఞానముతో దర్శించినవి; సరమ భాసుర గోవిస్తృతిని, వేగమును, తెలిసికొనెను; దానివలన మానవు డానందము ననుభవించును." దీనిని బట్టి యీ వాహినులు పంజాబులోని నదులు కావనియు, స్వర్వాహినులనియు, సత్యస్రోతస్వినులనియు, విజ్ఞానమందు సత్యమును పరిగ్రహించి దానితో మానవుల కానంద ద్వారములను తెఱచు

నట్టి సరస్వతీదేవితో సమానమైన దేవతలనియు స్పష్టమగుచున్నది. (1) గోవులను కనుగొనుటకును, స్రోతస్వినుల ప్రవాహమునకును, గల సన్నిహితసంబంధము మునుపే వివరించిన విషయముగూడ నిచ్చట గోచరించుచున్నది. పూర్వ విప్రులు మానవులకై సాధించిన సత్యామృతత్వములు రెండు నేకైకకార్యమునకు చెందిన యంశములేగాని విభిన్నములైనవి కావనియు స్పష్టమగుచున్నది.

[230-1] అంగిరసులు సాధించిన విజయము సత్యామృతత్వసంపాదనము "బృహద్ద్యో' అని 'స్వర్' అని పేర్కొనబడిన భువనము సామాన్య పృథివీవ్యోమముల కూర్ధ్వముగానున్న సత్యతలమనియు, (ఈ పృథివీవ్యోమములు భౌతికమానసికతత్త్వములు) నంగిరసులు దర్శించినది దివ్యశుని సరమ యనుగమించిన సత్యపథ మమృతత్వమునకు మార్గమే యనియు, ('అమృతత్వాయగాతుమ్' 1-72-9), నంగిరసులు సంపాదించిన యహస్సు,(కేతు)ఉషస్సాక్షాత్కారము విజ్ఞానమయ చైతన్యమునకు(సత్య, లోకమునకు) ప్రయుక్తమైనదృష్టి యనియు, పణులయొద్దనుండి బలాత్కారముగా గ్రహింపబడిన భాసురసూర్యగోగణ మయాస్యుని సప్తముఖ భావనయందు సత్యధీ (లేదాసత్యసంకల్పము 'ఋతస్యధీతిః') సంపూర్ణరూపము దాల్చుటకు సహకరించు విజ్ఞానమయచైతన్య (231) ప్రతిభలే యనియు, సత్త్వాద్రిగుహయందు నిగూఢముగా నంతర్హితమైయున్న మర్త్యత్వముయొక్క తమోవృత సత్యచైతన్యమే వైదిక తిమిరమనియు, నీ తమోఘూయిష్ఠాం తశ్చైతన్యములోనుండి యా సత్యసూర్యుని పునర్గ్రహించుటయే రజనీతిమిరములోపడియున్న హృతసూర్య పునర్లబ్ధి యనియు, దివ్యసత్యామృతత్వస్థితియందు రూపొందింపబడి పృథివీతలమునకు మానవ

---

(1). 1-32-8 వ ఋక్కునందు హిరణ్యస్తూపాంగిరసుడు వృత్రునియొద్దనుండి విముక్తిగావింపబడిన యుదకములను "మనోరుహాణాః". అనగా "మనస్సునధిరోహించునవి" యనియు, నింకొక తావున నా యుదకములనే "అపోవిచేతసః", అనగా "జ్ఞానోదకముల"నియు, (1-83-1) వర్ణించిన సందర్భములు గమనింపదగినవి.

స్థితి సాధనాశక్తి ప్రవర్తనలమూలముగా నవతరించిన సప్తవిధచైతన్య ప్రవాహములే సప్తస్రోతస్వినులనియు, స్పష్టమైనది. అటులనే యంతశ్చైతన్యమునుండి సత్యమును వెలువడనీయక యడ్డుపడుశక్తులే పణులనియు, విజ్ఞాన చైతన్యప్రతిభల నపహరించి మానవాత్మను మఱల నిశీథములోనికి పడద్రోయుటకు పణులు సర్వదా ప్రయత్నించుచుందురనియు, భాసుర సత్యవాహినుల స్వేచ్ఛాగమనమును నిగ్రహించి నిరోధించు శక్తియే వృత్రుడనియు, మానవాత్మను తిమిరమునుండి యమృత సత్యతేజమునకు కొంపోవు సత్యప్రేరణమును భాసురప్రచోదనమును నా వృత్రుడే యరికట్టువాడనియు, ("ఋతస్య ప్రేషా", "ద్యుమతీమిషమ్", 7-5-8). పణి వృత్రాదుల చర్యలకు ప్రతికూలముగా నదితి పుత్రులు భాసుర దివ్యశక్తులనంతచైతన్యజనితశక్తులగు దేవతలు మర్త్యమానవుడు దివ్యత్వమునందుకొనుట కవసరమైన విధముగా మానవాత్మలో జననమొంది సాక్షాత్కరించి వృద్ధిచెందుదురనియు, మానవాత్మను సత్యపథమందు నడుపు సమర యోధుడును యజ్ఞకార్యమునుచేయించు పురోహితుడును దివ్యాగ్నిదేవుడేయనియు. నా యగ్నిదేవుడు మానవాత్మలో నేకమై సర్వవ్యాపకుడై తదితర విశ్వేదేవతలనందఱిని తనలో నావాహనము చేసికొనుటయే యమృతత్వధారణమనియు, మానవాత్మయానమునకు గమ్యము, తుది నెలవునైన సత్యతల మా యగ్నిదేవుని స్వస్థానము, దేవతలందఱి జన్మస్థలము ననియు, నా సత్యామృతత్వమే యానందాపవర్గము, ననంతాధ్యాత్మిక సంపన్న సౌభాగ్యస్థితియుననియు, నా యాధ్యాత్మిక సంపదనే రత్న, రయి, వాజ, రాధస్, మున్నగు సంకేతనామములతో పేర్కొనిరనియు, మానవాత్మ పురోగమన సిద్ధి కొఱకు సరస్వతీ జామినులు, సప్త స్రోతస్వినులు, సరమయును కనిపెట్టిన సత్యమును వృద్ధి (ఋతావృధః) గావించు వారి కొక్కమాపున నపావృతమగు దివ్య సదసద్ద్వారములే యపవర్గ ప్రవేశములనియు ("రాయోదురః"), నింద్ర (232) బృహస్పతులు భాసుర గోగణముల నూర్ధ్వముఖముగా నీద్వారముల కడకును బృహత్సత్యముయొక్క నిర్వికార నిరాబాధ విస్తృతాపారము

లందలి యురు క్షేత్రముల కడకును నడిపింతురనియు, మనకిప్పుడు తెలిసినది

[2.2-1] పరాశరుడిట్లు సువ్యక్తముగా ప్రకటించిన తాత్పర్య మునే వామదేవుడు నిగూఢముగా సాంకేతిక పరిభాషలో ప్రదర్శించెను. పై ననుదహరించిన ఋక్కుల తాత్పర్యము బుద్ధిస్థములైన యెడల వామదేవ సూక్తములుగూడ సులభముగా నర్థమగును.

[4-1] "త్వామ్హ్యగ్నే సదమిత్సమన్యవో దేవాసః।
దేవమరతిం న్యేరిర ఇతి క్రత్వా న్యేరిరే।
అమర్త్యం యజతమర్త్యేష్వా దేవ మా దేవమ్ ।
జనత ప్రచేతసం విశ్వమా దేవం జనత ప్రచేతసమ్॥ 1

స భ్రాతరం వరుణమగ్న ఆ వవృత్స్వ దేవాన్ ।
అచ్ఛాసుమతీ యజ్ఞవనసం జ్యేష్ఠం యజ్ఞ వనసమ్ ।
ఋతావాన మాదిత్యం చర్షణీ ధృతం రాజానం చర్షణీ ధృతమ్ ॥ 2

సఖే సఖాయమభ్యా వవృత్స్వాశుం ।
న చక్రం రథ్యేవ రంహ్యాస్మభ్యం దస్మరంహ్యా ।
అగ్నే మృళీకం వరుణేసచా విదో మరుత్సు విశ్వ భానుషు ।
తోకాయ తుజే శుశుచానశం కృధ్య స్మభ్యం దస్మశంకృధి ॥ 3

త్వంనో అగ్నేవరుణస్య విద్వాన్దేవస్య హేళోఽవయా
సిసీష్ఠాః ।
యజిష్ఠో వహ్నితమః శోశుచానో విశ్వా ద్వే
షాంసి ప్రముముగ్ధ్యస్మత్ ॥ 4

సత్వంనో అగ్నేఽవమోభవోతీ నేదిష్ఠో అస్యా ఉషసో
వ్యుష్టౌ ।
అవ యక్ష్వనో వరుణం రరాణో వీహి
మృళీకం సుహవోన ఏధి ॥ 5

అస్య శ్రేష్ఠాసుభగస్య సందృగ్దేవస్య చిత్రతమా
మర్త్యేషు ।
శుచి ఘృతం న తప్త మఘ్న్యాయాః
స్పార్హా దేవస్యమంహనేవ
ధేనోః ॥ 6

త్రిరస్యతా పరమాసన్తి సత్యాస్పార్హా దేవస్య జని
మాన్యగ్నేః ।
అనన్తే అన్తః పరివీః ఆగాచ్ఛుచిత శుక్రో
అర్యోరోరుచానః ॥ 7

సదూతో విశ్వేదభివష్టి సద్మాహోతా హిరణ్యరథో
రంసు జిహ్వః ।
రోహిదశ్వో వపుష్యో విభావా సదారణ్వః
పితుమతీవ సంసత్ ॥ 8

సచేతయ న్మనుషో యజ్ఞబన్ధుః ప్రతం మహ్యారశనయాన
యన్తి ।

సక్షేత్యస్య దుర్యాసుసాధన్దేవో మర్తస్య
సధనిత్వమాప ॥ 9

సతునో అగ్నిర్నయతు ప్రజానన్నచ్ఛారత్నం దేవ
భక్తం యదస్య ।

ధియాయద్విశ్వే అమృతా అకృణ్వన్ద్వౌ
ష్పితాజనితా సత్యముక్షన్ ॥ 10

సజాయత ప్రథమః పస్త్యాసుమహోబుధ్నే రజసో
అస్యయోనౌ ।

అపాదశీర్షా గుహమానో అన్తాయో
యువానో వృషభస్యనీళే ॥ 11

ప్రశర్ధ ఆర్త ప్రథమం విపన్యా ఋతస్య యోనా
వృషభస్యనీళే ।

స్పార్హోయువా వపుష్యో విభావా సప్త
ప్రియాసోఽజనయన్త వృష్ణే ॥ 12

అస్మాక మత్ర పితరో మనుష్యా అభిప్రసేదు రృతమా
శుషాణాః ।

అశ్మవ్రజాః సుదుఘావవ్రే అన్తరుదుస్రా
ఆ జన్నుషసో హువానాః ॥ 13

తేమర్మృజత దదృవాంసో అద్రింత దేషామన్యే
అభితో విహోచన్ ।

పశ్వయన్త్రాసో అభికార మర్చన్విదన్త
జ్యోతిశ్చకృపన్తధీభిః ॥ 14

తే గవ్యతా మనసాదృధ్రముబ్ధంగా యేమానం పరి
షన్త మద్రిమ్ ।
దృళ్హం నరో వచసా దైవ్యేన వ్రజం
గోమన్త ముశిజోవివవ్రుః ॥ 15

తే మన్వత ప్రథమం నామధేనోస్త్రిః సప్తమాతుః
పరమాణివిన్దన్ ।
తజ్జానతీ రభ్యనూషతవ్రా ఆవిర్భువ దరుణీ
ర్యశసాగోః ॥ 16

నేశత్తమో దుధితం రోచత ద్యౌరుద్దేవ్యా ఉషసో
భానురర్త ।
ఆసూర్యో బృహతస్తిష్ఠ ద్రజాన్ ఋజు
మర్తేషు వృజినాచపశ్యన్ ॥ 17

ఆదిత్పశ్చా బుబుధానా వ్యఖ్యన్నాది ద్రత్నం ధార
యన్త ద్యుభక్తమ్ ।
విశ్వేవిశ్వాసుదుర్యాసు దేవా మిత్ర ధియే
వరుణ సత్యమస్తు॥ 18

అచ్ఛావోచేయ శుశుచానమగ్నిం హోతారం విశ్వ
భరసంయజిష్ఠమ్ ।
శుచ్యూధో అతృణన్నగవా మన్ధో నపూతం
పరిషిక్తమంశోః ॥ 19

విశ్వేషామదితిర్యజ్ఞియానాం విశ్వేషామతిథిర్మా
నుషాణామ్ ।
అగ్నిర్దేవానామవ ఆవృణానః సుమృళీకో
భవతు జాతవేదాః ॥ 20

వామదేవుని ప్రారంభ సూక్తములు కవిక్రతువగు నగ్ని దేవతా కములు. మానవ యజ్ఞమును నిర్మించి మానవునియందు జ్ఞానదృష్టిని (కేతు) మేల్కొలుపు యజ్ఞ బంధువని వామదేవుడా యగ్నిదేవు నా మంత్రించును. (4-1-9) "సచేత యన్మనుషో యజ్ఞ బంధుః" "అట్లు చేయుచు నా యగ్నిదేవు డీ ద్వారయుత మర్త్య దేహమందు క్రతు కార్య సిద్ధి పడయుచు వసించును; దేవుడైన యతడు మర్త్యుని సిద్ధికి సాధన ముగా నేతెంచెను"- "సక్షేతి అస్య దుర్యాసు సాధన్. దేవో మర్తస్య సాధ నిత్వమ్ ఆప." మఱునటి ఋక్కులో నతడు సాధించునదేదియో వివరించెను. "తండ్రియైన 'ద్యౌస్పిత' సత్యమును వర్షించుటచేత నమర్త్యులందఱి భావనవలన సృజింప బడినదియు దేవతలందఱిచేత ననుభవింప బడునదియు నగు నతని విజ్ఞానములోని యానందమును గూర్చి మమ్మాయగ్ని నడిపించుగాక !" (10 వ ఋక్కు) సత్య విజ్ఞాన మం దమృత దివ్యమూర్తి యొక్క శక్తులన్నియు తమ కార్యమును నిర్వ హించుటవలన నా విజ్ఞాన ప్రోద్బలము వలను సృజింపబడినట్లు పరా శరుడు పేర్కొన్న యమృతానందమే యిది. 'ఉక్షన్' శబ్ద ప్రయోగము వలన 'నా సత్యమును వెలువరించుట' యని వామ దేవుడు వర్ణించినది పరాశరుడు చెప్పిన యుదక వర్షమే యని స్పష్టమగుచున్నది. అద్రి మీద సప్త సత్య స్రోతస్వినుల సమవ్యాపనమని పరాశరుడు చెప్పినదిదియే.

[232-2] అటుపిమ్మట వామదేవుడు సత్యమందు, దాని పూర్వ సదనమందు, దాని యుదకములలో నీ మహచ్ఛక్తి, ప్రథమశక్తి, పరమ శక్తి, యగ్ని పుట్టుకను ప్రశంసించెను. "బృహల్లోకమూలములో, దాని గర్భమం దుదకములలో నతడు జనన మొందెను, (అనగా నది దాని యధిష్ఠానము. జన్మస్థానము, పూర్వ నివాసము.) శిరఃపాదములులేని యతని యాద్యంతములను గుప్తముగావించి (కనిపించకుండ) వృష భము యొక్క కొట్టములో తన పనికి (2-3) పూనుకొనెను." (11వ ఋక్కు)ఇచ్చట వృషభము పురుషున, కీశ్వరునికి సంకేతము. అగ్ని, కవి క్రతువు. విజ్ఞానమును సత్యచైతన్యములో పనిచేయును; వృషభము లేక

పరిమ పురుషుని కొట్టి మతని నివాసము, స్వస్థానము, సత్యతలము; అగ్ని భువనములను సృజించును; కాని యతని యాద్యంతములనెడి శిరఃపాదములు కానరావు; అతని శిర మూర్ధ్వతలమున కేవలము జ్యోతిర్మయమైన చైతన్యమందు, నాతని పాదములు కేవలము తిమిరావృతమైన యంతశ్చైతన్య మందును దాగియున్నవి; అతడు తనపని నీ రెంటి మధ్య కొనసాగించును. సత్యతలమునుండి ప్రథముడుగాను పరమశక్తిగాను పురోగమించును. ఆనందముయొక్క సప్త శక్తులవలన వృషభమునకు లేదా యీశ్వరునకు జన్మించును. "సత్య స్థానమందు వృషభావాసమునం దుజ్జ్వల విజ్ఞానముచే యౌవనముతో, దేహ పుష్టితో, విస్తృత ప్రకాశముతో నతడు స్పృహణీయుడై ప్రథమశక్తిగా పురోగమించెను; సప్తప్రియు లాతని నీశ్వరునివలన కనిరి." (12వ ఋక్కు)

[233-1] పిమ్మట ఋషి మానుషపితరుల సిద్ధిని వివరించుచున్నాడు—"అస్మాక మత్ర పితరోమనుష్యాః అభిప్రసేదుర్‌ఋత మాశుషాణాః"—"ఇచ్చట మన మానుష పితరులు సత్యమును పొందగోరినవారై దాని కభిముఖముగా నుద్గమించిరి. అశ్మవ్రజమునందున్న చక్కని పాడి యావులను, నిగూఢ కారాగృహస్థమై యున్న యుజ్జ్వల గోవుల నూర్ధ్వ ముఖముగా (సత్యము కడకు) తరలించిరి; ఉషస్సులు వాని పిలుపు ననువదించెను. వా రద్రిని బద్దలుగొట్టి భేదించి వానిని దీప్తిమంతముగా జేసిరి; చుట్టునున్న వారందరు దీనిని విరివిగా వ్యాపింప జేసిరి; గోగణముల నడుపువారు కార్యనిర్వాహకుని (అగ్నిని) సూక్తములతో స్తుతించిరి; తేజమును కనుగొనిరి; వారి భావనలందు విరాజిల్లిరి. (లేదా, వారి భావనలతో కార్యమును సాధించిరి.) వెలుగు నభిలషించు మనస్సుతో (గో = వెలుగు; "గవ్యతామనసా") భాసుర గోగణమును పరివేష్టించిన సుదృఢ దుర్గమాద్రిని భేదించిరి; అపేక్షించు నాత్మలు దివ్యవాక్కుతో (వచసాదైవ్యేన) గో సమృద్ధమైన దృఢవ్రజమును తెఱచిరి." (13, 14, 15వ ఋక్కులు.) ఇవి యన్నియు నంగిరసగాథలోని సామాన్య రూపకల్పనలే; కాని, 16వ ఋక్కులో వామదేవు డింతకన్న

నత్యంత నిగూఢమైన భాషను ప్రయోగించెను. "వారు ధేనువుల ప్రథమ నామమును మనస్సులో భావించిరి; జననియొక్క త్రిసప్తధామములను (అనగా నధిష్ఠానములను లేదా పదములను) కనుగొనిరి. గోగణ వధువులు (234) దానినెఱిగి వెంబడించినవి; గో కాంతియొక్క విజయసిద్ధి వలన (ప్రకటిత ప్రతిభవలన) నరుణి (ఉషస్సు) యావిర్భవించెను." ఈ ఋక్కులో పేర్కొన్న జనని యనంతచైతన్యమగు నదితి. ఆమె సప్తస్రోతస్విసులను తన సప్తప్రవాహములుగా గలిగిన ధేనువేగాక యుషస్సులను సంతానముగా పొందిన కాంతిగోవుగూడ నైయున్నది. అరుణి (ఎఱ్ఱనిది) దివ్యోషస్సు; రశ్మిసమూహ మామె యుషఃకాంతులు. ధీశక్తిప్రతిభలు; వానిని తెలిసికొని యనుగమించు త్రిసప్తపరమపదములుగల జననియొక్క ప్రథమనామము పరమపురుషుని దివ్యనామము. అదియే యనంతసత్, అనంతచిత్, అనంతానందము. ఇంతకు మునుపు సూక్తములో నగ్నియొక్క మూడు జన్మములుగా వర్ణింపబడిన త్రిభువనములనే యిచ్చట నా పరమేశ్వరుని త్రిపదములని పేర్కొనిరి. పురాణములలో చిత్రింపబడిన సత్య తపో జ్ఞానలోకములు మూడు నవియే; ఇవి దేవ దేవుని యనంత త్రికము. ఈ మూడు నొక్కొక్కటియు దాని ప్రత్యేకవిధిననుసరించి మానవునియందు సప్తవిధ సత్త్వార్థమును సఫలీకృతము గావించును. దీనివలన సత్యోషఃప్రాదుర్భావముతో నదితి తన విశ్వమహిమచే సాక్షాత్కరించు త్రిసప్తపదము లేర్పడుచున్నవి. (1) ఈ ప్రకారముగా మానుషపితరులయొక్క సత్యతేజస్సిద్ధిగూడ నా యనంత జనని, విశ్వమాత యొక్క ప్రథమనామమునకు, నా

---

(1). ఈ యభిప్రాయమునే మేధాతిథికణ్వుడు 1-20-7వ ఋక్కులో "రత్నానిత్రిస్సాప్తాని" యనగా, నపవర్గముయొక్క "త్రిసప్తానందముల"ని పేర్కొనెను. లేదా, మూలార్థానుగుణముగా దాని తాత్పర్యము- "ఋభువులు అపవర్గముయొక్క త్రిసప్తశ్రేణులలో నొక్కొక్కదాని ప్రత్యేక ప్రాశస్త్యమును విడిగా, సంపూర్ణముగా ప్రకాశితము గావింతుర"ని చెప్పవచ్చును.

"తేనో రత్నాని ధత్తన త్రిరాసాప్తాని సున్వతే ;
ఏక మేకం సుశస్తిభిః ॥"

యదితి యారోహణాప్రవృత్తియొక్క త్రిసప్తపరపపదమునకు, సనాతనాద్రి శిఖరాగ్రభువనములకు, పరమదివ్యామృతత్వమున కధిగమించుచే.

[234-1] ఈ యమృతత్వమే దేవతల ప్రమోదాపవర్గము; 1-20-7 వ ఋక్కునందు వర్ణించిన త్రిసప్తప్రహర్షములుగల పరమానందము; అగ్ని యజ్ఞఫలితముగా సాధించవలసినట్లు వామదేవు డింతకు మునుపు వివరించినది గూడ నిదియే. ఈ విషయము 17, 18 వ ఋక్కులవలన (235) విశదమగుచున్నది. "తిమిరము నంతరితముగావించెను, దాని మూలమును కదిపివైచెను; ద్యులోకము ప్రకాశించెను ("రోచత ద్యౌః") (అనగా, స్వర్గముయొక్క మూడు భాసుర భువనములు సాక్షాత్కరించెనని యర్థము, "దివోరోచనాని"); దివ్యోషఃకాంతి పైకెగసెను; మానవులలోనున్న ఋజువిషయములను, కుటిల విషయములను గూడనవలోకించుచు సూర్యుడు (సత్యముయొక్క) బృహత్‌క్షేత్రములను ప్రవేశించెను. వెనువెంటనే వారు ప్రబుద్ధులై సమగ్రముగా నవలోకించిరి. (సూర్యుడు ఋజువును కౌటిల్యమును వేఱుగావించుటవలన, సత్యము నన్నృతమునుండి విడదీయుటవలన నీ ప్రబోధము సంభవించినదని తాత్పర్యము.); అట్టియెడ వారు స్వర్గానుభవమైన యానందమును పొందిరిగదా! ("రత్నం ధారయంతద్యుభక్తమ్"). ఓ మిత్రా! ఓ వరుణా! విశ్వేదేవతలందఱు మాయందఱిగృహములందుందురు గాక! మా భావనలో సత్యము స్థిరమైనయుండుసుగాక!" (17, 18 వ ఋక్కులు.) — విశ్వవర్తనమంతయు సత్యప్రచోదనాభావనా వ్యాప్తమగుట, మానవ ప్రవృత్తి సర్వాంశములలోనా యానందామృతమును కలిగించుటకొఱకు భావనా ప్రచోదనములలో విశ్వేదేవతలు తమకార్యమును న్విరహించుట — యని శక్తిపుత్రుడు పరాశరుడు చెప్పినది గూడ నీ ఋక్కుల తాత్పర్యమే.

[235-1] "శుచిభాసితుడు, యజ్ఞపురోహితుడు, నధ్వరమందత్యంత ప్రముఖుడు, మనకు విశ్వమునంతయు ప్రసాదించువాడు నగు నగ్నిని గూర్చి మంత్రము నుచ్చరింతునుగాక! సర్వత్ర వర్షించునట్లు కాంతి గోవుల పవిత్రమైన పొదుగులను, నానందౌషధి (సోమము) యొక్క

పవిత్రరసమును, రెంటి నతడు (అగ్ని) పిండునుగాక! అతడు సకల యజ్ఞాధీశుల యనంత సత్త్వము; మానవులందఱి యాంతరంగి కాతిథి; దేవతల సాక్షాత్కారప్రవృద్ధులను తనలో నిముడ్చుకొని, జన్మములనెఱిగినవాడై యా యగ్ని యానంద ప్రదాత యగునుగాక! (19 వ ఋక్కు.) ఇది యీ సూక్తములోని చివరి ఋక్కు తాత్పర్యము.

[235-2] సప్తఋషులైన దివ్యాంగిరసులకు మానుషపితరులకును గల సాదృశ్యము నాలుగవమండలములోని రెండవసూక్తమందు ప్రస్ఫుటముగా, ప్రబోధకముగాను కనిపించుచున్నది.

[4-2] "చిత్తిమచిత్తిం చినవద్వివిద్వాన్పృష్ఠేవవీతా వృజినాచమర్తాన్ ।
రాయేచనః స్వపత్యాయదేవ దితించరా స్వాదితి మురుష్య ॥ 11

కవింశశాసుః కవయోఽదబ్ధానిధారయన్తో దుర్యాస్వాయోః ।
అతస్త్వందృశ్యాన్ అగ్న ఏతాన్పడ్భిః పశ్యే రద్భుతాన్ అర్యఏవైః ॥ 12

త్వమగ్నేవాఘతేసు ప్రణీతిః సుత సోమాయ విధతే యవిష్ఠ ।
రత్నం భరశశమానాయ ఘృష్వే పృథుశ్చన్ద్రమవసే చర్షణిప్రాః ॥ 13

అధాహాయద్వయ మగ్నే త్వాయా పడ్భిర్హస్తేభిశ్చకృమాతనూభిః ।

రథంనక్రన్తో అపసాభురిజోర్ఋతం యేముః
సుధ్య ఆశుషాణాః ॥ 14

అధామాతురుషసః సప్తవిప్రా జాయే మహిప్రథమా
వేధ సోనౄన్ ।
దివస్పుత్రా అంగిరసోభవే మాద్రిం రుజేమ
ధనినం శుచన్తః ॥ 15

అధా యథానః పితరః పరాసః ప్రత్నాసో అగ్నఋత
మాశుషాణాః ।
శుచీదయన్దీధితి ముక్థశాసః క్షామాభిన్దన్తో
అరుణీ రపవ్రన్ ॥ 16

సుకర్మాణః సురుచో దేవయన్తో౽యోన దేవా జని
మాధమన్తః ।
శుచన్తో అగ్నిం వవృధన్త ఇంద్ర మూర్వం
గవ్యం పరిషదన్తో అగ్మన్ ॥ 17

ఆయూథేవ క్షుమతి పశ్వో అఖ్యద్దేవానాం యజ్జ
నిమాన్త్యుగ్ర ।
మర్తానాం చిదుర్వశీరకృప్రన్వృధేచిదర్య
ఉపరస్యాయోః ॥ 18

అకర్మతే స్వపసో అభూమ ఋతమవస్రన్నుష
సోవిభాతీః ।
అనూన మగ్నిం పురుధా సుశ్చంద్రం దేవస్య
మర్మృజతశ్చారుచక్షుః ॥ 19

ఏతా తే అగ్న ఉచథాని వేధోఽవోచామ కవయే తా

జుషస్వ ।

ఉచ్ఛోచస్వ కృణుహి వస్యసో నో మహో

రాయః పురువార ప్రయంధి ॥ 20

ఈ సూక్తములో నంగిరసుల ప్రసక్తియున్న ఘట్టమునకు పూర్వము నాలుగు ఋక్కులలో (11నుండి 14 వ ఋక్కువఱకు) మానవ సత్యానందాన్వేషణ ప్రసక్తి కానవచ్చుచున్నది: "జ్ఞాని విద్యా విద్యల,(236)నార్జవకౌటిల్యములనువిశిష్టముగా తెలిసికొనునుగాక; ఓ దేవా! ఆనందఫల సంతతికై దితిని మా మీద వర్షింపుము; అదితిని రక్షింపుము." ఈ 11 వ ఋక్కు త్యద్భుతార్థాన్వితముగా నున్నది. వేదాంతమందు సుప్రసిద్ధమైన విద్యావిద్యల వైరుధ్యమిందు పేర్కొనబడినది. వేదమం దెడనెడ నిర్దేశింపబడిన యొడుదుడుకులులేని విశాలసమతలముతో విద్య పోల్చబడినది. అవి యజ్ఞకార్యమునం దారోహించి శ్రమించు విశాల సానువులు; అచ్చుటాత్మానందముతో నాసీనుడైయున్న యగ్నిని వారు దర్శింతురు (5-7-5). ఆ విశాలతల మనిబాధమహత్తు. అతడు తన తనువునకై కల్పించుకొను విస్తృతస్థితి. (5-4-6.) అందువలననది సత్యపదమందు మనమధిగమించు నీశ్వరుని యనంతస్థితి; జనని యదితి యొక్క త్రిసప్తపదములందున్నవి. అనంతమందలి యగ్నియొక్క మూడు పరమజన్మములుగూడ నందున్నవే; (అనంతే·అంతః; 4-1-7); తద్భిన్నముగా నవిద్యను కౌటిల్యముతోను విషమతలములతోను పోల్చిరి. ఈ యవిద్య మానవాత్మను బంధించునది. అందువలన నది పరిమితమై పృథక్త్వముగలిగి మర్త్యస్థితిలో నున్నది. ఋక్కులో నుత్తరపాదమందు పేర్కొనిన దితియే యీ యవిద్య. 'దితించరాస్వఅదితిమురుష్య'; అదితియే విద్య. దితికి దనువని మఱియొక పేరు. ఆ పేరునకు, 'విడదీయు, విభజించుట'యని యర్థము; వృత్రాదినిరోధశక్తులామెసంతతి. వారే దనువులు, దానవులు, దైత్యులు. ఆవైపు తన యనంతస్థితియందున్న యదితి దేవతలకు నాదిత్యులకును తల్లి. ఋషి సఫల సంతతిగలయానం

దము నపేక్షించును; అనగా దివ్యక్రతువులను వాని ఫలితముల నభిలషించును. కాని, యాయానందదాయక శుభసౌభాగ్యము లన్నియు మన విభిన్న మర్త్యస్థితిలో నిమిడి యున్నవే యయ్యును మానవాత్మకవి యందకుండు నట్లు వృత్రపణుల హస్తగతమై యున్నందున, వానినన్నిటిని మానవాత్మ యీ పణివృత్రాది తిమిరశక్తుల యధీనమునుండి బలాత్కారముగా సంపాదించుకొని తన యనంత దివ్యస్థితిని పొంది యందు వానిని గ్రహించి యనుభవించుట యొక్కటే మార్గము. (1) ఈ విధముగా మానవుని దివ్యవర్తనమునందు గ్రహింపబడిన సంపద మటల సామాన్య మానవానృత ప్రవృత్తికి లొంగిపోకుండునట్లును నవి దనువు (లేక, దితి) యొక్క సంతతి చేతులలో పడకుండునట్లును రక్షింపవలెను. ఋక్కులో చెప్పిన యదితి రక్షణ తాత్పర్యమిదియే. ఇట్టి భావమే యీశోపనిషత్తులో గూడ కనిపించుచున్నది. అమృతత్వ వ్యాప్తి కవశ్యమైన యధికారము విద్యావిద్యల రెండింటిని గ్రహించి యద్వితీయ బ్రహ్మమం దనేకత్వముతో నేకత్వమును దర్శించుట వలననే కలుగునని స్పష్టముగా చెప్పబడియున్నది.

[237-1] అటుపైన ఋషి సప్తదివ్య విప్రులను గురించి చెప్పెను "అజేయులగు విప్రు లతనిని (అగ్నిదేవుని) మర్త్యగేహములందు ప్రతిష్ఠించి ప్రకటించిరి; ఓ యగ్నీ! అచ్చటనుండి (దేహము

---

(1). "చిత్తమచిత్తిం........మర్తాన్", 11 వ ఋక్కు; ఇచ్చట 'వృజిన' శబ్దమునకు 'కుటిలమైన' యని యర్థము. వేదమందు సామాన్యముగా నీ శబ్దము నీ యర్థమునందే వాడిరి. 'ఋతము' యొక్క ప్రస్ఫుటార్థవమునకు విరుద్ధముగా నున్న యనృతముయొక్క కౌటిల్యమునే యీ పదము నిర్దేశించును కాని. ఈ ఘట్టములో ఋషి మనస్సునందు 'వృజ్' శబ్దముయొక్క మూలధాత్వర్థముగూడ స్ఫురించుచున్నదని స్పష్టముగా కన్పించును. వృజ్ ధాతువున కర్థము 'విడదీయుట', కనిపించకుండ జేయుట.' ఈ ఋక్కునందీ శబ్దము 'మర్త' శబ్దమునకు విశేషణముగా వాడబడి యున్నందున నీ యర్థమే యెక్కువ సమంజసముగా నున్నదని నా యభిప్రాయము.

ఏతా తే అగ్న ఉచథా ని వేధోఽ వోచామ కవయే తా
జుషస్వ ।
ఉచ్ఛోచస్వకృణుహివస్యసో నోమహో
రాయః పురువార ప్రయంధి ॥ 20

ఈ సూక్తములో నంగిరసుల ప్రసక్తియున్న ఘట్టమునకు పూర్వము నాలుగు ఋక్కులలో (11నుండి 14 వ ఋక్కువఱకు) మానవ సత్యానందాన్వేషణ ప్రసక్తి కానవచ్చుచున్నది: "జ్ఞాని విద్యావిద్యల,(236)నార్జవకౌటిల్యములనువిశిష్టముగా తెలిసికొనుసుగాక; ఓ దేవా! ఆనందఫల సంతతికై దితిని మా మీద వర్షింపుము; అదితిని రక్షింపుము." ఈ 11 వ ఋక్కత్యద్భుతార్థాన్వితముగా నున్నది. వేదాంతమందు సుప్రసిద్ధమైన విద్యావిద్యల వైరుధ్యమిందు పేర్కొనబడినది. వేదమం దెడనెడ నిర్దేశింపబడిన యొడుదుడుకులులేని విశాలసమతలముతో విద్య పోల్చబడినది. అవి యజ్ఞకార్యమునం దారోహించి శ్రమించు విశాల సానువులు; అచ్చుటాత్మానందముతో నాసీనుడై యున్న యగ్నిని వారు దర్శింతురు (5-7-5). ఆ విశాలతల మనిబాధమహత్తు. అతడు తన తనువునకై కల్పించుకొను విస్తృతస్థితి. (5-4-6.) అందువలననది సత్యపదమందు మనమధిగమించు నీశ్వరుని యనంతస్థితి; జనని యదితి యొక్క త్రిసప్తపదములందున్నవి. అనంతమందలి యగ్నియొక్క మూడు పరమజన్మములుగూడ నందున్నవే; (అనంతే.అంతః; 4-1-7); తద్భిన్నముగా నవిద్యను కౌటిల్యముతోను విషమతలములతోను పోల్చిరి. ఈ యవిద్య మానవాత్మను బంధించునది. అందువలన నది పరిమితమై పృథక్త్వముగలిగి మర్త్యస్థితిలో నున్నది. ఋక్కులో నుత్తరపాదమందు పేర్కొనిన దితియే యీ యవిద్య. 'దితించరాస్వఅదితిమురుష్య'; అదితియే విద్య. దితికి దనువని మఱియొక పేరు. ఆ పేరునకు, 'విడదీయు, విభజించుట'యని యర్థము; వృత్రాదినిరోధశక్తులామెసంతతి. వారే దనువులు, దానవులు, దైత్యులు. ఆవైపు తన యనంతస్థితియందున్న యదితి దేవతలకు నాదిత్యులకును తల్లి. ఋషి సఫల సంతతిగలయానం

దము నపేక్షించును; అనగా దివ్యక్రతువులను వాని ఫలితముల నభిలషించును. కాని, యీయానందదాయక శుభసౌభాగ్యము లన్నియు మన విభిన్న మర్త్యస్థితిలో నిమిడి యున్నవే యయ్యును మానవాత్మకవి యందకుండునట్లు వృత్రపణుల హస్తగతమై యున్నందున, వానినన్నిటిని మానవాత్మయీ పణివృత్రాది తిమిరశక్తుల యధీనమునుండి బలాత్కారముగా సంపాదించుకొని తన యనంత దివ్యస్థితిని పొంది యందు వానిని గ్రహించి యనుభవించుట యొక్కటే మార్గము. (1) ఈ విధముగా మానవుని దివ్యవర్తనమునందు గ్రహింపబడిన సంపద మటల సామాన్య మానవానృత ప్రవృత్తికి లొంగిపోకుండునట్లును నవి దనువు (లేక, దితి) యొక్క సంతతి చేతులలో పడకుండునట్లును రక్షింపవలెను. ఋక్కులో చెప్పిన యదితి రక్షణ తాత్పర్యమిదియే. ఇట్టి భావమే యీశోపనిషత్తులో గూడ కనిపించుచున్నది. అమృతత్వ వ్యాప్తి కవశ్యమైన యధికారము విద్యావిద్యల రెండింటిని గ్రహించి యద్వితీయ బ్రహ్మమం దనేకత్వముతో నేకత్వమును దర్శించుట వలననే కలుగునని స్పష్టముగా చెప్పబడియున్నది.

[237-1] అటుపైన ఋషి సప్తదివ్య విప్రులను గురించి చెప్పెను "అజేయులగు విప్రులతనిని (అగ్నిదేవుని) మర్త్యగేహములందు ప్రతిష్ఠించి ప్రకటించిరి; ఓ యగ్నీ! అచ్చటనుండి (దేహము

---

(1). "చిత్తమచిత్తిం.........మర్తాన్", 11 వ ఋక్కు; ఇచ్చట 'వృజిన' శబ్దమునకు 'కుటిలమైన' యని యర్థము. వేదమందు సామాన్యముగా నీ శబ్దము నీ యర్థమునందే వాడిరి. 'ఋతము' యొక్క ప్రస్ఫుటార్థమునకు విరుద్ధముగానున్న యనృతముయొక్క కౌటిల్యమునే యీ పదము నిర్దేశించును కాని, ఈ ఘట్టములో ఋషి మనస్సునందు 'వృజ్' శబ్దముయొక్క మూలధాత్వర్థముగూడ స్ఫురించుచున్నదని స్పష్టముగా కన్పించును. వృజ్ ధాతువున కర్థము 'విడదీయుట', కనిపించకుండ జేయుట.' ఈ ఋక్కునందీ శబ్దము 'మర్త' శబ్దమునకు విశేషణముగా వాడబడి యున్నందున నీ యర్థమే యెక్కువ సమంజసముగా నున్నదని నా యభిప్రాయము.

దాల్చిన యా మానవుని యంతరంగమునుండి) యుత్కృష్టకార్యముచే (అర్యః) నభిలషించుచు నీ పురోగమనములతో నా యద్భుతములను (దివ్యమూర్తులను) దర్శింపుము." (12 వ ఋక్కు). మఱల నిచట పరమేశ్వరదర్శనమునకై చేయు పయనమే. "ఓ యువతమాగ్నీ! వాక్కును సుస్వానము గావించుచు సోమమునర్పించుచు యజ్ఞముననుష్ఠించువానికి (ఆ ప్రయాణమందు) నిపుణుడైన నాయకుడు నీవే. కార్యమును సాధించి తేజస్వియైన కర్తను (యజమానుని. 'చర్షణిప్రాః') సంతుష్టి గావించుచు నతని ప్రవృద్ధికై మహాప్రమోదభరితమైన యానందమును ప్రసాదింపుము. ఓ యగ్నీ! ఋజుభావుకులచే (అంగిరసులచే) హస్త ద్వయముల ('భురిజోః' అనగా పృథివీవ్యోమములు) ప్రవృత్తివలన మేము మా హస్తపాదదేహములతో నిప్పుడు చేసినదంతయు నీ రథముగా రూపొందినట్లున్నది. సత్యమును పొందగోరినవారై వారు దాని కడకు ప్రయాణము కొనసాగించిరి (లేదా దానిని స్వాధీనము గావించుకొనిరి" (3, 14 వ ఋక్కులు). జననియైన యుషస్సుయొక్క సప్త విప్రులుగా నుత్తమనరులుగాను (లేదా యజ్ఞపరిచారకులుగాను)మా కొఱకే మేము దేవతలను కందుముగాక! శుచిదీప్తులై, సంపద్భరితమగు నద్రిని భేదించి తెఱచి స్వర్గతనయుల మంగిరసులము నగుదుముగాక!" (15 వ ఋక్కు). ఇచ్చట విశ్వయజ్ఞమునకు పరమ విధాతలు సప్త విప్రులను భావము, మానవుడు సప్తవిప్రులస్థితికి పరిణతినొందునను భావము, స్పష్టముగా కనిపించుచున్నది. అనగా యజమానుడు తన యంతరంగమందు సప్తవిప్రులను సృజనము గావించుకొని వారి (ఆ సప్త విప్రులు) సాధించి నిరూపించిన భావనా పరిణతిని పొందునని యర్థము. (238) తానే ద్యావాపృథువులై తక్కిన దేవతలను తనయందు రూపొందించుకొనినట్లే (కనుట) యంగిరసుల సిద్ధినిగూడ మానవుడు సాధించును. ఈ భావమునే 'ఇయాన్', 'కృ', 'తన్' మున్నగు నిట్టి ధాతువులను ప్రయోగించి మానవుడు దేవతలను కనును, సృజించును, లేదా దివ్యజన్మములను రూపొందించుననిరి.

[238-1] పిదప ఋషి యా మహత్పరిణామసిద్ధికి మూలా

దర్శమైన మానుషపితరుల యుదాహరణమును నిర్దేశించెను: ఓ యగ్నీ! మన పూర్వపితరులు సత్యవ్యాప్తి నభిలషించి మంత్రమునుచ్చరించుచు తేజశ్శైచముల కడకు ప్రయాణము చేసినట్లే యిప్పుడు వారు పృథివిని (భౌతికస్థితిని) భేదించి తెఱచి యరుణములను (ఉషస్సులను-గోవులను) వెలువరించిరి; తేజఃకర్మలయందు ప్రశస్తులై, దివ్యమూర్తుల నభిలషించి. యినుమువంటి జన్మములను రూపొందించుచు (ఇనుములాగున దివ్యజననములను రూపొందించుచు). నగ్నిని విశుద్ధ జ్వాలగావించుచు, నింద్రుని వృద్ధిపొందించుచు, వారు విస్తృతతేజమును (గోవులయొక్క-'గవ్యమూర్వం') సమీపించి యధిగమించిరి. ఓ పరాక్రమశాలీ! యంత రాత్మయందు దివ్యదృష్టికి సాక్షాత్కరించిన దేవతల జననములు సంపత్క్షేత్రమందున్న గోగణములో యన్నట్లు గోచరించినవి. వారిరువురు మానవుల ప్రహర్షములను సాధించి యున్నతస్థితిని ప్రవృద్ధిని కాంక్షించువారలై కృషి సలిపిరి." (16, 17, 18 వ ఋక్కులు). ఇతః పూర్వము చెప్పిన దితిసంపదను గ్రహించుటతోబా టదితిని రక్షించుకొనుట యను రెండుభావముల నిచ్చట పునశ్చరణముగావించి స్పష్టము చేసినట్లు కనిపించుచున్నది. "నీ కొఱకు కర్మను మేము నిర్వహించితిమి; మేము సకర్ములైతిమి; సత్యమందు, నగ్నియొక్క బహు పపూర్ణ హర్షమందు, విశ్వతేజస్కుడైన యా దేవుని భాసురనయనమందును, విస్తృతోజ్జ్వలోషస్సులు నివాసమేర్పఱచుకొనిరి. (లేదా 'సత్యవసనులైరి' యనిగూడ చెప్పవచ్చును.) (19వ ఋక్కు).

[238-2] మఱల 4-3-11 వ ఋక్కులో నంగిరసుల ప్రసక్తి కన్పించుచున్నది. కాని, యీ ఋక్కును పరిశీలించుటకు పూర్వము గమనింపదగిన ఋక్కులు కొన్ని యున్నవి. వేదమందే ఋక్కు తాత్పర్యమునుగాని క్షుణ్ణముగా తెలిసికొనుటకు దాని సందర్భమునేగాక, సంపూర్ణసూక్తభావమందు దాని స్థానమును, దాని పూర్వోత్తర ఋక్కులనుగూడ పరిశీలించుట యత్యవసరమని తెలిసికొనినదే.

[4-3-] ఆవోరాజాన మధ్వరస్య రుద్రం హోతారం సత్య
యజం రోదస్యోః ।
అగ్నిం పురా తనయిత్నో రచిత్తాద్ధి రణ్య
రూపమవసే కృణుధ్వమ్ ॥ 1

అయం యోనిశ్చకృమాయం వయంతే జాయే
వపత్యాఉశతీ సువాసాః ।
అర్వాచీనః పరివీతో నిషీదేమా ఉతే
స్వపాక ప్రతీచీః ॥ 2

ఆ శృణ్వతే అదృ పితాయ మన్మనృచక్షసే సుమృళీ
కాయ వేధః ।
దేవాయశస్తి మమృతాయశంస గ్రావేవ
సోతా మధుషుద్యమీళే ॥ 3

త్వంచిన్నః శమ్యా అగ్నే అస్యా ఋతస్య బోధ్యృత
చిత్స్వాధీః ।
కదాత ఉక్థా సధమాద్యాని కదాభవన్తి
సఖ్యా గృహేతే ॥ 4

కథాహతద్వరుణాయ త్వమగ్నే కథాదివే గర్హసే
కన్న ఆగః ।
కథామిత్రాయ మీళ్హుషే పృథివ్యై బ్రవః
కదర్యమ్ణే కద్భగాయ ॥ 5

కద్ధిష్ణ్యాసు వృధసానో అగ్నేకద్వాతాయ ప్రతవసే
శుభంయే ।

శునం నరః పరిషదన్నుషాసమావిః స్వర
భవ జ్జాతే అగ్నే ॥ 11

ఋతేన దేవీ రమృతా అమృక్తా అర్ణోభిరాపో మధు
మద్భిరగ్నే ।
వాజీ న సర్గేషు ప్రస్తుభానః ప్రసదమిత్స్ర
వితవేదధన్యుః ॥ 12

మాకస్య యక్షం సదమిద్ధురోగా మావేశస్య ప్రమి
నతో మాపేః ।
మా భ్రాతురగ్నే అనృజోర్ఋణం వేర్మా
సఖ్యుర్దక్షం రిపోర్భుజేమ ॥ 13

రక్షాణో అగ్నే తవరక్షణేభిరా రక్షాణః సుమఖ
ప్రీణానః ॥
ప్రతిష్ఫుర విరుజవీ డ్వంహోజహి రక్షో
మహిచిద్వావృధానమ్ ॥ 14

ఏభిర్భవసుమనా అగ్నే అర్కైరిమాన్త్స్పృశ
మన్మభిః శూరవాజాన్ ।
ఉత బ్రహ్మాణ్యంగిరోజుషస్వసంతే శస్తి
ర్దేవవాతాజరేత ॥ 15

ఏ తావిశ్వా విదుషే తుభ్యం వేధో నీథాన్యగ్నే
నిణ్యావచాంసి ।
నివచనా కవయేకావ్యాన్యశంసిషం మతి
భిర్విప్ర ఉక్థైః ॥ 16

"అజ్ఞానము రూపుదాల్చుటకు పూర్వమే ("పురాతనయితోన్నరచిత్రాత్") మానవులు సత్యమందు యజనముచేయు నగ్నిని హిరణ్యతేజో రూపముతో పుట్టించవలెన"ని యీ సూక్తమందలి మొదటి ఋక్కు తాత్పర్యము. (హిరణ్యరూపము-సర్వత్ర హిరణ్యము సూర్య సత్య తేజ సంకేతము-'ఋతం జ్యోతిః 4-3-1) మానవునియందలి సత్యము, మానవుని వర్తనము, తానే యని యెఱిగి వాని యెడ జాగరూకతవహించ వలసినదిగా నగ్నిదేవు డర్థింపబడు చున్నాడు, "ఋతస్యబోధి, ఋతచిత్స్వాధీః", (4 వ ఋక్కు) అనగా "భావనను ఋజువుగానుంచు సత్యచైతన్యమ"ని తాత్పర్యము, అనృతమంతయు సత్యము పెడత్రోవన నడచుటయే. మానవుడు పాపమునుండి విముక్తుడై చిట్టచివర ననంత జనని యెదుట దోషరహితుడుగా ప్రకటితుడు కాగలందులకు తనలోని సకలపాప దోష లోపముల నన్నిటిని వివిధ దివ్యమూర్తులకు (దేవదేవుని నానా దివ్యశక్తులకు) నివేదింపవలెను,—"అదితయే అనాగసః" 1-24-15- (లేదా, దీన్ని యర్థము మఱొక తావున చెప్పినట్లు "అనంతవర్తనము నకై" యనికావచ్చును,)

[239-1] పిమ్మట 9, 10 వ ఋక్కులలో దివ్యమానుష స్థితుల రెండింటియొక్క సమైక్యభావము (అనగా దిత్యదితులయొక్క యైక్య ప్రవర్తన) నానా రూపములుగా నిర్వచింపబడినది. అదితి యాధారభూతమై దితిని పరిపోషించి తన వశమందుంచుకొనియుండును. "ఋతముచే నియతమైన ఋతమును" (అనగా దివ్యత్వముచే నియతమైన మానుషత్వమును)గోవుయొక్క మధుర పక్వ ఫలితములను దాని యపక్వార్థములతో సహా నేనభిలషింతును" (విశ్వచైతన్య వర్తనము యొక్కయపరిణత మానుష ఫలితములను, సంపూర్ణమైపక్వ మైన దివ్యానంద ఫలితములను.); "ఆమె (గోవు) నల్లనిదైనందున" (ఇదియే దితి, యంతర్భేదాకులమైన తిమిర స్థితి) "భాసుర మూలోదకములచేతను, సహచర వాహినీ జలములచేతను, పోషింపబడుచున్నది". (జామర్యేణ పయసా")-సత్యము వలన వృషభుడగు పురుష డగ్ని విస్తృతిని ప్రతిష్ఠించుచు" (విస్తృత దిగంతరమును, లేక సాక్షాత్కారమును) "దాని

సానువుల జలములను వర్షించి నిస్పందనముగా వ్యాపించును; చిత్రవర్ణ ముగల వృషభము శుచి భాసురమైను పొదుగును పిండును." మూలాధార స్థానమగు నేకత్వముయొక్క పవిత్రభాసుర శుక్లమునకును, లోకత్ర యమునందు సాక్షాత్కరించి రూపుదాల్చిన నానా వర్ణజీవితమునకును, మధ్యనున్న పరస్పర సాంకేతికవైరుధ్యము వేదమం దెడనెడ నిట్టి రూపకల్పనలతో వర్ణింపబడినది. ఈ ఋక్కునందు పేర్కొనిన చిత్ర వర్ణముగల వృషభ, ముదకములకుత్పత్తి మూలము. భాసురమైన పొదుగు తదితర రూపకల్పనలవలెనే, "యనంతచైతన్య (240) సత్యో దకములచే పుష్టిగావింపబడి పరిశుద్ధనిశ్చల ప్రవర్తనను పొందు మానవ జీవితముయొక్క నానారూప సాక్షాత్కారముల" భావమును పునరుద్ఘా టించుచున్నది.

[240-1] వేదమం దెడనెడ కనిపించు భాసుర గో జలముల సంయోగమును ఋషి యీ సూక్తమందు చివర 11. 12వ ఋక్కులలో చిత్రించెను. "సత్యముచే నద్రిని బ్రద్దలుగొట్టి తెఱచి యంగిరసులు గోవులను కలిసి కొనిరి; ఆ మానవాత్మ లానందోషస్సునందు నివాస మేర్పఱచుకొనిరి. స్వర్గము ప్రత్యక్షమై యగ్ని జన్మించెను. ఓ యగ్నీ ! సత్యమువలన దివ్యామృతోదకము లబాధితములై వానియొక్క మధు తరంగములతో చెంగలించు తురంగములలాగున నిరంతరముగ ప్రవహిం చెను." నిజముచెప్పవలెనన్న నీ నాలుగు ఋక్కులలో ఋషి మహత్త రామృతత్వసిద్ధికి ప్రాథమికాధికారమును నియతము గావించుచున్నాడు. సంస్కారహీనులైన పామరజనులకు తెలియకుండునట్లు మర్మజ్ఞులైన యీ ఋషులు తమ పరమ పవిత్రాధ్యాత్మికానుభవములను గుప్తము గావించిన మహత్తర రహస్య సంకేతములే యివి. కాని మన దుర దృష్టము, వారుద్దేశించిన యీ రహస్యప్రయత్న మపరిమితమైనందు వలన నా విజ్ఞానమంతయు కాలక్రమమున పూర్తిగా దుర్ జ్ఞేయ మాయెను. ఆ రహస్య సంకేత రూపకల్పనల యభిప్రాయము నిగూఢ విజ్ఞాన ముపనీతులకు, ప్రబుద్ధులకు, విప్రులకు మాత్రము తెలియగలందు లకే యను విషయమునుగూడ ఋషి యీ సూక్తమందు చిట్టచివరి

ఋక్కులో నిశ్చితవచనములతో స్పష్టము గావించెను. "ఓ యగ్నీ! ప్రదాతా! ఈ సకల నిగూఢవచనములు, పరమోత్కృష్టవాక్కులు, విప్ర వేదవాక్యములు, జ్ఞానివైన నీకు చెప్పినాను. విప్రులకే వాని యర్థము వెల్లడి యగును. ప్రబుద్ధుడనై నా భావనలందు నా మాటలతో నేను చెప్పితిని." (4-3-16). కేవలము ఛాందసులగు పురోహితులు, యాజ్ఞికులు, వైయాకరణులు, పండితులు, చరిత్రకారులు, పూర్వ దేవగాథా కోవిదులు, మున్నగువారంటికి నీ రహస్యజ్ఞానము యథార్థముగానే యగమ్యగోచరమై పోయినది. ఋషుల భాసురవాక్యము లంధకార బంధురములైనవి. పూర్వపితరులకును వారి యుజ్జ్వలసంతతికిని తెలిసిన వేద నిగూఢార్థము వీరికందటికిని కనిపింపకుండ పోయినది. "నిన్యావచాంసి నీథాని నివచనా కావ్యాని."

[241]

అధ్యాయము 20

దివ్య శుని (సరమ)

[241-1] అంగిరసగాథయందంతట నెడనెడ కనిపించు మఱి రెండంశములను గుఱించి క్షుణ్ణముగా పరిశీలించినగాని వైదికసత్య భావము, పూర్వపితరులు కనుగొనిన యుషఃకాంతుల వాస్తవార్థము మనకు సంపూర్ణముగా నవగతముకాదు; సరమ యెవరైనదియు, పణులధర్మములను, నియతము గావింపవలెను. వేదమందివి రెండు నత్యంత సన్నిహిత సంబంధముగలిగియున్నవి. సరమ కేవలమొక శుని కాదనియు. నామె యేదోనొక దివ్యతేజశ్శక్తియనియు, బహుశః ఉషఃప్రతిభలలో నొకతె కానగుననియు స్పష్టమగుచున్నది. ఏలనన, నింద్రుడు పూర్వార్యవిప్రులు నొకవైపున. గుహావాసులు మఱొకవైపు నను గావించిన సమరము ప్రాచీన భారతీయ చరిత్రయొక్క యపురూప వ్యంగ్యచిత్రణముకాదనియు, నా సమరము తేజశక్తులకు తిమిరశక్తులకును జరుగు పోరాటమునకు సంకేతమనియు గ్రహించినయెడల, భాసురగోగణాన్వేషణనేత్రియు, నద్రియందలి నిగూఢవ్రజమును సుపథమును కనుగొనినదియు, నగు నీ సరమ మానుషధిషణయందు సత్యోదయమునకు పూర్వగామిగానే యుండవలెను. మానవుని మనస్సునందు సత్యమును గ్రహింపగల ప్రతిభలలో నజ్ఞాత తిమిరాంతర్హితమైయున్న వాస్తవము నూహించి కనిపెట్టగల శక్తియేదేనుండనోపునని కొంత యాలోచించిన యెడల, వెంటనే యది ప్రత్యక్షప్రజ్ఞ (Intuition) యని స్ఫురించును. సరమ సరస్వతులకు నామసాదృశ్యమున్నను వారు వేర్వేఱు మూర్తులే. సరస్వతి చోదయిత్రి; సరమకాదు. సరస్వతి జ్ఞానవాహినిని పెల్లుబికించును; ఆమె మహాప్రవాహము నుద్బుద్ధముగావించును; ఆమెయే మహార్ణము. ఆమె సమస్త భావనల నుజ్జ్వలితముగావించును. ("విశ్వా ధియో విరాజతి"). సత్యప్రవాహస్వరూపిణి. సరమ సత్యపథగామిని, యన్వేషిణి; ఆమె వినష్టసత్యముయొక్క జాడలను వెదకి కనుగొనునే

గాని యా సత్యమామె యధీనముకాదు. ఇళాదేవివలెగాదు సరమ. (242) నిశ్శేష ప్రత్యక్ష జ్ఞానప్రబోధిని యిళాదేవి. సరమ కాదు. సరమ మానవునకు బోధకురాలునుగాదు. ఆమె వెదకి కాంచినవానిని తాను స్వాధీనముచేసికొనదు, స్వీకరింపదు; దాని సందేశమును, జాడలను, మార్గమును దివ్యసహచరులకు మాత్రమందజేయును. సరమ కనిపెట్టిన మార్గమున నడచి యామె యిచ్చిన సందేశము ననుసరించి కనుగొన బడిన యా తేజస్సును గ్రహించి తమస్వాధీనము చేసికొనుటకు విప్రులు దేవతల సహాయముతో పణులు మున్నగు దస్యుల నెదుర్కొని పోరా టము సాగింపవలసి యున్నది.

[242-1] అయిన నీ సరమను గుఱించి వేదములో నేమి చెప్ప బడినదో పరిశీలింతము. ప్రథమమండలములో నూట నాలుగవ సూక్తము పణులను గూర్చిగాని యంగిరసులనూగూర్చిగాని కాకపోయినను దానిలో నైదవ ఋక్కునందామె పేరు చెప్పకయే సరమపాత్రను నిశ్చితముగా వివరించిరి.

ప్రతి యత్స్యా నీథాదర్శి దస్యోరోకో నాచ్ఛా
సదనం జానతీగాత్ !
అధ స్మా నో మఘవంచర్కృతాదిన్మా నో మఘేవ
నిష్షపీపరాదాః ॥

"ఈ మార్గదర్శిని కనిపింపగానే యెఱుకగలదై యామె దస్య సదనము లాగునున్న స్థానమును సమీపించెను." దివ్యదర్శనమునకు పూర్వ మామె కా ప్రజ్ఞకలుగును; సూక్ష్మాతి సూక్ష్మముగా కనిపించు దాని జాడలనుబట్టి దాని సమీపమునకు లంఘించును. తదన్వేషణమునకు పూనుకొనిన యితర ప్రతిభలను, దివ్యశక్తులను, విధ్వంసకుల సదన మున కామె ప్రజ్ఞవలన నా మార్గమున నడిపించును. ఇవి రెండే సరమ ప్రవర్తనలో ప్రధానాంశములు. అస్తిత్వమున కొకవైపు నిగూఢతేజ మందు దేవతల నివాసము సత్యసదనమున్నట్లే, ("సదనంఋతస్య") మఱొకవైపు దానికెట్టయెదుట సహజవ్యతిరిక్తధ్రువముగతిమిరావృతగుహ యందు దేవతలకు ప్రతి ద్వంద్వులైన విధ్వంసకుల సదనమున్నది.

దాని నెఱిగి సమీపించి దానికి దారిని కనిపెట్టి దేవతలకు మార్గదర్శిగా ప్రవర్తించు దివ్యశక్తియే యీ సరమ, మఱొకవిధముగా చెప్పవలెనన్న పరమసత్యచైతన్యమునుండి యభిగమించి మానవుని యంతరాత్మయందు నిబిడీకృతమైయున్న వెలుగు నకు దారిచూపు దివ్యశక్తియే సరమ. మన యంతరాత్మయం దీగుణవిశేషములతో వర్తించు శక్తినే సామాన్య భాషలో సహజప్రజ్ఞ లేకప్రత్యక్షప్రజ్ఞ (Intuition) యని చెప్పవచ్చును.

[242-2] సరమ పేరు వేదమందు కొద్ది సూక్తములలోనే కన్పించుచున్నది. కాని సర్వత్ర నియతముగా నీసరమ యంగిరసులు సాధించిన విజయముతోనే సంబంధము కలిగియున్నది. అట్టి సూక్తములలో నత్రిప్రోక్తమైన 5-45 ప్రముఖమైనది. నవగ్వదశగ్వాంగిరసుల విషయ పరిశీలన సందర్భమందు మునుపే దీని నుదహరించితిమి.

[5-45] "విదాదివో విష్యన్నద్రి ముక్థైరాయత్యా ఉషసో
అర్చినోగుః ।
అపావృత వ్రజినీ రుత్స్వర్గా ద్విదురో
మానుషీర్దేవ ఆవః ॥ 1
విసూర్యో అమతిం నక్షియం సాదోర్వాద్గవాం
మాతా జానతీగాత్ ।
ధన్వర్ణసోనద్యః ఖాదో అర్ణాః స్థూణేవ
సుమితాదృంహతద్యౌః ॥ 2
అస్మా ఉక్థాయ పర్వతస్య గర్భో మహీనాం జనుషే
పూర్వ్యాయ ॥
విపర్వతో జిహీత సాధత ద్యౌరా వివా
సన్తో దసయన్త భూమ ॥ 3
సూక్తేభిర్వో వచోభిర్దేవ జుష్టైరింద్రా న్వగ్నీ
అవసే హువధ్యై ।

ఉక్థేభి ర్హిష్మా కవయః సుయజ్ఞా ఆవివాసన్తో
మరుతో యజన్తి ॥ 4

ఏతో న్వద్యసుధ్యో భవామ ప్రదుచ్ఛునా మిన
వామా వరీయః ।
ఆరే ద్వేషాంసి సనుతర్దధామా యామ
ప్రాఞ్చోయజమానమచ్ఛ ॥ 5

ఏతాధియం కృణవామా సఖాయోఽపయామాతాన్
ఋణుతా వ్రజంగోః ।
యథామని ర్విశిశిప్రంజిగాయ యయా వణి
గ్వంకురాపాపురీషమ్ ॥ 6

అనూనోదత్ర హస్తయతో అద్రిరార్చన్యేన దశ
మాసో నవగ్వాః ।
ఋతం యతీ సరమా గా అవిన్ద ద్విశ్వాని
సత్యాంగిరాశ్చకార ॥ 7

విశ్వేఅస్యావ్యుషిమాహినాయాః సంయద్గోభి రంగి
రసో నవన్త ।
ఉత్స ఆసాం పరమే సధస్థ ఋతస్య పథా
సరమావిదద్గాః ॥ 8

ఆ సూర్యోయాతు సప్తాశ్వః క్షేత్రం యదస్యోర్వియా
దీర్ఘయాథే ।
రఘుః శ్యేనః పతయదన్ధో అచ్ఛాయువా
కవి ర్దీదయద్గోషు గచ్ఛన్ ॥ 9

ఆ సూర్యో అరుహచ్ఛుక్ర మర్ణోఽయుక్తయద్ధరితో వీతపృష్ఠాః।
ఉద్నా నావమనయన్త ధీరా ఆశృణ్వతీ రాపో అర్వాగతిష్ఠన్ ॥ 10

ధియం వో అప్సు దధిషే స్వర్షాం యయాతరన్దశమాసో నవగ్వాః।
అయా ధియా స్యామ దేవగోపా అయా ధియా తుతుర్యామాత్యంహః ॥ 11

ఈ సూక్తములోని మొదటి మూడు ఋక్కులు నా ఘనవిజయమును సంగ్రహముగా వివరించుచున్నవి. "వాక్కులతో స్వర్గాద్రిని భేదించి యతడు వానిని కనుగొనెను; అహో! ఏతెంచుచున్న యుషస్సు యొక్క భాసురకాంతులు సర్వత్ర వ్యాపించెను. వ్రజమునందున్న వానిని బయటికి తరలించెను; స్వర్గము పైకి లేచెను. దేవుడొకడు మానవ ద్వారములను తెఱచెను. సూర్యుడు విస్తృత యశశ్శక్తులను పొందెను. గోమాత (ఉషస్సు) తెలిసికొని బృహత్తునుండి యవతరించెను. వాహినీ ప్రవాహము లురుకులు దీసినవి. ఆ ప్రవాహములు (తమ గమనమునకు పాయలను) విదీర్ణము గావించెను. స్వర్గము సునిర్మిత స్తంభమువలె దృఢము గావింపబడినది. మహిమల యుత్కృష్టజన్మమును గూర్చి (ఈ మహిమలు స్రోతస్వినులని చెప్పవచ్చును; లేదా యుషస్సులే యని చెప్పుటకుగూడ కొంత యవకాశము కలదు) యద్ర్యంతరార్థము లీ వాక్కు కడకు(ద్గమించినవి); కొండ ప్రబద్ధలైనది, స్వర్గము సుప్రతిష్ఠితమైనది (లేదా కృతార్థమైనది); వారు (పృథివిమీద) స్థాపితులైరి, వారి ప్రాచుర్యమును వెదజల్లిరి." సూక్తమునందలి యితర ఋక్కులనుబట్టి యిచ్చట ఋషి చెప్పిన విషయము లింద్రాంగిరసులను గుఱించియే యని విదితమగుచున్నది. ఈ ఋక్కుల వచోనిబంధనముగూడ నింద్రాంగిరసులనే సూచించుచున్నది. అంగిరసగాథలో సర్వసామాన్యమైన వచన

ములే యిచ్చటగూడ పలుకబడినవి. గోసూర్యోషస్సుల విముక్తికి సంబంధించిన వాక్యములే యివి. వాని తాత్పర్యము నింతకుమును పే గ్రహించియున్నాము. "ఇతఃపూర్వమే రూపుదాల్చిన యస్తిత్వత్రయాద్రి శిఖరమగు వ్యోమము నింద్రుడు భేదించినపు డంతర్నిహితప్రభలు సర్వత్ర వ్యాపించును. సత్యభాస్కరుడు తన కాంతియొక్క బలప్రభావములను ప్రసరింపజేయను. సహజ జ్ఞానముతో నుజ్జ్వల బృహత్తునుండి యాంత రోషస్సు వెలువడును", — "జానతీ గాత్". 1-104-5 వ ఋక్కునందు దస్యుని గృహమునకు నడిపించు నామె కీ వాక్యమునే వర్తింపజేసిరి; 3-31-6 వ ఋక్కునందుగూడ సరమనుగూర్చి యిట్లే చెప్పబడినది — సత్యవాహినులు, ఋతముయొక్క స్థితిగతుల ప్రసరణమును నిర్దేశించుచు ("ఋతస్యప్రేషా") నురకలువేయునురవడితో క్రిందికిపారి తమ ప్రవాహములకు పాయల నేర్పఱచుకొనును; ధీస్థిరయగు స్వర్గము నిర్దుష్టము గావింపబడి సునిర్మిత స్తంభములాగున దృఢముగా నిలబడును. ఇపు డిహ మందు సాక్షాత్కరించిన యమర్త్యోత్కృష్ట జీవిత బృహత్సత్యమున కది యాధారమగును. సమస్త భౌతిక స్థితియందుసత్యప్రాచుర్యము నెల కొనును." ప్రచోదకమంత్రము ననుసరించి ప్రభవించు పర్వతాంతస్థార్థ ములప్రసూతి ("పర్వతస్యగర్భః"), సప్తముఖభావనాదీప్తులును, సత్య తత్త్వముయొక్క ప్రవృత్తులగు (244) సప్తమహాస్రోతస్వినుల యుత్కృష్ట జననములకు దారితీయుచున్నవి. ("ఋతస్యప్రేషా")

[244-1] పిదప "దేవతలకు ప్రియములైన సూక్తములతోను పర మోత్కృష్టవచనములతో" నింద్రాగ్నులనామంత్రింతురు, ఏలనన తమ దివ్యజ్ఞానముతో యజ్ఞకార్యమును చక్కగా నిర్వహించు విప్రులవలె మరుత్తు లామంత్రములతో యజ్ఞముచేయుదురు. ("ఉక్థేభిర్హి ష్మాకవయః సుయజ్ఞా ఆవివాసంతో మరుతోయజంతి" యనిచెప్పిరి; 4 వ ఋక్కు.) (1). అట్లామంత్రించిన తరువాత 5, 6 ఋక్కులలో ఋషి పితరుల

---

(1). మరుత్తులు ప్రాణచైతన్యముయొక్క మనోరథాది గమనశక్తులను విష యము తరువాత విశదమగును.

మార్గము ననుసరించి వారు పొందిన దివ్యఫలితములనే తాముగూడ పొందుటకై పరస్పర ప్రోత్సాహవచనములను సహాధ్యాయులనుద్దేశించి చెప్పెను. "నేడు మన ధిషణను నిర్దుష్టము గావింతము రండు. బాధావ్యసనములను రూపు మాపుదము. మహత్తర శుభములను నందు కొందము. సర్వదా ద్వేష్యములను దూరము గావింతము. (ద్వేషాంసి = పోరాడునవి, విడదీయునవి); యజమానుని కడకు (యజ్ఞాధీశుని కడకు) వెళ్ళుదము; ఓ సఖులారా! భావనను సృజింతము రండు. (ఇచ్చట పేర్కొనబడిన భావన సప్తముఖాంగిరసభావనయే); ఆ జనని (అదితి, లేదా యుషస్సు) గోవుల కాశ్రయమగు వ్రజమును వివృతము గావించును." (5, 6 ఋక్కులు). దీని గూఢార్థము స్పష్టముగానే యున్నది. వేద సాంకేతికాచ్ఛాదనము తొలగి దాని రహస్యము కొంత బయట కనిపించు ఘట్టము లిట్టివి వేదమం దచ్చటచ్చట కనిపించును.

[244-2] అటుపిమ్మట నీ సూక్తప్రోక్త యేడెనిమిది ఋక్కులలో పూర్వర్షుల మహాదానకృత్యములను ప్రస్తుతించి యంగిరసులు సాధించిన నిదర్శనమును పరమనిష్పత్తిని, మానవు లనుసరింపవలసినవిగా నాదేశించెను. "ఇచ్చట నశ్మము కదపబడెను. దానివలన నవగ్వులు పదినెలలు సూక్తములను గానము చేసిరి (ప్రస్తుతి). సరమ సత్యమును సమీపించి గోవులను కనుగొనెను. అంగిరసుడు సర్వార్థములను ఋతము గావించెను. అప్పుడు బృహద్రూపిణియొక్క ప్రాదుర్భావమందు (అనంత జననియగు నదితి యొక్క ప్రతిమూర్తిగానున్న యుషస్సు; "మాతా దేవానామదితేరనీకం") అంగిరసులెల్లరు గోవులతో కలిసి యేకమైరి; (లేదా బహుశః "గోవులు" లేక "రశ్ముల సంకేతమందు ప్రతిరూపములైన దీప్తులవలన" నని యర్థము కావచ్చును.); వీని (ఈ దీప్తుల) మూలనిర్ఘరము పరమ పదమందుండెను. (245) సత్యపథమున సరమ గోవులను కనుగొనెను" (7, 8, ఋక్కులు). సరమపసిగట్టి సత్య పథమున తిన్నగా సత్యముకడకు చనుటవలననే యయాస్య బృహస్పతులు నిర్దేశించిన సప్తముఖ (లేక సప్తరశ్మి) భావనా ప్రతిరూపులైన

సప్తవిప్రులు దీప్తులనన్నిటిని కనుగొందురు. ఈ విషయమునే మఱొక రూపమున వశిష్ఠుడు దర్శించినట్లు "ప్రబోధముతో నవతరించు నుష స్సునకు మూలమైన సమాన విస్తృత తలమునందు"గాని ("సమానే ఊర్వే"-"ఊర్వాజ్జానతీగాత్"। 2 వ బుక్కులో) లేదా యిచ్చట చెప్పిన "బృహద్రూపిణియొక్క ప్రాదుర్భావమందు"గాని యీ దీప్తుల శక్తివలన వారందరేకమగుదురు. వశిష్ఠుడు చెప్పినట్లు "వారచ్చట నేకత్వముచెంది యేకమతులై (ఏకచిత్తులై) పరస్పర వైషమ్యము లేకుందురు;" "సమానే ఊర్వే అధి సంగతాసః సంజానతే న యతంతే మిథస్తే."7-76-5; అనగా మఱొక సూక్తములో చెప్పినట్లాయేడు నొకటై యుండును;వారందరు కలిసి సప్తాస్యాంగిరసుడై యైక్యముగా నేకత్వము పొందుదురు; ఈ రూపకల్పన సప్తముఖ సదృశమైయున్నది. సరమ కను గొనినదాని ఫలితముగా నీ యైక్యతవలన యేర్పడిన యేకాంగిరసుడే సకలార్థములను ఋతము గావించును. (7 వ బుక్కు). సమ్మేళన ముగ సమైక్యమైన విశిష్ట విప్రచిత్సంకల్ప మనృతకుటిలములను నిర్దు ష్టముగావించి ధీ ప్రాణ కర్మలనన్నిటిని సత్యవర్తనములుగా జేయును. దోష శంకాన్వితమార్గములగాక సూటిగా ఋజుమార్గమున సత్యమును సమీపించి మోహభ్రాంతులనెడి తిమిరాచ్ఛాదనములోనున్న యా సత్య మును విముక్తిగావించు నంతర్బోధముయొక్క నిశ్చితవర్తనమే సరమ ప్రవృత్తి (ప్రత్యక్ష ప్రజ్ఞ. Intuition) యని యీ సూక్తముగూడ చాటు చున్నది; సరమకనిపెట్టిన దీప్తులమూలముననే కవిహృదయమందు సత్య సాక్షాత్కారము సంపన్నమగుచున్నది. సప్తాశ్వసూర్యుడు తన సుదీర్ఘ యాత్రాంతమున తనకై విశాలముగా విస్తరించియున్న క్షేత్రమువైపున కధిగమించుటను, సవేగ పతంగముయొక్క సోమప్రాప్తిని. యువవిప్రుడు భాసురక్షేత్రమును ప్రవేశించుటను. సూర్యుడు భాసురోదధినారోహించియా సముద్రమును బుద్ధిమంతులచే నడపబడు నావలాగున తరించుటను, మాన వాక్రందనమునకు ప్రత్యుత్తరముగా నాపారావారజలములు మానవునిమీద నవతరించుట. నీ సూక్తశేషము వర్ణించుచున్నది. ఆ యుదకములలోనే యంగిరసుని సప్త విధభావన మానవ విప్రులచే (246)ప్రతిష్ఠింపబడినది.

సూర్యుడు పరమచైతన్యతేజస్స్వరూపి, లేదా సత్యచైతన్య విజ్ఞానమనియు, భాసురోదధి విశ్వజనని యదితియొక్క త్రిసప్తస్థానములుగా నున్న పరమ చైతన్య భువనమనియు, జ్ఞప్తికి తెచ్చికొనినయెడల నీ సూక్తమందున్న సంకేత వాక్యములన్నియు (1) మనకు సుబోధములు కాగలవు: సప్త గోగణములను కనుగొన్నందువలన సంభవించు ఫలస్థితిలాగుననే యంగి రసుల సంపూర్ణ సిద్ధిని, వారి సత్యపదారోహణము. ననుసరించి యీ యత్యంతోన్నత పరమలక్ష్యప్రాప్తి కలుగుచున్నదని దీని సారాంశము.

[246-1] విశ్వామిత్రప్రోక్తమైన తృతీయమండలాంతర్గతమగు ముప్పదియొకటవ సూక్తముగూడ నీ సందర్భమున ముఖ్యముగా గమ నింపవలసినది:

[3-31] "శాసద్వహ్నిర్దుహితుర్నప్త్యంగా ద్విద్వాన్ ఋతస్య
దీధితిం సపర్యన్ ।
పితా యత్ర దుహితుః సేకమృఞ్జన్త్సం శగ్మ్యేన
మనసాదధన్వే ॥ 1

నజామయే తాన్వోరిక్థమారైక్చకారగర్భం సనితుర్ని
ధానమ్ ।
యదీమాతరో జనయన్త వహ్నిమన్యః కర్తా
సుకృతోరన్యఋన్ధన్ ॥ 2

---

(1) వేదమందు నేడు దుర్బోధములుగ కన్పించు ననేకప్రయోగముల నీ మతానుసారము సులభముగా నర్థము చేసికొనవచ్చును. ఉదాహరణమునకు 8-68-9 వ ఋక్కులో "అప్సు సూర్యే మహద్ధనం" అను వాక్యమునకు "నీ తోడ్పాటుతో సమరములందు సూర్యోదకముల మహానిధిని జయింతుముగాక," యను నర్థము యొక్క సంకేతము సులభముగా గ్రహింపవచ్చును.

అగ్నిర్జజ్ఞే జుహ్వా రేజమానో మహస్పుత్రాన్ అరుషస్య
ప్రయక్షే ।
మహాన్గర్భో మహ్యా జాతమేషాం మహీప్రవృద్ధ
ర్యశ్వస్యయజ్ఞైః ॥ 3

అభిజైత్రీరసచన్త స్పృధానం మహిజ్యోతి స్తమసో
నిరజానన్ ।
తంజానతీః ప్రత్యుదాయన్నుషాసః పతిర్గవాను
భవ దేక ఇంద్రః ॥ 4

వీళౌ సతీరభిధీరా అతృన్దన్ప్రాచాహిన్వన్మనసా సప్త
విప్రాః ।
విశ్వామవిన్దన్పథ్యామృతస్య ప్రజానన్నిత్తా
నమసావివేశ ॥ 5

విదద్యదీ సరమా రుగ్ణమద్రేర్మహిపాథః పూర్వ్యం
సధ్ర్యక్కః ।
అగ్నం నయత్సు పద్యక్షరాణామచ్ఛారవం
ప్రథమా జానతీగాత్ ॥ 6

అగచ్ఛదు విప్రతమః సఖీయన్న సూదయత్సు కృతే
గర్భమద్రిః ।
ససానమర్యో యవభిర్మఖస్యన్నథా భవదం
గిరాః సద్యో అర్చన్ ॥ 7

సతః సతః ప్రతిమానం పరోభూర్విశ్వా వేద జనిమా
హన్తి శుష్ణమ్ ।

ప్రణో దివః పదవీర్గవ్యురర్చ న్నఖా సఖీన్ర
ముఞ్చన్నిరవద్యాత్ ॥ 8

నిగవ్యతా మనసా సేదురర్కైః కృణ్వానాసో అమృత
త్వాయగాతుమ్ ।
ఇదం చిన్ను సదనం భూర్యేషాం యేనసాసాన్
అసిషా సన్ను తేన ॥ 9

సంపశ్యమానా అమదన్నభిస్వం పయః ప్రత్నస్య రేత
సోదుఘానాః ।
విరోదసీ అతపద్ఘోష ఏషాం జాతేనిఃష్ఠామద
ధుర్గోషు వీరాన్ ॥ 10

సజాతేభిర్వృత్రహా సేదుహవ్యైరుదు స్రియా అసృజ
దింద్రో అర్కైః ।
ఉరూచ్యస్మై ఘృతవద్భరంతీ మధుస్వాద్మ దుదు
దుహే జేన్యాగాః ॥ 11

పిత్రే చిచ్చక్రుః సదనం సమస్మై మహిత్విషీ ఉమత్సు
కృతో విహిఖ్యన్ ।
విష్కభ్నన్తః స్కమ్భనేనా జనిత్రీ ఆసీనా
ఊర్ధ్వం రభసం విభిన్వన్ ॥ 12

మహీయది ధిషణాశిశ్నథే ఘాత్సదో్యఽవృధం విభ్వం
రోదస్యోః ।
గిరోయస్మి న్ననవద్యాః సమీచీర్విశ్వా ఇంద్రా
యతవిషీరనుత్తాః ॥ 13

మహో్యతే సఖ్యం వశిమశక్తీరా వృత్రఘ్నే నియుతో యంతి పూర్వీః ।
మహిస్తోత్రమవ ఆగన్మ సూరేరస్మాకంసుమఘవన్బోధిగోపాః ॥ 14

మహిక్షేత్రం పురుశ్చంద్రంవివిద్వానాదిత్సఖిభ్యశ్చరథం సమైరత్ ।
ఇంద్రో నృభిరజనద్దీద్యానః సాకం సూర్యముషసంగాతుమగ్నిమ్ ॥ 15

అపశ్చిదేషవిభ్వోదమూనాః ప్రసధ్రీచీరసృజ ద్విశ్వశ్చంద్రాః ।
మధ్వః పునానాః కవిభిః పవిత్రైర్ద్యుభిర్హిన్వన్త్యక్తుభిర్ధనుత్రీః ॥ 16

అనుకృష్ణేవసుధితీజిహాతే ఉభే సూర్యస్యమంహనాయజత్రే ।
పరియత్తేమహిమానం వృజధ్యై సఖాయ ఇంద్రకామ్యాఋజిప్యాః 17

పతిర్భవవృత్రహన్సూనృతానాంగిరాం విశ్వాయుర్వృషభోవయోధాః ।
ఆనోగహిసఖ్యేభిః శివేభిర్మహాన్మహీభిరూతిభిః సరణ్యన్ ॥ 18

తమంగిరస్వన్నమసాసపర్యన్నవ్యం కృణోమి సన్యసే పురాజామ్ ।

ద్రుహోవియూహి బహులా అదేవీః స్వశ్చనో
మఘవన్త్సాతయేధాః 19

మిహః పావకాః ప్రతతా అభూవన్స్వస్తినః పిపృహి
పారమాస్తామ్ ।
ఇంద్రత్వం రథిరః పాహినోరిషో మక్షూ మక్షూ
కృణుహిగో జితోనః ॥ 20

అదేదిష్ట వృత్రహాగోపతిర్గా అంతః కృష్ణాన్ అరుషైర్ధా
మభిర్గాత్ ।
ప్రసూనృతాదిశ మానఋతేనదురశ్చ విశ్వా
అవృణోదపస్వాః ॥ 21

శునంహువేమ మఘవాన మింద్ర మస్మిన్భరే నృతమం
వాజసాతౌ ।
శృణ్వంత ముగ్రమూతయే సమత్సుఘ్నంతం
వృత్రాణి సంజితంధనానామ్ ॥ 22

"భాసురోజ్జ్వలుని (దేవదేవుడు, రుద్రుడు.) మహా పుత్రులకు యజ్ఞ హవిస్సులో నా దివ్యశక్తి, యగ్ని తన జ్వాలతో కంపించుచు జననమొందెను; వారి శిశువు మహోన్నతుడు, బృహజ్జనన మాతని పుట్టుక; యజ్ఞములవలన భాసురాశ్వ చోదకుడైన దివ్యమతి యింద్రుడు మహోన్నత గమనుడగుచున్నాడు. (ఉషస్సులు) జేత్రలతని పోరాటమం దతనితో గూడియున్నారు; వారు విజ్ఞానముచే తిమిరములోనుండి మహా తేజమును వెలువరింతురు. దాని నెఱిగి యుషస్సు లాతని కడ కేగును. భాసుర గోవుల కింద్రుడే యేకాధిపతియాయెను. దృఢ వ్రజము నందుండిన (పణులయొక్క గుహావాసము) గోవులను విప్రులు వివృతము గావించిరి; వానిని విప్రులు ధిషణచే పురోగాములుగా జేసిరి;

(లేదా యూర్ధ్వ గాములుగా పరంధామమువైపు తరలించిరి.); సత్యసుపథ మును పూర్తిగా కనుగొనిరి; (లేదా గమ్యమనిగాని, యాత్రా క్షేత్రమని గాని, చెప్పవచ్చును.); వానిని (అనగా సత్యముయొక్క పరమ పదము లను) తెలిసికొని (247) యింద్రుడు వినమ్రుడై వానిలోనికి ప్రవేశిం చెను." (3.4.5 ఋక్కులు). ఈ యుత్కృష్టోజ్జ్వల తేజమును, జన నమును, గమ్యము నెఱిగిన సత్య బోధముయొక్క మహా దివ్య గమ నము, విప్రులు దేవతలు కలిసి యున్నత పరమపదమును ప్రవేశించుట, సుప్రసిద్ధములే. ఈ విధానములో సరమపాత్ర ననంతర ఋక్కులో వివ రించుచున్నాడు. "సరమ యద్రియందు విదారితమైన స్థలమును కనుగొని నప్పుడతడు (బహుశః ఇది 'ఆమె', సరమయే కావచ్చును.) పరమో త్కృష్ట గమ్యము ననుస్యూతము గావించెను. సుపదయగు నామె యతనిని యక్షయముల కట్టెదుటికి నడిపించెను." (ఇచ్చట 'నక్షయముల'నగా నుషస్సులయొక్క యమర గోవులు); "మొట్టమొదట నామె కనిపెట్టి వాని నినదమువైపు పఱువిడినది." (6వ ఋక్కు). మఱల నిచ్చట గూడ ప్రత్యక్షప్రజ్ఞయే (intuition) మార్గదర్శిగా జెప్పబడినది; అభే ద్యముగను, దృఢనిర్మితముగను కనిపించు నద్రియందు ("వీళు, దృఢ") గవాన్వేషకుల ప్రవేశమునకు వీలుగా బ్రద్దలు గావింపబడిన వివృతము గోచరమైనవెంటనే యందఱికన్న ముందా నిగూఢ దీప్తి ధ్వనివైపు పరు గిడినదియే సరమ.

[247-1] తరువాత సూక్త శేషమున నింద్రాంగిరసుల విజయము వర్ణింపబడినది. "విప్రశ్రేష్ఠుడైన యతడు వారి సఖుడై వెళ్లెను; ఆ యద్రి తన గర్భములోని యర్థములనన్నిటిని సుకర్మునకు వెదజల్లెను; అతడు పురుషబలము గలిగి యువకులతో (అంగిరసులతో) సమృద్ధ సంపదల నభిలషించి పొందెను; వెంటనే తేజస్సూక్తమును గానముచేసి యంగి రసు డాయెను. మా ప్రత్యక్షమున తత్త్వార్థ విషయ ప్రమాణ రూప ముల నన్నిటిని దాల్చుచు నతడు సకల జననముల నెఱిగినవాడ గును. శుష్ణుని హతమార్చును;" అనగా దివ్యధిషణ లోకమందు వ్యక్తమైన ప్రతి విషయము ననువదించి రూపముదాల్చి దాని వాస్తవ

ప్రతిరూపార్థమును సాక్షాత్కరించి బోధమును ప్రవర్తనను కుంభు పఱచు ననృత మోహశక్తి నంతరింప జేయును. "గవాన్వేషి స్వర్గప థగామి సూక్తములను గానము చేయుచు సఖుడైనవాడు తన సఖు లను సర్వదోషములనుండి (అనగా, నాత్మబుజు ప్రవర్తనమున కేర్పడు న్యూనములనుండి) విముక్తి గావించును. (గోవులను) అనగా వెలుగు నభిలషించు బుద్ధితో నమృతత్వమునకు దారి చేయుచు భాసురవాణి వలన వారు తమ స్థానమును ప్రవేశించిరి. "నిగవ్యతా మనసా సేదురర్కైర్కృణ్వానాసో అమృతత్వాయగాతుమ్."—ఇదియే వారి బృహత్పదము. ఈ సత్యము వలననే వారు మాసములను స్వీక రించిరి. (దశగ్వుల పదిమాసములు). సమ్యగ్దృష్టిగలవారై) (లేదా విశిష్ట దృష్టి గలవారై) వారి స్వస్థానమునందు (నివాసమునందు, స్వర్గమునందు) పురాణ సత్యార్థ మూలముయొక్క పాలను పిదుకుచు ప్రమోదభరితులైరి. వారి నాదము (వాక్కుయొక్క ధ్వని) పృథివీ వ్యోమ మంతటిని తపనమొందించెను. (అనగా, సూర్యగోవుల యొక్క (248) ఫలితమగు నుజ్జ్వల నైర్మల్యమును పుట్టించెను)- (ఘర్మ, తప్తంఘృతం)-; జన్మించిన దానియందు సుస్థిర వర్తన మును, గోవులందు వీరులను ప్రతిష్ఠించిరి. (అనగా విజ్ఞాన తేజములో సమరశక్తి ప్రతిష్ఠింప బడినది).

[248-1] "జనన మొందినవారితో (యజ్ఞసూనులు). హవిస్సు లతో, భాసుర సూక్తములతో, వృత్ర హంతకుడైన యింద్రుడు ప్రకా శించుచున్న వాని నూర్ధ్వముగా విముక్తి గావించెను. విస్తృతానంద దాయకమైన (అదితి, ఉన్నత బృహదానంద చైతన్యము) గో వతనికి పాయసాన్నమును తెచ్చుచు మధువుతో మిశ్రితమైన ఘృతమును తన పాలుగా పిదికెను. ఈ జనకునకు గూడ (వ్యోమమునకు) బృహద్భాసుర నివాసమును నిర్మించిరి; సుకర్ములగువారికది సంపూర్ణముగా గోచరిం చెను. వారియాధారముతో విస్తారముగా నుద్ధరించుచు (పృథివీవ్యోమ ములు) మాతాపితరు లున్నతలోకమం దాసీనులై ప్రమోదము నంతటిని పరివేష్టించిరి. విదళనముగావించుటకై (దోషానృతములను). బృహ

ద్భావన పృథివీవ్యోమములందతని వ్యాప్తిని వృద్ధిగావించుచు నతని నుద్ధరించెను. అప్పుడు నిర్దుష్ట సమ్యగ్వాక్కులుగల యింద్రుని కప్రతిహత శక్తులన్నియు కలిగినవి. అతడు నానా రూపములుగల యానందమయమైన యున్నతక్షేత్రమును కనుగొనెను. (ఇదియే గోవుల యురుక్షేత్రము. స్వర్): సంచరించు గోగణములనన్నిటిని సమీకరించి యతడు తన సఖుల కడకు ప్రసరించెను. ఇంద్రుడు మానవాత్మలవలన (అంగిరసులవలన) నుజ్జ్వలితుడై సూర్యోషస్సుపథజ్వాలల నావిర్భవింపజేసి సమీకరించెను. (7 నుంచి 15వ ఋక్కు వఱకు).

[248-2] ఈ సూక్తమందు చివర మూడు ఋక్కులుతప్ప శేషించిన ఋక్కులలో నీ రూపకల్పనావివరణనే సాగించెను. చివరి త్రిచ మత్యంతముగ నపార్థము గావింపబడిన ప్రసిద్ధ వర్షచిత్రణము. "విజయముకొఱకు యజ్ఞమును సవ్యముగా నిర్వహింతును. ఆ దివ్య హింసకుల నెల్లరను బహిష్కరింపుము; స్వర్గము మాకు చెందునట్లు జేయుము. పవిత్రముగావించు వర్షములు మా యెదుట (ఉదకరూపమున) వ్యాపించుచున్నవి. వాని కావలితీరమైన యానందస్థితికి మమ్ము కొనిపొమ్ము. నీ రథమునందుండి సమరము చేయుచు శత్రువువారినుండి మమ్ము రక్షింపుము. వెంటనే మాకు గోవిజయము చేకూర్పుము. (249) వృత్రహంతకుడు, గోపతి (మానవులకు) గోవులను ప్రదర్శించెను; కృష్ణవర్ణులైన వారిలోని (అనగా, తేజోవిహీనులైన పణులవంటి వారిలోని) కతడు తన భాసుర ధర్మములతో (లేదా, కాంతులతో) ప్రవేశించెను ఋతములను ప్రదర్శించుచు (సత్యగోవులను) సత్యముతో నతడు తన ద్వారములనన్నిటిని తెఱచెను."- "ప్రసూనృతాదిశమాన ఋతేన దురశ్చవిశ్వాఅవృణోదపస్వాః"- (19-21 ఋక్కులు); అనగా, మనలోనికి ప్రవేశించినందువలన మన తిమిరమును ("అంతః కృష్ణాన్గాత్") బ్రద్దలుగొట్టి పణులచే మూతబడిన 'మానుషద్వారములను' తెఱచిన పిమ్మట తన స్వర్లోక ద్వారములను తెఱచును.

[249-1] ఈ యద్భుత సూక్త మిట్లు వైదిక కవిత్వ నిగూఢాధ్యాత్మిక పరిణామ మానసికతత్త్వార్థగుణవిశేషములను ప్రసిద్ధప్రామాణ్య

ముతో ప్రదర్శించుచున్నందునను, దానివలన సరమ స్వరూపప్రకటిత కల్పనముయొక్క సహజ వైశిష్ట్యమును పరిస్ఫుటముగావించుచున్నందునను, నీ సూక్తము నెక్కువభాగము ననువదించితిని. ఋగ్వేదమందు సరమప్రసక్తిగల సూక్తములలో నీ విషయము నింతకన్న నెక్కువ విశదముగావించున దేదియు కనిపించదు. కాని సరమ ప్రసక్తి కొంత సంగ్రహముగా కానవచ్చు మఱొక ఋక్కు నుదహరించెదను:

[4-16-8] అపో యదద్రిం పురుహూత దర్దరావిర్భువత్
సరమా పూర్వ్యంతే।
స నో నేతా వాజమా దర్షి భూరింగోత్రా
రు జన్నంగిరోభిర్గృణానః ॥

"అద్రినుండి యుదకములను నీవు విదారితము గావించునపుడు సరమ నీ యెదుట ప్రత్యక్షమైనది; అటులనే యంగిరసులచే స్తుతింపబడి వ్రజములను భేదించి నీవు మా నాయకుడవై మా కొఱకు సమృద్ధ సంపదలను విదీర్ణము గావింపుము." వృత్రునిచే నిగ్రహింపబడిన యుదకములు, సత్యప్రవాహము లద్రినుండి వెలువడునపుడు దివ్యభావనాసాక్షాత్కారమునకు పురోగామియై వ్యక్తమగు ప్రత్యక్షప్రజ్ఞయే (Intuition) యిచ్చట గూడ సూచింపబడినది:

[4-16-7] అపో వృత్రం వవ్రివాంసం పరాహ న్ప్రావత్తే
వజ్రం పృథివీ సచేతాః।
ప్రార్ణాంసి సముద్రియాణ్యైనోః పతిర్భవన్
శవసా శూర ధృష్ణో ॥

ఆ యంతర్బోధమువలననే పణులచే దుర్గద్వారములవెనుక దాచబడియున్న సమృద్ధ సంపదను జయించుటకును, తేజమును విముక్తిగావించుటకు, నా దివ్యమూర్తి యీ యంతర్బోధోపకరణముతో నాయకుడగును.

[249-2] పరాశర ప్రోక్తమైన మొదటి మండలములోని డెబ్బది రెండవ సూక్తమందు గూడ సరమ ప్రసక్తి కన్పించుచున్నది. పరాశరు డత్యంతోజ్జ్వల కవి; పలు సూక్తములలో నతడు వేదనిగూఢాచ్ఛాదనము నతి కుతూహలముతో విడమరచెను. ఈ సూక్తమందు గూడ నతడు ప్రదర్శించిన యితర సూక్తములలో లాగుననే వైదిక రహస్యార్థము స్పష్టముగా వెల్లడి యగుచున్నది. అందువలన నీ చిన్ని సూక్తమును పూర్తిగా ననువదింతును.

[1-72] "నికావ్యా వేధసః శశ్వతస్కర్హస్తే దధానో నర్యా
పురూణి।
అగ్నిర్భువద్రయిపతీ రయీణాం సత్రా చక్రాణో
అమృతాని విశ్వా॥ 1
అస్మేవత్సం పరిషంతంనవిందన్నిచ్ఛన్తో విశ్వే
అమృతా అమూరాః।
శ్రమయువః పదవ్యో ధియంధాస్తస్థుః పదే పరమే
చార్వగ్నేః॥ 2
తిస్రోయదగ్నే శరదస్త్వామిచ్ఛుచిం ఘృతేన శుచ
యః సపర్యాన్।
నామాని చిద్దధిరే యజ్ఞియాన్యసూదయన్త తన్వః
సుజాతాః॥ 3
ఆరోదసీ బృహతీ వేవిదానాః ప్రరుద్రియాజభ్రిరే
యజ్ఞియాసః।
విదన్మర్తో నేమధితా చికిత్వానగ్నింపదే పరమే తస్థి
వాంసమ్॥ 4

సంజానానా ఉపసీదన్నభిజ్ఞు పత్నీవంతో నమస్యం
నమస్యన్ ।
రిరిక్వాంస స్తన్వః కృణ్వత స్వాః సఖా సఖ్యుర్నిమిషి
రక్షమాణాః ॥ 5

త్రిఃసప్త యద్గుహ్యాని త్వే ఇత్పదా విదన్నిహితా
యజ్ఞియాసః ।
తేభిరక్షన్తే అమృతం సజోషాః పశూంచస్థాత్రూంచ
రథంచపాహి ॥ 6

విద్వాన్ అగ్నే వయునాని క్షితీనాం వ్యానుషక్ఛురుధో
జీవసేధాః ।
అన్తర్విద్వాన్ అధ్వనో దేవయానా నతన్ద్రో దూతో
అభవో హవిర్వాట్ ॥ 7

స్వాధ్యో దివ ఆసప్త యహ్వీ రాయో దురో వ్యృతజ్ఞా
అజానన్ ।
విదద్గవ్యం సరమా దృఢ్హమూర్వం యేనానుకం
మానుషీ భోజతే విట్ ॥ 8

ఆయే విశ్వా స్వపత్యాని తస్థుః కృణ్వానాసో అమృత
త్వాయగాతుమ్ ।
మహ్నా మహద్భిః పృథివీ వితస్థే మాతా పుత్రైరది
తిర్ధాయసే వేః ॥ 9

అధిశ్రియం నిదధుశ్చారుమస్మిన్దివో యదక్షీ అమృతా
అకృణ్వన్ ।

అధక్షరన్తి సింధవో న సృష్టాః ప్రనీచీరగ్నే అరుషీర జానన్ ॥ 10

"అతడు నానాశక్తులను హస్తగతముచేసికొని సనాతన విషయ ప్రదాతయొక్క ప్రబోధముల నంతరంగమున పుట్టించెను: (ఆ దివ్యపురుషులకు చెందినవాశక్తులు. 'నర్యాపురూణి'); అగ్ని సకలామృతత్వములను సమవాయముగ సృజించి (250) (దివ్య) సంపదల కధీశుడగును. (అజ్ఞానముచే) పరిచ్ఛిన్నులుకాని యమర్త్యులందఱు కాంక్షించి, సర్వోపగతమైయున్న గోవత్సమో యన్నట్లు (గోవదితి, ఆమెకు పుట్టిన దూడ) మనలోనున్న యతనిని కనుగొనిరి; వారు శ్రమించుచు గమ్యస్థానము కడకు (పదమునకు) పయనించుచు, భావనాధారిణులై పరమపదమందగ్ని తేజమును (యశస్సును) పొందిరి. ఓ యగ్నీ! పవిత్రులు మూడు సంవత్సరములపాటు (ఈ త్రికాలసంకేతము బహుశః మనోమయస్వర్భువనములను మూడింటి నధిగమించుటను సూచించును) పవిత్రమూర్తివగు నిన్ను ఘృతముతో నుపచరింపగా వారు యజ్ఞాభిధానములను ధరించి సుజన్ములుగా (పరమ స్వర్గమునకు)నుద్గమించిరి. యజ్ఞాధీశులగు రుద్రసూనులు బృహత్పృథివీవ్యోమములను తెలిసికొని ముందునకు గొనిపోయిరి. దర్శనము వలన ప్రబుద్ధుడైన మర్త్యుడు పరమపదమందు నిలబడియున్న యగ్నిని కనుగొనెను. విశిష్టజ్ఞానముకలవారై (సుదర్శనులై) యతనికి నమస్కరించిరి. వారు పత్నీసమేతులుగా (పత్నులు వారి శక్తులు) ప్రశస్తుడైన యతనికి నమస్కరించిరి; సఖుని సఖులొక్కొక్కరు నీ దర్శనమునందు రక్షణపొంది పవిత్రులై (లేదా, బహుశః పృథివీవ్యోమముల పరిమితుల నధిగమించి) స్వకీయ రూపములను (వారి యుక్తరూపములను, లేదా దివ్యరూపములను) సృష్టించుకొనిరి; యజ్ఞదేవతలు నీ యందంతర్నిగూఢమైయున్న త్రిసప్తరహస్యపదములను కనుగొనిరి. నిలబడియుండు గోగణములను, చరించుచుండు గోగణములను, నీవు కాపాడుము. ఓ యగ్నీ! భువనములలో సాక్షాత్కరించిన వానినన్నిటిని (లేదా పుట్టిన వాని నన్నిటిని) తెలిసికొని (లేదా ప్రజల బోధ

ముల నన్నిటి నెఱిగి) నీ శక్తులను జీవితము కొఱకు నిరంతరము ప్రతిష్ఠింపుము. దేవయానముల, సుపథముల నంతరంగమున నెఱిగిన నీవు వానికి నిర్నిద్రదూతవు, హవ్యవాహనుడవు నగుచున్నావు. సప్తస్వర్మహిమలు (స్రోతస్విను లు) భావనను ఋతముగా ప్రతిష్ఠించి. సత్యమునెఱిగి యపవర్గద్వారముల నవలోకించినవి; సరమ గోవులవేగమును విస్తృతమును కనిపెట్టినందున నిపుడు మానవులు (ఉత్కృష్టసంపదలను) సంతోషముతో ననుభవించుచున్నారు. సత్యఫలముల నిచ్చు విషయములనన్నిటిని ప్రవేశించినవా రమృతత్వమునకు దారి నేర్పఱచిరి; మహిమలవలన. ప్రాశస్త్యమువలనను పృథివి విస్తృతమై నిలబడెను; జనని యదితి తన పుత్రులతో (251) నుద్ధరించుట కేతెంచెను. వారు దివ్యచక్షుద్వయమును నిర్మించినపు డమర్త్యులు భాసురద్యుతి నతనియందు స్థాపించిరి; (బహుశః రెండుచక్షువులు, సూర్యుని దివ్యదృష్టిశక్తు లింద్రుని యశ్వద్వయము కావచ్చును.); విముక్తిగావింపబడిన స్రోతస్వినులు ప్రవాహములేమో యనినట్లు క్రిందికి స్రవించెను; ఓ యగ్నీ ! ఇహమందు ప్రకాశించుచున్న యవి (ఆ గోవులు) వానిని తెలిసికొనెను."

[251-1.] అనువాదమునందు భాష కొంత యపురూపముగను విలక్షణముగానున్నను. సాధ్యమైనంత వఱకు మూలాను సారముగానే యీ పరాశర సూక్తము నాంగ్లములోనికి భాషాంతరీకరించితిని. ఈ సూక్తము నా మూలాగ్రము చదివిన వెంటనే దానిలో వివరించిన విషయము.— పరమేశ్వరస్వరూపమైన దివ్యసత్యజ్ఞాన జ్యోతి యమర్త్యత్వమనియు, యజ్ఞమువలన దివ్యమూర్తిత్వమునకు,తమపరంధామములకు. నాత్మానుగుణ రూపములకు, దివ్యమూర్తియొక్క త్రిసప్తపదములతో గూడిన పరమోత్కృష్ట స్థితియొక్క భాసురద్యుతికి, దేవతల (అనగా దివ్యశక్తుల) యారోహణమనియు, - స్పష్టమగుచున్నది; ఈ యారోహణము మానవాంతరంగములోని దివ్యశక్తులు తమ సామాన్య విశ్వజగత్సంబంధరూపముల నుండి యుజ్జ్వల పరాసత్యమున కధిగమించుటయేగాని వేరేమియూ గాదని విదితమగుచున్నది. దేవతలయొక్క యీ కార్యమువలన మర్త్యుడు విజ్ఞాన ప్రబోధితుడై గమ్యస్థానమైన పరంధామమందు నిలబడియున్న

యగ్నిని కనుగొనునని సూక్తములో పరాశరుడే ప్రకటించెను. "విదన్మ ర్తోనేమధితా చికిత్వాన్, అగ్నింపదే పరమేతస్థివాంసమ్" - ఇట్టియెడ నీ సూక్తములో ప్రశంసింపబడిన సరమ సత్యశక్తియేయని సందేహమునకు తావులేనట్లు దృఢమగుచున్నది. అత్యాశాప్రేరితులై పురాతనార్యులు ద్రావిడులతో సాగించిన సమరములకు చెందిన గోసంపదయొక్క చోర గ్రహణమునకును, పరమేశ్వరామృతత్వముల భాసురకాంతుల సంపాద నకును సామ్యమేమియు కనిపించదుగదా ! ఇట్టి సూక్తార్థములను గ్రహిం చిన పిమ్మట, సత్యమునెఱిగి నిగూఢద్వారములను కనుగొనునట్టి యీ విజ్ఞానమయ వాహిను లనావృష్టి వలన లేక ద్రావిడులనిరోధమువలన, జల శూన్యమైన పంజాబుదేశములోని నదులనిగాని, సరమ పురాణ గాథలు చిత్రించిన యార్యదూతయనిగాని వాదించుట వ్యర్థప్రలాపమే యగును.

[251, 2.] దశమ మండలములో నొక సూక్తము (10-108) సొంత మీ సరమ దౌత్యమును ప్రశంసించుచున్నది. అది సరమ పణుల మధ్య వ్యాగ్వాదముగా (252) ప్రదర్శింపబడినది. కాని దానిలో సరమను గుఱించి మనమిప్పటికి తెలిసికొనిన దానికన్న క్రొత్త విషయయేమియు కానరాదు. అయినను గుహలోదాచబడిన ధనమున కధీశులుగా వర్తించు వారి గుణవిశేషములను గుఱించి మనకీ సూక్తము చాల ముఖ్యమైన యంశములను వెల్లండించుచున్నది. మొత్తము మీద మనముదహరించిన సూక్తములలో నెక్కడను సరమ యొక్క శునీ స్వరూపము కని పింపదు. ఇది ప్రధానముగా గమనింపవలసిన విషయము. బహుశః వైదిక చిత్రణల యనంతర పరిణామమందులో సరమ కీ గతి యేర్పడి యుండును. వేదమందు పణుల నాకరించినది, వారు తమ జామినివి కమ్మని యభిలషించినది వాస్తవముగా సుపాదయైన దివ్యస్వరూపిణియే. ఆమె వారి పశువుల రక్షణకుగా నభిలషింపబడిన శునకము కాదు; వారి సిరిసంపదలలో భాగస్వామిని యగునట్లు కోరబడిన యొక దివ్యశక్తి. అయినప్పటికిని సరమ ప్రవృత్తిని బట్టి దివ్యశునీ చిత్రణము సముచిత ముగ నత్యంత హృదయ గ్రాహకముగ నున్నందున నీ వైదిక గాథలో

నుండి యీ రూప పరిణామము భావ్యమేయగును. ఆద్య సూక్తములలో నొకదానియందు (1-62) సరమ తన సుతున కన్నము పెట్టించినట్లు ('ధాసిమ్') పూర్వ వ్యాఖ్యాతల నిర్వచనములనుబట్టి తెలియుచున్నది. వారీ వాక్యమును సమర్థించుచు "నింద్రుడు తన యాడుకుక్కను గోవుల నన్వేషించిరమ్మని యాదేశించినప్పు డది తన తనయునకు యజ్ఞాన్నము పెట్టించుకొనెన"ని యొక కథకట్టిరి. కాని యీ చరితమంతయు వ్యాఖ్యాతల స్వకపోల కల్పనమే; ఋగ్వేదమం దెచ్చటను దీనికెట్టి ప్రమాణమును కానరాదు.

[1-62_3] "ఇంద్రస్యాంగిరసాం చేష్టౌ విదత్సరమాతనయాయ
ధాసిమ్ ।
బృహస్పతిర్భినదద్రిం విదద్గాః సముస్రియాభిర్వావ
శన్తనరః ॥

అని యున్నదా ఋక్కు. వేదమందు 'యజ్ఞములో' నని స్పష్టముగనున్నది. దాని తాత్పర్య "మింద్రాంగిరసుల యన్వేషణమునందు (గోవుల కొఱకు) సరమ పుత్రుని కొక యాధారమును కనుగొనెన"ని చెప్పవచ్చును.—"విదత్సరమాతనయాయ ధాసిమ్". 'ధాసి' శబ్దమున కీ ఋక్కులో నిదియే సుసంగతార్థముగా కన్పించుచున్నది. 'తనయుడు' బహుశః యజ్ఞోద్భవుడే యగును; యజ్ఞమందు పుత్రజననము వేదమం దెడ నెడ కనిపించు చిత్రణమే. ఈ ఋక్కునందా 'తనయ' శబ్దమునకు "సరమకు జన్మించిన శునక సంతతి" యని యర్థము చెప్పుట కెట్టి ప్రమాణము కనిపించదు. 'తనయ' శబ్దము నిట్లు వాడిన వాక్యములు వేదమందు పెక్కు కాననగును. ఉదాహరణమునకొక ఋక్కులో (1-96-4) "మాతరిశ్వా పురువారపుష్టిర్విదద్గాతుం తనయాయ స్వర్విత్" అని యున్నది. దీని కర్థము: "(ప్రాణదేవుడు, వాయువు) మాతరిశ్వు డభిలషింపదగిన విషయములను వృద్ధిగావించుచు (అనగా ప్రశస్త జీవితార్థములను పెంపొందించుచు), తనయునకు మార్గమును కను

గొనెను." సంపూర్ణ విషయ సామ్యతగల యీ వాక్యమువలన తనయ శబ్దమునకు శునకసంతతితో నెట్టిసంబంధము లేదని స్పష్టమగుచున్నది.

[252-1] దశమ మండలములో పదునాలుగవసూక్తమందు ప్రేత కర్మమంత్రముగా ప్రసిద్ధిచెందిన ఋక్కులో (10-14-10) యమదూతలుగా రెండు సారమేయములు పేర్కొనబడినవి; కాని యా సూక్తములో గూడ నా సారమేయముల జనని (253)సరమయని చెప్పలేదు. అయినను సరమ విషయపరిశీలన సందర్భమందు ఋగ్వేదమందలి సారమేయముల నిజధర్మపరిశీలనగూడ యుచితమే యగును. యముడొక ప్రత్యేక యమలోకాధీశుడైన మృత్యుదేవుడను భావము కాలక్రమమున వేదానంతర మేర్పడినదే. ఆదియందు ఋగ్వేదములో యముడు సూర్య స్వరూపములలో నొకశక్తిగానే వర్ణింపబడెను. ఈశోపనిషత్కాలము నాటికిగూడ నీ 'యమ' నామము సూర్యపరముగానే వాడబడినది. వేదమందు కొన్ని ఘట్టములలో నీ యముడు విస్తృతభాసురసత్యాధీశుని కవల బిడ్డలలో పుంస్వరూపుడుగా పేర్కొనబడెను. అమృతత్వాధికారములలో నొకటియగు సత్యధర్మమును రక్షించువాడీ యముడు. అందువలన నతనినే సత్యధర్మరక్షకుడుగా గూడ పేర్కొనిరి. అతని స్వస్థానము స్వర్లోకమగు నమరలోకము; ("అమృతే లోకే అక్షితే").

[9-113-7] యత్ర జ్యోతిరజస్రం యస్మిన్లోకే స్వర్హితమ్ ।
తస్మిన్మాం ధేహి పవమానామృతే లోకే అక్షిత
ఇంద్రాయేన్దో పరిస్రవ ॥

"ఈ ఋక్కులో ప్రదర్శించినట్లు "స్వఃప్రతిష్ఠితమై యనశ్వర జ్యోతి వెలయుచుండు" లోకమే యముని లోకము. "యత్రజ్యోతిరజస్రంయస్మిన్ లోకే స్వర్హితం" దశమమండలాంతర్గత చతుర్దశసూక్తముగూడ నత్యంతము జీవితామృతత్వమును ప్రశంసించు సూక్తమేగాని మృత్యు పరమైన దేమాత్రము కాదు:

[10-14] "పరేయివాసం ప్రవతో మహీరను బహుభ్యః పన్థా
మనుప స్పశానమ్ ।
వైవస్వతం సంగమనం జనానాం యమం రాజానం
హవిషాదువస్య ॥ 1

యమోనోగాతుం ప్రథమో వివేదనైషా గవ్యూ
తిరప భర్తవా ఉ ।
యత్రానః పూర్వేపితరః పరే యురేనా జజ్ఞానాః
పథ్యా అనుస్వాః ॥ 2

మాతలీకవ్యైర్యమో అంగిరోభి బృహస్పతి ర్ఋక్క
భిర్వావృధానః ।
యాంశ్చదేవా వావృధుర్యేచ దేవాన్త్స్వాహాన్యే
స్వధయాన్యే మదన్తి ॥ 3

ఇమం యమ ప్రస్తరమాహి సీదాంగిరోభిః పితృభిః
సంవిదానః ।
ఆత్వామన్త్రాః కవి శస్త్రావహాన్త్వేనారాజన్ హవిషా
మాదయస్వ ॥ 4

అంగిరోభిరాగహి యజ్ఞియేభిర్యమవైరూపైరిహ
మాదయస్వ ।
వివస్వంతం హువేయఃపితా తేఽస్మిన్ యజ్ఞే బర్హిష్యా
నిషద్య ॥ 5

అంగిరసోనః పితరో నవగ్వా అథర్వాణోభృగవః
సోమ్యాసః ।

తేషాం వయం సుమతౌ యజ్ఞియానామపి భద్రే
సౌమనసేస్యామ ॥ 6

ప్రేహి ప్రేహి పథిభిః పూర్వ్యేభిర్యత్రానః పూర్వే
పితరః పరేయుః ।

ఉభా రాజానా స్వధయామదన్తాయమం పశ్యాసి వరు
ణంచ దేవమ్ ॥ 7

సంగచ్ఛస్వపితృభిః సంయమేనేష్టా పూర్తేన పరమే
వ్యోమన్ ।

హిత్వాయావద్యం పునరస్తమేహి సంగచ్ఛస్వత
న్వాసువర్చాః ॥ 8

ఉపేత వీతవి చసర్పతాతోఽస్మ ఏతం పితరో
లోకమత్రన్ ।

అహోభిరద్భి రక్తుభిర్వ్యక్తం యమోదదాత్యవసా
నమస్మై ॥ 9

అతిద్రవ సారమేయౌ శ్వానౌ చతరక్షౌ శబలౌ
సాధునా పథా ।

అథా పితౄన్త్సు విదత్రాన్ ఉపేహియమేనయే సధ
మాదం మదన్తి ॥ 10

యౌ తే శ్వానౌ యమరక్షితారౌ చతురక్షౌ పథి
రక్షీ నృ చక్షసా ।

తాభ్యామేనం పరిదేహి రాజన్త్స్వస్తి చాస్మా అన
మీవంచ ధేహి ॥ 11

అరూణసా వసుత్రుపా ఉదుమ్బలౌ యమస్య దూతౌ
చరతో జనాన్ అను।
తావస్మభ్యం దృశయే సూర్యాయ పునర్దాతామసు
మద్యేహ భద్రమ్ ॥ 12

యమాయ సోమం సునుత యమాయజుహుతా
హవిః।
యమం హయజ్ఞో గచ్ఛత్యగ్నిదూతో అరం
కృతః॥ 13

యమాయ ఘృతవద్ధ విర్జుహోత ప్రచతిష్ఠత।
సనోదేవే ష్వాయమ ద్దీర్ఘమాయుః ప్రజీవసే॥ 14

యమాయ మధుమత్తమం రాజ్ఞే హవ్యం జుహో
తన।
ఇదం నమ ఋషిభ్యః పూర్వజేభ్యః పూర్వేభ్యః
పథికృద్భ్యః॥ 15

త్రికద్రుకేభిః పతతిషళుర్వీ రేక మిద్బృహత్।
త్రిష్టుబ్గాయత్రీఛందాంసిసర్వాతాయమఆహితా॥ 16

"శత్రువులకందుబాటుగాని భాసురగోగణ ప్రచరక్షేత్రమగు నా భువనమునకు మార్గమును యముడును పూర్వపితరులునూ, కనుగొనిరి, (2 వ ఋక్కు). "స్వర్గారోహణమున సాధుపథమందు నాలుగుకన్నులు, నానావర్ణములు గల రెండు సారమేయములకన్నముందు వేగముగా పరుగిడుమ"ని పదియవ ఋక్కులో మానవాత్మ యాదేశింపబడినది. ఆ నాలుగు కన్నులుగల నానావర్ణసారమేయములు స్వర్గారోహణ కేర్పడిన సాధుపథమును రక్షించునవి; అవి తమ దివ్యదృష్టిచే నా మార్గమందు నడుచు

మానవాత్మను రక్షించునవి. (11 వ ఋక్కు.); ఆత్మ నా మార్గమందు నడుపుటకు తోడుగా నీ సారమేయముల నిమ్మని యముడాదేశింపబడెను. ఈ శునకములు విస్తారముగా సంచరించునవి. సులభముగా తృప్తిచెంద నివి." ధర్మరాజదూతలుగా మానవులమధ్య తిరుగుచుండును. "ఈ దుఃఖ భాజనమైన యిహ (లోక) మందు మేము సూర్యుని దర్శింపగలందులకవి (ఆ సారమేయములు) మాకానందమును మరల నిచ్చునుగాక!" యని 12 వ ఋక్కులో స్తుతించెను. ఇప్పటికింకను పూర్వవైదికభావనాను సరణమే కన్పించుచున్నది. అమృతానందతేజములు, దివ్యదృష్టి, విస్తారారోహణాగమనము, లక్ష్యసిద్ధికై సుపథగమనశక్తి, మున్నగు సరమ విశేషలక్షణములే యీ సారమేయములందుగూడ (254) కన్పించుచున్నవి. సరమ గోవులయొక్క యురుతలమునకు దారి చూపును; భాసురాక్షయ గోగణక్షేత్రమగు నమోఘ ప్రచారమునకు పయనముచేయు నాత్మ నీ శునకములు రక్షించును. సరమ మనల నానందోపాయమైన సూర్యదర్శనమునకు, సత్యమునకును గొనిపోవును; ఈ శునకము లీ దుఃఖమయ ప్రపంచమందు సూర్యదర్శనమున కవసరమైన హితశ్రేయములను మానవునకు ప్రసాదించును. సరమ సుపథమున పయనించు సుపాదయగు దేవీ స్వరూపిణి యైనను, దేవశుని యైనను, విస్తారముగ పరిభ్రమించు మార్గరక్షకుల తల్లియైనను, మొత్తముమీద దాని సారాంశము, నిగూఢతేజమును, ప్రత్యాఖ్యాతమైన యమృతత్వమును, తన దివ్య ప్రతిభచే వెదకి కనుగొని తెలిసికొనునట్టి సత్యప్రభావమే యని స్పష్టమగుచున్నది; కాని కేవలము వెదకి కనుగొనుటకు మాత్రమే యా శక్తియొక్క ప్రవృత్తిధర్మము పరిమితమై యున్నది.

—///—

తిమిర పుత్రులు

[255-1] ఇంద్రాంగిరస సరమలు, పణులగుహ, గో సూర్యో షస్సులవిజయముల గాథ, ప్రాచీన భారతదేశముపై దాడిచేసిన యనాగరి కార్యులకు, గుహావాసులైన(!) నాగరిక ద్రావిడులకును జరిగిన రాజకీయ సైనిక సమరసంఘర్షణల కథనమని చెప్పుటకు ఋగ్వేదమందెట్టి ప్రమాణము కనిపింపదని స్పష్టముగా నిరూపింపబడినది. వేదోక్తములైన యితిహాసమంతయు విజ్ఞానతేజస్సు నన్వేషించిన ఋషు లంత స్తిమిర శక్తులతో సాగించిన పోరాటముల సాంకేతిక చిత్రణమే యని తెలియు చున్నది. గోవులు సూర్యోషఃకాంతులేగాని భౌతిక పశువులు కావు. ఆర్యులకొఱ కింద్రుడు జయించిన విస్తృత నిర్భయ గో క్షేత్ర మురులోక మైన స్వర్గము, భాసుర సూర్యలోకము, భాసురోన్నత త్రిదివము. అందు వలన తత్పమర్థముగా పణులు, దస్యులు, తిమిర గుహావాస శక్తులే యగుదురు. పణులు దస్యులు, దాసులను విషయము వాస్తవమే; వేదమందు సర్వత్ర వారి నానామములతో వర్ణించిరి; ఆర్యవర్ణులకు వ్యతిరేకముగా వారిని దాసవర్ణులని చెప్పిరి; ఈ 'వర్ణ' శబ్దము (రంగు?) బ్రాహ్మణము లలోను తరువాతి రచనలలోను కులవర్గములకు వర్తింపజేయబడినదను విషయముగూడ వాస్తవమే; కాని యంతమాత్రముననే ఋగ్వేదములో గూడ నీశబ్దమున కదియే యర్థమని చెప్పుటకు వీలులేదు. పవిత్రమంత్రమును (వాక్కును) ద్వేషించువారు, సోమమును ప్రదానమును దేవతల కర్పించనివారు, గవాశ్వాది సంపదలను విప్రులకందనీయక దాచుకొనువారు, యజ్ఞముచేయనివారు, దస్యులనబడిరి. ప్రాచీన భారత దేశమందిరు తెగల వారుండిరనియు, వారిమధ్య నెడతెగని సంగ్రామములు సాగుచుండెననియు, నొప్పుకొనినప్పటికిని, వైదిక ఋషులు తదితర లౌకిక భౌతిక జీవిత (256) వ్యాపార విషయము లాగుననే యీ యిరు తెగలకు చెందిన మానవుల యైహిక పోరాటములనుగూడ తమ యాధ్యాత్మిక

యజ్ఞసంపద సమర ప్రయాణములకు సంకేతములుగా గైకొని వర్ణించిరని చెప్పనగును. ఏదెట్లయినను ఋగ్వేదవిషయములు మాత్ర మాధ్యాత్మిక శ్రమప్రయాస విజయములకు సంబంధించినవేగాని కేవల లౌకిక కలహములకు యుద్ధములకు, దొంగదోపిళ్ళకు చెందినవి కావని నిశ్చితముగా రూఢిగాను చెప్పవచ్చును.

[256-1] నిర్విచారముగ ఘట్టములను వేర్వేఱుగ ప్రత్యేకించి విడగొట్టి తదితర ఘట్టములను విస్మరించి, సందర్భరహితముగా వాక్యములకు తోచిన యర్థములను తోచినట్లు చెప్పి వ్యాఖ్యానించుటవలన వ్యాఖ్యాతల యతిపాండిత్యప్రకర్ష వెల్లడి యగుచున్నదేగాని యట్టివారి నిర్వచనములు ప్రత్యక్షముగా తదితర ఘట్టములకు సుసంగతముగ వర్తింపకపోగా విపరీతముగాను వ్యతిరిక్తముగాను గూడ కన్పించుచున్నవి. పణులు, వారి గుణవిశేషములు, వారి పరాజయము, లార్య దేవతావిప్రులవిజయముల ప్రశంసగల ఘట్టములనన్నిటిని సమగ్రముగా తత్తత్సంబంధానుసారముగా పరిశీలించి వానికన్నిటికిని సమానముగా వర్తింపగల ప్రామాణికార్థమును గ్రహింపవలెను.. ఈ పద్ధతినే యవలంబించిన యెడల నానాసందర్భములనుబట్టి వెంటనే ఋషులు పణులను మానవమాత్రులుగా చిత్రించిరని చెప్పుట యసాధ్యమని విదితము కాగలదు. ఆ వైదిక పణులు లౌకిక నిశిథ శత్రులో లేక యాధ్యాత్మిక తిమిర శత్రులో యగుదురని స్పష్టమగును; మఱికొన్ని ఘట్టములను పరిశీలించినపుడు పణు లేమాత్రము లౌకిక నిశిథ శత్రు కారనియు, యజ్ఞముచేయువారికిని దివ్యజ్ఞానాన్వేషకులకును మానుష శత్రువులో లేదా యా యాధ్యాత్మిక తేజమునకు విరోధులో కావలెనని తెలియవచ్చును; వేఱుకొన్నిఘట్టముల పరిశీలనవలన వారు కేవల మానుష శత్రువులుగాని భౌతిక తేజశ్శత్రువులుగాని కారనియు నాధ్యాత్మిక సత్య బోధనాతేజములను నిరోధించి ద్వేషించు ప్రత్యర్థులనియు నిశ్చితముగా విదితమగుచున్నది. ఈ యంశముల నన్నిటినిబట్టి సర్వత్ర పణు లాధ్యాత్మిక తేజమునకు ప్రత్యర్థులేయని ప్రమాణపూర్వకముగా స్థిరపడుచున్నది.

[256-2] దస్యుల సామాన్య గుణములను తెలిసికొనుటకు ప్రధాన సూత్రముగా నొక ఋక్కు నుదహరింతును:

[5-14-4] "అగ్నిర్జాతో అరోచత ఘ్నన్దస్యూఞ్జ్యోతిషాతమః ।
అవిందద్గా అపః స్వః ॥

"ప్రభూతాగ్ని తేజముతో దస్యులను తిమిరమును సంహరించి ప్రకాశించెను; అతడు స్వర్గమును, గోవుల, నుదకములను కనుగొనెను." దస్యులను రెండు వర్గములుగా చిత్రించిరి: పణులు గోవుల నుదకములను రెంటిని యడ్డగించువారైనప్పటికిని వారిని విశేషించి గోవులను నిరాకరించు వారుగానే చిత్రించిరి; వృత్రు లుదకములను, తేజములను రెంటిని నిరోధించు వారైనను (257) వారిని విశేషించి యుదకములను నిగ్రహించు వారుగానే చిత్రించిరి. నిరవశేషముగా దస్యులందఱు నార్యుల స్వర్గారోహణమును నిరోధించి యైశ్వర్యసంపాదనను నిగ్రహించువారే. వారి తేజస్తిరస్కారము, స్వర్దర్శన నిరోధము, సూర్యదర్శనమున కడ్డుపడుట, పరమ విజ్ఞాన సాక్షాత్కారమును నిరోధించుటయే; ("ఉపమాకేతుః 5-34-9): సమృద్ధ స్వర్గచలనమును వ్యతిరేకించుటయే యుదక నిగ్రహము, ("ఋతస్య ప్రేషా, ఋతస్యధారాః): స్వస్సమృద్ధ సత్త్వ నిగ్రహమే, (వసు, ధన, వాజ, హిరణ్య) సూర్యోదకములలో కనిపించు మహాధనమును నిగ్రహించుటే ("అప్సుసూర్యేమహద్ధనమ్" 8-68-9) వారి సంపద్గ్రహణ వ్యతిరేకత. వృత్రపణుల మధ్య నిట్టివి భిన్న ధర్మము లున్నప్పటికిని సమర మామూలాగ్రముగ తేజస్తిమిరముల మధ్య, ఋతానృతములమధ్య, దివ్యమయస్సునకు నదివ్యమునకును మధ్య జరుగు పోరాటమగుటచే దస్యులనందఱిని సమానముగా తిమిరశక్తులని పేర్కొనిరి: అగ్నిపుట్టుకవలన, నగ్ని కాంతిప్రభావములవలనను, తేజస్సు సృజింపబడును. ఆ తేజముతోనే యగ్ని దస్యులను, తిమిరమును సంహరించి యంతమొందించును. ఈ ఋక్కు నర్థము చేసికొనుటకు చారిత్రక నిర్వచన మేమాత్రము తోడ్పడదు; ఈ ఋక్కును సందర్భరహితముగా విడగొట్టి, దైనందిన సూర్యోదయమునకు యజ్ఞాగ్ని ప్రజ్వలమే కారణమని

ప్రాచీనమహర్షులు మూఢులుగా నమ్మిన ట్లూహించినయెడల ప్రకృతి శక్తి పరనిర్వచనము కొంత సమర్థనీయముగా కన్పించును. కాని ఋక్కుల నిట్లు పిడగొట్టి వ్యాఖ్యానించుట సమంజసముకాదు. వేదము నామూలాగ్రముగ సమ్యక్పరిశీలనముగావించుటే యిందుకు తగిన పద్ధతి.

[257-1] ఆర్యులకును పణులకు (దస్యులకు) మధ్యనున్న వైరుధ్యము పంచమమండలాంతర్గతమగు ముప్పది నాలుగవ సూక్తములో స్పష్టముగా వివరింపబడినది. అంతేగాక 3-34 వ సూక్తములో 'ఆర్య వర్ణము'ను వాక్యము ప్రయుక్తమైయున్నది. ఈ పరిశీలనలో దస్యులను తిమిర సదృశులుగా పేర్కొనిరను విషయమును మరువరాదు; అందువలననే యార్యులకు తేజస్సాదృశ్యము కలుగును. దాస తిమిరమునకు వ్యతిరేకముగా సూర్యప్రకాశమను నర్థమున నార్యతేజమను మాటను వాడిరి. వశిష్ఠమహర్షి యేడవ మండలములో ముప్పదిమూడవసూక్తమం దేడవ ఋక్కున త్రివిధార్యులనుగురించి "జ్యోతిరగ్రాః" అని వివరించెను; అనగా వారు తేజముచే నడుపబడువారని, లేదా కట్టెదుట తేజము గలవారని యర్థము. ఈ యార్యదస్యు సమస్యను తగినట్లు క్షుణ్ణముగా పరిశీలించుటకు వేదములో తత్సంబంధమైన ఘట్టములనన్నిటిని సమగ్రముగా పరిశీలించి యెదురగు నభ్యంతరముల నన్నిటిని పరిష్కరింపవలెను. (258) కాని, ప్రస్తుతము మనము ప్రతిపాదించిన నిర్వచనమును దృఢపఱచుట కింతమాత్రము చాలును. వేదమందు తఱచుగ కనిపించు 'ఋతం జ్యోతిః' అనగా సత్యప్రకాశము, 'హిరణ్యంజ్యోతిః' అనగా పసిడి వెలుగను వాక్యములుగూడ నీ సందర్భమున నిదర్శనములుగా తోడ్పడగలవు. ఆర్య ఋత హిరణ్యము లను విశేషణత్రయము పరస్పరప్రకాశకములు. అవి మూడును సమానార్థములని నా మతము. సూర్యుడు సత్యాధీశుడై నందున నాతని వెలుగు సత్యజ్యోతి యగును. దేవతలు, మర్త్యులు, నీ సత్యతేజమును కలిగి యున్నందుననే యార్యత్వమును పొంది యార్యదేవతలని, యార్యులని పిలువబడుదురు. హిరణ్య శబ్దము సూర్యునికి సుప్రసిద్ధ విశేషణము. వేదములో సర్వత్ర

హిరణ్యము సత్యార్థసంకేతము. ఏలనన నా సత్యార్థము సూర్య స్వర్గో దకములందు ప్రత్యక్షమగు "హిరణ్యజ్యోతి" యనిరి. ఈ హిరణ్యవర్ణమే యుజ్జ్వల సత్యవర్ణము. ఆర్యులు సాధించిన జ్ఞానప్రకాశముగూడ నిదియే యైనందున గోపులను భాసురవర్ణముగలవి (శుక్ర, శ్వేత) యనిరి. కాగా దస్యులుతమశ్శక్తులగుటచే వారిని కృష్ణవర్ణులనిరి. ఆర్యవర్ణము, "జ్యోతిరగ్రాః" అని వర్ణింపబడిన యార్యుల కాంతిచ్ఛాయ, 10-43-4 వ ఋక్కులో "జ్యోతిరార్య"మని చెప్పిన యుజ్జ్వల సత్యప్రకాశమే యని నా యభిప్రాయము. అజ్ఞాన నిశా తిమిరవర్ణము, దాస పణుల వర్ణమగును. ఈ విధముగా కాంతి స్వభావసంకేతమైనందున వర్ణము స్వభావమునో, లేక తత్స్వభావముగల వారినో సూచించును. కాలక్రమమున తెలుపు, ఎఱుపు, పసుపు, నలుపు లను నాలుగు వేర్వేఱు రంగులు చాతుర్వర్ణ్యుల స్వభావముల ననుసరించి వేఱుజేసి వర్ణించుటకు ప్రయుక్తమగుటవలన గూడ ప్రాచీనార్యులలోగూడ ప్రచలిత భావమిట్టిదే యని రూఢియగు చున్నది.

[258-1] ఇక 5-34 వ సూక్తమును పరిశీలింతము.

[5-34] "నపంచభిర్దశభిర్వష్ట్యారభం నా సున్వతాసచతే పుష్యతాచన ।
జినాతి వేదముయా హన్తివాధునిరా దేవయుం భజతి గోమతి వ్రజే ॥ 5

విత్వక్షణః సమృతౌ చక్రమాసజో౽సున్వతో విషుణః సున్వతోవృధః ।
ఇంద్రో విశ్వస్యదమితా విభీషణో యథా వశంనయతి దాసమార్యః ॥ 6

సమీంపణే రజతిభోజనంముషే విదాశుషే భజతి సూనరంవసు ।

దుర్గేచనర్ధియుతే విశ్వ ఆ పురుజనో యో అస్యతవిషీ
మచుక్రుధత్ ॥ 7

సంయజ్జనౌసుధనౌ విశ్వశర్ధ సావవేదింద్రో మఘవా
గోషు శుభ్రిషు ।

యుజంహ్యన్య మకృత ప్రవేపన్యుదీం గవ్యంసృజతే
సత్వభిర్ధునిః ॥ 8

సహస్రస సామాగ్నివేశింగృణీషే శత్రిమగ్న ఉపమాం
కేతుమర్యః ।

తస్మాఆపః సంయతః పీపయ న్త తస్మిన్ క్షత్రమమవ త్త్వే
షమస్తు ॥ 9

"(ఇంద్రుడు) అత డైదుగురితో, పదుగురితో నారోహించుట కిచ్చగింపడు. సోమమర్పించనివాడు వృద్ధిచెందినప్పటికి నతడు (ఇంద్రుడు) వానితో గలియడు. అతని పరాజితుని గావించును, లేదా తన తీక్ష్ణగమన మందతనిని పరిమార్చును; దేవాన్వేషకునకు సంతోషానుభవమునకై యతడు సమృద్ధ గోవ్రజమును గ్రహించును. యుద్ధాభిఘాతమందు (శత్రువును) (250) భేదించువాడు, చక్రధరుడు, సోమార్పణముచేయని వానిని బహిష్కరించి సోమప్రదాతను వృద్ధి గావించువాడు, భీకరుడగు నింద్రుడు. సర్వశిక్షకు, డార్యుడు. దస్యుని పూర్తిగా లొంగదీసికొనును. అతడు పణి భోగమును హరింపబోవును; ఆ శుభసంతోషములను పణియొద్దనుండి గ్రహించి ప్రదాతయనుభవించుటకై వీరశక్తిసంపన్నమైన యా యైశ్వర్యమును సంపూర్ణముగా నతనికు పంచిపెట్టును. (ఇచ్చట శబ్దార్థము 'మనుష్యలంద'ని యగును; "సూనరమ్‌వసు;" 'వీరా', 'నృ' శబ్దములు తఱచుగా పర్యాయపదములుగా వాడబడెను.) ఇంద్ర శక్తి నుగ్రపటచిన వ్యక్తి యత్యంత దుర్గమమైన గమనమునందు నానావిధములుగా వెనుకకు నెట్టబడును;

("మగ్గే చన ధ్రియతే విశ్వ ఆ పురు.") (1) మఘవుడు భాసుర గోవులతోను, ధనముతోను, సంపన్నులైనవారి నియపురిని తెలిసికొని జ్ఞాన ప్రవృద్ధుడై మూడవవానిని సహచరునిగా జేసికొని యుద్ధృత శక్తితో ముందున కుటికి తన యోధుల సహాయముతో గోగణము నూర్ధ్వముఖముగా తరలించును." ఈ సూక్తమంచు చివరి ఋక్కులో నార్యుని గురించి చెప్పబడినది. (2) "ఆ యార్య డుత్కృష్ట జ్ఞాన దృష్టిని పొంది, ("ఉపమాన్ కేతుమర్యః") యుదకములు తమ కలయికతో నతని, నతనియొక్క నివాసగ్రహములోని భాసుర బలవత్తర సమర శక్తిని, పోషించునుగాక!" (క్షత్రమమపత్త్యేషమస్తు") యని యీ ఋక్కున కర్థము.

[259-1] మనకిప్పటికి తెలిసిన సంకేతములను బట్టి యీ సూక్తముయొక్క యంతరార్థమును సులభముగా గ్రహింపవచ్చును. అజ్ఞానావృతశక్తులు ధనసంపదలలో వృద్ధిబెందుచున్నప్పటికిని నవి సోమార్పణమును నిరాకరించుటవలన దివ్య ధీశక్తియగు నింద్రుడు తత్సంసర్గము నొల్లడు. వారియొద్దనుండి యంతరంగైశ్వర్యములను గ్రహించును; వారిచే బంధింపబడియున్న యీ యుజ్జ్వలోషస్సుయొక్క భాసుర గోగణముల నింద్రుడు జయించి దివ్యమూర్తుల నభిలషించి యజ్ఞముచేయు మానవున కిచ్చును. అజ్ఞాన జీవితమును సంపూర్ణముగా నుత్కృష్ట జీవితవశము గావించి యీ యజ్ఞాన జీవితమునకు చెందిన యైశ్వర్యముల నంతటి నుత్కృష్ట జీవితవశమగునట్లు జేయు నార్యు డతడే. ఈ ఘట్టమందేగాక పెక్కితర ఘట్టములందుగూడ నార్యార్య శబ్దములు దేవతల నుద్దేశించి ప్రయోగింపబడి యుండుటవలన, (260) నార్య దస్యవైష

1. ఋషు లెల్లప్పుడు నుత్కృష్టానందమునకు తమ మార్గమును సుగమము గావింపుడని దేవతలను స్తుతింతురు. 'సగ' శబ్దమునకు వ్యతిరేక శబ్దముగా 'దుర' యనగా నానావిధములైన ['పురు'] బాధాపాయములతోను కష్టములతోను నిని డమైయున్న మార్గమని యర్థము.

2. ఇచ్చట నార్యుడు దేవతయైనను, మానవుడైనను కావచ్చును.

మ్యము కేవల మానుష వర్గజాతి భేదముల కెంతమాత్రము సంబంధించి నది కాదనియు, నీ విషయమం దొక గంభీరాంతరార్థమున్నదనియు, స్పష్టమగుచున్నది. ఇచ్చట పేర్కొనిన, యోధులు సంప్తాంగిరసులే యన్న విషయముగూడ నిస్సందేహమే; ఏలనన గోవులను విముక్తి గావించుట కింద్రునికి తోడ్పడినది యంగిరసులే గాని, సాయణ వ్యాఖ్యా నములో 'సత్వభిః' అను వాక్య నిర్వచనమునందు చెప్పిన మరుత్తులు కారు. ఇంద్రుడు భాసుర గోవ్రజమును ప్రవేశించి ధీశక్తి ప్రతిభా సందో హమును స్వాధీనము చేసుకొనుటవలన తెలిసి కొనిన (లేదా, కను గొనిన) ముగ్గురు మూర్తులెవరైనది నిర్ణయించుట కష్టసాధ్యము, కాని "యిరుపురిని తెలిసికొని (కనుగొని) తరువాత మూడవవాని సహకారము పొందినపుడే యింద్రుడు పణులగోవులను విముక్తి గావించెన"ని చెప్ప బడినందున, బహుశః అంగిరస భావనయొక్క సప్త ప్రతిభలు దశమాస ములను విజయవంతముగా గడచి సూర్యగోగణములను విముక్తి గావింప గలందులకు దశత్వమును పొందుటకు తోడ్పడువారు గూడ నీ త్రిమూర్తులే కానోపును. ఆ త్రిమూర్తులు తేజముచేతను భాసుర త్రిదివము చేతను నడుపబడిన యార్యప్రజాసంకేత త్రయమునకు (వశిష్ఠమహర్షి ప్రోక్తమైనది) సంబంధించిన వారే కావచ్చును; ఏలనన పరమ విజ్ఞాన దర్శన సిద్ధి ("ఉపమాకేతుః") వారి సాధనయొక్క యంత్య ఫలముగా చెప్పబడినది; ఆ పరమవిజ్ఞానమే స్వర్దర్శనముగలది; మఱొక ఋక్కులో (3-2-14) "స్వర్దృశం కేతుం దివోరోచనస్థాముషర్బుదం "అనగా స్వర్దర్శనము చేయునది, భాసుర లోకమందున్నది, యుషస్సుచే ప్రబుద్ధ మగునది విజ్ఞానదృష్టి" యని చెప్పినట్లా విజ్ఞాన తేజము దాని భాసుర భువనత్రయమందు ప్రతిష్ఠితమై యుండును. ("రోచనాసు")

[260-1] మూడవ మండలమందు ముప్పదినాలుగవ సూక్త ములో విశ్వామిత్రుడొక ఋక్కునం దార్యవర్ణ వాక్యమును ప్రయోగించెను, అందులో నా ఋషి యామాటల మానసిక తత్త్వార్థ తాత్పర్యమును గూడ సూచించెను. ఆ త్రిచము నిచట నుదహరింతును,

[3-34] "సత్రాసాహంవరేణ్యం సహోదాం ససవాంసం స్వర
పశ్చ దేవీః ।
ససానయః పృథివీంద్యాముతేమామింద్రం మదన్త్యను
ధీరణాసః ॥ 8

ససానాత్యాన్ ఉతసూర్యం ససానేంద్రః ససానపురు
భోజసంగామ్ః ॥
హిరణ్యయముత భోగంససాన హత్వీదస్యూన్ప్రార్యం
వర్ణమావత్ ॥ 9
ఇంద్ర ఓషధీరసనోదహాని వనస్పతీన్ రసనోదన్త
రిక్షమ్ ॥
బిభేద వలంనునుదేవివాచోఽథా భవద్దమితాభిక్ర
తూనామ్ ॥ 10

"వరేణ్యుని, బలప్రదాతను, సర్వాతిశాయుని, స్వర్గము, నుదకము లను జయించి స్వాధీనము చేసికొనిన వానిని, (వారుస్తుతింతురు)। పృథివీవ్యోమములను స్వాధీనము చేసికొను నింద్రుననుసరించి ధీమంతులు సంతసింతురు. ఇంద్రుడశ్వములను, సూర్యుని, నానాభోగములను, ప్రసాదించు గోవును, హిరణ్యభోగమును స్వాధీనము చేసికొనెను; దస్యులను సంహరించి యార్యవర్ణులను పోషించి రక్షించును: ([illegible]) ఇంద్రుడోషధుల, నహస్సులను, వృక్షముల, నంతరిక్షమును స్వాధీనము చేసికొనును: అతడు వలుని భేదించి వాక్కును (మంత్రము) చ్చరించు వానిని ముందునకు ప్రోత్సహించును, కర్మసంకల్పమందు తన్ను వ్యతిరేకించు వారిని ("అభిక్రతూనాం") తనకు లొంగదీసికొనును "(తనవశము చేసికొనును) ఇంద్రుడార్యునికై సంపాదించు సర్వైశ్వర్యముల సంకేతాంశములీ ఘట్టనమునందు కనిపించు చున్నవి. సూర్యు, డహస్సులు, పృథివీవ్యోమము, లంతరిక్ష, మశ్వము, లోషధులు, భూరుహము, లన్నియు నంచు

లోనివే; (ఇచ్చట గూడ 'వనస్పతీన్' అను వాక్యము 'విపినాధీశుడు', 'భోగాధీశు' డను రెండర్థములతో వ్యంగ్యముగా వాడబడినది); వలునకు నతని దస్యులకును వ్యతిరేకముగా నార్యవర్ణులు పేర్కొనబడిరి.

[261-1] కాని, యీత్రిచమునకు పూర్వత్రిచములోనే 'వర్ణ' శబ్దము 'నార్యభావనాచ్ఛాయ' యను నర్థముతో ప్రయోగించినట్లు కన్పించుచున్నది. ఆత్రిచములో నార్యభావనలు ఋతములనియు, తేజోవంతములనియు, వర్ణింప బడినది;

[3-34] "ఇంద్రః స్వర్షా జనయన్నహాని జిగాయోశిగ్భిః పృతనా అభిష్టిః ।
ప్రారోచయన్మనవే కేతు మహ్నామవిందజ్జ్యోతిర్బృహతే రణాయ ॥ 4

ఇంద్రస్తుజో బర్హణా ఆవివేశ నృవద్దధానో నర్యా పురూణి ।
అచేతయద్ధియ ఇమాజరిత్రే ప్రేమం వర్ణమతిరచ్ఛుక్రమాసామ్ ॥ 5

మహో మహాని పనయన్త్యస్యేంద్రస్య కర్మసుకృతా పురూణి ।
వృజనేన వృజినాన్త్సం పిపేషమాయాభిర్దస్యూఁరభిభూత్యోజాః ॥ 6

"ఇంద్రుడు, స్వర్విజేత యహస్సులను పుట్టించుచు, వాంఛించు వారితో (అంగిరసులతో) (దస్యుల) సేనల నెదుర్కొని జయించెను. మానవుని కై యహస్సుల విజ్ఞాన దర్శనమును ప్రకాశము గావించెను. ("కేతు మహ్నాం") బృహద్భోగమున కై తేజమును కనుగొనెను,............... తన్నారాధించు వానికీ భావనలను విజ్ఞానమందెఱుగునట్లు జేసెను. వీని

(భావనల) భాసురవర్ణమును (దస్యుల నిరోధమునకు దూరమగునట్లు) ముందునకు కొనిపోయెను; ("అచేతయత్ ధియః ఇమాః జరిత్రే ప్రేమం వర్ణం అతిరచ్ఛుక్రమాసాం"); మహేంద్రునియొక్క గొప్ప సుకర్మల ననేకములను వారాచరించిరి (లేదా, స్తుతించిరి); అతిశయిత పరాక్రమశక్తితో, బలముతో, విజ్ఞానవర్తనముతో, (మాయాభిః) కుటిల దస్యులను హతమార్చును.

[261-2] ఇచ్చట 'కేతు మహ్నామ్' (అహస్సుల జ్ఞానదర్శనము) అను వాక్యము ప్రయోగింపబడియున్నది. ఇంద్రు డంగిరసుల సహాయముతో పణుల సైన్యమును తరిమిన తరువాత, సూర్యుడు భాసురగోగణము లారోహించిన తరువాత, మానవునికొఱకు స్వర్విజయమును సంపాదించి నందువలన సంభూతములైనవే యహస్సులని తెలిసికొనియున్నాము. అందుచేత "కేతుమహ్నాం" అను వాక్యమునకు "మహదానందమునకు నడిపించు సత్యసూర్యుని తేజము"ని యర్థమగును. అవియన్నియు సనాదినుండి దేవతల యాధీనములే యగుటవలననిప్పుడీ కార్యమంతయు వారు మనుష్యశక్తులుగా మానవులకొఱకు నిర్వహించునవేగాని వారి స్వార్థము నకై కావు.— "అతనికై (262) యింద్రుడు దివ్యమానవుడుగా, లేదా ('నృ')పురుషుడుగా నానా పౌరుషబలములను ధరించును", ("నృవద్... నర్యాపురూణి") అని చెప్పబడినది.— అతడు పణులనుండి విముక్తి గావించిన భాసురగోగణ సంకేతములైన విజ్ఞాన భావనలకు మానవుని ప్రబుద్ధునిగా జేయును; ఈ భావనల యుజ్జ్వల వర్ణమే ("శుక్రమ్ వర్ణమాసామ్") స్పష్టముగా 9వ ఋక్కులో చెప్పబడిన శుక్ర లేక శ్వేతార్యవర్ణము. ఇంద్రు డీ భావనల 'వర్ణమును' పణుల వ్యతిరేకతకు దూరముగా ముందునకు కొనిపోవును, లేదా వృద్ధిగావించును, ("ప్రవర్ణమతి రచ్ఛుక్రమ్"); ఈ కార్యమును నిర్వహించుచు దస్యులను సంహరించి యార్య 'వర్ణమును' రక్షించును, లేదా పోషించును, లేదా వృద్ధిగావించును. ("హత్వీదస్యూన్ ప్ర ఆర్యం వర్ణమావత్"); వా రింద్రుని చేష్టచే, లేదా విజ్ఞానరూపములచే జయింపబడుదురనియు జెప్పిరి. మఱొక సందర్భమున నీ యింద్ర చేష్టలనే యతని 'మయస్సు'లనియు, వానిచే నతడు

వృతవలాది దస్యుల వ్యతిరేక 'మయస్సుల' నధిగమించు ననియు చెప్ప బడినది. వేదమందు ఋజుకుటిలములు సర్వత్ర ఋతానృతములకు పర్యాయములుగా వాడబడియున్నవి. అందువలన నీ దస్యు లజ్ఞానానృతముల కుటిలశక్తులనియు, వారు తమ కృత్రిమజ్ఞానముతో, కృత్రిమశక్తిసంకల్ప చేష్టలతో, దేవతలయొక్క, యార్యులయొక్క సత్యజ్ఞానమును, సత్య శక్తిసంకల్పచేష్టలను వ్యతిరేకించువారనియు, స్పష్టముగా విదితమగు చున్నది. దివ్యసత్యజ్ఞాన మీ కృత్రిమ రాక్షసజ్ఞాన తిమిరము నెదుర్కొని యోడించుటయే తేజోవిజయము. ఆ విజయమే యహస్సుల పుట్టుక, యుషస్సుయొక్క యాగమనము, భాసురగోగణ విముక్తి, సూర్యతేజారో హణములు.

[262-1] గోవులు సత్యభావనలే యను విషయము సోమపరమైన యొక సూక్తములో స్పష్టముగా వివరింపబడినది:

[9-111] "ఆయారుచాహరిణ్యా పునానో విశ్వాద్వేషాంసితరతి స్వయుగ్వభిః సూరోనస్వయుగ్వభిః
ధారాసుతస్యరోచతేపునానో అరుషోహరిః।
విశ్వా యద్రూపా పరియాత్యృక్వభిః సప్తాస్యేభిరృక్వభిః॥ 1

త్వంత్యత్పణీనాం విదోవసుసం మాతృభిర్మర్జయసి స్వఆదమ ఋతస్యధీతిభిర్దమే।
పరావతోనసామతద్యత్రారణన్తి ధీతయః।
త్రిధాతుభిరరుషీభిర్వయోదధే రోచమానోవయోదధే॥ 2

పూర్వామను ప్రదిశం యాతిచేకితత్సంరశ్మిభిర్యతతే దర్శతోరథో దైవ్యోదర్శతోరథః।

అగ్మన్నుక్థాని పౌంస్యేంద్రం జైత్రాయ హర్షయన్ ।
వజ్రశ్చయద్భవథో అనపచ్యుతా సమత్స్వనపచ్యుతా॥3

"అతడీ యుజ్జ్వల తేజముచే పవిత్రుడై స్వయుగ్య సూర్యాశ్వములోయని తోచు స్వయుగ్యహయములతో సర్వ శత్రు శక్తులను భేదించుకొని వెళ్లును. ఋగ్వాగీశులతో, సప్తఋగ్వాఙ్ముఖులతో (అంగిరస శక్తులు), విశ్వరూపములను పరివేష్టించు నపుడు ప్రకాశించువా' డుజ్జ్వలుడు, పవిత్రు డభిషుతసోమధారియగు నత డుద్దీప్తుడుగ నున్నాడు. ఓ సోమా! పణుల సంపదను కనుగొనుము; నీవు తల్లులచే (ఇతర (26 ?)సూక్తములందుగూడ పణులగోవులు తఱచుగా నీవిధముననే సంకల్పితమై యున్నవి) స్వనివాస మందలి సత్యభావనల వలన స్వగృహములో సుజ్వలితుడవగుదువు, ("సంమాతృభిర్మర్జయసి స్వఆనమే ఋతస్య ధీతిభిర్దమే") (సత్య) భావన లానందదాయకములగు నాభువనము (స్వర్) పరమోత్కృష్ట లోకముయొక్క ("పరావతః) సమతల మో యన్నట్లుగా నున్నది. (సమనిష్పత్తి, సమానే ఊర్వే, విస్తృత సమతలములు) భువనత్రయ ప్రకాశితులచే (లేదా ప్రకృత్యంశత్రయముచే) విస్తృత సాక్షాత్కారమును (ధీశక్తియొక్క సాక్షాత్కారమును) ధరించును; రోచమానుడై విస్తృత సాక్షాత్కారమును ధరించును." సోమ దేవునియొక్క స్వగృహమం దతనిని (అగ్నికి నితర దేవతలకు గూడ నిదియే స్వనివాసమనియు, స్వర్గముయొక్క బృహత్సత్యము, "ఋతం బృహత్" ఇదియే యనియు, నింతకు మునుపే తెలిసికొని యున్నాము.) నిస్మలోజ్జ్వలునిగా జేయునట్టి యాపణుల గోవులు, పరలోక ప్రకృతిత్రయమును తమలోనుంచికొనియున్న యీ భాసుర గోవులు, ("ధాతుభిః, అరుషిభిః") సోమ దేవుడు సత్యజన్మమును లేదా విస్తృత సాక్షాత్కారమును ధరించు

నట్లు జేయునా గోవులు, సత్యమును సాధించు భావనలే. (1) త్రిధాతువులు సమనిష్పత్తితోనున్న, విస్తృత భాసుర త్రిదివముగా నున్న, యీ స్వర్గమునే మఱొక సందర్భమున "గోవులు యథేచ్ఛముగా సంచరించుచు ప్రమోద భరితులై యుండునట్టి ('రణ్యంతి') భయరహిత విశాల ప్రచరమ"ని వర్ణించెను. (పరమోన్నత త్రిలోకముయొక్క - "త్రిస్రః పరావతః" - పరమార్థ త్రికము నెడనెడ 'త్రిధాతువని పేర్కొనిరి.) ఇచ్చట గూడ సత్యభావనలు ప్రమోద భరితమగు భువన మనియే దీనిని వర్ణించిరి; "యత్రరణంతి ధీతయః". మఱియొక ఋక్కులో "సోమదేవుని దివ్యరథము విజ్ఞానమునుపొంది పరమవిధి ననుసరించి దర్శనముగలిగి రశ్ముల వలన ముందున కుద్యమించి శ్రమించును." ("పూర్వమను ప్రదిశమ్యాతి చేకితత్సం రశ్మిభిర్యతతే దర్శతోరథో దైవ్యో దర్శతోరథః")అని చెప్పెను. (264) ఈపరమవిధి దివ్యసత్యమునకు లేదా బృహత్సత్యమునకు చెందినదను విషయము స్పష్టమే. ఇచ్చట పేర్కొనిన రశ్ములుషఃకాంతులను విషయముగూడ విదితమే; అవియే పణుల హస్తగతమై దాచబడిన గోవులు, భాసుర భావనలు, సువర్ణ 'ధియః', 'ఋతస్యధీతయః'.

[264-1] వేదమందు గవాంగిరసపణులరూపకల్పనల ప్రసక్తియున్న ఘట్టములన్నియు ప్రామాణికముగా నెట్టిమార్పులేని యొకే సిద్ధాంతమును ప్రకటించు చున్నవి. పణు లజ్ఞాన తమోనివాసులు; సత్య భావనలను నిగ్రహించువారు ("తమో అవయునాం"). ఇంద్రు డంగిరసుల వాక్కుచే సూర్యుని వలన నా తిమిరమును తొలగించి తేజమును

(1) 'వయః' - 6-21-2,3 ఋక్కులతో పోల్చవచ్చును. "ఇంద్రంయో విదానో గిర్వాహసం గీర్భిర్యజ్ఞవృద్ధం" అనగా: విజ్ఞానమయుడైన, యింద్రుడు: మన వాక్కుల నుద్ధరించు నింద్రుడు, యజ్ఞమువలన వాక్కుచే వృద్ధిచెందు నింద్రుడు, జ్ఞాన శూన్యమై వ్యాప్తిజెందిన తమస్సును సూర్యునివలన జ్ఞాన సాక్షాత్కారము గలదిగా రూపొందించెను: "సఇత్తమో అవయునాంతతనవత్ సూర్యేనవయునా వాగ్చకార".

స్థాపించి విస్తృత సత్యమును సాక్షాత్కరించును. ఇంద్రుడు పణులతో సాగించు పోరాటము వాక్కులతోనేగాని శస్త్రాస్త్రములతో కాదు. (6-39-2) "పణీన్ర్వచోభిరభియోధద్ ఇంద్రః" ఈ సంకేత స్వరూపము పైనుదహరించిన 6-39 వ సూక్తములో స్పష్టముగా వ్యక్తమైయున్నది.

[6-39] "మంద్రస్యకవేర్దివ్యస్యవహ్నేర్విప్రమన్మనోవచన
స్యమధ్వః।
అపా నస్తస్యసచనస్యదేవేషో యువస్వగృణతే గో
అగ్రాః॥ 1
అయముశానః పర్యద్రిముస్రాఋతధీతిభిరృత
యుగ్యుజానః।
రుజదరుగ్ణం వివలస్యసానుం పణీన్ర్వచోభిరభియో
ధదింద్రః॥ 2
అయంద్యోతయదద్యుతో వ్యక్తూన్దోషావస్తోః శరద
ఇందురింద్ర।
ఇమం కేతు మదధుర్నూచిదహ్నాంశుచిజన్మనఉష
సశ్చకార॥ 3
అయంరోచయదరుచోరుచానోయం వాసయద్వ్యృ
తేనపూర్వీః।
అయమీయత ఋతయుగ్భిరశ్వైః స్వర్విదానాభినా
చర్షణిప్రాః॥ 4
నూగృణానోగృణతే ప్రత్న రాజన్నిషః పిన్వవసుదే
యాయపూర్వీః।
అపఓషధీ రవిషావనానిగా అర్వతోనౄనృచ
సేరిరీహి॥ 5

ఆనందమయ దివ్యవిప్రుడు. (సోమదేవుడు), యజ్ఞధరు, దుజ్జ్వల భావనలతో మధుర వాక్కులు పలుకువాడు: ఓ దేవా! భాసురగోవులచే నడుపబడు ప్రచోదములను వాగీశునకును మాకును సంక్రమింప జేయుము. ("ఇషోగో అగ్రాః"). సత్యయుతుడై తన రథమును సత్యభావనలతో పూన్చి ("ఋతధీతిభిర్‌ఋతయుగ్యుజానః") యద్రియంతట ప్రకాశించు ('ఉస్రాః') గోవుల నభిలషించిన వాడతడే (అప్పుడు) ఇంద్రుడు వలుని యఖండాద్రి సమాహారమును భేదించెను; పణులతో వాగ్యుద్ధమును సాగించెను; చంద్రశక్తిగా ('ఇందు') నహర్నిశములు, సంవత్సరము పొడుగునను కాంతిహీనమైన నిశీథములను ప్రకాశవంతములు గావించిన దతడే. (ఆ సోమదేవుడే); అవి యహర్ద్రశ్యమును ధరించినవి; పవిత్రములైన యుషస్సుల నతడు సృష్టించెను. ఉజ్జ్వలుడై కాంతిహీనులను తేజఃపూరితులుగా జేసిన దతడే; సత్యముచే ననేకములను (ఉషస్సులను) ప్రకాశింప జేసెను; అతడు సత్య నిబద్ధములైన యశ్వములతో స్వర్దృక్చక్రముతో సుకృతుని (సంపదలచే) సంతుష్టుని జేయుచు వెళ్ళెను." ఎల్లెడలను భావన, సత్యము, (265) వాక్కు, పణుల గోవులకు సంబంధించినవి. గోవులను నిగ్రహించు వారిని దివ్యధీశక్తియగు నింద్రుడు వాక్కులతో జయించును; తిమిరావృతమైనది తేజోవంతమగును; మన దృష్టికిప్పు డగోచరములుగనుండు బృహత్తేజస్సత్యచైతన్యానందములు సత్యనిబద్ధాశ్వములచే లాగబడు రథము వలన కనిపించును. (అనగా విజ్ఞానము వలన దివ్యదృష్టి సంభవించునని తాత్పర్యము) "స్వర్విదాభినా" మరొక ఋక్కులో "ఉద్గా ఆజదభినద్బ్రహ్మణావలమ్ అగూహత్తమో వ్యచక్షయత్ స్వః", (2 24 3) అనగా, బ్రహ్మముతో నింద్రుడు వలుని భేదించును. తిమిరము నంతరింప జేయును. స్వర్గమును ప్రత్యక్షముగావించును.

[265-2] ఇట్లు ఋగ్వేద మామూలాగ్రము తేజశ్శక్తుల విజయగానమే యని నిరూపింప వచ్చును. అనృత ప్రమాద భయ రహితముగనుండు జ్యోతిర్ధాముల స్థానమందున్న తేజస్సును దర్శించి పరిగ్రహించుటకొఱకు సత్య సాక్షాత్కార బలములతో నాశక్తులవలంబించు యారో

హణా యాత్రోద్యమ ప్రశంసయే ఋగ్వేదమందు మొదటినుంచి తుది వఱకు కన్పించు చున్నది.

[4-23] "ఋతస్య దృళ్హాధరుణానిసన్తి పురూణిచంద్రావపు
షేవపూంషి ।
ఋతేన దీర్ఘమిషణన్త పృక్షఋతేనగావ ఋత
మావివేశుః ॥ 9

ఋతంయేమాన ఋతమిద్వనోత్యృతస్యశుష్మ
స్తురయాఉగవ్యుః ।
ఋతాయ పృథ్వీబహులేగభీరే ఋతాయధేనూపరమే
దుహాతే ॥ 10

"సత్యమువలన గోవులు (భాసుర భావనలు) సత్యమునందు ప్రవేశించును; సత్యము కడ కుద్యమించుచు మానవుడు సత్యవిజేత యగును. సత్యపరాక్రమశక్తి తేజము యొక్క గోవుల నన్వేషించును. (శత్రువును) ఛేదించి ముందున కధిగమించును; సత్యము కొఱకు విస్తృతములై పృథివీవ్యోమములు రెండును ప్రచుర గంభీరములగును సత్యమునకై పరమమాతృద్వయము స్వఫలములను ప్రసాదింతురు".

దస్యు పరాజయము

[10-108] కిమిచ్ఛన్తీ సరమా ప్రేదమానడ్ దూరే హ్యధ్వా
జగురిః పరాచైః ।
కాస్మేహితిః కా పరితక్మ్యాసీత్కథం రసాయా
అతరః పయాంసి ॥ 1

ఇన్ద్రస్య దూతీరిషితా చరామి మహ ఇచ్ఛంతీ
పణయోనిధీన్వః ।
అతిష్కదో భియసా తన్న ఆవత్తథారసాయా
అతరం పయాంసి ॥ 2

కీదృఙఇంద్రః సరమేకా దృశీకాయస్యేదం దూతీ
రసరః పరాకాత్ ।
ఆ చగచ్ఛాన్మిత్రమేనా దధామాథా గవాం గోప
తిర్నో భవాతి ॥ 3

నాహం తం వేద దభ్యం దభత్సయస్యేదం దూతీ
రసరం పరాకాత్ ।
న తంగూహంతి స్రవతో గభీరాహతా ఇంద్రేణ
పణయః శయధ్వే ॥ 4

ఇమాగావః సరమే యా ఐచ్ఛః పరి దివో అంతా
న్సుభగే పతంతీ ।

క స్తఏనా అవస్సృజాదయుధ్వ్యుతాస్మాక మాయుధా
సంతి తిగ్మా ॥ 5

అసేన్యావః పణయో వచాంస్యనిషవ్యా స్తన్వః
సంతు పాపీః ।
అధృష్టోవఏతవా అస్తుపంథా బృహస్పతిర్వ ఉభయా
నమృళాత్ ॥ 6

అయంనిధిః సరమే అద్రిబుధ్నో గోభిరశ్వేభిర్వ
సుభిర్న్యృష్టః ।
రక్షంతి తం పణయో యే సుగోపా రేకు పద
మలకమా జగంథ ॥ 7

ఏహ గమన్నృషయః సోమశితా అయాస్యో అంగి
రసో నవగ్వాః ।
తఏతమూర్వం విభజంతి గోనామథైతద్వచః పణ
యోవమన్నిత్ ॥ 8

ఏవా చత్వం సరమ ఆజగంథ ప్రబాధితా
సహసాదైవ్యేన ।
స్వసారం త్వాకృణవై మా పునర్గా అపతే గవాంసు
భగే భజామ ॥ 9

నాహంవేద భ్రాతృత్వం నో స్వసృత్వ మింద్రో విదు
రంగిరసశ్చఘోరాః ।
గోకామా మే అచ్ఛదయన్యదాయమపాత ఇత
పణయో వరీయః ॥ 10

దూరమిత పణయో వరీయ ఉద్గావో యంతు
మినతీరృతేన।
బృహస్పతిర్యా అవిందన్నిగూళ్హాః సోమోగ్రా
వాణ ఋషయశ్చవిప్రాః॥ 11

[266-1] దస్యు లార్యదేవతలకు నార్యవిప్రులకును విరోధులు. పరమ సత్యమం దదితికి జన్మించినవారు దేవతలు. దేహమును మనస్సును సంయోగము గావించునది ప్రాణము. మనః ప్రాణదేహములు మూడింటికి, పృథివీవ్యోమాంత రిక్షములకు, భూర్భువస్వర్లోకత్రయమున కొక వైపీదేవతలు, తేజోధీశులు మఱొకవైపు నిశాధిపతులైన దస్యులు తమశ్శక్తులు పరస్పరాభిముఖులై యున్నారు. 10-108 వ సూక్తమునకు పిండీకృత తాత్పర్యము: "సరమ పరలోకమునుండి ("పరాకాత్", దిగి వచ్చు నప్పుడామె 'రసా' జలమును దాటవలసి యుండెను: నిశీథమును సమీపించెను: తన్ను లంఘించునేమోయను శంకతో నా నిశీథము సరమకు తావిచ్చెను; ("అతిష్కదోభియాసా") సరమ దస్యుల నివాసమును సమీపించెను; ("దస్యోరోకోనసదనమ్"). అది విషయార్థముల మేరకతి దూరమైన యనృత లోకమని ("రేకుపదమ్ అలకమ్") వారేదానిని వర్ణించిరి. పరలోకము గూడ విషయార్థముల నతిక్రమించినదే; కాని యది యతిశయి తౌన్నత్యముతో నధిగమించును; పరలోకముగూడ 'రేకుపదమే' కాని సత్యమైనది (సత్యలోకము), యలకము కానిది, (అనృతముకానిది). దస్యుల నివాసము జ్ఞాన శూన్య నిశీథము ("తమోఅవయునమ్ తతన్వత్") తన ప్రాచుర్యము పృథివీవ్యోమాంతరిక్షముల నతిశయించి ('రిరిచే) నప్పుడింద్రు డార్యునికొఱ కానిశీథమున కభిముఖముగా సత్యజ్ఞాన లోకమును ప్రదర్శించును (సృజించును, "వయునవత్"). అందువలన నది "రేకు పదము"గుచున్నది. పృథివీ గర్భమునుండి వ్యోమపృష్ఠమునకు ప్రోద్గమించు నద్రిగా చిత్రింప బడిన యీ సత్త్వవిషయార్థ స్వరూపనిశీథ మధస్తిమిర జడ లోకము, ఇది యద్రి మూలస్థిత గుహాంతర తమస్సుగా నిర్దేశింపబడినది.

[266-2] కాని, యీ గుహ కేవలము పణుల నివాసము మాత్రమే. వారి చర్యలకు (267) పృథివీవ్యోమాంతరిక్షములు సర్వస్వమునెలవై యున్నవి. వారు జడ సూనులైనప్పటికిని చేష్టలందు కేవలము జడులుగా గాక నొక విధమైన మిథ్యాజ్ఞాన రూపములతో చరింతురు; ("మాయాః") వీని సత్యస్వరూప మా జడతిమిరమందు నిగూఢమై యున్నది. వీని ముఖవైఖరులు, రూపవిలాసము లున్నతములే కాని సత్యములు కావు. అనగా మన యైహిక దృష్టికి ప్రత్యక్షముగ గోచరించు ప్రపంచ విషయార్థములు తిమిరావృత తమస్సునుండి, సర్వమును పరివేష్టించిన యగాధ పాతాళ పారావారమునుండి, జడోదధినుండి. ("అప్రకేతం సలిలం") ప్రాదుర్భూతములైనవి. (10-129-3). పిత్రులు తమ హృదయమం దభిలషించుట వలనను, బుద్ధియందు మననము చేయుటవలన నా యసత్తునందు సత్యవర్తనమును నిర్మించు దానిని తెలిసికొనిరి. జడోదధినుండి యుద్భవించు వాని ప్రథమ రూప మీ విషయార్థ సత్య శూన్యతయే 'అసత్తు' దాని దీర్ఘతిమిరమే వైదిక నిశీథము, "రాత్రీంజగతో నివేషనీం". (1-35-1) ప్రపంచము నంతటిని, దాని యగోచర సంభావ్యములను సర్వమును తన యవ్యక్తగర్భమందీ నిశీథము ధరించియుండును. ఈ తిమిరాధికారము త్రిభువనములను వ్యాపించును. వ్యోమవ్యాప్తమైన యీ నిశీథమునుండి, మనోమయ స్థితియం దుషస్సు జననమొందును. ఆ చీకటి నాశ్రయించి నిగూఢ గ్రస్తమై యున్న సత్య సూర్యుని, తమస్సు నుండి విముక్తిగావించి యసత్తునందు, (నిశీథమందు) పరమాహ్న దర్శనమును సాధించును. ("అసతి ప్రకేతుః," 1-124-11) అందువలన నీ త్రిభువనములలో తేజాధీశులకు నజ్ఞాన తిమిరాధీశులకు సమరము నిరంతర విపర్యయముగా సాగుచుండును.

[267-1] 'పణి' శబ్దమునకు వణిజుడు, వ్యాపారి యని యర్థము. దీనికి మూలమైన 'పణ్' ధాతువునకు 'పన్' అను రూపముగూడ గలదు.

(1). (అరవములో "పన్", గ్రీకులో "పోనోస్", అనగా, శ్రమించు శబ్దములతో దీనిని పోల్చవచ్చును.) బహుశః దివ్యధిషణయందుగాక యంత్రచైతన్య తిమిర భౌతికస్థితియందు (263) ప్రధానమూలముగల సాధారణ నిస్తేజస్క ప్రాణేంద్రియ చేష్టల కధీశులే పణులని చెప్ప వచ్చును. వీనిని మాన్పించి, వీని స్థానమున మానసికప్రవృత్తివలన సంభ వించిన యున్నతస్థితియం దేర్పడు మనఃప్రాణముల భాసుర చేష్టలను ప్రవేశపెట్టుటకే మానవుడు తన జీవితమంతయు విశ్వప్రయత్నము గావిం చును. ఇట్టి మహదాశయములకై ప్రయత్నించుచు, శ్రమించుచు, పోరా డుచు, యజ్ఞయాత్రలను సాగించుచు, నస్త్రిత్రాద్రి నారోహించువాడే యార్యుడు. ('ఆర్య', 'అర్య', 'అరి' శబ్దములకు "శ్రమించు, సమరము గావించు, నారోహించు, లేదా పైకెగయు, పయనించు, యజ్ఞమునకుప క్రమించ"ని పెక్కర్థములున్నవి.) ఆర్యుల జీవితకార్యమే యజ్ఞము; అదియే సమర, మారోహణము, ప్రయాణము, తిమిరశక్తులతో బోరా టము, పృథివీవ్యోమాంతస్స్వర్గాద్రి శిఖరారోహణము, ప్రవాహోదధుల యపర తీరమునకు విషయార్థముల చిట్టచివరి యనంత సత్యానంద స్థితికి పయనము. ఈ మహత్కార్యమును సంకల్పించు వాడే యార్యుడు. అతడే యీ సిద్ధికి కృషిసలుపువాడు. ('కారు', 'కిరి' మున్నగు శబ్ద ములు). ఈ కృషియందు మానవునికి బలమును చేకూర్చు దేవతలు. యజనమునకు నిర్దుష్టశక్తిగలవారు, సుక్రతులు. పణి మున్నగు దస్యులు యజనమును వ్యతిరేకించువారు, నిగ్రహించువా రక్రతులు. యజ్ఞము

(1). సాయణుడు వేదములో 'పన్' ధాతువునకు 'స్తుతించ'ని యర్థము చెప్పును. కాని, యొక తావున మాత్రము సాయణుడు గూడ దానికి 'వ్యవహా రమ'ను నర్థము నంగీకరించెను అనేక ఘట్టములలో దానికి సరియైన యర్థము 'శ్రమించ'నియే నా అభిప్రాయము. శ్రమచేయునను ధాత్వర్థమునుండియే కర్మేం ద్రియముల పూర్వనామములు: 'పాణి' యనగా చేతులు, పాదములు, గిట్టలు, మున్నగు మాట లేర్పడినవి. లాటిన్ భాషలో 'పేనిస్' శబ్దమును సంస్కృత 'పాయు' శబ్దమును గూడ 'పణ్' ధాత్వర్థ రూపాంతరములతో పోల్చవచ్చును.

చేయు యజమానుడు, యజ్వు, వార్యుడు. అతని యజ్ఞమును, క్రతువును, మహత్కార్యమును ప్రోత్సహించి, యుద్ధరించి, పరిగ్రహించు దేవతలు, దివ్యశక్తులు, యజతలు, యజత్రలు, యజ్ఞశక్తులు; దస్యులు దీనికంతటికి విరోధులు; వారయజ్వులు. ఆర్యుడు యజ్ఞమంచు, యజ్ఞమువలన దివ్య వాణిని తెలిసికొని గ్రహించును; అదియే 'గీః', మంత్ర బ్రహ్మ, ఉక్థ, పదవాచ్యములు; అతడు 'బ్రహ్మ' యనగా, మంత్రమును గానము జేయు వాడు; దేవతలు వాక్కు నుద్ధరించుచు ప్రహర్షులగుదురు. ("గిర్వాహసః", "గిర్వాణసః"); దస్యులు వాక్కును ద్వేషించి ధ్వంసముచేయువారు; "బ్రహ్మద్విషః"), వాగ్వినాశకులు, (మృధ్రవచసః"). (వాక్కు నుచ్చ రించుటకు వారికి దివ్యప్రాణశక్తిగాని నోరుగాని లేవు; వారనాసులు, ("అనాసః"); "అమన్యమానుల"నగా, మంత్రమును దానిలోని సత్య మును మననము చేయగల శక్తి లేనివారు. ఆర్యులు మన్యమానులు, బోధనోద్ధారకులు, ("ధీర") మంత్రప్రజ్ఞగలవారు, (మనీషి) దివ్య జ్ఞానులు ("కవి"); దేవతలుగూడ బోధనాచింతనయం దగ్రగణ్యులు; ("ప్రథమో మోనోతాధియః కవయః"). ఆర్యులు దివ్యమూర్తులనభిల షించువారు; ("దేవయుః", "ఉశిజః"); తమసత్త్వమును తమలో నున్న దివ్యమూర్తులను యజ్ఞము వలన, వాక్కు వలన, బోధన వలన, వృద్ధిగావించుటకు యత్నించువారు. దస్యులు దేవత లను (269) ద్వేషించువారు, ("దేవద్విషః), దేవుని నిరోధించు వారు, ("దేవనిదః"), వృద్ధిని కోరనివారు, ("అవృధః). దేవత లార్యుని కమిత సౌభాగ్య సంపదల నిచ్చువారు. ఆర్యుడు తన యైశ్వర్య మును దేవతల కర్పించును. దస్యులు సిరిసంపదల నార్యుల కందనీయక నిగ్రహింతురు; వారియొద్దనుండి యా యైశ్వర్యమును బలాత్కారముగనే గ్రహింపవలసియున్నది. దేవతలు మానవులం దమృత సోమపాన ప్రమో దము నభిలషింతురు; కాని దస్యులు దేవతలభిలషించు సోమము నభిషు తము గావింపరు. పణి (రేవాన్) యైశ్వర్యసంపన్నుడైనప్పటికి నతని గుహ గవాశ్వ సంపదలతో క్రిక్కిరిసి యున్నప్పటికిని, ("గోభిరశ్వే ర్వసుభిర్న్యృష్టః", (10-108,7) యత 'దరాధసే' యగును; ఏలనన నతని

యైశ్వర్య మతనికిగాని మానవులకుగాని కల్యాణవైభవ ప్రవర్ధికి వినియోగింపబడవు,—పణి సత్త్వలోభి. ఆర్యదస్యుల పోరాటములో పణి యెల్లప్పుడు ధ్వంసాపహరణములకే పూనుకొనును. భాసుర గోవులను మఱల దొంగలించి తిమిరగుహయందు దాచుటకు ప్రయత్నించును. ఒక ఋక్కులో

[6-51-14] గావాణః సోమ నో హి కం సఖిత్వనాయ వావశుః ।
జహీ న్య త్రిణం పణిం వృకో హి షః ॥

"భక్షకుడగు పణినిచంపుడు; అతడు తోడేలు. (విదారకుడు. "వృకః")" అని చెప్పబడినది.

[269-1] ఆర్యమతమును వారి దేవతలను ద్వేషించు మానుష శత్రువులకుగూడ పైనుదహరించిన చిత్రణములన్నియు వర్తించగలవని వాదించుట కవకాశము కలదు. కాని.. హిరణ్యస్తూపాంగిరస ప్రోక్తమైన 1-33 వ సూక్తమును బట్టి యట్టి నిర్వచన మసాధ్యమని విదితమగుచున్నది. ఇంద్రుడు తన మానవ సఖులతో దస్యులకు వ్యతిరేకముగా సాగించిన యుద్ధ మా సూక్తములో నతి విశదముగా వర్ణింపబడినది. ఆ సందర్భముననే యీ ద్వైవిధ్య వివేచనములుగూడ స్పష్టముగా వివరింపబడినవి. దానినిబట్టి యీ దస్యులు, పణులు, వృత్రులు, మున్నగువారు మానవ యుయుత్సువులుగాని మానవజాతికి సంబంధించినవారుగాని, దోపిడిగాండ్రుగాని కారని రూఢియగుచున్నది.

[1-33] "ఏతాయామోపగవ్యన్త ఇంద్రమస్మాకం సుప్రమతిం వావృధాతి ।
అనామృణః కువిదా దస్యరాయోగవాం కేతం పరమావర్జతేనః ॥ 1
ఉపేదహంధనదా మప్రతీతం జుష్టాంన శ్యేనోవసతిం పతామి ।

ఇంద్రం నమస్యన్నుపమే భిరర్కై ర్యః స్తోతృభ్యో
హవ్యో అస్తియామన్ ॥ 2

నిసర్వసేన ఇషుధీన్రసక్తసమర్యోగా అజతి యస్య
వష్టి ।
చోష్కూయమాణ ఇంద్రభూరి వామంమాపణిర్భూ
రస్మదధి ప్రవృద్ధ ॥ 3

వధిర్హిదస్యుం ధనినం ఘనేనపకశ్చర న్నుపశాకే
భిరింద్ర ।
ధనోరధి విషుణక్తేవ్యాయన్నయ జ్వానః సనకాః ప్రేతి
మీయుః ॥ 4

పరాచిచ్ఛీర్షావవృజుస్తఇంద్రాయ జ్వానో యజ్వభిః
స్పర్ధమానాః ।
ప్రయద్దివోహరివః స్థాతరుగ్రనిరవ్రతాన్ అధమోరో
దస్యోః ॥ 5

అయుయుత్స న్ననవద్యస్య సేనామ యాతయన్తక్షిత
యోనవగ్వాః
వృషాయుధోన వధ్రయోనిరష్టాః ప్రవద్భిరింద్రాచ్చిత
యన్తఆయన్ ॥ 6

త్వమేతా న్రుదతో జక్షతశ్చాయోధయో రజస
ఇంద్రపారే।
అవాదహోదివ ఆదస్యుముచ్చా ప్రసున్వతః స్తువతః
శంసమావః ॥ 7

చక్రాణాసః పరీణహం పృథివ్యాహిరణ్యేన మణినా
శుంభమానాః ।
నహిన్వానాస స్తి తిరు స్తఇన్ద్రం పరిస్పశో అదధా
త్సూర్యేణ ॥ 8

పరియదిన్ద్రరోదసీ ఉభేఅబుభో జీర్మహినా విశ్వతః
సీమ్ ।
అమన్యమానాన్ అభిమన్యమానై ర్నిర్బ్రహ్మభిరధ
మోదస్యుమిన్ద్ర ॥ 9

నయేదివః పృథివ్యా అన్తమాపుర్న మాయాభిర్ధ
నదాం పర్యభూవన్ ।
యజంవ్రజం వృషభశ్చక్ర ఇన్ద్రోనిర్జ్యోతిషాతమసోగా
అదుక్షత్ ॥ 10

అనుస్వధామక్షరన్నాపో అస్యావర్ధత మధ్య
ఆనావ్యానామ్ ।
సధ్రీచీనేన మనసాతమిన్ద్ర ఓజిష్ఠేన హన్మనా హన్న
భిద్యూన్ ॥ 11

న్యావిధ్యదిలీబి శస్యదృళ్హా విశృఙిణ మభినచ్ఛుష్ణ
మిన్ద్రః ॥
యావ త్తరోమఘవన్యావదోజో వజ్రేణ శత్రుమవధీః
పృతన్యుమ్ ॥ 12

అభిసిధ్మో అజిగాదస్య శత్రూన్వితిగ్మేన వృషభేణా
పురోఽభేత్ ।

సంవజ్రేణా సృజద్వృత్రమింద్రః ప్రస్వాంమతిమతి
రచ్ఛాశదానః ॥ 13

ఆవఃకుత్సమింద్ర యస్మిఞ్చాకన్ప్రావోయుధ్యన్తం
వృషభందశద్యుమ్ ।
శఫచ్యుతోరేణుర్నక్షతద్యాము చ్ఛ్వైత్రేయోనృషా
హ్యాయతస్థౌ ॥ 14

ఆవః శమంవృషభంతు గ్ర్యాసుక్షేత్ర జేషేమఘవ
ఞ్ఛ్విత్ర్యంగామ్ ।
జ్యోక్చిదత్రతస్థివాంసో అక్రఞ్ఛత్రూయ తామధరా
వేదనాకః । 15

ఈ సూక్తమందు మొదటి పది ఋక్కులు స్పష్టముగా గోవులకై సాగించిన సమరమునకు సంబంధించిన వగుటవలన నవి పణుల ప్రసక్తే యని నిస్సందేహముగా చెప్పవచ్చును. "రండు. మనము గవాన్వేషియగు నింద్రుని కడకు పోవుదము; అతడే మనలోని భావనలను వృద్ధిగావించును; అతని ప్రమోద మప్రతిహతము; సంపూర్ణమైనది, మన కతడు భాసుర గోవుల పరమ విజ్ఞాన దర్శనము ననుగ్రహించును. (అనగా తిమిరమునుండి యా విజ్ఞానమును విడదీసి వేఱుచేయును.) — "గవాంకేతం పరమావర్జతే నః". "పక్షి తన గూటికి మఱలునట్లు నేనప్రతిహత సంపత్ప్రదాత యొద్ద కుఱుకుదును. అతని యనుచరులచే తమకు పయనమునకు తోడుగా పిలువబడు నా యింద్రుని పరమ తేజో వచనములతో నమస్కరింతును. అతడు తూణీరములను దృఢముగా సంధించుకొని తన సేనలతో నేతెంచును. (270) అభిలషించువారి కతడు గోవులను తెచ్చిపెట్టు యోధుడు; (ఆర్యుడు) ఆ(మా వాక్కులతో) ప్రవృద్ధి జెందిన ఓ యింద్రా! నీగాఢ ప్రహర్షమును నీవే యుంచుకొని మాకందించుటకు వెనుదీయకుము; మాపాలిటి పణివి గాకుము" "చోష్కూయమాన

భూరి వామమ్మా పణిర్భూరస్మదధిప్రవృద్ధ." ఇందు చివరి వాక్యమత్య ద్భుతముగానున్నది. కాని యీ సందర్భమున "మాపాలిటి లోభివి (పణివి) గాకుమ"ను సాధారణ వ్యాఖ్యాతల నిర్వచనము మఱుగున దాని వాస్త వార్థము కన్పించకున్నది. పణులు శుభసంపదలను తామే దాచుకొని దేవ మానవుల కందనీయక నిగ్రహించువారను విషయము నీ నిర్వచనము విస్మరించుచున్నది. "నీవు నీ యపార ప్రహర్షసంపదలనుపొంది మానవున కందనీయక తానే దాచుకొనునట్టి పణివి గాకుందువుగాక!; పణులు తమ సంపదల నంతశ్చైతన్యమందు నిగూఢముగా దాచుకొనునట్లు నీవు పరి గ్రహించు ప్రహర్షమును పరాచ్చైతన్యమందు మాకు దూరముగావింపకు మ"ని దాని తాత్పర్యము.

[270.1] తరువాత ఋక్కులో దస్యుడగు పణి; యతనితో పృథివీ వ్యోమములకై యింద్రుడు గావించిన సమరమును వర్ణించెను. "ఓయింద్రా! నీ కుపచారముచేయు నీ శక్తులతో నొంటరిగా వర్తించుచు సంపన్నుడైన దస్యుని నీ యాయుధముతో సంహరింతువుగదా! నీ ధనుస్సు సంధింప బడియున్నది." (ఇంద్రశక్తులు బాణములుగా నున్నవని యర్థము) "యన్ని వైపుల వ్యాపించినవి. యజ్ఞము చేయక తమకుచెందిన దానిని దాచుకొను వారి చావు సమీపించెను. ఓ హరిహయాధీశుడా! స్వర్గస్థితుడైనవాడా! అవ్రతులను (నీ ధర్మవర్తనములందు నియతులు గాని వారిని) పృథివీ వ్యోమములనుండి తూరుపార బట్టితివి; తాము యజ్ఞములు చేయకపోగా. యజ్ఞములు చేయువారితో పోరాడు తల లెగిరి చెల్లాచెదరై పోయినవి; దోషరహితుని (ఇంద్రుని) సేనలతో వారు యుద్ధము సాగించిరి; నవగ్వు లతని ప్రతిఘటనను ప్రోత్సహించిరి; ఆంబోతుతో (పౌరుషముగల మదిం చిన వృషభముతో) పోరాడు నెద్దులలాగున (పుంస్త్వము కోలుపోయిన యెద్దుల లాగున) వారు నిరాకరింపబడిరి. వారప్పుడింద్రుడెంతటి వాడో తెలిసికొని గిరి నితంబములమీదనుండి యధోముఖముగా నింద్రునికి దూర ముగా పాఱిపోయిరి. ఓ యింద్రా! నీ వంతరిక్షమున కావలిపైపున నవ్వు చున్నవారితోను నేడ్చుచున్నవారితోను పోరాటము సాగించితివి." ("రజ సఃపారే"_ అనగా స్వర్గసీమలు, లేక యెల్లలని యర్థము); "ఉన్నత

స్థలమున నున్న నీవు ద్యులోకమునుండి దస్యుని లాగివైచి దహించి భస్మము చేసితివి; సోమము నభిషుతముగావించి నీకు సమర్పించుచు నిన్ను స్తుతించు యజమానుని ప్రస్తావమును పోషించితివి. వారు భూలోకముచుట్టు పరిభ్రమించుచు హిరణ్యమణి (271) తేజముతో" ("హిరణ్యమణినా" — సూర్యుని రూపకల్పనము) "ప్రకాశించిరి; సూర్యచారుల నింద్రుడు నలుగడల సిద్ధ పఱచినందున వారెంత సంరంభముతో నురికినను నింద్రునతిక్రమింపలేక పోయిరి: ఓ యింద్రా! నీ మహిమతో నీవు పృథివీవ్యోమములను సర్వవ్యాప్తముగా నాక్రమించినపుడు 'మన్యమానులతో' (మననముచేయువారితో) "అమన్యమానా నభిమన్యమానైః" — (సత్యమును) "మననముచేయలేనివారినెదుర్కొని" (వారిమీద దాడిచేసి) "వాగీశులతో ("బ్రహ్మభిః") దస్యుని బహిష్కరించి పాఱద్రోలితివి. వారు పృథివీవ్యోమప్రాంతమును సమీపింపలేకపోయిరి. అప్పుడింద్రుడు వజ్రమును చేగొని వెలుగతో నంధకారమునందుండి భాసుర గోవులను పిదికెను.

[271-1] ఈ యుద్ధము భూమిమీదగాక యంతరిక్షమున కావలి తీరమునందు సాగినది. దస్యు లశని జ్వాలలచే ద్యులోకమునుండి బహిష్కృతులైరి. వారు పృథివిచుట్టు తిరుగులాడి పృథివీవ్యోమముల రెండింటినుండి నెట్టివేయబడిరి. విశ్వమంతయు నింద్రమహిమావ్యాప్తమగుటచే వారికి ముల్లోకములం దెక్కడను నిలవ నీడలేకపోయెను: సూర్యుడు తన కిరణములతో సమకూర్చిన వేగుల నింద్రుడు సర్వత్ర నియమించుట వలన నా కిరణముల ప్రకాశమున పణులెచ్చట నున్నను బయటపడ సాగిరి. ఇట్టి చిత్రణ మార్యద్రావిడుల మధ్య జరిగిన యుద్ధ వర్ణన మేమాత్రము కానేరదు. ఆ యశని జ్వాలలు భౌతిక విద్యుత్కాంతులు కానేరవు. నిశీథశక్తుల సంహారముతోగాని, తిమిరములోనుండి గోవులను పిదుకుటతోగాని, భౌతిక విద్యుత్కాంతుల కెట్టి సంబంధము కనిపించదు. అందువలన నీ యజ్ఞహీనులు, మంత్రద్వేషులు, మంత్రమననమునకుగూడ నర్హత లేనివారు, కేవలము మానవమాత్రులైన యార్యమత శత్రువులని చెప్పుటకు వీలులేదు. మానవుని యంతరాత్మలో పృథివీ

వ్యోమముల నాక్రమించుటకై పోరాడు తిమిరశక్తులే యివి. వీరు రక్కసులేగాని మానుషద్రావిడులు కారు.

[271-2] ఈ దస్యులు పృథివీవ్యోమావధుల నుదమించుటకు ప్రయత్నించి పోరాడుదురేగాని దానిని చేరలేను విషయము నీ సూక్తము ప్రకటించుచున్నది. ఇది గమనార్హము. పృథివీవ్యోమాతీతమైన యున్నత భువనములను యజ్ఞములవలననే యధిగమించగలరు. కాని దస్యుశక్తులు మంత్రయజ్ఞరహితులుగానే దానికి ప్రయత్నింతురు. అనగా, వారవిద్యాధర్మ నిబద్ధులుగనే సత్యతేజమును పొందుట కుద్యమింతురని తాత్పర్యము. వారు పృథివీవ్యోమావసాన పర్యంతములనుగూడ సమీపింపలేరు; (272) ఇంద్రుడు. దేవతలు మాత్రమే తమ మహిమలచే నన్నప్రాణమనోమయ భువనములను మూడింటిని నింపివైచి యీ త్రిభువనసూత్రము నధిగమించి యున్నతోత్కృష్ట సత్యతలము నెఱిగి గ్రహింపగలరు. పణులయొక్క యీ యుచ్చపదవాంఛను సరమ సూచన ప్రాయముగా కనిపెట్టును; దశమ మండలములో నూటయెనిమిదవ సూక్తమందు 6 నుండి 11వ ఋక్కు వఱకు: (పేజి 431.)

"మీ వాక్కులు పొందలేక పోవుగాక! మీ స్వరూపములు కుత్సితములు నమంగళములు నగును గాక! మార్గగమనమును కలుషము చేయకుందురుగాక! (దివ్యమానుష) రెండులోకములయొక్క సంతోషములను బృహస్పతి మీకు నిరాకరించునుగాక!" ఇంద్రుడు తమ గుహావస్థిత గోవులకు రక్షకుడుగా నుండినయెడల నతని సౌహార్దముతో నుందుమని పణులు సదర్పముగా చెప్పినప్పు "డింద్రు డందఱిని తనవశము గావించుకొనునేగాని తానెవరికిని వశుడు కాడు, లొంగడనియు, సరమ ప్రత్యుత్తరించెను. "దేవబలముతో నన్ని ప్రతిబంధములనుదాటి యెచ్చోట నుండి వచ్చెనో— "ప్రబాధితా సహసాదైవ్యేన"— యా సుదూర లోకమునకే మఱలి వెళ్ళక తమ యొద్దనే నివసించుట కంగీకరించిన యెడల తామామెను చెలియలుగా గ్రహింతుమ"ని పణులు సరమకు పునఃప్రతిపాదన గావించిరి. దానికి వెంటనే యా సరమ "నాకు భ్రాతృత్వముగాని, భగినీత్వముగాని, తెలియదు; అవి యింద్రునకు భీషణాంగిరసులకును

తెలిసియుండును; గోవుల నభిలషించి వారు నన్నాదరించిరి; కాన నే నేతెంచితిని; ఓ పణులారా! మీ రిచ్చటనుండి మీకు యోగ్యమగు వేఱొక ప్రదేశమునకు వెళ్ళుడు. ఓ పణులారా! వేఱొక చోటునకు నిర్గమింపుడు; మీ నిర్బంధమున నున్న గోవులను, సోమదేవు డభిషవణ పేషణ శిలలు, భాసురవిప్రులు, బృహస్పతియు కనుగొనిన యా యపహృత గోవులను సత్యముతో నూర్ధ్వముఖముగా వెళ్ళనిండ"ని ప్రత్యుత్తరమిచ్చెను.

[272-1] పూషుడగు సూర్యుని పరముగా ప్రోక్తమైన యొక సూక్తములో పణులు (తమంతట తామే) యాదృచ్ఛికముగానే తమ సంపదలను విడిచిపెట్ట గలరను భావముగూడ కనిపించు చున్నది.

[6-53] "వయముత్వా పథస్పతే రథం నవాజసాతయే।
ధియే పూషన్నయుజ్మహి॥ 1

అభినోవర్యం వసువీరం ప్రయత దక్షిణమ్।
వామం గృహపతిం నయ॥ 2

అదిత్సన్తం చిదాఘృణే పూషన్దానాయచోదయ!
పణేశ్చిద్విమ్రదామనః॥ 3

విపథోవాజసాతయే చినుహి విమృధోజహి।
సాధన్తాముగ్రనో ధియః॥ 4

పరితృన్ధి పణీ నా మారయా హృదయాకవే।
అథేమస్మభ్యం రన్ధయ॥ 5

విపూషన్నారయా తుద పణే రిచ్ఛ హృది ప్రియమ్।
అథే మస్మభ్యంరన్ధయ॥ 6

ఆరిఖికికిరా కృణు పణీనాం హృదయాకవే ।
అథే మస్మభ్యంరన్ధయ ॥ 7

యాంపూషన్బ్రహ్మ చోదనీ మారాంబిభర్ష్యాఘృణే ।
తయా సమస్యహృదయ మారిఖ కికిరాకృణు ॥ 8

యా తే అష్ట్రాగో ఓ పశాఘృణే పశు సాధనీ ।
తస్యాస్తే సుమ్నమీ మహే ॥ 9

ఉతనో గోషణింధియమశ్వసాం వాజుసాముత ।
నృవత్కృణుహి వీతయే ॥ 10

"ఓ పూషుడా! సుపథాధీశా! సమృద్ధ సౌభాగ్య సంపాదనకై రథములాగున నిన్నుపూన్తుము. ఓ భాసుర పూషుడా! పిసినియగు పణిని గూడ భావన కొఱకిచ్చునట్లు ప్రోత్సహింపుము. ఉత్సేక సంపాదనకు మార్గములను విశ్రుతము గావింపుము. దాడిచేయువారిని సంహరింపుము. మా భావనలను నిరుష్టము గావింపుము. ఓ విప్రుడా! పణుల హృదయము లను ప్రతోదముతో పొడువుము; ఆ విధముగా వారిని మా వశము గావింపుము..........నీవు ధరించిన ప్రతోదము (273) మంత్రోదయమును ప్రోత్సహించును; ఓ భాసుర విప్రుడా! ఆ యంకుశముతో నందఱి హృదయముల మీద నీ గీట్లు లిఖించి వారిని విచ్ఛిన్నము గావింపుము; (అట్లు వారిని మావశము గావింపుము.) గోగణములను నిరుష్టముగావించు నీ కిరణము మొనగా గలది యైన నీ యంకుశముయొక్క ప్రమోదమును మే మభిలషింతుము." (ఇచ్చటగోగణములు బోధనా ప్రదర్శన గణములు; "పశుసాధనీమ్"; దీనిని నాలుగవ ఋక్కులోని "సాధంతామ్ ధియః" అను వాక్యముతో పోల్చవచ్చును.) "గవాశ్వ సంపన్న సమృద్ధ తను గలిగించునట్టి భావనను మాకొఱకు సృజింపుము. (సాక్షాత్కరింపుము.)"

[273-1] ఈ ఘట్టమును "కేవలము దురాశాపరుడైన లోభియగు

పణిని సహృదయ దాన శీలునిగా జేయుమని, తిండికి గతిలేని దరిద్ర కవియొకడు, సూర్యదేవుని దీనముగా ప్రార్థించుచున్నాడ"ని సాయణుడు వ్యాఖ్యానించెను. కాని మనము ప్రతిపాదించిన పణి సంకేతమే సముచితమైనచో నిట్టి చౌకబారు వ్యాఖ్యానమవసరము లేకయే యా 'పణి' శబ్దమునకు సామాన్యార్థమునే జెప్పి ఋషి భావములను సువిదితము గావింపవచ్చును. దివ్యజీవితమునకు యథార్థమై సర్వవిషయములు సామాన్యాజ్ఞాత జీవితమందు దాతశ్చైతన్యతిమిరమందే నిగూఢమై యున్నదనియు, మొట్టమొదట వానినన్నిటిని స్వాధీనమునందుంచుకొని తిరోగాములై యున్న యజ్ఞాన తిమిరశక్తులను నిర్మూలముగావించి, పిమ్మట నా యనార్యావర జీవితమును వశపఱచుకొని, యుత్కృష్ట జీవగమనుడై, యా నిగూఢ సౌభాగ్యమును మఱల సంపాదించుకొనవలెననియు, వైదిక ఋషుల భావము. ఇంద్రుడు దస్యుని హతముచేసియైనను, లేదా యతని జయించియైన, నతని యాధీనములోనున్న యైశ్వర్యము నంతటి నార్యుని వశము గావించునను విషయమును తెలిసికొని యున్నాము. అట్లే సరమగూడ నా పణుల సంధి సఖ్యముల నిరాకరించి "దేవతలకు నార్యులకు లొంగిపోయి, బంధింపబడియున్న గోవులను పరిత్యజింపు"డని వారి నాదేశించెను; వారి గోవుల నూర్ధ్వాభిముఖములు గావించి, నిశీథమును వదలి వేఱొక యోగ్యమైన చోటునకు వెళ్ళవలసినదని నిర్దేశించెను. (10-108-9, 10) ఉజ్జ్వలభావనలను సాధించునదియు, భాసుర గోవులను నిర్దుష్టము గావించునదియు, నపిహిత హృదయమును ప్రచోదించి తెఱచి దాని యట్టడుగున నుండి పవిత్రమంత్రోత్పాదనము గావించునదియు, నగు తన దీప్తాగ్ర ప్రతోదముతో (అంకుశముతో) సత్యాధీశుడు, భాసురవిప్రుడు, పూషుడు పణి నింద్రధర్మము నాశ్రయించునట్లు చేయగలడు, అట్టియెడ నతని తిమిరావృత హృదయమందు గూడ సత్యదేవు డార్యవాంఛలనే కలిగించగలడు. అనగా, సామాన్యమైన యజ్ఞానేంద్రియ వ్యాపారములుగూడ నార్యునికి లొంగిపోవును.

[273-2] కాని, యాతిమిరశక్తు లార్యుని 'దాసు'లనగా సహజ శత్రువులు;(ఇచ్చట 'దాస' శబ్దమునకు 'లొంగియుండు', 'సేవచేయు'అని

యర్థము కాదు. ఈ శబ్దమునకు (274) 'కృషి' యను నర్థము నిచ్చు 'దాస్' ధాతువు కాదు మూలము. దీనికి మూలధాతువు 'విభజించు, హింసించు, బాధించు'ను నర్థములనిచ్చు 'దస్' ధాతువు. అందువలన ఈ 'దాస శబ్దమున కర్థము 'విరోధి, శత్రువు, దోపరి'). పణి బందిపోటు దొంగగా నుజ్జ్వల గవాశ్వములను, సమృద్ధ దివ్యసంపదలను దొంగిలించును. అతడు తోడేలు (వృకము), భక్షకుడు, విరోధి, దొంగ, కుటిల మాయామతి. ప్రతిబంధములతోను దోపిళ్ళతోను మార్గము నసాధ్యము గావించువాడు; ఆఱవ మండలములో నొక సూక్తమం దిట్లు చెప్పబడినది.

[6-51] "అపత్యం వృజినం రిపుం స్తేన మగ్నే దురాధ్యమ్ ।
దవిష్ఠమస్య సత్పతే కృధీ సుగమ్ ॥ 13

గ్రావాణః సోమ నో హి కం సఖిత్వనాయ వావశుః ।
జహీన్య త్రిణం పణిం వృకో హి షః" ॥ 14

"ఆ శత్రువును, దొంగను, కుటిలుని, భావనల నన్యతము గావించు వానిని, మా కతిదూరముగా పారద్రోలుము; ఓ సత్యాధీశా! ('సత్పతే') మా మార్గములను పయనమునకు సుగమము చేయుము. భక్షించు తోడేలుగాన నతనిని (పణిని) సంహరింపుము". పోరాటమందు మఱల లేచి మీదకు రాకుండునట్లతనిని నివారింపవలెను. క్రింద నుదహరించిన ఋక్కులో చెప్పినట్లు:

[6-44-22] "అయం దేవః సహసా జాయమాన ఇంద్రేణ యుజా పణిమ స్తభాయత్ ।
అయం స్వస్య పితు రాయుధా న్యిన్దురముష్ణా దశివస్య మాయాః ॥

"ఈ దేవుడు (సోముడు) సహాయమునకై ఇంద్రునితో జననమొంది బలముతో పణిని వెనుకకునెట్టి" స్వర్గమును, సూర్యుని, సర్వసంపదలను జయించెను. సౌభాగ్యసంపదలను వారియొద్దనుండి బలా

త్కారముగా సంగ్రహించి యుత్కృష్ట జీవితమునకు వినియోగించుటకై పణులను సహరింపవలెను. లేదా పాఱద్రోలవలెను-మఱొక ఘట్టములో:

[6-61] "ఇయమదదాద్రభసమృణచ్యుతం దివోదాసంవధ్ర్య శ్వాయదాశుషే ।
యాశశ్వన్తమాచఖాదావసంపణింతా తేదాత్రాణితవిషాసరఖతి ॥ 1

♦♦♦ ♦♦♦ ♦♦♦

సరస్వతి దేవనిదో నిబర్హాయ ప్రజాం విశ్వస్యబృసయస్యమాయినః ।
ఉతక్షితిభ్యోఽవనీరవిన్దోవిషమేభ్యో అస్రవోవాజినీవతి ॥ 3

"ఓ సరస్వతీ! అంతులేని పణిబలగమును తునిమితివి; నీ గాథ ప్రదానములేయివి; ఓ సరస్వతీ! దేవతల కడ్డపడు వారిని ధ్వంసము చేయుము." అనియు, నింకొక ఋక్కులో;

[1-93-4] "అగ్నిషోమాచేతి తద్వీర్యం వాం యదముష్ణీతమవసం పణింగాః ।
అవాతిరతం బృసయస్య శేషోఽ విన్దతం జ్యోతిరేకం బహుభ్యః ॥

"ఓ సోమాగ్నులారా! పణి యొద్దనుండి బలాత్కారముగా గోవులను గ్రహించి పెక్కుమందికొఱకై ఏక జ్యోతిని కనుగొనినప్పుడే మీ శక్తి ప్రబుద్ధమైనద"ని చెప్పబడినది.

[274-4] యజ్ఞము కొఱకుషస్సునందు మేలుకొనునప్పుడు

యజ్ఞమునకడ్డు తగులు పణులు లేవకుండ వారి గుహాతిమిరమందే నిద్రితులుగావలెనని యొక ఘట్టములో చెప్పబడినది:

[1-124-] "ప్ర బోధయోషః పృణతో మఘోన్యబుధ్యమానాః పణయః ససన్తు ।
రేవదుచ్ఛ మఘవద్భ్యో మఘోని రేవత్స్తోత్రే సూనృతే జారయన్తీ ॥ 10
అవేయమశ్వైద్యువతిః పురస్తాద్యుఙ్క్తే గవామరుణానామనీకమ్ ।
వి నూనముచ్ఛాదసతి ప్ర కేతుర్గృహంగృహముప తిష్ఠాతే అగ్నిః ॥ 11

"ఓ యుషోదేవీ! సమృద్ధసౌభాగ్యవతీ! మమ్ము సంపూర్ణులను గావించువారిని (దేవతలను) ప్రబుద్ధుల గావింపుము; కాని. పణులను లేవకుండ నిద్రపోనిమ్ము. ఓ ప్రఫుల్ల శోభినీ. సమృద్ధైశ్వర్యులకు సంపన్నముగా నుదయింపుము; నిన్ను బలపఱచువానికి సంపన్నముగా నో యుషోదేవీ! నీవు సత్యమే యగుదువు. ఆమె తరుణియై మా యందు ప్రకాశించును! ఆమె తన యరుణ గోవులను సృజించెను (సాక్షాత్కరించెను); అసత్తులో జ్ఞానోదయము విస్తారముగా ప్రసరించెన"నియు, మఱొకచోట:

[4-51] "ఇదముత్యత్పురుతమం పురస్తాజ్జ్యోతిస్తమసో వయునావదస్థాత్ ।
నూనం దివో దుహితరో విభాతీర్గాతుంకృణవన్నుషసో జనాయ ॥ 1
అస్థురుచిత్రా ఉషసఃపురస్తాన్మితాఇవస్వరవోఽధ్వరేషు ।
వ్యూవ్రజస్యతమసోద్వారోచ్ఛన్తీరవ్రఞ్ఛుచయః పావకాః ॥ 2

ఉచ్ఛన్తీరద్య చితయన్త భోజాన్రాధోదేయాయోషసో మఘోనీః ।
అచిత్రే అన్తః పణయః ససన్త్వబుధ్యమానా స్తమసో విమధ్యే ॥ 3

"అహో! మాముందు తిమిరములోనుండి యజ్ఞాన ప్రపూర్ణ పరంజ్యోతి యుద్భవించెను; (275) విస్తృత ప్రకాశినులగు దివ్య దుహిత, ఉషస్సులు మానవునికొఱకు మార్గమును సృష్టించిరి. యజ్ఞములో స్తంభముల లాగున నుషస్సులు నిలబడి యున్నారు. పవిత్రులై పవిత్రము గావించుచు తిమిరవ్రజద్వారములను బ్రద్దలుగొట్టి తెరచిరి. నేడుషస్సులు ప్రాదుర్భవించి సమృద్ధాపవర్గము నిచ్చుటకై భోక్తలయందు విజ్ఞానమును ప్రబుద్ధము గావించుచున్నవి. తేజః ప్రకాశములేని యంతరంగమందు, తిమిరగర్భమందు, పణులు లేవకుండ నిద్రింతురుగాక!" యనియు చెప్పిరి. పణులచే తిమిరమందు బంధింపబడియున్న యాయుషస్సుల నుత్కృష్టోన్నత తలముల కుద్ధరించు నప్పుడే యా పణుల నున్నత తలమునుండి యధఃపాతాళ తిమిరములోని కవశ్యముగా నెట్టివేయవలెనని యొక చోట చెప్పబడినది:

[7-6-] "న్యక్రతూన్గ్రథినో మృధ్రవాచః పణీన్రశ్రద్ధాన్ అవృధాన్ అయజ్ఞాన్ ।
ప్రప్రతాన్దస్యూన్ రగ్నిర్వివాయ పూర్వశ్చకారా పరాన్ అయజ్యూన్ ॥ 3

యో అపాచీనే తమసి మదన్తీః ప్రాచీశ్చకార నృతమః శచీభిః ॥
తమీశానం వస్వో అగ్నిం గృణీషేఽనానతం దమయన్తం ప్రతన్యూన్ ॥ 4

యో దేహ్యో అనమయ ద్వధస్నైరర్యో అర్య పత్నీ
రుషసశ్చకార ।
సనిరుధ్యా నహుషో యహ్వో అగ్నిర్విశశ్చక్రే బలి
హృతః సహోభిః ॥ 5

"కుటిలగ్రంథిని కల్పించువారు. (కర్మయందు) శ్రద్ధలేనివారు. వాగ్వినాశకులు, భక్తిశూన్యులు. వృద్ధియందాసక్తిలేనివారు. యజ్ఞహీనులు. నగు పణుల నగ్ని యత్యంత దూరముగా పాఱద్రోలెను; యజ్ఞముచేయని వారి నధోగతిపాలుచేసెను. అధస్తిమిరమందు ప్రముదితులై యున్న వానిని తనబలముతో నత్యంతోన్నత పదమునకు తరలించెను." (అనగా నుషస్సులను. గోవులనూర్ధ్వాభిముఖులుగా జేసెను).... .... అడ్డుగోడలను తన పోట్లతో పడగొట్టెను; ఆర్యుడు పొందగలందుల కుషస్సులను ప్రసాదించెను."– "ఆర్యపత్నీరుషసశ్చకార"– అని యున్నది. ఉషస్సులు. స్రోతస్వినులు వలవృత్రాది దస్యుల స్వాధీనములో. నున్నప్పుడు 'దాసపత్నుల'గుదురు; దేవతల కృషివలన వార లార్యులాధీనమైనప్పు డార్యపత్నులగుదురు; అనగా నార్యులయుద్యమమందు వారి సహచారిణు లగుదురు.

[275-1] అజ్ఞానాధీశులను సంహరింపవలెను, లేదా వారిని సత్యమునకు, సత్యాన్వేషులకును వశముగావింపవలెను. అయినను మానవత్వముయొక్క సంపూర్ణ పరిణామమునకు, ప్రవృద్ధికి, ఫలసిద్ధికి, వారి సంపత్సౌభాగ్యము లవశ్యములై యున్నవి: 6-45-31 వ ఋక్కులో స్పష్టముగా చెప్పినట్లు: "పణీనామ్వర్షిష్ఠే మూర్ధన్నస్థాత్" అనగా "నింద్రుడత్యంత సంపన్నమృద్ధుడగు పణి నెత్తిమీద నిలబడినట్లున్నాడు. అతడే భాసుర ధేనువు. జవనాశ్వములై సర్వదా వృద్ధియగు నపరిమిత సంపదను వితరణముగా ప్రసాదించును. పణుల భాసుర సంపత్సౌభాగ్యప్రపూర్ణత, దాని దివ్యాభిముఖోద్గమనమే సుపథామృతత్వ జననమని తెలిసికొని యున్నాము.

[6-45-31] అధి బృబుః పణీనాం వర్షిష్ఠే మూర్ధన్నస్థాత్ ।
ఉరుః కక్షో నగాఙ్గ్యః ॥

[1-83] "ఆదంగిరాః ప్రథమందధిరేవయు ఇద్ధాగ్నయః శమ్యాయేసుకృత్యయా ।
సర్వంపణేః సమవిన్దన్త భోజన మశ్వావన్తం గోమన్త మాపశుంనరః ॥ 4

యజ్ఞైరథర్వా ప్రథమః పథస్తతేతతః సూర్యోవ్రతపా వేన ఆజని ।
ఆగా ఆజదుశనా కావ్యః సచాయమస్యజాతమమృతం యజామహే ॥ 5

"(సత్యముయొక్క) పరమ సాక్షాత్కార మంగిరసుల హస్తగత మాయెను; వారు సుక్రతువులై యగ్నిని ప్రజ్వలింప జేసిరి: పణుల గవాశ్వగణములను, (276) సర్వభోగములను, వారు (ఆ యంగిరసులు) సంపాదించుకొనిరి. అథర్వణుడు మొట్టమొదట దారి నేర్పఱచెను: అటు పిమ్మట ధర్మరక్షకు డానందదాయకుడుగా సూర్యుడు జన్మించెను. ఉశన స్కావ్యుడు గోవుల నూర్ధ్వముఖముగా తరలించెను. ధర్మాధీశునకు శిశువుగా బుట్టిన యమృతత్వమును యజ్ఞముచే నాగోగణముల వలన మేము పొందుదుముగాక!" అంగిరసుడు విప్రసంకల్పమూర్తియగు ఋషి; అథర్వణుడు సుపథమందు పయనించిన ఋషి; ఉశనస్కావ్యుడు విప్రజ్ఞానమునుండి యుదయించిన స్వర్గము పొందుట కభిలషించిన ఋషి. అవరజీవితమునకు, దానికుటిలత్వమునకును, వెనుక దాగియున్న సత్య ప్రభాశక్తి సంపదల నంగిరసులు గ్రహింతురు. అథర్వణుడు వీరి బలము వలన మార్గమును నిర్మించెను, అప్పుడు దివ్య ధర్మరక్షకుడుగా, యమ

శక్తిగా, తేజోధీశుడై సూర్యుడుదయించెను. ఉషఃసఖ్యుడు మానుష భావన యొక్క ప్రతిభానివహమును సూర్యస్వాధీనమైయున్న యానందముకడకు సత్యపథమునందు నడిపించెను; ఈ విధముగా నార్యాత్మ యజ్ఞమువలన నభిలషించు నమృతత్వము సత్యధర్మమునుండి యావిర్భవించెను.

///

[277]

అధ్యాయము 23

ఉపసంహారము

[277-1] ఋగ్వేదమందలి యంగిరసగాథకు సంబంధించిన సర్వాంశములను వివిధ దృక్పథములతో క్షుణ్ణముగా పరిశీలించితిమి, దానిలో ప్రధాన సంకేతములను పూర్తిగా వివరించితిమి. ఇక నిప్పుడు మన పరిశోధనవలన సాధించిన సిద్ధాంతపిండితార్థమును సంగ్రహింతము. వృత్రరూపకల్పన, యంగిరసగాథ యను నివి రెండును వేదమందున్న ప్రముఖ నిదర్శనా కల్పనలు; ఇవి వేదమందు సర్వత్ర పదేపదే కనిపించుచున్నవి; దాదాపుగా నన్ని సూక్తములలో నీ వైదిక సంకేత రూప కల్పనా సూత్రద్వయము సన్నిహితముగా సమకూర్పబడి యున్నవి. దీని చుట్టు నితర వైదిక సంకేత కల్పనలన్నియు నల్లుకొని యున్నవి. కాని, వేద సారాంశమంతయు నిదియే యని నా యభిప్రాయముగాదు, ఈ ప్రాచీన విజ్ఞాన నిర్మాణమున కివి రెండును మూలస్తంభములు. వీని యంతరార్థమును నిర్ణయించిన యెడల ఋక్సంహితారహస్య మంతయు మనకు వెల్లడి యగును. వృత్రోదకములు, మేఘములును పంజాబులోని భౌతిక నదీప్రవాహవర్షజలములు నైనయెడల, నంగిరసులు కేవ

లము భౌతికోషస్సును తెచ్చిపెట్టినవారే యైనయెడల, వైదిక సంకేత మంత్రయు ప్రకృతి శక్తుల స్వరూపములను, ప్రకృతి దేవతలుగాను ఋషులుగాను దుష్టరాక్షసులుగాను చిత్రింపబడిన కవితా కల్పనయే యగును. అట్లే వలవృత్రాదులు ద్రావిడదేవతలేయై, పణి వృత్రాదులు కేవలము మానవశత్రులేయైన యెడల వేదమంత్రయు ప్రకృతి శక్తులను పూజించు బర్బర జాతులవారు ద్రావిడభారతీయులమీద చేసిన దండయాత్రల కావ్యకథనాకల్పనమే యగును. అట్లుగాక యవి యాధ్యాత్మిక తేజస్తిమిరములకు, ఋతానృతములకు, విద్యావిద్యలకు, మర్త్యామృతత్వములకు సాగుచున్న పోరాటముల సంకేతములైన యెడల నదియే వేద సత్యార్థ మగును.

[277-2] అంగిరస ఋషు లుషస్సును తెచ్చిపెట్టినవారనియు, సూర్యుని తిమిరమునుండి గ్రహించినవారనియు, నయిన నా సూర్యోషస్తిమిరము లాధ్యాత్మిక భావ స్ఫురణగలవే యనియు, నిరూపింపబడినది. అజ్ఞాన తిమిరమందుండి (278) సత్యమును గ్రహించి, యా విజయమువలన నమృతత్వమును సంపాదించుటయే వేదముయొక్క ముఖ్య సారాంశమని ఋజువైనది. వైదిక ఋతము మానసికతత్త్వార్థభావనయేగాక, యాధ్యాత్మిక భావకల్పనయునను విషయము స్థిరపడినది. (భూర్భువస్సువః), పార్థివాన్నమయదేహము, మధ్యస్థితోర్ధ్వ స్వలప్రాణమయశక్తి, సాధారణస్వర్నామరూపమైన మనోమయ వ్యోమమను నీ త్రిలోకముల కతీతమైన సత్యతత్త్వము, సత్యచైతన్యము, సత్యానందము సచ్చిదానందమను నద్వితీయ సత్యమే యీ వైదిక ఋతమను విషయముగూడ విదితమైనది. దేవతల యావాసము, నమృతత్వమూలమునైన యీ యున్నత పరమ సత్యచైతన్యమును చేరుటకీ యవరతలముల నన్నిటి నవశ్య మధిగమంపవలెనని ఋషులు తెలిసికొనిరి. మానవ సంతతి కొఱకంగిరసు లీ స్వర్లోకమార్గమును కనిపెట్టి వేదమందుద్ఘాటించిరి.

[278-1] ఆ యంగిరసులు దేవతలయొక్క విశ్వమానవ కార్యములందు సహకరించు విప్రులేగాక, యీ భూలోకమందు దేవతల ప్రతినిధు

లుగా పూర్వపితరులునై యున్నారు తొలుత విజ్ఞానమును కనుగొని మానవులకు దారి చూపెట్టినది వారు; వేదసూక్తము నా విజ్ఞాన స్మరణ గానములు; ఆ పూర్వాంగిరసుల ననుసరించి యజ్ఞములుచేసి ఋషులు సంపాదించిన స్వానుభవముల కథనమే వేదము. ఆ దివ్యసప్తాంగిరసు లగ్నిసూనులు; వైశ్వానరపుత్రులు; విజయమునకై వెలిగింపబడిన దివ్య విజ్ఞానజ్యోతి ప్రతిభాయుతములగు దివ్య శక్తిజ్వాలలు. భౌతిక సత్త్వ ప్రవృద్ధులందు నిగూఢమైయున్న యీ జ్వాలలను కనిపెట్టి తెలిసికొనిన వారు భృగువులు; కాని యజ్ఞవేదికపై దానిని ప్రజ్వలింపజేసి యా తిమి రమునందుండి సత్యసూర్యుని కనిపెట్టి గ్రహించుట కవసరమైన దివ్య ప్రయత్న సమయ సంకేతమగు యజ్ఞసంవత్సర పర్యంత మా యజ్ఞ జ్వాలను పోషించి వృద్ధిగావించినవారంగిరసులు. ఈ సంవత్స సమయ పరిమితిలో నవమాసములు గడపినవారు నవగ్వులు; తొమ్మిది గోవులను, లేదా తొమ్మిది కిరణములను సాధించినవారు; సూర్యగవాన్వేషణమును. పణులతో గావింపవలసిన సమరోద్యమమును సిద్ధము చేసినవారు; దశ మాసములూ యజ్ఞమును కొనసాగించి. దశకిరణములను దర్శించి. యింద్రునితో పణులగుహను ప్రవేశించి యపహృత గోవులను గ్రహించి ఫలసిద్ధి పొందినవారు దశగ్వులు.

[278-2] మానవుడు తన సత్త్వమందు గ్రహించిన దానిని యుత్కృష్టదివ్య ప్రకృతికి సమర్పించు కార్యమే యజ్ఞము. తన్మూలమున యజమానుని పురుషత్వము నితోధికముగా వృద్ధిగావించుటకు దేవత లతి శయముగ ప్రసాదించునదే యజ్ఞఫలితము. ఇట్లుపలబ్ధమైన యైశ్వర్య సంపదలు యజమానుని పయనమును (279) ముందునకు సాగించుటకును, నమరమం దంతిమ విజయమునకు తోడ్పడుటకును. శక్తియై యజమానుని యాధ్యాత్మికానందాపవర్గ సౌభాగ్యసంపద్దశకు కొనిపోవును.యజ్ఞమే యొక యాత్ర, ప్రస్థానము. యజ్ఞము సైతం మా యగ్నిచేతనే నడుపబడి, దేవ తల కడకు దివ్యపథమున పయనించును, దివ్యస్వర్లోకములకు నంగిరస పితరులరుగుట యజమానుని యజ్ఞయానమున కాదర్శముగా ప్రశస్తమై నది. పణి వృత్రాద్యనృత తిమిరశక్తులకు సహజముగా వ్యతిరేకమగుట

వలన మానవుని యజ్ఞయానమొక సమరమే యగుచున్నది. ఇంద్రాంగిరసులు పణులతో సాగించిన పోరాట మీ యుద్ధములో నొక ప్రధాన సంఘటనమని విదితమైనది.

[279-1] దివ్యాగ్ని ప్రజ్వలనము, ఘృతసోమాహుతులు, పవిత్ర మంత్రగానములు, నీ యజ్ఞములో ప్రధానాంశములు. హవిస్సూక్తములతో దేవతలు ప్రవృద్ధులగుదురు; ఆ దేవతలు మానవాంతరంగమునందు జనన మొందుదురనియు, సృజింపబడుదురనియు, సాక్షాత్కరింతురనియు జెప్పబడినది. ఇహమందు వారి మహిమలు వృద్ధిజెందుటవలన వారు పృథివీ వ్యోమములను వృద్ధిగావింతురు అనగా, మానవుని భౌతికదైహిక మానసిక స్థితులు వాని సహజశక్తికొలది సంపూర్ణముగా వృద్ధిచెందును; అంతే కాదు; మానవాత్మ యీ యానమునందపరభువనముల నతిక్రమించి యుత్కృష్టపద పరంపరల నొకదానిపై నొకదానిని యధిగమించును. ఆ యుత్కృష్ట స్థితి దివ్య మనంతము; ఉజ్జ్వలధేను, వనంత జనని, యదితి దాని సంకేతమే. అవర జీవిత మదితియొక్క తమోరూపమగు దితి వశమైయున్నది. ఆ యుత్కృష్ట దివ్యస్థితినిపొంది దానితోబాటీ యవర మానవ స్థితిని గ్రహించి యుత్కృష్ట సత్యధర్మమునకు వశము గావించుటయే యజ్ఞముయొక్క లక్ష్యము. యజ్ఞమం దాహుతియగు ఘృతము భాసుర గోఫలము; ఆ ఘృతము మానవ ధిషణయందు కలుగు తేజోనైర్మల్యమునకు సంకేతము. ఉదకోషధులలో నిగూఢముగా నుండి దేవ మానవాస్వాదమునకై యభిషుతము గావింపపడు నమృతానంద స్థితియే సోమము. హృదయమందు రూపొంది ధిషణా నిర్మితమై యాత్మలోనుండి ప్రాదుర్భూతమగు సత్యోజ్జ్వలభావనను ప్రస్తుతించు ప్రచోదిత వాక్కే మంత్రము. ఘృతముచే ప్రవృద్ధుడైన యగ్నియు, సోమరసాస్వాదము వలన గలిగిన భాసురానందబలములతో శక్తిమంతుడై మంత్రప్రవృద్ధుడగు నింద్రుడును సూర్యగోగణగ్రహణమునకై యంగిరసులకు తోడ్పడుదురు.

[279-2] బృహస్పతి గీష్పతి; "జీవ ఆంగిరసో వాచస్పతిః," అగ్న్యంగిరసుల ప్రభవజ్వాల యగు పరమాంగిరసుడైనచో, (280) నా

బృహస్పతి సప్తముఖములుగల యేకాంగిరసుడగును. అతని యా సప్త ముఖములె యుజ్జ్వలభావన యొక్క సప్తకిరణములు; అతని వాక్కులే యా విప్రులు; ఏకాంగిరసుడైన బృహస్పతియొక్క భావన నుద్ఘోషించు సప్తవాక్కులు. యజ్ఞఫలమగు సంపూర్ణాధ్యాత్మిక సంపదను యజమానుని కొఱకు తెచ్చిపెట్టి యతనిని దివ్య చతుర్థ తలమును జెందునట్లు చేయగల సప్తముఖ సత్యసంపూర్ణ భావనయే యది. అందువలన సోమేంద్రాగ్ని బృహస్పతుల నందఱిని సూర్యగోగణ జేతులగాను. మానవున కది యందనట్లు దాచిపెట్టు దస్యుసంహారకులుగాను చిత్రించిరి. వాగ్వాహిని, లేదా సత్యప్రచోదయిత్రియగు సరస్వతినిగూడ దస్యుహంతకురాలుగాను, భాసురగోగణములను సంపాదించునదిగాను వర్ణించిరి. సరమ యింద్ర పురోగామియై గోగణములను కనిపెట్టుచున్నది; ఆ సరమ సూర్య ప్రతిభ, లేదా యుషోదేవి స్వరూపము! ఆమె సత్యము సత్యముయొక్క యంతర్భావనాశక్తియే యగును. ఉషోదేవి యామహోన్నత విజయమును స్వయముగా సాధించునదియేగాక, తన సంపూర్ణావతరణమందు తానే యా యుజ్జ్వలఫల స్వరూపిణి యగును.

[280-1] ఆమె వెనువెంటనే యుదయించు సూర్యుడు పరమసత్య చైతన్యభానుడైనందున నా యుషస్సు దివ్యప్రభాతమగును. ఆ సూర్యుని వలన గలుగు నహస్సు సత్యభావనయందు సత్యజీవితాహ్నము. ఆ సూర్యునిచే నంతరింపబడు నిశీథమే యుషస్సును తనలో దాచుకొనియున్న యజ్ఞాన తిమిరము. ఉషస్సే సత్యము. ('సూనృత'); సత్యజనని; దివ్యోషస్సత్యములే గోవులు. భాసురగోగణములు; ఆ గోవులతో కలసి వచ్చి జీవితము నావేశించు సత్యశక్తుల నామెయొక్క యశ్వములనిరి. వేద సంకేతమెక్కువభాగ మీ గవాశ్వముల నాధారముగా జేసికొని వర్తించుచున్నది. దేవతలయొద్దనుండి మానవు డభిలషించు సంపదలలో ప్రధానములైన వీ రెండు. ఉషస్సుయొక్క గోవులనే తిమిరాధీశులగు రక్కసులు గ్రహించి, వారి స్వాధీనమందున్న యంతశ్చైతన్యాధఃకుహరమందు నిగూఢముగా దాచి యుంచిరి. ఆ గోవులు జ్ఞానకాంతులు, సత్యభావనలు,

("గావోమతయః"); వానినే మానవుడు చెఱనుండి విముక్తిగావించి గ్రహింపవలసి యున్నది. వాని విడుదలయే దివ్యోషశ్శక్తుల యుప్పెన.

[280-2] తిమిరాంతరశాయి యైన సూర్యోద్ధరణము గూడ నదియే; ఏలనన (281) నింద్రాంగిరసులు పణుల గుహయందు కనుగొనిన "తత్ సత్య" మా సూర్యుడే యని చెప్పిరి గదా. ఆ గుహ బ్రద్దలైనప్పుడు సత్యసూర్యకాంతులగు దివ్యోషస్సుయొక్క గోగణములు సత్త్వాద్రినధిరోహించును. జలములమీద నావను నడిపించునట్లు విప్రులచే సూర్యు డాయద్రిమీద నడుపబడి యుజ్జ్వలమైన యూర్ధ్వోదధిని దాటి యావలి యొడ్డునకు చేరును.

[281-1] వేదసంకేతమం దార్యదేవతలకు, నార్యవిప్రులకు, నార్యకృషిని నిర్వహించువారికిని, శత్రువులైన దస్యులలో నీ గోవులను దాచిన పాతాళకందరనాధులగు పణులొక వర్గమునకు చెందినవారు. యజ్ఞకార్యమును నిర్వహించి, పవిత్రోజ్జ్వల వాక్కును కనుగొని, దేవతలనభిలషించి, వారిని ప్రవృద్ధిగావించి, వారిచే ఋతువర్తన ప్రచురమందు వృద్ధి చెందువాడే యార్యుడు. అతడు తేజశ్శూరుడు; సత్యాభిగామి. దస్యుడు యజ్ఞహీనుడైన యదివ్యుడు; సౌభాగ్యసంపదల నతిశయముగ కూడబెట్టి దాచుకొనెనేగాని, యతనికి మంత్రోచ్చారణాశ్వత, పరాచైతన్యసత్య మననశక్తి, లేనందున నతడా యైశ్వర్యమును ఋజుమార్గమున వినియోగింపలేడు. అతడు వాగ్దేవతాయజ్ఞములను ద్వేషించును. తనంతటతానుగా నా సంపద నుత్కృష్ట జీవితోద్ధరణమునకు వినియోగింపకపోగా, దాని నార్యున కందనీయక దాచిపెట్టును. అతడు చోరుడు, శత్రువు, వృకము, భక్షకుడు, విఘాటకుడు, నగ్రహీత, నిరోధకుడు. దస్యులందఱు నజ్ఞాన తిమిరశక్తులు, సత్యామృతత్వాన్వేషకులను వ్యతిరేకింతురు. దేవతలు తేజశ్శక్తులు; అదితిపుత్రులు; అద్వితీయ దివ్యమూర్తియొక్క నానా శక్తి స్వరూపులు. వారు మానవాంతరంగమందు తమ ప్రవృద్ధివలన మానవునికి తోడ్పడి మానవధర్మనిర్వహణముచే నతనిని సత్యామృతత్వము కడకు గొంపోవుదురు.

[281-2] ఇట్లంగిరసగాథ వేదరహస్యమునంతటిని విశదము గావింపగలిగి యున్నది. ఆర్యులకు దక్కినట్లు దస్యుల హస్తగతమై మఱల దేవతలు సంపాదించి యార్యుని కందించిన గవాశ్వము, లింద్రుని యాధిపత్యమున నింద్రునిచే ప్రసాదింపబడు గవాశ్వము, లింద్రస్వరూపములే యగు నా గవాశ్వములు లౌకిక పశువులుగానిచో, యజ్ఞాభిలషిత సంపదలలో ప్రధానములైన యా గవాశ్వము లాధ్యాత్మిక సంపత్సంకేతములగునెడ, నా యజ్ఞమందలి తదితరాంశములన్నియు, సర్వత్ర తద్గవాశ్వసమీకృతమైయున్న వీరప్రజా హిరణ్యధనాది విషయార్థములన్నియు (282) గూడ నట్టి యాధ్యాత్మిక సంకేతములే యగును. ఘృతప్రదాత్రి యగు నా గోవు లౌకిక పశువుగాక యుజ్జ్వల జగజ్జనని యగుచో, నుద కములలో కనపించునట్టి యా ఘృతము, పణులచే గోవునందు త్రివిధముగా గుప్తముగావింపబడిన యా ఘృతము కేవల లౌకికాజ్యము కానేరదు. అట్లే స్రోతస్వినులందున్నట్లు చెప్పబడిన యా సోమమధువు, సముద్రమధు తరంగముగ నెగయు నా సోమరసము, దేవతలకడకూర్ధ్వముఖముగా నుద్గమించు నా మధుప్రవాహము, లౌకిక మధురసము కానేరదు. ఇవి సంకేతములైనప్పుడు యజ్ఞమునం దాహుతియగు తదితర హవనములన్నియుగూడ నవశ్యముగా సంకేతములే యగును. బాహ్య యజ్ఞకర్మగూడ నంతరంగ సమర్పణమునకు సంకేతమే యనుట సమంజసమగును. అంగిరస ఋషులు సంకేతములుగానో, లేదా యజ్ఞమునందు దేవసమానులుగానో, దివ్యాంశ సహచరులుగా యజ్ఞనిర్వాహకులుగానో నిర్దేశింపబడినపు డా యజ్ఞసముందే వారితోబాటున్న యుషనకుత్సభృగ్వధర్వణాదులు గూడ తత్సమానులుగనే యుందురు. అంగిరసగాథయు, దస్యులతో సాగిన పోరాటము నంతర్గూఢార్థ నిదర్శనాకథనములైనప్పుడు, ఋగ్వేదమునందు రక్కసులకు వ్యతిరేకముగా ఋషులకు దేవతలు చేసిన యనుగ్రహోపకార కథనములన్నియు నట్టివే యగును. ఈ గాథల నన్నిటిని వైదిక ద్రష్ట లంగిరగాథను వివరించి ప్రస్తావించిన విధముగానే చెప్పియున్నారు.

[282-1] అటులనే యజ్ఞాహూతులను నిరసించుచు దేవతలను మంత్రములను ద్వేషించుచు. నార్యులతో నిరంతరము పోరాడునట్టి పణి వృత్రాది దస్యులు మానవులుగాక తిమిరావృత దుష్టశక్తులైనయెడ. నార్య జాతులు, రాజులు, యుద్ధములన్నియు నాధ్యాత్మిక సంకేతోపాఖ్యానములే యగును. వేదములోని విషయములన్నియు నిట్టివేనా? లేక, యేకదేశములు మాత్రమే యిటువంటివా? యని నిశ్చితముగా నిర్ణయించుటకు నింతకన్న నత్యంత విస్తృత పరిశీలనా నిరూపణము లవసరమగును. కాని, ప్రస్తుత గ్రంథోద్దేశమదిగాదు. వైదిక సూక్తములు పురాతన భారతీయ గూఢజ్ఞుల సంకేత దివ్యవాణి యని సాధించుట కవసరమైన ప్రముఖ నిదర్శనము లను నిరూపించుటమాత్రమే యీ గ్రంథలక్ష్యము. ఆ యుద్దేశము సఫల మైనది. వేదము ప్రాచీన ఋషుల నిగూఢ సాంకేతికాధ్యాత్మిక కవిత యని గురుతరోత్సాహముతో విమర్శించి వ్యాఖ్యానించుటకు వీలైవపునాదు లేర్పడినవి.

[283-1] అయినను మన సిద్ధాంతమును మఱింత దృఢతరము గావించుటకు తేజోంగిరసగాథతో సన్నిహిత సంబంధముగల వృత్రోదక ముల గాథలనుగూడ పరిశీలించుట యుక్తము. వృత్రహంతకుడుగూడనగు నింద్రుడు నతనికి తోడగునగ్నియును వైదిక దేవగణములలో ప్రముఖుల గుట యీ యుపాఖ్యానములో ప్రధానాంశము. ఇంద్రుని గుణ విశేషము లను సముచితముగా నిరూపించినచో నార్య దేవతల సామాన్య సహజ ధర్మమును స్థిరీకరింపగలము. ఇంద్రసఖులగు మరుత్తులు పవిత్ర మంత్ర గాతలు. వైదిక పూజా విధానమునకు ప్రకృతి తత్త్వపర నిర్వచనము చేయు పండితుల కీ మరుత్ప్రశంసయే యతి ముఖ్య నిదర్శనముగ నుండుట రెండవయంశము. ఈ మరుత్తులు ప్రభంజనాదీశులు. ప్రముఖ వైదిక దేవతలలో నగ్నికిగాని, మిత్రావరుణులకుగాని, యశ్వినులకుగాని, త్వష్టకుగాని, దేవ పత్నులకుగాని తుదకు సూర్యోషస్సులకుగాని, యీ మరుత్తుల కున్నంత ప్రసిద్ధ లౌకిక గుణస్వభావములు కనిపింపవు. అట్టి యెడ నీ ప్రభంజనులుగూడ నాధ్యాత్మిక గుణ సంకేత స్వరూపులే యని నిరూపించిన యెడల వైదిక మతానుష్ఠానము లన్నియు నిరవశేషముగ

నిగూఢార్థములు గలవే యను విషయము శంకారహితమగును. సూక్ష్మ తర పరిశోధనగావించి వృత్రుడు నతని యనుచర రాక్షసులగు షష్ణనము చ్యాదులు గూడ నాధ్యాత్మికార్థమందు దస్యులే యని తెలిసికొనిన యెడల. నా వృత్రుడడ్డగించు దివ్యజలములనుగూడ సంపూర్ణసమ్యక్పరిశీలనాపూర్వ కముగా నిరూపించినయెడల సురాసుర విప్రుల గాథలన్నియు నంతర్గూడార్థ నిదర్శనా కథనములేయని ఋజువు గావించుటకు దృఢమూల మేర్పడును. అప్పుడు వైదిక భువనముల సంకేతముల నిస్సంశయ నిర్వచనమున కవకాశము కలుగును.

[283-2] ప్రస్తుత ప్రయత్నము నింతవఱకు పరిమితము గావించి తిని. ఋక్సూక్తములలోని సాంకేతిక సూక్ష్మాంశము లత్యంత క్లిష్టములు; ఋషుల స్వాధ్యాయానుభవముల చిత్రణములు; వాని దృక్పథము లసం ఖ్యాకములు; పెక్కు ఘట్టములు సామాన్యులకు దుర్జ్ఞేయములు; వాని లోని నానా రూప భావనోద్దేశములు పండిత వ్యాఖ్యాతల శేముషి కతీత ములు. వేదవిద్యయంతయు సామాన్య మానవ ప్రజ్ఞాస్మరణుల నతిక్ర మించి కాల ప్రవాహమున మఱుగుపడి దుర్బోధములై యపార్థముల పాలగుటచే దానినంతటి నీ చిన్న పొత్తములోనే క్షుణ్ణముగా పరిశీలించి నిరూపించుట యసాధ్యము. అందువలన నీ ప్రయత్నములో ముఖ్యాంశ ములను మాత్రము పరిశీలించి ప్రధానోద్దేశములను నిరూపించి తక్కిన కృషికి గట్టి పునాదులను నిర్మించితిని.

సమాప్తి

తప్పొప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	16	బట్టి	బట్టి
3	20	వాక	నాక
4	7	కాలముల	కాలమున
9	11	గ్రహా	గుహా
10	11	తన్వం౽విస్రసే	తన్వంవిస్రసే
16	10	యొదనుండి	యొదనుండి
	24	దీదివమ్	దీదివిమ్
18	27	(15-1)	(14-1)
19	5	కిరీణము	కిరణము
20	6	సంకేరము. (?)	సంకేతము
21	11	విశుద	విశుద్ధ
22	3	అశ్వావత్యా	అశ్వా౽వత్యా
24	24	యమ ప్రాజాపత్య	యమసూర్యప్రాజాపత్య
25	2	యోసా	యో౽సా
		స్వోహా	స్వో౽హా
27	4	కేవతః	కేతవః
28	11	స-వ్వత్ర	సర్వత్ర
	16	గూర్చి	గూర్చి
	21	గూఢోన్నత	గూఢోన్నత
	26	(1-68-2)	(1-68-4)
31	2,3	యుపనిష ? ద్బోధక	యుపనిషద్బోధక
	4	సతత్యే	సత్యతే
34	15	సిద్ధాంతముల సంపూర్ణ	సిద్ధాంతము లసంపూర్ణ
	23	కల్పి	కల్పి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	24	సందిగ్దముగ	సందిగ్ధముగ
35	3	సంబద్ధ	సంబద్ధ
	13	నుపనిషద్భ్రాహ్మణము	నపనిషద్బ్రాహ్మణము
	16	విద్వాంసుల పరిమిత	విద్వాంసు లపరిమిత
36	6	భావములలలో	భావములలో
		పోంతనయున్నట్లు	పొంతనమున్నట్లు
	17	వాఙయములో	వాఙ్మయములో
	20	ఉపనిషద్భ్రాహ్మణము	ఉపనిషద్బ్రాహ్మణము
	24	యత్యుత్తా	యత్యుదాత్తా
37	2	సంపదాశ క్తిలో	సంపదాసక్తి లో
	11	ఉపనిషద్ద్రిష్ఠల	ఉపనిషద్ద్రిష్టల
	20	ప్రకల్పత	ప్రకల్పిత
		తత్త్వములను	తత్త్వములును
	23	తరవాత	తరువాత
	25	తత్పూర్హ	తత్పూర్వ
38	7	గుర్తించనప్పటికి	గుర్తించినప్పటికి
	16	జనత	జనిత
	21	సహోజ	సహజ
39	17	సూర్యాపర్జనోషస్కులు	సూర్యపర్జన్యోషస్సులు
	20,21	ప్రస్పుటము	ప్రస్ఫుటము
40	2	ఆపోల్లో	అపోల్లో
	8	నాగరికతావృభిద్ధి	నాగరికతాభివృద్ధి
	14,15	ఉదాహోరణ	ఉదాహరణ
	18	సత్యోన్వేష	సత్యోన్మేష
41	2	మొర్చు	మొనర్చు
	22	వికాసములు	వికాసముల
43	17	సర్వస్యమును	సర్వస్వమును

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
44	3	కనుగొటయే	కనుగొనుటయే
50	19	తృష్తి	తృప్తి
51	6	నిగూడో	నిగూఢో
		యనబోధ	యవబోధ
52	21	సమకాలికుల	సమకాలికులకు
53	12	యాత్మాతత్త్వ	యాత్మతత్త్వ
54	24	గూడార్ద ప్రజ్ఞ	గూఢార్థప్రజ్ఞ
55	15,16	తత్త్వానుష్టాన	తత్త్వానుష్ఠాన
57	20	మంత్రోచ్ఛారణము	మంత్రోచ్చారణము
61	7	రాడ్ధాంతము	రాద్ధాంతము
	8	కాలీనడగు	కాలీనుడగు
63	26	యాభిష్టము	యాభీష్టము
67	P. H.	నవీనసిద్ధాంతము	వైదిక సిద్ధాంతసింహావలో (కనము
69	4	నైతిక	వైతిక
72	20	నల్లనివా ,	నల్లనివారు,
74	25	గభీర	గంభీర
78	15	నాశ్రయభానమునకు	నాశ్రయాభావమునకు
	16	కిట్టి	యిట్టి
80	18	స్థితుల సాకల్యముగా	స్థితులయథార్థస్థితినిసాకల్యముగా
81	4	మనుసరింతదగినది	మనుసరింపదగినది
	18	(1-164-49)	(1-164-46)
82	3	బ్రంహ్మాడము	బ్రహ్మాండము
	19	విదేశయ	విదేశీయ
88	11	సరస్వతీ	సరస్వతి
89	19	వంగయులు	వంగీయులు
90	6	తోచెడిరి	తోచెడిది

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
93	22	పర్వాయ	పర్యాయ
96	8	ప్రప్రథముగా	ప్రప్రథమముగా
100	6	దాంతర్యముగగాని, యున్న	దాంతర్యముగగాని, యుంత తములుగగాని, యున్న
	19	గోమతి	గోమతీ
102	7	ధ ్మములకు	ధర్మములకు
	9	మధ్యస్థలమై	మధ్యస్థమై
	10	బృహద్ధ ్మము	బృహద్ధర్మము
104	19	ప్రాచీమైన	ప్రాచీనమైన
	26	ననున్వయమై	సమన్వయమై
109	13	వాగ్విధా రహస్యమును	వాగ్విధానరహస్యమును
	18	ప్ర ృత్తుల	ప్రవృత్తుల
112	10	సఘానా	సమానా
113	25	సంబంధను	సంబంధమును
114	12	యర్థమును	యర్థమని
116	1	వ్యుత్పత్యర్థము	వ్యుత్పత్త్యర్థము
	5	వ్యావహరిక	వ్యావహారిక
118	21	క్రతకర్త	క్రతుకర్త
119	22	ఇంద్రాదిపర్జన్యాది	ఇంద్రాగ్నిపర్జన్యాది
121	1	సూత్రము	సూక్తము
	20	క్రింద	కింద్ర
123	19	నరళథాషలో	సరళబాషలో
	23	బ్రహ్మవాదమునకుమ	బ్రహ్మవాదమునకును
125	9	మే ్పడగలదు	మేర్పడగలదు
	25	బావము	భావము
129	1	నదహారి చినట్లు	నుదహరించినట్లు
	14	నిర్దిష్టార్థము	నిర్దిష్టార్థములు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
131	23	నిర్వరచనము	నిర్వచనము
132	2.3	సతమును	సత్యమును
	3	కర్మలందున్యు	కర్మలందును
136	17	నుద్ధరించుటకై	నుద్ధరించుటకై
138	26	దీక్ష	దక్ష
139	3	శబ్దమునకు	"ఉరు" శబ్దమునకు
140	9	గ్రహీంచుట	గ్రహించుట
	23	గూడి	గూడ
141	28	పరివర్తతమై	పరివర్తితమై
142	16	దివ్వ	దివ్య
143	24	మథ్య	మద్య
146	6	ప్రోక్తించు	ప్రోక్షించు
148	27	నసంఖ్యవతారములు	నసంఖ్యావతారములు
150	14	రచించు.	రచించుచు.
153	9	యివాకనః	యవాకవః
	24	సఖము	సుఖము
157	3	సామానులై	సమానులై
158	1	(1-4)	(1-46)
	20	ధీనులగను	దీనులగును
159	4	సత్యావృత్తబర్హిషః	సుతావృత్తబర్హిషః
160	23	ఢియేషితో	ధియేషితో
		విప్రజాత	విప్రజూత
165	20	ఆవస్	అవస్
	24	కృషి	కృష్టి
166	12	కృపి.	కృష్టి
168	21	యాంనద	యానంద
	28	చున్నప్రతిహతులు నైన	చు నప్రతిహతులునైన

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
169	5	నింద్రుడను	నింద్రుడును
	23	సంపూర్షముగా	సంపూర్ణముగా
170	1	త్రిచముమొక్క	త్రిచముయొక్క
	7	భావములను-	భావముల-
172	10	శక్తినిగూడ	శక్తిగూడ
	23	ప్రాయముల, మానక	ప్రాయములు, మానపిక
	26	నస్పష్టమైనట్లు	నష్టమైనట్లు
173	10	ప్రవాహమును	ప్రవాహముగను
174	24	బెల్లెరను	బెల్లెరసును
177	13	శాఖనదాషుషే	శాఖానదాషుషే
178	23	(నువీరా)	(సువీరా)
181	2	పాయము	ప్రాయము
186	11	మహ్నామహాతో	మహోమహాతో
190	21	నిష్తతక్షః	నిష్టతక్షః

194 1-12 ఈ త్రిచములో నచ్చుతప్పు లపరిమితమగుటవలన నిర్దోషముగా నాబుక్కులు సంపూర్ణముగ నుదహరింపబడినవి.

(4-58) కన్యాఇవ వహతుమేతవా ఉ అజ్యంజానా
అభి చాకశీమి ।
యత్ర సోమః సూయతే యత్ర యజ్ఞో
ఘృతస్యధారా అభితత్పవన్తే ॥ 9
అభ్యర్షత సుష్టుతిం గవ్య మాజిమాస్మాసు
భద్రా ద్రవిణాని ధత్త ।
ఇమం యజ్ఞం నయత దేవతా నో
ఘృతస్యధారా మధుమత్పవన్తే ॥ 10
ధామన్తే విశ్వం భువనమధి శ్రితమన్తః
సముద్రే హృద్యన్తరాయుషి ।

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
			అపామనీకే సమిథేయ అభృతస్తమశ్యామ మధుమన్త్రంత ఊర్మిమ్ ॥ 11
195	4	జాయతై కమ్	జాయతై కమ్
	10	స్వీదాసీత్	స్విదాసీత్
201	26	ఆపోదేవి	ఆపోదేవీ
203	26	ఘతస్వధారాః	ఘృతస్యధారాః
204	19	ఇంద్రస్వ	ఇంద్రస్య
205	13	కల్పితురు	కల్పింతురు
207	14	I	(omit)
210	19	మహా	మహాన్
212	7	గూడార్థమును	గూఢార్థమును
218	10	(యశసః) వీయనంతా	(యశసః) నీయనంతా
221	3,4	'గోమ ద్వీరవద్దేహి రత్నం ఉషో 'అశ్వావత్'	'గోమద్వీరవద్దేహి రత్న ముషో అశ్వావత్'
	5	లాయావు	'యావు
	6	ముగ్యమును	భాగ్యమును
	7	యొాతే	ములే
	18	తెన్చిన	తెచ్చిన
222	4	వ్యాఖ్యాన్నమే	వ్యాఖ్యానమే
223	19	సదుఘామివ	సుదుఘామివ
226	4	నేత్రీ అహ్ణాం	నేత్రీ అహ్నామ్
227	8	దేవతకృషి	దేవతలకృషి
	23	వ్యర్థవాచాలతయే	వ్యర్థవాచాలతయే
228	3	(5-79లో9-8)	(5-79-8లో)
		ఆవహా	ఆ వహా
	15	తమ స్తిరః	తమస్తిరః
232	4	ఇస్తవో	ఇన్దవో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	12	పిత్ర్యా	పీత్ర్యా
233	6	యుదముల	యుదకముల
235	20	(నఞ్పపథమని)	(నఞ్పదమని)
240	22	జనిత్ర్యకృత	జనిత్రీ అకృత
241	13,14	సంత్సౌభాగ్యములు	సంపత్సౌభాగ్యములు
	22	విషయవాంచ లోలుపు	విషయవాంఛలు వేఋండవు. విషయవాంఛలోలుపు.
	23	బర్చురులు	బర్బరులు
242	3	మఱియు ("గోమతీ అశ్వావతీ")	("గోమతీ అశ్వావతీ"). (మఱియు
247	11	చెదుం	చెందు
	25	సజనాన ఇంద్ర ఇచ్ఛామీద్ధదా	సజనాస ఇంద్ర ఇచ్ఛామీ (ద్ధృదా
249	6	నిద్రాంగిరసు	నింద్రాంగిరసు
251	17	బ్రహ్మణ్య	బ్రహ్మణ్య
254	8	శేషోవినద్ధతం	శేషోఽ వినద్ధతం
	23.24	"ఓమరుత్తులారా....గాక".	Omit the two lines
255	5	నిరణ్యదోగ్రం	నిరణ్యథోఽగ్రం
	22	వహ్య	హవ్య
256	8	అద్రిభిత్ర్పమజా	అద్రిభిత్ర్పథమజా
257	12	పరసాధద్తసం	పరస్తాధద్తసం
258	18,19	(బ్రహ్మణోమంత్రః)	(బహ్మణోమరుతః)
	24	మనమతం	మనమతని
	25	దేవతలము (?)	దేవతలంద
	27	విజయదనుని	విజయమును
260	11	జయుఇచ్చత్రూ	జయంఛన్త్రూ
	2	చెప్పమడిన	చెప్పబడిన
263	16	నాయాధారములో	నీయాధారములో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
266	13	మంగిరోభిర్గుణానో	మంగిరోభిర్గృణానో
269	16-18	"దివ్యతేజస్సునకు..........................నా యభిప్రాయము"	

ఈభాగమును క్రిందివిధముగా చదువుకొనవలెను

"దివ్యోజ్జ్వల తేజశ్శక్తి సంకేతమనియు, బృహత్సత్యలోకమే స్వర్లోకమనియు, నా పరమ సత్యవిజయమే వైదికఋషుల యథార్థాశయము వేదసూక్తముల నిగ్గనియుగూడ వేదోక్తులు నిర్దేశించుచున్నవని నాకు గోచరించినది."

271 10 చెప్పుదురు....ఉరుతేజముతో (మధ్యలోపించినవాక్యము క్రింద నివ్వబడినది.)

చెప్పుదురు. దీనినే "ఉరులోకమని, పరలోకమని, ఉరు ఉలోకమని, ఉలోకమని గూడ చెప్పుదురు. ఉరుతేజముతో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	16	స్థే యామ	స్థేయామ
	23	భూయవసి నీముసుషే	సూయవసినీ మనుషే
272	8	వారై యురులోకమును	వారై పరలోకమగు (ఉరుం) నురులోకమును
	13	('సుకృతం ఉలోకం')	('సుకృతాం ఉలోకం')
273	16	('కేతుమహ్నం')	('కేతుమహ్నం')
274	25	ప్రబంధమును	ప్రబంధమను
276	20	చెప్పుటకే మాత్రము	చెప్పుట కేమాత్రము
	22	జ్యోతిర్విదత్"—	జ్యోతిర్విదత్"(1-100-8)-
278	4	(అంగిరసఋషుల)	(అంగిరసఋషులు ?)
279	11	శేషోవిందతం	శేషోఽవిందతం
280	23,24	స్వరవోధ్వరేష	స్వరవోఽధ్వరేషు
281	8	దివోదాస....ర్షం(1-130-3)	(దివోదాస....ర్షం1-130-3)
	18	సస్తు భానప్త	స స్తుభానప్త

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
281	19	స్వర్యో౽ననవగ్వాః ।	స్వరోన నవ౽గ్వాః ।
	21	దశగ్వాః ।	దశ౽గ్వాః
282	5	పీపి హీషోజహి	పీపిహీషోజహి
	6	శత్రూరభిగా	శత్రూన్రభిగా
283	22	నాహ్నాంవయు	నాహ్నాంవయు
289	23	పరిణామములో నీలాగుననే	పరిణామములో మానసిక తత్త్వార్థ ధర్మముల కధిష్ఠాతలైరి. గ్రీకుమతములో నీలాగుననే
	24	నపోతో	నపోలో
290	16	శునశ్శేపుని	శునశ్శేపుని
293	12	సంపన్నగా కలిసిపోవుమును	సంపన్నముగా కలిసిపోవును
	24	యంగీకార్యము	మంగీకార్యము
294	15-18	ననగా.........లింద్రునితో,	**Omit**
295	2	శుచేయశ్చరన్తి	శుచయశ్చరన్తి
	4	రుజనన్తః	రుజన్తః
	11	శూరస్వేవ	శూరస్యేవ
	20	అన్నిదశల	అన్నిదిశల
296	28	పరము	పరమ
298	8	తెలియుడు	తెలియదు
299	6	("సుమహోమహత్")	('సహోమహత్')
300	5	ధన్యాబిద్ధిత్వే	ధన్యాచిద్ధిత్వే
		దిషణావష్టి పదేవా	ధిషణావష్టి ప్రదేవా
	7	వేపిషో	వేపిష్ఠో
	23	చెప్పబడి ది	చెప్పబడినది
301	15	పాందినవార'ని	పొందినవార'ని
	16	(19)	(191)

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
302	17	దేతతలు	దేవతలు
	22	హవిష్మన్	హవిష్మాన్
	23	సత్యవంతుడ	సత్యసంతుడు
304	9	మహాజ్యోతిషః	మహో జ్యోతిషః
307	14	కవమో	కవయో
309	4	తమచేతులను	తనచేతులను
	11	విభములే	విభవములే
	11-15	ఆమెమనల....('శ్రవాంసి') ప్రసాదించును.	యామెయాశేముషియొక్క... ప్రసాదించును, ఆమె మనల ....ప్రసాదించును.
	17	(6-49-1)	(6 49-11)
310	22	హనులు	హోనులు
	23,24	హనులను	హోనులను
312	25	యాగవాశ్వములు	యా గవాశ్వములు
313	1	(1 8)	(198)
	9	వేదమందే	వేదమందీ
314	20	సప్తశీర్ణ్షం	సప్తశీర్ష్ణం
315	9	అద్రరాచ్ఛ	అద్రిరాచ్ఛ
319	21	విజ్ఞా దీప్తిని	విజ్ఞాన దీప్తిని
320	5	పలమగూహ	వలమగూహ
	21	ఆస్త్య	అస్త్య
323	6	('భవిత్యా')	('భవిత్వా')
	8	'ప్రదర్శింపబడు ని'యు	'ప్రదర్శింపబడున'నియు
	22	వృతవణుల	వృత్రపణుల
	26	సుసుష్టుభా	స సుష్టుభా
324	9	అపిన్వన్మద్వర్ణసో	అపిన్వన్మధ్వర్ణసో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
324	17	పరాక్రమములో	పరాక్రమములలో
325	12	భోగోనమేనే	భగోనమేనే
326	7	సూనుర్ద్వాదార	సూనుర్దాధార
327	13	('సప్తాస్యాః',	('సప్తాస్యః'
	21	పునర్గృహీతతము	పునర్గృహీతము
331	7	వేపయంతం పర్ణరమ్	వేపయంతం స్వర్ణరమ్
	18	("పంథాంబుతస్య తమీ వహే")	("పంథాంబుతస్యయాతవేత మీమహే")
332	22	మహి నమో భరధ్వ	మహి నమో భరధ్వ
333	9	సర్వశక్తిసమృద్ధి	స్వర్శక్తిసమృద్ధి ('స్వరేణ స్వర్యః')
	13	ప్రఘేనవ	ప్రధేనవ
		యుజ్వాతా	యుజ్యాతా
	4	అధ్యర	అధ్వర
	19	ముదఘేరకృంతత్	ముదధేరకృంతత్
334	20	ద్రావిద్రుల	ద్రావిడుల
337	4	('ఋష్యోదివ్యాః')	('ఋషయోదివ్యాః')
340	7	సాక్షాత్కారలమును	సాక్షాత్కారములను
341	1	సర్గారావమును	స్వర్గారావమును
	15	అదిత్యాసో	ఆదిత్యాసో
	22	యచ్ఛ్రుయద్వే	యచ్ఛ్రుయధ్వే
342	20,21, 22	మానవుని....సంభవించు	దివ్యమందును మానవుని.... సంభవించు
342	22	మానవ పరమేశ్వర,,ప్రస్థాన గమ్యమను	పరమేశ్వరసాదృశ్య పరిణతియే, అనంతస్థితియే (ఆదిత్యాఃస్యామ) ప్రస్థాన గమ్యమను

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
343	3	కనుగుణముగ నన్న	కనుగుణమునున్న
	12	రక్షించుకొనుచున్న నిరోధక	రక్షించుకొనుచున్న ('రాత్రీ పరితక్మ్యా' 5-30-14) నిరోధక
345	17	రభిజ్ఞ్యాసత్యభిర్గా	రభిజ్ఞ్వాసత్వభిర్గా
346	9	బూరిచిద్ధి	భూరిచిద్ధి
347	18	చేతతః	చేతథః
	26	పతితమై	పతితయై
348	19	("పూర్వపిరుళ్ను	("పూర్వపితరులను
	21	పరాక్రమళంతుడు,	పరాక్రమవంతుడు,
349	8	రూపకల్పలగు	రూపకల్పనలగు
		కన్పించిమధువును	కన్పించు మధువును
	13	సళత్ర	సర్వత్ర
3 2	27	గహాలో	గుహాలో
354	2	హర్శ్మేభ్యః	హర్మ్యేభ్యః
	7	ఆసన్నతావానః	ఆసన్నృతావానః
	15	స్తామైరీత్తే	స్తోమైరీళతే
		సభగే	సుభగే
355	6	"విశ్వం భువం")	"విశ్వం భువనం")
358	21	వీళూచిద్ధ్రిహ్ళా	వీళుచిద్దృహ్ళా
359	1	దుర్గమ ృడ	దుర్గమదృఢ
	8	మహ్నామహద్భిః	మహోన్నమహద్భిః
360	25	భరణ్యుః	భురణ్యుః
361	5	విశ్వేదేవత్వన్నామ	విశ్వేదేవత్వంనామ
	21	దానియంధు	దానియందు
363	16	సత్యతిదీ	సత్యధీతి
364	4	మాఃవాత్మను	మానవాత్మను

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
366	16	పరివీ౩	పరివీత
		ఆగాచ్ఛచిత	ఆగాచ్ఛచి౩
	22	సచేతయన్మనుషో	సచేతయన్మనుషో
367	5	అకృణ్వన్ద్వ	అకృణ్వన్ద్వై
	11	విపన్యా ఋతస్య	విపన్యాన్ ఋతస్య
369	14	వలను	వల్లను
	24	యాద్య??ములను	యాద్యంతములను
	25	యొక్క?ట్టములో	యొక్కకొట్టములో
371	14	త్రిభవనములనే	త్రిభువనములనే
	17	ప్రత్యేకవిధి	ప్రత్యేకవిధి
	25	పాశస్తమును	ప్రాశస్త్యమును
372	1	త్రిసప్త పరవపదమునకు	త్రిసప్త పరమపదమునకు
	18,19	స్థిరమైన యుండును	స్థిరమైయుండును
373	5	ఋక్కుతాత్పర్యము	ఋక్కుల తాత్పర్యము
376	19	చిత్త మచిత్తం	చిత్తి మచిత్తిం
377	6	నాయకుడు నివే	నాయకుడు నీవే
	14	(3, 14వ ఋకులు)	(13, 14వ ఋక్కులు)
	21	వారి (ఆసక్త	వారు (ఆసక్త
378	17	బహుంపపూర్ణ	బహుంప్రపూర్ణ
380	3	పూష్ణోకుద్రుద్రాయ	పూష్ణే కద్రుద్రాయ
	16	పయసా పృ్యన్ష్ఠే	పయసా పృష్ఠ్యేన
	18	రూధ౩॥ 01	రూధ౩॥ 10
381	19	వేధో నేథాన్యగ్నే	వేదోనీథాన్వగ్నే
382	19	పరివేష్ఠించి	పరివేష్ఠించి
383	2	భాసురమైనుపొదుగును	భాసురమైనపొదుగును
	14	చిత్రించెను	చిత్రించెను
384	2	పరమోత్కృష వాక్కులు	పరమోత్కృష్ట వాక్కులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	7	మున్నగువారంఱికి	మున్నగువారందఱికి
386	23	విధ్యంసకుల	విధ్వంసకుల
387	18	అర్ణాః స్థాణేఎ	అర్ణాః స్థాణేవ
388	9	యథామస	యయామను
390	18	ప్రవృత్తులగు (244)	ప్రవృత్తులునగు (ఋతస్య ధీతిః) (244)
391	14	పూ?ర్వర్షులు	పూర్వర్షులు
	22. 23	ప్రతిరూపులెన	ప్రతిరూపములైన
	24	మూలనిర్ఘరము	మూలనిర్ఝరము
392	8	సంజానతే నయతంతే	సంజానత నయతంతే
	12	యేళ్ఫడిన	యేర్పడిన
	16	ఋజుమా?మున	ఋజుమార్గమున
393	11	హితుర్ని ప్త్యం	హితుర్న ప్త్యం
	13	మృజ న్త్స్యం	మృఞ్జ న్త్స్యం
395	2	ముజ్చన్నిర	ముఞ్చన్నిర
	6	సన్నుతేన	సన్నృతేన
	15	సమస్త్మై	సమస్మై
	19	శిశ్నథే ఘాత్సదో్య	శిశ్నథే దాత్సదో్య
396	8	మ్రగిమ్	మగ్నిమ్
397	11	ఘనంఘవేమ	ఘనంహవేమ
	17	బృహ??న	బృహజ్జనన
	18	దివ్యమత	దివ్యమతి
399	13	వాక్కుయొుంగ ద్వని	వాక్కుయొక్క ధ్వని
400	5	స్వ?	స్వర్
	11	వ? చిత్రణము	వర్ష చిత్రణము
	15	యానం?స్థితికి	యానందస్థితికి
401	10	రుజన్నంగిరోఖిర్దుణానః	రుజన్నంగిరోభిర్గృణానః

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
401	18	అపోవృతం	అపోవృత్రం
	20	పృతిష్భడన్	పతిష్భనన్
403	17	స్వపత్యానిత్థస్థుః	సపత్యానిత్థస్థుః
404	21	నీ ద?శనమునందు	నీ దర్శనమునందు
405	18	భాషాంతరీకించితిని	భాషాంతరీకరించితిని
	22, 23	పరమోత్క్రష్ట	పరమోత్కృష్ట
406	8	నిగూడ ద్వారములను	నిగూఢ ద్వారములను
	14	ప్రశంసించుచున్నది. అది సరమ	ప్రశంసించుచున్నది. (పుట 430). అది సరమ
	22	పరిణామంలో	పరిణామములో
407	16	'ధాసి'	'దాసిమ్'
408	4	(10-14-?0)	(10-14-10)
409	1	"పరేయివాసం	పరేయివాంసం
410	3	పూ్యరేభిర్యత్రానః	పూర్వేభిర్యత్రానః
413	25	విషయములాగుననే	నిషయములలాగుననే
414	19, 20	నిశీథశక్తు కారనియు	నిశీథశక్తులు కారనియు
415	3	అరోచత్తఘు సస్యూ	అరోచతఘ్నస్దస్యూ
	13	సూ:దర్శనము:	సూర్యదర్శనము
417	2	ప్రత్యక్షమగు "హిరణ్య జ్యోతి" యనిరి.	ప్రత్యక్షమగు హిరణ్య సంపత్తేజమే. ("అప్సుసూర్యే"). అందువలన దానిని "హిరణ్యం జ్యోతిః" అనిరి.
	18	భజితి	భజతి
	20	చకమసజో	చక్రమాసజో
419	7	("ఉపమాన్ కేతు మర్యః")	("ఉపమామ్ కేతు మర్యః")
	9,10	యని యా బుకునకర్థము	యని యా 5-9 బుక్కుల కర్థము.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
419	21	'సగ' శబ్దమునకు	'సుగ' శబ్దమునకు
420	20	రోచన స్థాముషర్బుదం"	రోచనస్థాముషర్బుధం"
421	3	మద న్త్వను	మద న్త్యను
422	8	జిగాయోశిగ్బిఃవృతనా	జిగాయోశిగ్భిఃపృతనా
	21, 22	మానవుని?	మానవునికై
424	1	వృతవలాది	వృత్రవలాది
	13	(9-111) "ఆయా	(9-111) "అయా
	19	ఋతస్యధీతిభి? మే	ఋతస్యధీతిభిర్దమే
425	22	("ధాతుభిః, అరుషిభిః	("త్రిధాతుభిః, అరుషీభిః")
426	26, 27	"స ఇత్తమో అవయునాంత తన్వత్ సూరేనవయునా వాగ్చకార."	స ఇత్తమో అవయునంత తన్వత్ సూర్యేణవయునవచ్చకార."
	29	("తమో అవయునాం".)	("తమో అవయునం").
427	5	వహ్నేర్విపమన్మనో	వహ్నేర్విప్రమన్మనో
427	8	ఆగ్రాః	అగ్రాః
429	11, 12	ప్రవేవించును	ప్రవేశించును
430	11	కిదృజ ఇంద్రః	కిదృజ్ ఇంద్రః
432	14	("అతిష్కదోభియూసా")	("అతిష్కదోభియసా")
	19	సత్యమై/ది	సత్యమైనది.
	21	పృథివీవ్యోమాంతరిక్షమల	పృథివీవ్యోమాంతరిక్షముల
434	25	'వాణి' యనగా చేతులు	'పాణి' యనగా చేతులు
435	7	("గిర్వాహసః".	"గిర్వాహసః".
	16	("దేభయుః",	("దేవయుః",
436	1	ప్ర..ద్ధికి	ప్రవృద్ధికి
437	7	వధిర్హిదస్యుం ఘనేన ఏకశ్చర	వధీర్హిదస్యుం ఘనేనన్ ఏకశ్చర
438	17	విశృజిణ	విశృగ్జిణ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
439	22	అభిలక్షించువారి	అభిలషించువారి
441	8	'మన్యమూను	'మన్యమాను
443	4	నిర్బం?మున	నిర్బంధమున
	10	వాజ పాతయే	వాజ సాతయే
	20	హృదిపియమ్	హృదిప్రియమ్
444	3	బిభర్ణ్యా	బిభర్ష్యా
	7	వాజసాముత	వాజసాముశ
446	11	గ్రావణః	గ్రావాణః
		సఖీత్వనాయ	సఖిత్వనాయ
447	2	సహరింపవలెను	సంహరింపవలెను
449	5	తిమిరలోనుండి	తిమిరములోనుండి
	6	విస్పృత	విస్తృత
	10	ప్రాదుళ్భవించి	ప్రాదుర్భవించి
	17	క్రతూన్గృధినా	క్రతూన్గృధినో
450	12	"ఆర్యవత్ని	"అర్యపత్నీ
	22	సంప్సమృద్ధుడగు	సంపత్సమృద్ధుడగు
451	3	దధిరేవయు	దధిరేవయ
453	4	వలవృతాదులు	వలవృత్రాదులు
		పణివృతాదులు	పణివృత్రాదులు
454	4	స్వానుభవుములు	స్వానుభవములు
456	8	దాచిపెటు	దాచిపెట్టు
	14	సంపూర్ణావతణమందు	సంపూర్ణావతరణమందు
457	22	విభాటకుడు	విభాజకుడు
458	21	యజ్ఞనముందే	యజ్ఞమునందే
	21, 22	భృగ్వధర్ణణాదులు	భృగ్వధర్వణాదులు
	26	లంగిరగాథను	లంగిరసగాథను

——///——